# గ్రామీణాభివృద్ధి -ప్రణాళిక మరియు నిర్వహణ

## ఎం.ఏ., ఎకనామిక్స్, రెండవ సంవత్సరము, పేపరు - 6, (OPTIONAL - B)

## PART - I


రచయితలు

**ప్రొఫెసర్ ఆర్.ఎం. మోహనరావు,** M.A., Ph.D.,
ఎమిరిటస్ ప్రొఫెసర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్లైయిడ్ ఎకనామిక్స్
ఆంధ్రా యూనివర్శిటి, విశాఖపట్నం

**ప్రొఫెసర్ కె. భాస్కర్,** M.A., Ph.D.,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటి
అనంతపురం

**డా॥ ఎం. చంద్రయ్య,** M.A., Ph.D.,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
డా॥ బి.ఆర్. అంబేద్కర్, ఎ.యు.పి.జి. ఎక్స్‌టెన్షన్ సెంటర్
ఎచ్చెర్ల, శ్రీకాకుళం

**డా॥ కె. గోవిందప్ప,** M.A., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటి, అనంతపురం

**డా॥ పి. చిరంజీవులు,** M.A., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఎ.యు.పి.జి. ఎక్స్‌టెన్షన్ సెంటర్
ఎచ్చెర్ల, శ్రీకాకుళం

సంపాదకులు

**ప్రొఫెసర్ బి. సాంబశివరావు,** M.A., M.A., Ph.D.,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ & అప్లైడ్ ఎకనామిక్స్
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

అకడమిక్ కో-ఆర్డినేటర్

**ప్రొఫెసర్ ఎమ్.వి.ఎన్. శర్మ,** LL.B., MPS., M.A., M.A., Ph.D.,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ & అప్లైడ్ ఎకనామిక్స్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్

**ప్రొఫెసర్ వి. చంద్రశేఖర రావు,** ఎం.కామ్., పిహెచ్.డి.



**సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జుననగర్ - 522 510

**M.A. Economics : Rural Development : Planning and Management**

First Edition : 2004
Second Edition : 2008
No. of Copies : 2000

(C) Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Second Year M.A., Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is meant for limited circulation only.

Published by :
**Prof. V. Chandrasekhara Rao,**
*Director*
Centre for Distance Education,
Acharya Nagarjuna University

Printed at
**PRAJASAKTHI DAILY PRINTING PRESS**
**VIJAYAWADA. PH.NO.0866-2573822.**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2003 వ సంవత్సరంలో NAAC చే B++ (80-85) గ్రేడును సంపాదించుకొని రాష్ట్రంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి ఎంతో సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని 285 పై బడి అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనతో పాటు పరిశోధన డిగ్రీలను కూడా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్య నభ్యసించలేనివారికి, ఎంతో వ్యయ భరితమైన ఫీజులు చెల్లించలేని వారికి ఉన్నత విద్య చదవాలన్న కోరికవున్న గృహిణులకు ఈ దూర విద్యావకాశం ఎంతో దోహదపడుతుంది. ఇట్టి వారందరికి తమ ముంగిట్లో విద్యను అందించే ఉద్దేశ్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, 2003-04 విద్యా సంవత్సరంలో డిగ్రీస్థాయిలో బి.ఏ., బి.కాం.; పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ, ఎల్ఎల్.యమ్ కోర్సులను ప్రారంభించడం జరిగింది.

ఈ దూర విద్యా పద్ధతి ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో విశేష అనుభవంగల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించటం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్దిష్ట సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థిని విద్యార్థులు, ఈ పాఠ్యాంశాల బోధనలో నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి ముందు చేసే ప్రచురణలలో మరింత నిర్దిష్టంగా, మరింత సులువుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం డిగ్రీ స్థాయిలో వారాంతపు తరగతులు, పి.జి. స్థాయిలో కాంటాక్ట్ క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేసి, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమేగాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని వాటి ద్వారా దేశ పురోగతికి దోహదపడాలని నా ఆశయం. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ మా ప్రయత్నానికి సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు నా అభినందనలు.

ఆచార్య ఎల్. వేణుగోపాల రెడ్డి
ఉప కులపతి
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

# SYLLABUS

M.A., Economics : Centre for Distance Education

## Paper - VI (b) : RURAL DEVELOPMENT : PLANNING AND MANAGEMENT

1. Introduction : Evolution of village communities in India - Village Economy - Rural reconstruction schemes - community Development programme - Panchayat Raj and Co-operation.

2. Development and Rural Development : Concepts of Development and Rural Development - Scope, Objectives, principles and definitions - Dimensions, policies and policy instruments of Development - Rural Development - Experiences of Bangladesh, China and Tanzania.

3. Models of Rural Development : Mahatama Gandhi's Model Quantitative policy models - Tinbergen's Fixed Target Model, Models propagated by International Government organizations (L.G.O.S.)

4. Land Reforms Need and scope : Socio - economic and Political implications - Land Revenue systems - Tenancy reforms - Abolition of Intermediaries - Ceiling on Land Holdings - Steps taken for offectivities implementation - Evolution and appraisal.

5. Rural Industrialisation : Decentralisation of Industries village and small scale Industries - Handloom. Khadi and village Industries - Handicrafts - Cottage Industries - Evaluation and Performance.

6. Rural Pverty and Unemployment : Concept - Inequality of personal income distribution - Comparisons of poverty and inequality incomes - Five year plans and removal of poverty - Nature and estimates of unemployment in India - Industrialisation and employment Bhagavathi Committee on unemployment.

7. Rural Credit : Need and sources of credit - Demand for credit Classification of Credit - Regional Rural Banks - NABARD Lead Bank Scheme Differential interest rate policy - Problems of rural indebtedness.

8. Rural Marketing : Meaning Evolution and classification of Markets Functions of Marketing - Defects in the present marketing system Market legislation - Regulated Markets - co-operative Marketing.

M.A. (Final) Degree Examination,

## Economics

# PAPER - VI (B) - RURAL DEVELOPMENT PLANNING AND MANAGEMENT

Time : Three hours Maximum : 100 marks

### SECTION - A (4 x 5 = 20 marks)

***Answer any FOUR questions. Give only short answers not exceeding 8 sentences***
***All questions carry equal marks.***

1. Panchayat Raj System.
   పంచాయత్ రాజ్ వ్యవస్థ
2. Concept of Rural Development.
   గ్రామీణాభివృద్ధి భావన.
3. Chinese model of rural development.
   చైనా గ్రామీణాభివృద్ధి నమూనా
4. Gandhian model of rural development
   గాంధీ ప్రతిపాదించిన గ్రామీణాభివృద్ధి నమూనా.
5. Role of cottage industries in rural development.
   గ్రామీణాభివృద్ధిలో కుటీర పరిశ్రమల పాత్ర.
6. Regulated markets.
   క్రమబద్ధమైన మార్కెట్లు.
7. Lead Bank Scheme.
   లీడ్ బ్యాంకు పథకము.
8. Block level planning.
   బ్లాకు స్థాయి ప్రణాళిక.

### SECTION - B (5 x 7 = 35)

***Answer any FIVE questions. Answer should not exceed 12 sentences.***
***All questions carry equal marks.***

9. Discuss the scope and objecties of rural development.
   గ్రామీణాభివృద్ధి పరిధిని మరియు ఉద్దేశాలను చర్చించుము.
10. Critically examine the community development programme.
    సమాజ అభివృద్ధి పథకాన్ని విమర్శనాత్మకముగా పరిశీలింపుము.
11. Explain Tinbergin's Fixed target model.
    టిన్‌బర్‌జిన్ ప్రతిపాదించిన స్థిర లక్ష్య నమూనాను వివరింపుము.

12. Examine the role of Regional Rural Banks in rural development.
గ్రామీణాభివృద్ధిలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పాత్రను పరిశీలింపుము.

13. Write a brief note on recommendations of Bhagavathi Committee on unemployment.
నిరుద్యోగితపై భగవతి కమిటి సిఫార్సులను సంక్షిప్తంగా వ్రాయుము.

14. Discuss the defects in the present rural marketing system.
ప్రస్తుత గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థలోగల లోపాలను చర్చించుము.

15. Discuss the objectives and achievements of IADP.
సాంద్ర వ్యవసాయ జిల్లా పథక ఉద్దేశాలను మరియు సాధించిన విజయాలను చర్చించుము.

16. Discuss the importance of microlevel planning in India.
భారతదేశంలో సూక్ష్మ స్థాయి ప్రణాళిక ప్రాముఖ్యతను చర్చించుము.

17. Explain the role of Khadi and Village Industries Corporation.
ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ పాత్రను వివరింపుము.

18. Examine the impact of New Economic Policy on rural unemployment.
గ్రామీణ నిరుద్యోగితపై నూతన ఆర్థిక విధాన ప్రభావమును పరిశీలింపుము.

## SECTION - C (3 x 15 = 45)

***Answer any Essay type questions. THREE of the following***

***All questions carry equal marks.***

19. Critically examine the implementation of land reforms in India.
భారతదేశంలో భూ సంస్కరణల అమలు తీరును విమర్శనాత్మకముగా పరిశీలింపుము.

20. Discuss the problems faced by rural industries in the context of globalisation Suggest measures to overcome them.
ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామీణ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటిని అధిగమించుటకు చర్యలను సూచింపుము.

21. Examine the need for credit in rural areas. Discuss the role of NABARD in rural development.
గ్రామీణ ప్రాంతాలలో పరపతి ఆవశ్యకతను పరిశీలింపుము. గ్రామీణాభివృద్ధిలో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు పాత్రను పరిశీలింపుము.

22. What are the functions of Marketing? Critically examine the performance of cooperative markets in rural areas.
మార్కెటింగ్ విధులు ఏవి? గ్రామీణ ప్రాంతాలలో సహకార మార్కెట్ల పనితీరును విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

23. Discuss the importance of peoples participation in the implementation of rural development programmes and explain the reasons for low level of peoples participation.
గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో ప్రజలు పాల్గొనుట యొక్క ప్రాముఖ్యతను చర్చించి, వారు తక్కువగా పాల్గొనటానికి గల కారణాలను వివరింపుము.

24. Critically examine the impact of IRDP on rural poverty.
గ్రామీణ పేదరికముపై సమగ్ర గ్రామీణాభివృద్ధి పథక ప్రభావాన్ని విమర్శనాత్మకముగా పరిశీలింపుము.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | భారతదేశ గ్రామీణ సమాజ పరిణామము | 1.1 - 1.12 |
| 2. | భారత దేశంలో గ్రామీణ పునర్నిర్మాణమునకు దోహదపడే అంశాలు | 2.1 - 2.7 |
| 2. | అభివృద్ధి భావనలు - గ్రామీణాభివృద్ధి - వివిధ దేశాల అనుభవం | 3.1 - 3.11 |
| 4. | గ్రామీణాభివృద్ధి నమూనాలు - మహాత్మగాంధీ | 4.1 - 4.8 |
| 5. | భారతదేశములో భూసంస్కరణలు | 5.1 - 5.13 |
| 6. | భారతదేశంలో గ్రామీణ పారిశ్రామికీకరణ - చిన్న తరహా మరియు కుటీర పరిశ్రమలు | 6.1 - 6.11 |
| 7. | గ్రామీణ పేదరికం | 7.1 - 7.11 |
| 8. | భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగము | 8.1 - 8.13 |
| 9. | గ్రామీణ ఋణగ్రస్థత, పరపతి ఆవశ్యకత సరఫరా-స్థూలనాత్మక పరిశీలన | 9.1 - 9.15 |
| 10. | గ్రామీణ పరపతి - జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు పాత్ర | 10.1 - 10.15 |
| 11. | గ్రామీణ విపణి-భావన, పరిణామము, వర్గీకరణ మరియు విధులు | 11.1 - 11.9 |
| 12. | గ్రామీణ విపణి - వ్యవస్థాగత లోపాలు, చట్టాలు, నియంత్రణ విపణులు - సహకార విపణులు | 12.1 - 12.11 |
| 13. | గ్రామీణాభివృద్ధి వ్యూహాలు - పథకాలు | 13.1 - 13.16 |
| 14. | గ్రామీణాభివృద్ధి పథకాలు - ప్రాంతీయాభివృద్ధి పథకాలు | 14.1 - 14.9 |
| 15. | గ్రామీణాభివృద్ధి పథకాల ప్రణాళిక మరియు నిర్వహణ | 15.1 - 15.11 |
| 16. | గ్రామీణాభివృద్ధికి దోహదపడే అంశాలు - భాగస్వామ్యం, సమగ్ర సమన్వయం | 16.1 - 16.6 |

పాఠం - 1

# భారతదేశ గ్రామీణ సమాజ పరిణామము

## 1.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

ఎ. గ్రామము భారతదేశములో ఏ విధంగా వాడకంలోకి వచ్చింది.

బి. గ్రామీణ సమాజములు ఏవిధంగా ఏర్పాటైనవి.

సి. భారతదేశ గ్రామీణ సమాజము యొక్క పుట్టుక.

డి. భారతదేశ గ్రామీణ సమాజ పరిణామము.

## విషయ సూచిక:


1.1 ఉపోద్ఘాతం

1.2 భారతదేశములో గ్రామము

1.3 గ్రామము ఓ చారిత్రక తెగ

1.4 గ్రామము - వ్యవసాయము

1.5 వివిధ రకాలైన గ్రామాల గుంపులు/సమూహాలు

1.6 గ్రామాల గుంపుల వర్గీకరణ ప్రామాణికం

1.7 భారతదేశంలో క్రమబద్ధకరమైన గ్రామాల వర్గీకరణ

1.8 గ్రామీణ సమాజములు

1.9 భారతదేశ గ్రామీణ సమాజము

1.10 భారతదేశ గ్రామీణ సమాజ పరిణామము

1.11 సారాంశము

1.12 ముఖ్యపదాలు

1.13 స్వయం సమీక్ష ప్రశ్నలు

1.14 చదువవలసిన గ్రంథాలు


## 1.1 ఉపోద్ఘాతము :

భారతీయ సామాజిక వ్యవస్థలో గ్రామము ముఖ్యమైనది. భారతదేశము ప్రధానంగా పల్లెసీమలతో కూడిన వ్యవసాయక దేశము. జనాభాలో అత్యధికులు గ్రామాలలోనే నివసిస్తుంటారు. గ్రామాలు చాలవరకు పరిపాలనకు సౌలభ్యముగా వుంటాయి. గ్రామాలు సమైక్యంగా, సంఘటితంగా వుండటానికి, ఒకరికొకరు స్నేహముతో సహాయసహకారాలను అందించుకోవడాకి ఎంతగానో ఉపకరిస్తాయి. పాకిస్థాన్ విడిపోక ముందు భారత దేశంలో మొత్తం ఏడు లక్షలకు పైగా గ్రామాలు ఉండేవని అంచనా వేసినారు. విభజనానంతరము ఈ సంఖ్య మారింది. అయితే గ్రామాలలోనూ, పట్టణాలలోనూ నివసించే జనాభా నిష్పత్తిలో మాత్రం చెప్పుకోదగిన మార్పేమీ లేదు. అంచనాల ప్రకారం, జనాభాలో 70 నుంచి 80 శాతం వరకు పల్లెలలో నివసిస్తుంటారు. యట్టి ప్రాముఖ్యత గల

గ్రామం క్రమేణా సమాజాల ఏర్పాటుకు ఎంతగానో దోహద పడ్డది. క్రమముగా గ్రామీణ సమాజములుగా పరిణామము చెందినాయి. గాన భారతదేశములో గ్రామిణ సమాజములు ఎంతగానో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.

## 1.2. భారతదేశములో గ్రామము:

### పురాతన భారత గ్రామము:

వాల్మీకి రామాయణం రెండు రకాలైన గ్రామాలను తెలియజేస్తుంది. ఒకటి 'ఘోష్' అని మరియొకటి 'గ్రామ్' అని పిలిచేవారు. ఘోష్ అన్నది గ్రామ్ కంటే చిన్నది. ఘోష్ అధికారిని ఘోష్ మహత్తర్, గ్రామ్ అధికారిని గ్రామ్‌మహత్తర్ అనిపిలిచేవారు. ఇంకొక గ్రామాధికారిని 'గ్రామిని' అని రామాయణములో పిలవబడినది. ఈయన చాలా గౌరవించబడేవాడు అందుచేత రాముడు ఎప్పుడైతే రావణుని చంపివేసాడో అప్పుడా రాముడిని ప్రజలు వస్తువులతోను, పాటలతో సంతోషంగా కొనియాడారు. రాముడిని గ్రామినినితో సరిపోల్చారు. మహాభారతములో కూడా ఘోష్ మరియు గ్రామ్‌లను గూర్చి వివరించబడినది. ఘోష్ ఆకారములో చిన్నదిగాను, అడవులకు దగ్గరగా నిర్మింపబడివుండేవి. అచ్చట ఆవులమందలను కాచే కాపరులు నివసిస్తూ ఉండేవారు. వారు 'గోప్స్'గా పిలువబడేవారు. గ్రామాధికారిని 'గ్రామిక్'గా పిలువబడేవాడు. గ్రామములో చిన్నచిన్న తగాదాలను గూర్చి ఈ గ్రామిక్ తనపై అధికారికి తెలియజేస్తూ వుండేవాడు. కావున గ్రామిక్ గ్రామము యొక్క పరిపాలనా బాధ్యుడు. గ్రామ నివాసులనుండి రాజుగారికి చెల్లించవలసిన బాకీలను ప్రజల దగ్గరనుండి, గ్రామిక్ వసూలు చేస్తూ వుండేవాడని, మనువు తన రచనలలో చెప్పుచున్నాడు.

అనాది నుంచే భారతీయ సామాజిక వ్యవస్థలో మూలమైనది 'గ్రామం'. దీనిని గురించి ప్రామాణిక గ్రంథాలలో ప్రముఖంగా పేర్కొన్నారు. ఉదా: ఋగ్వేదాన్ని అనుసరించు (ఋగ్వేదము క్రీస్తుకు పూర్వం రెండో సహస్ర సంవత్సరకాలం (2nd millennium) ఉత్తరార్థానికి చెందినదని చారిత్రకులు భావిస్తున్నారు.) సంఘము గృహవ్యవస్థతో ప్రారంభమై గోత్రాలు, వంశాలుగా అభివృద్ధి పొంది గ్రామాలు, పట్టణాలు, నగరాలు చివరకు రాష్ట్రాలుగా ఆరోహణ క్రమములో వికాసము చెందింది. పల్లెప్రాంతానికి దేశములో ఇప్పటికి కూడా విస్తృతంగా వాడే పదము గ్రామము. ఒకే నివాస ప్రదేశాన్ని పంచుకొని ఉంటున్న అనేక కుటుంబాల సమూహాన్ని గ్రామపదము తెలియ జేస్తుంది. గ్రామానికొక అధిపతి ఉంటూ ఉండేవాడని ఋగ్వేదంలో పేర్కొన్నారేగాని, గ్రామ అంతర్గత నిర్మితిగాని వ్యవస్థానగాని లేదా బాహ్య సంబంధాల స్వరూపంగాని ఎట్లా ఉండేవన్న వివరాలు మాత్రం లేవు. వేదయుగాంతరం వెలువడిన సాహిత్యం ముఖ్యంగా పురాణాలు. ఆనాటి వాసయోగ్యమయిన ప్రదేశాలను గురించి కొంత వివరంగా చెబుతున్నాయి. మహాభారతము క్రీస్తు శకానికి ఇంచుమించుగా రెండు శతాబ్దాలు అటోయిటో ఉన్నది. పశువుల దొడ్లు (cattle farm) చిన్నచిన్న జనపదాలు, పరిసర నివాసాల రక్షణ నిమిత్తం దుర్గాలు, దుర్గం చుట్టూ విస్తరించే గ్రామాలు, పట్టము, నగరము వంటి, అనేక రకాలయిన నివాసస్థానాలను పేర్కొన్నది. గ్రామిణ విధానమూ అంతర్ గ్రామీణ వ్యవస్థ ఏవిధంగా ఉండేవో మహాభారతం ద్వారా ఛాయా మాత్రంగా ద్యోతకమవుతుంది. ఈ ఇతిహాసాన్ని బట్టి పరిపాలనకు ప్రధానమయిన అంశకము గ్రామము. దానికొక గ్రామాధిపతి ఉండేవాడు. అతడే ఆ గ్రామ నాయకుడు. ముఖ్య వ్యవహర్త. ఇతని బాధ్యతలలో ప్రధానముయినది గ్రామాన్ని చుట్టుకొని రెండలమైళ్ళులో ఉన్న గ్రామసరిహద్దులను సంరక్షించడం. కొన్ని కొన్ని గ్రామలను కలిపి ఒక సమూహంగా ఏర్పరచే పెద్ద మీద పరిపాలనా విధానము ఆధారపడేది. ప్రతీ సమూహానికీ వేర్వేరు నాయకులు ఉండేవారు. ఆ విధంగా ఏర్పరచిన పదిగ్రామాల సమూహము ఒక దశ గ్రామాధిపతి (Das - Gramani) నిర్వహణలో ఉండేది. అంతర్ గ్రామీణ వ్యవస్థలో యిది మొదటిది. ఇటువంటి రెండు సమూహాలు అంటే ఇరవై గ్రామాలు ఒక వింశాధిపతి (Vimsatipa) క్రింద ఉండేవి. నూరు గ్రామాలకు గ్రామశతాధ్యక్షుడు (Satgramani) ఉండేవాడు. చివరకు, వేయిగ్రామాలకు కలిపి ఒక అధిపతి (Adhipati) ఉండేవాడు. మహాభారతం తరువాత వచ్చిన గ్రంథాలు ఈ గ్రామీణ వ్యవస్థను ప్రస్తుతించినప్పటికీ, పురాతన భారతదేశంలోని గ్రామీణ, అంతర్ గ్రామీణ వ్యవస్థని గురించి అంతకుమించి ఎక్కువ విజ్ఞానాన్ని అందించలేదు. అయితే, హైందవ సమాజ నిర్మితికి స్వరూపానికి ఈనాటికి కూడా ఆలంబనంగా ఉన్న హైందవ శాసనం రూపొందించిన మనవు కాలము (క్రీ.పూ. 200 - క్రీ.శ. 200 మధ్య) రచనలలో గ్రామానికిచ్చిన స్థానాన్ని యిక్కడ క్లుప్తంగా ఉదహరించం అప్రస్తుతం కాదు. మనవు మూడు విధాలయిన నివాస స్థానాలను ఏర్పరచినాడు. గ్రామము (Village), పురము (Town),

నగరము. మనవు రచనలను బట్టి కూడా, పరిపాలనకు గ్రామమే కీలకమయిన కేంద్రము. ప్రతి గ్రామానికి వేరుగా వ్యవస్థ, అధికారులు ఉండేవారు. గ్రామానికి అధిపతి గ్రామాధికారి (Gramani). కుటుంబానికి, తెగకు, కాలానికి, గ్రామానికి సమానంగానే ఆసక్తి ఉన్న సామాజిక మత విషయిక జీవిత వివిధ రంగాలను అట్లాఉంచి, ఒకే కేంద్రంగా గ్రామానికి అనేక బాధ్యతలు ఉన్నాయి. కాబట్టి ప్రజోపయోగకరమైన బావులు, చెరువులు, బీళ్ళు, రిజర్వాయర్లు, కరకట్టలు, ఆవుల దొడ్లు, తోటలు, విహారోద్యానాలు మొదలయిన వాటి నిర్వహణ అజమాయషీ గ్రామంలోనే జరుగుతు ఉండేది. సుమారుగా ఒక వెయ్యి గ్రామాలు కలిస్తే అదొక దేశము. దాని అధిపతి సహస్రేశుడు (Sahasresa). ఇందులో అనేక విభాగాలు, ఉపభాగాలు ఉన్నాయి. నూరు గ్రామాలకు ఒక శతేశుడు. అప్పటికి, ఇప్పటికి ఎంతోకాలము గడచి పోయినా ఈనాటికి మన గ్రామీణ వ్యవస్థలో మనువు వివరించిన అనేక లక్షణాలు కొనసాగుతూనే ఉన్నాయి. నేటికి ఉపస్వతంత్రతి ప్రతిపత్తి (Semi autonomous) అట్లాగే ఉన్నది. ప్రతి గ్రామానికీ కొన్ని నిర్ణీతమై విధులతో, బాధ్యతలతో ఒక అధిపతి ఈనాటి వరకూ ఉంటూనే ఉన్నాడు. పది, ఇరవై గ్రామాలు కలిపి తమ ముఖ్యమయిన ఉమ్మడి సమస్యలు మొదలయిన విషయాలను చర్చించుకొని ఒక నిర్ణయానికి రావడానికి ఈనాటికీ జరుగుతూనే ఉంది. దాదాపు ఒక వెయ్యి గ్రామాలు కలసి ఒక ప్రత్యేక సంస్కృతిక చిహ్నమయిన ప్రాంతంగానో లేదా కనీస సంస్కృతిని ప్రతిబింబించేవి గానో రూపొందాయి. ఈ ప్రాంతంలోని గ్రామీణ సమాజానికి ఎడతెగకుండా అనేక సాధారణ సంస్కృతి లక్షణాలు, సాంఘిక రూపాలు, విలువలు ఉన్నాయి.

## 1.3. గ్రామము ఓ చారిత్రక తెగ :

గ్రామీణ సమాజములో గ్రామము ఒక భాగము. ఈ గ్రామము ఒక గుడారములాంటిది. దానిలో గ్రామీణ జీవితము యొక్క పరిమాణము సంపూర్ణము తేటతెల్లం చేస్తుంది. మరియు దాని యొక్క విధులును కూడా వివరిస్తుంది. అన్ని సాంఘిక అంశాలవలే గ్రామము కూడా ఒక చారిత్రిక తెగ. మానవ జీవిత పరిణామ క్రమములో గ్రామము ఒక స్థితిలో అత్యావశ్యకతగా మారినది. తదుపరి దీని వృద్ధి, అభివృద్ధి మానవ చరిత్రలో గట్టి పునాదులు వేసుకున్నవి. గ్రామము అనేక వేల సంవత్సరాల అనుభవాన్ని సాధిస్తూ, వ్యవస్థాక మార్పులు చెందుతూ వస్తుంది. పారిశ్రామికీకరణ తరువాత గ్రామము త్వరగా మార్పుచెందుతూ వస్తుంది.

## 1.4 గ్రామము - వ్యవసాయము :

చరిత్రలో వ్యవసాయము యొక్క పెరుగుదలతో గ్రామము పెరుగుదల ముడిపడివున్నది. గ్రామము యొక్క ఏర్పాటు వలన మనిషి సంచార మూకుమ్మడి జీవనము నుండి ఒక చోట స్థిరనివాసిగా మరాడు. వ్యవసాయ ఉత్పత్తి సాధనాల మార్పులే యిందుకు కారణం. తరువాత ప్రాంతాల స్థిరత్వం సాధ్యమైనది మరియు అవసరమైనది. ప్రపంచములో ఎక్కడైతే మనిషి సంచార వేట జీవనము నుండి, ఆహారము పోగు చేసికొనే స్థితి నుండి నాగలితో దున్ని, వ్యవసాయం సాగు చేసే స్థితిలో స్థిరపడ్డాడో, జంతువులతో వ్యవసాయాన్ని అజమాయిషీ చేసున్నాడో, మానవత్వం, సాంఘిక పరిశోధనతో ఒక కష్టసాధ్యమైన మరియు గడ్డు సమస్యగా మారినది.

నాగలి కనుగొనడంతో మనిషి స్థిరమైన వ్యవసాయాన్ని మెరుగు పరచి, ఖచ్చితమైన ఆహార సరఫరా మార్గాన్ని ఏర్పాటు చేసాడు. దానితో మనిషి యొక్క సంచార జీవనము సమాధి చేయబడినది. ఎక్కువ కాలం మనుష్యులు తమ ఆహారముకై మందలతో ప్రాంతానికి ప్రాంతనికి తిరగవలసిన అవశ్యకత లేకపోయినది. మనుష్యుల వ్యవసాయ రంగ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడినా ఒక ఖచ్చితమైన ప్రాంతముపై సంఘటిత గ్రామాలపై స్థిరపడిరి. వ్యవసాయ సమాజములు గ్రామములతోను తమ స్థిరమైన నివాసముగా, వ్యవసాయమును తమ ప్రధాన వృత్తిగా అమలలోకి వచ్చినవి. ఈ సంఘటన మానవాళి చరిత్రలోనే ఒక మైలురాయిగా వేయబడినది (నిలచి పోయినది). ఇది ఒక గొప్ప దశగా సాంఘిక ఉనికితో ప్రారంభించబడినది. సమాజానికి ఒక దృఢ నమ్మకాన్ని వ్యవసాయం కలిగించినది. సాంఘిక జీవనానికి మొదటి సారిగా, యింతకు ముందున్న పరిస్థితులకు వ్యతిరేకంగా స్థిరంగా ఆహార సరఫరా జరుగుతుంది, అన్న నమ్మకమును వ్యవసాయరంగము సమాజానికి కలిగించినది. వేట, చేపలవేట, పండ్లు సమీకరించడం. వలస వ్యవసాయం నుండి వచ్చు ఆహారం అసంపూర్తిగా వుంటుంటే, ఆహారధాన్యాలు, తదితర ఆహార ఉత్పత్తులు సాగువ్యవసాయము నుండి లెక్కకు

తగ్గట్టు ఉంటుంటే, అత్యవసర పరిస్థితులలతో నిలువచేయుట, ఉపకరిస్తు, భవిషత్ ఆహార భద్రతకు హామి యిస్తుంది. వ్యవసాయక దశలోమనిషికి జీవన పోరాటం నిరుపేక్ష స్థితులో తక్కువగా వుంటుంది. యికపోతే, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి ఒక స్థాయి వద్ద వ్యవసాయం అధిక ఉత్పాధికత కారణంగా సమాజములో ఒక వర్గము వారు ఆహార ఉత్పత్తిలో భాగస్వామ్యత అవసరము నుండి స్వేచ్ఛగా ఉంటారు. ఆ విధంగా వారు పారిశ్రామికరంగంపైన, మేథోపరమైన కార్యక్రములో శ్రద్ధ వహిస్తారు. యిది సాంకేతిక, కళలు, శాస్త్రాలు మరియు వేదాంత అంశాలు అభివృద్ధిని ముందుకు నడుపుతుంది. ఇది, నెమ్మదిగైనా, మానవత్వపు సాంఘిక నిర్వహణలో, బంధుత్వంపై ఆధారపడి నిర్వహణ కంటే, ఒక జాతిపై నిర్వహణ కంటే ప్రాంతాల బంధుత్వానికి మార్పు చెందుటకు ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చుటకు కారణమౌతుంది.

నాగరికత పై కారణంచేత వ్యవసాయ అభివృద్ధితో పాటు ప్రారంభమౌతుంది. 'గ్రామము' అనగా ప్రథమ నివాసంపడుట, లేదా సమూహ మానవ నివాసము మరియు వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి యొక్క వృద్ధి.

## 1.5 గ్రామాల సమూహాలు / గుంపులు :

ప్రపంచంలో వివిధ ప్రజలు, వివిధ ప్రాంతాలు చరిత్రలో వ్యవసాయం పెరుగుదల, వ్యాప్తితో వివిధ గ్రామాలు ఉద్భవించాయి. యిది ముఖ్యంగా ప్రజలు నివసించు వివిధ భౌగోళిక పరిస్థితుల మరియు పరిసరాలను బట్టి జరిగింది. తరువాత సాంకేతికత ఆర్థిక మరియు సామాజిక పరిణామముచే నాటి ప్రజలయొక్క గ్రామాలు బాగా మార్పు చెందాయి. యితర సమాజాల యొక్క ప్రభావము కూడా కారణమే.

గ్రామము యొక్క చరిత్ర, కాలము మార్పు అనేక రకాల గ్రామాల గూర్చి చెబుతుంది. ఉదా: సాక్సన్ గ్రామము, జర్మన్ మార్కు రష్యామిద్, సర్వతోముఖాభివృద్ధి భారతీయ గ్రామ్, ఫ్యూడల్ యూరప్ గ్రామము - జాతీయతలో అంతర్ భాగంగా, ప్రపంచ ఆర్థిక విధానములో భాగంగా మారింది. రకాలే U.S.A. గ్రామముగా, పాశ్చాత్య యూరప్ గ్రామముగా, వెనుకబడిన ఆధునిక ఆసియా దేశాలలోని గ్రామముగా, సోవియట్ యునియన్ గ్రామముగా సమ్మోహనా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడినవి. ఈ కారణంచేత గ్రామీణ సామాజిక విద్యార్థి గ్రామము గూర్చి తప్పక చదవాలి. గ్రామము ఒక గ్రామీణ సామాజిక వ్యవస్థ భాగంగా, అభివృద్ధికి స్థిరమైన స్థితిని చూపిస్తు, దానిలోని పెరుగుతున్న శక్తుల వలన మార్పనే ప్రక్రియ మరియు యితర సామాజిక వ్యవస్థలతో అంతర్గత సంబంధము గూర్చి చదవవలెను.

## 1.7 గ్రామాల సమూహాల వర్గీకరణ ప్రామాణికములు:

గ్రామాల సమూహాలను వర్గీకరణ చేయుటకు నిష్ణాతులైన సామాజికవేత్తలు అనేక ప్రామాణికాలు ప్రభోదించిరి.

1. మొదటి ప్రామాణిక ప్రకారం, మనిషి తనయొక్క సంచారిక పరిస్థితి నుండి స్థిరమైన గ్రామీణ జీవనము పెరుగుతున్న పరిస్థితుల్లో గ్రామీణ సమూహాలు వర్గీకరణ జరిగింది. అందుచేత గ్రామాలు మూడు వర్గాలుగా ఏర్పడినవి.

(i) వలస వ్యవసాయ గ్రామములు. ఎక్కడ ఒక ఖచ్చితమైన నిర్ణీత ప్రజా సమూహాలు కొన్ని నెలలు మాత్రమే నివసిస్తూవుంటారు.

(ii) సగం - శాశ్వత కాలముతో కూడిన వ్యవసాయ గ్రామాలు. ఇక్కడ ప్రజలు కొన్ని సంవత్సరములు మాత్రమే నివసించి, ఇక్కడ భూమి యొక్క సారం పూర్తిగా వినియోగించిన తరువత మరొక ప్రాంతానికి వలస పోయెదరు.

(iii) శాశ్వత వ్యవసాయక గ్రామాలు స్థిరపడిన ప్రజాసమూహాలు యిక్కడ తరతరాలుగా శతాబ్దవత్సరాలు నివసిస్తువుంటారు.

2 రెండవ ప్రామాణిక ప్రకారం గ్రామాలు రెండు రకాలుగా వర్గీకరించబడెను. (ఎ) ఉమ్మడి గ్రామాలు (బి) విడిపోయిన గ్రామాలు. ఈ ఉమ్మడి గ్రామాలలో వ్యవసాయదారులు క్లస్టర్స్‌లో నివసిస్తారు. గ్రామస్థలానికి ప్రక్కనే ఉన్న పొలాల్లో పనిచేస్తూ వుంటారు. యిక్కడ ప్రజలు అందరు కలసిమెలసి ఒకే నివాసప్రాంతంలో జీవించడము వలన వారు సుఖవంతమైన జీవితమును పెంపొందించుకొందురు. విడిపోయిన గ్రామములో వ్యవసాదారులు వారి వ్యవసాయ పొలాల్లో విడివిడిగా నివసించేవారు. వారి నివాస స్థలాలు విడిపోయాయి. వారి సాంఘిక జీవనం వివిధ రూపాలుగా మారింది.

3. మూడవ ప్రామాణిక ప్రకారం సాంఘిక తేడా, కదలిక మరియు భూమి యాజమన్యం ఆధారంగా గ్రామ సమూహాల వర్గీకరణ. ఈ ప్రామాణిక ప్రకారం గ్రామసమూహాలు ఆరు రకాలుగా వర్గీకరించబడినవి. 1. రైతు ఉమ్మడి అజమాయిషీ, 2. రైతు ఉమ్మడి కౌలుదారులు 3. వ్యవసాయదారు వ్యక్తిగత అజమానధారులు అయితే కొంత మంది కౌలుదారులు, వ్యవసాయ కార్మికులు కూడా యిందులో కలిసి వుంటారు. 4. వ్యక్తిగత వ్యవసాయ కౌలుదారులు. 5. ప్రైవేటు భూస్వామి యొక్క ఉద్యోగస్తులు. చివరిగా దేశము, దేవాలయము, నగర లేక ప్రభుత్వ భూస్వామి యొక్క కార్మికులు/కూలీలు మరియు ఉద్యోగస్తులు.

## 1.8 భారత దేశములో గ్రామ సమూహాలకై క్రమబద్ధకరమైన వర్గీకరణ :

పై వివరించబడిన ప్రామాణికముల ఆధారముగా ఒక సక్రమమైన గ్రామ సమూహాల వర్గీకరణ భారతదేశములో చేయబడినది. వాటి యొక్క చారిత్రిక వివరణ విలువైన భారతదేశ గ్రామ సమాజముల యొక్క విషయాన్ని తెలియ/అందజేస్తుంది. అదే విధంగా గ్రామీణ భారతదేశములో స్థిరపడే అనేక రకములైన సాంఘిక సంస్థల మరియు గ్రామీణ ప్రజలను ప్రభావితంచేసే బలమైన సంస్కృతి విధానాలను గూర్చి మంచి సమాచారాన్ని అందచేస్తుంది. పైన చెప్పబడిన మూడు రకాలైన గ్రామ సమూహాల పై సంపూర్ణ సంఖ్య, భారత గ్రామసమాజముల పెరుగుదల మరియు అభివృద్ధి గూర్చి వివరణ యిస్తుంది. చారిత్రకారులకు, సామాజికవేత్తలకు ఈ సమాచారము ఎంతగానో ఉపకరిస్తుంది. గ్రామీణ పునర్నిర్మాణాదులకు అవసరమైన సాంకేతిబద్ధ పథకాల అమలుకు, భారత సమాజానికి అవసరమైన సూత్రాల ఏర్పాటుకు పైన యిచ్చిన వివరణ సమాచారము ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈ విధముగా అనేక గ్రామాలు కలసి ఒక ప్రత్యేక సంస్కృతిక చిహ్నమయిన ప్రాంతంగానో లేదా కనీసం ఉపసంస్కృతిని ప్రతిబింబించే విధంగానో రూపొందాయి. ఈ ప్రాంతంలోని గ్రామీణ సమాజానికి ఎడతెగకుండా అనేక సాధారణ సంస్కృతి లక్షణాలు, సాంఘిక రూపాలు, విలువలు ఉన్నాయి.

అయినప్పటికీ, భారతీయ గ్రామీణ సమాజము స్తబ్ధంగా ఉందనిగాని, కాలనుగుణంగా మర్పుచెందడం లేదనిగాని, భావించడానికి వీలులేదు. కాలంతో పాటు చారిత్రక, సామాజిక శక్తులు కలగాపులగమై గ్రామీణ సమాజల స్వరూప స్వభావాల మీద అనేక చెరగని ముద్రవేసినాయి.

ఈనాడు 'భారత పల్లెసీమ' ను గురించి, భారతీయ రైతును గురించి మాట్లాడటం పరిపాటి. దేశంలో పల్లెప్రాంతాలన్నింటిలో సమస్యలన్నీ చాలా వరకు ఒకే రకంగా ఉంటాయి అన్న మాట నిజము. భారత ఉప ఖండమంతటా కూడా గ్రామమనేది సామాజిక కేంద్రంగా, సాంస్కృతిక కేంద్రంగా ఒకే విధమయిన వ్యవస్థనూ విలువలను పొంది ఉన్నదనే అభిప్రాయానికి రావడానికి అవకాశమున్నది. అయితే ఈ విధమైన అభిప్రాయానికి రావడమంటే అతిక్లిష్టమైన విషయాన్ని, సులభమైన సమస్యలను చక్కగా అవగాహన చేసుకోవాలంటే వాటిని కొన్ని స్పష్టమయిన విభాగాలుగా వర్గించడం అవసరము. అటువంటి వర్గీకరణకు కొన్ని ప్రాతిపదికలను తీసుకొనవలె. అందులో దిగువ ఉదహరించినవి కొన్ని:

(i.) పరిమాణము, భూమి విస్తీర్ణము
(ii.) నరవర్గ సంఘటనము, కులవ్యవస్థ
(iii.) భూస్వామ్య నమూనా
(iv.) అధికార నిర్మితి, ఆదిపత్యము, అంతస్తులు (Power hierarchy)
(v.) వేర్పాటు స్థాయి (Degree of isolation)
(vi.) స్థానిక సంప్రదాయాలు.

భారత దేశంలో ప్రతి సంస్కృతీ ప్రాంతంలోను ఆ ప్రాంతంలో గ్రామాల ప్రమాణము, జనాభాల విషయంలో ఆ గ్రామాల వర్గీకరణకు వేరువేరు పేర్లు ఉన్నాయి. హింది మాట్లాడే ఉత్తర మధ్య భారతదేశంలో ఖెదా (పాలెము) గావ్ (గ్రామము) కస్బా (పెద్ద

గ్రామము) వీటికి గల తేడా స్పష్టంగా కనిపిస్తుంది. హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగు మాట్లాడే తెలంగాణా ప్రాంతంలో కూడా గుంపు, సమూహం, మజ్రా, గ్రామము వీటికి గల పరస్పర తేడాలను చూపడం జరిగింది. గుంపు లేదా గుడాం అంటే కొద్ది సంఖ్యలో ఉన్న గుడిసెల సమూహము. మజ్రా అంటే మరికొంత పెద్దదయిన శివారు. ఇక మూడోది అసలు గ్రామము. ఈ మూడో గ్రామీణ నివాసస్థానాల మధ్య బేధాలు వాటి పరిమాణానికి, జనాభాకి మాత్రమే పరిమితం కాలేదు. మూడు 'జానపద సమాజానికి' చెందినవనే చెప్పవచ్చు. కాని వాటి అంతర్ వ్యవస్థలోనూ, ఆర్థిక స్వయం సమృద్ధిలోనూ, బయట ప్రపంచంతోఉండే సర్దుబాట్లు విషయంలోనూ, విశాల గ్రామ సమాజంలో వాటికి ఉండే పరపతి, హోదాలలోనూ, అవి ఎంతో భేదిస్తాయి. వీటన్నింటిని ఒకే దృష్టిలో చూచే ప్రయత్నం చేయడం ఏమాత్రం జరిగినా గణనీయమయిన సామాజిక యదార్థాలను మరుగుపరిచినట్లే అవుతుంది. పెద్దగ్రామాలలో నివసించేవారు. తామే గ్రామీణ సమాజానికి నాయకులమనీ, చిన్న గ్రామాలవారు తమకంటే. తక్కువ వారనీ, మరియు తక్కువ నాగరికులనీ, గూడాలలో ఉండే వారు మొరటువారనీ భావిస్తు ఉంటారు. చిన్న పల్లెలో ఉండేమనిషి పెద్ద గ్రామాల వారి పద్ధతులను అపనమ్మకంతోనూ, విమర్శనాత్మకంగాను చూస్తాడు. కాని అతని అంతరాత్మలో వారంటే భక్తి, గౌరవము రెండు ఉంటాయి. ఇతడు తన పల్లె కంటే చిన్న పల్లెలో నివసించేవారు మొదటవారనుకొంటాడు. సమాజాములో శ్రమ విభజన అనేది చాలా వరకు సాంప్రదాయికంగా వస్తువుల కుల వృత్తుల మీద అధారపడి ఉన్నందన, వ్యవసాయ కార్యకలాపాలకే కాకుండా, సామాజిక, మత సంబంధమయిన జీవిత విషయాలలో కూడా వివిధ కులాల కృషి అవసరమవుతుంది. పెద్ద గ్రామము జనాభాలో అన్ని వృత్తులకు చెందిన కులాలు ఉన్నాయి కాబట్టి, అక్కడ ఆర్థిక, సాంఘిక మత జీవిత విషయాలలో చిన్న గ్రామాలలో కంటే ఎక్కువ సమన్వయము, స్వయం సమృద్ధి కన్పిస్తుంది. చిన్న గ్రామాలలో కొన్ని వృత్తులకు చెందిన కులాలు లేనందువల్ల ఇతర నివాసస్థలాల మీద అధారపడవలసి రావచ్చు. ఎక్కువ కులాలు, అధిక జనాభా, స్వీయ సమస్యల క్లిష్టత పెద్ద గ్రామాలలో కొన్ని వృత్తులకు చెందిన కులాలు లేనందువల్ల అక్కడ వ్యవస్థ చిన్న గ్రామాలలో ఉండేదానికంటే భిన్నము. నిజానికి కొన్ని కొన్ని చిన్న చిన్న పల్లె, పల్లెలను, శివార్లను పెద్ద గ్రామాలకు అనుబంధమైనవిగా కూడా పరిగణించడం జరగవచ్చు. సొంత విషయాలలో ఎంతో స్వేచ్ఛ ఉన్నా, పొరుగున ఉన్న పెద్ద గ్రామస్థుల అభిప్రాయాల ప్రభావం చాలా వరకు వారిమీద పని చేస్తుంది.

గ్రామాలలో నరవర్గాల, భాషల సంఘటన, కులవ్యవస్థ దాని స్వభావాన్ని నిర్ణయిస్తాయి. పూర్తిగా గిరిజనులతో కూడిన గ్రామ లక్షణాలు, స్వరూపము సమస్యలు మిశ్రమ జనాభా ఉన్న గ్రామ లక్షణాలు, స్వరూపము, సమస్యలకు చాలా భిన్నము. గిరిజన గ్రామము అధికార రూపురేఖలతో ఏకత్వ లక్షణం పొంది ఉంటుంది. ఆ గ్రామానికి సంబంధించిన ఆచారాలు, సంస్కృతి మొదలయిన వ్యవహారాల మీద గిరిజనుల ఆధిపత్యానికి తిరుగులేదు. అయితే మిశ్రమ జనాభా అంటే ఒకవంక గిరిజనులు, ఇంకొక వంక హిందూ కులాలు లేదా వేర్వేరు భాషల మాట్లాడే రెండు విభిన్న సంస్కృతులు ఉన్న సమాన హిందూ కులాలు వర్గాలు గానీ లేదా హిందువులు, ముస్లిములుగాని, ఒకే గ్రామంలో ఉంటే, దాని అంతరంగిక వ్యవస్థ, అధికారము మొదలైన వాటి స్వభావము వేరుగా ఉండి తీరుతుంది. గ్రామ జనాభాలో విభిన్న తరగతుల వారు సంఖ్యలోనూ, ఆర్థిక స్థోమతలోను సరిసమానంగా ఉన్నప్పుడు సాధారణంగా ఆ వ్యవస్థ సమాఖ్య (Federal) పద్ధతిని పోలి ఉంటుంది. ఈ వ్యవస్థలో ప్రతి సంస్కృతి వర్గము, అనివాస స్థానంలో కొంత వరకు స్వతంత్ర ప్రతిపత్తితో ఉంటుంది. ఈ వర్గాలు అన్నింటి నుంచి జతపరిచిన సమిష్ఠి ఆధిపత్యానికి ఆ గ్రామ సమాజానికంతటికీ వర్తించే అప్రతిహతమయిన అధికారాలు ఉంటాయి. కులాల మధ్య వైషమ్యాలు తీవ్రరూపంలో కొనసాగుతున్న చోట్ల, ఆగ్రామంలో కులాల సంఘటన ఏ విధంగా ఉంటుందో దానిని బట్టి అక్కడ సముహానికి మరో సమూహానికీ ఉండే సమాయోజనము నిర్ణయమవుతుంది.

## 1.8 గ్రామీణ సమాజము :

సామాజిక శాస్త్రభాషలో సామాజిక వ్యవస్థ (Society) తరువాత ప్రధానమైనది సమాజము (community). ఈ పదాన్ని, ముందుగా స్థిరనివాసాన్ని ఏర్పాటు చేసుకొన్న గ్రామానికి, నగరానికి, తెగ మరియు జాతీయతకు వర్తింపజేయవచ్చును. ఎక్కడైతే ఒక తెగ చెందిన సభ్యులు ఒకే రాజ్యంలో వుంటారో దానిని సమాజముగా పిలవవచ్చు. యిది ముఖ్యంగా ఆ రాజ్యం ఆ సభ్యుల మధ్య సత్సంబంధాన్ని చూస్తూ వుంటుంది. జాతీయసామాజిక జర్మనీవలె, సోవియట్ యూనియన్‌వలె, వాటి జాతీయ జీవనం ఒకరకమైన ఆర్థిక వ్యవస్థను స్థాపిస్తుంది.

ఈ సమాజములను గొప్ప సమాజము, పెద్ద భారీ విశాలమైన సమాజము మరియు చిన్న సమాజములని 3 రకాలుగా విభజించవచ్చు. జాతీయతతోగానీ, ప్రపంచ రాజ్యముగానీ గ్రామాన్ని, యిరుపొరుగుతాన్ని, రూపుమాపలేవు. నాగరికత వున్న పౌరులను బట్టి, గొప్ప మరియు చిన్న సమాజములు మనకు అవసరమైనవి. గొప్పలేకపెద్ద సమాజములు అనగా అవకాశాన్ని, స్థిరత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను, నిరంత ఉత్సాహవంతులైన ధనవంతులను; బాగా భిన్నమైన సంస్కృతిని మనకు సమకూరుస్తుంది. భారీ సమాజము(లు) శాంతిని, సంరక్షతమ, దేశభక్తిని, కొన్ని సందర్భాలలో యుద్ధాన్ని, మోటార్ వ్యవస్థను, ఆకాశవాణి వ్యవస్థను మనకు కల్పిస్తుంది. చిన్న సమాజము దగ్గరతనాన్నిగా, ఎక్కువ బంధుత్వాన్ని, సంతృప్తిని, స్నేహితులను, స్నేహాన్ని, ఎదురెదురు శత్రుత్వాన్ని, స్థానిక గర్వాణ్ని కలిగిస్తుంది.

ఒక అసోషియేషన్ ఒక సమాజముకాదు. కాని సమాజములో అది ఒక నిర్వహణా వ్యవస్థ మాత్రమే. దీనికంటే సమాజము పెద్దది. అందులో నిర్వాహణా వ్యవస్థ పెరుగుతూ వుంటుంది. అయితే కొన్నిసందర్భాలలో ఈ అసోషియేషన్స్ సమాజాలుగా మారవచ్చు. ఉదా: 17వ శతాబ్దములో కొన్ని వ్యాపారసంస్థలు సమాజములుగా మార్పుచెందినవి. మరియు మిలటరీ గుంపులు కూడా సమాజములుగా యిదే కాలములో మార్పు చెందినవి. సంస్థలు కూడా అసోషియేషనులవలె సమాజములతో (ఏర్పాటు) స్థాపించబడతాయి / చేయబడతాయి. ఉదా: పండగలు, కర్మకాండాలు, వంటి సంస్థలను సమాజములు ఏర్పాటు చేస్తాయి. సమాజము మానవ సమూహాలను సమ్మేళన చేసే గొప్పవ్యవస్థ. యిచ్చుట, వ్యక్తియైన సభ్యుడు తన జీవితము సంపూర్ణము సాగించుకొంటాడు. ఈ సమాజము సర్వతో సమృద్ధి కలిగినదై వుండనవసరము లేదు. నిజంగా సమాజముతో నగరకత దానితో సత్సంబంధిత భాగంగా తయారవుతుంది.

సమాజమునకు సమాచారములకు సంబంధాన్ని అనేక విధాలుగా విశదీకరించవచ్చు. సమాజము తరుచుగా తాత్కాలిక రవాణాతో పెరుగుతూ వుంటుంది. ఎక్కడైతే ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాల భౌగోళిక పరిస్థితులతో మమేకమౌతాయో అక్కడ ఒక స్థిరవాసము జరుపుతుంది. ఆ విధంగా ప్రపంచములో అనేక నగరములు భౌగోళికంగా తీరులో పెరుగుతూ వచ్చాయి.

సమాజమునకు స్థానికంతో సంబంధముంటుంది. దీనికి ఒక ప్రత్యేకమైన లక్షణము వుంటుంది. అనగా సాధారణమైన భూసారం జీవితమును పంచుకొనె దోరణి కలిగివుంటుంది. సమాజములు ప్రాంతాలతో సంబంధం, వాటి యొక్క ముఖ్యమైన శ్రద్ధకి సంబంధించి వుంటుంది.

ప్రతి సమాజము ఒక బహిర్గతమైన వ్యవస్థాపక లక్షణం గూర్చి చెబుతుంది. ఒక దేశము అనగా కేవలం పట్టణములు, నగరములు యొక్క సంఖ్యకాదు. రాజధాని, ప్రత్యేక ప్రాంతాలు, వాటి సంబంధాలు కూడా ఆదేశము కలిగి వుంటుంది.

## 1.9 భారతదేశ గ్రామీణ సమాజములు :

మెట్‌కాఫే మరియు మైనేల యొక్క పరిశీలనలబట్టి భారతదేశ గ్రామీణ సమాజములు మార్పు చెందలేదు, అన్న విషయాన్ని అంగీకరించవలసిందే అని మన చరిత్ర చూపిస్తుంది. పడమర భారత సమాజములకు ఉత్తర భారత సమాజాలకు తేడావున్నది. దీనికి కారణము ఉత్తర భారత సమాజములు మార్పుచెందినవి కొన్ని అంశాల వలన, పడమర భారత సమాజములు మార్పుచెందలేదు. ఎందుకంటే పైన చెప్పిన అంశాలు ఈ సమాజములో అమలు చేయకపోవుట వలన, మనము నిజంగా గుర్తించి ఎలిపిన్‌స్టోన్ మరియు మెట్‌కాఫే రోజులు నుండి కూడా ఈ గ్రామీణ సంస్థల మార్పు ఒక శూన్యంగానే మిగిలిపోయింది. వాటి యొక్క పాలనా విధానం మర్చిపోబడినది మరియు అది ఒక శూన్యంగా విడిచిపోబడినది. ముస్లిం మరియు బ్రిటిష్ ప్రభావాలు వలన జరిగిన మార్పులు కూడా భవిష్యత్‌లో నడపబడలేదు. హిందూ కాలములో కూడా మార్పులు సంభవించలేదు. ఉదా: బ్రహ్మానిక్ యుగములో వేదిక సభ ఏ విధంగా క్రింది దిగజారినదో మనము పరిశీలించితిమి. మౌర్య సామ్రాజ్యవాదంతో స్థానిక సలహా సంస్థలు, పంచాయితీ సంస్థలు తిరోగగమనం చెందాయో మనము పరిశీలించాము. పూరాతన రోజులలో ప్రభువుల జమా ఖర్చులు నివేదికలు కూడా ఉండేవికావు. తరువాత రోజులలో పరిగణలోకి అవి వచ్చినవి. పెద్దల యొక్క సలహా సంఘములు కూడా వుండేవి కావు. ఆ తరువాత

వాలభి కాలములో పరిగణలోకి వచ్చినవి. ముగింపులో చెప్పాలంటే అంతర్గత మరియు బహిర్గత శక్తులు మాత్రమే భారతదేశ గ్రామీణ సమాజములలో మార్పులు తీసికొచ్చినవి అని మన చరిత్ర చెబుతుంది. మహామ్మదీయులు ప్రభావము కూడా శక్తివంతమైనదేమి కాదు. అందుచేత గ్రామీణ సంస్థల యధావిధిగానే వుండిపోయాయి. కాని ఈ సమాజముల యొక్క వృద్ధిని మాత్రమే ఆశక్తులు బందించి వేశాయి మరియు సమాజముల యొక్క సామర్థ్యాన్ని హీనపరిచినవి. బ్రిటిష్ ప్రభావము అన్ని విధాలుగా ఈ సమాజములపై అధికారము చలాయించాయి. కానీ చాల గ్రామీణ సంస్థలను నాశనము చేసినది. గ్రామాధికారి (పెద్ద) అయన యొక్క పెద్దరికాన్ని సంపూర్తిగా కోల్పోయాడు. జమాఖర్చులఖాత వంశపారంపర్యంగా మూత వేయబడినది. గ్రామీణ సలహా సంఘము హెచ్చుకాలము అమల్లో లేదు. పంచాయితీ అన్నది వినబడకుండా పోయినది. గ్రామీణ నిధి పూర్తిగా నాశనమైనది. గ్రామము యొక్క జీవితం చాలా వరకు యధావిధిగానే మిగిలిపోయింది. ప్రజలు యింకా తమ భూములు దున్నుకుంటూ, పాత పద్ధతిలోనే పంటలను పండించుకుంటూ వున్నారు. అయినప్పటికి యిక్కడ చాలా మేరకు త్వర త్వరగా మార్పులు వచ్చాయి. అందుచేత భారతదేశ గ్రామీణ సమాజములు మార్పుచెందలేదా అన్న సిద్ధాంతం పూర్తిగా నిరాధారమైనదని మన చరిత్ర పాఠాలు మనకు చెబుతున్నాయి.

అదే విధంగా, మెట్ కఫే అలోచన ప్రకారంగా మనదేశ గ్రామీణ సమాజములు ఎప్పుడు కూడా చరిత్రకాలంలో గణతంత్రాలు (Republic) కావు అన్నది చరిత్ర చెపుతుంది. వేద కాలములో యించు మించుగా గ్రామ సమాజము ఒక స్వాతంత్రము గణతంత్ర సమాజంగా గోచరిస్తుంది. కానీ నిజానికి ఆ సమాజము ఒక పెద్ద రాజకీయ వర్గానికి ఎప్పుడూ కింద స్థాయి సంస్థగానో లేదా అందులోని ఒక భాగమై వుండేది. జాతక్ (Jataka) కాలములో ఏవిధంగా పన్నులు మరియు కఠిన నేరస్తులు కేంద్ర ప్రభుత్వాలకు పంపబడ్డాయో మనము పరిశీలించవచ్చును. మౌర్యుల కాలమును మన పరిగణలోకి తీసికోకపోయినా, ఎందుకనగా అది ఒక సామ్రాజ్యవాద కాలమే అయినా అచ్చట గొప్పతనమున్నది. కానీ ఈ గ్రామ సమాజము, వల్లభ, చాళుక్య, రాష్ట్ర కుటాల మరియు యాదవ రాజులకాలములో రాజ్యములో ఒక భాగముగా (యూనిట్‌గా) నిరంతరము వుండినది. అంతేగానే గణతంత్ర సమాజముగా లేదు. చెల్లింపులలో కొంత ఈ గ్రామ సమాజానికి చెల్లించె మంజురా పత్రము అధికారాలు నుండి పొందుతూ ఉండేది. అందుచేత కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ క్రింది ఈ సమాజం వుంటూ వుండేది. గ్రామాలే గణతంత్రాలైతే గ్రామాధి కూటములకే (Gramakutas) నేరుగా చెల్లింపులు యివ్వబడివుండేవి. జిల్లాధికారులు, విభాగాధికారులే సాధారణ పర్యవేక్షణ ఈ గ్రామసమాజములుపై చేస్తూవుండేవారని అందుచేత రాష్ట్ర కూటల మరియు వైశ్య పతలకాలములో చెల్లింపులు నేరుగా గ్రామ కుటములకే మంజూరు చేయబడేవి. పది గ్రామలపై అధికారికి గ్రామ పెద్దమనిషి ఏ విధంగా తీవ్రమైన కేసులను నివేదించేవాడో స్మృతులు తెలియచేయుచున్నవి. ఈ పది గ్రామాలపై అధికారి ఇరవై గ్రామాలపై అధికారికి నివేధికను సమర్పించేవాడు. చివరగా సుక్రంతి రాజుగారికి తెలియ జేస్తూ, గ్రామాలన్ని రాజుగారు పరివేక్షించమని కోరేవాడు.

కేంద్ర ప్రభుత్వం తన యొక్క అవసరాలు, యిబ్బందులకు అనుకులంగా ఏ విధంగా భూమి నుండి వచ్చేరాబడిని మార్చుకొనేదో స్మృతులు (Smritis) చెబుతున్నాయి. సమాజ రక్షణకు పోలీసు మరియు మిలటరీ విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తువుండేది. అదే విధంగా ప్రజా పనుల విషయములో కూడా కేంద్ర ప్రభుత్వము నుండీ గ్రామ సమాజం సహాయం పొందుతూ ఉండేది. గ్రామీణ సమాజములను చిన్న స్వాతంత్ర్య గణతంత్ర సమాజములుగా పిలవడానికి కూడా అవకాశము లేదని చరిత్ర నిజాలను సమర్థిస్తున్నది.

గ్రామ సమాజ గణతంత్రము మరియొక్క దురదృష్టకరము. ఇది ప్రజాస్వామ్య భావనను వ్యక్తపరుస్తుంది, సమాన హక్కులు కల్పిస్తుంది. మరియు సార్విత్రక ఎన్నికలను తెలియజేస్తుంది. కానీ యిటువంటివి ఏవి కూడా ఈ మన గ్రామ సమాజములో సంభవించలేదు సమానత్వము అనే అభిప్రాయం (అలోచనే) లేదు. మనం ఈ అధునిక రోజులలో ప్రజస్వామ్య భావనలను, మర్చి పోలేము. ఈ భావాలు ఎప్పుడు, మన గ్రామీణ సమాజాలకు అడ్డుకాదు అని మరువరాదు.

పురాతన భారతీయ సామాజిక వ్యవస్థలో చిన్న మరియు సర్వసమృద్ధి గ్రామ సమాజములుండుట ఒక నిగూఢమైన లక్షణము. ఈ అంతర్భాగ తెగ సమాజమును గూర్చి మనము మాట్లాడి/చర్చిద్దాం. మార్క్స్ వివరించిన గ్రామ సమాజములు ఈ సమాజములు,

చిన్న మరియు అమితమైన సాంప్రదాయ భారతీయ సమాజములు. యివి సాధారణ భూమి మిక్కిలి ప్రేమ భక్తిపై ఆధారపడినవి. వ్యవసాయం మరియు చేతివృత్తి గౌరవముపై, ప్రత్యమ్నాయములేని శ్రమవిభజనపై ఆధారపడినవి. ప్రారంభించబడిన ప్రతీ కొత్త సమాజానికి శ్రమవిభజన సేవ చేసినది. ఆక్రమించుకొన్న వందలవేల ఎకరాల ప్రాంతాలు. ఒక్కొక్కటి ఒక సంపూర్ణమైన, కావలసిన ఉత్పత్తి విధానాన్ని ఏర్పాటుచేసినవి. ఈ ఉత్పత్తిలో ఒక ప్రధానమైన భాగము ప్రత్యక్షంగా ఉపయోగించుటకు విడిగా నిర్ణయించబడినది. ఒక సరకు రూపములోనే తీసికొనబడినది కాదు. అందుచేత ఉత్పత్తి యిక్కడ, శ్రమ విభజనలో, ఒక స్వతంత్ర కలిగినదై వున్నది. ఈ భారత సమాజక వ్యవస్థకి శ్రమ విభజన ఒక సంపూర్ణమైనది మరియు సరకులను మార్పిడి చేయుటకు కారణమైనది. ఈ సరకు మాత్రమే మిగులుగా తయారైనది ఎవరిచేతులలోనైతే ఈ ఉత్పత్తుల కనుగొనబడినవో, భారత యొక్క వివిధ భాగములో ఈ సమాజములు యొక్క రాజ్యాంగము మారుతూ వున్నది. ఈ భాగాలలో సౌలభ్యంగా సాధారణంగా భూమి దున్నబడినది, ఉత్పత్తి వివిధ సభ్యులు మధ్య విభజించబడినది. అవే సందర్భాలలో ప్రతీ కుటుంబములో నూలు వడుకుట, నేతనేయుట అనుబంధ పరిశ్రమలుగా నడపబడేవి. ప్రక్క ప్రక్క గ్రామప్రజలతో తమతో నివసిస్తూ ఒక వృత్తిని స్వీకరిస్తున్న ముఖ్యనివాసియైన న్యాయ నిర్ణేతను, పోలీసును, పన్నుల సమకూర్చేవాడిని కనుగొనవచ్చును. దున్నడం/వ్యవసాయక లెక్క జమా చూసేవాడు, నేరస్తులను విచారించేవాడు, బాటసారులను గ్రామముచేరే వరకు రక్షించేవాడు, యిరుగు పొరుగు సమాజములను రక్షించే తమ గ్రామసమాజ సరిహద్దుల కాపలదారుడను, నీరుమోసేవాడును, సాధారణ చెఱువుల నుండి సాగు నీటి పంపిణీ చేసేవాడును. మతపరమైన సేవలందించే బ్రహ్మడును (పురోహితుడును), బడి ఉపాధ్యాయుడును, పంచాంగం చూసే బ్రహ్మతును, జ్యోతిశ్యం చూసేవాడును. విత్తనములు వేయుకాలము, వ్యవసాయ పనులు చేయుటకు మంచి, చెడదినములను చూసేవాడును. వ్యవసాయ పనిముట్లు చేయు కమ్మరి, వడ్రంగి వాళ్ళను, గ్రామములలో కుండలను చేయు కమ్మరివాడను, క్షవరము చేయు మంగళవాడను, మరియు బట్టల ఉతుకు చాకలివాడను సమాజమంతా వారిపై వ్యయాన్ని భరిస్తు వారందరిని పోషించేవారు. ఒకవేళ జనాభా పెరిగినట్లేతే పాత సమాజం సమూనాలో మరియొక్క కొత్త సమాజాన్ని నిర్మించుకొనేవారు. వీరందరు ఎవరు ఆధీనంలో లేని భూమిపై నివసించేవారు. ఈ సమాజ యంత్రాంగమంతా శ్రమ విభజన అనే పద్ధతిపైనే తమ కార్యక్రమాలని నిర్వర్తించేవారు. మనష్యులతో తయారు చేయు వస్తువుల విభజన మాత్రం అసంభవముగా వుండేది. వడ్రంగి మరియు కంసాలి వాళ్ళకు తగిన మార్కెట్ వుంటేది. అందుకుగాను ప్రతీ గ్రామములో దాని పరిమితిని బట్టి ఒకరు కాకుండా యిద్దరు లేక ముగ్గురు వడ్రంగి పని వారు మరియు కంసాలి పని వారుండేవారు. సమాజములో శ్రమ విభజనను క్రమ: బద్ధీకరణ చేసే న్యాయచట్టము, అమితమైన సహజ న్యాయముతో పనిచేస్తూవుండేది. అందుచేత ప్రతీవ్యక్తి యంత్రికంగా వుండేవాడు. వారివారి చేత వృత్తులను సాంపప్రదాయ పద్ధతిలో స్వాతంత్ర్యంగా నిర్వర్తించేవారు. యిట్టి నిరాడంభరమైన, సర్వతోభివృద్ధి కలిగిన సమాజములు ఊహించిన రీతిలో నాశనమైనవి. వెనువెంటనే మరల పుంజుకున్నాయి. మరి ఆ సమాజములు మార్పుచెందలేదు. ఆసియా రాజ్యాలలో వున్న గ్రామాలలో మరిమార్పు కానరాలేదు. రాజకీయ ఆకాశంలో ఈ గ్రామ సమాజములో ఆర్థిక అంశాలు యధావిధిగానే నిలచిపోయాయి. సహకార జీవితం చాలా ముఖ్యమైనది. అదియ భూస్వామ్య వ్యవస్థ ఈ సమాజములో రూపు మాసి పోయినది.

భారత గ్రామీణ సమాజము టియోటినిక్ పట్టణ పోలికలను కలిగి ఉన్నది. ఈ సమాజము పట్టణ సమూహాలతో బలంగాను ఎక్కువ సంఖ్యలో ఉండేవి. ఈ పట్టణాలలో ఒకే రక్తసంబంధీకులతో కుటుంబాలు కలిసి మెలిసి ఉండేడివి. వీరిలో సంయుక్తంగా భూమి సొంతదారులుగా ఉండేవారు. ఎవరైతే భూమిపై అధికమించేవారో వారిమధ్య ఆ భూమి పంపిణి చేయబడేది లేదా అనూత్రమీదిగానీ ఆ భూమి సాగుచేయబడేది. సంబంధమున్న వర్గాలలో కొన్ని ఆలోచనలుండేవి. ఆ విధంగా ఈ వర్గాల బాధ్యతలు సభ్యుల ఒక్కొక్కరు సహాయం చేసుకుంటూ, నిర్వర్తించుకునేవారు. కాని భారత గ్రామీణ సమాజము జీవించే సంస్థ అంతేగాని మరణించినది కాదు. మార్పులో మార్పబడిన అనేక కారణాలు భారతదేశంలో గుర్తించబడినవి కాని గ్రామీణ సమాజము దేశముయొక్క ఎక్కువ భాగంలో నిమిడీకృతమవలేదు. ప్రాంతాలుగా విశాలంగా విడిపోయింది. ఈ పోలిక భారత సమాజము యూరప్ మార్క్స్ మధ్య ఉన్నట్లు వాన్‌మౌరర్ పరిశీలించాడు. ఈ ప్రాముఖ్యతను మార్క్స్ మరియు ఏంజెల్స్ ఇప్పటికి విశదీకరించారు. భూమిపై సంయుక్త అధికారం విషయంలో భారతదేశ తెగల వ్యవస్థలో ఉన్నట్లే టైయోటోనిక్ మార్క్‌లో ఉన్నది.

భాదన్‌పొవెల్ ఉద్దేశ్యం ప్రకారం భారత గ్రామము రైతువారి పద్ధతి సర్వసాధారంణగా కలిగి ఉండెడిది. ఆయన ఉద్దేశ్యం ప్రకారమే భారతదేశాలల్లోని రెండవ రకమైన సంయుక్త, ఉమ్మడి గ్రామాలు కూడా కలిగి ఉండేవి. ఆయన ప్రకారం ఉమ్మడి గ్రామాలు 2,18,170 చ॥మైళ్ళు మరియు రైత్వారి గ్రామాలు 5,75,313 చ॥మైళ్ళు కలిగి ఉండేవి. దీని ప్రకారం ఏ ఒక్క రైత్వారి గ్రామము కూడా సాధారణ పెద్దరికము యొక్క లక్షణము కలిగి ఉండలేదు. కాని విశాలమైన ప్రాంతములు మాత్రము ఈసాధారణ పెద్దరిక లక్షణములు కలిగి ఉండేవి. ఈ రైత్వారి పద్ధతి గ్రామాలల్లో తెగల సమానత్వం ఉండేది అందుచేత అచట ఉమ్మడి జీవితం ఉండేది. ఆ గ్రామాల్లో బీడు భూములను అన్ని ఇండ్లుగా, ఎస్టేట్స్‌గా విభజింపబడేవి. కొంతకాలానికి వాటిని మరలా మార్చేవారు. ఈ రెండవసారి విభజన సమానత్వం కోసమని చేయబడేది. భారతదేశములో 17వ. శతాబ్దములో యాత్రచేసి ఐరోపా ప్రయాణికులు ఔరంగజేబు దర్బారును సందర్శించిరి. వారి ప్రకారము నాటికి భారతదేశములో ప్రైవేటు భూసంపదలేదు. ఈ సమస్య సంపూర్తిగా తెలుసుకొనుట నేటికి కష్టంగానే వుండిపోయినది. అయితే నాటి తెగల జీవన విధానము ఒక గొప్ప సాంప్రదాయ బద్ధమైన సామాజిక వ్యవస్థ ఏర్పాటుకు ఉపకరించినదని మనము వాదించవచ్చు.

హెగెల్ ప్రకారము ఒక గ్రామము యొక్క మొత్తం ఆదాయం రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒక భాగము రాజుకు మరియొక్కటి వ్యవసాయదారులకు సంబంధించినవి. అయితే తక్కిన వారు న్యాయ పెద్ద, పూజారి, పంచాంగం చెప్పిన వ్యక్తి, వడ్రంగి, కంసాలి మొ॥వారు. వారి వారి నిష్పత్తిలలో ఆ గ్రామ ఆదాయాన్ని పొందేవారు. ఈ ఏర్పాటు శాశ్వతంగా వుండాలి మరియు ఏ ఒక్క వ్యక్తి యిష్టముతో సంబంధములేదు.

భారత గ్రామీణ సమాజము పాశ్చ్యాత్య యూరోప దేశాలలోని గ్రామానికి భిన్నంగా వుంటుంది. అదేవిధంగా రష్యాలోని మిర్‌కు, జర్మనీలో మార్క్‌కు, చైనాలోని గ్రామానికి యిది భిన్నము. ఈ ఏకైక యూనిట్ గ్రామీణ జీవితాన్ని గూర్చి తెలిసికొనుటకు అనేక శక్తియుక్తులు ప్రయత్నాలు జరిగినవి. ఈ గ్రామీణ సమాజము యొక్క లక్షణాలు నిర్ణయించడానికి అనేక ప్రయత్నాలు కూడా జరిగినవి.

## 1.10 భారతదేశ గ్రామీణ సమాజముల పరిణామము :

భారతదేశంలో సంపూర్ణమయిన స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న గ్రామము ఒక్కటే లేదు. సువిశాలమయిన సామాజిక వ్యవస్థలో గ్రామము ఒక కేంద్రం మాత్రమే. రాజకీయ సమాజములో యిది ఒక భాగము. ఒక వ్యక్తి గ్రామీణ సమాజంలో సభ్యుడు మాత్రమే కాదు. అతడు ఏదో ఒక కులానికి, మతానికి లేదా తెగకైనా చెందినవాడై ఉంటాడు. ఆ కాలము, మతము ఆ ఊరికే కాకుండా యింకా అనేక గ్రామాలకు తీరాలకు కూడా విస్తరించి ఉంటాయి. ఈ గ్రామాలకు ప్రతిదానికి విడిగా ఒక వ్యవస్థ, అధికారాలు, ఆంక్షలు ఉంటాయి. ఇవి రాజకీయంగా భారత సమాఖ్యలో ఏదో ఒక రాష్ట్రంగా సనావళికి, పాలనా యంత్రంగానికి, న్యాయవిధానాలకు లోబడి ఉంటాయి. పాలనా సౌకర్యం కోసం రాష్ట్రాలను జిల్లాలుగాను, జిల్లాలను తహిసీళ్ళు లేదా తాలుకాలుగాను విభజించినారు. రాష్ట్రాధికారాలకు దేశ శాసనాలకు బద్ధమై ఉంటున్నా నిత్య పరిపాలనా వ్యవహారాలలో ఈ గ్రామాలు తాలుకా, జిల్లా అధికారులతో సంబంధాలను పెట్టుకొంటాయి. ఆ విధంగా గ్రామాలకు అంతరంగిక వ్యవహారాలలో మాత్రమే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఉన్నాయి. అయితే ఈ రంగంలో అధికారం చలాయించే వారు ఎవరు? పాలన, న్యాయాధికారాలు ఉన్న భూఖామందు ఎవరైనా ఉన్నాడా? ప్రభుత్వం గుర్తించిన భూస్వామి ఎవరైనా ఉండి పాలనాధికారాలను స్వయంగా ఆరోపించుకొన్నాడా? లేదా స్థానిక సాంప్రదాయ సిద్ధంగా రూపొందిన పంచాయితీ వంటిది ఏదయనా గ్రామానికి ఉన్నాదా? సర్వస్వతంత్ర భారతావనిలో భూస్వామ్య రాష్ట్రాలన్నీ రూపుమాసిపోయాయి. అయినా, దేశంలో కొన్ని ప్రాంతాలలో జమీందారీలు ఇంక కొనసాగుతునే ఉన్నాయి. గ్రామాలలో భూస్వామ్యము అంతమొందించడానికి క్రియాత్మ చర్యలు ఏ కొద్ది ప్రాంతాలలోనో తీసుకోవడం జరిగింది. ఇంకొక పక్క గ్రామాలలో స్థానిక స్వపరిపాలనా పద్ధతిని పునరుద్ధరించే తలంపుతో, కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలను ఏర్పరుస్తున్నాయి. వాటికి న్యాయాధికారాలను కూడా ధఖలుపరుస్తూ సభ్యులను ప్రభుత్వమే నియమిస్తున్నది. గ్రామీణ సమాజములో అజమాయిషీ విధానము ఏ ప్రాతిపదిక మీద ఉండవలెనన్న విషయంలో గ్రామానికి, గ్రామానికి మధ్య భేదాలు కన్పిస్తున్నాయి.

గ్రామము పెద్దపెద్ద పరిపాలక లేదా పారిశ్రామిక కేంద్రాలకు దగ్గరగా ఉన్నా, దూరంగా ఉన్నా గ్రామీణ వ్యవస్థా స్వభావం మీద, బహ్య ప్రపంచం పట్ల దాని దృక్పథంమీదా వాటి ప్రభావం వుంటుంది. ఆధునిక వార్తా ప్రసార సౌకర్యాలు అందుబాటులో ఉంటే ఆ గ్రామం తీరు తెన్నులు కూడా మారుతూనే ఉంటాయి. ఈ మూలకారణాలన్నింటినీ గ్రామాలను వర్గీకరించేటప్పుడు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది.

గ్రామనివాస స్థావాలనేవి కొన్ని ప్రాంతీయ, స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా ఏర్పడుతూ ఉంటాయి. వేషదారణ, మాటతీరు, నడవడి, గృహ నిర్మాణము, గ్రామనిర్మాణ పథకము - ఇవన్నీ ఆ ప్రాంతపు సంస్కృతిని నిర్ణయించిన రీతులను అనుసరించి ఉంటాయి. అందుచేత వివిధ ప్రాంతాల గ్రామ వ్యవస్థలను పరిశీలించినప్పుడు విభిన్నత గోచరిస్తుంది. ఈ ప్రాంతీయ విభేదాలు తప్ప గ్రామాలకు సంఘపరమయిన సమైక్యము ఉన్నది. ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కొన్ని గ్రామాలు శాంతియుతంగానూ, మరికొన్ని అశాంతితోను ఉంటాయి. కొన్ని దానధర్మాలకు న్యాయానికి నిలయాలయితే, మరికొన్ని నైచ్యానికి పెట్టింది పేరుగా ఉంటాయి. కొన్ని గ్రామాలు సవ్యమైనవని, నిక్కచ్చిగా ఉండవని ప్రసిద్ధి పొందితే మరికొన్ని భ్రష్టమైనవిగా పేరుపడతాయి. పేచీకోరుతనము డలబముకొన్ని గ్రామాల విలక్షణాలయితే, కొన్ని గ్రామాలు తమ మంచితనాన్ని ఎప్పుడూ పెంపొందించుకొంటాయి. అట్లాగే, సహకార స్వభావము ఉండటం, లేకపోవడం కూడా కొన్ని గ్రామాల తీరును వ్యక్తం చేయవచ్చు. ఈ లక్షణాలకు మూలము స్థిరమయిన స్థానిక సంప్రదాయాలుగానీ లేదా అయా సమయాలలో కలగాపులగంగా పనిచేసే అనేక రకాలు గాని అవుతాయి. ఇవి అన్ని కూడా గ్రామానికి ఒక ప్రత్యేకతను అపాదిస్తాయి. అటువంటి గ్రామాల సామాజిక పద్ధతులు, రీతులు, దృక్పథాలు పరిశీలించడంలో సామాజిక శాస్త్రదృష్ట్యా, మనోవిజ్ఞాన శాస్త్రం దృష్ట్యా చెప్పుకోదగినంత ఆసక్తి లేకపోలేదు.

పైన వివరించిన విషయాల కారణాల మూలంగా గ్రామీణ భారతదేశమంతటికీ ప్రతిరూపంగా లేదా ప్రాతినిధ్యం వహించేదిగా ఒక గ్రామాన్ని పరిగణించటం దుర్లభము. అసలు అటువంటి గ్రామము సర్వసామాన్యమయిన విధానంలో తప్ప దాని సంస్కృతికి కూడా ప్రాతినిధ్యం వహించదు. కాబట్టి, సామాజిక మానవ శాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రజ్ఞుల సమస్య అతి క్లిష్టమయినది. ఈనాడు మనకు కావలసినది, దేశములో నలుమూలలలో విభిన్న వ్యవస్థలకూ, లక్షణాలకు చెందిన గ్రామ సమాజాల గురించి, వరసగా పరిశోధనలు చేయడం. ఇది సాధించినంత వరకు గ్రామీణ భారతావనిలో సామాజిక విధానాలగురించి మనము ఏర్పరుచుకొన్న చిత్రణలు. అస్పష్టాలు, అసంపూర్ణాలు అవుతాయి. ఈ మధ్య ప్రచురించిన ప్రాథమిక పరిశోధనలను పరిశీలిస్తే దేశంలో గ్రామాల స్వరూపము వ్యవస్థలకు సంబంధించిన రూపురేఖలు అవతరణకు నాంది అన్నట్లు స్పష్టమౌతున్నది. గణనీయమైన వైరుధ్యాలు చాలా ఉన్నప్పటికీ, ఈ గ్రామాల స్వరుపాలలో సారూప్యత చాలా ఉన్నది. ఉత్తర భారతదేశంలోనూ, మధ్య ప్రాంతంలోను, కోస్తాప్రాంతంలోను, దేశం తూర్పు, పడమర ప్రాంతాలలో అత్యధిక గ్రామాలకు స్వాభావికంగా ఈ దిగువ లక్షణాలు ఉంటాయి.

1. ప్రాదేశికంగానే కాకుండా, సాంఘికంగా, ఆర్థికంగా ఆచార వ్యవహారాది విషయాలలో గ్రామము విభిన్నతలో ఉన్న ఒక ప్రత్యేక కేంద్రము. ఈ నివాస స్థానములలో పౌరులు సంఘటితమయిన తమ సారువ్యతను తాము గుర్తించడమే గాకుండా, యితరులను కూడా అదేవిధంగా వారి సారువ్యతను గుర్తించినారు. వారికి తమ గ్రామమంటే మిక్కిలి అభిమానము అనేక వ్యవహారాలలో గ్రామము ఒక కేంద్రంగా వ్యవహరిస్తుంది.

2 ఈ గ్రామాలలో నివాసస్థానాలు, ప్రజలు హిందు మతములో వివిధ కాలాలకు చెందిన సమూహాలకు చెంది ఉంటారు. కొన్ని చోట్ల పై కులంలతో బాటు, గిరిజనులు, ఇతర మతాలకు చెందినవారు కూడా ఉంటారు. గ్రామజనాభాలో హిందు మతస్థులకు సంబంధించినంత వరకు, వారిలో భిన్నతెగలవారు పరస్పర సహాయకారులుగా ఉంటూ, సాంఘిక, ఆర్థిక, ఆచార, పాలక వ్యవహారాలలో సమన్వయ దృక్పథంతో వ్యవహరిస్తూ ఉంటారు. ఏ ఒక్కకాలము స్వయం సమృద్ధికాదు. ప్రతీ కులమూ, కొన్ని పనులకు సంబంధించి పూర్తి అధిక్యం సాగిస్తున్నా ఇతర కులాలవారి మీద ఆధారపడక తప్పదు. సంప్రదాయం ఆమోదించిన కాలాంతర సంబంధాల సంవిధాన మీద ఆధారపడిన ఇటువంటి సహకార శ్రామికత్వము ఆర్థిక కార్యకలాపాలకే కాకుండా, అచారాది వ్యవహారాలకు కూడా విస్తృతమయింది. గ్రామీణ భారతదేశం సమాజస్వరూప

సంవిధానాలతో అంతస్తులతో కూడిన వర్ణ వ్యవస్థను బట్టి గ్రామ జనాభాలో గిరిజనలను హిందూ మతతేరలను, ఇతర కులాలకు సంబంధించిన వారుగా పరిగణిస్తూ ఉంటారు.

3. ఈ స్థానిక సమూహాల సభ్యులు పరస్పర భాధ్యతలకు బద్దులు గ్రామవ్యహారాలకు సంబంధించి వ్యక్తికి, వ్యక్తికి మధ్య సంబంధాల విషయంలోనూ, ఇరుపక్షాలకు చెందిన సంబంధాలలోను మీరు సువ్యవస్థమయిన సాముజిక నైతిక సూత్రాలకు కట్టుబడి ఉంటారు. సామాజిక ధర్మాలను, ఆచారాలను తీర్పుకు వదిలివేస్తారు. గ్రామము తరపున తన ఆంక్షాలను ఖండితంగా అమలు జేయడానికి వీలుగా సంఘంలో వెలివేసే ప్రాంతీయ అధికారము పంచాయితీకి ఉన్నది.

## 1.11 సారాంశము :

గ్రామము ఏవిధంగా ఆవిర్భవించింది. మరియు గ్రామానికి గల వివిధ పేర్లు. ఏ కాలములో ఏ ఏ పేర్లుతో పిలువబడిననది. గ్రామములో ఏఏ వృత్తులువారు నివసిస్తు వుండేవారు. గ్రామ సమాజము ఏర్పాటు, భారతదేశ గ్రామీణసమాజములు ఏర్పడినతీరు, గ్రామాలకు ఏవిధంగా వర్గీకరణ జరిగినది. గ్రామీణ సమాజముల యొక్క పరిణామము ఏవిధంగా జరిగినవి అనే విషయాని వివరించడమే ఈ పాఠము యొక్క సారాంశము.

## 1.12 ముఖ్య పదాలు :

ఘోష్, గ్రామ్, గ్రామిక్, వింశాధిపతి అధిపతి, శతాధ్యక్షుడు, దశ గ్రామాధిపతి.

ఘోష్ = చిన్న గ్రామము
గ్రామ్ = పెద్ద గ్రామము
గ్రామిక్ = గ్రామాధికారి
వింశాధిపతి = ఇరువై గ్రామాలకు అధికారి
శతాధ్యక్షుడు = వంద గ్రామాలకు అధికారి
అధిపతి = వేయి గ్రామాలకు అధికారి

## 1.13 స్వయం సమీక్ష ప్రశ్నలు :

1. భారత దేశములో 'గ్రామము' ఏ విధంగా వాడుకులోకి వచ్చినదో వివరింపుము.
2. గ్రామీణ సమాజము యొక్క అవిర్భావమును తెలియజేయుము.
3. భారత గ్రామీణ సమాజ పరిణామమును గూర్చి విశదీకరింపుము.

## 1.14 చదువవలసిన గ్రంథములు:

1. ఏ.ఆర్.దేశాయ్ : భారతదేశములో గ్రామీణ సామాజిక శాస్త్రము.
2. ఎస్.సి.దూబే : భారతీయ గ్రామము.
3. R.M.Maclever : సామాజిక శాస్త్రము.

- **Dr. CHANDRAIAH**

పాఠం - 2

# భారతదేశంలో గ్రామీణ పునర్నిర్మాణమునకు దోహదపడే అంశాలు

## 2.0 లక్ష్యం

ఈ పాఠము చదివిన తరువాత విద్యార్థులు ఈ క్రింది అంశాలు తెలుసుకొందురు.

1. గ్రామీణ పునర్నిర్మాణమునకు దోహదపడే అంశాల గూర్చి వివరింపగలరు
2. గ్రామీణ పునర్నిర్మాణమునకు అనుసరించే పద్ధతుల గూర్చి విశదీకరింపగలగాలి.
3. గ్రామీణ పునర్నిర్మాణమునకు కృషి చేసే సమూహముల గూర్చి తెలిసికోగలగాలి.
4. గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే పథకాలు గూర్చి వివరింపగలగాలి.

## విషయసూచిక :


2.1. ఉపోద్ఘాతము

2.2. మారుతున్న గ్రామీణ సమాజం

2.3. గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే అంశాలు

2.4. గ్రామీణ పునర్నిర్మాణానికి అనుసరించే పద్ధతులు

2.5. గ్రామీణ పునర్నిర్మాణానికి కృషి చేయు సమూహాలు

2.6. గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే పథకాలు

2.7. సారాంశం

2.8. ముఖ్య పదాలు

2.9. నమూనా ప్రశ్నలు

2.10. చదువదగిన గ్రంథాలు


## 2.1. ఉపోద్ఘాతము :

పురాతన సమాజానికి, నేటి ఆధునిక సమాజానికి ఎంతో వ్యత్యాసం వున్నది. అయితే గ్రామీణ సమాజంలో ఎంతో మార్పు రావలసి వున్నది. అనగా గ్రామీణ పునర్నిర్మాణము తప్పనిసరిగా మారాలి. నేటికి గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయమైన అంశాలే చోటు చేసుకుంటూ గ్రామీణ ప్రజలను ముందంజ వేయనీయకుండా బంధిస్తున్నాయి కొన్ని వ్యవస్థాపరమైన అంశాలు. గానీ నేడు గ్రామీణ పునర్నిర్మాణం జరగవలసి వున్నది. అందుకు గాను అనేకమైన దోహదపడే అంశాలు, పద్ధతులు మరియు అందుకు కృషి చేసే వ్యక్తులు, సమూహాలు, వ్యవస్థలు వున్నాయి మరియు గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే పథకాలూ వున్నాయి. ఈ కారణము చేత పై అంశములన్నింటిని వివరించవలసి వున్నది. అందుకుగాను పై అంశాలన్నీ ఈ క్రింది విధంగా వివరించబడినవి.

## 2.2. మారుతున్న గ్రామీణ సమాజము :

గ్రామీణ సమాజం ఆవిర్భవించినప్పటి నుండి మర్పులకు గురి అవుతూనే ఉన్నది. ఆర్థిక, రాజకీయ సంస్థలూ, సాంకేతిక విధానము, కళలు మరియు మతము అన్నీ నిరంతరం మార్పులకు గురౌతూనే ఉన్నవి. కొన్నిసార్లు కనిపించనంత నెమ్మదిగానూ మరియు కొన్ని సార్లు కళ్లకు కొట్టొచ్చినట్లు తొందరగానూ, యింకొన్ని పర్యాయాలు నమూనా నుండి మరో విధంగా ఈ తీరుతెన్నులు మారుతూ వుంటాయి. ఒకే విధానములో మార్పును తెలుసుకొనుటకు ఏ వైపు వెళుతున్నదో గమనించి గుర్తించడానికి వాటి వెనుక వున్న శక్తులను అవగాహన చేసుకోటానికి అభ్యుదయకరమైన ధోరణుల కంటే వాటినింకా ప్రోత్సాహించటానికి, జీవన విధానములో శాస్త్రీయ విధానాన్ని, సృజనాత్మక జోక్యం కావాలి.

## 2.3. గ్రామీణ పుణర్నిర్మాణానికై మార్పుకు దోహదపడే అంశాలు :

గ్రామీణ సమాజ మార్పును చైతన్యవంతంగానూ, అనుకోకుండానూ, మార్చటంలో తోడ్పడే శక్తులను పరిశీలిద్దాం. గ్రామీణ సమాజాన్ని సన్నిహితంగా పరిశీలించిన వారు కొన్ని శక్తులను, అంశాలనూ పేర్కొనబడెను.

**2.3.1. సహజ అంశాలు :** వరదలు, భూకంపాలు, కరువులూ, గ్రామీణ ప్రజల జీవితాలను భౌగోళికంగా ప్రభావితం చేస్తుంటాయి. ప్రకృతి సహజ సౌందర్యాన్ని దెబ్బ తీసే ఈ విపత్తులు ప్రజల ఆర్థిక జీవనాన్ని ప్రభావితం చేస్తుంటాయి. తీవ్రమైన భూకంపాల వలన వస్తు నాశనంతో పాటు ఎక్కువ స్థాయిలో మానవులు చనిపోతారు. గ్రామీణ సమిష్ఠ జీవనము ఒకానొక భౌగోళిక ప్రాంతం ఆధారంగా ఉంటూ, వ్యవసాయం, గనులూ మొదలగు పనులలో ప్రజలు నిమగ్నమౌతారు. భూమిలేక తీవ్రమైన మార్పులు వచ్చినప్పుడు జీవన రీతులలో కూడా ఒడిదుడుకులు రాక తప్పదు. దీనిని బట్టి గ్రామీణ సమాజములో ప్రకృతి శక్తులు మార్పు తెస్తాయి. గ్రామీణ సమాజములో మానవులు మార్పులు తెస్తారు.

**2.3.2. సాంకేతిక అంశాలు :** గ్రామీణ సమాజములో పనిముట్లు సాధనాలుగా ప్రకృతిపై మానవుడు పోరాడుతుంటారు. పాత పనిముట్లు స్థానే కొత్త వాటిని కనుగొనటంలో నిరంతరం మానవుడు కృషి చేస్తూ వుంటాడు. కొత్త సాధనాలు తెలుసుకొన్నప్పటికి వాటి వలన దీర్ఘకాలిక సామాజిక పరిణామాలను అంచనా వేయలేకపోతున్నారు. కొత్త సాధనాలు, రవాణా రాకపోకలలో నూతన రీతులు, యినుము, కొత్త రసాయనిక పదార్థాలు కనుగొనుట కారణంగా గ్రామీణ ప్రజల జీవనం మారిపోతున్నది. ఆవిరి యంత్రం కనిపెట్టిన వారు వాటి వలన దీర్ఘకాలికంగా వచ్చిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ మార్పులను ఊహించలేకపోయారు. ఇంగ్లండులో ఆవిరి యంత్రం నడిపి సాధనాలు కనుగొన్నప్పుడు ఆధునిక పరిశ్రమల పరిణామం, ఒకానొక దశలో విదేశీ మార్కెట్లు అన్వేషించవలసిన ఆవశ్యకత సంభవించినది. అంతటితో ఇంగ్లండు రాజకీయంగా, ఆర్థికంగా విస్తరించి బ్రిటిషు సామ్రాజ్యానికి దారి తీసింది. విద్యుత్ సంకేత పరిజ్ఞానంతో పాశ్చాత్య దేశాలు పరిశ్రమలు, వాటి ఉత్పత్తి పెరిగి, యితర దేశాలలో మార్కెట్లు ఏర్పాటుకు దోహదపడింది. అంతటితో ఆ దేశాల ఆర్థిక సాంఘిక, రాజకీయ జీవనాలలో మార్పులు వచ్చాయి. జాతీయ సమాజంలో వచ్చిన మార్పులే అందులో భాగంగా ఉన్న గ్రామీణ సమాజంలోనూ మార్పులు వచ్చాయి.

## 2.4. గ్రామీణ పుణర్నిర్మాణానికి మార్చడానికి / అనుసరించవలసిన పద్ధతులు :

గ్రామీణ ప్రాంతాన్ని మార్పు చేయుట సామాజిక సమూహాలూ, వ్యవస్థలూ, అనుసరించవలసిన పద్ధతులు యిచ్చట పరిశీలిద్దాం.

**2.4.1. నచ్చచెప్పే పద్ధతి :** గ్రామీణ సమాజంలో సాంకేతిక, ఆర్థిక, సాంఘిక రంగాలలో రావలసిన మార్పుల గురించి క్రమబద్ధమైన ప్రచారం ద్వారా గ్రామీణులకు నచ్చ చెబుతారు. గ్రామీణ సంస్కరణలూ గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమం ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నాలు చేసి ఈ కార్యక్రమాలను ఆచరింపచేయడానికి ప్రయత్నిస్తారు. ఈ విధానములో విశేషమేమంటే కార్యక్రమాల ప్రచారం వరకే పరిమితమై

ఉండటం అంతేగాని వారుగా చొరవ తీసికొని కార్యక్రమంలో పాల్గొన్నరు. అంతా గ్రామీణులకు వదిలివేస్తారు. నచ్చ చెప్పే పద్ధతిపై నమ్మకం గల ప్రచారకులు నచ్చచెప్పటం ద్వారా గ్రామీణులను మార్పులకు అనుగుణంగా మార్చి కాలనుగుణంగా సంస్కరణలూ, పునర్నిర్మాణమునకై తగిన కార్యక్రమాలను చేపట్టి, గ్రామీణ పునర్నిర్మాణం చేయవచ్చు అన్నది వీరి ఉద్దేశం.

**2.4.2. ప్రదర్శనా పద్ధతి :** ఉదాహరణలతోనూ, ఆచరణ రీత్యానూ ప్రచారం చేయటం మరొక పద్ధతి గ్రామీణ పునర్నిర్మాణం లేదా ఒకానొక సంస్కరణ చేపట్టదలచిన వారు తామే కొద్ది స్థాయిలో ఆచరించి ప్రచారం చేయదలచి తలపెడతారు. కార్యక్రమాన్ని చేసి చూపెడితే గ్రామములో మార్పును ఒప్పించవచ్చునని వీరంటారు. నోటి మాటలతోనూ, రాత పూర్వక ప్రచారములకంటే యిది మంచి పద్ధతిగా వీరు భావిస్తారు. వ్యవసాయోత్పత్తిలో ఉత్తమ, కొత్త మార్గాలను, విధానాలను వాటి ఉపయోగాలను రైతులకు వివరించి, వాటికి సంబంధించిన వాటిని ప్రదర్శన చేస్తారు. సహకార వ్యవసాయము యొక్క లాభనష్టాలను రైతులకు ప్రదర్శిస్తారు. తరువాత వ్యవసాయ క్షేత్రాలను ప్రారంభిస్తారు. తద్వారా సమిష్టి వ్యవసాయ ప్రారంభానికి రైతులే ముందుకు వస్తారు. కొన్ని విద్య, ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తారు. వీటి యొక్క సదావకాశాలు గ్రామీణులు గ్రహిస్తారు. తద్వారా గ్రామీణ మార్పు జరుగుతుంది.

**2.4.3. నిర్బంధ విధానం :** కొద్ది సమయాల్లో ప్రభుత్వమే స్వయంగా జోక్యం చేసికొని గ్రామీణ ప్రజల జీవితములోను తద్వారా గ్రామీణ పునర్నిర్మాణానికే శాసనము చేసి, ఆ విధానం ద్వారా మార్పును గ్రామీణ ప్రాంతాలలో తెస్తుంది. అనగా ప్రభుత్వమే గ్రామ ప్రజలకు బదులుగా చొరవ తీసికొని గ్రామీణ మార్పుకు పాటు పడుతుంది. కొన్ని దేశాలలో ముఖ్యంగా యుద్ధ సమయాలలో కొన్ని నిర్బంధ విధానాలను అమలు చేసి తదనుకూలంగా గ్రామీణులు ప్రవర్తించేటట్లు చేస్తాయి. ఇండియాలో ప్రభుత్వం యొక్క చట్టాలు జమీందారీ విధానానికి వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలలో ఎంతో మార్పు తీసికొచ్చాయి. యీ మధ్య ప్రభుత్వము యొక్క జోక్యం వలన, ప్రభుత్వ విధానాలను గౌరవించి, వాటిని పాటించడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఎంతో మార్పు వచ్చినది.

**2.4.4. సాంఘిక వత్తిడి విధానం :** గ్రామీణ వ్యక్తిగాని, సమూహముగాని, వర్గం గాని, సంఘముగాని గ్రామీణ ప్రజలలోనూ, గ్రామీణ సమాజములోనూ, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలలోనూ మార్పు తీసికొని రావటానికి కృషి చేయవచ్చును. తద్వారా గ్రామీణ పునర్నిర్మాణం జరుగవచ్చును. అయితే సాంఘిక వత్తిడి విధానము అనేక రకాలుగా వుంటుంది. విజ్ఞప్తుల ద్వారా, సహాయ నిరాకరణ ద్వారా, వ్యక్తి సత్యాగ్రహము ద్వారా, సమ్మెలు, ప్రదర్శనలు ద్వారా, కర పత్రముల ద్వారా, యాత్రల ద్వారా, కొన్ని సందర్భాలలో వ్యక్తిగతంగా గాని సమూహికంగ గాని హింసాయుత చర్యలు ద్వారా, మూకుమ్మడి తిరుగుబాటు ద్వారా, విప్లవం ద్వారా, ఈ విధానాన్ని గ్రామీణులు పాటిస్తారు. యిది గ్రామీణ మార్పుకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఆధునిక కాలంలో వత్తిడులు, పోరాటాలు ప్రధాన ప్రాత్ర వహిస్తాయి. నేటి కాలంలో గ్రామీణ పునర్నిర్మాణానికి వివిధ పోరాటాలు ప్రధాన పాత్ర వహిస్తాయి.

**2.4.5. సంబంధాల పద్ధతి :** వివిధ సంస్కృతులు కలిగిన ప్రజలు పరస్పర సంబంధాలు ఏర్పాటు చేసికొన్నప్పుడు గ్రామీణ ప్రజలలో సామాజికంగా ఎన్నో మార్పులు వస్తాయని మనము సులభంగా గమనిస్తాము. కొన్ని కాలాలలో గ్రామ మరియు నగరాలూ సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా దేనికి అదే వేరువేరుగా వుండేవి. ఎప్పుడైతే ఆధునిక కాలములో రవాణా సదుపాయాలు కలిగినవో అప్పుడు గ్రామాలు, నగరాలు మధ్య దృఢమైన సన్నిహిత సంబంధాలు నెలకొల్పబడినవి. తద్వారా గ్రామాల ఆర్థిక విధానము జాతీయ అంతర్జాతీయ రంగాలలో అంతర్భాగముగా మారినది. ఈ విధంగా గ్రామాల, నగరాల మధ్య సంబంధాలు మెరుగుపడి గ్రామీణ ప్రజల జీవన విధానములోనూ, గ్రామీణ నిర్మాణములోనూ పెను మార్పులు పెరిగాయి. అదే విధంగా నగరీకరణ జరుగుతూ వుండుట వలన, తన ప్రభావమునే గ్రామాలలో ఎంతో మార్పు జరుగుతూ వస్తుంది గనక ఆధునీకరణ ప్రభావం ఎంతగానో గ్రామీణ మార్పుపై వున్నదని చెప్పవచ్చును.

**2.4.6. విద్యా పద్ధతులు :** నేటి విద్యా విధానం యొక్క ప్రభావం గ్రామాలలో చాలా త్వరితగతంగా వ్యాపిస్తువున్నది. పాఠశాలలు మరియు ఆధునిక విద్యా సంస్థల వలన గ్రామ ప్రజల జీవన విధానములో గ్రామీణ నిర్మాణములో ఎన్నో మార్పులు వస్తున్నాయి. గ్రామస్తులు విద్య వలన అనేక శాస్త్రీయ జీవన తీరులను నేర్చుకొని గ్రామీణ మార్పులు మార్గాల ఏర్పాటు చేసుకుంటూ వున్నారు. గ్రామీణ పునర్నిర్మాణాన్ని

నేటి విద్యా విధానము ఎంతగానో ప్రోత్సాహిస్తూ వున్నది. ఆధునిక విద్యా విధానము గ్రామీణ మార్పుకు చాలా దోహదపడుచున్నది. గ్రామీణ సంస్కరణలు మరియు గ్రామీణ పునర్నిర్మాణము చేయుటకుగాను పై పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించి, చక్కని రీతిలో అధ్యయనము చేసి కార్యక్రమాలు రూపొందించవలెను అట్లు చేసిననచో గ్రామీణ పునర్నిర్మాణం ఖచ్చితంగా చేయవచ్చును.

## 2.5. గ్రామీణ పువర్నిర్మాణముకై కృషి చేయు సమూహాలు :

గ్రామీణ పునర్నిర్మాణము చేయుటకు ప్రజలను లేక వ్యక్తులను మూడు తరగతులుగా విభజింపవచ్చును. ఈ వ్యక్తులు లేక సమూహాలు గ్రామీణ ప్రజల యొక్క సాంస్కృతిక జీవనాన్ని, భౌతిక సంపదను పెంపొందించుటకు ప్రయత్నం చేస్తూ వుంటారు. ఈ మూడు తరగతి సమూహాలూ

1 దాతృత్వ సమూహం

2. సంస్కరణ సమూహం

3. విప్లవ సమూహం. ఈ సమూహాల కార్యక్రమాలను క్రింది విధంగా వివరింపవచ్చును.

**2.5.1. దాతృత్వ సమూహం :** ఈ సమూహం గ్రామీణ సమాజ మూల నిర్మాణంలోనూ, సంస్థాగతంగానూ సమస్యలుండి, అవి గ్రామీణ ప్రజ సాంస్కృతిక మరియు భౌతిక పేదరికపు సమస్యలను ప్రోత్సహించును అన్న విషయం గ్రహించదు. గ్రామీణ ప్రజలకు మానవతా దృక్పధముతో సహాయం చేసినట్లైతే, సంస్థాగత మార్పులు చేయకుండానే గ్రామీణసమస్యలను నిర్మూలించి పరిస్థితులను చక్కదిద్దవచ్చని దాతృత్వ సమూహం భావిస్తుంది. వీరు ఆర్థిక,విద్య వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ పునర్నిర్మాణానికై తగిన నిధులను సమకూరుస్తూ వుంటారు. అవసరమైన గ్రామీణ ప్రజలకు సహాయం చేయుటకుగానూ భూస్వాములకు విజ్ఞప్తి చేస్తుంటారు. ఆస్పత్రులు, పాఠశాలలు స్థాపించుటకు ఈ సమూహం వారు ఎంతగానో కృషి చేస్తూ వుంటారు. ప్రజా పరమైన పనులు చేయుటకు వీరు తమ కృషిని నిరంతరము కొనసాగిస్తూ వుంటారు. తద్వారా గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదం చేస్తూ వుంటారు. దాతృత్వ సమూహం వారు తమ నిరంతర కార్యక్రమాల ద్వారా గ్రామీణ స్థితిగతులను, వున్న విధంగానే అనగా ఉన్న వ్యవస్థలోనే మెరుగుపరచాలని తమ కృషిని చేస్తూ ప్రయత్నాలను కొనసాగిస్తూ వుంటారు. గ్రామ ప్రాంతాలలో వున్న సమాజ పరిధిని దృష్టిలో వుంచుకొని, ఈ సమూహం వారు తమ కార్యక్రమాలను కొనసాగిస్తూ వుంటారు.

**2.5.2. సంస్కరణ సమూహం :** గ్రామీణ సమాజ విధానములోనూ, సంస్థలలోనూ సరిగా పని జరగటం లేదని సంస్కరణవాదులు భావిస్తారు. సమాజంలో గానీ, సమాజములో వున్న సంస్థలలో గానీ లోపం వున్నది అని వీరు అనుకోరు. సామాజిక విధానం, సంస్థల పని తీరు సరిగా ఉండాలనీ లేని యెడల వాటిని సంస్కరించాలి అని వీరు భావిస్తారు. ఈ విధంగా సవరిస్తే గ్రామీణుల జీవితాలు మెరుగౌతాయని వీరు భావిస్తారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగుపరచాలని తద్వారా గ్రామీణ పునర్నిర్మాణాన్ని చేయుటకు, వారు అనుసరిస్తున్న సంస్కరణల కార్యక్రమాలలో పటిష్టతను సాధిస్తే చాలు అని ఈ సమూహం భావిస్తున్నది. ప్రస్తుతం వున్న విధానాలలో పటిష్టతను సాధిస్తే, గ్రామీణ ప్రజల స్థితిగతులలో మార్పు వస్తున్నది అన్నది వీరి భావన.

**2.5.3. విప్లవ సమూహం :** గ్రామీణ ప్రాంతాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు విప్లవ భావముతో కూడుకొని ఉండాలని, అట్టి భావంతోనే గ్రామీణ సమస్యలను పరిష్కారం చేయాలని ఈ విప్లవ సమూహం భావిస్తూ ఉంటుంది. గ్రామీణ పేదరికానికి, అజ్ఞానానికి, వెనుకుబాటుతనానికి, నేటి సామాజిక విధానము మరియు సంస్థల కార్యక్రమాలే కారణము అని ఈ సమూహాల వారు భావిస్తారు. గ్రామీణ ప్రజల యొక్క దోషాలన్నింటికి నేటి సాంఘిక విధానం, సంస్థల యొక్క కార్యక్రమాలు కారణంగా వీరు భావిస్తూ వున్నారు. సంస్థలు అనుకున్న వాటిని సాధించడం మరియు వ్యక్తులకు సహాయం చేయడం వంటి లక్ష్యాలను సాధించడం వంటివి నేటి సాంఘిక విధానముతో సంస్థల కార్యక్రమాలతో అంత సులభముగా జరిగే పని కాదు అని వీరి భావన. సంస్కరణల వలన గ్రామీణ ప్రజల అవసరాలు, రోగాలు,

నిరక్షరాస్యత వంటి సమస్యలు తొలగిపోవని ఈ సమూహం భావిస్తూ వుంటుంది. గ్రామీణ ప్రజల సమస్యలకు ప్రస్తుతమున్న గ్రామ సాంఘిక విధానం మరియు సంస్థల కార్యక్రమాలతో పాటు తప్పనిసరిగా మూలదోషంను తొలగించాలి అన్నది వీరి భావన. ఎందుకంటే మూల దోషమే గ్రామీణ ప్రజల సమస్యలన్నింటికి కారణము అని భావిస్తూ వున్నారు. అయితే గ్రామీణ పునర్నిర్మాణాన్ని సంపూర్ణంగా సాధించడానికి, గ్రామీణ సామాజిక నిర్మాణాన్ని ఆర్థిక ప్రాతిపదికగా సమూలంగా మార్చవలెనని విప్లవ సమూహం భావిస్తున్నది. మరియు దాతృత్వ సమూహం మరియు సంస్కరణ వాదుల కార్యక్రమాలను కూడా విప్లవ సమూహం పరిగణనలోకి తీసికొంటుంది మరియు తమ యొక్క పోరాటంలో చేర్చుకుంటామని చెబుతున్నది ఈ విప్లవ సమూహం.

**2.5.4. భూ సంస్కరణలు :** పైన పేర్కొన్న మూడు సమూహాల యొక్క కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి మరియు గ్రామీణ పునర్నిర్మాణానికి ఎంతగానో కృషి చేస్తాయని తెలియజేయవచ్చును. గ్రామీణ పునర్నిర్మాణానికి భూ సంస్కరణలు కూడా ఎంతగానో సహకరిస్తాయి. ఈ భూ సంస్కరణల ప్రభావం వలన 1. రక్షిత కౌలుదారీ విధానం పటిష్టంగా వుండాలి. 2) వ్రాత పూర్వకమైన ఒప్పందం వుండాలి. 3) కౌలుదారీ భద్రత వుండాలి. 4) పంటకు బదులు డబ్బుయిచ్చే తీరును అమలు చేయాలి. 5) గరిష్ట కాల పరిమితి చేయాలి. 6. కౌలుదార్లు అందరు భూస్వాముల నుండి భూములను కొనుగోలు చేయాలి. 7) పరికరాల సాంకేతికాభివృద్ధి జరగాలి. ఈ విధమైన భూ సంస్కరణల వలన గ్రామీణ పునర్నిర్మాణం జరుగుటకు అన్ని విధాలుగా అనుకూలత వుంటుంది. వీటన్నింటితో కౌలుదార్లకు ఆర్థిక సౌలభ్యం కలిగించవలెను. దీని వలన గ్రామీణ పరిస్థితులు మెరుగుపడుటకు కావలసిన అవకాశం కలదు.

## 2.6. గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే పథకం :

**2.6.1. భూదానోద్యమం :** గ్రామాలలో భూమిలేని వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికుల యొక్క సమస్యలనే పరిష్కరించి, తద్వారా గ్రామీణ పునర్నిర్మాణానికి భూదానోద్యమం ఎంతగానో దోహదం చేస్తున్నది అన్న భావనతో గాంధీగారి మార్గములో ఆయన అనుచరుడైన ఆచార్య వినోబాభావే ఈ భూదాన ఉద్యమాన్ని ప్రారంభించాడు. అహింసా, ప్రేమ సిద్ధాంతాలు ఈ ఉద్యమానికి ఆధారాలు. వీటిని ప్రాతిపదికగా చేసికొని భూమిలేని నిరుపేద రైతాంగ సమస్యలను పరిష్కరించడం ఈ ఉద్యమం ప్రధాన ఉద్దేశం. ఈ ఉద్యమం విజయవంతంగా మంచి ఫలితాలను సాధించడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థలో యిది అంతర్భాగమైనది.

భారతదేశములో ఉన్న భూస్వాములు, సంపన్న రైతులు తమకు అధికంగా ఉన్న భూములను, మిగులు భూములను, స్వచ్ఛందంగా భూమిలేని వ్యవసాయ కార్మికులకు దానం చేయవలెనని ఆచార్య వినోబాభావే భూస్వాములకు విజ్ఞప్తి చేశాడు. ఈ విధంగా మిగులు భూములు సేకరించి భూమిలేని నిరుపేద రైతులకు మరియు వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేయుట ఈ ఉద్యమం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ భూదాన ఉద్యమం వలన అనేక ప్రయోజనాలు కలవు.

**2.6.2. ప్రయోజనాలు :**

1. భూమి లభించిన వ్యవసాయ కార్మికులు వారి చిన్న వ్యవసాయ కమతాలలో ప్రోత్సాహక వ్యవసాయ పద్ధతి ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తి సాధించవచ్చు.

2) దీని ద్వారా జరిగే భూమి పంపకం వల్ల సమాజంలోని వివిధ వర్గాల మధ్య అంతరాలు సన్నగిల్లడం జరుగుతుంది.

3) ఆర్థిక స్వేచ్ఛ, సమానత్వం ఏర్పడడానికి సమసమాజ నిర్మాణానికి యిది బాగా దోహదపడును.

4) నిరుపయోగంగావున్న భూమి సాగులోకి వచ్చును

5) అధిక భూమిని సాగులోకి తీసుకురావడం జరుగుతుంది గనుక ఉత్పత్తి పెరుగును. తద్వారా ఆహార సమస్య పరిష్కారం, పేదరికం నిర్మూలన జరుగును.

6) దీని వలన సమిష్టి వ్యవసాయ ఆచరణ సులభ సాధ్యమై మరింత అభివృద్ధి సాధించవచ్చును.

7) దీని వలన గ్రామీణ ప్రజలకు భూమి కలిగి ఉపాధి కల్పన జరుగును. గ్రామీణ దారిద్ర్యం మరియు గ్రామీణ నిరుద్యోగం నిర్మూలన జరిగి సమస్యలను పరిష్కారించడానికి యిది దోహదపడును.

8) భూదానోద్యమం వలన తాత్త్విక, నైతిక విలువలు పెరిగి ప్రేమ, సహకారం సామాజిక బాధ్యత మొదలై ద్వేషం, స్వార్థం పోటీ స్వాభావం తొలగిపోవడానికి అవకాశమేర్పడుతుంది.

పై విధంగా భూదానోద్యమం వలన గ్రామీణ పునర్నిర్మాణంకు ఎంతగానో దోహదపడుతుంది. 1) వ్యవసాయాభివృద్ధి జరుగును 2) సహకార సంస్థలను ఏర్పాటు చేయవచ్చును. 3) భారీ గ్రామీణ పరిశ్రమలు సాధించవచ్చును. 4) విద్య అభివృద్ధి జరుగును. 5) ప్రయోగాత్మకమైన పరిశోధన జరుగును. 6) పారిశుద్ధ్యం, ఆరోగ్యం జరుగును. 7) మధ్యపాన నిషేధం జరుగును.

**2.6.3. గాంధీ యొక్క గ్రామీణాభివృద్ధి పథకం :** నిరాడంబరము మరియు సంతృప్తి అనునవి గాంధీ గారి యొక్క పరిశోధనలకు ఆధారం. ఈయన దృక్పథములో ఆర్థిక మెరుగు అనగా వనరుల యొక్క సమృద్ధి ముఖ్యంగా పరిమితి లేని వనరుల సమృద్ధి తదుపరి నిజమైన వృద్ధి అనగా నైతిక సమృద్ధి, గాంధీ యొక్క స్వీయ జీవన వేదాంతములో ఆయన ఆర్థిక ఆలోచనలకు రూపకల్పన చేసికొన్నారు. గాంధీగారి ఆర్థిక ఆలోచలకు సమానత్వము అనే తత్వమే ఆధారభూతమైనది. అందుచేత వ్యక్తి యొక్క బాగు, సమాజము యొక్క బాగుగా ఆయన భావించారు. ఒకరికొకరు చేయి చేయి కలపి, వ్యక్తులు ఏ స్థాయిలో వున్నా, ఏ వృత్తిలో వున్నా కలిసి పనిచేయుట వలన విలువైన జీవితాన్ని గడపగలరు. గాంధీ గారి యొక్క నైతిక విలువ, ఆయన అంకిత భావము నుండి ఆర్థిక ఆలోచనలు విరాజిల్లినవి. ఈయన ప్రకారము

1) గ్రామీణ, ప్రాంతాలలో తప్పనిసరిగా ఉపాధి కల్పన జరగాలి.

2) వ్యవసాయం, చేతి వృత్తులు మరియు గ్రామీణ పరిశ్రమలకు అధిక ప్రాముఖ్యత యివ్వవలెను.

3) గ్రామీణ ప్రాంతాలలో వనరులను సమృద్ధి పరచి వాటినన్నింటిని సమృద్ధిగా వుపయోగించవలెను.

4) దేశాభివృద్ధికి గ్రామ స్వరాజ్యం ఎంతో ముఖ్యమైనది

పై అంశాలన్నీ గ్రామీణ పుణర్నిర్మాణానికి ఎంతగానో దోహదపడతాయి.

## 2.7. సారాంశం

గ్రామీణ పుణర్నిర్మాణానికి అనేక అంశాలు దోహదపడతాయని, అనేక పద్ధతులు అనుసరించవలసిన అవసరం వున్నదని, అనేక మంది వ్యక్తులు, సమూహాలు గ్రామీణ మార్పుకు కృషి చేస్తారని మరియు కొన్ని ప్రధానమైన పథకాలను కూడా గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే విధంగా వుపయోగించ వచ్చనే సారాంశం ఈ పాఠ్యము వలన తేటతెల్లమౌతుంది.

## 2.8. ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| నిమగ్నం | : | ఒక విషయములో మునిగి పోవుట |
| సమిష్ఠి | : | కలిసివుండుట |
| నిర్బంధం | : | వత్తిడి, కట్టి వుంచుట |
| సంస్కరణ | : | మార్పు తీసుకొనివచ్చు |

పంపిణీ : పంచుట

కౌలుదారు : భూమిని ఉపయోగించి, అందుకుగాను భాటకం (అద్దె) చెల్లించువాడు.

పునర్నిర్మాణం : మరలా నిర్మించుట

సౌలభ్యం : సులభతరం

## 2.9. నమూనా ప్రశ్నలు

1. గ్రామీణ పునర్నిర్మాణమునకు దోహదపడే అంశాలు గూర్చి వివరింపుము
2. గ్రామీణ పునర్నిర్మాణానికి అనుసరించే పద్ధతులు ఎన్ని ? వాటిని గూర్చి వ్రాయుము ?
3. గ్రామీణ పునర్నిర్మాణానికి కృషిచేయు సమూహాల గూర్చి వివరింపుము. ?
4. గ్రామీణ పునర్నిర్మాణానికి దోహదపడే పథకాలు విశదీకరింపుము. ?

## 2.10. చదువదగిన గ్రంథాలు


1. ఐ.ఆర్. దేశాయ్ : భారతదేశములో గ్రామీణ సామాజిక శాస్త్రము
2. వసంత దేశాయ్ : గ్రామీణాభివృద్ధి
3. డా॥ ఆర్.కె. చౌదరి : భారతీ ప్రణాళిక మరియు గాంధీ వృద్ధి నమూనా, కురుక్షేత్ర మాస పత్రిక


ఆచార్య. మిరియాల చంద్రయ్య

పాఠం - 3

# అభివృద్ధి భావనలు - గ్రామీణాభివృద్ధి - వివిధ దేశాల అనుభవం

## 3.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగము చదివిన తరువాత విద్యార్థులు ఈ క్రింది విషయాలను తెలుసుకోగలరు.

1. అభివృద్ధి యొక్క అర్థం తెలుసుకోగలరు.
2. ఆర్థికాభివృద్ధి దృష్ట్యా ఏవిధంగా సాధించబడినది.
3. గ్రామీణాభివృద్ధి - వ్యవసాయరంగ సత్సంబంధము.
4. గ్రామీణాభివృద్ధి - వివిధ దేశాల అనుభవాలు.

## విషయ సూచిక :


3.1 ఉపోద్ఘాతము

3.2 అభివృద్ధి

3.2 నూతన ఆర్థిక ఆలోచన - అభివృద్ధి

3.4 గ్రామీణాభివృద్ధి

3.5 గ్రామీణాభివృద్ధి - భారతదేశము యొక్క అనుభవము

3.6 భారత దేశములో గ్రామీణాభివృద్ధి కొరకై పాలనా నిర్వహణ

3.7 గ్రామీణాభివృద్ధి - చైనా అనుభవము

3.8 గ్రామీణాభివృద్ధి - బంగ్లాదేశ్ అనుభవము

3.9 గ్రామీణాభివృద్ధి - నేపాల్ అనుభవము

3.10 గ్రామీణాభివృద్ధి - భూటాన్ అనుభవము

3.11 సారాంశము

3.12 ముఖ్యపదాలు

3.13 స్వయం సమీక్ష ప్రశ్నలు

3.14 చదువలసిన గ్రంథములు


## 3.1 ఉపోద్ఘాతము :

20వ. శతాబ్దములో ప్రపంచమొత్తము మీద ఒక అద్భుతమైన మార్పు అభివృద్ధిలో చోటుచేసుకొన్నది. అనేకదేశాలు వివిధ రకాలైన వ్యూహాలను అవలంభించి అభివృద్ధి మరియు ఆర్థిక అభివృద్ధిలో అమోఘమైన మార్పులు తీసికొని వచ్చినవి. అన్ని దేశాలు కూడా అభివృద్ధి / ఆర్థిక అభివృద్ధిని సాధించి తద్వారా ఆ దేశాల, ముఖ్యముగా వెనుకబడిన, లేదా అభివృద్ధి చెందుతున్న లేదా పేదదేశాల ప్రజలను అన్ని యిబ్బందులకు గురిచేస్తున్న నిరుద్యోగము, అసమానత్వము మరియు పేదరికము వంటి వాటిని నిర్మూలించుట వాటి యొక్క ప్రణాళికల ముఖ్య ఉద్దేశాలైనవి. ఈ సమస్యలను నిర్మూలించుటకు ఆర్థికాభివృద్ధి చాలా ఉపయోపడుతున్నది. గాన దీనిని సాధించుటకు నిర్దిష్టమైన ఆర్థిక విధానాలు, పథకాలు, వివిధ కార్యక్రమలు ఎంతగానో ఉపయోగిస్తాయి. అందుకుగాను, ఈ పాఠములో అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, వివిధ పథకాలు, వివిధ దేశాలలో ఈ పథకాల అనుభవాలు వివరించబడ్డాయి.

## 3.2 అభివృద్ధి:

అర్థశాస్త్ర పరిభాషలో అభివృద్ధి సాంప్రదాయబద్ధంగా చూస్తే ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క సామర్థ్యం ఈ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రారంభ ఆర్థికస్థితి యించు మించుగా స్థిరంగా, ఎక్కువ కాలము వుండేది. అభివృద్ధిలో స్థూల జాతీయ ఉత్పత్తి 5% నుండి 7% వరకు లేదా ఆపై కూడా పెరిగే స్థితివుంటుంది. ఈ రేటు సాలుసరి పెరుగుతూ, సమృద్ధిని సాధించు స్థితిని 'అభివృద్ధి' అని చెప్పవచ్చును. యిచ్చట స్థూల (జాతీయ) స్వదేశీ ఉత్పత్తని కూడా అనవచ్చు. ఈ అభివృద్ధిని సూచించుటకు 'తలసరి' ఆదాయము యొక్క రేటు లేక తలసరి స్థూల జాతీయోత్పత్తి అన్న వాటిని సూచికలుగా మనము పరిగణలోకి తీసికొనవచ్చును. ఒక దేశము తన యొక్క జనాభావృద్ధి రేటు కంటే, ఉత్పత్తి వృత్తి రేటును అధిక స్థాయిలో పెంపుదల చేయు సామర్థ్యమును అభివృద్ధి అని అనవచ్చును. నికర తలసరి జాతీయోత్పత్తి నుండి ద్రవ్యోల్బణ రేటును తీసివేయగా వచ్చు దానిని ప్రజల యొక్క శ్రేయస్సును కొలుచు పరిమాణంగా మనము తీసికొనవచ్చు. నగటు పౌరునకు ఎంత నికర వస్తువులు మరియు సేవలు వారి యొక్క వినియోగానికి లభ్యమగుచున్నవి అనునది అభివృద్ధికి కొలమానంగా తీసికొనవచ్చును.

ఆర్థికాభివృద్ధి అన్న పదము అనేక విధాలుగా వివరించ వచ్చును. గతములో ఉత్పత్తి మరియు ఉద్యోగత కలిగిన వ్యవస్థాపన యొక్క ప్రణాళిక మార్పిడి ద్వారా ఆర్థికాభివృద్ధిని చూడవచ్చును. పై రెండు అంశము విషయముల వలన వ్యవసాయ రంగము యొక్క వాటా తగ్గుతూ వస్తుంది. దీనికి భిన్నంగా చేతి వృత్తుల ఉత్పత్తి పెరుగుతూ వస్తున్నది. అందుచేత అభివృద్ధి వ్యూహాలు అధికంగా వేగంగా పారిశ్రామికీకరణ జరుగువైపు దృష్టి కేంద్రీకరించాయి. చివరికి వ్యవసాయ రంగము మరియు గ్రామీణాభివృద్ధి మీద దృష్టిని వ్యూహాలు కేంద్రీకరించాయి. చివరిగా ఈ ప్రధాన ఆర్థికాభివృద్ధి కొలమాణాలు చాలా మేరకు ఆర్థికేతర అంశాలు ద్వారా పంపిణీ చేయవలసి వచ్చును. ఈ సాంఘిక అంశాలు ఏమనగా అక్షరాస్యత, బడికిపంపించుట, వైద్య సదుపాయాలు, మరియు సేవలు మరియు గృహసదుపాయాలు వంటివి ఆర్థికాభివృద్ధి ద్వారా లభ్యమగును.

చివరిగా 1970 ముందు వరకు, అభివృద్ధి అన్న అంశము ఆర్థిక అంశముగా చూడబడేది. అందులో తలసరి స్థూల జాతీయోత్పత్తి ఉపాధి మరియు యితర ఆర్థిక అవకాశాల రూపములో కనబడేది. లేదా విస్తీర్ణమైన ఆర్థిక మరియు సాంఘిక ప్రయోజనాలు గ్రామీణ ప్రజలు పొందుటకు ఆర్థికాభివృద్ధి ఉపయోగపడింది.

## 3.3 నూతన ఆర్థిక ఆలోచన - అభివృద్ధి:

1950 వ దశాబ్దం మరియు 1960 వ శతాబ్దం యొక్క అనుభవము వలన, అధిక అభివృద్ధి చెందుతున్న దేశాలు చక్కగా ఆర్థికాభివృద్ధి గమ్యాలు, పేద ప్రజల యొక్క జీవనవిధానాలను అంతంతగానే ఉపకరించాయని గ్రహించాయి. అందుచేత అభివృద్ధి నిర్వచనం సంకుచితం అని అర్థం చేసుకున్నాయి. తద్వారా నిరుపేదరకం, అసమానత్వంగా పెరుగుతున్న ఆదాయ పంపిణీలు మరియు నిరుద్యోగము యొక్క పెరుగుదల మీద దృష్టి కేంద్రీకరించారు. అందుకు అనుకూలంగా పేదరిక నిర్మూలన, అసమానతలు తగ్గింపు, నిరుద్యోగ నిర్మూలన, పెరుగుతున్న ఆర్థికవ్యవస్థలో వాటిపై దృష్టి కేంద్రీకరించడమునకుగాను అభివృద్ధికి ఆర్థికాభివృద్ధి అన్ని వేరొక నిర్వచనము యివ్వబడినది. ఆర్థికాభివృద్ధి నుండి పంపిణీ అన్న అంశము ప్రారంభమైనది. అందుకుగాను డాడ్లేసీర్ ఏమంటున్నాడంటే? ఏ దేశములోయైతే పేదరికం నిర్మూలింపబడినదో, ఏ దేశములోయైతే నిరుద్యోగం నిర్మూలించబడ్డదో, ఏ దేశములోయైతే అసమానతలు తగ్గినవో అచ్చట మాత్రమే అభివృద్ధి సాధించబడినది అని చెప్పవచ్చును. ఈ మూడింటా, ఏ రెండూ నిర్మూలన కాకపోతే అచ్చట తలసరి ఆదాయం పెరిగినా అభివృద్ధిలేనట్టే.

ప్రపంచ బ్యాంకు యొక్క 1991 వ, నివేదిక ప్రకారము గుణాత్మకమైన జీవనం, మంచి విద్య, అధిక ప్రమాణాలు కలిగిన వైద్య మరియు పోషకాహారము, పేదరికం తగ్గుదల, చక్కటి పర్యావరణము, ఎక్కువ సమానమైన అవకాశాలు, అధిక స్థాయిలో వ్యక్తులు యొక్క స్వేచ్ఛలను కలిగి వుండటం అభివృద్ధికి అర్థం.

భౌతిక శ్రేయస్సు, పెరుగుదల, ముఖ్యంగా వ్యక్తుల యొక్క ఆదాయములోనూ, పేదరిక నిర్మూలనలోను, నిరక్షరాశ్యత నిర్మూలనలోను వ్యాధుల నిర్మూలనలోనూ, మరియు మరణాల రేటు తగ్గింపులోనూ జరుగుటను ఆర్థికాభివృద్ధిని చెప్పవచ్చును.

## 3.4 గ్రామీణాభివృద్ధి :

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అన్నది నిత్య కార్యక్రమము. స్వాతంత్ర్యానికి ముందు కొంతమంది మేధావులతో, కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి, అనేకమైన ప్రయోగాలు గ్రామీణాభివృద్ధిపై జరిపారు. అయినప్పటికి కొన్ని ప్రాంతాలలోనే మంచి ప్రతి ఫలాలు సాధించ గలిగారు. కానీ చాలా గ్రామాలలో వారి ప్రయోగాలు తగిన ఫలాలు అందించలేదు. వారు కన్న కలలు ఎప్పటికి సంపూర్ణత కాలేదు. అయినప్పటికి, ప్రణాళిక తయారుదారులు, అర్థశాస్త్రవేత్తలు, ముందు చూపువున్న వారు యింకా ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించి వుంచారు. వారిలో వున్న శ్రద్ధను యింకా మేలుకొల్పుతుంది గ్రామీణాభివృద్ధి. ఖచ్చితంగా చెప్పాలంటే గ్రామీణాభివృద్ధి తగిన ప్రాధాన్యత కలిగివున్నది. అందుచేత ఈ మధ్య ప్రణాళికలో ముఖ్య స్థానాన్ని ఆక్రమించుకొన్ని గ్రామీణాభివృద్ధి. వ్యవసాయం యొక్క అభివృద్ధి దాని అనుబంధ కార్యక్రమాలు, గ్రామ పరిశ్రమలు, కళలు మరియు చేతి వృత్తులపై విశ్లేషణ జరుగుతూ వున్నది. ఒక చట్టం పరిధిలో లభ్యమైన వనరులను అభివృద్ధి మూల్యలకము చేయుచున్న పద్ధతిని గ్రామీణాభివృద్ధి అని పిలవవచ్చును. గ్రామాలలోని పేదరిక నిర్మూలన అన్నది భారతదేశంలో ప్రధానమైన లక్ష్యముగా చెప్పవచ్చును. గ్రామీణాభివృద్ధితో ముడిబడివున్న సాంఘిక, ఆర్థిక రుగ్మతల నిర్మూలన ముఖ్యమైనది. తద్వారా గ్రామీణ ప్రజల యొక్క జీవన ప్రమాణాన్ని పెంచడం ఒక ముఖ్యమైన అంశముగా చెప్పవచ్చును. అభివృద్ధి వంటి సంకుత ఏర్పాటుల వలన గ్రామీణాభివృద్ధి వరం యొక్క భావం అర్థంకాదు. గ్రామీణ ప్రజలు తమ యొక్క భవిష్యత్‌ను సంపూర్ణంగా అర్థంచేసుకొనిన్నప్పుడు మాత్రమే గ్రామీణాభివృద్ధి అర్థం తెలుస్తున్నది. అధిక స్థాయిలో ఉత్పత్తి సాధింపు, దాని పంపిణీ, అందరికి అనందము వున్నపుడు మాత్రమే గ్రామీణాభివృద్ధి సాధించబడినట్లు. గ్రామీణాభివృద్ధి అన్న పదము భారతదేశములో క్రొత్త భావన కాదు. శతాబ్దాలు తరబడి అనేక రూపాలలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమములో వెలువడుతూ వున్నది. గ్రామీణాభివృద్ధి అన్న పదం విశాల దృక్పదంతో చూసే, గ్రామీణ గుణాత్మకమైన జీవనములో పెనుమార్పు గ్రామీణాభివృద్ధి గ్రామీణ పేదరికాన్ని నిర్మూలిస్తుంది. అందుకు గాను ప్రత్యేక ఉద్యోగిత పథకాలు, భూసంస్కరణలు, ప్రాంతీయాభివృద్ధి పథకాలు, త్రాగునీరు సరఫర చేయడం మరియు గ్రామీణ గృహనిర్మాణం మరియు పారిశుద్ధ్యం జరుగుట గాన గ్రామీణాభివృద్ధి అనగా గ్రామీణా జీవన ప్రతీ అంశాన్ని అభివృద్ధి పరుచుట లేదా గ్రామీణా జీవనం అన్ని రంగాలభివృద్ధి సమ్మేళన.

## 3.1.5 గ్రామీణాభివృద్ధి - భారతదేశం :

ఆసియా ఖండమునకు దక్షిణమున భారతదేశము ఏర్పడి వున్నది. యిది చాలా పెద్ద దేశము, యిది 3,287 మిలియన్ల చ॥కి॥మీ అనగా 328.7 మిలియన్ల హెక్టార్స్ ప్రాంతాని కలిగి వుండి, ఆసియాలో కెల్లా రెండవదేశము జనాభా దృష్టా ప్రపంచములో రెండవదేశం, ప్రాంతాన్ని బట్టి యిది ప్రపంచములో కెల్లా ఏడవదేశము. భౌగోళిక మరియు జనాభా దృష్ట్యా భిన్నత్వం గల దేశం. అయినా ఏకాత్వంతో ప్రజలు జీవిస్తున్నారు. భారత భూభాగమును నాలుగు ప్రధాన భాగాలు, ప్రాంతాలుగా విభజించవచ్చు. (1) పర్వతాలు మరియు కొండ ప్రాంతాలు. (2) గంగా, సింధు మైదానములు (3) ఎడారి (రాజస్థాన్ ప్రాంతం) (4) దక్షిణ పీఠభూమి గంగా మైదానము నుండి వేరు చేయబడిన పర్వతాలు యొక్క సమూహం. భారతదేశములో నాలుగు నదీ విధానాలున్నవి. (1) మంచుతో మరియు హిమాలయ జీవనదులు (2) వర్షాధార ఖాతములు కొద్దిపాటి ఆటుపోటులతో ప్రవాహము (3) చిన్నతీర దారలు మరియు (4) కొన్ని కాలువ ఆధార జీవధారలు. ప్రతీ ఒక్క ప్రాంతము బహూసారము, వాతావరణములు మరియు నీటి వనరులు కలిగి వున్నవి మరియు వర్షదారలు కలిగివున్నవి. వర్షములు అసమానతలే కాకుండా వివిధ కాలములలో కురియుచున్నవి. ఈ ప్రాంతాలలో ఆర్థిక కార్యక్రమము మరియు సాంఘిక జీవనములు భౌగోళిక పరిస్థితులను బట్టి (బేరము) మార్పు కలిగి వున్నవి. ప్రతీ ప్రాంతము కొన్ని ఉప ప్రాంతాలుగా విభజింపబడినవి. యిటీవల 15 ఉప ప్రాంతాలు ఏర్పడినవి. దీనికి ఆధారం వ్యవసాయ వాతావరణమే ఆధారము. ఈ ప్రాంతాలను గ్రామీణాభివృద్ధికి సూచికలుగా విధానదాతలు అభివర్ణించారు.

దేశము సమృద్ధియైన ప్రకృతి వనరులు కలిగి వున్నది. నదీ జలాలతో పాటు దీనిలో సారవంతమైన భూములు ఒకటి గంగా మైదానమును ప్రత్యేకంగా చెప్పవచ్చు. ప్రపంచములోను ఒక పెద్దనల్లరేగడ నేల కలిగిన ప్రాంతమిది. దేశములోని భూభాగములో 45 శాతము అనగా 142 మి॥హె॥ నేల ఈ ప్రాంతం కలిగి వున్నది. యింత భూభాగము సాగుచేయబడుతున్నది. అధికమోతాదులో వివిధరకాలైన పప్పు, ధాన్యములు యితర ఆహారధాన్యాలు సాగు చేయబడుచున్నవి. దేశములోని అనేక ప్రాంతాలలో అంతర్గత పంటలు సాగుచేయబడుచున్నవి. దేశములో నాలుగు వంతు భూభాగములో యిప్పటికి అడవులతో కూడికొని వున్నది. అయితే ఈ మధ్య

అడవులు నాశనమై అడవిభూములు విలువ తగ్గిపోయినప్పటికి అడవులతో కూడి భూభాగాముపైన చెప్పినంతే వున్నది. ఈ అడవులలో చాలా విలువైన చెట్లు మరియు మొక్కలను చూడవచ్చును. ఈ దేశము గొప్ప విలువైన బొగ్గగనులు, ముడి, యినుము మరియు మెంగనీస్ నిధులు, అదేవిధంగా ముడిచమురు, సహజవాయువు, బాక్సైట్ వంటి అనేక యితర నిధులు మరియు ఖనిజాలు కూడా ఈ దేశము కలిగి వున్నది.

భారతదేశము యొక్క జనాభా 2001 సం॥లో 100 కోట్లపైగా వున్నది. యిదే జనాభా 1951 అనగా ఐదు దశాబ్దాల వెనుక 36 కోట్లు. ఈ దేశము యొక్క జనాభా రేటు చాలా వేగంగా ఇటివల దశాబ్దాలలో పెరిగింది. దీనికి కారణం మరణాల రేటు తగ్గడం. అయితే యిది తగిన జననాల రేటుకు తక్కువే. యిప్పుడున్న భూమి మీద, ఆర్థిక వ్యవస్థ మరియు సాంఘిక వ్యవస్థాపన పైన జనాభా వత్తిడి చాలా ఎక్కువగా పెరుగుచున్నది. యిది ఈ మధ్య జాతీయ సమస్య పెంచుచున్నది.

ఈ దేశములో ఒక బలమైన, పూరాతన భిన్నత్వమున్నది. ఆ వర్గాలలో తెగలు, ఆర్యనలు, ద్రావిడులు మరియు సంకరము. ప్రధానమైన మతాలనన్నింటి ప్రజలు స్వీకరించారు. ఈ దేశములో, హైందవమతము, ముస్లింమతము, క్రైస్తవ మతము, భౌద్ధమతము మొ॥లగునవి. హిందువులు దేశ జనాభాలో 83 శాతం, పెద్దమైనారిటీ మతస్థులైన ముస్లింలు 11 శాతం వున్నారు. పెద్దరెండు సమాజికంగా అణగదొక్కబడిన విభాగాలైన షెడ్యూలు కులాలు, 15 శాతం మరియు షెడ్యూలు తెగలు వున్నారు యిందులో అధిక శాతం హిందువులు. ఈ ప్రజలలో సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా భిన్నతము కలిగివుండుట వలన వీళ్ళలో సహకారాన్ని పెంపొందించుట చాల కష్టమైనపని అయిన, జాతి భాధ్యత. 1951 వ, సం॥లో గాని, 2001 వ, సం॥లో గాని నాల్గింట మూడు భాగం అనగా 75 శాతం పైబడి ప్రజల గ్రామీణ ప్రాంతాలలోనే అంటే 7 లక్షల గ్రామాలలోనే జీవిస్తున్నారు. గ్రామాల గణనీయమైన ప్రాంతమును, ప్రజలను, సామాజిక పర్యావరణతను, వనరులను, వ్యవస్థాపతను, ఆర్థిక కొలమాణాలను, సామాజిక సేవలను, మరియు ప్రభుత్వ ప్రయోజతలను కలిగి వున్నవి. ఉదహరణకు మధ్యప్రదేశ్ అడవులో వున్న ఒక తెగల గ్రామము మరియు హిమాచల కొండ ప్రాంతాలలో వున్న ఒక కొండ గ్రామము తగిన రీతిలో ఉత్తరప్రదేశ్ మైదాన ప్రాంతములో వున్న ఒక గ్రామానికి, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాములోవున్న ఒక గ్రామానికి భిన్నంగానే పైన పేర్కొన్న అన్ని విషయాలలోను వుంటాయి.

అయినప్పటి కొన్ని ప్రధానమైన పోలికల వుంటాయి. సాంఘిక మరియు ఆర్థికపరమైన జీవనం అందులో ఒకటి. యీ విషయములో వారి అలవాట్లు, వారి కార్యక్రమాల భావన యించుమించుగా వ్యవసాయం చుట్టే తిరుగుతూ వుంటాయి. వ్యవసాయ పంట ఒక ముఖ్యమైన భాగం మరియు ప్రధానమైన రంగము. సామాజిక బంధుత్వం మరియు కార్యక్రమాలకు, పూర్వం కన్న సమగ్రత తగ్గినప్పటికి, గ్రామ సమాజం నేటికి ప్రధానమైన భూమికంగా నిలుస్తుంది, చాలా గ్రామాలలోను. సామాజిక, ఆర్థిక సంబంధానికి యిప్పటికి ఆ పురాతన సాంప్రదాయ పద్ధతి నిర్ణయించు అంశంగా వుంటుంది. రక్త సంబంధము, కుటుంబం మరియు కులం పద్ధతి యిప్పటికి వాటి ప్రభావము నిరసపడినప్పటి యించు మించుగా గ్రామీణ సమాజ సంబంధానికి ప్రధాన నిర్ణయ అంశాలుగా నిలుస్తున్నవి. ఏది ఏమైనా యిటీవల కాలములో చాలా గ్రామాలలో, సామాజిక మార్పు దాని విధానంలో దాని తీవ్రతలో ప్రారంభం సంభవించినది. గ్రామీణ ప్రాంతాలలో సామాజిక మార్పుకు, విద్యా ప్రజా ప్రచార సాధనం రాజకీయ అవగాహన ఎంతగానో రాజకీయ పద్ధతి పనిలోను, ఆర్థిక ఆధునాతనలోను ఎంతగానో సహకరిస్తాయి. యీ విధమైన సామాజిక మార్పు అనేక గ్రామాలలో అశాంతి, అనైక్యతకు మరియు ఆర్థికపోటీకు, వత్తుడులకు అప్పుడప్పుడు అందోళనకు గుర్తుగా నిలుస్తుంది.

## 3.6 గ్రామీణాభివృద్ధి పథకాలు - భారతదేశం :

భారతదేశములో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించిన దగ్గరనుండి అనేకమైన పథకాలు తయారుచేయబడి, అమలు చేయబడినవి. వివిధ కోణాలలో, వివిధ దృక్పథములలో తగిన రీతిలో పెంపొందించబడినవి. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న తక్కువ అభివృద్ధి యొక్క సమస్యలను తీర్చడానికి తగిన ప్రణాళిక ఖర్చులు కేటాయించబడినవి. వాటి పరిధి గ్రామీణా పెరిగినవి. ప్రధానమైన పథకాలు ఈ క్రింది పేర్కొనబడినవి.

(ఎ) భూ సంస్కరణల పథకం ప్రారంభించబడినది. యిది ముఖ్యంగా 50వ దశాబ్దములో ప్రారంభించబడినవి. ఈ పథకము అనేక మార్పులు చేయబడి, వివిధ రూపాలుగా మార్చి భూములను తిరిగి పంపిణీ వేగం పెంచుటకు ఎంతో కృషి చేయబడినది.

దీనివలన కౌలుదారులను రక్షించి, చిన్న, చిన్న కమతాలను ఏకం చేయుటకు ఈ పథకం ఉపకరించినది. కానీ యీ పథకం ఫలవంతం కాలేకపోయినది.

(బి) వ్యవసాయ ఆధునిక పథకము ప్రారంభించబడినది. తదనుకూలంగా సాగునీటి సదుపాయాలను, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన పెంపుదల కూడా జరిగినది. దీనివలన దేశములో అనేక ఎక్కువ సంఖ్య వ్యవసాయదారులు పెరిగి, వారియొక్క ఉత్పాధికతను పెంపుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడినది. అదేవిధంగా మద్దత్తు ధర కూడా రైతులు పంటలను సమకూరినది. పైగా ఈ పంటల ధరలు క్రమేనా పెరుగుతూ రైతులను ప్రోత్సాహించినవి.

(సి) ఉపాధిని కల్పించు అనేక పథకాలు ప్రారంభించబడినవి. వీటి వలన అనేక పేదవారు గ్రామీణ ప్రాంత గుర్తింపబడ్డారు. వారి యొక్క నైపుణ్యత ఆధారంగా స్వయం ఉపాధి పథకాలుగా ప్రారంభించబడ్డాయి. అదే విధంగా గ్రామీణా పేదలకు వేతనం కల్పించు ఉపాధి పథకాలను కూడా ప్రారంభించబడ్డాయి. ఉదా: సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం, జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం - జవహార్ రోజ్‌గార్‌యోజన పథకం. మొ॥నవి.

(డి) ప్రాంతాల అభివృద్ధి పథకాలు ప్రారంభించబడి తద్వారా పర్యావరణాన్ని రక్షించి రైతుల యొక్క ఉద్పాధికత పెంపుకు ఎంతో తోడ్పడినవి. తదనుకూలంగా వారి ఆధాయాలు కూడా పెరిగినవి. ఉదా: కరువు,కాటక ప్రాంతాల అభివృద్ధి పథకము.

(ఇ) ఆర్థికంగా, సాంఘికంగా అణగద్రొక్కబడిన కులాల ఆధారతకు అనేక ప్రత్యేక సహాయ పథకాలను ప్రభుత్వాలు ప్రారంభించినవి. తద్వారా కొద్దిపాటి ఆదాయాలు, మెరుగైన జీవితం గడుపుటకు అవకాశము కలిగెను.

(ఎఫ్) సామాజిక సేవలు మరియు వ్యవస్థాపక సదుపాయాలు పొందుటకు గ్రామీణ పేదవారికి కొన్ని పథకాలు ప్రారంభించబడెను. వీటి వలన గ్రామీణ పేద ప్రజలు కనీస అవసరాలను తీర్చుకొనుటకు, ప్రాథమిక విద్య నేర్చుకొనుటకు, ప్రాథమిక వైద్య సదుపాయాలు పొందుటకు అవకాశము కలిగినది.

## 3.6 గ్రామీణాభివృద్ధి కొఱకు పాలనా నిర్వాహణ :

కేంద్ర, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో ప్రభుత్వ వ్యవస్థలో భారీస్థాయిలో పాలనా నిర్వాహణలో అధిక స్థాయిలో మార్పులు అనేవి జరుగుతూ వుంటాయి. అయితే ఈ మార్పులు వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి నిర్వాహణ అన్నవి వాటి యొక్క వివిధ దృక్పధాలు మరియు పరిధి వలన అనేక నిర్వాహణ మార్పులు కేంద్ర ప్రభుత్వ విధానంలో సంభవించినాయి. కేంద్ర ప్రభుత్వాలు పంచవర్షప్రణాళిక విధానాల ఆధారముగా అనేకమైన అభివృద్ధి విధానాలు తయారు చేసినవి. వీటన్నింటిని ప్రణాళిక కమీషనులే. సాధారణంగా జాతీయ అభివృద్ధి సలహా సంఘం యొక్క సూచన మేరకు మరియు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, మరియు నిర్వాహణా సంస్థలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు తయారు చేయును. కేంద్ర ప్రభుత్వాలు ఈ పథకాలను, విధానాలను అమలు చేయును. అభివృద్ధి విధానాన్ని అమలు చేయుటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు ప్రధానమైన పాత్ర పోషిస్తుంది .

కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, గ్రామీణ మరియు వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలు మరియు పథకాల యొక్క అజమాషీ విషయములో కీలక పాత్ర వహిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తిలోనూ, ఉత్పాధికతలోను పెంపుదల తీసికొనవచ్చుట. అదేవిధంగా పేదరిక నిర్మూలన పథకాలకు ఊతం మరియు మార్గదర్శికతగా వుండుట ఈ శాఖ యొక్క విధి. అదియుగాకా, నీటి పారుదల పనులు, అడవులు మరియు పర్యావరణాలు, విద్య, ఆరోగ్య జాగ్రత, సమాజిక శ్రేయస్సు, ప్రజాపనులు, మరియు విద్యుచ్ఛక్తి మొ॥లగు గ్రామీణ పనుల మరియు సేవలు మరియు సదుపాయలభివృద్ధితో ఏదో విధంగా సంబంధమున్న యితర కేంద్ర శాఖలు మరియు సంస్థల కార్యక్రమాలలో సహాయసహకారాలను యీ శాఖ అందజేస్తుంది. అనేక సంవత్సర కాలములో ఈ శాఖ ఆధీనములో చాలా సంస్థలు మరియు వ్యవసాయ విశ్వకళా పరిషత్‌లు మరియు వ్యవసాయ పరిశోధనాల సంస్థ స్థాపించబడినవి.

ఈ శాఖ ద్వారా అనేకమైన వ్యవసాయాభివృద్ధి పథకాలు విధానాలు మొత్తం రాష్ట్రాలులో అమలు చేయబడినవి మరియు యితర విభాగాలలో కూడా పథకాలు మరియు కార్యక్రమాల అమలుకు ఈ శాఖ దోహదం చేస్తుంది. మరియు జిల్లాస్థాయిలో జిల్లా, గ్రామీణా అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి, అనేక పేదరిక నిర్మూలన పథకాలను ప్రారంభించుటకు ఈ సంస్థ ఏల్లవేళలా కృషి

చేస్తూవుంటుంది. చాలా రాష్ట్రాలలో పంచాయితీరాజ్ ఈ సంస్థతో కలిసి పనిచేస్తుంది. ప్రజల భాగస్వామ్యం, స్థానిక పథకాల అమలు ఈ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం. రాష్ట్ర అభివృద్ధి విభాగము ఈ సంస్థకు అండగా వుంటుంది. మరియు ఈ సంస్థపై పర్యవేక్షణ కూడా చేస్తుంది. గ్రామీణాభివృద్ధి యొక్క ఏదో ఒక్క విషయములో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు జిల్లా అధికారులు యితర అభివృద్ధి విభాగాలు మరియు ప్రభుత్వరంగ సహకార భాగల మధ్య , రాష్ట్ర అభివృద్ధి విభాగము, సహాయ సహకారాలు అందించు కునేటట్లుగా చేస్తుంది.

ఈ మధ్యకాలములో వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులు మరియు కార్యక్రమాలు పెరుగుతూ వస్తున్నాయి. తరువాత ఈ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు క్రమేనా వనరులు కేటాయింపు జరుగుతూ వున్నది. పథకాలు మరియు ప్రాజెక్టులపై ఖర్చు పెరుగుతుంది గనుక ఈ వనరులు కేటాయింపు కూడా పెరిగింది. ప్రజల యొక్క భాగస్వామ్యముకై తగిన అవకాశం యీ శాఖ కల్పిస్తుంది. యితర ప్రైవేటు రంగ సంస్థల పెంపు వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి విధాన పాలన, అనేక ప్రైవేటు సంస్థల ప్రభుత్వేతర సంస్థల పెంపు ఈ శాఖ చూస్తుంది. తద్వారా రైతులు పనిముట్లు అందించడం సేవలను అందించడం వంటి కార్యక్రమాలు చేయిస్తుంది. యితర వర్గాలవారి, గ్రామీణ పేదల యొక్క శ్రేయస్సు కోసమై వారి మంచికై ఈ శాఖ అనేక కార్యక్రమాలను పథకాల గ్రామీణ ప్రాంతాలలో అమలు చేస్తుంది.

## 3.7 గ్రామీణాభివృద్ధి - చైనా అనుభవం :

మూడో ప్రపంచదేశాలు తమ దీర్ఘమైన మరియు కష్టాలతో నలిగిపోయి ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి సాధించాయి. చాలాదేశాలలో ఎక్కడైతే త్వరితంగా వృద్ధి సాధించబడ్డదో అక్కడ మాత్రం పేదరికం, నిరుద్యోగం మరియు అసమానత్వం వంటి సమస్యలు అధికమైనవి. దేశాలు వీటిని అధిగమించుటకు దగిన వ్యూహాలనుపయోగించి గ్రామీణాభివృద్ధి సాధించినది కొన్ని దీనికి ఒక అమోగమైన, విజయవంతమైన ఉదాహరణ చైనాదేశం. జాగురుతి మరియు నిగ్రహంతో దృష్టి సారించి, ఒక అర్థవంతమైన అభివృద్ధి చైనా దేశం సాధించినది. ఈ దేశములో 1950 దశాబ్దములోనూ, 1960 వ, దశాబ్దములోను రాజకీయ స్థిరత్వం మానవతావాద సమాజం మరియు రసవత్తరమైన ఆర్థిక విధానములు ప్రారంభించబడినవి. మరి కొంతమంది పరిశోధకులు, పరిశీలనల ప్రకారం ఈ దేశము సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆర్థిక ఫలితాలు, వ్యక్తి యొక్క పాత్రలను కూడా పరిగణలోకి తీసికోవాలని అభిప్రాయబడ్డారు. అదేవిధంగా 1970 దశాబ్దములో చైనా అనేకమైన విదేశాలకు, విదేశీవాసులకుంతలుపులు తెరచింది. దీనికి నిదర్శనం అచ్చట సాధించబడిన ఆర్థిక సాంకేతిక మరియు ప్రధాన మానవత్వం పెంపుదలలు.

ఈ దేశములో 8 శాతం ప్రపంచ భూభాగములో సాగుభూమిగా కలిగి వున్నది మరియు ప్రపంచ జనాభాలో 20 శాతం ఈ దేశము కలిగివున్నది. అయినప్పటికి చైనా యితర దేశాలతో సంబంధము లేకుండా తమ ప్రజలకు తగిన ఆహారాన్ని అందిస్తున్నది మరియు గూడు, గుడ్డ, విద్య, వైద్యం వంటి ప్రధాన అవసరాలను కూడా సంతృప్తికరంగా ప్రజలకు అందజేస్తూన్నది. 1952 మరియు 1974 సంవత్సరముల మధ్య ఈ దేశం 6 శాతం స్వదేశీ వస్తు ఉత్పత్తి వృద్ధిరేటును, 3.2 శాతం వ్యవసాయోత్పత్తిని మరియు 9.7 శాతము పరిశ్రమలలో ఉత్పత్తిని సాధించినది. నిరుపేదరిక నిర్మూలన, నిరుద్యోగ నిర్మూలను, ద్రవ్యోల్బణం సమస్య పరిష్కారం వంటి సమస్యలను పరిష్కరించడములో చైనా విజయవంతమైనవి. ఈ మూడు సమస్యలను అన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొనుచున్నవి.

సామాజిక మరియు రాజకీయ ఉద్దేశ్యాలలో చైనా, న్యాయం అనే చిన్న అంశాన్ని అధిగమించింది. హుందాతనాన్ని అందించి ఒక సమాజాన్ని చైనా తయారుచేసింది. స్వయం సమృద్ధిలో ప్రోత్సాహం. భాగసామ్యము యొక్క అవకాశం, నిర్ణయం తయారీలో ప్రజల ఆయుధము వంటి వాటిలో చైనా ప్రజలందరికి అవకాశము కల్పించినది. ఒక అర్థశతాబ్దపు కాలములో ఎంతో అభివృద్ధి చైనా దేశము సాధించినది. మరి ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి మరీ అధిక స్థాయిలో సాధించబడ్డది.

చైనా దేశములో వ్యవసాయ రంగము యొక్క చరిత్ర కనీసం 4500 సంవత్సరములు కలిగివున్నది. అనగా యించు మించుగా క్రీస్తు పూర్వము 2500 సంవత్సరముల నాటిది. చైనా ఉత్తర ప్రాంతము అధిక స్థాయిలో గ్రామీణ ప్రాంతమున్నది. మొదట అచ్చట చిరుధాన్యాలను ఉత్పత్తి చేసేవారు గ్రామీణ ప్రజలు. తరువాత దక్షిణ తూర్పు ఆసియా ప్రాంతము నుండి 'వరి'ని తీసికొని వచ్చారు.

యురేషియా నుండి గోధుమను తీసికొని వచ్చారు. వ్యవసాయ సాంద్రత కోసము, నీరుని కాపాడుకొని వరదలను అడ్డుకొనుట, కాలువలను ఏర్పాటు వంటివి ప్రావెన్స్‌లు కాలములో ఏర్పడ్డాయి. అప్పుడే ప్రజోపయోగకరమైన పనులు కూడా ప్రారంభించబడ్డాయి. చైనా 1400 సంవత్సరమునుండి నేటికి ఎన్నో మార్పులు చెందింది. గ్రామీణ సమాజము అభివృద్ధి చెందుతున్న దేశములో అధిక సామాజిక, రాజకీయ యిబ్బందులను ఎదుర్కొంటున్నది. ఈ దేశములో ప్రధాన సమస్య మరియు ఎల్లవేళల సంభవించునది భూకమతాలు. ఒక చిన్న వర్గము వారు భూస్వాములు, అధిక భూమిని స్వాధీనం చేసికొని, అధిక గ్రామ ప్రజలు చిన్న సన్నకారు రైతులుగా, కౌలుదారులుగా లేక భూమిలేని పనివారుగా వున్న వీరు తమ జీవితములో ఏమైన పెరుగుదల వస్తుందా అన్న ఆశతో జీవించేవారు. వీరి భూసంస్కరణలు వలన అవిధంగా జరగవచ్చు అని భావిస్తుండేవారు. అయితే భూ సంస్కరణలు జరగడము వలన భూసీలింగు వలన గ్రామీణ పరివర్తన జరిగింది. అందువలన భూమిని కౌలుదారులకు, భూమిలేని పనివారుకు మరలా పంపివేయబడ్డది. అయితే వీరు మధ్య తరగతి భూస్వాములతోను, పై తరగతి భూస్వాములతోను సాంఘిక సంబంధాలను ఏర్పాటు చేసుకోలేకపోయారు. శతాబ్దాల కాలములో చైనా సాగుభూమి, మరియు వ్యవసాయ ఉత్పాధికత పెంపు మంచి అనుభవము సాధించినది. దీనికి మంచి విత్తనాలు వాడకం మరియు రసాయనిక ఎరువులు వాడకమే కారణములుగా చెప్పవచ్చును. స్వాతంత్ర్యము సాధించినప్పటికీ (1949) చైనా యితర అభివృద్ధి చెందుతున్న దేశాలతో (ఆఫ్రికా, ఆసియా) పోల్చుకొంటే వ్యవసాయ రంగములో సాంకేతిక పరిజ్ఞానములో ముందంజలో వున్నది. అప్పటికే 25 హెక్టారు భూమి నుండి 1 టన్ను నుండి 3 టన్నులు ఆహారధాన్యాల దిగుబడిని సాధించే స్థాయిలో వున్నది చైనాదేశం. అయితే ఆ తరువాత రోజుల్లో ఆహారఉత్పత్తిని జనాభా వత్తిడి అధిగమించి దిగుబడి మేరదాని ప్రభావము చూపినది. అయితే పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక పనిముట్లులను దృష్టిలో వుంచుకొని చైనా నాయకులు సాంఘిక బదిలీని వ్యవసాయ రంగంలో వుండేటట్లు ప్రాధాన్యత యిచ్చారు. దీనితో ఒక వైపు ధనికులు మరియొక వైపు గ్రామీణ సమాజము సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఆధునిక ఉత్పత్తి సాధనాలకు అధిక స్థాయిలో ప్రాధన్యత యిచ్చారు. అందుకు వారి శక్తి యుక్తులంతటను ఉపయోగించారు. ఈ విధంగా నేడు చైనా ఒక పెద్ద వ్యవసాయ దేశంగా మారినది. యిచ్చట సుమారు 80 శాతం జనాభా వ్యవసాయం పై ఆధారపడి వున్నది మరియు గ్రామాలలో నివసిస్తున్నారు. అదే విధంగా పారిశ్రామిక రంగము మరియు వ్యవసాయ రంగము ఒకే కాలములో అభివృద్ధి చెందాలి అన్నది, చైనా నాయకుల అభిప్రాయం. అందువలన వీరు వ్యవసాయ రంగమునకు, చిన్న పరిశ్రమలకు ఒకే కాలములో అధిక ప్రాధాన్యత యిచ్చారు. అందుకుగాను అదనపు శ్రామికులకు పురాతన రంగము నుండి ఆధునిక రంగానికి అనగా వ్యవసాయ రంగము నుండి పారిశ్రామిక రంగానికి తరలించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ఒక జాతీయ వ్యవసాయాభివృద్ధి పథకమును చైనా ప్రభుత్వం అమలు చేసింది. అందుకు గాను 40 సూత్రాల పథకము అను ఒక దానిని 1960 లో ప్రారంభించి గ్రామీణాభివృద్ధి పై దృష్టి సాధించారు.

తదుపరి చైనా దేశములో వ్యవసాయ సాగుకు అధిక భూమి సాగుచేసారు. మరియు వ్యవసాయ దిగుబడిని పెంచుటకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడారు. వ్యవసాయ రంగములో ఆధునిక సాంకేతిక పనిముట్లు వాడటం వలన అనేక ప్రాంతాలలో అసమానతలు వచ్చినట్లు చైనా అనుభవం చెబుతుంది. అందుకుగాను తరువాత చైనా ప్రభుత్వము వ్యవసాయ వస్తువులకు (ఉత్పత్తులకు) తగిన మద్దత్తు ధరలను ప్రకటించి అసమానతలను తొలగించినది. వ్యవసాయ రంగానికి కావలసిన నీటిని భద్రపరుస్తు యజమాయషి చైనా దేశములో జరుగుచున్నది. తద్వారా వ్యవసాయం మరియు సామాజిక అభివృద్ధి చైనాలో విజయవంతంగా జరిగినది. ఈ దేశములో ఒక గొప్ప సాగునీటి ప్రాఫిక్గా-రెడ్‌ఫ్లాగ్ కాలువ లినీసహీన్ కౌంటే - హొనన్ ప్రావెన్స్‌లో వున్నది. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానముతో పాటు అధునాతన విత్తనాలు కూడా చైనాలో విరివిరిగా రైతులు వుపయోగిస్తారు. అనేకరకాలైన ఎరువులు ఎన్నో ఏళ్ళుగా ఉపయోగిస్తూ వున్నారు. చైనా ఆహారవుత్పత్తులను అధికంగా సాధించి ప్రజలందరికి ఆహారాన్ని అందిస్తున్నది. నిరుద్యోగ సమస్యల్ని నిర్మూలించింది. ఈ రెండింటికి కారణం ఆదేశము అమలు పరచిన జనాభా విధానం అనగా జననాలరేటును వెయ్యికి 30 కంటే తక్కువ వుండేటట్లుచేయడం. మరణాలరేటును వెయ్యికి 12, లేకా 13 మంది వుండేటట్లు చేయటం. యిప్పుడు చైనా రేటు 1.7 స్థాయి దిగినది.

గ్రామీణాభివృద్ధి సాధించుటకు చైనా దేశము ఒక వ్యూహం ఉపయోగించినది. దాని ప్రకారం భూమి, నీరు మరియు మానవశక్తిని గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిర్వహించి, పెంచి, ఉపయోగించుకొని గ్రామీణాభివృద్ధి సాధించుట. తద్వారా గ్రామీణ ప్రజలు తమ కనీస అవసరాలు తీర్చుకొని స్థాయికి పెరుగుట.

## 3.8 గ్రామీణాభివృద్ధి - బంగ్లాదేశ్ అనుభవం :

ఈ మధ్య కాలములో (అనేకమైన) చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు దేశ-రాష్ట్రాల నిర్మాణాల విధానములో సంభవించు యిబ్బందులను ఎదుర్కొనడమే కాకుండా తమ ప్రజల ఉన్నతికి, పేదరిక నిర్మూలనకు, వారి అవివేకం నిర్మూలించుటకు కావలసిన ఆర్థిక, సాంఘిక అభివృద్ధి సాధించడములో నిమగ్నమై వున్నవి. అట్టి దేశాలలో బంగ్లాదేశ్ ఒకటి. ఇటివల కాలము గ్రామీణాభివృద్ధి కీలకమైన భాగముగా మేధావులు, విధానాల చేతలచే గుర్తింపబడినది. గ్రామీణాభివృద్ధియే జాతీయాభివృద్ధిగా వారు భావిస్తున్నారు.

బంగ్లాదేశ్ 1971లో ఒక సార్వభౌమాధికారం గల దేశంగా ఆవిర్భవించినది. అంతకంటే పాకిస్థానికి తూర్పు పాకిస్థాన్ ప్రావిన్స్‌గా వుండేది. యిది 144 వేల చ॥కి విస్తీర్ణ ప్రాంతము కలిగివున్నది. 1980లో దీని జనాభా 10.4 కోట్లు, నేడు అది 11 కోట్లపై చిలుకు ఉన్నది. ఈ దేశానికి చక్కటి జలనీటి వనరులు కలిగివున్నది. వర్షాల వలన తరుచుగా వ్యవసాయం నష్టం జరుగుతూ వుంటూంది. కొన్ని సందర్భాలలో వర్షాలేమి వలన వ్యవసాయోత్పత్తి తగ్గిపోవును. వరదలను తగ్గించడం, భూసారం పోకుండ రక్షించడం, సాగునీటి పనులు చేయటం వంటివి ప్రధానమైన బంగ్లాదేశ్ పనులు. ఈ దేశము అప్పుడప్పుడు తుఫాన్లు మరియు యితర ప్రకృతి భీభత్సాలకు గురౌతూవుంటుంది.

ఈ దేశములో మామిడి, కొబ్బరి, దానిమ్మ, పనస, వెదురు వంటి పంటలు విరివిగా పండును. రబ్బరు మొక్కల నాటడం బాగా అభివృద్ధి చేస్తున్నది. సమృద్ధిగా అండర్ గ్రౌండ్ నీరు, ఉపరితల నీరు లభ్యమౌతున్నది. దీనిని సాగునీటిగా ఉపయోగించి వ్యవసాయరంగ అభివృద్ధి చేయుచున్నారు, యిచ్చట ప్రజలు. అధిక మోతాదులో వాయువు లభ్యమగు నిధులు గలవు. వ్యవసాయపు భూమి 35.2 మిలియన్ల ఎకరాలు వున్నవి. 82 శాతము వరకు జనాభా గ్రామాలలో నివసిస్తున్నారు. పేదరికము 60% నుండి 73% వరకు వున్నది. గ్రామీణ ప్రాంతాలనుండి చాల వరకు సామాజిక మార్పులు జరుగుచున్నవి. అనేక పథకాలు, ప్రసార సాధనాలు, రవాణా, కమ్యూనికేషన్ మరియు ప్రాథమిక విద్యే దీనికి కారణం.

స్వాతంత్ర్య పోరాటం (1970-71) వ్యవసాయక దేశమైన బంగ్లాదేశ్ బాగా దెబ్బతిన్నది. దానివలన ఈ దశాబ్దమంతము వరకు అభివృద్ధి చాలా మందుకుడిగా జరిగినది. ఈ దేశములో కూడా వ్యవసాయం ప్రధానమైన రంగం దాని ఆర్థిక వ్యవస్థకు దేశ ఉత్పత్తి 50 శాతము వ్యవసాయ రంగమునుండే సమకూరుతుంది. ఈ దేశములో 65 శాతం పైబడి ప్రజలు ఈ రంగముపై ఆధారపడివున్నారు. ఈ దేశములోని పరిశ్రమలకు కావలసిన ముడి సరకులను దాని వ్యవసాయ రంగమే అందిస్తూవున్నది. అదేవిధంగా అంతర్జాతీయ వ్యాపారానికి వస్తువులను కూడా అందిస్తూవున్నది. సాంకేతికపరమైన మార్పు వ్యవసాయ రంగములో ప్రభుత్వం కల్పించినప్పటికి, రైతులు యొక్క సంఖ్య యింకా తగ్గలేదు. అదీగాకా చాలా మంది రైతులు పూరతన వ్యవసాయ విధానాన్నే అవలంభిస్తూవున్నారు. భూమి యొక్క స్వంతదారీతనం చక్కగా పంపిణీ జరగలేదు. సంస్థాపరమైన పరపతి మరియు ఉత్పత్తి సాధనాలకు అనుకూలంగా కమతాల పంపిణి చిన్నసన్నకారు రైతులకు సక్రమముగా జరగలేదు. వ్యవసాయవృద్ధి రేటు కంటే జనాభావృద్ధి రేటు అధిగమించి వున్నది. తక్కువ మంది చేతలలో ఎక్కువ భూకమతాలు వుండుటవలన వ్యవసాయ రంగ ఫలాలు సక్రమముగా పంపిణీ జరుగలేదు. ఉద్యోగతం అవకాశాలు కల్పించుట వ్యవసాయేతర రంగాలు అంతగా అభివృద్ధి చెందలేదు. చాలా మంది గ్రామీణులు ప్రచ్ఛన్న నిరుద్యోగులుగా వున్నారు. అందుచేత వారియొక్క ఆదాయాలు కూడా అంతంత మాత్రమే. చాలామంది గ్రామీణ కుటుంబాలు తగ్గిన పోషకాహారము లేక బాధపడుతు వుంటారు.

బంగ్లాదేశములో అనేక పెద్ద పథకాలు ప్రారంభించారు. అచ్చట వ్యవసాయ రంగ ఉత్పాధికతను పెంపొందించేందుకుగాను సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము అమలులో ఉన్నప్పుడే, మరియొక్క రెండు పథకాలను బంగ్లాదేశములో దాని ప్రభుత్వము ప్రారంభించింది. యిందులో ఒకటి సమగ్ర ప్రాంతయాభివృద్ధి పథకం. గ్రామీణ ఉత్పాధికత పెంపొందించుట దీని లక్ష్యము మరియు ఉపాధి కల్పించుట ఆర్థిక సంస్థల నుండి పరపతిని మరియు ఉత్పతి సాధనాలను గ్రామీణ ప్రజలకు అందించుట సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము యొక్క ముఖ్యలక్ష్యం. వీటినన్నింటిని సహకార సంస్థల నుండి అందించును. గ్రామీణ పనుల పథకము పనికి ఆహార పథకము, వంటి వాటితో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించును. ఈ పథకాలు ద్వారా గ్రామీణా ప్రజలకు ఉపాధి, ఆదాయాలను కలుగు జేయుట మరియు వ్యవసాయ రంగములో ఉత్పత్తి, ఉత్పాధికత పెంపొందించుట ఈ పథకము యొక్క ముఖ్య లక్ష్యము. ఈ సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము వలన వ్యవసాయరంగములో ఆధునీకరణను అవలంబిస్తూ, ఈ రంగం అధిక ఉత్పత్తిని

ముఖ్యముగా బాగా అవసరమైన వరి పంటను అభివృద్ధి పరచబడెను. గ్రామీణ పేదరిక నిర్మూలనకు చిన్నకార రైతుల అభివృద్ధి ప్రాజెక్టను కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వము ప్రారంభించినది. ఈ గ్రామీణాభివృద్ధి పథకము ద్వారా అధిక దిగుబడి వంగడాలు, నీరు మరియు ఎరువులను వ్యవసాయ రంగమునకు సక్రమముగా ఉపయోగించి ఆర్థిక ఉత్పత్తిని సాధించినది. సమగ్ర ప్రాంతీయాభివృద్ధి పథకము వలన కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ దేశ ప్రభుత్వం చేపట్టి అనేక ప్రాంతాలలో అభివృద్ధిని సాధించింది. గ్రామీణ ప్రజాపనులు పథకాలను బంగ్లాదేశ్ ప్రభుత్వము అమలుచేసి, తద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదరికం నిర్మూలించినది, ఉద్యోగ అవకాశాలను కల్పించినది, గ్రామాలలో సాంఘిక సౌకర్యాలను కల్పించినది. విద్య, వైద్యంవంటి సదుపాయాలను కల్పించినది. వ్యవసాయరంగంపై ఆధారపడిన చిన్న సన్నకారురైతులు, భూములు లేనివారికి అనేక విధాలుగా సహకరించి వ్యవసాయరంగము చెప్పుకోదగ్గ ఉత్పత్తిని కూడా సాధించింది.

## 3.9 గ్రామీణాభివృద్ధి - నేపాల్ అనుభవము . :

ప్రపంచ బ్యాంకు వర్గీకరణ ప్రకారం నేపాల్ ఒక హిమాలయ కేంద్రీకృతమైన దేశము - యిది తక్కువ అభివృద్ధి చెందిన దేశాల కోవకి చెందిన దేశము. నాలుగు దశాబ్దాలు పైబడి ఈ దేశము గ్రామీణ విషయమై అభివృద్ధిపై దృష్టి సారించినది. ఈ దేశము ఐక్యరాజ్య సమితి మరియు యితర దేశాల నుండి అనేక సహాయాలను పొందినది. వనరుల లభ్యత, పరిపాలన సామర్థ్యం, భౌగోళిక పరిస్థితులలో అనేక యిబ్బందులు ఈ దేశం ఎదుర్కొన్నది. సుమారు 2 కోట్ల జనాభా ఈ దేశము కలిగివున్నది. యించుమించు 48,000 గ్రామాలలో అధిక జనాభా నివసిస్తూవున్నారు. చాలా గ్రామాలు మారు ములగా వున్నాయి. చిన్నవిగా వున్నాయి, మరియు పేదరికముతో భాధపడుచున్నవి. కొంతమంది ఆనందంగా వున్నారు. చాలా మంది తినడానికి తిండి లేక జీవిస్తూన్నారు. గ్రామీణ జనాభా 90 శాతానికి పైబడివున్నది. గ్రామీణ ప్రాంతం చాలా పురాతనమైనది. ఈ మధ్యకాలములో కొన్తంత సామాజిక మార్పు గ్రామాలలో జరిగినది. నగరాభివృద్ధి కొన్ని చోట్ల మాత్రమే జరిగింది. దేశ జనాభా పదిలక్షలకంటే తక్కువ అచ్చట పేదరిక మరియు నిరక్షరాస్యత చాలా దారుణంగా వుంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఈ సమస్యలతో నగర ప్రజలకంటే ఎక్కువ బాధపడుచున్నారు. గ్రామీణ ప్రాంతాలలో తలసరి ఆదాయం చాలా తక్కువ. యిది నగర ప్రజల కంటె పది రెట్లు తక్కువ. వైద్య సదుపాయ విషయములో కూడా గ్రామీణ ప్రజల పరిస్థితి చాలా దారుణంగా వుంటుంది. వ్యవసాయ రంగము ప్రధానమైనది అయివప్పటికి, చాలా సంవత్సరాలకు దాని అభివృద్ధి అంతంత మాత్రమే. సరాసరి వ్యవసాయ వృద్ధిరేటు 2 శాతము కంటే తక్కువ. అధిక జనాభా వృద్ధి రేటు (2.66%) కంటే తక్కువ. ఈ దేశములో వ్యవసాయోత్పత్తి తక్కువగా వుండుట వలన, ఆర్థిక వృద్ధి రేటు కూడా తక్కువగా వుండుటవలన ఆదాయములో చాలా వ్యత్యాసాలు వున్నాయి. దాని వలన గ్రామీణ ప్రజల తగిన పోషకాహారం లేమి, పేదరికము అనుభవిస్తున్నాయి. వరి ప్రధానమైన ఈదేశం యొక్క పంట 10 శాతం పంటభూమిపై చెఱకు, నూనె గింజలు, బంగాళాదుంపలు, గోధుమ, పొగాకు పండించుచున్నవి.

## గ్రామీణాభివృద్ధి పథకములు :

1952వ సంవత్సరములో ప్రపథమముగా త్రిభువన గ్రామాభివృద్ధి పథకము, గ్రామీణాభివృద్ధి ప్రథమ లక్ష్యముగా అమలు చేయబడినది. దీని యొక్క దాతలు ఇంగ్లాండు మరియు ఇండియా. ఈ పథకములో ప్రాంతీయ మరియు రంగాలపరమైన తీరులు వున్నాయి. తద్వారా గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచవచ్చును. ఈ పథకము ద్వారా వ్యవసాయ రంగమును, పశు సంపదను, కుటీర పరిశ్రమలు, ప్రాథమిక ఆరోగ్య భద్రత మరియు ప్రాథమిక విద్య వంటివి సాధించవచ్చు. సామాజికాభివృద్ధి లోని ముఖ్య లక్ష్యము. ప్రజల సహకారాన్ని సమీకరించడం, నిరక్షరాస్యత తగ్గించడము వంటివి దీని ఉద్దేశ్యాలు. మొదటి పంచవర్ష ప్రణాళికలో 42.5 మిలియన్‌ల రూపాయలు గ్రామీణాభివృద్ధి కేటాయించబడెను. రోడ్లు, బడులు, విత్తనాలు, ఎరువులు, త్రాగేనీరు, ప్రాథమికవిద్య, వంటి వాటిని ఈ పథకము ద్వారా సాధించబడినవి. ఆర్థిక, సామాజిక, అంశాలు కూడా సాధించబడ్డాయి.

సాగు మరియు సేద్యము యొక్క ప్రాంతము 90% వరకు పెరిగినది. వ్యవసాయ ఉత్పత్తి కారకాలైన విత్తనములు, ఎరువులు, క్రిమి సంహారకాలు, తగిన పనిముట్లు పెంపొందించబడినవి. అవన్ని తమదేశములోనే తయారు చేయుటకు నేపాల్ ప్రభుత్వం ముందంజవేసినది. సాంకేతికమైన ట్రాక్టర్స్, పంపుసెట్లు తదితర వ్యవసాయ యంత్రాలు వాడబడెను. సహాయ అభివృద్ధి అధికారులు, సాంకేతిక నిపుణులకు శిక్షణ యివ్వబడెను. వ్యవసాయ పరపతిని వ్యవసాయాభివృద్ధి బ్యాంకు నుండి ప్రభుత్వం

పెంపొందించినది. వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదికత పెరిగితున్నది, ఈ పథకము వల్లనే. ఈ పథకము వలన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని సాంఘిక సేవలను, సౌకార్యాలను కల్పించబడెను.

కుటీర మరియు గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలను ప్రారంభించబడినవి. యివి ముఖ్య వ్యవసాయ, లోహాలు మరియు కర్ర ఆధారముగావున్న దూది మరియు నూలు తయారుకాబడిన బట్టలు తయారు చేయబడెను. యిటీవల వ్యవసాయాభివృద్ధి, వృద్ధిని సాధించడానికి అనేక గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రారంభించబడినవి. వాటిలో చిన్నకారు రైతుల అభివృద్ధి పథకము ఒకటి ప్రధానమైనది. అదే విధంగా సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకమును భూపాల్ ప్రభుత్వం ప్రారంభించినది. చెపంజ్ మరియు మంగోళ తెగల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు కూడా ప్రారంభించబడ్డాయి. ఇవికాక కొన్ని ప్రాజెక్ట్‌లు గూడా ప్రారంభించబడ్డాయి. వాటి వలన వ్యవసాయా ఉత్పత్తి పెరిగినది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి సంపాదించుకున్నారు. పరపతి సౌకర్యాన్ని రైతులు పొందారు. పొదుపు చేసే గుణాన్ని గ్రామీణ ప్రజలు అలవాటు చేసుకున్నారు. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము వలన పరపతి, పంట ఉత్పత్తి అధికం పశుసంపద, విద్యుత్‌శక్తి, శిక్షణా కేంద్రాలు. వ్యవసాయ మార్కెట్స్, పరిశోధనలు మొదలగు ప్రయోజనాలు గ్రామీణ ప్రజలు పొందుచున్నారు. ఈ గ్రామీణ ప్రజలు అభివృద్ధి ఫలాన్ని పొందుతున్నారు. వారికి తమ కనీస అవసరాలు పొందే అవకాశం కలిగినది. ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. ప్రజలు అభివృద్ధి విధానంలో భాగస్వాములైయ్యారు స్వయం సమృద్ధి సాధిస్తున్నారు. బాధ్యత, సంస్కృతిని కాపాడుకోగలగుతున్నారు.

## 3.10 భూటాన్‌లో గ్రామీణాభివృద్ధి :

తూర్పు హిమాలయాల పర్వతాలను దక్షిణ ప్రాంతములో భూటాన్ దేశము వున్నది. దీనికి ఉత్తరాన చైనా దేశం వున్నది. అంటే టిబెట్ ప్రాంతమున్నది. దీని చుట్టూ పర్వతాలు, కొండలు రక్షక గోడల్లా వున్నాయి. రోడ్లు సౌకర్యము అంతంతమాత్రమే. దీని మొత్తం విస్తీర్ణత 465 వేల చ॥కి మీటర్లు. భూటాన్ యొక్క జనాభా యించుమించుగా 4 లక్షలు మాత్రమే. ఈ దేశములో నేటికి 95 శాతము జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ప్రజలు ఎక్కువగా మహాయాన బౌద్ధ మతస్తులు. దక్షిణ ప్రాంతం భూటాన్‌లో ఎక్కువ మంది హిందూ మతస్తులు. జీవన విధానము ప్రజలు ఎక్కువ సాంప్రధాయ పరంగా వుంటారు. సాంఘికంగా వంశపారంపర్యాన్ని ఎక్కువగా పాటిస్తారు. నిరక్షరాశ్యత, మూఢ నమ్మకాలు, పేదరికము చాలా విస్తారముగా వున్నవి. ఈ మధ్య కాలములో కొంతంత నగర జీవనము ప్రజలు అలవాటు చేసుకున్నారు. అయినప్పటికి గ్రామీణ ప్రజలతో సత్సంబంధాలు వుంటునే ఉన్నాయి. ఈ మధ్య కాలములో వయోజన అక్షరాశ్యత పెరిగింది, మరణాల రేటు 1000కి 21 మందిగా నమోదు చేయబడినది. పురుషుల సంఖ్య, స్త్రీల సంఖ్య కంటే ఎక్కువ. వాటి నిష్పత్తి 100:94. స్త్రీలు బాగా అణచివేయబడుచున్నారు.

ఈ దేశము వ్యవసాయక దేశము. ప్రపంచములో యిది ఒక పేదరిక దేశము. వ్యవసాయక రంగము యొక్క జాతీయాదాయములో 63%గా నమోదు చేయబడెను. అధిక శాతం శ్రామికులు వ్యవసాయ రంగాముపైనే ఆధారపడి వున్నారు. పరిశ్రమ రంగము యొక్క భాగాము జాతీయాదాయములో కేవలం 5 శాతము మాత్రమే సేవారంగము యొక్క భాగము 32 శాతం పైబడి వున్నది. టూరిజమ్ ఈ మధ్య బాగా ప్రాధాన్యతను సంతరించుకుంటూ వున్నది.

## (a) గ్రామీణాభివృద్ధి - వ్యవసాయం :

ఈ దేశములో తక్కువ భూమి మాత్రమే సాగులో వున్నది. దీనికి కారణం అచ్చటవున్న వాతావరణం. 4 వందలవేల హెక్టార్ భూమిని సాగుచేయుచున్నారు, ఈ దేశం రైతులు. యిది మొత్తం భూమిలో కేవలం 9 శాతం మాత్రమే. కమతాలు చాలా చిన్నవి. మూడు రకాలైన సాగులు చేయుచున్నారు. లోయ ప్రాంతసాగు, మార్పిడి చేయుసేద్యము. టెర్రిక్ సేద్యము. లోయ ప్రాంత సేద్యము నదీలోయలు, టెర్రిక్ సేద్యానికి పర్వతాలు, మార్పిడి సేద్యానికి ఏటవాల సేద్యం.

ఎక్కువగా పప్పుధాన్యాలు, వరి, జొన్న పండె పంటలు. వీటిని సాధించడమన్నది ఈ దేశము యొక్క ముఖ్యామైన సమస్య. 12 శాతము వారు భూమి పచ్చబైళ్ళుగా వుంటున్నాయి. ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికై తగినవ్యుహాలు అవలంభించారు. వ్యవసాయాభివృద్ధి పథకాల కూడా ప్రారంభించబడ్డాయి. ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచుట, రైతుల యొక్క ఆధాయాలను క్రమేనా పెంచుట, ప్రజల యొక్క పౌష్టికాహారము పెంపొందించుట, విత్తనాల ఉత్పత్తి పెంచి సర్వతోముఖాభివృద్ధి సాధించుట వ్యవసాయాభివృద్ధి

పథకాల ముఖ్య ఉద్దేశ్యాలు. చిన్న తరహా నీటి పారుదలశాఖ చెప్పుకోదగ్గ ప్రాధాన్యతను సంతరించుకొన్నవి. స్థానిక శ్రామికులందరు యిందుకోసమై తరలింపబడ్డారు. పరిశోధన కేంద్రాలు స్థాపింపబడ్డాయి. జాతీయ పథకాలు వ్యవసాయ అభివృద్ధికై అమలు చేయబడ్డాయి. వ్యవసాయ రంగ శాఖ వీటిని ప్రారంభించినది. ఆహార సంస్థ ఒకటి ఏర్పాటు చేయబడ్డాయి. గ్రామీణ ప్రాంతం రైతులకు ఋణాలు మంజూరు చేయుట, ధాన్యాలను క్రోడీకరించుట, పంటలను భద్రత చేయుట, మార్కెట్ యార్డ్‌లను సక్రమముగా వుంచుట ఈ సంస్థయొక్క ముఖ్య విధులు. ఇచ్చట 64 శాతము అడవి ప్రాంతముగాను అడవులను అభివృద్ధిచేసే వ్యూహాలను ప్రారంభించింది. ఈ దేశ ప్రభుత్వము. అడవులను నాశనము చేయకుండా తగు జాగ్రత్తలను తీసుకుంటుంది. విద్యను అభివృద్ధి పరచుటకు, వైద్య సదుపాయాలను ప్రజలకు అందించుటకు ప్రభుత్వము అన్ని విధాల జాగ్రత్తలను తీసుకుంటూ, ఈ అవకాశాలను అందరికి అందచేయుచున్నది.

## 3.11 సారాంశము :

ప్రతీ దేశములోని ముఖ్య పేద దేశాలలోవున్న ప్రజలను పీడిస్తున్న, పేదరికము, నిరుద్యోగము, అసమానతల తొలగింపుకు, ఆర్థికాభివృద్ధి ఎంతగానో ఉపయోగపడుతుంది, అన్నది ఈ పాఠ్య సారాంశం. అట్టి ఆర్థికాభివృద్ధి ఈ దేశాలలో సాధించాలంటే తప్పని సరిగా వాటి ప్రభుత్వాలు మంచి పాలనా నిర్వాహణతో గ్రామీణాభివృద్ధి పథకాలు, ఆర్థిక విధానాలను పకడ్బందీగా అమలు చేయాలని ఈ పాఠ్యసారాంశము. వివిధ పతకాలు వివిధ రంగాలలో అభివృద్ధిని, ఆర్థికాభివృద్ధిని సాధించి, తద్వారా ఆదేశములో వున్న అనేక సమస్యలను నిర్మూలించుటకు, పరిష్కరించుటకు ఉపయోగపడుతున్నాయి, అన్నది ఈ పాఠ్యసారాంశము.

## 3.12 ముఖ్య పదాలు :

1. సమగ్రత = సమైక్యత / సంపూర్ణ.
2. సర్వతోముఖాభివృద్ధి = కనీస అవసరాలను తీర్చేస్థితి లేదా అన్ని రంగాలలో అభివృద్ధి.
3. పంపిణీ = సర్దుబాటు.

## 3.13 స్వయం సమీక్ష ప్రశ్నలు :

1. అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి అనగానేమి?
2. గ్రామీణాభివృద్ధి అనగా నేమి ? భారతదేశ అనుభవము వివరింపుము?
3. గ్రామీణాభివృద్ధిని సాధించే ప్రధానమైన ప్రభుత్వ పథకాలు గూర్చి వ్రాయుము.
4. గ్రామీణాభివృద్ధి - వివిధ పేదదేశాల అనుభవము వివరింపుము.

## 3 14 చదువలసిన పుస్తకములు :


1. Vasanth Desai : Rural Development
2. B.S.Khanna : Rural Development in South Asia India.
3. Sarfaj Azyb : Rural Development - Learning from China.
4. B.S. Khanna : Rural Development in South Asia, Bangladesh.
5. B.S. Khanna : Rural Development in South Asia - Nepal & Bhutan


- **Dr. CHANDRAIAH**

పాఠం - 4

# గ్రామీణాభివృద్ధి నమూనాలు - మహాత్మగాంధీ

## 4.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగము చదివిన తరువాత విద్యార్థులు ఈ క్రింది అంశాలను గ్రహించగలరు.

ఎ. గ్రామీణాభివృద్ధి నమూనాలేమి.

బి. గాంధీ వృద్ధినమూనా విషయం.

సి. గాంధీ వృద్ధినమూనా యొక్క అనుభవం పేదదేశాలతో సంబంధం

డి. మిగులు మూలధనం, ఏవిధంగా పీడనకు మార్గం.

ఈ. గ్రామీణ ప్రాంతాల ఉపాధి కల్పన, వ్యవసాయం, పరిశ్రమ విషయములో గాంధీ ఆలోచనలు గూర్చి తెలిసికొనవచ్చును.

## విషయసూచిక :


4.1 ఉపోద్ఘాతం -విషయసూచిక

4.2 గ్రామీణాభివృద్ధి నమూనాలు

4.3 గ్రామీణాభివృద్ధి - గాంధీ ఆలోచన

4.4 గాంధీ వృద్ధినమూనా

4.5 గాంధీ వృద్ధినమూనా అనుభవం.

4.6 గాంధీ వృద్ధినమూనా - అభివృద్ధి చెందుతున్న దేశాలతో అవినాభావ సంబంధం.

4.7 మిగులు మూలధనం - పీడనకు ఒక మార్గం.

4.8 గ్రామీణ ప్రాంతాల ఉపాధి కల్పన - గాంధీ ఆలోచన.

4.9 వ్యవసాయం, పరిశ్రమ - గాంధీ భావనలు

4.10 సారాంశం.

4.11 ముఖ్యపదాలు

4.12 స్వయం సమీక్ష ప్రశ్నలు

4.13 చదువవలసిన గ్రంథాలు


## 4.1 ఉపోద్ఘాతము:

భారతదేశము యొక్క భవిష్యత్, అదృష్టం గ్రామీణాభివృద్ధి మీదే ఆధారపడివున్నది అని గాంధీయొక్క భావన. ఎంతో కాలము నుండి భారతదేశము గ్రామీణ ప్రాంతాలలో జీవిస్తున్నది అన్నది ఆయన ఉద్దేశ్యము. గాంధీ యొక్క పథకాలలో అనేకమైన అంశాలు గ్రామీణాభివృద్ధి విషయమై వక్కానిస్తున్నవి. స్వాతంత్ర్యము వచ్చి 57 సంవత్సరములు గతించిపోతునప్పటికి గ్రామీణాభివృద్ధి యింకా చిల్లులుగంప్పె స్థితిలోనే వున్నది.

స్వాతంత్ర్యము వచ్చిన వెంటనే గాంధీగారు నాటి ప్రధానమంత్రికి ఒక విన్నపము చేసుకున్నారు. అది ఏమనగా దేశము యొక్క భవిష్యత్ అభివృద్ధి తప్పనిసరిగా గ్రామాల చుట్టూ కేంద్రీకృతమవ్వాలని అందుకుగాను చేతి వృత్తులు, చిన్న తరహాపరిశ్రమలను అభివృద్ధి చేయాలన్నది గాంధీయొక్క అభిమతం. అందుచేత గాంధీ ఒక నమూనాను ఏర్పాటుచేసెను. ఆ నమునా యొక్క ముఖ్య

ఉద్దేశ్యము శ్రమ సాంద్రత, సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశములో అవలంబించుట తద్వారా స్వదేశ్ అన్న అంశాన్ని అవలంబించి, సర్వతో ముఖాభివృదించుట, యితర దేశాలపై ఆధారపడకుండా తమ వస్తువులు మాత్రమే ఉత్పత్తిచేసికొని, యితర దేశాల పీడన నుండి బయటపడటం. గ్రామీణాభివృద్ధికై ఒక నమూనా అవసరము. అటువంటి గ్రామీణాభివృద్ధి నమూనా గాంధీ తనయొక్క సొంత భావనలతో ప్రతిపాదించెను.

## 4.2 నమూనాల ఏర్పాటు :

ప్రజాభివృద్ధి విధానాలు తయారు చేయుట, అమలు చేయుట, పథకాల మధ్య అవినాభవ సంబంధాలను ఏర్పాటు చేయుట వంటి వాటిని భారతదేశములో కేంద్రప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వర్తించుతాయి. యిదే జాతీయ ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల మధ్య సత్సంబంధాన్ని కలిగి యుండుటకు కావలసిన అవగాహనాన్ని పెంచుతుంది. ఈ రంగాలలో అమలుకానున్న వివిధ ఆర్థిక విధానాలు మధ్య అవగాహనాన్ని పెంపొందించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారము ఎంతగానో అవసరము. అభివృద్ధి పథకాల తయారుకు, పరస్పర అవగాహనకు వాటి అమలుకు కేంద్ర రాష్ట్రాల యొక్క యంత్రాంగము, వాటి పనితీరుల గూర్చి తగిన జ్ఞానము అవసరము. అందుచేత అనేక అభివృద్ధి చెందిన దేశాలలోని అర్థశాస్త్రవేత్తలు ప్రభుత్వ యంత్రాంగాల పనితీరుకు సంబంధించిన జ్ఞానాన్ని, వ్యవస్థాపనలు, వాటి పనిచేయు విధానాలకుగాను అనేక పరిమాణాత్మాకమైన నమూనాలను విశదీకరించారు. దీని వలన ఆ ఆర్థిక వ్యవస్థలలో అమలౌవుతున్న అభిలషమైన ఆర్థిక విధానాలు నిర్ణయంచడమైనది. ఈ సందర్భములో నమూనాలు యొక్క భిన్నత్వము వివరించుట చాలా శ్రేయస్కరము. ఈ నామూనాలు మూడు రకాలు:

1. విధానాల నమూనా
2. ప్రణాళిక నమూనా
3. వృద్ధి నమూనా

1. విధానా నమూనా అనగా కొన్ని ఉద్దేశ్యములు మరియు సాధనములు, ఏవైతే అధీనములో ఉంటాయో, మరియు అభిలషమైన విధాన సాధనముల సమ్మూహము.
2. ప్రణాళిక నమూనా అనగా ఒక విశాలమైనది విధాన నమూనా కంటే, యిది కొన్ని ప్రత్యమ్నయాల లేక కార్యక్రమాల కలయిక. ఈ కార్యక్రమాలు అధీనములో ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. అయితే చివరి యిది అభిలషమైన ప్రత్యమ్నాయ కార్యక్రమాల సమ్మూహము కలయిక.
3. వృద్ధి నమూనా అనగా ప్రత్యమ్నాయ కాల మార్గాలను చూపిస్తుంది. మరిముఖ్యంగా స్థూల జాతీయ ఉత్పత్తివృద్ధి లేక వృద్ధి యొక్క యితర సూచికలను ఒక సమ్మిలిత అంశాలుగా చూపిస్తుంది.

## 4.3 గాంధీయొక్క గ్రామీణాభివృద్ధి ఆలోచన :

నిరాడంబరము మరియు సంతృప్తి అనునవి గాంధీ యొక్క ఆర్థిక పరిశోధనలకు అధారము. ఈయన దృక్పదములో ఆర్థిక మెరుగు అనగా వనరులయొక్క సమృద్ధి, ముఖ్యంగా పరిమితి లేని వనరుల సమృద్ధి. తదుపరి నిజమైన నమృద్ధి అనగా నైతిక సమృద్ధి అని అర్థం. గాంధీ గారి యొక్క స్వీయ జీవిత వేదంతముతోనే ఆయన యొక్క ఆర్థిక ఆలోచనలకు రూపకల్పన చేసికొన్నారు. అదేవిధంగా రష్కన్, మరియు టోల్స్టోయి యొక్క రచనలు కూడా గాంధీ గారి ఆర్థిక ఆలోచనలకు ఉపకరించబడ్డాయి. గాంధీగారి ఆర్థిక ఆలోచనలకు. సమానత్వము అనే ఆయన తత్వమే, ఆధార భూతమైనది. అందుచేత వ్యక్తి యొక్కబాగు, సమాజం యొక్క బాగుగా ఆయన భావించి, ఒకరు కొకరు చేయిచేయి కలిపి, వ్యక్తులు ఏ స్థాయిలో వున్నా, ఏ వృత్తిలోవున్నా, కలిసి పనిచేయుట, వలన విలువైన జీవితాన్ని గడపగలరు. గాంధీ యొక్క నైతిక విలువలు, ఆయన అంకితభావముల నుండి ఆయన యొక్క ఆర్థిక ఆలోచనలు విరాజిల్లినవి. గాంధీగారు యీవిధంగా వ్రాస్తున్నారు. నాదృష్టిలో ఆర్థశాస్త్రానికి, నీతిశాస్త్రానికి భేదమేమిలేదు. అర్థశాస్త్రము

ఒక వ్యక్తి లేదా దేశం యొక్క నైతిక శ్రేయస్సును బంగపరుస్తుంది. అందుచేత అది అనైతికమైనది మరియు పాపములాంటిది. అందుచేత ఒక దేశమును మరియొక్క దేశమును బ్రతిమాలడానికి అర్థశాస్త్రము సమ్మతించడం అనైతికముగా గాంధీ భావించారు. ఒక దేశము యొక్క ఆహారధాన్యాలు మరియొక దేశం భుజించడం పాపముగా ఈయన భావించారు ఈ నైతిక విషయములో గాంధీగారు కార్ల్‌మార్క్స్ మరియు సాంప్రదాయ అర్థశాస్త్రవేతలతో విభేధించారు అసమానతల మధ్య పోటీతత్వము ఒకవైపు, రెండు వర్గాల మధ్య పోరాటం మరి యొక వైపు ఈ విభేధానికి ఆధారము. అర్థశాస్త్రము, ఏదైనా ఒక అంశమును మతము (మరియు) లేదా ఆధ్యాత్మిక అంశాలకంటె తక్కువ చేసినట్లైతే అదిచాలా గొప్పదౌతుంది. అదే అర్థశాస్త్రము నైతిక విలువలను మరిచినా, హినపరచినా అది అబద్ధమౌతుంది అని గాంధీ వక్కానించారు.

ఆర్థిక వనరలు కొరత అయినపుడు, మానవుని యొక్క కోర్కెకు పరిమితం చేసికొనుట అవసరము అని గాంధీ గ్రహించారు. అన్ని వేళల యిది వాస్తవం, సత్యం. యీ సందర్భములో, సర్వసమృద్ధి ఆహారము విషయంలోనూ, గుడ్డవిషయంలోను, గూడు విషయంలోను, విద్య మరియు ఉపాధి విషయంలోను అలోచించాలన్నదే ఆయన ఉద్దేశ్యము దేశము యొక్క ఆర్థిక సమస్యలకు ఆధునిక పారిశ్రామికీకరణ నివారణకాదు అని నికచ్చిగా చెప్పెను. భారతదేశము ఒక వ్యవసాయక ఆర్థిక వ్యవస్థగా (దేశంగా), పేదరిక నిర్మూలన, గ్రామీణ ఆర్థికవ్యవస్థ, అభివృద్ధి అనగా భారతదేశము యొక్క అభివృద్ధియే. గ్రామీణ ముకుమ్మడి పేదరికం మరియు ముకుమ్మడి నిరుద్యోగముల దృష్ట్యా శ్రామికసాంద్ర పరిశ్రములు మరియు పురాతన నైపుణ్యతపై ఆధారపడిన చేతివృత్తులు పునరుద్ధరించవలెనని సలహా యిచ్చారు. గాంధీగారి యొక్క ఆర్థిక నమూనాలో ఖాదీ అనగా తీరిక సమయాలలో స్త్రీలు, బాలబాలికలు నూలు వడకుట ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించికొన్నది. యిక్కడ ఒక్కటి మాత్రము గ్రహించాలి. గాంధీ ఎన్నడూ యంత్రాలని ఉపయోగించడానికి వ్యతిరేకంకాదు, కానీ మానవ శ్రమకు స్థానం కల్పించాలన్నదే అయన వాదన.

## 4.4 గాంధీ వృద్ధి నమూనా:

గాంధీ తన యొక్క నైతిక మరియు నమ్మకం అన్న సూత్రాల ఆధారంగా భారతీయ గ్రామానికి ఒక అధ్భుతమైన రూపాన్ని కల్పించడటం అన్న అలోచన కలిగి యుండెను. చేతిలో పిండి నిబ్బరు, సబ్బు తయారు చేయుచున్న, కాగితం తయారుచేయుచున్న, అగ్గిపెట్టెలు తయారు చేయుచున్న, చర్మాల శుభ్రముచేస్తున్నా, నూనెను తీస్తున్న గ్రామీణ పరిశ్రమలు వలన మాత్రమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణముగా తయారు అవుతుంది అని తన నమూనాలో గాంధీ వ్రాసేను. మనము ఎప్పుడైతే గ్రామీణ ఆలోచన కలిగివుంటామో అప్పుడు పాశ్చత్య లేదా యంత్రాలతో తయారు చేయబడిన ఉత్పత్తులు అనుకరించము. కానీ ఒక నిజమైన జాతీయ అభిరుచి అభివృద్ధి చేస్తాము, తద్వారా నూతన భారత దృక్పధం భద్రపరుస్తూ ఆకలిమంటలు మరియు సోమరితనము మటుమాయిమౌతాయి.

ఆధునిక పారిశ్రామికీకరణకు గాంధీ వ్యతిరేకంకాదు. ఆయన వినతంతయు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి వలన మాత్రమే మూకుమ్మడి నిరుద్యోగితను నిర్మూలించవచ్చును. అది జాతీయాదాయాన్ని పెంచుతుంది మరియు పేదరికాన్ని తగ్గిస్తుంది. నూలు వడకుట గ్రామ పరిశ్రమల పెంపుదలకు ఆధారము. వ్యవసాయమునకు ప్రత్యమ్నయ మరియు సోమరితనమునకు నెట్టబడకుండా వుండుటకు నూలువడకు చక్రము ఎంతగానో ఉపయోగపడుతుంది. భారీతరహా పారిశ్రామికీకరణ నైతిక విలువ దృష్ట్యా భారతదేశమునకు వుండ వచ్చును అని గాంధీ భావించెను. ఒక పెద్ద పారిశ్రామికవేత్త నడవడికి మానవత్వము గాని నైతిక విలువగాని ఆధారము కాదు అని గాంధీ వ్రాసెను. ఈ పారిశ్రమికవేత్త యొక్క సామర్థ్యం, తక్కువ ధరకు ఉత్పత్తి చేయడానికి ఉపకరిస్తూ, తనయొక్క వ్యాపార చిన్న శత్రువులను అధిగమించడానికి మరియు తన నిధులు, ఉత్పత్తులు తగినంత మార్కెట్‌ను కైవసం చేసికొనుటకు ఉపయోగపడుతుంది. పేరాశ అన్నది పరిశ్రమయొక్క సాధింపు దగ్గర నుండే ప్రారంభము అవుతుందని భావించెను. దానితో పాటు యంత్రాలు కేవలం కొద్ధి పాటి మందిని లక్షలాది మంది స్వారీచేసేటట్లు తయారుచేస్తావి. దీని ముఖ్య ఉద్దేశ్యము భావన శ్రామికులను రక్షించాలన్న తత్వం కాదు. కానీ వారి పేరాశ. యిది రాజ్యాంగానికి వ్యతిరేకం. అయినా నేను నా శక్తిమేరకు వ్యతిరేకిస్తాను. అని గాంధీ నుడివెను? జనాలు, ధనికులు సంపన్నుల చేత పీడింపబడుచున్నారు. దోపిడి చేయబడుతున్నారు అని పదేపదే గాంధీ బహిర్గతం చేసారు. గాంధీగారి నమ్మకత్వం అన్న అంశం ప్రకారం, ధనవంతులు వారి సంపదను భద్రపరుచుకుంటారు. కాగా, లక్షలాది పేద ప్రజలకు నమ్మకస్తులుగా నటిస్తారు. తరువాత భారతదేశం త్వరగా అభివృద్ధిపడదు సమాజములో వున్న ధనికవర్గాల యొక్క

యాజమాన్యము మరియు నిర్వహణా శక్తియుక్తులు మరియు నైపుణ్యతలు లేకపోయినట్లైతే, సంపదను ఏవిధంగా ప్రోగుచేసుకోవాలో అన్న మనిషి యొక్క గొప్ప బహుమానములను మనిషి విస్మరిస్తే, సమాజం మరీ దీనస్థితికి పోతుంది.

## 4.5 గాంధీగారి వృద్ధి నమూనా యొక్క అనుభవం :

దేశము యొక్క సామాజిక, ఆర్థికాభివృద్ధి దృష్ట్యా భారతదేశం 57 సం॥ల ప్రణాళికా అనుభవము కలిగివున్నప్పటికి, ప్రాథమిక సమస్యలు యింకా పరిష్కరింపబడలేదు. వివిధ రకాలుగా అపజయాలున్నాయి. వాటి కారణాలు ఈ క్రింది విధంగా వివరింపబడినవి.

ప్రణాళిక వేత్తలు చెప్పిన బహుళరీ రంగాల నమూనా సహజవనరుల వల్లవచ్చే సమస్యలను పరిగణలోకి తీసికొనలేదు. మహాత్మగాంధీ సంపూర్తిగా / గట్టిగా నొక్కి చెప్పిన మానవవనరులు అన్న అంశాన్ని భారత ప్రణాళిక నమూనాలు విస్మరించాయి. అర్థికలోటు, మరియు ధరల స్థాయిలో భద్రపరచబడలేదు. భారత ప్రణాళికలో దారుణమైన సమస్య ఏమనగా, అభివృద్ధి పద్ధతి కీలకమైన స్థాయిలో సాంకేతిక మార్పులు జరుగుచుండగా, సాంకేతిక పరిజ్ఞానములో స్థిరము అని భారత ప్రణాళిక నమూనాలు భావించడం ప్రణాళికా పద్ధతి, తప్పుడు భావనలతో ఉద్యోగిత పెట్టుబడి గూర్చి మరియు వృద్ధి గూర్చి విశదీకరించింది. వృద్ధి రేటు పెరుగుదల, పేదరికము మరియు నిరుద్యోగము వంటి అనారోగ్యాలను బాగుచేస్తుందని భావించబడ్డది. కానీ యిది ఖర్చుతో కూడిన ప్రణాళిక గానేమిగిలింది. అంతేగానీ అభివృద్ధిని సాధించే ప్రణాళికగా నిలువక పోయింది. నిర్ణయింపబడిన ఉద్దేశ్యముల సాధింపు కంటే వ్యయం సాగేశక్తి అధారము చేసికొని అమలు చేస్తున్న వ్యవస్థల యొక్క సామర్థ్యాన్ని కొలవబడెను. పేదరిక నిర్మూలన, నిరుద్యోగ నిర్మూలనల యొక్క వ్యూహం సంపూర్ణమైన శ్రద్ధను వాటిపై చూపలేదు. తొమ్మిదివ పంచవర్షప్రణాళిక ప్రకారము, దేశము మొత్తం జనాభాలో 23 శాతం ప్రజలు పేదరిక రేఖ దిగువ జీవించుచున్నారు. గ్రామీణ ప్రాంతాలలో 24 శాతం జనాభా, పట్టణ ప్రాంతాలలో 23.5 శాతము ప్రజలు పేదరిక రేఖ దిగువన జీవిస్తున్నారు.

ఆర్థిక ప్రణాళిక విఫలత ప్రొఫెసర్ రత్తే మరియు ప్రొఫెసర్ కె. సుందరమ్ ఈ క్రింది విధంగా వివరించారు.

1. పేదరిక రేఖ దిగువనున్న ప్రజలయొక్క శాతం తగ్గించడములో మన మిశ్రమ ఆర్థికవ్యవస్థ విఫలమైనది.
2. నిరంతర ఆదాయ మరియు సంపద వ్యత్యాసాల ఉత్పత్తి వ్యవస్థాపకతను చిందరవందర చేసినవి. జాతీయ వనరులు కేవలం ఒక ఉన్నత వర్గాలవారి కోరికలను తీర్చడానికి మాత్రమే ఉపయోగపడినవి.
3. అనశ్వర వస్తువుల కంటే మన్నికగల వస్తువుల యొక్క ఉత్పత్తి పెరుగుదల రేటు ఎక్కువ మోతాదులో సాధించబడెను.
4. ఆర్థిక శక్తి యొక్క ఏకాగ్రతను పరిశీలించడములో దేశం విఫలమైనది.
5. పురోగతి పన్నుల విధానము మొండి సాధనే నల్లధనం ఆవిర్భవించడానికి కారణమైనది.
6. సామాజిక, ఆర్థిక ఉద్దేశ్యాలు విఫలం అయినప్పటికి, ధరల పెరుగుదల పరిశీలించడంలో ప్రణాళిక విఫలమైనది.
7. పేద ప్రజలకు అనుకూలంగా జాతీయదాయం పంపిణీ చేయుటలో విఫలం జరినది.
8. సాంఘిక శ్రేయస్సు విషయములో ప్రైవేటు రంగము పూర్తిగా విఫలమైనది. పెట్టుబడి ప్రభుత్వ రంగములో పెట్టాలి లేదా ప్రైవేటు రంగములో పెట్టాలి, పెద్ద వ్యాపార కుటుంబాలు వ్యాపారస్తుల మరియు భూస్వాములు లబ్ధిదారులుగా తయారైయ్యారు.

## 4.6 గాంధీ నమూనా అవినాభావ సంబంధం:

భారతదేశములో ఉన్న నిరుద్యోగం లేదా మితమైన ఉద్యోగం వంటి సమస్యల దృష్ట్యా గాంధీ యొక్క భావాలు యంత్రాలపై ఏవిధంగా వున్నవి అవి ఈ సందర్భంగా మనం పరిశీలించవచ్చు. గాంధీ చెప్పినటువంటి శ్రమసాంద్రత సాంకేతిక పరిజ్ఞానం అనేక పర్యాయాలు తిరస్కరింపబడినది. దీనికి కారణం యిది వృద్ధిరేటుని తక్కువ చేస్తుందని యింతవరకు అభివృద్ధి చెందిన అభివృద్ధి ప్రణాళికా సాహిత్యం, వృద్ధి యొక్క ఉద్దేశ్యాలు మరియు ఉద్యోగం ఉపాధి అన్ని సమస్యాపూరితమైన ఆలోచన చేతి క్రిందికి నెట్టివేయబడినది. ఈ విషయంపై పంచవర్షప్రణాళికలు సంపూర్ణమైన విశ్లేషణను అందించినవి. వృద్ధి యొక్క ఉద్దేశ్యాలు మరియు

ఉపాధి అవకాశాల మధ్య వున్న సమస్య అన్ని విషయాలకి వర్తింపచేయలేము. అవసరత కూడాలేదు. తలసరి కార్మికుడు యొక్క ఉత్పత్తి అధిక మూలధన సాంద్రత సాంకేతిక పరిజ్ఞానము వుపయోగించడము వలన పెరగనూ వచ్చు. కానీ ఉత్పత్తి పెరగడము అన్నది దీని నుండి అనుసరించవలసిన అవసరంలేదు. మూలధన తీవ్రత పెరుగుదల పనిశక్తి పాల్గొన్న ఒక వ్యక్తి మొక్క సరాసరి ఉత్పత్తి స్థాయిని కూడా పెంచుతుంది. అయితే ఈ పనిశక్తి ఉపయోగించినని ఉపయోగించపోనిది లేదా మితంగానైనా ఉపయోగించవచ్చునిదై వుండవచ్చు. అదియునుగాకా శ్రమసాంద్రత సాంకేతిక పరిజ్ఞానం ఉత్పాధికత తక్కువ అన్న ఆలోచన కలిగి వుండటం వాస్తవం కాదు. శ్రమసాంద్రత సాంకేతిక పరిజ్ఞానం మనకు వ్యవసాయ అధిక దిగుబడి వంగాడాలు, విద్యుత్తుశ్శక్తి వంటివి ఖచ్చితమైనా ఉధాహరణలు. తేలికైన ఇంజనీరింగ్ పరిశ్రమలు అధిక సంఖ్యలో ఈ కోవకు చెందినవి. మొక్కల పెంపకము మరియు హార్టీకల్చర్ వంటి వాటికి ఈ శ్రమ సాంద్రత సాంకేతిక పరిజ్ఞానము వర్తిస్తుంది.

శ్రమ సాంద్రత సాంకేతిక పరిజ్ఞానము యొక్క ఉత్పత్తి వైపు మారడమనగా ప్రతి వస్తువు యొక్క ఉత్పత్తి సాంకేతిక పరిజ్ఞానము కూడా శ్రమ సాంద్రత పరిజ్ఞానమై విధిగా వుండడము కాదు. శాస్త్రము మరియు సాంకేతిక పరిజ్ఞానం యొక్క వృద్ధి పలచబడడము కాదు. మూలధన సాంద్రత సాంకేతిక పరిజ్ఞానము కొన్ని రంగాలలో మాత్రమే ఉపయోగించవలసి వున్నది. అదే విధంగా కొన్ని ఉత్పత్తులకే యిది పరిమితం. దీని అర్ధమేమిటంటే అన్ని విధాలుగా మిశ్రమ సాంకేతిక పరిజ్ఞానములో శ్రమ సాంద్రత సాంకేతిక పరిజ్ఞానమే అధికం. అయితే మిశ్రమముములో సాంకేతికములో వివిధ స్థాయిలలో మూలధన సాంద్రతలో కొన్ని మృధువైనవి మరికొన్ని మూల ధన సాంద్రతమైనవి పొందుపరచబడివుంటాయి. యిది గాంధీ గారు స్వయాన్న గుర్తించారు. ఈ స్థితిలో, ఒక పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థలో మూలధన సాంద్రత యొక్క తగ్గింపు, నిరుద్యోగ సమస్యను అకట్టుకుంటుందని చెప్పగలను అని గాంధీ పలికేను. తదుపరి ఈ నిరుద్యోగిత తాత్కలికమైనది. ఉత్పత్తి యొక్క వృద్ధి రేటు జనాభావృద్ధి రేటు కంటె ఎక్కువుగా వున్నప్పుడు నిరుద్యోగిత క్షణికమైనది, సంపూర్ణ ఉద్యోగిత స్థితి నుండి ప్రారంభించి, యింకా ఉత్పత్తిలో పెంపుదల సాధించి దీర్ఘకాలములో సాధించినట్లైతే కేవలము మూలధన సేకరణవలన, మూలధన సాంద్రత పెరుగుతుంది. వాస్తవంగా చెప్పాలంటే శ్రామికుల కొరత వారికి వారే అధిక మోతాధిలో మూలధన సాంద్రత సాంకేత పరిజ్ఞానాన్ని ఆర్థిక వ్యవస్థ ద్వారా ప్రవేశపెట్టే పరిస్థితిని సృష్టిస్తున్నారు. ఈ విధంగా మూలధన సాంద్రత పెరుగుదలకు అన్ని అభివృద్ధి చెందిన దేశాలలో చివరికి రష్యాలో కూడా జరుగుతున్నది. యీ తప్పిదం ప్రణాళికనేతలు భారతదేశములో చేస్తున్నారు. సంపూర్ణ ఉద్యోగం స్థాపింపుకు ముందే మూలధన సాంద్రత క్రమక్రమముగా పెరుగుతున్నది. ఈ కారణంచేత నిరుద్యోగిత మరియు నియమిత ఉద్యోగిత కొనసాగింపు వుంటుంది. మూలధన సాంద్రత పెరుగుతూ ఉండడము సంపూర్ణ శ్రామికుల ఉద్యోగిత సాధించడమన్నది ఆశించదగినదైన తరవాతే, కానీ సంపూర్ణ శ్రామికుల ఉద్యోగత సాధించడం అంత సులభంకాదు.

## 4.7 మిగులు మూలధనము పీడనము ఒకమార్గం :

అధునాతన సమాచార సాధనముల ప్రవేశానికి ఉపయోగించబడడానికి గాంధీ వ్యతిరేకము కాదు. ఈ సమాచార సాధనాలు రైల్వేలు, ఓడలు, మోటార్లు, మరియు విమానములైన వాటికి ఈయన వ్యతిరేకికాదు. అదే విధంగా ఆధునిక సాంకేతిక అభివృద్ధికి కూడా ఈయన వ్యతిరేకికాదు. ఈ ఆధునిక శాస్త్రీయ అభివృద్ధి అన్నది వైద్యం శస్త్రవైద్యము మరియు యితర విభాగాలలోని పరిశోధన మరియు అభివృద్ధి. ఆయన స్వేచ్ఛగానే రైల్వేను రవాణా కోసము ఉపయోగించెను. కడుపునొప్పికి శస్త్ర వైద్యము కూడా చేయించికొనెను. గాంధీ ఒక మహావిద్యావేత్తగా, న్యాయ కొవిదుడుగా ఎన్నడూ పాక్షపాత దురాభిమానిగా ప్రవర్తించలేదు. అట్టి ప్రవర్తనుతో బాధపడలేదు. స్టీల్, రైల్వేఇంజన్స్, భోగీలు, లేకా మోటరు కార్లు, మరియు బస్సులు లేదా పెద్దపెద్ద ఓడలు విమానాలు మరియు అటువంటి ప్రాధమిక పారిశ్రామిక మూలధన వస్తువుల ఉత్పత్తి తప్పని సరిగా కేంద్రీకృతమైన ఉత్పత్తి పద్ధతిలో ఉత్పత్తి జరగాలని గాంధీ గ్రహించెను. కానీ ఈ విషయములో కూడా అనుబంధ ఉత్పత్తి వృద్ధి విషయయులో వికేంద్రీకరణ విధానముపై ధృడంగా విశ్లేషణను ప్రోత్సాహించెను. ఈ విషయములో జపాన్ వంటి దేశాలు అద్భుతమైన విజయాలను సాధించినవి అని గాంధీ చెప్పెను. గాంధీ యొక్క అర్ధశాస్త్రము సక్రమముగానే అర్ధంచేసికొన్నది అందుచేత ఒక సిద్ధాంతాన్ని గమనించడానికి ప్రయత్నం చేసినది. అది ఏమనగా ఆర్థిక ఉత్పత్తి మరియు పంపిణీ కార్యక్రమ పద్ధతి యొక్క ఖచ్చితమైన మధ్యస్థ పద్ధతి. మంచి ఖచ్చితమైన సందర్భములో మరియు దృక్కోణములో వికేంద్రీకరకృత ఉత్పత్తి సాధనాల పద్ధతి. అదేవిధంగా వికేంద్రీక[illegible]ణీ తప్పునిసరిగా కేంద్రీకృత స్వంతదారీ తన పద్ధతి యొక్క వృద్ధిని నిరోధిస్తుంది. అదేవిధంగా ఉత్పత్తి సాధనాల నిర్మాణ[illegible]ను మరియు మూలధన సమీకరణతను నిరోధిస్తుంది. యిది సర్వ

సాధారణమైన జ్ఞానం అనగా మిగుల మూలధనము పెరుగుతుంది మరియు నిర్బంధించబడుతుంది అన్నవిషయం అనగా మిగుల మూలధనము పెరుగుతూ కొద్దిపాటి మంది చేతుల్లో నిర్బందించబడుతుంది. యిదే ఆర్థిక మరియు రాజకీయ పీడనము కారణంగా మారుతుంది. యిక్కడ ఎక్కువ మంది ప్రజల, తక్కువ మంది మూలధనాధితులు పీడింపబడుతూవుంటారు. ఈ తప్పు ఏఒక్క వ్యక్తివి కాదు. అది ఈ వ్యవస్థలో యింతకు ముందున్న భూస్వామ్యము యొక్క తప్పిదం. యిది రాజకీయ, ఆర్థిక శక్తిని కేంద్రీకృతం చేస్తుంది. ఈ శక్తి కేవలం కొద్దిపాటి వ్యక్తుల చేతుల్లో వుండి, జాతీయంగా, అంతర్జాతీయంగా లక్షలాది ప్రజలను తమయొక్క రావణమై చేష్టలతో పీడిస్తూవుంటారు.

## 4.8 గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన :

భారతదేశములో నేటికి కూడా 70 శాతానికి మించి ప్రజలు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై అధారబడివున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యాప్తి చెందిన ఆర్థిక ప్రజలందరకు ఆర్థికపరమైన అవకాశాలను అందించడమే ప్రణాళిక భావన యొక్క ముఖ్య ఉద్దేశ్యము. నిజంగా యింకొకవిధంగా ఈ అవకాశాలను చేయలేదు. అవిధమైన ప్రణాళిక తప్పనిసరిగా వినియోగవస్తువులు ఉత్పత్తి చేసే పరిశ్రమలను ప్రోత్సహిస్తు వుండాలి. ఈ పరిశ్రమలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పెంపొందించబడాలి. తద్వార భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు తమసొంత గ్రామములో పెరుగుతున్న గ్రామీణ యువతకు అందాలి. నిజంగా స్వయం సమ గ్రామీణ మరియు గ్రామ ఆర్థిక వ్యవస్థ పూరతన అంశము. యిది గ్రామీణ వినియోగవస్తు పరిశ్రములుతో ముడిపడివున్నది. గ్రామీణ ప్రాంతాలు, తమకుతాముగా ఋణాత్మకమైన వికేంద్రీకృతమైన వినియోగ వస్తువుల ఉత్పత్తి కొనుగోలు శక్తి మరియు మార్కెట్ అభివృద్ధికి ఈ విధానం మెరుగుపడినట్లైదే. గ్రామీణ ప్రాంతాలలో భారీ స్థాయిలో నిరుద్యోగిత పెరుగుతుంది మరియు అదే స్థాయిలో గ్రామీణ ప్రాంతాలనుండి నగర ప్రాంతాలకు వలసల సంభవిస్తుంటాయి. ఈ వలస ప్రజల సమూహాలతో నిండిపోయిన నగర ప్రాంతాలు, అనేకమైన ఆర్థిక సమస్యలతో యిబ్బందులతో సతమతమైపోతాయి. అదే గాకా పారిశుధ్యం, పరిశుభ్రత వంటివి లేక సామాజిక సమస్యలతో కూడా నగర ప్రాంతాలు బ్రద్దలైపోతాయి. వీటితో పాటు, నైతిక విలువుల లేమి, ఆర్థిక మరియు రాజకీయ అందోళనలు కూడా సంభవిస్తుంటాయి. పర్యావరణ కాలుష్యం, ఈ సమూహాలతో నిండిన నగర ప్రాంతాలలో సంభవించి, సామాజిక పరిశుభ్రతకు అదే విధంగా వైద్యపరమైన ఆరోగ్యానికి హానికరంగా తయారౌవుతుంది.

దేశములో ఏ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం నత్తనడక నడుస్తుందో, అక్కడ వినియోగ వస్తు పరిశ్రమల వికేంద్రీకృతమైతే అచ్చట ఉపాధి ఆవకాశాలు శక్తివంతంగా పెరుగును. గాంధీగారు ఉద్దేశ్యంమేరకు అచ్చట వ్యవసాయ స్థిరవృద్ధి సాధించే సమృద్ధికరమైన అవకాశం కలిగివుండడమే దీనికి కారణం. ఈ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం వేగవంతమగుటకు ఒక వ్యూహం దాని సమృద్ధికరమైన ప్రభావం గ్రామీణ నిరుద్యోగ మరియు పేదరికంపై చూపుతూ వుంటుంది. కొన్ని ప్రాంతాలలో వాణిజ్య పంటలైన కూరగాయలు, పండ్లు, పువ్వులు పండిస్తు మరియు వ్యవసాయ పద్ధతిలోని పరిశ్రమలు అభివృద్ధి చేయటంవలన చెప్పుకొదగ్గ ఉపాధి ఏర్పాటుకు అవకాశం కల్పిస్తాయి. దేశములో కొన్ని ప్రాంతాలలో వ్యవసాయేతర కార్యక్రమాల వైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మళ్లినట్లైతే, అది కచ్చితమైన విధానాల ద్వారా పెంపొందించవచ్చును. వ్యవసాయముతో ముందుకు మరియు వెనుకకు జరిగి కార్యక్రమాల పెంపుదలను ఖచ్చితంగా ఎంపికకు అవకాశం అవుతుంది. స్థానికంగా లభ్యమగు నైపుణ్యతలు మరియు గ్రామీణ మార్కెట్ విస్తర్ణతకు ఉపయోగితమైన ప్రణాళిక మరియు పెంపుదల జరగాలి. ప్రత్యేకమైన శ్రద్ధ, యిటువంటి కార్యక్రమాల సాంకేతికమైన పెంపుదలకు అవసరము. ఈ కారణముచేత, వస్తువులకు/ఉత్పత్తులకు మార్కెట్ల ఉన్నప్పటికి, తగ్గిన ఉత్పాధికత లేక వ్యవసాయ కార్యక్రమాలు భాధపడుచున్నవి. రవాణా మరియు బడులు వంటి వ్యవస్థాపకమైన పనులకు ప్రాధాన్యతను యివ్వవలెను. మరియు పెద్ద స్థాయిలో గ్రామీణ యిండ్ల పధకమును ప్రారంభించవలెను.

## 4.9 వ్యవసాయం, పరిశ్రమ - గాంధీ భావనలు :

వ్యవసాయం విషయమై భారత్‌లో ఒక ప్రణాళికవున్నది. విస్తర్ణమైన అవసరాల దృష్ట్యా, గాంధీ యొక్క పథకము ప్రకారం, సామాజిక, ఆర్థిక అంశాలు పునర్నిర్మాణము కావాలి. గాంధీ పథకము ముఖ్యంగా వ్యవసాయం, చేతివృత్తులు మరియు గ్రామీణ పరిశ్రములకు ప్రాముఖ్యత కల్పిస్తుంది. వ్యవసాయరంగం పూర్తిగా యాంత్రికరణకు గాంధీ వ్యతిరేకము. అదే విధంగా వ్యవసాయ

రంగములో విస్తీర్ణంగా రసాయనిక ఎరువులు మరియు క్రిమి సంహారిక మందుల వాడకము కూడా గాంధీ వ్యతిరేకము. గాంధీ యొక్క ఆలోచనలు దేశంలోను, విదేశములోను కూడా అనేక సంవత్సరములు ఆమోదము పొందినవి. ఎంతో గౌరవింపబడుతున్న యంత్రీకరణమైన వ్యవసాయం, ఉత్పత్తులు పెంపొందించదు. తలసరి వ్యవసాయ ఉత్పత్తులు పెరగవు. ముఖ్యంగా గమనించాలి ఎందుకనగా కొద్దిపాటి మంది మాత్రమే యిందులో పాల్గొంటారు గనుక యిది రహస్యము కాదు. కేవలం భూసారం విత్తనములు మరియు మొక్కలు, బహుశా జీవిస్తాయి. ముఖ్యంగా మానవుని చేతి యొక్క స్పర్శతోనే యంత్రముల కార్యక్రమాల కంటే అదియునుగాకా, యంత్రాల ఇంధనము అధికవ్యయముతో కూడుకున్నటువంటిది. అదియు అ వనరులు యిచ్చట కొరతగా వున్నవి. యికపోతే యంత్రాలతో దున్నడం వలన భూసారము చాలమేరకు కొట్టుకుపోతుంది. దీనివలన ఫలితాలు దీర్ఘకాలములో తగ్గుతూ వుంటాయి. భూమి దొరకపోవుట మరియు భూసారము హరించకుపోవడం వంటివి, తరుచుగా రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు వాడడం వలన జరుగుతూ వుంటాయి. యివి కాలుష్యాన్ని ఏర్పాటు చేస్తాయి, మరియు ఆరోగ్యానికి ఆవరోధాలు. వీటిని నిరంతరము ఉపయోగించడం వలన భూమి మరియు పట్టణ ప్రాంతాల పరిసరాలలో వున్న నీరు మొత్తము విష పూరితమైందని జపాన్‌లో ఒక నివేదిక తయారు చేయిబడినది. క్షణికమైన ఉపసమనము కొరకు మందులు సహాయం చేసినా, దీర్ఘ కాలములో శరీరములోని అవయవాలు, నరాలు మొత్తం ప్రమాదానికి గురౌవుతాయి. అదే విధంగా భూమిని యంత్రాలతో దున్నినా, దానిపై రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారిక మందులు వాడిన దీర్ఘ కాలములో చాలా దుష్ఫలితాలు సంభవించును. అభివృద్ధి దేశాలలో ఈ సమస్య వుంటూనే వుంటాయి.

యిక పరిశ్రమ విషయములో, వ్యవసాయము ప్రాథమిక రంగముగా వున్న భారత దేశము, ఆసియాలో కొన్ని దేశాలు, ఆఫ్రికా, మరియు లాటిన్ అమెరికా వంటి దేశాలలో, కుటీర పరిశ్రమలు మరియు చిన్న తరహా పరిశ్రమలుకు గాంధీ ఎంతగానో ప్రాధాన్యత యిచ్చెను. గ్రామీణ పరిశ్రమలకు ప్రాధాన్యత యివ్వడం వలన అధిక మందికి గ్రామాలలో ఉద్యోగిత కల్పించవచ్చు. మరియు పరిశ్రమల సంబంధిత యాజమాన్యము యొక్క సమస్యలు కూడా వుండవు. పైన చెప్పినవేగాకా, పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాల మీద ఆధారపడే దౌర్భగ్యపుస్థితి నుండి వెనుకబడిన దేశాలను కాపాడుతుంది. గ్రామీణ పరిశ్రమలకు ప్రాధాన్యత యివ్వటం వలన, లేని యెడల యంత్రాలకి మరియు నైపుణ్యతగల వ్యక్తులకి అనవసరమైన, బాగా ఖర్చుతో కూడిన వాటి కొరకు అభివృద్ధి చెందుతున్న దేశాలు విధిగా అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడి, పీడనకు గురికావలవస్తుంది అని గాంధీ గ్రామీణ పరిశ్రమల అవశ్యకత గూర్చి గట్టిగా చెప్పెను.

అదే విధంగా, యుద్ధ సమయాలలో బాంబుదాడులను, అణుబాంబులదాడులకు గ్రామీణ పరిశ్రమలైత తక్కువ నష్టం వుంటుంది. అదే భారీ పరిశ్రమలైతే ఒకే ప్రాంతములో ఈ పరిశ్రమ కేంద్రీకృతమై వుంటాయి గనుక యుద్ధ సమయాలలో అధికంగా నష్టం సంభవించి వచ్చును. అని గాంధీయొక్క చిన్న తరహా పరిశ్రమల వికేంద్రీకృత అభివృద్ధి విధానం ఎంతగానో సహాయం చేస్తుందని ఆయన ముఖ్య ఉద్దేశ్యము. అందుచేత చిన్న తరహా పరిశ్రమల విధానము చాలా సులభమైనది, ఆర్థిక వ్యవస్థనంతటని తొందరగానే మార్చివేస్తుందని గాంధీ వాదించేను. పైపెచ్చు చిన్న పరిశ్రమలన్నియు ఒక్కచోటనే ఏర్పాటు చేసుకొవచ్చును. కానీ ఆర్థిక వ్యవస్థ సంపూర్తి నాశనము చేయనదే వికేంద్రీకరణము, చిన్నతరహా మరియు వ్యవసాయాధారిత పరిశ్రమలతో కూడిన ఆర్థిక వ్యవస్థ సాధ్యము కాదు అని గాంధీ గారివాదన. కొన్ని సమస్యల తప్ప, చిన్నతరహా ఆర్థిక వ్యవస్థ చాలా సులభమైనది మరియు చాలా తొందరగా పునః ర్నిర్మాణించవచ్చును. యుద్ధాల వలనగాని, ప్రకృతిపరమైన అవాంతరాలు, నష్టాలు వచ్చి సంభవించినట్లైతే, అందుచేత, మొత్తంమీద, ఈ విధానం లాభదాయకమైనది మరియు అవలంభించుటకు సులభమైనది నమూనా. అయినప్పటికీ గాంధీ యొక్క నమూనా ఎచ్చటనూ ఒక క్రమబద్ధముగా అమలు చేయడం లేదు మరియు ప్రణాళిక కాలేదు. గాంధీ యొక్క (స్వంత) భారతదేశములో కూడా ఈయన యొక్క నమూనా కంటే ఆయన ఆలోచనలకంటే ఆయన జీవనవిధానము కంటే తన యొక్క సమాధికీ ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నారు. యికపోతే గాంధీ యొక్క పేరు రాజకీయమైన లబ్ధిపొందుట పాలక వర్గాలవారు ఉపయోగిస్తున్నారు. ప్రజల వినియోగం గూర్చి ఆవర్గం అంత ఆలోచించడం లేదు అన్నది నగ్న సత్యం. ముఖ్యంగా, గాంధీ కొరుకున్న అభివృద్ధి అన్నది మానవతరహా సంబంధమైనది. అయన ఉద్దేశ్యం ప్రకారం భారీ పరిశ్రమలకంటె చేతి వృత్తులు, పెద్దపెద్ద పట్టణాలు కంటే గ్రామ నివాసాలు, యితర దేశాల నుండి దిగిమతియైన సాంకేతికము కంటే స్వదేశ్ మరియు కేంద్రీకృతము కంటే వికేంద్రీకరణ అవసరము. తాను అదే కోరుకున్నారు. ప్రస్తుత సాంకేతిక స్థితిలో శ్రమసాంద్రత చేతి వృత్తులు లాభదాయకంకాదు. ఏది ఎక్కువ ఉత్పత్తి చేస్తుందో ఖచ్చితంగా గుణాత్మకమైనది,

తరచు మారుతుండేది. ఏది పోషింపదగినదో, మన్నికగలదో మరియు రకరకాల మార్పులు చెందినదో, దానివైపే మార్పుచెందుతూ చేతివృత్తుల కంటే, విద్యుత్శక్తి సాధనాలనే వాడతారు. అయితే ఈ మధ్య చాలా మార్పులు జరుగుచున్నవి. వికేంద్రకృతమైన ఉత్పత్తి పెరుగుతూ వస్తుంది మరియు చాలా లాభదాయకంగా వున్నది. అందుచేత ఈ పరిస్థితి పరిశ్రమ నుండి గ్రామీణ ప్రాంతాలవైపు మార్పుకు అనుకూలత కలిగిస్తుంది.

### 4.10 సారాంశము :

భారతదేశము యొక్క అభివృద్ధి (అధికభాగము) ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి మీద అధారపడివున్నది. అందుచేత ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి. గ్రామాలకు అనుకూలమైన పథకాలు ప్రతిపాదించి, ఆ పథకాలు చక్కగా అమలైయ్యేటట్లు పాలకులు, మరియు అధికారులు చూడాలి. వారికి ప్రజలు తమవంతు సహాయ సహకారాలను అందించాలి. గ్రామాల అభివృద్ధికి తగిన గ్రామీణాభివృద్ధి నమూనాలు, విధానాలు, ఆలోచనలను ఏర్పాటు చేయాలి. భారతదేశము జనాభా ఆధికంగా వున్న దేశాలలో రెండవ దేశము. అందుచేత శ్రమ సాంద్రత సాంకేతిక పరిజ్ఞానం సాధనాలను ఉపయోగించవలెను. గ్రామీణాభివృద్ధికి చాలా అనుకూలమైన విధానాలను గాంధీ యొక్క నమూనాలు, ఆలోచనలు, భావనలు ఎంతగానో ఉపయోగిస్తాయి. ఆయన నమూనాలు పూర్తిగా భారతగ్రామీణ ప్రాంతాలకు సరియైన వంటిది. తన నమూనాను భారతదేశ పరిస్థితులను పరిగణలో తీసికొని తయారుచేసారు. అందుచేత గాంధీ యొక్క నమూనాను భారతదేశము అనగా గ్రామీణాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

### 4.11 ముఖ్య పదాలు :

1. ఖాదీ = ఒక రకమైన నూళ్ళు అందించే పురుగు.
2. స్వదేశ్ = స్వంత దేశము.
3. గ్రామ స్వరాజ్ = గ్రామాలలో తమపాలన తామే చేసికొనే స్వేచ్ఛ.
4. శ్రమ సాంద్రత = శ్రామికులను అధిక సంఖ్యలో ఉపయోగించు.

### 4.12 స్వయం సమీక్ష ప్రశ్నలు :

1. గ్రామీణాభి నమూనాలను వివరింపుము
2. గ్రామీణాభివృద్ధి విషయములో గాంధీ ఆలోచన ఏంటి?
3. గాంధీ నమూనా అనగానేమి? దాని అనుభవం గూర్చి వ్రాయుము?
4. మిగులు మూలధనం - ఏవిధంగా పీడనము మార్గము అవుతుంది?
5. ఉపాధి కల్పన, వ్యవసాయం, పరిశ్రమల విషయములో గాంధీ ఆలోచనలను వివరింపుము.

### 4.13 చదువలసిన పుస్తకములు:

1. Katar Singh : Rural Development Policies and Stratagies.
2. Vasanth Sathe : Gandhain Approach to Rural Development, Kurukshetra, Vol.XLIII, No.1 Oct, 1994.
3. Dr. S.C. Gangal : Gandhi and the "Third world" Quest for Development, Kurukshetra. Vol. XLIII, No.1, 1994
4. Dr. I.V Indiresen : National Reconstruction : A Gandhian Approach. Kurukshetra. Vol XLIII, No.1, 1994.
5. Dr. R.K.Chowdury : Indian planning and the Gandhian Model of Growth, Kurukshetra, Vol XLIII, No.1, 1994.

**- Dr. CHANDRAIAH**

పాఠం - 5

# భారతదేశములో భూసంస్కరణలు

## 5.0 లక్ష్యము :

భూసంస్కరణల భావము, పద్ధతులు, భారతదేశంలో భూసంస్కరణల ఆవస్యకత, ఉద్దేశములు మరియు అమలు గురించి వివరించి విద్యార్థులకు భూసంస్కరణలపై అవగహన కలిగించుట మరియు భారతదేశంలో వ్యవసాయ - గ్రామీణ రంగాలపై భూసంస్కరణల ప్రభావము, వాటిలోపాలు విద్యార్థులకు వివరించి, మంచి ఫలితాలు సాధించుటకు, వాటి లోపాలు సరిదిద్దుటకు అవసరమైన సూచనలు, సలహాలు చేయటం ఈ పాఠ్య ముఖ్య ఉద్దేశము.

## విషయ సూచిక


5.1 ఉపోద్ఘాతము
5.2 భూసంస్కరణల - భావము
5.3 భూసంస్కరణల ఆవశ్యకత - ఉద్దేశము
5.4 భూసంస్కరణల ప్రాముఖ్యము
5.5 భారతదేశంలో భూసంస్కరణల విధానము
5.6 జమిందారీ విధానము
5.7 మహల్వారీ విధానము
5.8 రైత్వారీ విధానము
5.9 మధ్యవర్తుల తొలగింపు
5.10 మధ్యవర్తులకు నష్టపరిహారము
5.11 మధ్యవర్తుల రద్దు విధానంలో లోపాలు
5.12 భారతదేశంలో కౌలు సంస్కరణలు
5.13 కౌలుదారి విధానంలోని సమస్యలు
5.14 కౌలునిర్ణయం - క్రమబద్ధీకరణ
5.15 కౌలు భద్రత
5.16 భూయాజమాన్య హక్కులు
5.17 నష్టపరిహారం
5.18 కౌలు సంస్కరణల లోపాలు
5.19 సంస్కరణల మెరుగుకు సలహాలు
5.20 భూగరిష్ఠ పరిమితి విధానం-ప్రాముఖ్యత
5.21 భూగరిష్ఠ పరిమితి నిర్ణయాలు - అమలు
5.22 అమలు యూనిట్
5.23 భూగరిష్ఠ పరిమితి

5.24 గరిష్ఠ పరిమితి మినహాయింపులు
5.25 మిగులు భూములు - పంపిణీ
5.26 మిగులు భూముల ప్రకటనలో లోపాలు
5.27 భూగరిష్ఠ పరిమితి విధానం వైఫల్యాలు
5.28 సలహాలు
5.29 ముగింపు
5.30 ముఖ్యపదాలు
5.31 స్వయం సమీక్ష ప్రశ్నలు
5.32 చదువవలసిన గ్రంథాలు

## 5.1 ఉపోద్ఘాతము :

ఏ దేశంలో అయిన మరి ముఖ్యముగా వ్యవసాయ ప్రాముఖ్యము గల దేశాలలో ఆర్థిక ప్రగతి సాధించటానికి వ్యవసాయ ఉత్పాదకత ఉత్పత్తి అధికం చేయటం మరియు పేదరిక నిర్మూలన, సాంఘిక భద్రత ఎంతో అవసరం. ఇందు నిమిత్తము తలపెట్టి వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో భూసంస్కరణలు కీలక పాత్ర వహిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగాన్ని పునర్వ్యవస్థీకరించడంలో ప్రభుత్వాలు భూసంస్కరణలకు ఎక్కువ ప్రాధాన్యతను యిస్తున్నాయి. అధికోత్పత్తి, అధిక సామర్థ్యమున్న వ్యవసాయ రంగమేర్పడవలెనంటె వ్యవసాయము సాంకేతిక పరంగా అభివృద్ధి చెందవలె. సాంకేతికపరమైన మార్పులు తేవడానికి వ్యవసాయ రంగములో వ్యవస్థా పూర్వకమైన మార్పులు అవసరమవుతాయి. అందులో భూసంస్కరణలు అగ్రస్థానము వహిస్తాయి.

## 5.2 భూసంస్కరణలు - భావము :

భూసంస్కరణలు అనే పదాన్ని అనేక మంది అనేక విధాలుగా నిర్వచించినారు. భూ సంస్కరణలను కొందరు రాజకీయ దృష్టితోను, కొందరు సాంఘిక మనవతా దృష్టితోను మరి కొందరు ఆర్థికాభివృద్ధి దృష్టితోను చూడడం జరిగింది. అయినప్పటికి భూ సంస్కరణలు అనే పదాన్ని ముఖ్యముగా రెండు విధాలుగా నిర్వచించవచ్చును. 1. పరిమిత భావముతో కూడుకున్నది. 2. విశాలభావం కలిగినది.

కౌలుదార్ల, సన్నకారు రైతుల మరియు వ్యవసాయకూలీల మేలును దృష్టిలో ఉంచుకొని భూస్థితిని పునఃపంపిణీ చేయడాన్నే పరిమిత భావంలో భూసంస్కరణలు అంటారు. డోరిన్‌వారినర్ దీనినే ప్రతిపాదించాడు. ఐక్యరాజ్య సమితి వారు భూసంస్కరణలను విశాలదృక్పథముతో నిర్వచించినారు. వారి ప్రకారము భూమి పునఃపంపకమే కాక, కౌలు పరిమాణ నిర్ణయము, కౌలుదార్ల భద్రత, వ్యవసాయ కూలి నిర్ణయము, వ్యవసాయ పరపతి పద్ధతుల అభివృద్ధి, భూమి పన్నుల విధానాల మెరుగుదల, సహకారసంస్థల అభివృద్ధి, వ్యవసాయ విద్యాబోధన, వ్యవసాయంలో సాంకేతిక మార్పులు మొదలైనవన్నీ భూసంస్కరణలకు సంబంధించినవే. ఈ అభిప్రాయంతో అనేకమంది అర్థ శాస్త్రవేత్తలు ఏకీభవిస్తారు. నిజానికి ఈజిప్టులో పైకార్యాలన్నీ భూసంస్కరణలలో భాగాంగా గుర్తించారు. వ్యవసాయము మరియు వ్యవసాయదారుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయక పరిస్థితులను మార్చడానికి తీసుకున్న చర్యలన్నిటినీ భూసంస్కరణలు అనటం జరిగింది. స్పెయిన్ మరియు ఇటలీ దేశాలలో కూడా భూసంస్కరణలను ఈ అభిప్రాయంలోనే వాడడం జరిగింది.

## 5.3 భూసంస్కరణల ఆవస్యకత - ఉద్దేశము:

సాధారణంగా సాంఘికన్యాయం సాధించుటకు భూకమతాల పునఃపంపిణి చేయడం మరియు భూమిగరిష్ఠ వినియోగానికి వ్యవసాయ కమతాల పునఃర్వ్యవస్తికరణ అవసరము. అదే భూసంస్కరణల ప్రధాన ఉద్దేశముకూడ. దున్నేవాడికే భూమి కావాలి. భూసంస్కరణల ప్రాథమిక ఉద్దేశం రైతును భూమికి యజమానిని చేసే విధానాన్ని సృష్టించడం. పై విషయాలే కాకుండ వ్యవసాయ రంగాన్ని ఆధునికపరచడానికి ఉత్పత్తి మరియు ఉత్పాదక సామర్థ్యము పెంచడానికి, ఆర్థిక వ్యత్యాసాలు తగ్గించడానికి వ్యవసాయ ఉత్పత్తి మరియు ఆదాయాల పంపిణి మెరుగుపరచడానికి, క్రమబద్ధీకరించడానికి భూసంస్కరణలు అత్యంతావశ్యకము. భూసంస్కరణల అవశ్యకతలు.

**ముఖ్యముగా :**

1. ప్రభుత్వానికి, వ్యవసాయదారునికి మధ్యఉన్న మధ్యవర్తుల విధానాన్ని తొలగించి నిజమైన వ్యవసాయదారుడిని ప్రభుత్వముతో ప్రత్యక్ష సంబంధం కలుగజేయటం, తద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సృష్టించి వ్యవసాయదారునికి భద్రత కలుగజేయడం.
2. వ్యవసాయాన్ని ఆధునికరించుటకు, అనువస్థిత భూస్వామ్యు విధానము (Absentee Landlordism) నిర్మూలించుటకు వ్యవసాయ భూకమతాల గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం.
3. కౌలుదారునికి తను సాగుచేయు భూమిపై తనకే హక్కును కలుగుజేయడం.
4. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మంచి ఫలితాలు సాధించడానికి కమతాల సమీకరణము (Consolidation of Holdings) చేయడం.
5. కౌలుదార్ల హక్కులు ప్రతిబింబంచే విధముగా భూయాజయాన్య హక్కుల రికార్డులను హేతుబద్ధము చేయడం.
6. కౌలు సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా కౌలు పరిమాణాన్ని క్రమబద్ధీకరించడం, కౌలుదార్లకు కౌలు భద్రత కల్పించడం.
7. సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడం, అందుకు చిన్న కమతాలనుసమీకరించడం, ఉమ్మడి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, తద్వారా సాగుబడి కమతాల పరిమానాన్ని పెంచి పెద్దతరహా వ్యవసాయం వలన వచ్చే ఆదాయాలను పొందడం.
8. భూగరిష్ఠ పరిమితిని నిర్ణయించి మిగులు భూములను సేకరించి వాటిని పునఃపంపిణీ చేయడం ద్వారా, ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడం మరియు సామాజిక న్యాయాన్ని చేయడం.

భూసంస్కరణల ప్రధాన ఉద్దేశాలు సామాజిక న్యాయాన్ని చేకూర్చడం, ఆర్థిక లేదా ఉత్పత్తి సామర్థ్యాని పెంపొందించడం అయ్యున్నవి. భూసంస్కరణలలో భాగంగా పై కార్యక్రమాలను అమలు పరచడం ద్వారా సామాజిక న్యాయాన్ని, ఆర్థిక సామర్థ్యాన్ని సాధించవచ్చును.

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో సామాజిక న్యాయములో భాగముగా పేదరిక నిర్మూలనకు మిగులు భూములు నిరుపేదలకు పంపిణీ చేయడం కౌలుదార్లు చెల్లించవలసిన కౌలు పరిమానాన్ని క్రమబద్ధీకరించడం, కౌలు భద్రత చేకూర్చడం భూస్వామ్య హక్కులను కలుగజేయడమే కాకుండా భూసంస్కరణలు యింకా అనేక ఆశయాలు కలిగియున్నది. అవి

(ఎ) గిరిజనేతరులు గిరిజనుల భూముల అక్రమనులను అరికట్టడం ద్వారా గిరిజనుల భూయాజమాన్య హక్కులను పరిరక్షించుట.

(బి) ప్రభుత్వ భూములు అభివృద్ధి చేయడం, తద్వారా వంట చెరకు, పశువులమేత సంపాదించుకోవడానికి గ్రామీణ పేదలకు మెరుగైన అవకాశాలను గలుగజేయుట.

(సి) గ్రామీణ మహిళలకు భూమి మరియు ఇతర ఉత్పాదక ఆస్తులు పొందటానికి అవసరమైన అవకాశాలను కలుగ జేయడం.

(డి) గ్రామీణ పేదల స్వంత భూములపై వారి ఇల్లు పరిసరరాలపై వారిహక్కులను పరిరక్షింపటం. అదేవిధముగా ఇల్ల స్థలాలు కేటాయించడం ద్వారా వారి స్వంత ఇల్లను వారు నిర్మించుకోవడానికి సహాయం చేయడం మొదలైనవి.

## 5.4 భూసంస్కరణల ప్రాముఖ్యము :

(1) వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరగడానికి వ్యవసాయదారులకు, కౌలుదార్లకు అవసరమైన ప్రోత్సాహకాలను భూసంస్కరణలు పెంపొందిస్తాయి. భూసంస్కరణల వలన కౌలుభద్రత కౌలు క్రమబద్ధీకరణ జరుగుతుంది. దోపిడి తగ్గుతుంది. ఉత్పత్తుల పెరుగుదలకు అవసరమైన వనరుల, సాంకేతిక పరిజ్ఞానం యొక్క వినియోగాన్ని పెంచడానికి కౌలుదార్లు ముందుకు వస్తారు. తద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యపడుతుంది.

(2) భూసంస్కరణలు వ్యవసాయోత్పత్తి పెంచుటకు ఖర్చులేని సాధనము.

(3) ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిని సాధించుటకు భూసంస్కరణలు తోడ్పడతాయి. వ్యవసాయదారులకు ప్రభుత్వముతో ప్రత్యక్ష సంబంధాన్ని పెంపొందించి వ్యవసాయ రంగాన్ని ప్రణాళిక బద్ధముగా అభివృద్ధి చేయుటకు భూసంస్కరణలు తోడ్పడతాయి.

(4) భూ సంస్కరణలు భూగరిష్ఠ పరిమితిని నిర్ణయించి మిగులు భూములను పునఃపంపిణీ చేయుడం వన కౌలును క్రమబద్ధీకరించటం, కౌలు భద్రత కలిగించుట, దున్నే భూమిపై హక్కులు కల్పించుట ద్వారా సామాన్య వ్యవసాయదారులకు లేదా కౌలుదార్లకు సామాజిక న్యాయన్ని కలుగజేస్తాయి.

## 5.5 భారతదేశంలో భూసంస్కరణలు విధానము :

వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి వ్యవసాయదారులకు న్యాయబద్ధమైన ప్రతిఫలాలు చేకూర్చడానికి మరియు ఇతర ప్రోత్సహకాలు కలుగజేయడానికి భూసంస్కరణలలో భాగంగా భారతదేశంలో ముఖ్యముగా మూడు రకాల వ్యవస్థాపరమైన మార్పులను ప్రవేశపెట్టడం జరిగింది. అవి (1) కౌలుదార్ల స్థితిగతులను మెరుగు పర్చడం, (2) భూకమతాల గరిష్ఠ పరిమితిని నిర్ణయించి మిగులు భూములును పేదరైతులకు వ్యవసాయ కూలీలకు పంచిపెట్టటం. (3) చిన్న మరియు విచ్ఛిన్నమైన కమతాలను సమీకరించి ఉమ్మడి లేదా సహకార వ్యవసాయము ప్రారంభించడం.

భూస్వామ్య లేదా భూయాజమాన్య విధానము వ్యవసాయదారునికి లేదా కౌలుదారునికి తన భూమిపై తనకు గల హక్కులను భాధ్యతలను భూస్వామితో తనకు గల సంబంధాన్ని నిర్ణయిస్తుంది. ఈ విధానములో ముఖ్య లక్షణం వ్యవసాయదారుడు (కౌలుదారుడు) కొంత బాటకం చెల్లించే ఒప్పందంపై భూయాజమాని నుండి భూమిని పొంది వ్యవసాయం చేస్తుంటాడు. భూయజమాని తన ఆధీనములో ఉన్న భూమికిగాను ప్రభుత్వానికి భూమి పన్ను చెల్లిస్తుంటాడు. ఈ విధముగా భూయజయాన్య విధానము భూయజమాన్ని వ్యవసాయదారుడు మరియు ప్రభుత్వం మధ్యగల అంతర్గత సంబంధాన్ని మరియు భూమిపై వారివారి హక్కులు బాధ్యతలను తెలియజేస్తుంది.

స్వాతంత్రం రాక పూర్వం నాటి భారత దేశ భూయాజమాన్య విధానమును ప్రధానంగా మూడు రకాలుగా విభజించవచ్చును. అవి (1) జమిందారీ విదానము, (2) రైత్వారీ విదానము మరియు (3) మహల్వారీ విదానము.

## 5.6 జమిందారీ విధానము :

ఈ విధానంలో ఎవరైతే ప్రభుత్వానికి భూమి పన్ను చెల్లించుటకు పూర్తి భాధ్యత వహిస్తారో వారి స్వాధీనంలో ఆ భూమి ఉంచబడుతుంది. భూమిపై అన్ని హక్కులు వీరికే ఉంటాయి. వీరిని అనువస్థిత భూస్వాము (Absentu landlords) లు అంటారు. వీరినే జమిందార్లని , జాగీర్దార్లని, ఇనాందార్లని, తాలూక్‌దార్లనీ దేశంలోని వేరువేరు ప్రాంతాలలో వేరువేరుగా పిలుస్తూ ఉంటారు. నిజమైన వ్యవసాయదారులే భూములు సేద్యము చేస్తుంటారు. జమిందార్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. వీరికి వంశపారంపర్య

హక్కులుండేవి. వీరు భూమి శిస్తు (పన్ను) రెండు విదాలుగా వసూలు చేసేవారు. (1) శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి (2) తాత్కాలిక శిస్తు నిర్ణయ పద్ధతి. శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిలో భూమి శిస్తు మారకుండ స్థిరముగా ఉంటుంది. జమిందార్లు వసూలు చేసే పన్నులో 10/11 భాగము ప్రభుత్వానికి చెల్లించాలి. తాత్కాలిక శిస్తు పద్ధతి ప్రకారము 20 నుంచి 40 సంవత్సరాలు కొక భూమిశిస్తు పునర్నిర్ణయం జరుగుతుంది. శాశ్వత భూమి శిస్తు విధానము ఒరిస్సా, బెంగాల్, బెనారస్ మరియు మద్రాసులో కొన్ని ప్రాంతాలలోను, తాత్కాలిక శిస్తు విధానము ఉత్తరప్రదేశ్, పంజాబ్ మరియు మధ్య ప్రావిన్సులోను అమలులో ఉండేవి. ఈ విధానములో ప్రభుత్వానికి వ్యవసాయదారునికి మధ్య చాల మంది మధ్యవర్తులు ఉండేవారు. సాధారణంగా జమిందార్లు వ్యవసాయదార్లనుండే వసూలు చేసే భూమి శిస్తు పంటలో సగ భాగంగా ఉండేది. వ్యవసాయదారునికి ప్రభుత్వముతో ప్రత్యక్ష సంబంధము ఉండేదికాదు. ఈ విధానము ఎన్నో రకాల అసమర్థతలకు, ఆర్థిక వ్యత్యాసాలకు కారణమైంది. కౌలుదార్లు అనేక విధాలుగా పీడించబడేవారు. భూస్వామ్యవిధానంలో ఇది అత్యంత అసమర్థ విధానమని చెప్పవచ్చు.

## 5.7 మహల్వారి విధానము :

విలియం బెంటింక్ ఈ విదానాన్ని మనదేశంలో 1833లో ప్రవేశపెట్టినాడు. ఈ విధానంలో ఒక గ్రామములోని మొత్తం భూమిని ఆ గ్రామ సమిష్ఠి ఆస్తిగా గుర్తించి మొత్తం భూమి మీద శిస్తు విధించేవారు. భూమి శిస్తు చెల్లించే విషయంలో గ్రామములో వ్యవసాయదారులందరికి వ్యక్తిగతంగాను, ఉమ్మడిగాను బాధ్యత ఉంచబడింది. సాధారణంగా గ్రామపెద్ద శిస్తు వసూలుచేసే బాధ్యత స్వీకరిస్తాడు. అందుకు గాను అతనికి కొంత పారితోషికము నిర్ణయిస్తారు. ఈ విధానము చాలవరకు పంజాబు, ఆగ్రా మరియు అవధ్‌లలో అమలులో ఉండేది. అయితే గ్రామ పెద్దల స్వార్థం వలన రైతులపై పన్ను భారం అధికమై అనేక సమస్యలు ఏర్పడి వ్యవసాయ ఉత్పాధకత అభివృద్ధి కుంటుపడ్డాయి.

## 5.8 రైత్వారీ విధానము :

ఈ విధానంలో వ్యవసాయదారులకు ప్రభుత్వముతో ప్రత్యక్ష సంబంధాలు ఉంటాయి. మధ్య వర్తులుండరు. అతడు క్రమము తప్పకుండా శిస్తు చెల్లిస్తున్నంత వరకు తన భూమిపై అతనికి సంపూర్ణ హక్కు ఉంటుంది. అతడు తన భూమిని అమ్ముకొవచ్చు, కౌలుకు ఇచ్చు కోవచ్చు. భూమిపై యాజమాన్య హక్కులు ప్రభుత్వముకే ఉంటాయి. కనుక వ్యవసాయదారునికి ఉన్న హక్కు స్వాధీన హక్కు మాత్రమే. ఈ విధానంలో ప్రభుత్వమే శిస్తు నిర్ణయిస్తుంది. 20 లేదా 30 సంవత్సరములకొకసారి మార్చుతూ ఉంటారు. వ్యవసాయదార్లు తిరిగి కౌలుకిచ్చే సందర్భములో కౌలుదార్లకు అభూమిపై శాశ్వతహక్కులుండవు. ఈ కౌలుదార్లను అనాధీశ కౌలుదార్లు అంటారు. ఈ విధానాన్ని థామస్ మున్రో మన దేశంలో ప్రవేశపెట్టాడు. ఇది బారమహల్, బొంబాయి, అస్సాం, బీహార్ ప్రాంతాలలో అమలులో ఉండేది.

భారతదేశం భూస్వామ్య విధానము స్వాతంత్ర్యనికి పూర్వము చాలా లోపభూయిష్ఠంగా ఉండేవి. వ్యవసాయాభివృద్ధికి భూస్వాములు ఎటువంటి శ్రద్ధ కనపరిచేవారు కాదు. వ్యవసాయదార్లు పెట్టుబడి పెట్టుటకు వనరులు లేక, ఎటువంటి ప్రోత్సహకాలు లేక అనేక విధాల దోపిడికి గురౌతుండేవారు. అన్ని విధానాలలోను ఈ పరిస్థితి ఉండేది. అసమర్థ అనువస్థితి భూస్వామ్య విధానము అధికముగా అమలులో ఉండేది. ఈ భూస్వామ్య విధానము వ్యవసాయదారునికి, వ్యవసాయాభివృద్ధికి అత్యంత హానికరమని గుర్తించివారు.

## 5.9 మధ్యవర్తుల తొలగింపు :

భారతదేశ భూ యాజమాన్య విధానంలో మధ్యవర్తుల (జమిందార్లు) విధానము అత్యంత లోపభూయిష్ఠంగా ఉండేవి. ఈ మధ్యవర్తులు స్వాతంత్ర్యానికి మునుపు దేశంలో 40 శాతం ప్రాంతాలలో అమలులో ఉండేది. ఈ విధానము దేశంలో అధిక శిస్తుకు కారణమైన అనువస్థిత భూస్వామ్య విధానానికి, కౌలు అభద్రతకు, దోపిడికి, వ్యవసాయ వెనుకబాటు తనానికి కారణమైనది. దీనివలన

వ్యవసాయదార్ల ఆర్థిక పరిస్థితులు క్షీణించడం వారి నైతిక స్థైర్యం తగ్గిపోవడం జరిగింది. ప్రభుత్వంకు వ్యవసాయదార్లకు మధ్య సంబంధాలు లేకుండాపోయాయి. ప్రభుత్వానికి ఆదాయం తగ్గింది. దున్నేహారికి ప్రోత్సాహకాలు లేవు మరియు కౌలు నుండి తొలగిస్తారేమో అన్న భయం పెరిగిపోయింది. ఈ విధానం అన్ని విధాల హానికరమైన పద్ధతిగా గుర్తించడం జరిగింది. అందుకే స్వాతంత్ర్యయానంతరము భారత ప్రభుత్వము మధ్యవర్తుల విధానాన్ని రద్దు చేయడానికి నిర్ణయించింది. మొట్ట మొదట ఉత్తర ప్రదేశ్ తరువాత మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ మిగిలిన రాష్ట్రాలు మధ్యవర్తుల రద్దు చట్టాలను చేయడం జరిగింది. మధ్య వర్తుల రద్దు లన దేశంలో సుమారు రెండుకోట్ల మంది కౌలుదార్లకు ప్రభుత్వముతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడ్డాయి. వారికి భూమి హక్కులు ఏర్పడ్డాయి. అదనంగా సుమారు 57.7 లక్షల హెక్టార్ల భూమిని భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచిపెట్టడం జరిగింది. మధ్యవర్తుల రద్దు వలన ప్రభుత్వా ఆదాయం పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు ఉత్పాదకత పెరిగాయి. వ్యవసాయదారులకు కౌలు భద్రత ద్వారా వ్యవసాయంలో వారి పెట్టుబడులు పెరిగాయి.

## 5.10 మధ్యవర్తులకు నష్టపరిహారము :

నష్టపరిహారాన్ని లెక్కకట్టే ఆధారములోను నష్టపరిహార శాతములోను రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య బేధము ఉన్నది. కొన్ని రాష్ట్రాలలో భూస్వామి లేదా జమిందార్ల వ్యవసాయ ఆదాయాన్ని ఆధారంగా నష్టపరిహారాన్ని లెక్కకట్టేవారు. ఈపద్ధతి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, బెంగాల్, బీహార్, రాజస్థాన్, ఢిల్లీ, మణిపూర్ మరియు త్రిపురలలో అమలులో ఉన్నది. నష్టపరిహారాన్ని సాదారనంగా తక్కువ ఆధాయమున్న జమిందార్లకు ఎక్కువ రేటులోను, ఎక్కువ ఆదాయమున్న జమిందార్లకు తక్కువ రేటులోను లెక్కకడతారు. కొన్ని రాష్ట్రాలలో తక్కువ ఆదాయం ఉన్న జమిందార్లకు పునరావాస పరిహారాన్ని కూడ చెల్లించేవారు. మహారాష్ట్ర, అస్సాం, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ మరియు హిమచల్‌ప్రదేశ్‌లలో భూమిశిస్తు ఆధారంగాను, కేరళలాంటి రాష్ట్రాలలో భూమి మార్కెట్ విలువ ఆధారంగాను నష్టపరిహారాన్ని మదింపుచేసేవారు. నష్టపరిహారాన్ని నగదు రూపంలోగాని, బాండ్ల రూపంలోగాని, రెంటిద్వారాగాని చెల్లించేవారు. సాధారణంగా పెద్ద జమిందార్లకు బాండ్లలోను, చిన్న జమిందార్లకు నగదు రూపంలోను చెల్లింపు జరిగేది.

## 5.11 మధ్యవర్తుల రద్దు విధానంలోని లోపాలు :

(1) భూమి స్వంతదార్లు తాము వ్యవసాయం చేయకుండ యితరులకు కౌలుకు యివ్వడం వలన నిజానికి అనువస్థిత భూస్వాముల సంఖ్య పెరిగింది. (2) వ్యవసాయం చేయని సొంతదార్ల నిర్మూలనకు చట్టాలు చేయడం జరగలేదు. దీనివలన మధ్యవర్తులు స్వంతదార్లు అయ్యారు. (3) చాలా చోట్ల కౌలుదార్లను అన్యాయంగా, బలవంతంగా బయటకు నెట్టి జమిందార్లే వ్యవసాయదార్లుగా మారిపోయారు. అస్సాం, పంజాబ్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో మధ్యవర్తులు ఒక పరిమితి దాటి సొంత వ్యవసాయానికి భూమిని ఉంచుకోవడానికి వీలులేని విధముగా చట్టాలు ఉన్నాయి. మహారాష్ట్ర, రాజస్థాన్ మరియు హిమాచలప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మధ్యవర్తులు కొంత భూమిని కౌలుదార్లకు విడిచిపెట్టి మిగిలిన భూమిని సొంతానికి ఉంచుకొనే విధముగా నిబంధనలు ఉన్నాయి. ఎన్ని నిబంధనలు ఉన్నప్పటికి చాలమంది మధ్యవర్తులు చట్టాల నుండి తప్పించుకున్నారు. (4) మధ్యవర్తులకు చెల్లించే నష్టపరిహారం కూడా అధికం కావడంచేత ప్రభుత్వం వ్యవసాయంలో పెట్టుబడి పెట్టగల వనరులు బాగా తగ్గిపోయాయి.

ఏది ఏమైనప్పటికి మధ్యవర్తుల విధానం రద్దు వ్యవసాయరంగంలో ఉత్పత్తి సంబందాల మెరుగుదలకు ఎంతగానో దోహదం చేసాయి.

## 5.12 భారతదేశంలో కౌలు సంస్కరణలు:

## 5.13 కౌలుదారీ విధానంలోని సమస్యలు:

భారతదేశంలో జమిందారి విధానంలోగాని, రైత్వారివిధానంలోగాని కౌలుకు వ్యవసాయము చేయడం సర్వ సాధారణం. చిన్న చిన్న రైతులు ద్వారా లేదా వ్యవసాయ కూలీల ద్వారా కౌలు వ్యవసాయాలు జరుగుతూ ఉండేవి. ప్రధానంగా కౌలుదార్లను మూడు రకాలుగా విభజించవచ్చును. (1) శాశ్వత లేదా స్వాధీన కౌలుదార్లు (2) తాత్కాలిక కౌలుదార్లు (3) ఉపకౌలుదార్లు. శాశ్వత కౌలుదార్ల యొక్క కౌలుహక్కులు శాశ్వతము మరియు వంశపారంపర్యమైనవి. వీరికి కౌలు భద్రత ఉంటుంది. భూమిపై పెట్టె అభివృద్ధి పనులకు వీరు నష్టపరిహారము పొందవచ్చు. సొంత వ్యవసాయదారునికి ఇతనికి పెద్ద భేధంలేదు, సొంత వ్యవసాయదారుడు ప్రభుత్వానికి భూమిశిస్తు చెల్లిస్తాడు. ఇతడు కౌలు చెల్లిస్తాడు.

తాత్కాలిక కౌలుదార్లుగానీ, ఉపకౌలుదార్లుగాని చాల బలహీనులు, ఎటువంటి హక్కులులేనివారు. వీరు అన్ని రకాల దోపిడిలకు గురి అవుతుంటారు. వీరు భూస్వాముల దయాదాక్షిన్యాలపై జీవిస్తూ వారు నిర్ణయించిన కౌలు మొత్తాలను చెల్లిస్తూ ఉంటారు. పంటలో సగభాగంకు మించి, చాల సందర్భాలలో 2/3 వ భాగాన్ని కూడ వీరినుండి కౌలు మొత్తంగా వసూలు చేసేవారు. భారతదేశములో సుమారు 20 శాతము వ్యవసాయము ఈ కౌలుదారి విధానం ద్వారా జరుగుచున్నది. దీనికి అదనముగా చెప్పుకొదగ్గస్థాయిలోనే అంటే 34-40 శాతం దేశ వ్యవసాయము మాటద్వారా (Oral Technocgly) కౌలుకు సాగుచేయడం జరుగుతూ ఉంది. ఈ విధానంలో కౌలుదార్లు ఇంక అనేక విధాలుగా దోపిడికి గురి అవుతుంటారు. ఇటువంటి కౌలుదార్ల సమస్యలను తొలగించి భూయాజమాన్యం పై రైతుకు లేదా కౌలుదార్లకు హక్కులు కల్పించడానికి భారత ప్రభుత్వము అనేక సంస్కరణలు ప్రవేశపెట్టింది.

## 5.14 కౌలు నిర్ణయం - క్రమబద్ధీకరణ :

1950కి పూర్వం దేశంలో 50 నుండి 70 శాతం వరకు వ్యవసాయదార్ల నుండి కౌలుగా వసూలు చేసేవారు. అదనంగా కౌలుదార్లు కొన్ని ఉచిత సేవలు కూడ చేసేవారు. చాలా ప్రాంతాలలో కౌలు వస్తు రూపేన ఉండేది. అయితే, మొదటి పంచవర్ష ప్రణాళికలో భూస్వాములు కౌలుదార్ల నుండి 20 నుండి 25 శాతం పంటకు మించి కౌలుగా వసూలు చేయరాదని కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. ఈ మార్గదర్శక సూత్రాలు ఆధారంగా అన్ని రాష్ట్రాలు కౌలుదార్లు చెల్లించవలసిన కౌలు రేట్లను క్రమబద్ధీకరించడానికి చట్టాలు చేసినాయి. అయినప్పటి ఈ కౌలురేట్లు వేరువేరు రాష్ట్రాలలో వేరువేరు స్థాయిలలో నిర్ణయించారు. ప్రణాళికలో చెప్పబడిన మార్గదర్మిక సూత్రాలకు లోబడి అన్ని రాష్ట్రాలలోను గరిష్ఠ కౌలురేట్లను (పంజాబు, హర్యాన, ఆంధ్రప్రదేశ్ తప్ప) నిర్ణయించినారు. గరిష్ఠకౌలురేట్లు పంజాబు, హర్యానలలో స్థూల ఉత్పతిలో 1/3 వంతుగాను, తమిళనాడులో ఇది 33 నుండి 40 శాతం గాను మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఇది స్థూలా ఉత్పత్తిలో 25 నుండి 30 శాతంగాను నిర్ణయించడం జరిగింది. ఈ కౌలురేట్లు రాష్ట్రాల మధ్యే కాకుండ, రాష్ట్రంలోని వేరువేరు ప్రాంతాలలో కూడ భూమి నాణ్యత బట్టి, సాగుభూమి పరిమాణాన్ని బట్టి వేరువేరుగా నిర్ణయించారు.

## 5.15 కౌలు భద్రత :

రాష్ట్రాల కౌలుదారీ చట్టాలలో కౌలు భద్రత గురించికూడా అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. అవి (1) కౌలుదార్లను చట్టప్రకారం మాత్రమే తొలగించుటకు వీలుంటుంది. కౌలుదారుడు ఒప్పందం ప్రకారం కౌలు చెల్లించనప్పుడు, భూములకు నష్టాన్ని కలిగించినప్పుడు, భూమి యొక్క స్వంతదారునికి తెలియకుండ భూమిని ఉపకౌలుకు యిచ్చినపుడు, వ్యవసాయేతర కార్యక్రమాలకు వాడినపుడు అతనిని చట్టప్రకారం కౌలునుండి తొలగించవచ్చును. ఈ సందర్భంలో ఆ భూమిని ఇంక్కొక కౌలుదారుకు మాత్రమే కౌలుకు యివ్వవలసి ఉంటుంది.

(2) భూస్వాములు స్వంతానికి భూమిని చట్టం నిర్ణయించిన గరిష్ఠ పరిమితికి లోబడి ఉంచుకోవచ్చును. కొన్ని ప్రాంతాలలో భూస్వాముల స్వంతానికి భూమిని ఉంచుకోవడాన్ని చట్టం అంగీకరించలేదు. అయితే అస్సాం, బీహారు, హర్యాన మరియు పంజాబులలో మాత్రమే భూస్వామి కొంత భూమిని సొంతానికి ఉంచుకోవడాన్ని పరిమిత స్థాయిలో అంగీకరించారు. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీలలో కౌలుదార్లకు

పూర్తి భద్రత కల్పించబడింది. భూస్వాములు స్వంతానికి ఉంచుకోడానికి వీలులేదు. అస్సాం, మహరాష్ట్ర, గుజరాత్, పంజాబ్, రాజస్థాన్ మరియు హిమాచల్‌ప్రదేశ్‌లలో భూస్వాములు సొంతానికి కొంత భూమిని ఉంచుకోవచ్చు. కొంత భూమిని కౌలుదార్లకు విడిచి పెట్టాలి. బెంగాలు, కాశ్మీరు, తెలంగాణా ప్రాంతాలలో భూస్వామి స్వంతానికి భూమిని ఉంచుకున్న సందర్భములో కౌలుదార్లకు కనీస భూమి కేటాయించాలనే నిబంధన ఏమీలేదు.

## 5.16 భూయాజమాన్య హక్కులు :

చాలా రాష్ట్రాలలో కౌలుదార్లను సొంతదార్లను చేయుటకు, భుస్వామ్యహక్కులు కల్పించుటకు చట్టాలను చేయడం జరిగింది. మహరాష్ట్ర, గుజరాత్, కేరళ , కర్ణాటక, అస్సాం, హిమాచల ప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలో ఇందులో ఉన్నాయి. ఇంకొన్ని రాష్ట్రాలలో తమ స్వాధీనంలోని భూమిని కొనుక్కోవడానికి కౌలుదార్లకు పూర్తి హక్కులు కల్పించారు. ఈ కారణాలచేత గుజరాత్, మహరాష్ట్ర, కేరళ, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో కౌలుదారి విధానము పూర్తిగా కనుమరుగైంది.

## 5.17 నష్టపరిహారము :

భూస్వాములు కౌలుదార్ల నుండి తమ భూములను స్వంతానికి తీసుకున్న సందర్భములో ఆభూమిపై కౌలుదార్లు కంచెలు, బోరుబావులు, బావులు, కాలువలు, కట్టడాలు, చెట్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు పెట్టె ఖర్చులకుగాను వారికి తగు నష్టపరిహారం చెల్లించే విధముగా చట్టాలలో తగు నిబంధనలు చేయటం జరిగింది.

కరువు - కాటకాలు, వరదలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు ప్రభుత్వాలు భూమిశిస్తు రద్దుచేయడం, అదేవిధముగా కౌలుదార్లు భూస్వాములకు చెల్లించే కౌలును రద్దుచేసేటట్లు నిబంధనలు పెట్టడం ద్వారా కౌలుదార్లకు కొంత ఉపశమనము కలిగించడం జరిగింది. కౌలుదార్ల కౌలు బకాయిలు కట్ట లేని సందర్భములో కుడా కొన్ని మినహాయింపులు ్వడం జరిగింది.

## 5.18 కౌలు సంస్కరణల లోపాలు :

దేశంలో ప్రవేశపెట్టిన కౌలుసంస్కరణలు అనుకున్న ఆశయాలను సాధిస్తాయని ప్రణాళికా కర్తలు భావించారు. దురదృష్టవశాత్తు ఈ సంస్కరణలు పేపరుకు మాత్రమే పరిమితం అయినాయి. నిజానికి కౌలుదార్లుకు అనుకున్న ప్రయోజనం చేకూరలేదు. నిజానికి ఈ సంస్కరణలు ఎన్నో సమస్యలకు లోనైనాయి. అవి....

(1) ఈ సంస్కరణల చట్టాలు పూర్తి ఉత్సాహంతో అమలు జరగలేదు. చాలా మంది అధికార్ల బంధువులు, స్నేహితులే భూస్వాములు కావడం చేత, కౌలుదార్లు పేదవారవడంచేత వారికి సరియైన వనరులు, సమాచారం లేకపోవడం చేత, వారికి న్యాయ స్థానాల పద్ధతులు సరిగా తెలవకపోవడం వలన, భూమికి సంబంధించిన రికార్డులు సరిగా లేకపోవడం వలన చట్టాలు సరిగా అమలు కాలేదు, కౌలుదార్లకు సరియైన న్యాయము దక్కలేదు.

(2) చట్టాలలో ఉన్న రకరకాల మినహాయింపులు, తప్పించుకొనేదారులు భూస్వామికి అనుకూలంగాను, వ్యవసాదారులు లేదా కౌలుదార్లకు వ్యతిరేకంగాను పరిణమించాయి. ఉదాహరణకు భూస్వాములకు సొంత వ్యవసాయానికి కొంత భూమి ఉంచుకోవచ్చు అనే నిబంధన భూస్వాములు అత్యధిక స్థాయిలో భూములు తమ వద్దే ఉంచుకోవడానికి కారణం అయింది. ఇది తిరిగి అక్రమకౌలు పద్ధతికి దోహదపడింది.

(3) కౌలుదార్లను తొలగించకుండా ఉండడానికి చట్ట పరంగా ఎన్ని అడంకులున్నప్పటికి భూస్వాములు వాటిని చాలవరకు తప్పించుకోవడం జరిగింది. భూస్వాముల అన్యాయమైన బల ప్రయోగాలకు బయపడి స్వతహాగానే కౌలు భూములు నుండి అత్యధిక స్థాయిలో కౌలుదార్లు నిష్క్రమించడం జరిగింది.

## 5.19 సంస్కరణల మెరుగుదలకు సలహాలు:

(1) భూస్వాముల సొంత వ్యవసాయానికి ఉంచుకొనే భూమికి సబంధించి నిబంధనలు కఠినతరం చేయాలి. అందుకు చట్టాలను సవరించాలి. అభూమిని అతడు సొంతంగా మాత్రమే వ్యవసాయం చేయాలి. వేరే విధానానికి అవకాశం ఇవ్వరాదు.

(2) భూయాజమాన్యానికి సంబందించిన రికార్డులను భద్రపరచడం, క్రమబద్ధీకరించడం ఎంతో అవసరం. ఈ రికార్డులలో భూయాజమాన్యానికి కౌలు హక్కులకు రేట్లకు సంబంధించి విలువైన సమాచారం ఉంటుంది. కనుక ఇది వ్యవసాయోత్పత్తి సంబంధాలను మెరుగుపరుస్తుంది. దీనికి అన్ని భూవ్యవహరాలు రికార్డు చేయడం అత్యంతావశ్యకము. ఈ రికార్డులు మిగులు భూముల నిర్ణయానికి, కౌలుదార్ల లేదా వ్యసాయ కూలీల మధ్య వాటి పంపకానికి, తగాదాల పరిష్కరానికి, కౌలుదార్లకు న్యాయాన్ని చేకూర్చడానికి ఎంతో ఉపయోగపడతాయి.

(3) కౌలు పరిమాణం ఎట్టి పరిస్థితులలోను పంటలో 20 నుండి 30 శాతంకు మించరాదు.

ఏ ప్రభుత్వ పధకము - భూసంస్కరణలు కూడా ప్రజల సహకారము లేనిదే విజయవంతం అవ్వవు. భూసంస్కరణల విజయానికి పేద వ్యవసాయదారులందరు రాజకీయంగా సంఘటితమై ప్రభుత్వాన్ని చైతన్యపరచవలసిన అవసరం ఎంతైన వుంది.

## 5.20 భూగరిష్ఠ పరిమితి విధానం - ప్రాముఖ్యత:

భూసంస్కరణలు ద్వార భూగరిష్ట పరిమితి నిర్ణయించి, మిగులు భూములను భూస్వాములనుండి సేకరించి వాటిని పేదరైతులకు, వ్యవసాయ కూలీలకు పునఃపంపిణి చేయడం ద్వారా భారతదేశంలో ఎన్నోరకాల సామాజిక, ఆర్థిక మరియు సాంకేతికమైన మార్పులు తీసుకు రావాలని ప్రభుత్వం ఆశించింది. ఆచార్య గాడ్గిల్ అన్ని వనరులలోను భూమి అత్యంత కొరత గలది చేత భూమిని కోరే ప్రజలు అత్యధికంగా ఉండడం చేత, కొద్దిమందే ఎక్కువ స్థాయిలో భూమి కలిగి ఉండడం అన్యాయం అని చెబుతూ భూమిపై సంపూర్ణమైన గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని, మిగులు భూములను తిరిగి పునఃపంపిణీ చేయాలని సూచించారు. ఆ విధముగా భూగరిష్ఠ పరిమితి వలన సంభవించే ప్రయోజనాలను ఎంతో మంది ఎన్నో విధాలుగా ఎత్తి చూపడం జరిగింది. అవి

(1) గ్రామీణ ప్రాంతాల్లలో భూమి పునఃపంపినీ వలన దోపిడి తగ్గుతుంది, సామాజిక న్యాయం చేకూరుతుంది. ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి.

(2) ఇది వ్యవసాయోత్పత్తులు పెరగడానికి దోహదం చేస్తుంది.

(3) ఇది సహకార వ్యవసాయానికి , కమతాల పునరేకీకరణకు దారులు ఏర్పరుస్తుంది.

(4) చిన్న వ్యవసాయదారులు ఒకే నేలపై సంవత్సరంలలో ఎక్కువ పంటలు పండించుటకు ప్రయత్నిస్తారు. కనుక పంటల విస్తీర్ణముపెరగడానికి దాని వలన ఉత్పత్తులు పెరగడానికి దోహదపడుతుంది.

(5) ఈ సంస్కరణలు గ్రామీణ ప్రాంతాలలో సామ్యవాద విధానానికి దారి తీస్తుంది. సామాజిక - ఆర్థిక న్యాయం పెంపొందుతుంది.

(6) ఆరోగ్యవంతమైన, అభిలషనీయమైన సామాజిక పరిస్థితులు ఏర్పడతాయి.

భూగరిష్ఠ పరిమితికి వ్యతిరేకంగా గిట్టుబాటుకాని కమతాలు ఏర్పడతాయని, చిన్న వ్యవసాయదార్ల వద్ద మూలధనం కొరతగా ఉంటుందని, మార్కెట్ కాగల మిగులు తగ్గిపోతుందని, కొన్ని అడ్డంకులను చూపిన్పటికి, భూగరిష్ఠ పరిమితి ప్రయోజనాల ముందు అవి పెద్ద సమస్యలుగా గుర్తింపబడలేదు.

## 5.21 భూగరిష్ఠ పరిమితి నిర్ణయాలు - అమలు :

పైన వివరించిన ఎన్నో రకాల ప్రయోజనాల కారణంచేత భూసంస్కరణలలో భాగంగా ఒక భూస్వామి సొంతానికి ఉంచుకొనే భూమికి గరిష్ఠ పరిమితి నిర్ణయించారు. ఈ గరిష్ఠ పరిమితి దాటి భూస్వాములు భూమి కలిగియున్న భూమిని మిగులు భూమిగా

గుర్తించడం జరిగింది. పరిహారం చెల్లించి ప్రభుత్వము ఈ మిగుల భూములను స్వాధీనం చేసుకుంది. తరువాత వాటిని సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల మధ్య పంపిణి చేస్తారు. ఈ భూగరిష్ఠ పరిమితి విధానంలోని ముఖ్యమైన అంశాలు మరియు సాధించిన ఫలితాలు క్రింద వివరించడం జరిగింది. అవి (1) అమలు చేసే యూనిట్, (2) గరిష్ఠపరిమితి, (3) మినహాయింపులు, (4) మిగులు భూమి పంపిణీ. భూగరిష్ఠ పరిమితి విధానము మన దేశములో కాలాన్ని బట్టి రెండు విధాలుగా అమలు జరిగింది. పాత విధానము 1972 జూలై వరకు, కొత్త విదానము 1972 జూలైలో కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలకు మార్గదర్శిక సూత్రాలను పంపించిన తరువాత అమలులో ఉన్నాయి.

## 5.22 అమలు యూనిట్ :

పాత విధానములో భూగరిష్ఠ పరిమితి నిర్ణయించి కుటుంబంకు బదులు వ్యక్తి ఆధారంగా ఉండేది. కుటుంబంలోని ప్రతివ్యక్తి గరిష్ఠ పరిమితి మేరకు భూమికలిగి ఉండవచ్చు. ఆ కారణం వలన భూగరిష్ఠపరిమితి నిర్ణయించినప్పటికి ప్రతి కుటుంబం చాల అధిక స్థాయిలో భూమిని సొంతానికి ఉంచుకోవడానికి అవకాశం కలిగింది. ఉదాహరణకు పాత చట్టం ప్రకారం ప్రతి కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో అయితే 1620 ఎకరాలు, మధ్య ప్రదేశ్‌లో 750 ఎకరాలు, పంజాబులో 300 ఎకరాలు కలిగి ఉండోచ్చు.

కొత్త చట్టం ప్రకారము కుటుంబం భూగరిష్ఠ పరిమితికి ఆధారంగా నిర్ణయించారు. అయిదుగురు కంటె ఎక్కువ పిల్లలు ఉన్న కుటుంబానికి, అదనంగా ఉన్న ప్రతి పిల్లవానికి అదనంగా కొంత భూమి కలిగి ఉండుటకు అవకాశం కల్పించారు. అయితే ఏ పరిస్థితులలోను కుటుంబ గరిష్ఠ పరిమితికి రెండింతలకు మించి ఏ కుటుంబమూ కలిగి ఉండరాదు. ఆ విధంగా పాత చట్టం కంటే క్రొత్త చట్టం మెరుగైంది. ఈ కొత్త చట్టంద్వారా అధిక స్థాయిలో మిగులు భూములను సేకరించవచ్చని ప్రభుత్వం అభిప్రాయపడింది.

## 5.23 భూగరిష్ఠ పరిమితి :

పాత చట్టములో భూ గరిష్ఠ పరిమితిని చాలా ఎక్కువగా నిర్ణయించారు. మరియు ఒకే రాష్ట్రంలోను, రాష్ట్రానికి, రాష్ట్రానికి ఈ గరిష్ఠ పరిమితులలో చాలా తేడా ఉండేది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిమితి 27 నుండి 324 ఎకరాలుగాను, రాజస్థాన్‌లో 22 నుండి 366 ఎకరాలుగాను, కర్ణాటకలో 27 నుండి 216 ఎకరాలు, గుజరాత్‌లో 19 నుండి 132 ఎకరాలుగాను మహారాష్ట్రలో 18 నుడి 126 ఎకరాలుగాను మరియు పంజాబు, హర్యానాలలో 30 నుండి 80 ఎకారాలుగాను ఉండేది.

క్రొత్త చట్టంలో భూగరిష్ఠ పరిమితిని తగ్గించారు. గరిష్ఠ పరిమితిలోని అత్యధిక, అత్యల్ప పరిమితుల మధ్య వ్యత్యాసం కూడా తగ్గించారు. రెండు పంటలు పండే నిరంతరం నీరు లభ్యమైన మాగాణి భూములకు ఉత్పాధకత ఆధారంగా 10 నుండి 18 ఎకరాలను కొత్త చట్టంలో గరిష్ఠ పరిమితిగా నిర్ణయించినారు. అయితే సొంత నీటి వనరులచే వ్యవసాయం చేసిన చోట 1.25 ఎకరాల భూమిని 1.00 ఎకరం ప్రభుత్వనీటి వనరులు కలిగిన భూమికి సమానం అని మొత్తం మీద గరిష్ఠ పరిమితి 18 ఎకరాలకు మించరాదని నిర్ణయించినారు. ఒక పంటకు మాత్రమే నీటి వనరులు కలిగిన భూములకు కుటుంబ భూగరిష్ఠ పరిమితి 27 ఎకరాలుగా నిర్ణయించారు. మిగిలిన రకాల భూములకు కుటుంబ గరిష్ఠపరిమితి 54 ఎకరాలు ఎడారి భూములు, కొండ ప్రాంత భూములకు కూడ గరిష్ఠ పరిమితిని 54 ఎకరాలుగా నిర్ణయించారు. రకరకాల భూములు కగియున్న వారికి అన్నింటికంటే తక్కువ స్థాయి భూములలోకి మార్చి గరిష్ఠ పరిమితిని 54 ఎకరాలుగా నిర్ణయించటం జరిగింది.

## 5.24 గరిష్ఠ పరిమితి మినహాయింపులు :

మినహాయింపులకు సంబంధించి వేరువేరు రాష్ట్రాలలో వేరువేరు చట్టాలు చేయడం జరిగింది. కొన్ని రాష్ట్రాలలో అత్యధిక స్థాయిలోను మరికొన్ని రాష్ట్రాలలో తక్కువ స్థాయిలోను ఈ మినహాయింపులు ఇచ్చియున్నారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో 20 రకాల భూములకు భూగరిష్ఠ పరిమితి మినహాయింపులు ఇచ్చియున్నారు. ఇదే కేరళలో అయితే 17 రకాల భూములకు, మధ్యప్రదేశ్‌లో

14 రకాల భూములకు, పంజాబులో 13, మహారాష్ట్రలో 16 రకాల భూములకు మినహాయింపులున్నాయి. ముఖ్యముగా, టీ, కాఫీ, మరియు రబ్బరుతోటలకు, ఫలతోటలకు, పచ్చిక మైదానాలు, పంచదార ఫ్యాక్టరీల యొక్క చెరకు తోటలకు, సహకార వ్యవసాయ కమతాలకు, యాంత్రిక కమతాలకు మతపరమైన సంస్థల యొక్క భూములకు ప్రత్యేక మినహాయింపులు ఇచ్చినారు.

పాత చట్టంలో అధిక స్థాయిలో మినహాయింపులు ఇచ్చినారు. ఈ కారణంగా ఎక్కువ స్థాయిలో మిగులు భూములు సేకరించలేక పోయారు. కొత్త చట్టంలో భూమి మినహాయింపులను చాల వరకు తగ్గించారు. కొత్త చట్టంలో యాంత్రికవరమైన కమతాలు, పంచదార కర్మాగారాల భూములు, పూర్వపు రాకుమారుల కమతాలు మరియు ప్రైవేటు ట్రస్టుల యొక్క భూములను మినహాయింపుల చట్టం నుండి తొలగించడం జరిగింది. ఈ కారణంగా అధిక స్థాయిలో మిగులు భూములు కూడా లభ్యమయ్యాయి.

## 5.25 మిగులు భూములు మరియు పంపిణీ :

పాత భూగరిష్ఠ పరిమితి చట్టం ద్వారా 1972 వరకు దేశంలో 23 లక్షల ఎక[illegible]లు మాత్రమే మిగులు భూమిగా ప్రకటించడం జరిగింది. అందులో 13 లక్షల ఎకరాలు మాత్రమే పంపిణీ చేయగలిగారు. అయితే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సాంవత్సరిక రిపోర్టు (2001 - 02) ప్రకారం సెప్టెంబరు 30, 2001 వరకు దేశం మొత్తం మీద 73.67 లక్షల ఎకరాల వ్యవసాయ భూమిని మిగులుగా ప్రకటించి అందులో 64.95 లక్షల ఎకరాలు స్వాధీనపరుచుకున్నారు. అందులో 53.79 లక్షల ఎకరాలు 54.84 లక్షల లబ్ధిదార్లకు పంచిపెట్టారు. వీరిలో 36% షెడ్యూల్డు కులాలవారుకాగా 15% షెడ్యూల్డు తెగల వారు ఉన్నారు. ఇదే కాకుండా 147.5 లక్షల ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూములను కూడా పేదరైతులు కూలీలకు పంపిణీ చేసారు. భూదానానికి సంబంధించిన మొత్తం 39.16 లక్షల ఎకరాలలో సెప్టెంబరు 30, 2001 వరకు 21.75 లక్షల ఎకరాలు పంపిణీ చేసారు. అయితే ఇంత వరకు మిగులు భూమిగా గుర్తించినది, సాగు భూమిలో 2 శాతం కూడా లేదు.

## 5.26 మిగులు భూమి ప్రకటనలో లోపాలు :

కేంద్ర ప్రభుత్వము గ్రామీణాభివృద్ధిశాఖ (1992-93) తక్కువ స్థాయిలో మిగులు భూమి గుర్తించుటకు అనేక కారణాలను ప్రకటించింది. అవి (1) అయిదుగురు కంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి, కుటుంబ గరిష్ఠ పరిమితికి రెండు వంతులు వరకు భూమి ఉంచుకొవచ్చు అనే నిబంధన (2) కుటుంబంలోని మేజరు కుమారులకు గరిష్ఠ పరిమితికి అదనంగా కొంత భూమిని కేటాయించే నిబంధన. (3) ఉమ్మడి కుటుంబంలోని ప్రతి వంతుదారుడిని ప్రత్యేకమైన యూనిట్‌గా పరిగణించడం. (4) తేయాకు, కాఫీ, రబ్బరు, కోకో తోటలకు, మతపరమైన ధర్మసంస్థల భూములకు ఇచ్చిన మినహాయింపులు. (5) బినామి భూ కార్యక్రమాలు. (6) గరిష్ఠపరిమితిలోని భూ మినహాయింపులు, భూ తరగతులు దుర్వినియోగం చేయడం. (7) ప్రభుత్వ పెట్టుబడులతో కొత్తగా నీటి వసతి యేర్పరిచిన భూములకు సరియైన భూ గరిష్ఠ పరిమితిని నిర్ణయించకపోవడం.

పెద్ద పెద్ద భూకమతాలలో చాల తక్కువ భాగం మాత్రమే మిగులుగా గుర్తించగలిగామని ప్రభుత్వం గుర్తించింది. శ్రీఐఐ 26 రౌండు (1971-72)లో 30 ఎకరాలు దాటిన భూకమతాల ద్వారా 57.81 మిలియన్ల ఎకరాల భూమి సారం అవుతుందని, అందులో గరిష్ఠ పరిమితి ప్రకారం సొంత వ్యవసాయానికి పోను 21.51 మిలియన్ల భూమిని మిగులు భూమిగా అంచనా వేసారు. అయితే ప్రభుత్వపరంగా చూపించిన మిగులు భూమి 7.4 మిలియన్లు మాత్రమే. ఇవన్ని కూడా దేశంలో భూగరిష్ఠ పరిమితి విధానము సరిగా అమలు జరగలేదనడానికి నిదర్శనములు.

## 5.27 భూగరిష్ఠ పరిమితి విధానం వైఫల్యాలు :

భూగరిష్ఠ పరిమితి విధానము వైఫల్యం చెందుటకు కారణములు : భారతదేశంలో భూగరిష్ఠ పరిమితి విధానం చాల మందకొడిగా అమలు జరిగింది. ఇందులో ఎన్నో వైఫల్యములు ఉన్నాయి.

(1) విధాన ప్రకటనకు- అమలుకు మధ్య కాలము పెరిగి అమలు అలస్యం అవటం వలన భూస్వాములు గరిష్టమితి చట్టం నుండి తప్పించుకొనుటకు అవకాశాలు ఏర్పడుతున్నాయి.

(2) కోర్టు వ్యాజ్యములు: లక్షల సంఖ్యలో గరిష్ఠ పరిమితికి సంబంధించి కోర్టు వ్యాజ్యములు పెరిగి, అపరిష్కృతముగా ఉండిపోతున్నాయి. దీని వలన పంపిణి కాగల చాలా మిగులు భూమి ప్రభుత్వ స్వాధీనం కాకపోవటం జరిగింది.

(3) భావనలోనే లోపం: భూగరిష్ఠ పరిమితి విధానం యొక్క భావనలలోను వేరు వేరు రాష్ట్రాల చట్టాలలోను అనేక లోపాలున్నాయి. ఉదాహరణకు, భూగరిష్ట పరిమితి విధానమూ, చట్టాలు భూస్వామ్య లేదా భూ యాజమానికి సంబంధించిన మాగాణి, స్వంత వ్యవసాయదారునికి సంబంధినవికావు. దీని వలన భూస్వాములనుండి మిగులు భూములు న్యాయబద్ధముగా కౌలుదార్లకు బదిలీ అయినప్పటికి ఈ మాజీ భూస్వాములు (సొంతదారులు) పాత సాక్షులను సృష్టించి ఆ భూములను తిరిగి తీసుకొంటున్నారు.

(4) మినహాయింపులు విషయములో రాష్ట్రాలకు అవసరంకు మించిన స్వేచ్ఛను కల్పించడం వలన పెద్దపెద్ద భూస్వాములు రాష్ట్ర ప్రభుత్వాలను ప్రభావిత పరచి వారికి అనుకూలంగా మినహాయింపులను పొందటం జరుగుతున్నాయి.

(5) రికార్డులు సరిగా లేకపోవడం మరియు అసమర్థ పరిపాలన వలన భూములకు సంబంధించిన సరియైన సాక్ష్యాలు లేక ప్రభుత్వమూ కౌలుదార్లు ఎన్నో విధాల మోసపోయారు. ఈ కారణంగా కొన్ని చోట్ల పాలనాధికార్లు కూడా కౌలుదార్లను మోసం చేసి మిగులు భూములను వారి పేరున లేదా వారి బంధువులు, స్నేహితుల పేర్న బదలాయింపు చేయించుకొనేవారు.

(6) రాజకీయ పరమైన ప్రోత్సాహం లేకపోవడం కూడా భూగరిష్ఠ పరిమితి చట్టాలు సరిగ అమలు జరగకపోవడానికి ఒక ప్రధాన కారణము.

## 5.28 సలహాలు :

(1) భూయాజమాన్యానికి సంబంధించిన రికార్డులు క్రమబద్ధీకరించి సరిచేయవలెను. తద్వారా ప్రస్తుత చట్టాల అమలు ద్వారానే గరిష్ఠ స్థాయిలో మిగులు భూములను ప్రకటించవచ్చు.

(2 ప్రస్తుత భూగరిష్ఠ పరిమితిని తగ్గించడం ద్వారా అధిక స్థాయిలో అదనపు భూమిని మిగులుగా ప్రకటించవచ్చు.

(3) పేదరైతులు, కౌలుదార్లు, కూలీలకు భూసంస్కరణల చట్టాలపై తగిన జ్ఞానాన్ని కలిగించి వాటి అమలుకు వారిని సంఘటితపరచడం, చైతన్యపరచడం అవసరము.

(4) గ్రామాలలో భూ సంస్కణలు లేదా భూగరిష్ఠ పరిమితి విధానము అమలుకు గ్రామస్థాయి అధికారులను భాధ్యులను చేయవలెను.

(5) ఈ కార్యక్రమాల అమలు నియంత్రణకు, పర్యవేక్షణకు, నిరంతర మదింపుకు ఒక శాశ్వత విధానాన్ని రూపొందించడం అవసరము. దీని వలన ఎప్పటి అడ్డంకులు అప్పుడు తొలగించబడతాయి, సమస్యలు పరిష్కారమౌతాయి.

(6) భూ గరిష్ఠ పరిమితి చట్టాల అమలుకు మరియు మిగులు భూముల పంపిణికి స్వచ్ఛంద సంస్థల యొక్క చురుకైన, సంపూర్ణమైన సహాయ సహకారాలు పొందవలెను.

(7) కౌలు రేట్లను క్రమబద్ధీకరించి, కౌలు హక్కులను ఎప్పటికప్పుడు రికార్డు చేయవలెను. తద్వారా వారిని ప్రోత్సాహపరచి వారి ఉత్పత్తి సామర్థ్యము పెంచవచ్చును.

(8) భూసంస్కరణల ద్వారా భూములు పొందిన వ్యసాయదారులు లేదా కౌలుదార్లకు అవసరమైన ఆర్థిక సహాయము చేయడం అత్యంతవశ్యకము. దీనివలన వారు వ్యవసాయాన్ని లాభదాయకంగా మలచుటకు వీలు కలుగుతుంది.

(9) ఈ లబ్ధిదార్ల యొక్క కార్యక్రమాలు IRDP, JRY, DPAD, NREP, RLEGP వంటి గ్రామీణాభివృద్ధి పథకాలతో

జతచేసినట్లయితే వ్యవసాయానికి అవసరమైన ముఖ్య వ్యవసాయ ఉత్పాదకాలు, ఇతర నదుపాయాలు వారు పొందడానికి వీలవుతుంది.

(10) ఈ లబ్ధిదారులను ఇతర చిన్న, సన్నకారు రైతులను వ్యవసాయ మార్కెట్ సహకార సంస్థలుగా ఏర్పడుటను ప్రోత్సహిం కమతాల పరిమాణాన్ని తద్వారా లాభదాయకతను పెంచాలి. పైన ఇవ్వబడిన సలహాలు భూ సంస్కరణల సక్రమ అమలుకు, లబ్ధిదార్ల లేదా కౌలుదార్ల వ్యవసాయ లాభదాయకతకు తోడ్పడతాయి.

(11) అనువస్థితత భూస్వామ్య విధానా (Absentee Landlordism)న్ని నిర్మూలించాలి. దానికిగాను చట్టాలలోని లోసుగులను తొలగించి వాటిని సవరించాలి. దీనివలన నిజమైన వ్యవసాయదారునికి భూమి లభిస్తుంది. సామాజిక న్యాయం లభిస్తుంది. ఉత్పదకతా పెరుగుతుంది. పై సలహాలు భూసంస్కరణల సక్రమ అమలుకు కౌలుదార్ల మరియు వ్యవసాయ కూలీల భద్రతకు లాభదాయతకు, వ్యవసాయాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయి. ప్రణాళిక సంఘం వారు కూడా ఆరు, ఏడు మరియు తొమ్మిదవ ప్రణాళికల రిపోర్టులలో భూసంస్కరణలలోని లోపాల సవరణకు, సక్రమ అమలుకు పైన వివరించిన సలహాలనే ప్రతిపాదించినారు.

## 5.29 ముగింపు :

భారతదేశ సమగ్ర అభివృద్ధికి భూసంస్కరణలు అత్యంత అవశ్యకము. ఉత్సాహవంతముగా ఈ సంస్కరణలు దేశంలో ప్రారంభమైనప్పటికి, అనేక కారణాల చేత వాటి అమలు ఆశాజనకంగా జరగలేదు. భూసంస్కరణల సక్రమ అమలుకు, వాటి ఆశయ సాధనకు పైన వివరించిన సలహలతో పాటు రాజకీయ ప్రోత్సాహము, ప్రభుత్వ కార్యదీక్ష, మరియు ప్రజల లబ్ధిదార్ల ఐక్య, సమగ్ర , సామాజిక చైతన్యము అత్యంతావశ్యకము.

## 5.29 స్వయం సమీక్ష ప్రశ్నలు :

1. భూసంస్కరణలను నిర్వచించి, భారత దేశంలో వాటి అవశ్యకతను వివరింపుము.
2. బ్రిటిష్ కాలము నాటి మధ్యవర్తుల విధానంలోని లోపాలను వివరించి మధ్యవర్తుల తొలగింపుకు భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరింపుము.
3. భారతదేశం చేపట్టిన కౌలు సంస్కరణలను గ్రామీణార్థిక వ్యవస్థ పై వాటి ప్రభావాన్ని వివరించుము.
4. భారత దేశంలో భూ గరిష్ఠ పరిమితి చట్టాల అమలు తీరుతెన్నులను, వాటి ఫలితాలను వివరించుము.

## 5.30 చదువవలసిన గ్రంథాలు :


1. Ruddra Datt and K.P.M. Sundaram : Indian Economy.
2. R.G.Desai : Agricultural Economics.
3. A.M. Khusro : The Economics of Land Reforms and Farm size in India.
4. Dhingra : Rural Economics.


- డా॥ పి. చిరంజీవులు

పాఠం - 6

# భారతదేశంలో గ్రామీణ పారిశ్రామికీకరణ - చిన్న తరహా మరియు కుటీర పరిశ్రమలు

## 6.0 లక్ష్యం :

ఈ పాఠము చదివిన తరువాత విద్యార్థులు ఈ క్రింది విషయాలను తెలుసుకోగలుగుతారు.

(ఎ.) గ్రామీణ పారిశ్రామికీకరణ భావన, భారతదేశం గ్రామీణాభివృద్ధిలో దాని ప్రాముఖ్యము, గ్రామీణ పరిశ్రమల రకములు.

(బి.) చిన్న తరహా పరిశ్రమల భావము, వర్గీకరణ వాటి పాత్ర, సమస్యలు మరియు పరిష్కార మార్గాలు

(సి.) చేనేత పరిశ్రమ ప్రాముఖ్యత, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, సమస్యలు, పరిష్కార మార్గాలు

(డి.) ఖాదీ - గ్రామీణ పరిశ్రమల వర్గీకరణ, ఖాదీ-గ్రామీణ పరిశ్రమల కమీషను విధులు, బాధ్యతలు మొదలైనవి తెలుసుకొందురు.

## విషయ సూచిక :


6.1 ఉపోద్ఘాతము

6.2 గ్రామీణ పరిశ్రమల భావములు

6.3 కుటీర పరిశ్రమలు

6.4 వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు

6.5 ఇతర చిన్న తరహా పరిశ్రమలు

6.6 గ్రామీణ పారిశ్రామికీకరణ - ప్రాముఖ్యత

6.7 చిన్నతరహా పరిశ్రమల భావము

6.8 చిన్నతరహా పరిశ్రమల వర్గీకరణ

6.9 భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర

6.10 చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తి - ఉద్యోగిత

6.11 ఎగుమతులు

6.12 చిన్న తరహా పరిశ్రమలు - అంతర్ రాష్ట్ర విస్తరణ

6.13 చిన్న తరహా పరిశ్రమల సమస్యలు - పరిష్కార మార్గాలు

6.14 మూలధన కొరత

6.15 మార్కెట్ సేవలు

6.16 ముడి సరుకులు, దిగుమతి పరికరాల కొరత

6.17 సాంకేతిక సేవలు

6.18 పారిశ్రామిక వాడలు

6.19 గృహపరిశ్రమలు - చేతి వృత్తులు

6.20 చేనేత పరిశ్రమ

6.21 అవరోధాలు

6.22 ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు

6.23 ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమీషను (KVIC) విధులు
6.24 ఖాదీ - గ్రామీణ పరిశ్రమల వర్గీకరణ
6.25 సారాంశము
6.26 స్వయం సమీక్షా ప్రశ్నలు
6.27 చదువవలసిన గ్రంథములు

## 6.1 ఉపోద్ఘాతము :

భారతదేశం వంటి వ్యవసాయాధారిత, మిగులు శ్రామికులు గల అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో చిన్నతరహా మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధిని పెంపొందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికరణ చేయుట అత్యంత ఆవశ్యకము. నిజానికి 1951లో మొదటి పంచవర్ష ప్రణాళిక తయారీలోనే మన దేశంలో గ్రామీణ పారిశ్రామికీకరణకు తగిన గుర్తింపు ప్రాముఖ్యము లభించాయి. ఆంగ్లేయుల పరిపాలనలో సుమారు రెండు శతాబ్దాలు భారత ఆర్థిక వ్యవస్థ ముఖ్యముగా గ్రామీణ పరిశ్రమలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోక కునారిల్లి పోయాయి. గ్రామీణ సమాజము పేదరికపు విష కోరలలో చిక్కుకుపోయింది. ఈ విషవలయాన్ని అధిగమించుటకు ప్రభుత్వము ప్రణాళికాభివృద్ధిలో భాగంగా గ్రామీణ పారిశ్రమికీకరణకు అవసరమైన చర్యలు చేపట్టింది.

## 6.2 గ్రామీణ పరిశ్రమ - భావము :

గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి తక్కువ మూలధనము, నైపుణ్యము, సాంకేతిక పరిజ్ఞానము, అందుబాటులో ఉన్న ప్రాంతీయ శ్రామికుల సహాయముతో స్థాపించి, నడపగల చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలను గ్రామీణ పరిశ్రమలు అనవచ్చును. వంశ పారంపర్యము లేదా కుల పరముగా వచ్చే వృత్తులు లేదా చేతి వృత్తులు మరియు చిన్న చిన్న వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కూడా గ్రామీణ పరిశ్రమలని అనవచ్చును. గ్రామీణ పరిశ్రమలలో చాల రకాలు ఉన్నాయి. వాటి అన్నింటిని ప్రధానముగా ముడు రకాలుగా విభజించవచ్చును. అవి (1) కుటీర పరిశ్రమలు, (2) వ్యవసాయ అనుబంధ (ఆధార) పరిశ్రమలు (3) ఇతర చిన్నతరహా పరిశ్రమలు. అయితే ఈ మూడు రకాలు ముఖ్యముగా చిన్నతరహా పరిశ్రమలుగానే గుర్తించాలి.

## 6.3 కుటీర పరిశ్రమలు :

సాధారణంగా గ్రామాలలో సొంత గృహాలలో లేదా కుటీరాలలో కుటుంబ శ్రామికుల సహాయంతో అందుబాటులో ఉన్న కొద్దిపాటి మూలధనంతో వంశ పారంపర్యముగా చేపట్టే చేతివృత్తులు, లేదా చిన్న చిన్న పరిశ్రమలు కుటీర పరిశ్రమలు అంటారు.

## 6.4 వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు :

వ్యవసాయ ఉత్పత్తులను ముడి పదార్థాలుగా చేసుకొని స్థాపించబడే పరిశ్రమలుగాని లేదా వ్యవసాయ రంగానికి అవసరమైన ఉత్పాదకాలను తయారు చేసే పరిశ్రమలను వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అంటారు. గ్రామీణ వ్యవసాయాధారిత పరిశ్రమలు సాధారణంగా కుటీర పరిశ్రమలుగాను, చిన్న తరహా స్థాయిలోను నడపబడుతుంటాయి.

## 6.5 ఇరత చిన్నతరహా పరిశ్రమలు :

అధునాతన చిన్నతరహా పరిశ్రమలు ముఖ్యముగా అంతర్జాతీయ ఎగుమతులకు సంబంధించిన చిన్నతరహా పరిశ్రమలు ఉపకరణాల అనుసంఘిక పరిశ్రమలు (Ancillary Industries ) అతి చిన్న సంస్థలు, చిన్న తరహా సేవలు మరియు వ్యాపార సంస్థలు, మరియు ఇంధన శక్తితో నడిచే నేత పరిశ్రమలు మొదలైనవి ఈ తరగతి క్రిందకు వస్తాయి. అయితే ఈ చిన్నతరహా

పరిశ్రమల స్థితిని మూలధన అవసరాన్ని బట్టి నిర్ణయించారు. మూలధన స్థితి దేశానికి - దేశానికి, కాలానికి - కాలానికి మారుతూ ఉంటుంది. ఉదాహరణకు మనదేశంలో ఒక చిన్న తరహా సంస్థ స్థిరమూలధనం 1966లో రూ. 7.5 లక్షలుగాను, 1990 లో రూ.45 లక్షలుగాను మరియు 2000లో ఇది రూ. 1 కోటిగాను నిర్ణయించారు.

## 6.6 గ్రామీణ పారిశ్రామికీకరణ ప్రాముఖ్యత :

భారతదేశం వంటి మిగులు శ్రామికులు గల అభివృద్ధి చెందుతున్న వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థలలో గ్రామీణ పారిశ్రామికీకరణ అంతే ప్రాముఖ్యాన్ని సంతరించుకొని యున్నది.

(1) గ్రామీణ పారిశ్రామికీకరణ వలన అదనపు ఆదాయం మరియు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, గ్రామీణ ఉత్పత్తులు అధికమవుతాయి. దీని వలన గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయి.

2. గ్రామీణ పరిశ్రమలు శ్రమసాంద్రత కలవి కావడం చేత ఇతర పరిశ్రమలతో పోలిస్తే గ్రామాలలో అధిక ఉద్యోగ అవకాశాలను కల్పించడమే కాకుండ పారిశ్రామిక వికేంద్రీకరణకు ఏకస్వామ్య దోపిడి నిర్మూలనకు ఉపయోగపడతాయి. వలసలను అరికడతాయి.

3. గ్రామీణ పరిశ్రమలు ఉత్పత్తిని కేంద్రీకరణకు దోహదం చేయడం ద్వారా అవస్థాపన మరియు మార్కెటింగ్ ఖర్చులను తగ్గిస్తాయి. సాంకేతిక పరిజ్ఞానం పెద్దగా అవసరం లేదు. క్లిష్టమైన నిర్వహణ సమస్యలు ఉండవు.

4. గ్రామీణ పారిశ్రామికీకరణ అహేతుకమైన పట్టణాల మరియు మురికివాడల పెరుగుదలను అరికడుతుంది. సామాజిక ఉద్రిక్తతలు, ఆర్థిక దోపిడి మరియు వాతవరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది.

5. గ్రామీణ పరిశ్రమలు గ్రామస్వరాజ్యాన్ని, మానవవనరుల అభివృద్ధిని సాధిస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో వ్యవస్థాపకుల విస్తరణకు అభివృద్ధికి కూడ దోహదం చేస్తాయి.

6. గ్రామీణ పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల కళానైపుణ్యాన్ని, సృజనాత్మక శక్తిని పెంచుతాయి.

గ్రామీణ పారిశ్రాకీకరణ గ్రామీణ ప్రాంతాలలో తక్కువ మూలధన ఖర్చుతో ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి, ప్రజల వాస్తవిక అదాయాలు పెంచడానికి మాత్రమే కాకుండ, వ్యవసాయాభివృద్ధికి, అవసరాలు తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన పట్టణాభివృద్ధికి కూడా దోహదం చేసే అత్యంత ముఖ్య సాధనము. గ్రామీణ పారిశ్రామికీకరణ జరగకుండా వ్యవసాయ రంగములో ప్రబలి ఉన్న : ్రన్న నిరుద్యోగాన్ని తొలగించలేము. గ్రామీణ ప్రజల జీవనాధార ఆదాయన్ని అధిగమించడానికి, వారి జీవన ప్రమాణాలు పెంచడానికి కూడా గ్రామీణ పారిశ్రామికీకరణ భారతదేశానికి అత్యంతావశ్యకము.

## 6.7 చిన్నతరహా పరిశ్రమలు భావము :

స్వాతంత్రయానంతరము 1948, 1956వ పారిశ్రామిక విధాన తీర్మానాలలో భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమలకు ప్రముఖస్థానం ఏర్పడింది. ఆ తరువాత 1979 పారిశ్రామిక విధాన ప్రకటనలో చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలు అత్యంత ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. 1950 సంవత్సరంలో ప్రభుత్వము చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలను రెండు రకాలుగా విభజించింది. యంత్రశక్తిని ఉపయోగించి 50 మంది కంటె తక్కువ కార్మికులను ఉపయోగించిగాని, యంత్రశక్తి లేకుండ 100 మంది కార్మికులతో ఉత్పత్తి సాగించే సంస్థలను చిన్నతరహా పరిశ్రమలుగా గుర్తించారు. అయితే ఈ సంస్థల మూలధనము రూ.5 లక్షలు దాటరాదు. అయితే కాలనుగుణంగా ఈ చిన్నతరహా పరిశ్రమ నిర్వచనము మారుతూ వచ్చింది. 1966 సం॥లో రూ.7.5లక్షల కంటే తక్కువ స్థిరమూల ధనము కలిగిన సంస్థలను చిన్న తరహా పరిశ్రమలుగాను, అనుసంగిక సంస్థలకు ఈ స్థిరమూలధనం రూ. 10 లక్షలుగాను నిర్ణయించారు. కాని 1975 సం॥లో ఈ ప్రమాణం చిన్న తరహా పరిశ్రమలకు రూ.10 లక్షలుగాను, అనుసంగిక పరిశ్రమలకు రూ.20 లక్షలకు పెంచారు.

అయితే 1980 పారిశ్రామిక విధాన ప్రకటనలో ఈ స్థిరమూలధన పరిమితిని చిన్నతరహా సంస్థలకు రూ.20 లక్షలుగాను, అనుసంగిక సంస్థలకు రూ. 25 లక్షలుకు పెంచారు. అదేవిధముగా అతి చిన్న సంస్థలకు ఈ మూలధన పరిమితిని రూ. 1 లక్ష నుండి రూ. 2 లక్షలకు పెంచడం జరిగింది. అయితే 1990 పారిశ్రామిక విధాన ప్రకటనలో భాగంగా చిన్న తరహా పరిశ్రమలకు ఈ స్థిర మూలధన పరిమితిని రూ.60 లక్షలుగాను అనునంగిక సంస్థలకు దీనిని రూ.75 లక్షలుగాను మరియు. అతిచిన్న సంస్థల మూల ధనాన్ని రూ. 5 లక్షలుగాను నిర్ణయించారు. ఈ పరిమితిని 2000 సంవత్సరములో మార్చి చిన్నతరహా మరియు అనుసంగిక పరిశ్రమలకు రూ.1 కోటి గాను, అతి చిన్న సంస్థలకు రూ.25 లక్షలుగాను నిర్ణయించారు.

## 6.8 చిన్నతరహా పరిశ్రమల వర్గీకరణ :

భారతదేశములో ప్రభుత్వము చిన్నతరహా పరిశ్రమలను రెండు రకాలుగా వర్గీకరించింది. అవి (1) సాంప్రదాయక పరిశ్రమలు, (2) ఆధునిక పరిశ్రమలు. ఖాదీ, చేనేత గ్రామీణ పరిశ్రమలు, చేతి పనులు, పట్టు పరిశ్రమ, పీచు పరిశ్రమ వంటి గ్రామీణ అవసరాలును తీర్చే పరిశ్రమలను సాంప్రదాయక చిన్న తరహ పరిశ్రమలు అంటారు. విభిన్న స్థాయిలలో అధునాతన పరికరాలైన టెలివిజన్ సెట్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వివిధ ఇంజనీరింగ్ ఉత్పత్తులు పెద్ద పరిశ్రమలకు అనునంగికంగా పనిచేసే వాటిని ఆధునిక చిన్నతరహా పరిశ్రమలు అంటారు.

1979-80 సంవత్సరములో సాంప్రదాయక చిన్నతరహా పరిశ్రమలు మొత్తం చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తిలో 13 శాతం మాత్రమే ఉత్పత్తి చేస్తాయి. అయితే మొత్తం ఉద్యోగితలో 56 శాతం ఉపాధి కల్పన ఈ పరిశ్రమల వలనే జరిగింది. ఈ సంస్థలు ఈ కాలంలో రూ. 4420 కోట్ల విలువగల ఉత్పత్తిని చేయగా, 133 లక్షల మంది కార్మికులకు ఉపాధి లభించింది. ఈ పరిశ్రమలలో సగటు కార్మికుని ఉత్పత్తి విలువ సంవత్సరానికి రూ. 3330లు. అదే సంవత్సరంలో ఆధునిక చిన్నతరహా పరిశ్రమలు మొత్తం చిన్న తరహా ఉత్పత్తిలో 74 శాతం చేయగా ఉద్యోగితలో వీటి వాటా 33 శాతం మాత్రమే. ఈ పరిశ్రమలలో ఆ సంవత్సరం 78 లక్షల కార్మికులు పనిచేసారు. రూ. 24,885 కోట్ల విలువ గల ఉత్పత్తులు చేపట్టాయి. ఈ పరిశ్రమలలో సగటు శ్రామికుని ఉత్పాదకత విలువ రూ. 31,900లు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఈ సాప్రదాయక పరిశ్రమలు సంపూర్ణ ఉద్యోగిత కల్పించ లేకపోయినప్పటికి అత్యధిక స్థాయిలో వ్యవసాయ కూలీలకు, చిన్న, సన్నకారు రైతులకు అనుబంధ వృత్తులలో పార్టు టైముద్యోగాలు కల్పిస్తున్నాయి. గ్రామీణ పరిశ్రమలు, చేతి వృత్తులు అధిక ఉద్యోగిత కల్పించే పరిశ్రమలలో ముఖ్యమైనవి. చేతి వృత్తులు దేశాభివృద్ధికి తోడ్పడటమేగాక, విదేశి మార్గక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్నాయి. ఇక గ్రామీణ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు, గ్రామీణ ప్రాంతాలలోని శ్రామికులను, చేతి వృత్తుల వారిని, దారిద్రయరేఖ దిగువున ఉన్న వారిని పైకి తేవడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

## 6.9 భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమల పాత్ర :

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత పెద్ద పరిశ్రమల పోటీను తట్టుకుంటు, ప్రభుత్వ ప్రోత్సాహము సరిగా లేక పోయినప్పటికి ఉద్యోగిత కల్పించడంలోను, ఉత్పత్తి పెంచి ఆర్థిక అభివృద్ధి సాధించడంలోను చిన్నతరహా పరిశ్రమలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. ఉదాహరణకు 1950 సంవత్సరములో 16000 యూనిట్లుగా నమోదైన చిన్నతరహా సంస్థలు 1961 నాటికి 36 వేలుగాను, మరియు 2000-01 నాటికి 33.7 లక్షలుగాను నమోదయ్యాయి. గత దశాబ్దములోనే ఈ పరిశ్రమలు వినియోగవస్తువుల ఉత్పత్తి స్థాయి నుండి అత్యంత అధునాతనమైన టెలివిజన్ సెట్‌లు, ఎలక్ట్రోమెడికల్ పరికరాలు, మైక్రోవేవ్ పరికారాలు, ఎలక్ట్రానిక్ కంట్రోల్ పరికరాలు ఉత్పత్తి స్థాయికి విస్తరించాయి.

ప్రభుత్వము కొన్ని వస్తువుల ఉత్పత్తిని చిన్నతరహా పరిశ్రమలు మాత్రమే చేపట్టె విధముగా ఒక విధానాన్ని మొదటి నుండి అనుసరిస్తూ వచ్చింది. 1972 సంవత్సరం నాటికి 177 రకాల ఉత్పత్తులు చిన్నతరహా పరిశ్రమలకు రిజర్వు చేసారు. 1983 నాటికి ఈ

రిజర్వుడు లిస్టు చిన్నతరహా పరిశ్రమలు 7500 రకాల ఉత్పత్తులకు పైగా చేపట్టి ఉన్నాయి. ఎస్ఐబి వారు జరిపిన సర్వే ప్రకారం 1994-95 లో రిజస్టరు అయిన మొత్తం చిన్న తరహా పరిశ్రమలలో 72.4 శాతము సంస్థలు గ్రామీణ ప్రాంతాలలోను 27.6 శాతం సంస్థలు మాత్రమే పట్టణ ప్రాంతాలలోను పనిచేస్తున్నాయి. భారత ఫాక్టరీల చట్టం క్రింద నమోదైన 145 లక్షల చిన్న సంస్థలలో 98 శాతం ఒకే వ్యక్తి ఆధీన సంస్థలుగా ఉన్నాయి. అంటే చిన్నతరహా సంస్థలలో ఎక్కువ భాగం వైయుక్తిక సంస్థలు అన్నమాట.

## 6.10 చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తి మరియు ఉద్యోగిత :

చిన్నతరహా పరిశ్రమల ఉద్యోగిత 1973-74 నుండి 2001-02 నాటికి 4 మిలియన్లు నుండి 19.2 మిలియన్లుకు పెరిగింది. అదే కాలంలో ఉత్పత్తి రూ.7200 కోట్ల నుండి రూ. 6,39,024 కోట్లకు పెరిగింది. అయితే 1980-91 నుండి 1990-91 కాలానికి ఈ చిన్న తరహా పరిశ్రమల సాంవత్సరిక సరాసరి ఉద్యోగిత పెరుగుదల రేటు 5.8 శాతం గాను, ఉత్పత్తి పెరుగుదల రేటు 18.6 శాతం గాను లెక్క కట్టారు. ఉత్పత్తి పెరుగుదల రేటు ప్రస్తుత ధరల ప్రకారము లెక్క వేయడం జరిగింది. అదే స్థిరమైన ధరల ప్రకారం అయితే 11.7 శాతం మాత్రమే అయినప్పటికి ఇది భారీ పరిశ్రమల ఉత్పత్తి పెరుగుదల రేటు (7.8 శాతం) కంటే చాలా ఎక్కువ. 1993-94 నుండి 2000-01 సంవత్సరాల మధ్య కూడా చిన్న తరహా ఉత్పత్తులు (1993-94 ధరల ప్రకారం) సంవత్సరానికి 9.4 శాతం చొప్పున, ఉద్యోగాలు సం॥కి 4 శాతం చొప్పన పెరిగాయి.

ప్రస్తుతం చిన్నతరహా పరిశ్రమలు మొత్తం పారిశ్రామిక ఉత్పత్తులలో 39 శాతం, ఎగుమతులలో 34 శాతం వాటాలను కలిగి ఉన్నాయి. ఇవి 2001-02 లో 19.2 మిలియన్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తాయి. అయితే చిన్నతరహా సంస్థల పెరుగుదల అధికంగా కనపడటానికి ప్రభుత్వము ఎప్పటికప్పుడు వాటి స్థిర మూలధన పరిమితిని పెంచడం కూడా ఒక కారణము. అయినప్పటికి ఈ చిన్న తరహా పరిశ్రమలలో 1973-74 తరువాత ఉత్పత్తి, ఉద్యోగిత విషయాలలో వార్షిక సగటు వృద్ధి రేటు గణనీయంగా ఉంది.

ఈ సందర్భములో చిన్న తరహా పరిశ్రమల తక్కువ స్థాయి సామర్థ్య వినియోగం గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. చిన్నతరహా పరిశ్రమల మొత్తం ఉత్పత్తి సామర్థ్యములో 53 శాతం మాత్రమే వినియోగించు కోగలుగుతున్నాయి. అయితే తోలు వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, ఇటుకలు, వులెన్ వస్తువులు, అధిక వినియోగ సామర్థ్యము (60 నుండి 80 శాతం) కలిగి ఉన్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల పరిశ్రమలు చాల తక్కువ. అంటె 29 శాతం సామర్థ్యము మాత్రమే వినియోగించు కొంటున్నాయి.

## 6.11 ఎగుమతులు :

రెడీమేడ్ వస్త్రాలు, చేప ఉత్పత్తులు, శాండిల్స్, పాదరక్షలు, ఆహారపు ఉత్పత్తులు, వస్త్రాలు, సముద్ర ఉత్పత్తులు వంటి వాటిలో ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. 1973-74 లో రూ. 393 కోట్ల ఎగుమతులు జరగగా అవి 1992-93 నాటికి రూ. 15154 కోట్లు 1999-2000 నాటికి రూ. 53975 కోట్లకు పెరిగాయి. ఈ ఎగుమతులలో ఆధునిక ఉత్పత్తులలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. 1999-2000 లో చిన్న తరహా పరిశ్రమలు మొత్తం ఉత్పత్తులలో 33 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

## 6.12 చిన్నతరహా పరిశ్రమలు - అంతర్ రాష్ట్రాల విస్తరణ :

చిన్నతరహా పరిశ్రమలు దేశంలోని అన్ని ప్రాంతాలకు ఒకే లాగా విస్తరించిలేవు. మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, యు.పి., పంజాబ్ మరియు గుజరాత్‌లలో 59 శాతం యూనిట్లు, 62 శాతం ఉద్యోగిత 66 శాతం స్థిరమూల ధనము మరియు 69 శాతం స్థూల ఉత్పత్తిని ఈ చిన్న తరహా పరిశ్రమలు కలిగి ఉన్నాయి. రాజస్థాను, మధ్యప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్రాలు చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడంలో వెనుకబడి ఉన్నాయి.

కొన్ని ప్రాంతాలలోని కొన్ని అనుకూల పరిస్థితుల కారణంగా ఈ చిన్నతరహా పరిశ్రమలు ఆ ప్రాంతాలలోనే కేంద్రీకరింపబడ్డాయి. 92 శాతం ఉన్ని పరిశ్రమలు లూధియానాలోను, 82 శాతం నూలు వస్త్ర పరిశ్రమలు కోయంబత్తూరు, లూధియానా, కలకత్తా, ఢిల్లీ

వంటి ప్రదేశాలలోను స్థాపించగా, 63 శాతం సైకిల్ విడి భాగాల పరిశ్రమలు లూధియానా లోను, 52 శాతం బోల్టులు - నట్లు వంటివి లూధియానా, జలంధర్, హిరా, బొంబాయి వంటి ప్రదేశాలలోను స్థాపించడం జరిగింది. 21 శాతం ఇనుము - ఉక్కు ఫోర్జింగ్ వంటి చిన్నతరహా పరిశ్రమలు జలంధర్‌లోను స్థాపన జరిగింది. ఒక వాస్తవం ఏమంటే - చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి వాటి సంఖ్యలోగాని, ఉత్పత్తిలో గాని వాటికి రిజర్వు చేయబడిన ఉత్పత్తులలోనే అధికంగా జరిగింది.

చిన్నతరహా పరిశ్రమలు ఎన్నో అనుకూల అంశాలు కలిగియున్నప్పటికి, 1997-98లో విజయవంతముగా సాగుతున ఐస్ క్రీమ్, బిస్కెట్లు, మొదలైన 14 చిన్న తరహా ఉత్పత్తులను ప్రభుత్వం రిజర్వుడు లిస్టు నుండి తొలగించింది. అదే విధముగా 2001 లో కూడ మరో 14 చిన్నతరహా ఉత్పత్తులను ఈ రిజర్వుడు లిస్టు నుండి తొలగించారు. ఈ నిర్ణయాలు చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి పై వ్యతిరేక ప్రభావాన్ని చూపాయి.

## 6.13 చిన్నతరహా పరిశ్రమల సమస్యలు - పరిష్కారమార్గాలు :

భారీ పరిశ్రమలతో పోలిస్తే చిన్నతరహా పరిశ్రమలకు సమస్యలు అధికంగా ఉన్నాయని చెప్పవచ్చు. ఈ పరిశ్రమల నిర్వహణలో ముడి పదార్థాల కొరత అధికంగా ఉంది. ఈ పరిశ్రమలకు బడ్జెట్ కేటాయింపులు తక్కువే, ముడిపదార్థాల కొరత వలన, పరపతి సౌకర్యాలు లేకపోవడం, అల్పసాంకేతిక మరియు నిర్వహణా సామర్థ్యము వల్ల అల్ప స్థాయి ఉత్పత్తులు జరుగుతున్నాయి. ఉత్పత్తైన వస్తువులకు సరైన మార్కెట్ సదుపాయాలు లేకపోవడం మరో ప్రధాన సమస్యగా చెప్పవచ్చు. ఈ పరిశ్రమల సమస్యలు ముఖ్యముగా:

## 6.14 మూలధన కొరత :

చిన్నతరహా పరిశ్రమలకు కావలసినన్ని సొంత వనరులు లేకపోవడంతో ఇవి సంక్షోభంలో పడుతున్నాయి. ఈ సమయంలో వాటినవి రక్షించుకొనుటకు తగినన్ని మిగులు వనరులు లేకపోవడం, తగినంత ఋణసదుపాయాలు లభించకపోవడంతో ఉత్పత్తులు దెబ్బతింటున్నాయి. అయితే ఈ పరిశ్రమల ద్రవ్య అవసరాలు తీర్చడానికి వాణిజ్య బ్యాంకులను పారిశ్రామిక ఋణ సంస్థలను ప్రభుత్వము విస్తృత పరచింది. 1969 లోనే వాణిజ్య బ్యాంకులు ఈ పరిశ్రమల అభివృద్ధికి అనేక స్కీములను ప్రవేశ పెట్టటం జరిగింది. 1960 సం॥లోనే రిజర్వు బ్యాంకు పరపతి గ్యారంటీ స్కీమును ఈ పరిశ్రమల అభివృద్ధికి ఏర్పాటు చేయటం జరిగింది. పై పరపతి సౌకర్యాలు ద్వారా ఈ పరిశ్రమలకు సరసమైన వడ్డీ రేటులలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఋణాలను అందించడమే కాక, ఈ పరిశ్రమలు చెల్లించలేని వడ్డీలు వాయిదాలు వారీగా అప్పుల చెల్లింపులకై పరపతి సౌకర్యం కలిగిస్తుంది.

ప్రభుత్వ రంగ సంస్థల నుండి చిన్న తరహా పరిశ్రమలు పొందిన అప్పులు 1998లో రూ. 38,110 కోట్ల నుండి 2002 సం॥ నాటి రూ.49,743కోట్లకు పెరిగింది. అయితే శాతం పరంగా చూసినట్లయితే నిజానికి ఈ అప్పులు ఈ కాలంలో 15.6 శాతం నుండి 12.5 శాతంకు పడిపోయాయి. రిజర్వుడు బ్యాంకు పరపతి గ్యారంటీ స్కీము ఈ పరిశ్రమల అభివృద్ధికి 1961-62 సం॥లో రూ.7.6 కోట్లు 1968-69 లో రూ.163 కోట్లు, 1990 లో రూ.16,826 కోట్లు వెచ్చించింది. ఇన్ని ఋణ సదుపాయాలు పెరిగినప్పటికి గ్రామీణ లేదా చిన్న పట్టణాలకు సంబంధించిన అనేక మంది పేద చేతి వృత్తుల వారు, వృత్తి కళాకారులు ఈ ఋణ సదుపాయాలు పొందలేకపోతున్నారు.

## 6.15 మార్కెట్, సేవలు :

చిన్నతరహా పరిశ్రమలు వాటి వస్తువుల నాణ్యత బేధము వలన, తగిన ప్రమాణాలు లేక ఎన్నో మార్కెట్ సమస్యలతో సతమతమౌతున్నాయి. తగిన గిట్టుబాటు ధరలు లభించడం లేదు. సంఘటిత మార్కెట్ విధానాన్ని పాటించలేక కూడ ఇవి నష్టాలకు గురి అవుతున్నాయి. మార్కెట్ సమాచారాన్ని సేకరించి డిమాండ్ పరిస్థితుల కనుగునంగా ఉత్పత్తులు చేపట్టాలి. మధ్యవర్తులు, దలారీలను తొలగించి వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. నాణ్యతను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తిని పెంచుతూ మార్కెట్‌ను విస్తృత పరచాలి. చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులకు అమ్మకాల గ్యారంటీ ఏర్పాటు చేసేందుకు వీటి ఉత్పత్తులలో 15 శాతం వరకు అమ్మకాలకు ప్రాధాన్యత కల్పించడం జరిగింది. ఈ పరిశ్రమలు ప్రభుత్వ శాఖలలో

ఎక్కువ వాటా పొందేందుకు 1955 ప్రభుత్వం జాతీయ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థను స్థాపించింది. ఈ సంస్థ చిన్నతరహా పరిశ్రమల స్థాపనకై కృషి చేస్తుంది.

## 6.16 ముడి పదార్థాలు మరియు దిగుమతి పరికరాల కేటాయింపులు సరిగా లేకపోవడం :

చిన్నతరహా పరిశ్రమలకు కూడా ముడి పదార్థాలు చాల అవసరం. కాని కావలసిన మేరకు ముడి పదార్థాలు, దిగుమతి పరికరాలు లభ్యం కావడం లేదు. కాబట్టి ప్రభుత్వము ఈ పరిశ్రమలకు ముడి సరుకుల కేటాయింపులో సరియైన ప్రాధాన్యతను ఇచ్చే ప్రయత్నం చేస్తున్నది. ఈ పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ కృషి చేస్తున్నప్పటికి, ముడి సరుకుల దిగిమతి పరికరాలు కేటాయింపులలో ఈ పరిశ్రమలకు కావలసినంత మేరకు లభ్యము కావటం లేదని చెప్పవచ్చు.

## 6.17 సాంకేతిక సేవలు :

మనదేశ ఉత్పత్తి విధానంలో సాంకేతిక పరిజ్ఞానం చాల తక్కువ. పరిశ్రమలు నిర్వహించే సిబ్బందికి శిక్షణ, అనుభవము సరిగా లేక పోవడంతో ఉత్పాదక సామర్థ్యము దెబ్బతింటుంది. కాబట్టి నూతన ఉత్పత్తి మార్గాలను అన్వేషించే అవకాశం లేకపోయింది. ఈ పరిశ్రమలు నిర్వహించే సిబ్బందికి సాంకేతిక సేవలను, సంప్రదింపులను అందించేందుకు ప్రభుత్వము చిన్నతరహా పరిశ్రమల సంస్థను స్థాపించింది. ఈ సంస్థ వాటిసేవ, విస్తరణ కేంద్రాలు ద్వారా ఈ పరిశ్రమలలో ఉత్పన్నమయే సమస్యలకు సలహాలను అందిస్తుంది. ఇక, సాంకేతిక సేవలలో ఈ సంస్థ ఉత్పత్తి నిర్వహణ, యంత్రాలను సమర్థవంతముగా నిర్వహించేందుకు సలహాలను అందిస్తుంది.

## 6.18 పారిశ్రామిక వాడలు :

ఈ ప్రరిశ్రమల స్థాపనకు సరైన ప్రదేశం దొరక్కపోవడంతో అనేక సమస్యలు ఎదురౌతూ ఉన్నాయి. ఈ పరిశ్రమల స్థాపనకు నిర్వహాణా వసతులు కల్పించేందుకు ప్రభుత్వము పారిశ్రామికవాడలను స్థాపించడం జరిగింది. అయినప్పటికి, అనేక పారిశ్రామికవాడలు సరైన ప్రదేశాలలో లేకపోవడంతో అల్ప ఉత్పత్తికి, అల్ప ఉద్యోగితకు దారి తీసింది. కాబట్టి పారిశ్రామిక వాడలలో కేవలం 50 శాతం మేరకే పనిచేస్తున్నాయి. 1979 సం॥ నాటికి 662 పారిశ్రామికవాడల నిర్మాణం జరిగింది. వీటిలో 13,467 చిన్నతరహా పరిశ్రమల యూనిట్లు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా ప్రతి సం॥ము రూ. 636 కోట్లు విలువగల ఉత్పత్తులు జరిగి తద్వారా 2.2 లక్షల మందికి ఉపాధి కల్పన జరిగింది.

ప్రభుత్వము ఎంతో ఉదారంగా చిన్నతరహా పరిశ్రమలకు సహాయం చేసినప్పటికి, వాస్తవానికి ఈ పరిశ్రమల అభివృద్ధికి అనేక కారకాలు అవరోధంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు, 1. పెద్ద పరిశ్రమలతో పోలిస్తే పరిశ్రమల స్థాపనకు అనుమతి పొందటంలో చిన్నతరహా పరిశ్రమలకు చాలా జాప్యము జరుగుతుంది. 2. చిన్నతరహా పరిశ్రమలలో అనేక యూనిట్లు సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజల అవసరాలు తీర్చలేక పోతున్నాయి. ప్రభుత్వ ధ్యేయాలకు వ్యతిరేకంగా నిధుల దుర్వినియోగం జరుగుతుంది. 3. ప్రభుత్వము ఈ పరిశ్రమలకు ప్రకటించిన కొన్ని రాయితీలు, సబ్సిడీలు ఇతర పరిశ్రమలు ఈ పరిశ్రమల పేరుతో కొల్లగొడుతున్నాయి. 4. ఈ పరిశ్రమలు అన్ని ప్రాంతాలకు ఒకేలాగ విస్తరించలేదు. కనుక ప్రభుత్వము వెనుకబడిన రాష్ట్రాలకు ప్రాధాన్యత కల్పిస్తూ, సంతులిత ప్రాంతీయ అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉన్నది.

పై సమస్యల దృష్ట్యా ఏడవ పంచవర్ష ప్రణాళికలో చిన్నతరహా పరిశ్రమలను ప్రాంతాలవారీగా విస్తరించేందుకు, అభివృద్ధ పరచుటకు, చేతివృత్తుల వారి జీవన ప్రమాణం పెంచేందుకు, స్థానిక అవసరాలకు అనుగునంగా సక్రమముగా సరుకులను సేవలను అందించడానికి, మేలైన పద్ధతులతో ఈ పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రణాళికా కాలంలో 1984 లో రూ.50,529 కోట్ల విలువ కలిగిన ఉత్పత్తులు 1989-90 నాటికి రూ.92,080 కోట్లకు పెరిగాయి. అంటే 12.7 శాతం వృద్ధిరేటు

సాధించాయి. ఖాదీ, చేనేత, నార పరిశ్రమలు తప్ప చేతిపనులు 1989-90 లో 6,400 కోట్ల రూపాయల ఎగుమతులు ఆర్జించి, రికార్డులను సృష్టించాయి. మొత్తం ఉద్యోగిత ఈ ప్రణాళికలో 309 లక్షల నుండి 385 లక్షల మందికి పెరిగింది. వృద్ధిరేటు మాత్రం 4.4 శాతం మాత్రమే ఈ పరిశ్రమలు సాధించగలిగాయి.

ఎనిమిదో ప్రణాళికలో కూడా చిన్నతరహా పరిశ్రమల రంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వము ద్రవ్య సంబంధ అవస్థాపన, మార్కెటింగ్, సాంకేతిక పరమైన సేవలు కల్పించడంలోనే కాకుండ, చేనేత రంగం, చేతిపనులు వంటివాటిని ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకున్నది.

తొమ్మిదవ ప్రణాళికలో ఈ చిన్నతరహా పరిశ్రమలకు మాత్రమే ఋణాలను ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన బ్యాంకుశాఖలను ప్రారంభించింది. వీటి సాంకేతిక అవసరాలు తీర్చడానికి భారతీయ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థను అప్పటికే రూ. 200 కోట్లతో సాంకేతిక అభివృద్ధి మరియు ఆధునికీకరణ నిధిని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల సహాయముతో టెక్నాలజీ ట్రస్టు నిధిని కూడా ఏర్పాటు చేసింది. ఈ పరిశ్రమలకు సాంకేతిక సహాయాన్ని, శిక్షణను ఇవ్వడానికి ఇతర దేశాల సహాయముతో పరికరాల గదులను ఏర్పాటు చేసారు.

ఈ ప్రణాళికలో చిన్నతరహా పరిశ్రమలు ఆధునిక సాంప్రదాయక ఉత్పత్తులలోనూ 12 శాతం వృద్ధిరేటును అంచనా వేసారు. ఈ కాలములో ఉద్యోగిత 57.5 మిలియన్ల నుండి 66.5 మిలియన్లుకు అనగా 9.1 మిలియన్లు పెరిగింది. ఒక్క సాంప్రదాయ రంగం లోనే 5.5 మిలియన్ల ఉద్యోగాలు సృష్టించ బడ్డాయి. ఎగుమతులలో ముఖ్యముగా 1996-97 నుండి 2001-02 కాలములో 14.7 శాంతం పెరుగుతాయిని, అందులో చేతివృత్తులు, ఆధునిక రంగ ఉత్పత్తులు ప్రధాన పాత్ర పోషిస్తాయని అంచనా వేసారు. ఈ విధముగా చిన్నతరహా పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖపాత్ర పోషిస్తున్నాయని చెప్పవచ్చు.

## 6.19 గృహపరిశ్రమలు - చేతివృత్తులు :

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానికి అనుబంధముగా ఉండే ఆర్థిక కార్యక్రమాలు కొన్ని ఉన్నాయి. వీటిలో కుటీర పరిశ్రమలు మరియు చేతివృత్తులు చాల ప్రధానమైనవి. ఇవి గ్రామాలలోని పేదరికం, నిరుద్యోగ నిర్మూలనకు, ఆదాయ కల్పనకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. వీటిలో చేనేత పరిశ్రమ, ఖాదీ, కోళ్ళ పెంపకము, పాడి పరిశ్రమ లాంటి కుటీర పరిశ్రమలు, వడ్రంగి, కంసాలి, కమ్మరి వంటి ఎన్నో సాంప్రదాయ చేతి వృత్తులు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## 6.20 చేనేత పరిశ్రమ :

దేశంలో వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ చాలా ప్రాచీనమైనది. ప్రాముఖ్యమైనది కూడ. వస్త్రాల మిల్లులు ఆవిర్భవించే వరకు వస్త్ర పరిశ్రమ అంటే చేనేత పరిశ్రమ అని చెప్పవచ్చు. ఇది సుమారు అయిదున్నర వేల సంవత్సరాల నుంచి చేనేత కార్మికులకు వంశపారంపర్యముగా వచ్చిన వృత్తి. చేనేత పనివారు దీనిని ఉపాధికల్పన అందించే కళగా తీర్చి దిద్దారు. ఉపాధి కల్పనే కాక విదేశ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలోను ఈ పరిశ్రమ చాలా ప్రాధాన్యత సంతరించుకొన్నది. అయితే బ్రిటిష్ వారి పరిపాలనలో మిల్లు వస్త్రాల దిగుమతులతో దెబ్బతిన్నప్పటికి, స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ ప్రోత్సాహముతో కొంత అభివృద్ధిని సాధించింది.

చేనేత వస్త్రాల ఉత్పత్తి 1950-51 సంగలో 678.5 మిలియన్ల మీటర్లు ఉండగా 1960-61 నాటికి అవి 1,737.4 మిలియన్ల మీటర్లకు అంటే 156.2 శాతం పెరిగింది. తరువాత పెరుగుదల స్వల్పముగా తగ్గినప్పటికి 1979-80 కి ఈ ఉత్పత్తి 2900 మిలియన్లు మీటర్లు అంటే 66 శాతం పెరుగుదల సాధించింది.

ఇక ఎగుమతుల విషయంలో, 1965-66 లో రూ.13.1 కోట్లు, 1975-76 లో రూ.39.6 కోట్లు, 1980-81 లో రూ. 88.1 కోట్లు ఎగుమతులు జరిగాయి. ఈ ఎగుమతుల పెరుగుదలలో ఒడదుడుకులు కూడా అధికంగా ఉన్నాయి. మూడవ పంచవర్షపణాళిక కాలం చివరకు ఈ పరిశ్రమ మన దేశంలో 3 మిలియన్ల చేనేత కార్మికులకు ఉద్యోగిత కల్పించగా, 1972-73 నాటికి 5.2 మిలియన్లకు, 1979-80 నాటికి 6.1 మిలియన్ల కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.

ఈ పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు, 5వ ప్రణాళిక కాలంలో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద ప్రభుత్వము కొన్ని ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా 10,000 చేనేత మగ్గాలు ద్వారా ఎగుమతి ప్రాతిపదికగల ఉత్పత్తి ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగింది. దీనికి కావలసిన వివిధ అవసరాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తీరుస్తాయి. 7వ పంచవర్ష ప్రణాళిక చివరకు చేనేత పరిశ్రమ 76 లక్షల చేనేత కార్మికులకు ఉద్యోగిత కల్పించింది. ఈ పరిశ్రమలను వస్త్ర ఉత్పత్తి, ఉద్యోగిత, ఎగుమతుల దృష్ట్యా పరిశీలిస్తే ఈ ప్రణాళికలలో ఆశించిన మేరకు ఫలితాలు సాధించలేకపోయింది. కాని 1990-91, 1991-92 నాటికి లక్ష్యాలను చేరుకోగలిగాయి.

1985 సం॥లో కేంద్ర ప్రభుత్వము జౌళి విధానాన్ని ప్రకటించింది. చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడంలో ఈ విధానం విశిష్టమైన పాత్రపోషించింది. సంఘటిత మిల్లు రంగములో నూతనంగా చేనేత మగ్గాలను నెలకొల్పుటకు అనుమతి ఇచ్చినప్పటికి దిగుమతులు ఉదారంగా జరగడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో చేనేత పరిశ్రమ ఇతరదేశాల వస్త్రపరిశ్రమల ధాటికి తట్టుకోలేక ఆశించిన అభివృద్ధి సాధించలేక పోయింది.

7వ పంచవర్ష ప్రణాళికలో చేనేత పరిశ్రమను సహకార ప్రాతిపదికన అభివృద్ధి పర్చాలని ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమములో భాగంగా కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో కార్పోరేషన్లను పటిష్ఠం చేయడం, చేనేత పరిశ్రమ ఆధునీకీకరణ, అభివృద్ధి పరికల్పన, కార్మికుల శిక్షణ, కనీస వేతనాల చెల్లింపు, జనతా వస్త్రాల ఉత్పత్తి పథకాల ద్వారా అమలుపరచాలని ప్రభుత్వం సంకల్పించింది. ఫలితంగా చేనేత సేవా కేంద్రాల ద్వారా, భారత చేనేత విజ్ఞాన సంస్థ ద్వారా, సాంకేతిక పరికరాలు, పరికల్పన, శిక్షణ సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. అంతేగాక జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ సరసమైన ధరలకు నూలు సరఫరా, రంగులు, రసాయనాలు అందుబాటుకాని రాష్ట్రాలలో వారికి లభ్యమయ్యేటట్లు చూస్తుంది. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ చేనేత పరిశ్రమాభివృద్ధికి, ఆధునికీకరణ, నూలు వడుకు సామర్థ్యాన్ని పెంచి, సరసమైన ధరలలో నూలును చేనేత కార్మికులకు అందించి, చేనేత సహకార సంఘాలకు ఎంతో తోడ్పడుతుంది. ఈ ప్రణాళికలో జనతా వస్త్రాల పథకం ద్వారా 1985-86లో 397 మిలియను మీటర్ల నుండి 1989-90 లో 548 మిలియను మీటర్లకు పెరిగింది. ఈ వస్త్రాల ఉత్పత్తికి ఈ కాలంలో రూ.488 కోట్లు సబ్సిడీగా కూడ ఇచ్చారు.

8వ ప్రణాళికలో ప్రభుత్వము చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో పథకాలు చేపట్టింది. ఈ పథకాలలో భాగంగా ఉద్యోగిత కల్పన, చేనేత కార్మికుల వేతనాలు, న్యాయమైన ధరలకు నూలు సప్లైచేయడం, మార్కెటింగ్ సేవలు, అవస్థాపనా వసతులు కల్పించడం జరిగింది. ప్రభుత్వం వీటి ఎగుమతులు కూడ ప్రోత్సహించింది. చేనేత కార్మికుల పనితీరులో నైపుణ్యము పెంచేందుకు, అంటే కార్మికుల ఇండ్లనిర్మాణము, ఉత్పత్తికి వసతులు, ముడిపదార్థాలు అందించే డిపోలు, మార్కెట్ సేవలు అందించడంలో ప్రభుత్వం కృషి చేసింది.

### 6.21 అవరోధాలు :

ప్రభుత్వం ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచినప్పటికి చేనేత కార్మికుల ఆర్థిక స్థితిగతులు ఆశించినంతగా మెరుగుపడలేదు. సహకార రంగంలో కూడ మొత్తం చేనేత కార్మికులలో 30 శాతం మందే ప్రయోజనం పొందగలుగుతున్నారు. ఈ పరిశ్రమల అభివృద్ధికి అవరోధాలు ముఖ్యముగా (1) చేనేత పరిశ్రమ వ్యవస్థాపరంగా బలహీనంగా ఉండటం, (2) చేనేత సహకార సంఘాలలో ప్రభుత్వ అధికారుల అదిపత్యము ఎక్కువగా ఉండటం, (3) ఈ పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు, మార్కెటింగ్ వసతులు లభ్యము కాకపోవడం, (4) వివిధ విత్తసంస్థలు ఈ రంగం అభివృద్ధికి కావలసిన మేరకు పరపతి అందించక పోవడం, (5) ప్రాధమిక, చేనేత సహకార సంఘాలు అందించిన వస్త్రాల ఉత్పత్తి, కొనుగోలుకు శిఖరాగ్ర సంస్థల చెల్లింపులో జాప్యం జరగటం, (6) ఉత్పత్తులలో ఎక్కువ భాగం అమ్మకం జరగక, ప్రాధమిక సంఘాలలోనే నిల్వలుగా ఉండటం జరుగుతుంది.

### 6.22 ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు KVIC :

ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు గ్రామాలలో ఉద్యోగవకాశాల పెంపుదలకు, ఆర్థిక అసమానతలు తగ్గించడానికి, ప్రచ్ఛన్న గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపడానికి అత్యంత ప్రముఖపాత్ర పోషిస్తాయి. ఈ ఉద్దేశంతోనే చట్టం ద్వారా ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్‌ను 1957 భారతదేశంలో స్థాపించినారు. గాంధీగారి మార్గదర్శకాలతో స్వాతంత్ర ఉద్యమ కాలంలోనే

ఖాదీ పథక కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి. ఇందులో భాగంగానే అఖిల భారత స్పిన్నర్స్ అసోసియేషన్ ఖాదీ, చేనేత, చేనూలు కార్యక్రమాల యాజమాన్యానికి 1925 స్థాపించారు. దానికి అనుగుణంగా 1935 అఖిల భారత గ్రామీణ పరిశ్రమల సంఘం (All India Village Industries Association)ను స్థాపించారు. ఈ సంస్థ ధాన్యం చేతి దంపుడు, గానుగునూనె, కందసారి బెల్లం, తేనెటీగల పరిశ్రమ, చేతితో పేపరు తయారి మొదలైన ఇతర గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది, అవసరసాయాన్ని అందిస్తుంది. 1951 సర్వ సేవా సంఘము సమగ్ర గ్రామీణ పారిశ్రామికీకరణలో భాగంగా పై రెండు సంస్థల బాధ్యతలను చేపట్టడం జరిగింది.

మొదటి ప్రణాళికలో ఈ గ్రామీణ పరిశ్రమలను వ్యవసాయ రంగంలో భాగంగాను రెండవ ప్రణాళికలో దేశ పారిశ్రామికీకరణలో భాగంగాను అభివృద్ధి చేసింది. మూడవ ప్రణాళికలో కూడా రెండవ ప్రణాళికా విధానాన్నే అనుసరించడం జరిగింది. తరువాత ప్రణాళికలలో ఖాదీ-గ్రామీణ పరిశ్రమల రక్షణ విధాన్ని ప్రభుత్వం అమలుచేస్తూవచ్చింది. ఈ విధానంలో భాగంగా నైపుణ్య పెంపుదలకు, సాంకేతిక పరమైన సలహాలకు, ఆధునిక పరికరాల సప్లైకి, అవసరమైన ఋణ సదుపాయానికి అవసరమైన సహాయ సహకారాలను అందించింది. ఖాదీ-గ్రామీణ పరిశ్రమల ఉద్యోగ సామర్ధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని ప్రోత్సమించాడానికి ధృడనిర్ణయాన్ని తీసుకుంది. వీటి భాధ్యతలను ఒబిస్ కి అప్పగించడం జరిగింది.

## 6.23 ఖాదీ-గ్రామీణ పరిశ్రమల కమీషను (KVIC) విధులు:

ఈ కమీషను విధులు ముఖ్యముగా:

(1) ఖాదీ మరియు ఇతర గ్రామీణ పరిశ్రమల, చేతివృత్తుల ఉత్పత్తుల అమ్మకాలను, మార్కెట్లను అభివృద్ధి చేయడం.

(2) ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలలో ఉపయోగించే ఉత్పత్తి పద్ధతులకు సంబంధించిన పరిశోధనను ప్రోత్సాహించి, అభివృద్ధి చేసే బాధ్యత కూడ KVIC కి అప్పగించారు. ఉత్పత్తి సామర్ధ్యాన్ని పెంచేందుకు ఈ పరిశ్రమల సమస్యలు ముఖ్యముగా ఇంధన - విద్యుశ్చక్తి సమస్యలను అధ్యయనము - పరిష్కారము మరియు పోటీ అభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పన బాధ్యతకూడా KVIC కి అప్పగించారు.

(3) ఖాదీ-గ్రామీణ పరిశ్రమల నిర్వహణ మరియు అభివృద్ధిలో పనిచేస్తున్న సంస్థలకు, వ్యక్తులకు ఆర్థిక సహాయాన్ని అందివ్వడం.

(4) ఖాదీ-గ్రామీణ పరిశ్రమల కార్యక్రమాల అమలులో భాగంగా ఖాదీ-గ్రామ పరిశ్రమల కమీషను ఈ పరిశ్రమల ఉత్పత్తుల నిజమైన స్వభావాన్ని గుర్తింపుకు హామీ ఇచ్చుటకు, వాటి ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రమాణాలకు అనుగుణంగా ఈ పరిశ్రమలు వాటి ఉత్పతులను తీర్చి దిద్దుకొనుటకు ఈ ఉత్పత్తుల ప్రమాణ గుర్తింపు పత్రాలను జారీ చేయడానికి అవసరమైన చర్యలను తీసుకొంటుంది.

(5) ఖాదీ-గ్రామీణ పరిశ్రమల కమీషను ఖాదీ-గ్రామీణ పరిశ్రమల సమస్యలను అధ్యయనము, వాటి ప్రయోగాత్మక అభివృద్ధి చర్యలను చేపడుతుంది.

(6) పైన చెప్పబడిన గ్రామీణ పరిశ్రమల కార్యక్రమాలు పర్యవేక్షణకు, సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేకమైన వ్యవస్థాపనను స్థాపించి, నడుపుటకు ఈ కమీషనకు పూర్తి అధికారము ఇవ్వబడింది కూడ.

## 6.24 ఖాదీ-గ్రామీణ పరిశ్రమల వర్గీకరణ :

ఖాదీ-గ్రామీణ పరిశ్రమలను ఖాదీ-గ్రామీణ పరిశ్రమల సంస్థ ఎనిమిది తరగతులు గా విభజంచింది. అవి (1) ఖాదీ పరిశ్రమలు, (2) ఖనిజ ఆధారిత పరిశ్రమలు (3) అడవి ఆధారిత పరిశ్రమలు (4) వ్యవసాయాధారిత పరిశ్రమలు, (5) రసాయనాల ఆధారిత పరిశ్రమలు, (6) సాంకేతిక సంబంధమైన మరియు సాంప్రదాయేతర శక్తి సంబంధ పరిశ్రమలు, (7) ఖాదీయేతర వస్త్ర పరిశ్రమలు మరియు (8) సేవా సంబంధ పరిశ్రమలు.

గ్రామీణ పరిశ్రమలు చేతి వృత్తుల వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటి పునర్నిర్మాణానికి తద్వారా భారతదేశం

లాంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సామాజిక ఆర్థిక పరివర్తనకు మరియు అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టడం చాలా ముఖ్యము. గ్రామీణ పారిశ్రామికీకరణ మన దేశంలో విజయవంతమవడానికి క్రింది సాధనాలు చాల అవసరము.

(1) గ్రామీణ పరిశ్రమలు ఆ ప్రాంతీయ వనరులపైనే ఆధారపడి ఉండాలి.

(2) గ్రామీణ - పట్టణ, ప్రాంతీయ-జాతీయ మరియు అంతర్జాతీయ వ్యాపారంలో కూడా ఈ పరిశ్రమలు తగిన సంబంధాలు కలిగి ఉండాలి.

(3) ప్రస్తుత మరియు భవిష్యత్ మార్కెట్ అవకాశాల గురించి సమగ్రమైన ప్రణాళిక అత్యంతావశ్యకము.

(4) గామీణ పరిశ్రమలుగా గుర్తింపబడిన ప్రతి సంస్థకు లేదా తరగతికి ఒక శాఖ ఉండే విధంగా జాతీయ స్థాయిలో ఒక వ్యవస్థాపక సంస్థ తప్పని సరిగా ఉండాలి. ప్రస్తుతము జాతీయ స్థాయిలో ఉన్న ఖాదీ-గ్రామీణ పరిశ్రమల సంస్థ, చేనేత పరిశ్రమల సంస్థ మరియు చేతి వృత్తుల వారి సంస్థలను సమర్థవంతముగా ఉపయోగించుకోవాలి.

(5) తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని తప్పని సరిగా వాడాలి, తద్వారా ఉత్పత్తి సంస్థలను పోటీని తట్టుకొని నిలబడేటట్లు చేయాలి, మరియు ఆ ప్రభుత్వము సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికి ఈ గ్రామీణ పరిశ్రమలు సహకార సంఘాలుగానో, వైయుక్తముగానో సొంతకాళ్ళ పై పనిచేయుటకు సిద్ధపడాలి.

## 6.25 సారాంశము :

గ్రామీణ పారిశ్రామికీకరణ పథకము గ్రామాలకు పరిశ్రమలకు విస్తరించి పారిశ్రామిక ఉత్పత్తి కార్యక్రమాలను పెంపొందించడం ద్వారా మరియు గ్రామాలలోని సాంప్రదాయక పరిశ్రమలైన గృహ పరిశ్రమలు, చేనేత మరియు ఇతర చేతివృత్తులను బలోపేతము చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక వాతావరణం సృష్టించడానికి గట్టి ప్రయత్నం చేసింది. అందుకుగాను గ్రామీణ ప్రాంతాలలో గ్రోత్ సెంటర్లను (Growth centres) స్థాపించడం, అవస్థాపనా సదుపాయాలను ప్రణాళికాబద్ధముగా కల్పించడం జరగాలి. జిల్లాస్థాయిలో న్యూక్లియస్ ప్లాంట్లు, వీలైనన్ని చిన్నతరహా, గృహ మరియు అనుషంఘిక సంస్థలు అభివృద్ధి చేయగలిగి ఉండాలి. వాటి అంతర్గత సంబంధాలు గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన పూరక సదుపాయాలు కలుగజేయడం ద్వారా సమగ్ర గ్రామీణాభివృద్ధికి తోడ్పడతాయి. ఇది సమర్థవంతమైన వనరుల వినియోగానికి, నియంత్రణలకు మరియు అధిక ఉత్పాదకతకు, లాభదాయకతకు ఉపయోగపడుతుంది. ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ-పారిశ్రామిక కాంప్లెక్సుల మరియు సాంప్రదాయేతర పరిశ్రమలస్థాపన గ్రామీణ ప్రాంతాల క్రమమైన పట్టణీకరణకు దారితీస్తుంది. ఇది గ్రామీణ ప్రాంతాల నుండి వలసలను అరికడుతుంది, నిపుణులైన శ్రామికులను పల్లెలకు ఆకర్షిస్తుంది. ఈ విధముగా గ్రామీణ పారిశ్రామికీకరణ సమగ్ర గ్రామీణాభివృద్ధిలో ఒక భాగమైంది.

## 6.26 స్వయం సమీక్ష ప్రశ్నలు:

(1) గ్రామీణ పారిశ్రామికీకరణ భావాన్ని భారతదేశ గ్రామీణాభివృద్ధిలో దాని ప్రాముఖ్యాన్ని వివరింపుము.

(2) చిన్నతరహ పరిశ్రమలు అనగా ఏవి? వాటి అభివృద్ధిని, సమస్యలను, పరిష్కార మార్గాలను వివరింపుము.

(3) చేనేత పరిశ్రమల ప్రణాళికాబద్ధ అభివృద్ధికి-సమస్యలు-పరిష్కార మార్గాలు వివరింపుము.

(4) ఖాదీ-గ్రామీణ పరిశ్రమల కమీషను విధులు, బాధ్యతలను వివరింపుము.

## 6.27 చదువవలసిన గ్రంథాలు:


| | | |
|---|---|---|
| 1. Rudradatt & K.P.M Sundaram | : | Indian Economy, 2002. |
| 2. Dhingra | : | Indian Economic Problems. |
| 3. M.Ashok Kumar | : | Rural Industrialisation in India |
| 4. Vasanta Desai | : | Small - Scale Industries and Entrepreneurship |


- డాక్టర్. పి. చిరంజీవులు

పాఠం - 7

# గ్రామీణ పేదరికం

## 7.0 లక్ష్యం :-

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

* పేదరికం - భావనలు
* పేదరికం - వివిధ అంశాలు
* పేదరికానికి కారణాలు, తగ్గింపునకు తీసుకోవలసిన చర్యలు

## విషయసూచిక :-


7.1 ఉపోద్ఘాతము

7.2 పేదరికం - భావనలు

7.3 పేదరికం - వివిధ అంశాలు

7.4 పేదరికానికి కారణాలు

7.5 పేదరిక తగ్గింపుకు తీసుకోవలసిన చర్యలు

7.6 సారాంశము

7.7 నమూనా ప్రశ్నలు

7.8 చదువదగిన గ్రంథాలు


## 7.1 ఉపోద్ఘాతము :-

ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పేదరికం. పేదరికం అనే పదాన్ని వివిధ వర్గాల ప్రజలు - ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రతినిధులు, విద్యావేత్తలు, సాధారణ పౌరులు తరచూ ఉపయోగిస్తుంటారు. పేదరికం అంటే ఏమిటి? గ్రామీణ ప్రాంతాలలో పేదరికంలో యిమిడి ఉన్న అంశాలు ఏవి? పేదరికం ఏ విధంగా వ్యక్తమవుతుంది? పేదరికానికి గల కారణాలు ఏవి? పేదరిక నిర్మూలన లేక తగ్గుదలకు ఎటువంటి చర్యలు అవసరం? ఈ ప్రశ్నలన్నింటికీ శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా సమాధానాలు వివరించుటయే ఈ అధ్యాయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ అధ్యాయం నాలుగు భాగాలుగా విభజించబడింది. మొదటి భాగంలో పేదరికం యొక్క వివిధ భావనలు వివరించటం జరిగింది. రెండవ భాగంలో గ్రామీణ పేదరికంలో యిమిడి ఉన్న వివిధ అంశాలు విశ్లేషించబడినాయి. మూడవ భాగంలో గ్రామీణ

పేదరికానికి గల కారణాలు వివరించటం జరిగింది. నాల్గవ భాగంలో పేదరిక నిర్మూలన లేక తగ్గుదలకు తీసుకోవలసిన చర్యలు వివరించటం జరిగింది.

## 7.2 పేదరికం - భావనలు :-

ముందుగా పేదరికం అంటే ఏమిటో తెలుసుకోవటం చాలా అవసరం. అందుకు పేదరికం పై గల వివిధ భావనలు పరిశీలించాలి. పేదరికం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి దుర్భర పేదరికం (absolute poverty), రెండు సాపేక్ష పేదరికం (relative poverty) . దుర్భర పేదరికం కనీస అవసరాలు తీరని పరిస్థితిని సూచిస్తుంది. ఒక వ్యక్తి తనకు తన పై ఆధారపడిన వారికి కనీసం రోజుకు రెండుసార్లు భోజనం సమకూర్చలేని పరిస్థితిని దుర్భర పేదరికంగా భావించవచ్చు. సమాజంలో అధిక ఆదాయ సమూహాలతో పోలిస్తే అల్ప ఆదాయ సమూహాల జీవన ప్రమాణాలు (living standards) తక్కువగా ఉండుటను సాపేక్ష పేదరికంగా భావించవచ్చు. అంటే సమాజంలో వివిధ సాంస్కృతిక మరియు ఆర్థిక వర్గాలలో జీవన స్థాయి (scale of living) భిన్నంగా ఉంటుంది. ఒక వ్యక్తి తన వర్గంలోని ఇతరుల కన్నా పేదవాడుగా లేక సంపన్నుడుగా భావించవచ్చు.

ప్రపంచ బ్యాంకు అభిప్రాయంలో కనీస పోషక అవసరాలు, గృహవసతి, ఇతర వసతులకు కావలసిన ఆదాయం లేకపోవుటను దుర్భర పేదరికం అనవచ్చు. సాపేక్ష పేదరికం సమాజంలోని వివిధ వర్గాల మధ్య గల అసమానతలు, సాపేక్ష జీవన స్థితిగతులను సూచిస్తుంది. ఈ విధంగా చూస్తే సాపేక్ష పేదరికం కన్నా దుర్భర పేదరికానికి ప్రాధాన్యత ఇవ్వలసిన అవసరం స్పష్టంగా కనిపిస్తుంది.

ప్రజల జీవన ప్రమాణాలు, దారిద్ర్య రేఖ అన్ని సమాజాలలో, దేశాలలో ఒకే రకంగా ఉండదు. అమెరికాలోని ద్రారిద్య రేఖకు, భారతదేశంలోని దారిద్ర్యరేఖకు చాలా వ్యత్యాసం ఉంది. అలాగే నగర ప్రాంతాలలోని దారిద్ర్యరేఖకు, గ్రామీణ ప్రాంతాలలోని దారిద్ర్యరేఖకు కూడా చాలా వ్యత్యాసం ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ దారిద్ర్యరేఖ ఒకటి వాడుకలో ఉంది. ఒక వ్యక్తి ఆదాయం రోజుకు ఒక డాలర్ కన్నా తక్కువగా ఉంటే అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు భావించవచ్చు.

రాబర్ట్ చాంబర్స్ అభిప్రాయంలో ప్రజలు సాధారణ జీవితం గడుపుటకు కావలసిన వనరులు కలిగి ఉండకపోవుటను పేదరికం అనవచ్చు. పేదరికం కొంతమందికి ఉన్న లేములు మరియు ప్రతికూల పరిస్థితులను సూచిస్తుంది. అయితే ఈ లేములు మరియు ప్రతికూల పరిస్థితులు ఏవి అన్న అంశం చర్చనీయాంశమైనది.

తరచూ పేదరికాన్ని తక్కువ ఆదాయాలకు (దారిద్ర్యరేఖ) ప్రతీకగా చూడటం జరుగుతుంది. సాంప్రదాయక దృక్పథంలో పేదరికాన్ని చూస్తే కనీస అవసరాలు తీర్చే కుటుంబ ఆదాయం లేక వినియోగం పై ఎక్కువ దృష్టిపెట్టినట్లు కన్పిస్తుంది. ఈ రకమైన భావనలో కొన్ని లోపాలు స్పష్టంగా కన్పిస్తాయి.

1. మార్కెట్‌ను అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థగా భావించటం జరిగింది. నిజానికి మార్కెట్ వ్యవస్థ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన స్థాయిలో అందుబాటులో ఉండదు. సమాజంలోని వర్గ, కుల, లింగ మరియు ఇతర సాంఘిక సంబంధాలలో ఉన్న అసమానతలు మార్కెట్ వ్యవస్థలో కూడా ప్రతిబింబిస్తాయి.

2. కనీస అవసరాలు తీర్చే ముఖ్యమైన వ్యవస్థగా మార్కెట్‌కు ప్రాధాన్యత కల్పించుట, ఇతర వ్యవస్థలను పూర్తిగా విస్మరించుట జరిగింది. నిజానికి ప్రజలు తమ కనీస అవసరాలు వివిధ రకాల వనరుల ద్వారా తీర్చుకుంటారు. ఉదాహరణకు పేద ప్రజలు తాము కష్టాల్లో ఉన్నప్పుడు ఆహారం, బట్టలు మరియు గృహ వసతి బంధువుల నుండి పొందుతారు. అలాగే వారు పండ్లు, దుంపలు మరియు పశుగ్రాసం కొరకు ఉమ్మడి వనరుల పై ఆధారపడతారు. ప్రభుత్వం కల్పించే చిన్నపాటి పోషక పదార్థాలు మరియు ఆరోగ్య, విద్యా సేవలు కూడా వారు వినియోగించుకుంటారు. పేదవారి జీవన వ్యూహాలు (livlihood strategies) ఆదాయోత్పత్తి కార్యక్రమాలు లేక శ్రామిక మార్కెట్‌తో బాటు

సాంఘిక సంబంధాలు, వినియోగ విధానంలో మార్పులు, శ్రమ మరియు ఆస్తుల సమీకరణ, పొదుపులు, అప్పుల పై కూడా ఆధారపడి ఉంటాయి. ఈ విషయం ముఖ్యంగా మహిళల జీవనశైలిలో ప్రస్ఫుటంగా కన్పిస్తుంది.

3. మహిళలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు వంటి పేద వర్గాలు తమ ఆదాయాన్ని కనీస అవసరాలు తీర్చుకొనుటకు ఉపయోగపడకుండా అడ్డుకుంటున్న వ్యవస్థాపరమైన అవరోధాలను విస్మరించుట జరిగింది. ఉదాహరణకు కుటుంబంలోని అసమానతలు, సాంఘిక కట్టుబాట్లు మరియు ప్రభుత్వం/సమాజం యొక్క లింగ వివక్ష విధానాలు పెరిగిన ఆదాయాలను మహిళల ఆహార అవసరాలు తీర్చుటకు అవరోధంగా ఉన్నాయి. అలాగే కుల వివక్ష ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో దళితులు నూతన ఉపాధి కార్యక్రమాల ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోలేకపోతున్నారు. వారు మెరుగైన విద్యను అభ్యసించటానికి కూడా కుల వ్యవస్థ అవరోధంగా ఉంది. గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేనందువలన ఆదివాసీలు తమ ఆదాయాన్ని కనీస అవసరాలు తీర్చుకొనుటకు ఉపయోగించలేక పోతున్నారు.

4. కుటుంబంలోని సభ్యుల మధ్య గల అసమానతలు విస్మరించటం జరిగింది. కుటుంబ ఆదాయం, పంపిణీ, సభ్యుల వయస్సు, శారీరక సామర్థ్యం మరియు లింగ వ్యవస్థల పై ఆధారపడి ఉంటుంది. పేదరికానికి సాంప్రదాయక కొలబద్దలయిన కుటుంబ ఆదాయం లేక సంక్షేమం మరియు తలసరి ఆదాయం కుటుంబం ఆధారంగా నిర్ణయింపబడతాయి. ఆదాయ పంపిణీ కుటుంబములోని సభ్యులందరికీ సమానంగా జరగదు. కాబట్టి ఇది కుటుంబ సభ్యులందరి సంక్షేమాన్ని వ్యక్తపరచలేవు. ముఖ్యంగా స్త్రీలు తమ శారీరక శ్రమను ఆదాయంగా మలచుకోవటం, సదరు ఆదాయాన్ని తమ సంక్షేమం కోసం ఉపయోగించటం సాంఘిక కట్టుబాట్లు మరియు సంస్కృతి పై ఆధారపడి ఉంటుంది. అంటే ఈ విషయంలో స్త్రీలకు చాలా తక్కువ స్వేచ్ఛ ఉంటుందనేది నిర్వివాదాంశం.

రాబర్ట్ చాంబర్స్ అభిప్రాయంలో పేదలు అయిదు రకాల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. (1) ఆస్తులు లేకపోవటం, (2) శారీరక బలహీనత, (3) ఒంటరితనము, (4) నిస్సహాయత, (5) శక్తిహీనత.

గ్రామీణ ప్రాంతాలలో పేదలకు భూమి, పశుసంపద మొదలగు ఉత్పాదక ఆస్తులు అందుబాటులో ఉండవు. ఇందుకు ముఖ్య కారణం సమాజంలో ఆస్తులు మరియు సంపద పంపిణీలో అసమానతలు అలాగే కొనసాగటం. అంతేకాక ఆస్తి పంపిణీ అనువంశికత్వం పై ఆధారపడి ఉంటుంది. మార్కెట్ శక్తులు కూడా పేద ప్రజలకు అనుకూలంగా ఉండవు.

శారీరక బలహీనతకు ముఖ్య కారణం కనీస అవసరాలైన ఆహారం, పోషక పదార్థాలు, వైద్య సదుపాయాలు పేదలకు అందుబాటులో లేకపోవటమే. అందువల్ల పేదల ఉత్పాదక శక్తి క్షీణిస్తుంది.

సమాచారం అందుబాటులో లేకపోవటం, చదవలేక పోవటం, మారుమూల ప్రాంతాలలో నివసించటం ఇవన్నీ పేదలను ఒంటరివారిని చేస్తాయి. సామాజిక సేవలు, మార్కెట్‌లు మరియు ఆర్థిక సహాయం కూడా పేదలకు అందుబాటులో ఉండవు. దీనివల్ల పేదలు తమ శక్తి సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోతారు.

నిస్సహాయత అనేది పేదలు వివిధ రకాల నష్ట భయము మరియు అనిశ్చితులను ఎదుర్కొనలేని పరిస్థితిని సూచిస్తుంది. దీనివల్ల పేదలు ఎటువంటి ఆకస్మికమైన విపత్తులను తీవ్రనష్టం లేకుండా ఎదుర్కొని నిలదొక్కుకోలేరు. ఈ నష్టం వల్ల పేదలు శారీరకంగా బలహీనులుగా, ఆర్థికంగా, సామాజికంగా మరియు మానసికంగా చితికిపోయే ప్రమాదం ఉంది.

శక్తిహీనత పేదలను వనరులు, ఉపాధి మరియు ఆదాయం విషయంలో చింతకు గురి చేస్తుంది. అందువల్ల పేదలు ఒక సముదాయములాగ ఏర్పడలేరు. బేరమాడే శక్తి కలిగి ఉండరు. శారీరక బలహీనత మరియు ఆర్థిక నిస్సహాయత పేదలను

ఎటువంటి ప్రాబల్యం లేనివారుగా చేస్తుంది. అందువల్ల బయటి వారైన ప్రభుత్వము, ప్రభుత్వేతర సంస్థలు మరియు ఇతరులు పేదలను వ్యవస్థీకృతం చేసి వారి ఉన్నతికి పాటుపడటం కష్టతరమవుతుంది.

రాబర్ట్ చాంబర్స్ అభిప్రాయంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలు మూడు అంశాలకు అంచెలంచెలుగా ప్రాధాన్యత ఇస్తారు. మొదట ఏదో విధంగా బ్రతకటం చాలనుకుంటారు. ఆహారము, బట్టలకు సమస్యలేనపుడు తమ జీవనానికి భద్రత కావాలనుకుంటారు. ఈ భద్రత ఉత్పాదక ఆస్తులు ఉన్నప్పుడు, తగినంత ఉపాధి దొరికినపుడు, గృహవసతి తదితర సౌకర్యాలు ఉన్నప్పుడు కలుగుతుంది. ఆహారము, బట్టలు ఉన్నప్పుడు, భద్రత సమకూరిన తర్వాత, పేదలు ఆత్మగౌరవానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. కులపరమైన వివక్షత లేనపుడు, నిర్ణయాధికారం కలిగినపుడు, ప్రజా సంస్థలలో పాల్గొన్నప్పుడు మాత్రమే ఆత్మగౌరవం దక్కుతుంది.

ఈ అంశాలన్నిటినీ పట్టిక 1లో చూపటం జరిగింది. సాధారణంగా సరిపడినంత ఆదాయం లేనివారిని పేదలుగా గుర్తిస్తారు. భారతదేశం లాంటి అనేక దేశాలలో తలసరి వినియోగం ఆధారంగా దారిద్ర్య రేఖను నిర్ణయించి దానికి దిగువనున్న వారిని పేదలుగా పరిగణిస్తారు. మొదటి వరుసలో చూపిన ఈ పద్ధతి వల్ల పేదరికాన్ని సరిగా గుర్తించలేము. రెండు, మూడు వరుసలలో తలసరి వినియోగం దారిద్ర్యరేఖ కన్నా తక్కువ ఉన్నవారు, బ్రతుకుటకు కావలసిన కనీస అవసరాలు తీర్చుకొనుటకు ఉమ్మడి వనరులు మరియు ప్రభుత్వ సహాయం పై ఆధారపడుట చూపబడింది. నాల్గవ వరుసలో పేదల నిస్సహాయత నేపథ్యంలో ఆస్తుల ఆవశ్యకత చూపబడినది. ఈ ఆస్తులు పేదలకు క్లిష్ట సమయాలలో నిలదొక్కుకునేలా ఆదుకుంటాయి. ఆస్తులు కలిగి ఉండుట, వాటి పై నియంత్రణ కలిగి ఉండుట వల్ల పేదల జీవనానికి భద్రత చేకూరుతుంది. ఐదు, ఆరు వరుసలలో పేదలకు ఆత్మగౌరవం మరియు స్వయం నిర్ణయాధికారం యొక్క ఆవశ్యకత చూపబడినది.

**పట్టిక 1 - పేదరిక భావనలు**

1. తలసరి వినియోగం
2. తలసరి వినియోగం + ఉమ్మడి వనరులు
3. తలసరి వినియోగం + ఉమ్మడి వనరులు + ప్రభుత్వ సహాయం
4. తలసరి వినియోగం + ఉమ్మడి వనరులు + ప్రభుత్వ సహాయం + ఆస్తులు
5. తలసరి వినియోగం + ఉమ్మడి వనరులు + ప్రభుత్వ సహాయం + ఆస్తులు + గౌరవం
6. తలసరి వినియోగం + ఉమ్మడి వనరులు + ప్రభుత్వ సహాయం + ఆస్తులు + గౌరవం + స్వయం నిర్ణయాధికారం

పై చర్చ ఆధారంగా పేదరికాన్ని ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు.

- తక్కువ ఆదాయం వల్ల మరియు ఉత్పాదక వనరులు, ఆస్తులు అందుబాటులో లేక కనీస అవసరాలు తీర్చుకునే సామర్థ్యం లేకపోవుట.
- విద్య, ఆరోగ్య సదుపాయాలు తగినంతగా అందుబాటులో లేకపోవటం వల్ల మానవ వనరులను వినియోగించుకునే అవకాశాలు లేకపోవుట.
- భౌతిక పరిస్థితుల వల్ల మరియు తగినంత విద్య లేకపోవటం వల్ల ఒంటరితనాన్ని అనుభవించుట.
- సమాజంలో అంతస్తు, శక్తి లేకపోవటం వల్ల తమ పేదరిక పరిస్థితి నుంచి బయటపడ లేకపోవుట.
- ఉత్పాదక ఆస్తులు లేకపోవటం వలన మరియు ప్రకృతి వైపరీత్యాల బారిన పడటం వల్ల ఏర్పడిన నిస్సహాయ పరిస్థితి.

అయితే పేదరికం అనేది నిలకడగా ఉండక కాలంతోబాటు ప్రాంతాలను బట్టి మారుతుందని గమనించాలి. అలాగే వివిధ ఆర్థిక వర్గాలలో పేదరికం యొక్క భావన భిన్నంగా ఉంటుంది. కుటుంబ స్థాయిలో స్త్రీలు, పురుషులు పేదరికాన్ని అర్థం చేసుకునే తీరు కూడా భిన్నంగా ఉంటుంది. అందువల్ల పేదలందరినీ ఒక సజాతీయ సమూహంగా భావించకూడదు. పేదరికంలో వివిధ అంశాలు యిమిడి ఉన్నాయి.

## 7.3 పేదరికం - వివిధ అంశాలు :-

పేదరికంలో యిమిడి ఉన్న అంశాలను నాలుగు భాగాలుగా విభజించవచ్చు. ఆస్తులు, వనరులు, విజ్ఞానం మరియు హక్కులు. ఆస్తులు వస్తు రూపంలో ఉంటాయి. వనరులంటే విద్య, ఆరోగ్య వసతి, త్రాగునీటి వసతి, పరపతి, తదితర సౌకర్యాలు. విజ్ఞానం అంటే సమాచారం కలిగి ఉండటం తద్వారా సాంకేతిక, రాజకీయ విషయాలను అవగాహన చేసుకునే సామర్థ్యం. హక్కులు సామాజిక, ఆర్థిక, రాజకీయ, చట్టపరమైన మరియు సాంప్రదాయక రంగాలకు విస్తరించి ఉంటాయి.

పేదలు తమ ప్రస్తుత పరిస్థితి నుంచి బయటపడుటకు రెండు రకాల వ్యూహాలను ఉపయోగిస్తారని పరిశోధనలు తెలుపుతున్నాయి. మొదటి తరహా వ్యూహాలలో పేదలు ఆస్తులు మరియు వనరుల ఉపయోగం ద్వారా తమ ప్రస్తుత పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. రెండవ తరహా వ్యూహాలలో పేద ప్రజలు లేక వారి ప్రతినిధులు ప్రభుత్వ విధానాలలో మార్పు తెచ్చుట మరియు వాటిని సక్రమంగా అమలు చేయుట ద్వారా వారి లక్ష్యాలను సాధించుటకు ప్రయత్నిస్తారు.

మొదటి తరహా వ్యూహంలో పేదలు వ్యక్తిగతంగా కాని స్థానిక సమూహాల ద్వారా కాని తమకు అందుబాటులో ఉన్న వనరులు, ఆస్తులు వినియోగించుకొని ఆర్థిక ప్రతికూలతలను అధిగమించే ప్రయత్నం చేస్తారు. వలసపోవుట, ఉత్పత్తి సహకార సంఘాలు, పరపతి సంఘాలు మరియు బంధువుల ద్వారా అప్పులు పొందుట, ఉత్పత్తిని వైవిధ్యం చేయుట, నూతన అవకాశాలు వినియోగించుకొనుట ఈ కోవలోకి వస్తాయి.

రెండవ తరహా వ్యూహాలలో ఇతరుల విధానాలు, ఆచరణలో మార్పు తెచ్చుట ద్వారా తమ స్థితిని మార్చుకోవటం కనబడుతుంది. వనరుల పునః పంపిణీ ద్వారా మాత్రమే పేదల పరిస్థితిలో మార్పు తీసుకురావచ్చనేది ఇందులో ముఖ్యాంశం. విధానాల రూపకల్పన మరియు అమలులో వ్యవస్థాపరమైన మార్పు తీసుకురావటం పై దృష్టి పెట్టటం జరుగుతుంది. అంటే పేదరిక తగ్గింపు వనరుల సమీకరణ, పేదల వ్యవస్థీకరణ, ప్రాతినిధ్యం మరియు సాధికారతల పై ఆధారపడి ఉంటుంది. ఈ సందర్భంగా పేదరిక ఉపశమనానికి, పేదరిక తగ్గింపుకు గల వ్యత్యాసాన్ని వ్యక్తీకరించవలసి ఉంది. పేదల మూలధనంలో స్వల్పకాలిక పెరుగుదల సాధించుటను పేదరిక ఉపశమనంగా చెప్పవచ్చు. అలా కాకుండా పేదలు సాంఘిక సంబంధాల పై ఆధారపడుట మరియు పర్యావరణ మార్పులకు తీవ్రంగా నష్టపోవుటను దీర్ఘకాలిక ప్రాతిపదికపై రూపుమాపడాన్ని పేదరిక తగ్గింపుగా పేర్కొనవచ్చు. పేదరిక ఉపశమనం పేదల జీవనం పై ప్రభావం చూపే ఆస్తులు, వనరుల పై దృష్టి సారిస్తే, పేదరిక తగ్గింపు విజ్ఞానం, హక్కుల పై దృష్టి సారిస్తుంది. వ్యవసాయాభివృద్ధి, మార్కెట్లను పేదలకు అందుబాటులోకి తేవటం పేదరిక ఉపశమనాన్ని సాధించటానికి ఉపయోగపడితే, అభివృద్ధి పనులలో పేదలు చురుకుగా పాల్గొనుట పేదరిక తగ్గింపుకు దోహదం చేస్తుంది.

పేదరికం పై ఒక కార్యక్రమం యొక్క ప్రభావాన్ని మదింపు చేయాలంటే నాలుగు రకాల సూచికలను పరిశీలించవలసి ఉంటుంది. ఇవి (1) జీవన విధానాలు, (2) వనరులు, (3) విజ్ఞానం, (4) హక్కులు. పట్టిక - 2లో చూపిన ఈ సూచికలను కుల, వర్గ, లింగపరంగా విశ్లేషించవలసిన అవసరం ఉంది.

పట్టిక 2 - పేదరిక తగ్గింపుకు సూచికలు

| అంశము | ఏమి చూడాలి? | సూచికలు |
|---|---|---|
| జీవన విధానాలు | పెరుగుదల నుంచి దుర్భర పరిస్థితి వరకు | • పురుషుల, స్త్రీల, పిల్లల ఉపాధి<br>• స్త్రీల పై పని భారం<br>• ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాలు<br>• ఆస్తుల యాజమాన్యం |
| వనరులు | అందుబాటు నుంచి అందుబాటు లేకపోవటం వరకు | • ఉత్పాదక ఆస్తులు, మార్కెట్లు, పరపతి, భూమి, సేద్యపు నీటి వనరుల అందుబాటు<br>• భావ ప్రసార సదుపాయం, త్రాగునీరు మరియు మరుగు దొడ్లు వంటి వసతుల అందుబాటు<br>• శిక్షణా కార్యక్రమాల అందుబాటు<br>• ఉమ్మడి వనరుల పై ఆధారపడుట<br>• రక్షణ కవచాలు, సాంఘిక సంబంధాలు<br>• వనరుల పంపిణీ<br>• స్కూలు ఫీజులు అందుబాటులో ఉండుట<br>• ఆరోగ్య పరిరక్షణ అందుబాటులో ఉండుట<br>• స్త్రీలకు ఖాళీ సమయం |
| విజ్ఞానం | విస్తరణ నుంచి తగ్గింపు వరకు | • పిల్లలు స్కూలుకు వెళ్ళుట<br>• సముదాయ ఆరోగ్య రక్షణ, స్త్రీల విద్య మరియు ఆరోగ్య స్థాయి<br>• సాంకేతిక, నిర్వహణ మార్కెటింగ్ మరియు నాయకత్వ నైపుణ్యాత సాధించుట.<br>• తట్టుకొని నిలబడగలిగే పద్ధతులు |
| హక్కులు | పాల్గొనుట నుంచి దూరమగుట వరకు | • స్థానిక సంస్థలలో చురుకుగా పాల్గొనుట<br>• హక్కుల విషయంలో పేదలు వ్యవస్థీకృతమైనారా లేక పట్టుదలతో ఉన్నారా?<br>• ఆస్తి హక్కులు, స్త్రీల భూమి హక్కులు<br>• చట్టపరమయిన స్థాయి<br>• పునరుత్పత్తి హక్కులు<br>• అధికారుల నుంచి గౌరవం పొందుట<br>• స్వీయ భద్రత |

## 7.4 పేదరికానికి కారణాలు :-

పేదరికానికి కారణాలు అన్వేషించాలంటే పేదరికం యొక్క విభిన్న రూపాలను లోతుగా పరిశీలించాలి. పేద ప్రజలు పేదరికంలోని దిగువ అంశాలను గుర్తిస్తారు.

1. కనీస అవసరాలు తీర్చుకొనుటకు సరిపడే ఆదాయం మరియు ఆస్తులు లేకపోవడం.
2. ప్రభుత్వ మరియు సమాజంలోని వివిధ వ్యవస్థలలో మాట చెల్లకపోవటం మరియు శక్తిహీనత.
3. క్లిష్ట పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లేకపోవటం లేక నిస్సహాయత.

ప్రపంచ అభివృద్ధి నివేదిక 2000/2001 ప్రజల ఆస్తులను క్రింది విధంగా వర్గీకరించింది.

- మానవ సంపద (శ్రమకు కావలసిన సామర్థ్యం, నైపుణ్యం మరియు మంచి ఆరోగ్యం)
- సహజ సిద్ధమైన ఆస్తులు (భూమి, నీరు, అడవులు మొ॥)
- భౌతిక ఆస్తులు (వసతుల అందుబాటు)
- ఆర్థిక ఆస్తులు (పొదుపులు, అప్పుల అందుబాటు)
- సామాజిక ఆస్తులు (అవసరానికి ఆదుకునే సాంఘిక సంబంధాలు, వనరుల పై రాజకీయ ప్రాబల్యం)

ఈ ఆస్తుల నుంచి వచ్చే రాబడి మార్కెట్ల అందుబాటు పై మరియు ఈ మార్కెట్ల మరియు స్థానిక సంస్థల ప్రాబల్యం పై ఆధారపడి ఉంటుంది. అయితే ఈ రాబడి మార్కెట్ల ప్రవర్తన పైనే కాక సమాజ మరియు ప్రభుత్వ వ్యవస్థల పని తీరు పై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ ఆస్తుల యాజమాన్యం మరియు వాటి నుంచి వచ్చే రాబడి ఆర్థిక శక్తుల పైనేకాక, సామాజిక, రాజకీయ శక్తుల పై కూడా ఆధారపడి ఉంటుంది. ఆస్తుల అందుబాటు సమాజంలో ఆస్తి హక్కులు నిర్ణయించే చట్టాల పై మరియు ఉమ్మడి వనరుల వినియోగ విషయంలో గల సాంఘిక కట్టుబాట్ల పై ఆధారపడి ఉంటుంది. సమాజంలోని లింగ, జాతి, కుల, సాంఘిక అంతస్థులలో వివక్షతలు కూడా ఆస్తుల అందుబాటును నిర్ణయిస్తాయి. అంతేకాక సమాజ మరియు ప్రభుత్వ వ్యవస్థలు వివిధ సమూహాల రాజకీయ ప్రాబల్యానికి అనుగుణంగా ఉంటూ ఆస్తులు మరియు వాటి నుండి వచ్చే రాబడి పై ప్రభావం చూపుతాయి.

ఈ రాబడి నిలకడగా లేకపోవుట మార్కెట్ హెచ్చు తగ్గులు, వాతావరణ పరిస్థితులు, అనిశ్చిత, రాజకీయ పరిస్థితుల పై ఆధారపడి ఉంటుంది. నిలకడ లేని రాబడి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తూ సహజ సిద్ధ మరియు భౌతిక ఆస్తులను నాశనం చేస్తుంది. దీనివల్ల పొదుపులు క్షీణించి ఆస్తుల విలువ కూడా తగ్గే ప్రమాదం ఉంది.

పేద ప్రజల జీవితాన్ని మెరుగుపరుచుటలో ఉపాధి యొక్క పాత్ర చాలా ముఖ్యమయినది. ఇది దేశం యొక్క సంపద పై ఆధారపడి ఉంటుంది. ఒక దేశం సంపన్నమైతే పనికి ఎక్కువ కూలి లభిస్తుంది. అంటే ఆర్థికాభివృద్ధి వల్ల పేదరికం (ఆదాయ విషయంలో) తగ్గు ముఖం పడుతుంది. ఉదాహరణకు తూర్పు ఆసియా దేశాల స్థూల జాతీయోత్పత్తి (GDP) గడిచిన నాలుగు దశాబ్దాలలో 4 - 5 శాతం వృద్ధి పొందడం వల్ల ఆ దేశాల ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా పెరగటమే కాక పేద ప్రజల విద్య మరియు ఆరోగ్య స్థాయి కూడా పెరిగింది. ఇదే కాలంలో ఆఫ్రికా దేశాలలో ఆర్థికాభివృద్ధి జరగక పోవటం వల్ల సాధారణ జీవన ప్రమాణాలు ఏ మాత్రం మెరుగుపడలేదు.

ఆర్థికాభివృద్ధి వల్ల పేదరిక తగ్గుదల ఆదాయ పంపిణీలో అసమానతలు, మరియు అందులో కాలానుగుణంగా వస్తున్న మార్పుల పై ఆధారపడి ఉంటుంది. అలాగే స్థిరమయిన మరియు సమర్థవంతమైన ప్రభుత్వం ఉండుట కూడా పేదరిక తగ్గింపుకు దోహదం చేస్తుంది.

పేదల శక్తిహీనత మరియు వారి మాట చెల్లుబాటు కాకపోవుట వల్ల వారు తమకు వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోలేకపోతారు. ఈ పరిస్థితి వల్ల పేద ప్రజలు అవమానాలకు దోపిడీకి గురి కావటం జరుగుతుంది. చట్టం లేకపోవుట, హింస, బలవంతపు వసూళ్ళు మరియు బెదిరింపు చర్యల నుంచి రక్షణ లేకపోవుట, ప్రభుత్వాధికారుల చర్యలలో నాగరికత, న్యాయం లేకపోవుట, తదితర విషయాలు పేదల పై పెనుభారం మోపుతాయి. ప్రభుత్వ వ్యవస్థలో జవాబుదారీతనం మరియు బాధ్యత లోపించుట వల్ల పేద ప్రజల విద్య, ఆరోగ్యం వంటి కార్యక్రమాలు నత్త నడక నడుస్తున్నాయి.

వ్యవసాయాధారిత సమాజాలలో పేద ప్రజలకు ఆస్తులు లేకపోవడం వల్ల ధనిక భూస్వాములతో వారి సంబంధాలు యజమాని - సేవకుల రూపంలో ఉంటాయి. మహిళలకు పొదుపులు, ఆస్తులు లేకపోవుట వల్ల వారు కుటుంబ, సముదాయ నిర్ణయాలలో స్వతంత్రంగా వ్యవహించలేరు.

సాంఘిక కట్టుబాట్లు, అవరోధాలు కూడా పేదల శక్తిహీనతకు దోహదం చేస్తాయి. దాదాపు అన్ని సమాజాలలో స్త్రీ పురుష అసమానతలు కన్పిస్తాయి. కుటుంబం, భూమి, వేతనాలు, పరపతి, మార్కెట్లు తదితర విషయాలలో స్త్రీలు వివక్షతకు గురికావటం వల్ల పేదరికం అలాగే కొనసాగుతుంది. మత, జాతి, సాంఘిక అంతస్థుల వివక్షత వల్ల కూడా పేదరికం కొనసాగుతుంది.

పేదల జీవితాలలో ఎదురయ్యే నష్ట భయాలు వారిని నిస్సహాయులుగా చేస్తాయి. పేద ప్రజల యొక్క స్వల్పస్థాయి, సహజ, భౌతిక మరియు ఆర్థిక వనరులు వారిని క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొని నిలదొక్కుకునే సామర్థ్యం లేకుండా చేస్తాయి. ఆర్థిక సమస్యలు ఎదురైనపుడు పిల్లలను స్కూలు మాన్పించుట, తక్కువ ధరలకే భూమి, పశువులు అమ్మే పరిస్థితి, పోషక విలువలు లేని ఆహారం తీసుకునే పరిస్థితి, పేదల నిస్సహాయతకు నిదర్శనం.

ప్రభుత్వం లేక సముదాయం కూడా పేదలు క్లిష్ట పరిస్థితులు అధిగమించటానికి సహాయపడలేని పరిస్థితి ఉంది. సాగునీటి వసతి, మౌళిక వసతులు, ప్రజారోగ్య పరిరక్షణ, నిజాయితీ గల పోలీసు వ్యవస్థ, సరైన న్యాయ వ్యవస్థ, క్లిష్ట పరిస్థితులలో సూక్ష్మ స్థాయి పరపతి సౌకర్యం, సాంఘిక సంబంధాల సహకారం, భీమా సౌకర్యం, దుర్భిక్ష పరిస్థితులలో ఉపశమనం వంటి కార్యక్రమాలు పేదల నిస్సహాయతను తగ్గించటానికి ఉపకరిస్తాయి. వివిధ దేశాలలో భిన్నమైన అనుభవాల ఆధారంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు పేదల సంక్షేమానికి పాటు పడాలి.

పేద ప్రజలు తమ సముదాయం వెలుపల జరిగే నష్టభయాలకు గురి కాబడతారు. ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం మరియు సమాజం పై ప్రాబల్యం చూపే ప్రతికూల పరిస్థితుల వల్ల కూడా పేద ప్రజలు తీవ్రంగా నష్టపోవటం జరుగుతుంది. సమాజంలోని అంతర్యుద్ధాలు, దేశాల మధ్య జరిగే యుద్ధాలు, ఆర్థిక సంక్షోభం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పేద ప్రజలు తమ జీవన ప్రమాణాలను కోల్పోవటమే కాక పేదరికం నుండి బయటపడే అవకాశాలు కూడా కోల్పోతారు. ఈ మేరకు నిలకడలేని మూలధన సమీకరణ, ప్రపంచ వ్యాప్త పర్యావరణ మార్పులు మరియు ఆయుధాల అమ్మకం వంటి అంతర్జాతీయ అంశాలు కూడా పేద దేశాలలో సంక్షోభాలకు కారణమవుతాయి. పేద ప్రజల నిస్సహాయతను మరింత పెంచే ఇటువంటి పరిస్థితులను అధిగమించుటకు అంతర్జాతీయ సంస్థలు ఆశించిన స్థాయిలో ముందుకు రాకపోవటం కూడా చర్చనీయాంశమైనది.

## 7.5 పేదరిక తగ్గింపుకు తీసుకోవలసిన చర్యలు :-

పేదరికాన్ని సమర్థవంతంగా సమూలంగా తగ్గించాలంటే ఎటువంటి చర్యలు అవసరం? పేదరిక తగ్గింపుకు అతి ముఖ్యమైనది జాతీయ ఆర్థికాభివృద్ధి. అయితే, వివిధ ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రక్రియలు ఒకదానికొకటి సహకరించుకుంటూ బలపడుతూ పేద ప్రజలను నిత్యం సమస్యలకు గురి చేయటం వల్లనే పేదరికం ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో పేదరికాన్ని తగ్గించాలంటే పేదలకు మెరుగైన అవకాశాలు కల్పించుట, సాధికారతకు వీలు కల్పించుట మరియు భద్రత పెంచుట అత్యావశ్యకము అని

చెప్పవచ్చు. అందుకు స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. ఈ మూడు రంగాలలో అన్ని స్థాయిలలో చేపట్టే చర్యల వలన పేదరిక తగ్గింపుకు మార్గం సుగమమవుతుంది.

ఈ మూడు రంగాలలో చర్యలు తీసుకోవటం అభివృద్ధి ప్రక్రియ ఎంత క్లిష్టమైనదో సూచిస్తుంది. ఆచరణలో ప్రాధామ్యాలను ఎలా నిర్ణయించాలి? అన్ని రంగాలలో అన్ని చర్యలు ఒకేసారి చేపట్టాలా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. ఈ రంగాలు వ్యూహాల పై దృష్టి పెట్టి ప్రతి దేశం యొక్క ఆర్థిక, సామాజిక, రాజకీయ, నిర్మాణ మరియు సాంస్కృతిక అంశాల నేపథ్యంలో పేదరిక తగ్గింపుకు ఎటువంటి చర్యలు, ప్రాధామ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి అనేది ఆధారపడి ఉంటుంది. ఇది వివిధ దేశాలలో కాక వివిధ సముదాయాల పరంగా చేస్తే చాలా బాగుంటుంది. అంటే స్థానిక పరిస్థితుల ఆధారంగా ఈ మూడు రంగాలలో- అవకాశాలు, సాధికరత మరియు భద్రత - ఎటువంటి చర్యలు అవసరమో నిర్ణయించాలి. ఎందుకంటే ఇవన్నీ ఒకదానికొకటి సహకరించుకుంటూ పని చేస్తాయి.

అవకాశాలు కల్పించాలంటే లేక అధికం చేయాలంటే ఆర్థికాభివృద్ధి కావాలి. ఆర్థికాభివృద్ధి వేగిరంగా, నిలకడగా పేదలకు అనుకూలంగా జరగాలంటే ఏం చేయాలి? ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులకు అనువైన వాతావరణం అంటే రాజకీయ, సామాజిక సుస్థిరత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు అభివృద్ధి యొక్క ఫలితాలు అన్ని వర్గాలకు సమాన స్థాయిలో అందేలా చూడటం చాలా ముఖ్యం.

మార్కెట్ సంస్కరణల ద్వారా అధిక అభివృద్ధిని సాధించవచ్చు. అయితే అనుభవంలో చూస్తే ఏ దేశాలలో నిర్మాణ, వ్యవస్థాపరమైన పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో ఆ దేశాలు పటిష్టమైన ఆర్థిక విధానాలు మరియు మార్కెట్ సంస్కరణలు లబ్ధి పొందాయని చెప్పవచ్చు. అయితే ఈ పరిస్థితి చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో కనబడదు. సాధారణంగా మార్కెట్లు పేదలకు అనుకూలంగా ఉండవు. అందుకే పేదలకు తగిన రక్షణ కవచాలను ఏర్పాటు చేయుటం ఎంతైనా అవసరం. పేదలకు అనుకూలమైన మార్కెట్ సంస్కరణల పై దృష్టి సారించాలి. సూక్ష్మస్థాయి వ్యాపారాలు, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల విషయంలో నిబంధనలు అనువుగా ఉండుట, చిన్న ఉత్పత్తిదారులకు తోడ్పాటునందించుట, మరియు బీమా సౌకర్యం కల్పించుట తదితర అంశాల పై విధి విధానాలు రూపొందించాలి.

పేదల అవకాశాలు పెరగాలంటే వారి ఆస్తుల పై దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్య అభివృద్ధి ద్వారా వారి సామర్థ్యాన్ని పెంచవచ్చు. భూమి, మౌళిక సదుపాయాలు, ఆర్థిక వనరులు పేదలకు అందుబాటులో ఉండేలా చూడాలి. పేద ప్రజలకు ఆస్తులు కల్పించే విషయంలో ప్రభుత్వం చురుకైన పాత్రను నిర్వహించాలి. సమాజంలోని అసమానతలు తొలగాలంటే అర్థవంతమైన భూ సంస్కరణలు చేపట్టాలి.

రాజకీయ ప్రక్రియలో మరియు స్థానిక నిర్ణయాధికారంలో పేదలకు పూర్తి స్థాయి భాగస్వామ్యం కల్పించాలి. ఇందుకు గల రాజకీయ, సామాజిక మరియు చట్టపరమైన అవరోధాలను తొలగించి పేదప్రజల ఆస్తులు పెంచుట ద్వారా వారు మార్కెట్ వ్యవస్థను సక్రమంగా వినియోగించుకునేలా చూడాల్సిన అవశ్యకత ఉంది.

ప్రభుత్వ మరియు సామాజిక వ్యవస్థలు పేదలకు అనుకూలంగా ఉంటేనే వారి ఆర్థిక అవకాశాలు మెరుగవుతాయి. ప్రజాస్వామ్య సంస్థల ద్వారా పేద ప్రజలను సమీకరించి వ్యవస్థీకృతం చేస్తే వారు ప్రభుత్వ సంస్థలు తమకు అనుకూలంగా ఉండేలాగ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ వ్యవస్థలలో పటిష్టమైన పాలన, జవాబుదారీతనం ఉండేలా చూడాలి. ప్రభుత్వాలు పేదల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు చేపట్టేలా ప్రజా సంస్థలు పని చేయాలి. ఇందుకు నియంత్రణ వ్యవస్థలు పటిష్టంగా తయారుచేసి, అవినీతిని తగ్గించుటకు చర్యలు తీసుకోవాలి. సమాజంలో పేరుకునిపోయిన అన్ని రకాల వివక్షతలను రూపుమాపవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా లింగ వ్యవస్థలోని వివక్షతలు తొలగిస్తే సుస్థిర అభివృద్ధి సాధించవచ్చని ఇటీవలి అనుభవాలు సూచిస్తున్నాయి.

పేదలకు భద్రత పెంచటమంటే అనారోగ్యం, ఆర్థిక సంక్షోభం మరియు ప్రకృతి వైపరీత్యాలలో వారిని ఆదుకోవటం. పేద ప్రజలను నష్టభయాలు తట్టుకునే విధంగా సమాయత్తం చేయటం ఇందులో ముఖ్యమైనది. అలాగే ప్రభుత్వాలు జాతీయ, ప్రాంతీయ స్థాయిలలో ఏర్పడే ఆర్థిక సంక్షోభాల వల్ల పేద ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి.

పేదలకు ఆస్తులు కల్పించటం ద్వారా వారి నిస్సహాయతను తొలగించవచ్చు. ఆరోగ్య బీమా, వృద్ధాప్య పింఛనులు, నిరుద్యోగ బీమా, పొదుపులు, అప్పుల వ్యవస్థ, ఆర్థిక సహాయం వంటి చర్యల ద్వారా వారి భద్రత పెరుగుతుంది. రక్షణ కవచాలు కల్పించుట ద్వారా వారు వినియోగ అవసరాలు తీర్చుకుంటూ ఆస్తులు సమీకరించుకునేలా చేయవచ్చు. దుర్భిక్ష పరిస్థితులలో పేదలను ఆదుకోవటం ద్వారా ప్రభుత్వాలు వారికి భద్రత కల్పించవచ్చు. అలాగే సమాచారం అందుబాటులో ఉంచుట మరియు భాగస్వామ్యం పెంపుదల ద్వారా పేదల నిస్సహాయతను కొంతవరకు తగ్గించవచ్చు.

పేదల అవకాశాలను విస్తరించేందుకు తీసుకునే చర్యల వల్ల వారికి సాధికారత చేకూరుతుంది. ఆదాయం, ఆస్తులు పెరుగుట వల్ల పేద ప్రజలకు భద్రత ఏర్పడుతుంది. మార్కెట్ సంస్కరణలు పేదవారికి అనుకూలంగా మలచాలంటే వారి సాధికారత అందుకు తోడ్పడుతుంది. పేదల నిస్సహాయత తగ్గించుట ద్వారా వారి ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేయవచ్చు. ఈ చర్యలు ఒకదాని పై ఒకటి ఆధారపడి ఉంటాయి.

పేదరిక తగ్గింపుకు స్థానిక, జాతీయ స్థాయిలలో తీసుకునే చర్యలతో బాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా కొన్ని చర్యలు తీసుకోవాలి. ప్రపంచ ఆర్థికాభివృద్ధి, అంతర్జాతీయ మార్కెట్ల అందుబాటు, ఆరోగ్యం, వ్యవసాయం మరియు ప్రసార వ్యవస్థలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వంటి చర్యలన్నీ పేదరిక తగ్గింపుకు దోహదం చేస్తాయి. పారిశ్రామిక దేశాలలో అవలంబిస్తున్న రక్షణాత్మక ధోరణులు తగ్గించి అంతర్జాతీయ ఆర్థిక ఒడిదుడుకులు నివారించాలంటే అంతర్జాతీయ సహకారం ఎంతైనా అవసరం. అంతర్జాతీయ స్థాయిలో పేదరిక తగ్గింపుకు తీసుకోవలసిన చర్యల ప్రాముఖ్యత దృష్ట్యా అంతర్జాతీయ సంస్థలలో పేద దేశాలకు, పేద ప్రజలకు తగినంత ప్రాతినిధ్యం కల్పించాలి. పేదరికంలో మగ్గుతున్న దేశాలకు ఆర్థిక సహాయం అందేలా చూడాలి.

ఋణగ్రస్థత సమస్యను ఎదుర్కొంటున్న దేశాలకు ఆర్థిక సహాయం చేయుట అభివృద్ధి సహకారంలో ఒక ముఖ్యమైన అంశం. ఈ దేశాల ఋణగ్రస్థతను తగ్గించుట కూడా పేదరిక తగ్గింపుకు దోహదం చేస్తుంది.

## 7.6 సారాంశము :-

ఈ అధ్యాయంలో పేదరికం యొక్క నిర్వచనంతో పాటు పేదరికం యొక్క రూపురేఖలు, అందులో ఇమిడి ఉన్న వివిధ అంశాలు, పేదరిక తగ్గింపుకు తీసుకోవల్సిన చర్యలు వివరించబడినాయి. పేదరికం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించబడి ఉన్నదని, పేదరికాన్ని తగ్గించాలంటే వివిధ రంగాలలో వివిధ స్థాయిలలో చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని స్పష్టమవుతుంది. పేదరిక తగ్గింపుకు మూడు రంగాలలో చర్యలు అవసరం. ఇవి అవకాశాలు, సాధికారిత మరియు భద్రత. ఈ మూడు రంగాలలో తీసుకునే చర్యలు ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. వీటితోబాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా పేద దేశాలకు, పేద ప్రజలకు అనుగుణంగా చర్యలు తీసుకొని పేదరికాన్ని తగ్గించవలసిన ఆవశ్యకత స్పష్టమవుతుంది.

## 7.7 నమూనా ప్రశ్నలు :-

1. పేదరికం - వివిధ భావనలు వివరించుము?
2. గ్రామీణ పేదరికం యొక్క రూపురేఖలు విశ్లేషించుము?
3. గ్రామీణ పేదరికంలో యిమిడి ఉన్న అంశాలు పరిశీలించుము?
4. గ్రామీణ పేదరికానికి గల కారణాలు విశ్లేషించి, పేదరిక నివారణ లేక తగ్గింపుకు తీసుకోవలసిన చర్యలు సూచించుము?

5. పేదరిక ఉపశమనానికి పేదరిక తగ్గింపుకు గల తేడాను విశదీకరించుము?

6. పేదరిక తగ్గింపుకు వివిధ స్థాయిలలో వివిధ రంగాలలో తీసుకోవలసిన చర్యలు తెల్పుము?

## 7.8 చదువదగిన గ్రంథాలు :-


1. Chambers, Robert (1995) — Poverty and Livelihoods, Whose Reality Country? Beighton, Institute of Development Studies.

2. Dandekar V.M. and Rath, Nilakanta (1971) — Poverty in India, Indian School of Political Economy, Bombay.

3. Datt, G — Poverty in India and Indian states : An update, washington, International Food Policy Research Institute.

4. Kabeer, Naila (1996) — Agency, Well-being and Inequality : Reflections on the Gender Dimentions of poverty, IDS Bulletin, 27(1).

5. Paderson, Lars - Engberg (1998) — "Studying Poverty - Concepts and Approaches" in Neil Webster (Ed). In search of Alternatives : Poverty, the poor and local organisations, CDR working paper, 98 10, CDR, Copenhagen Denmark.

6. World Bank (2001) — World Development Report 2000/2001 : Attacking Poverty, Washington D.C. : World Bank.


డా॥ జి. శ్రీధర్

పాఠం - 8

# భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగము

## లక్ష్యం

ఈ పాఠము చదివిన తరువాత ఈ క్రింది అంశాలు తెలుసుకుంటారు.

★ నిరుద్యోగిత, గ్రామీణ నిరుద్యోగిత మరియు రకరకాల ఇతర నిరుద్యోగ భావనలు

★ నిరుద్యోగ మరియు గ్రామీణ నిరుద్యోగ సమస్య ప్రాధాన్యత, లక్షణములు, రకములు

★ స్వాతంత్ర్యానంతరము భారతదేశములో దాని పోకడలు

★ గ్రామీణ నిరుద్యోగం కారణాలు - ఫలితాలు

★ గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వము చేపట్టిన రకరకాల వ్యూహాలు, ప్రథకాలు.

## విషయసూచిక :


8.1. ఉపోద్ఘాతము

8.2. నిరుద్యోగంలో రకాలు

8.2.1. వ్యవస్థాపరమైన నిరుద్యోగిత

8.2.2. ప్రచ్ఛన్న నిరుద్యోగిత

8.2.3. అల్ప ఉద్యోగిత

8.2.4. ప్రత్యక్ష నిరుద్యోగిత

8.2.5. రుతు సంబంధ నిరుద్యోగిత

8.2.6. చక్రీయ నిరుద్యోగిత

8.2.7. సంఘృష్ట నిరుద్యోగిత

8.3. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగిత

8.4. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగిత అంచనాలు

8.5. NSS అంచనాలు

8.5.1. సాధారణ స్థితి నిరుద్యోగిత

8.5.2. వారం వారీ స్థితి నిరుద్యోగిత

8.5.3. రోజువారీ స్థితి నిరుద్యోగిత

8.6. ఆరు, ఏడు ప్రణాళికలలో నిరుద్యోగిత అంచనాలు

8.7. మారుతున్న గ్రామీణ నిరుద్యోగ పోకడలు

8.8. నిరుద్యోగిత రేట్లు - గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు

8.9. యువ నిరుద్యోగ స్థితి

8.10. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగితకు కారణాలు

8.11. శ్రామిక జనాభా పెరుగుదల

8.12. వ్యవసాయ రంగంపై అధికంగా ఆధారపడటం

8.13. విద్యా విధానం

8.14. మూలధన కొరత

8.15. శిక్షణా వసతుల కొరత

8.16. అభివృద్ధిలో అసమానతలు - ఆర్థిక కేంద్రీకరణ

8.17. అనుకూలంగా లేని సాంఘిక వ్యవస్థ

8.18. ప్రభుత్వ విధానాలు

8.19. నిరుద్యోగ నిర్మూలన చర్యలు

8.20. సారాంశం

8.21. కఠిన పదాలు

8.22. నమూనా ప్రశ్నలు

8.23. చదువదగిన గ్రంథాలు

## 8.1. ఉపోద్ఘాతము :

భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారము 100కి 73 మంది గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తూ యున్నారు. ఆ కారణం చేత నిరుద్యోగం అనగానే గ్రామీణ నిరుద్యోగముగానే చాలా మంది పరిగణిస్తూయుంటారు. వివిధ రకాల నిరుద్యోగ సమస్యలతో భారతీయ గ్రామాలు ఆర్థికముగా చాలా విధాలుగా దిగజారిపోతున్నాయని ఎన్నో సర్వేలు తెలియజేస్తున్నాయి. ఈ పరిస్థితులలో గ్రామీణ నిరుద్యోగ అధ్యయనము ప్రణాళికాబద్ధ గ్రామీణాభివృద్ధికి అత్యంతావశ్యకము. అయితే గ్రామీణ నిరుద్యోగిత గురించి తెలుసుకొనేముందు అసలు నిరుద్యోగం అంటే ఏమిటో తెలుసుకోవలసిన అవసరం ఉంది.

సాధారణంగా ఏ పని చేయని వారిని నిరుద్యోగులు అంటారు. అయితే ఏ పని చేయని వారిని రెండు విధాలుగా చెప్పవచ్చు (1) పని చేయగలిగే శక్తి ఉండి పని దొరకని వారు (2) పని చేసే శక్తి లేక పని చేయని వారు. సుమారు 15-60 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు మొదటి వర్గానికి ; పిల్లలు, వృద్ధులు రెండవ వర్గానికి చెందినవారుగా చెప్పవచ్చు. సమయాన్ని బట్టి విభజన మారవచ్చు. ముఖ్యముగా పని చేయగలిగే సామర్థ్యము, పని చేయాలనే కోరిక ఉన్న వ్యక్తులకు పని లభించని పరిస్థితిని నిరుద్యోగ స్థితిగా చెప్పవచ్చు. పని చేయాలనే కోరిక, సామర్థ్యము ఉన్నా పని దొరకని వారిని నిరుద్యోగులు అంటారు. అలాంటి వారు ఏ దేశంలో ఎక్కువగా ఉంటారో ఆ దేశంలో నిరుద్యోగము ఎక్కువగా ఉన్నదని చెప్పవచ్చు. ఈ నిరుద్యోగ సమస్య వివిధ దేశాల్లో వివిధ స్థాయిలలో కనబడుతూ ఉంటుంది. ముఖ్యముగా అభివృద్ధి చెందిన దేశాలలో పట్టణ లేదా పారిశ్రామిక నిరుద్యోగం రూపంలోను అదే వెనుకబడిన దేశాలలో గ్రామీణ మరియు వ్యవసాయక నిరుద్యోగ రూపంలోను ఈ నిరుద్యోగ సమస్య మనకు ఎక్కువగా కనబడుతూ ఉంటుంది.

## 8.2. నిరుద్యోగంలో రకాలు :

పైన చెప్పినట్లు అన్ని దేశాలలో నిరుద్యోగము ఉన్నప్పటికి దాని తీవ్రత, స్వభావాలు వివిధ రకాలుగా ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో సార్థక డిమాండ్ కొరత వల్ల నిరుద్యోగము ఏర్పడుతుంది. అంటే ఆ దేశాలలో ఉత్పత్తి అయిన వస్తువులకు తగినంత డిమాండు లేకపోవటం వలన ఈ నిరుద్యోగ సమస్య ఏర్పడుతుంది. కాబట్టి ఆ దేశాలలో సార్థక డిమాండు పెంచటం వలన నిరుద్యోగ సమస్య తగ్గించవచ్చునని జె.యమ్ కీన్సు అభిప్రాయపడినాడు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో శ్రామికుల సంఖ్య పెరుగుదల రేటు కంటే మూలధన సంచయన రేటు, ఆర్థికాభివృద్ధి రేటు తక్కువగా ఉండటం వలన అందరికీ ఉద్యోగాలు లభించక నిరుద్యోగము ఏర్పడుతుంది. కాబట్టి గ్రామీణ నిరుద్యోగాన్ని గురించి తెలుసుకొనే ముందు వివిధ రకాల నిరుద్యోగ స్థితుల గురించి తెలుసుకోవడం అవసరం. అవి :

**8.2.1. వ్యవస్థాపరమైన నిరుద్యోగిత (Structural Unemployment) :** ఏ ఆర్థిక వ్యవస్థలోనైన దశాబ్దాల తరబడి శ్రామికుల సంఖ్య కంటే ఉద్యోగావకాశాల పెరుగుదల రేటు తక్కువగా ఉంటే ఏర్పడే నిరుద్యోగితను 'వ్యవస్థాపరమైన నిరుద్యోగిత' అంటారు. దీనిలో శ్రామికుల సప్లై కంటే వారి డిమాండు తక్కువగా ఉంటుందన్న మాట. ఆర్థికాభివృద్ధి మందకొండిగా ఉండటమే దీనికి కారణం. ఇలాంటి నిరుద్యోగిత ముఖ్యముగా వెనుకబడిన, అభివృద్ధి చెందుతున్న భారతదేశం లాంటి దేశాలలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. మూలధన మరియు స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రేట్లు జనాభా పెరుగుదల రేటు కంటే తక్కువగా ఉండటం వలన ఈ నిరుద్యోగిత సంభవిస్తూ ఉంటుంది.

**8.2.2. ప్రచ్ఛన్న నిరుద్యోగిత (Disguised Unemployment) :** ఏదైనా ఒక రంగములోగాని, వృత్తిపరమైన కార్యక్రమములోగాని అవసరమైన శ్రామికుల కంటే ఎక్కువ మంది పనిచేస్తుంటే ఆ రంగములో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉన్నదని అర్థము. ఈ అదనపు శ్రామికులను పని నుంచి తొలగించినా మొత్తం ఉత్పత్తి తగ్గదు. ఎందుకంటే వారి ఉపాంత ఉత్పత్తి శూన్యం లేదా రుణాత్మకం అయ్యుంటుంది. ఉపాంత ఉత్పత్తి శూన్యం లేదా రుణాత్మకంగా ఉన్న శ్రామికులను ప్రచ్ఛన్న నిరుద్యోగులని అంటారు. కొంతమంది అర్థశాస్త్రవేత్తలు వేతనరేటు కంటే తక్కువ ఉపాంత ఉత్పత్తి కలిగిన శ్రామికులందరిని ప్రచ్ఛన్న నిరుద్యోగులుగా పరిగణించారు. ఈ విధమైన నిరుద్యోగితలో శ్రామికులు ప్రత్యక్షముగా నిరుద్యోగులుగా ఉన్నట్లు అగుపించరు. భారతదేశంలో అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ వ్యవసాయ మరియు తత్సంబంధ రంగాలలోనే పనిచేస్తూ బ్రతుకుతుండటం వలన ఈ రంగాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఎక్కువగా కనబడుతూ ఉంటుంది.

**8.2.3. అల్ప ఉద్యోగిత (Under Employment) :** కొన్ని రంగాలలో నిరుద్యోగ తీవ్రతను బట్టి కొంత మంది తక్కువ స్థాయి పనులలో పాల్గొంటారు. ఇలా ఎక్కువ ఉత్పాదక సామర్థ్యము గల వ్యక్తులు తక్కువ ఉత్పాదకం గల పనులలో పాల్గొనటం వలన తగినంత ఉత్పత్తి సాధించలేకపోతారు. ఇలాంటి స్థితినే అల్ప ఉద్యోగిత అంటారు. ఇంజనీరింగ్ చదివిన వ్యక్తి ఫిట్టర్‌గానో, పర్యవేక్షకుడుగానో, గుమస్తాగానో పనిచేస్తే దానిని అల్ప ఉద్యోగిత అంటారు.

**8.2.4. ప్రత్యక్ష నిరుద్యోగిత (Open Unemployment) :** పనిచేసే సామర్థ్యముండి, కోరిక ఉండి ఏ పని లేక ఖాళీగా ఉన్న వారిని ప్రత్యక్ష లేదా సంపూర్ణ నిరుద్యోగులు అంటారు. ఈ రకమైన నిరుద్యోగిత పట్టణాలలో ముఖ్యముగా గ్రామాల నుండి వలసల కారణంగా ఎక్కువగా కనబడుతుంది.

**8.2.5. ఋతు సంబంధ నిరుద్యోగిత (Seasonal Unemployment) :** ప్రకృతి సిద్ధమైన ఋతు మార్పుల కారణం చేత సంవత్సరంలో కొంత కాలం ముఖ్యముగా వర్షాకాలములో మాత్రమే పని ఉండి మిగతా కాలంలో ఉపాధి లేని స్థితిని ఋతు సంబంధ నిరుద్యోగము అంటారు. ఈ విధమైన నిరుద్యోగిత వ్యవసాయ రంగంలోను, దాని అనుబంధ పరిశ్రమలలోను ఎక్కువగా కనబడుతూ ఉంటుంది.

**8.2.6. చక్రీయ నిరుద్యోగిత (Cyclicle Unemployment) :** అభివృద్ధి చెందుతున్న దేశాలలో సార్థక డిమాండుకు ఉద్యోగితకు మధ్య ప్రత్యక్షమైన సంబంధముంటుంది. కొన్ని సమయాలలో వస్తువులకు, సేవలకు ఉండే సార్థక డిమాండ్ తగ్గడంతో ఉద్యోగిత స్థాయి పడిపోతుంది. చాలా మంది నిరుద్యోగులైపోతారు. ఈ విధమైన నిరుద్యోగితను సార్థకమైన డిమాండు పెంచడం వలన నివారించవచ్చునని కీన్సు చెప్పినాడు. ఇటువంటి నిరుద్యోగితను చక్రియ నిరుద్యోగిత అంటారు.

**8.2.7. సంఘ్రుష్ట నిరుద్యోగిత (Frictional Unemployment) :** వ్యవస్థలో మార్పు సంభవిస్తున్నప్పుడు శ్రామికులు ఒక పరిశ్రమనుండి మరో పరిశ్రమకు మారుతూ ఉండే కాలములో వారు కొంత కాలం నిరుద్యోగులు అవుతారు. ఈ విధమైన నిరుద్యోగాన్ని సంఘ్రుష్ట నిరుద్యోగిత అంటారు. ఇది తాత్కాలికమైనది.

## 8.3. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగిత :

భారతదేశంలో నిరుద్యోగిత ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలోనే కనబడుచున్నది. ఇది ముఖ్యముగా ఋతు సంబంధమైన మరియు ప్రచ్ఛన్న నిరుద్యోగిత రూపాలలో గ్రామీణ ప్రాంతాలలో కనబడుతూ ఉంటుంది. వ్యవసాయ రంగములో ముఖ్యముగా పంట విత్తేకాలములోను, కోసేకాలములోను మాత్రమే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మిగిలిన కాలములో వ్యవసాయ రంగములో ఉపాధి అవకాశాలు బాగా తగ్గిపోతాయి. ఆ విధంగా రుతు సంబంధ నిరుద్యోగిత ఏర్పడుతుంది. అదే విధముగా వ్యవసాయ రంగములో అవసరానికి మించిన అంటే శూన్య ఉపాంత ఉత్పత్తి లేదా అతి తక్కువ ఉపాంత ఉత్పత్తి కలిగిన శ్రామికులు అధికముగా ఉంటారు. వీరు పని చేస్తున్నట్లు కనిపిస్తారు, కాని నిజానికి ఉపాధిలేని వారే. వీరినే 'ప్రచ్ఛన్న నిరుద్యోగులు' అంటారు. శ్రీమతి శకుంతల మెహ్రాగారి అంచనాల ప్రకారము మన దేశంలో 17.1 శాతం వ్యవసాయ కార్మికులు ప్రచ్ఛన్న నిరుద్యోగితకు గురౌతున్నారు. 1956లో కృష్ణమాచారి సంఘం నివేదిక ప్రకారం వ్యవసాయ తదితర గ్రామీణ వృత్తులపై ఆధారపడే వారిలో 80 శాతం మంది సంవత్సరంలో 8 నెలలు నిరుద్యోగులుగాను, అల్ప ఉద్యోగులు గాను, మిగిలిన వారు సంవత్సరములో నాలుగు నెలలు ఉపాధిలేకుండా ఉంటున్నారు. నేషనల్‌శాంపిల్ సర్వే (NSS) వారి 43వ రౌండు ప్రకారము 1987-88 అంచనాలు బట్టి గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగిత స్థాయి 10.29 మిలియన్లు ఉన్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు పారిశ్రామికీకరణ ఆశించిన మేరకు జరగకపోవటం వలన, పనిలేక గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పట్టణాలకు తరలిరావటం వలన భారతదేశంలో పట్టణాలలో కూడా నిరుద్యోగిత అధికముగా ఉన్నట్లు తెలుస్తుంది.

## 8.4. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగిత అంచనాలు :

నిరుద్యోగితను అంచనా వేయడంలో భావ సంబంధమైన మరియు గణాంక సంబంధమైన ఎన్నో సమస్యలుండుట చేత ఎన్నో నిరుద్యోగిత అంచనాలు లభ్యమైనప్పటికి వాటి మధ్య భేదము అధికముగానే కనిపిస్తుంది. అయితే, భారతదేశంలో గ్రామాలలోగాని, పట్టణాలలోగాని చాలా మంది శ్రామికులు నిరుద్యోగులుగా ఉన్నారన్నది అందరికి తెలిసిన సత్యము.

నిరుద్యోగితపై భగవతిగారి ఆధ్వర్యములో నియమింపబడిన కమిటీ (1973) ప్రకారము 1971 నాటికి భారతదేశంలో సుమారుగా 18.7 మిలియన్ల శ్రామికులు నిరుద్యోగులుగా ఉన్నారు. మొత్తం శ్రామికులలో వారి శాతము 10.4గా ఉన్నది. వీరిలో 9 మిలియన్ల శ్రామికులు పూర్తిగా నిరుద్యోగులుగాను, 9.7 మిలియన్లు శ్రామికులు వారానికి 14 గంటలలోపు పని చేస్తున్న వారుగాను ఉన్నారు. ఈ మొత్తం 18.7 మిలియన్లు నిరుద్యోగులలో 16.1 మిలియన్లు అంటే 84 శాతం శ్రామికులు గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నారు. 2.6 మిలియన్లు (14 శాతం) శ్రామికులు మాత్రమే పట్టణాలలో ఉన్నారు. అయితే గ్రామీణ శ్రామికులలో నిరుద్యోగిత శాతం (10.9%) పట్టణ ప్రాంతాలలో శ్రామికులలోని నిరుద్యోగిత శాతం (8.1 %) కంటే ఎక్కువగా ఉన్నది.

NSS వారి 19వ రౌండు దత్తాంశం ఆధారంగా వారానికి 14 గంటలు మాత్రమే పనిచేసే 9.7 మిలియన్లు నిరుద్యోగ శ్రామికులలో 8.5 మిలియన్లు గ్రామీణ ప్రాంత శ్రామికులని 1.2 మిలియన్లు పట్టణ శ్రామికులని భగవతి కమిటి అంచనా వేసింది. వీరిని కమిటి పూర్తి

నిరుద్యోగులుగా గుర్తించింది. వీరికి అదనముగా 23.50 మిలియన్ల మంది గ్రామీణ శ్రామికులు (15.9%) వారానికి 28 గంటల కంటే తక్కువ పని కలిగి యున్నారు. వీరిని అల్ప ఉద్యోగులుగాను గుర్తించారు. అదే విధముగా వారానికి 15 నుండి 28 గంటలు పని కలిగి యున్న 3.4 మిలియన్ల (10.5%) పట్టణ అల్ప ఉద్యోగులు ఉన్నట్లు అంచనా వేసారు. మొత్తం మీద 1971 నాటికి 26.9 మిలియన్ల (14.9) శాతము మంది అల్ప ఉద్యోగులు దేశంలో ఉన్నట్లు అంచనా వేసారు.

## 8.5. నేషనల్ శాంపిల్ సర్వే అంచనాలు (1972-78) :

నిరుద్యోగితను పరిశీలించడానికి నియమించిన నిపుణుల కమిటీ సలహా మేరకు నేషనల్ శాంపిల్ సర్వే (NSS) ఆర్గనైజేషన్ వారు మనదేశ పరిస్థితులకు అనుగుణంగా నిరుద్యోగితను 3 విధాలుగా విభజించి అంచనాలు వేసారు. అవి (1) సాధారణ స్థితి నిరుద్యోగిత (2) వారం వారీ స్థితి నిరుద్యోగిత (3) రోజు వారీ స్థితి నిరుద్యోగిత. ఈ విధానాన్ని ప్రణాళికా సంఘము వారు కూడా ఉపయోగించడం జరుగుచున్నది.

**8.5.1. సాధారణ స్థితి (Usual Status) నిరుద్యోగిత :** సర్వే సంవత్సరానికి సంబంధించిన మొత్తం కాలంలో నిరుద్యోగులుగా ఉన్న వారిని ఈ విధమైన నిరుద్యోగులుగా పరిగణిస్తారు. సంవత్సరంలో ఏ కొద్ది రోజులు పని ఉన్నా ఈ రకమైన నిరుద్యోగిత క్రిందకు రాదు. NSS అంచనాల ప్రకారం 1977-78లో ఈ విధమైన నిరుద్యోగిత శాతం 7.59గా ఉంది.

**8.5.2. వారం వారీ స్థితి నిరుద్యోగిత :** నిరుద్యోగం గురించి సర్వే జరిపే రోజుకు ముందున్న ఐదు రోజులలో ఏ ఒక్క రోజు పని దొరకని వారిని వారం వారీ నిరుద్యోగులుగా పరిగణిస్తారు. ఈ వారం రోజులలో ఏ ఒక్క రోజైన ఒక గంట పని దొరికిన, వారిని ఉద్యోగులు గానే పరిగణిస్తారు. ఈ విధమైన నిరుద్యోగిత 1972-73లో 10.1 మిలియన్ల అంటే 4.32% 1977-78 నాటికి 11.2 మిలియన్లు అంటే 4.97% ఉన్నారు.

8.5.3. రోజు వారీ స్థితి నిరుద్యోగిత **(Daily Status Un-employment) :** నిరుద్యోగులకు సంబంధించి పని చేసిన ఏడు రోజుల శ్రమ దినాలలో నిరుద్యోగులుగా ఉన్న శ్రమ దినాలు ఎన్ని ఉన్నాయో లెక్కించి మొత్తం శ్రమ దినాలలో నిరుద్యోగులుగా ఉన్న శ్రమ దినాలు ఎంత నిష్పత్తిలో ఉన్నాయో ఈ పద్ధతి ద్వారా తెలుసుకోవచ్చు. ఈ విధమైన నిరుద్యోగిత 1972-73లో 18.63 మిలియన్లు ఉండగా 1977-78లో 19.17 మిలియన్లుగా ఉన్నది. ఈ నిరుద్యోగిత శాతం 8.35 నుంచి 8.18గా ఉన్నది.

## 8.6. ఆరు, ఏడు ప్రణాళికలలో నిరుద్యోగిత అంచనాలు :

నేషనల్ శాంపిల్ సర్వే వారి అంచనాల ఆధారంగా 6వ ప్రణాళిక ప్రారంభమయ్యేనాటికి సాధారణ స్థితి నిరుద్యోగులు 12 మిలియన్లు (4.48%) ఉన్నారు. ప్రతి సంవత్సరము శ్రామికుల సంఖ్య 2.5% చొప్పున పెరుగుతుంది. కాబట్టి శ్రామికుల సంఖ్యలో పెరుగుదల 34.3 మిలియన్లు ఉంటారని, ఏటా 4.17% చొప్పున పని కల్పన జరుగుతుందని అంచనా వేయగా 1985 నాటికి మరలా 12 మిలియన్లు ఉంటారని అంచనా వేసారు. కాని 1985 నాటికి 9.2 మిలియన్ల నిరుద్యోగులే ఉన్నారు. వారం వారీ స్థితి నిరుద్యోగులు 12.18 మిలియన్లు (4.54%) రోజు వారీ స్థితి నిరుద్యోగులు 20.74 మిలియన్లు అంటే 7.74% ఉన్నారని 6వ ప్రణాళిక అంచనాలు తెలియజేస్తున్నాయి (1980 నాటికి)

నేషనల్ శాంపిల్ సర్వే 38 వ రౌండు ప్రకారము ఏడవ ప్రణాళిక ప్రారంభంలో సాధారణ స్థితి నిరుద్యోగులలో 8.77 మిలియన్లు 15 సంవత్సరాలు పైబడినవారు, 8.67 మిలియన్లు 15-59 సంవత్సరాల మధ్యవారు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రణాళిక కాలములో శ్రామికుల సంఖ్య పెరుగుదల 39.3 మిలియన్లు ఉంటుందని అంచనా వేసారు. ఏడో ప్రణాళిక అంతానికి 8.2 మిలియన్ల నిరుద్యోగులుంటారని అంచనా వేసారు. ప్రణాళిక సంఘము వారు NSS 43వ రౌండు ఆధారంగా నిరుద్యోగితను అంచనా వేయగా 1987-88 నాటికి సాధారణ

స్థితి నిరుద్యోగిత 12.43 మిలియన్లు, వారం వారి నిరుద్యోగిత 15.30 మిలియన్లు రోజువారి స్థితి నిరుద్యోగులు 18.95 మిలియన్లు ఉన్నట్లు తెలిసింది. 1990 సంవత్సరం నాటికి సాధారణ స్థాయి నిరుద్యోగిత 13.09 మిలియన్లుగాను, వారంవారి నిరుద్యోగిత 15.88 గాను, రోజు వారి నిరుద్యోగిత 19.90 గాను అంచనా వేయడం అయినది.

## 8.7. మారుతున్న గ్రామీణ నిరుద్యోగిత పోకడలు :

ప్రణాళికా సంఘం వారు 2001 మరియు, ఉపాధి అవకాశాలపై టాస్క్‌ఫోర్సు వారి నివేదిక నుండి రాబట్టిన దత్తాంశం నుండి ముఖ్యముగా ఆర్థిక సరళీకరణ (1991 తరువాత) కాలానికి సంబంధించి కొన్ని ఆందోళన కలిగించే నిరుద్యోగిత శాతాల ఫలితాలు వెలువడ్డాయి. ఆర్థిక సరళీకరణ భారతదేశంలో 1991లో ప్రవేశపెట్టినప్పటికి నిజమైన సరళీకరణ విధానము 1993-94 లోనే ప్రారంభమైనది. అందుచేత సమాచార సౌలభ్యాన్ని బట్టి 1993-2000 మధ్య గల ఆరు సంవత్సరాల కాలాన్ని సరళీకరణ కాలంగా పరిగణించడమైనది.

పట్టిక - 1

నిరుద్యోగ శాతాలు - ప్రత్యామ్నాయ గణాంకాలు

| | సాధారణ స్థితి నిరుద్యోగిత UPS | సాధారణ స్థితి మరియు అనుబంధ స్థితి నిరుద్యోగిత UPSS | వారం వారీ స్థితి నిరుద్యోగిత CWS | రోజు వారీ స్థితి నిరుద్యోగిత CDS |
|---|---|---|---|---|
| **Rural :** | | | | |
| 1977-78 | 3.26 | 1.54 | 3.74 | 7.70 |
| 1983 | 1.91 | 1.13 | 3.88 | 7.94 |
| 1987-88 | 3.07 | 1.98 | 4.19 | 5.25 |
| 1993-94 | 1.80 | 1.20 | 3.00 | 5.63 |
| 1999-2000 | 1.96 | 1.43 | 3.91 | 7.21 |
| **Urban :** | | | | |
| 1977-78 | 8.77 | 7.01 | 7.86 | 10.34 |
| 1983 | 6.04 | 5.02 | 6.81 | 9.52 |
| 1987-88 | 6.56 | 5.32 | 7.12 | 9.36 |
| 1993-94 | 5.21 | 4.52 | 5.82 | 7.43 |
| 1999-2000 | 5.23 | 4.63 | 5.89 | 7.65 |
| **All India** | | | | |
| 1977-78 | 4.23 | 2.47 | 4.88 | 8.18 |

| | | | | |
|---|---|---|---|---|
| 1983 | 2.77 | 1.90 | 4.51 | 8.28 |
| 1987-88 | 3.77 | 2.62 | 4.80 | 6.09 |
| 1993-94 | 2.56 | 1.90 | 3.63 | 6.03 |
| 1999-2000 | 2.81 | 2.23 | 4.41 | 7.32 |

**Source :** Planning Commission (2001), Report of task force on employment oppurtunities

పై పట్టికలో గ్రామీణ నిరుద్యోగితతోపాటు పట్టణ మరియు మొత్తం నిరుద్యోగిత కూడా 1977-78 నుండి 2000 సంవత్సరానికి చూపడమైనది. పై పట్టిక నుండి గ్రహించినదేమనగా 1977-78 నుండి 1993-94 సంవత్సరం వరకు నాలుగు తరగతుల నిరుద్యోగ స్థాయిలలో కూడా కొన్ని ఒడుదుడుకులు ఉన్నప్పటికి తగ్గుతూ వచ్చింది. ఈ పోకడ గ్రామీణ నిరుద్యోగితతో పాటు పట్టణ మరియు మొత్తం నిరుద్యోగితలోకూడా కనబడుతూ ఉన్నది. అయితే ఈ పోకడ తరువాత కాలం, 1993-94-2000 లో వ్యతిరేకముగా మారి, అన్ని తరగతుల నిరుద్యోగిత రేటు (శాతం) లోను పెరుగుదల కనబడుతూ వచ్చింది. ఇది గ్రామీణ పట్టణ ప్రాంతాల భేదం లేకుండా కనబడుతుంది.

ఉదాహరణకు గ్రామీణ నిరుద్యోగితే తీసుకున్నట్లయితే సాధారణ స్థాయి (UPS) నిరుద్యోగిత 1977-78 లో 3.26 శాతము నుండి 1993-94 కు 1.80 శాతానికి తగ్గి మరల 1999-2000 నాటికి 1.96 శాతానికి పెరుగుతూ వచ్చింది. అదే వారం వారీ స్థితి గ్రామీణ నిరుద్యోగిత 1977-78లో 3.74 శాతంగా ఉండి 1987.88 నాటికి 4.19 శాతానికి పెరుగుతూ తరువాత 1993-94 లో 3.00 శాతానికి తగ్గి మరల 1999-2000లో 3.91 శాతానికి పెరుగుతూ వచ్చింది.

రోజువారి స్థితి గ్రామీణ నిరుద్యోగిత కూడా 1977-78 నాటికి 7.70 శాతంగా నమోదైన 1993-94 నాటికి 5.63 శాతానికి తగ్గి తరువాత 1999-2000 నాటికి 7.21 శాతానికి పెరిగినట్లు కనబడుతున్నది.

ఇదే విధమైన పరిస్థితి పట్టణ మరియు మొత్తం నిరుద్యోగితలో కూడా చూడవచ్చు. అయినప్పటికి 1993-94 నుండి 1999-2000 మధ్య పట్టణ రోజు వారీ స్థితి నిరుద్యోగిత రేటు పెరుగుదల (7.63% నుండి 7.65%)తో పోల్చితే గ్రామీణ ప్రాంతం రోజు వారీ స్థితి నిరుద్యోగిత రేటు పెరుగుదల (5.63 శాతం నుండి 7.21 శాతం) చాలా అధికముగా కనబడుతుంది. ఇదే పరిస్థితి ఆ కాలంలో ఇతర తరగతుల నిరుద్యోగిత రేటులలో కనబడుతున్నది. ఈ పరిస్థితి మొదటి దశ, సరళీకరణ కాలంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, పట్టణ ఆర్థిక వ్యవస్థతో పోల్చితే ఏ విధముగా నిరాదరణకు గురి అయినదో తేటతెల్లమౌతుంది.

సాధారణ స్థితి (UPS) నిరుద్యోగిత రేట్లు మామూలు స్థాయిలోను, రోజువారీ స్థితి (CDS), నిరుద్యోగిత చాలా అధిక స్థాయిలోను ఉన్నట్లు పై పట్టికలోని దత్తాంశం ద్వారా తెలుస్తున్నది. అనగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన సమస్యరోజువారి స్థితి నిరుద్యోగిత లేదా అల్ప ఉద్యోగిత, గాని సాధారణ స్థితి లేదా సంపూర్ణ నిరుద్యోగిత కాదు.

## 8.8. నిరుద్యోగిత రేట్లు - గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు :

సాంప్రదాయ పరంగా చూసినట్లయితే నిరుద్యోగిత రేట్లు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే అధికముగా ఉన్నాయి. 1977-78లో రోజువారీ స్థితి నిరుద్యోగిత పట్టణ ప్రాంతాలలో 10.3 శాతంగా ఉంటే, గ్రామీణ ప్రాంతాలలో 7.7 శాతంగా మాత్రమే ఉంది. 1987-88 నాటికి గ్రామీణ రోజువారీస్థాయి (CDS) నిరుద్యోగిత గణనీయంగా 5.3 శాతంకి తగ్గగా అదే పట్టణ నిరుద్యోగిత 9.4 శాతంకు మాత్రమే తగ్గడం జరిగింది. 1993-94 తరువాత, సరళీకరణ కాలంలో గ్రామీణ నిరుద్యోగిత రేటు మరల 7.2 శాతంకు పెరగగా, పట్టణ నిరుద్యోగిత రేటు 7.7 శాతం వద్ద నిలబడింది. (1990-2000 నాటికి).

పట్టణ ప్రాంతాలలోని అధిక నిరుద్యోగితకు సంఘటిత రంగంలోని అధిక నిరుద్యోగిత, గ్రామాల నుండి వలసలు కారణాలుగా కనబడుచున్నవి. అదే గ్రామీణ ప్రాంతాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత అధిక స్థాయిలో కనబడుచున్నది. ప్రభుత్వం యొక్క పట్టణ అనుకూల విధానాల వలన పట్టణ నిరుద్యోగిత 1993-94 వరకు క్రమముగా తగ్గుతూ వచ్చింది. అయితే ప్రభుత్వ అశ్రద్ధ కారణంగా ముఖ్యముగా 1993-94 తరువాత ఆర్థిక సరళీకరణ కాలములో గ్రామీణ నిరుద్యోగిత క్రమముగా పెరిగిపోతూ ఉన్నది. దీనికి ఉద్యోగ మిశ్రమము స్వయం ఉపాధి స్థాయినుండి తాత్కాలిక రోజువారీ స్థితి ఉద్యోగితకు మారుతుండటం కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

## 8.9. యువ నిరుద్యోగిత స్థితి :

నిరుద్యోగిత విషయంలో 15 నుండి 29 సంవత్సరాల లోపు వారిని యువతగా పరిగణించడం జరుగుచున్నది. ఈ నిరుద్యోగ యువత శాతము 1999-2000 నాటికి గ్రామీణ ప్రాంతాలలో 11.0 శాతంగాను, పట్టణ ప్రాంతాలలో 15.5 శాతంగాను దేశం మొత్తంగా చూసినట్లయితే 12.1 శాతంగాను ఉన్నది. ఈ నిరుద్యోగ యువత శాతం 1993-94 నాటి కంటే అధికంగా ఉంది. 1993-94 నాటికి ఈ నిరుద్యోగ యువత శాతము గ్రామాలలో 8.6 శాతం, పట్టణాలలో 15.0 శాతంగాను ఉంది. ఇది సరళీకరణ విధానము నిరుద్యోగము సమస్యను తీర్చడంలో ఏ విధముగా విఫలమైనదో తెలియజేస్తుంది. ముఖ్యముగా గ్రామీణ యువతపై సరళీకరణ చాలా వ్యతిరేక ప్రభావాన్ని కనపర్చింది. గ్రామీణ నిరుద్యోగ యువత పరిస్థితులను ఇంకా దిగజార్చింది.

## 8.10. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగితకు కారణాలు :

భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగిత లేదా నిరుద్యోగ సమస్యకు చాలా కారణాలు కలవు. అవి క్లుప్తంగా.,

## 8.11. శ్రామిక జనాభా పెరుగుదల :

దేశంలో ముఖ్యముగా స్వాతంత్ర్యానంతరం జనాభా దానితో పాటు శ్రామికులు పెరుగుతున్న రేటులో పెరగటం దానికి అనుగుణంగా ఉద్యోగవకాశాలు పెరగకపోవడం వల్ల నిరుద్యోగం నానాటికి పెరుగుతున్నది. ఉదాహరణకు జనాభా పెరుగుదల 1970 లో 2.5 శాతం కాగా ఉద్యోగవకాశాలు 2.2 శాతం మాత్రమే. తరువాత జనాభా పెరుగుదల రేటు తగ్గుతున్నప్పటికి ఉద్యోగ అవకాశాల రేటు కూడా తగ్గిపోతున్నది.

## 8.12. వ్యవసాయ రంగం పై అధికంగా ఆధారపడటం :

భారతదేశం ముఖ్యముగా వ్యవసాయకదేశం అవటం చేత గ్రామీణులు అధికంగా ఈ రంగంపైనే ఆధారపడటం చేత, ఇతర వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందక కుటీర పరిశ్రమలు, చేతి వృత్తులు చెడిపోవడం చేత గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నది. శ్రామికుల పెరుగుదల రేటుకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు పెరగనందున తగిన సాంకేతిక పద్ధతులు ప్రవేశ పెట్టలేక పోవడం వలన ఈ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగితగాని అల్ప ఉద్యోగిత గాని ప్రబలిపోవుచున్నది.

## 8.13. విద్యా విధానం :

ఈనాటి మన విద్యావిధానం ఎంత మాత్రం గ్రామీణ లేదా వ్యవసాయ అవసరాలు తీర్చుకొనేందుకు అనుకూలముగా లేదు. గుమస్తా ఉద్యోగాలు చక్కబెట్టడానికి తప్ప, స్వయం ఉపాధి చేకూర్చేదిగాగాని, గ్రామీణ ఉద్యోగాలు చేయగలిగేదిగా గాని అవకాశాలు పెంచగలిగేదిగా గాని లేదు. ఈ సాంకేతిక విద్యా వ్యాప్తి మందకొడిగా జరుగుచున్నది. ఈ విధానాన్ని సమూలంగా మార్చవలసిన అవసరం ఉంది.

## 8.14. మూలధన కొరత :

గ్రామీణ ప్రాంతాలలో అత్యధికులు సాంప్రదాయ పరమైన, తక్కువ స్థాయి గల వృత్తులుగాని,పనులుగాని చేపడుతూ ఉండటం వలన వారి వార్షికాదాయాలు అల్పము. అదే విధంగా పొదుపు, మూలధన స్థాయి కూడా అత్యల్పం. దానికి తోడు ఈ కొద్ది పాటి మూలధనం ఉన్నతమైన అవకాశాల కారణం చేత పట్టణ ప్రాంతాలకు తరలిపోతున్నది. ప్రభుత్వపరంగా పెట్టే పెట్టుబడులు కూడా తక్కువే. కాబట్టి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త పరిశ్రమలను స్థాపించలేకపోవడం, ఉపాధి అవకాశాలు కల్పించలేకపోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగిత కూడా పెరుగుచున్నది.

## 8.15. శిక్షణా వసతుల కొరత :

ప్రస్తుతం మన దేశంలో గ్రామీణ శ్రామిక కుటుంబాలలోనే నిరక్షరాస్యులు, ఎటువంటి నైపుణ్యము లేనివారు అధికముగా ఉన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక శిక్షణ ఇవ్వడానికి అవకాశాలు తక్కువగా ఉన్నందున శ్రామికులలో గమనశీలత లోపిస్తుంది. అంతేగాక పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలు వస్తున్నప్పటికి వీరు నిరక్షరాశ్యులు, నైపుణ్యం లేనివారు కావడం చేత గ్రామీణులు నిరుద్యోగులుగానే మిగిలిపోవలసి వస్తుంది.

## 8.16. అభివృద్ధిలో అసమానతలు ఆర్థిక కేంద్రీకరణ :

దేశంలో సమతుల అభివృద్ధికి బదులుగా కొన్ని ప్రాంతాలు, కొంతమంది మనుషులు మాత్రమే ఆర్థికముగా పారిశ్రామికముగా అభివృద్ధి చెందడం, ఎక్కువ సంపద కొన్ని ప్రాంతాలు, లేదా కొంత మంది చేతిలోనే కేంద్రీకృతం అయిపోతున్నందున వారు ఆ సంపదను ఉపాధి కల్పించే ఉత్పాదకరంగాలలో సరిగా పెట్టుబడి పెట్టలేనందున శ్రామికులకు కావలసిన ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగ సమస్య తీవ్రమౌతున్నది.

## 8.17. అనుకూలంగా లేని సాంఘిక వ్యవస్థ :

భారతదేశంలో మూఢ నమ్మకాలు, కర్మ సిద్ధాంతంపై నమ్మకం అధికం. జనాభా నియంత్రణ సరిగా జరగటం లేదు. సాంఘిక కార్యకలాపాలపై అనవసర వ్యయం చేయడం వలన పొదుపు సామర్థ్యం క్షీణించి, మూలధన కొరత పెరగిపోవడం అభివృద్ధి కుంటుపడటం, నిరుద్యోగ సమస్య తీవ్రమవడం జరుగుతున్నది.

## 8.18. ప్రభుత్వ విధానాలు :

ప్రస్తుతం దేశంలో జనాకర్షక మరియు తాత్కాలిక భృతినిచ్చే పథకాలకే ఎక్కువ ప్రాధాన్యతనీయడం జరుగుతున్నది. ఈ పథకాలు ఎక్కువ భాగం గిట్టుబాటుకానివి (Non-Viable). దీనికి తోడు లంచగొండితనం ప్రభుత్వ యంత్రాంగంలోను రాజకీయ వర్గాలలోను ప్రబలిపోవడం చేత ప్రభుత్వ పథకాలలో అధిక భాగం ప్రజలకు చేరక, నిరర్థకమై అనుకున్న స్థాయిలో ఉద్యోగిత కల్పించబడక నిరుద్యోగ సమస్య తగ్గటం లేదు.

## 8.19. నిరుద్యోగ నిర్మూలన చర్యలు :

భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం అనేక రకాల కారణాల చేత ఆర్థిక, సామాజిక, విద్యా, వైద్య, ఉద్యోగ స్థితిగతులలో పట్టణాలు స్పష్టమైన, క్రమబద్ధమైన అభివృద్ధిని కనబర్చుచున్నప్పటికి గ్రామీణ ప్రాంతాలు మాత్రం కటిక దరిద్రంతో, ప్రచ్ఛన్న నిరుద్యోగితతో, అల్ప ఉద్యోగితతో సతమతమైపోతున్నాయి. గ్రామీణ ప్రజలు చాలీ చాలని ఆదాయాలతో బ్రతకలేక పట్టణాలకు వలసలు పోతున్న స్థితిని అనేక నివేదికలు తెలియజేస్తున్నాయి. అయితే గ్రామీణ నిరుద్యోగితను, పేదరికాన్ని రూపు మాపటానికి సంపూర్ణ గ్రామీణాభివృద్ధి సాధించటానికి,

పట్టణ గ్రామీణ ఆర్థిక వ్యత్యాసాలు నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచవర్ష ప్రణాళికలలో భాగంగా అనేక చర్యలను చేపట్టాయి.

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయకున్నను, ప్రభుత్వము గ్రామీణాభివృద్ధికి సమాజ అభివృద్ధి కార్యక్రమాలను మొదట్లో పంచవర్ష ప్రణాళిక కాలములోనే ప్రవేశపెట్టింది. అంతేగాక, 1952 సంవత్సరంలోనే స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రత్యేక పథకాలను అమలు చేసింది. స్త్రీలలో చైతన్యాన్ని కల్పించటానికి మహిళా మండళ్ళను పటిష్టం చేసింది. 1960వ సంవత్సరంలో వ్యవసాయరంగాభివృద్ధికి, ఉద్యోగవకాశాల కల్పనకు విస్తృత వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. అందుకు కావలసిన ఇతర వసతులను సమకూర్చటానికి ఉధృత పథకాన్ని అమలు చేసారు. ఉత్పత్తికి దోహదం చేసే శ్రమ సాంద్రత పద్ధతులను ఉపయోగించి గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఈ పథకం లక్ష్యము.

1965 వ సంవత్సరములో ఉత్పత్తి కారకాలను, పనిముట్లను ఎక్కువగా వాడి వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు నూతన విధానాన్ని ప్రారంభించేందుకు నూతన విధానాన్ని ప్రారంభించారు. నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలం నుంచి ప్రభుత్వము ప్రత్యేక ఉద్యోగ కల్పనా పథకాలను రూపొందించింది. 1969-70లో దేశంలో చిన్న రైతులకు తగిన పరపతి సౌకర్యాలు కల్పించి, నూతన పద్ధతులను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేయటానికి చిన్న రైతుల అభివృద్ధి సంస్థ (Small Farmers Development Agency - SFDA) ఏర్పాటు చేసారు. ఈ పథకంలో మొదటి సారిగా రూ. 65.5 కోట్లు ఖర్చు చేసి 46 ప్రాజెక్టులు ఏర్పాటు చేసారు.

తరువాత సన్నకారు రైతుల, వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ (Marginal Farmers and Agricultural Labourers Development Agency - MFALDA) ప్రారంభించారు. సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు సబ్సిడీ పథకం ద్వారా పాడి, మత్స్య, కోళ్ళ పరిశ్రమలు మొదలైన వాటి ఏర్పాటుకు సహాయం చేసారు. నాలుగో ప్రణాళిక కాలంలో ఈ పథకం క్రింద రూ. 1.58 కోట్లు ఖర్చు 87 ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆ తరువాత ఈ పథకం క్రింద మొత్తం 470 కోట్లు ఖర్చు చేసి సుమారు 9.0 లక్షల మందికి ఉపాధిని కల్పించారు.

1970-71లో క్షామ పీడిత ప్రాంతాలలోని రైతుల కోసం గ్రామీణ పనుల కార్యక్రమము (Rural Works Programme) ప్రారంభించారు. గ్రామ ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాలు కల్పించటమే ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశం. చిన్న తరహా నీటి పారుదల సౌకర్యాలు, భూసార పరిరక్షణ, సామాజిక అడవుల పెంపకం మొదలైన పనులు చేపట్టి ఉద్యోగవకాశాలను విస్తృత పరిచారు. 1973లో ఈ పథకం క్రింద పాడి పరిశ్రమాభివృద్ధి పచ్చిక బయళ్ళ పెంపకం, పంటల మార్పు పద్ధతిని ప్రోత్సహించారు.

1973వ సంవత్సరములో ఈ కార్యక్రమములో మార్పులు చేసి క్షామ పీడిత ప్రాంతాల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహాయంతో Credit 529 IN ప్రాజెక్టును నిర్వహించారు. మన దేశంలోని ఆరు జిల్లాలలో 102.7 మిలియన్ డాలర్లతో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా Command Area Development పనులను కూడా ప్రారంభించారు. క్షామ ప్రాంతాల అభివృద్ధి పథకం క్రింద పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి 52,000 కుటుంబాలకు ప్రయోజనం కల్పించారు. గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించి 30,000 కుటుంబాలకు ఉపాధి కల్పించారు. మొత్తం ఈ పథకం క్రింద 1,52,000 కుటుంబాలకు ఉపాధి సౌకర్యాలు కల్పించారు.

ఐదవ పంచవర్ష ప్రణాళిక ఆరంభంలో గ్రామీణాభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టారు. కనీస అవసరాల పథకం ప్రారంభించి అట్టడుగు 30 శాతం ప్రజల తలసరి వినియోగాన్ని పెంచటానికి ప్రయత్నాలు సాగించారు. అందులో భాగంగా, గ్రామాలలో నీటి సరఫరా, మురికి వాడల అభివృద్ధి,రోడ్ల నిర్మాణం, గృహ వసతి సౌకర్యాలను కల్పించారు. 1977లో ఆహార ధాన్యాల ఉత్పత్త పెరగటం వలన ఆహార ధాన్యాల సేకరణ అధికం చేసి పనికి ఆహారం పథకాన్ని అమలు చేసారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో అవస్థాపనా సౌకర్యాలు కల్పించే పనులు చేపట్టే స్త్రీ, పురుషులకు ఉద్యోగవకాశాలను కల్పించి, వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచారు.

1978-79లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, ఎడారి ప్రాంతాల అభివృద్ధికి ఒక పథకాన్ని ప్రారంభించి పశు సంవర్ధక కార్యక్రమాలను ప్రోత్సహించారు. తరువాత అదనపు ఉపాధి సౌకర్యాలు కల్పించాలనే ఆశయంతో పనికి ఆహార పథకం స్థానే జాతీయ గ్రామీణ ఉద్యోగిత

పథకాన్ని ప్రవేశపెట్టారు. అభివృద్ధి పనులు, ఉపాధి కల్పనా పనులు మేళవించి గ్రామాలలో బడుగు వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చారు. ఈ పథకం ద్వారా 1986-87లో 395.23 మిలియన్ల పని దినాలు 1988-89లో 394.96 మిలియన్ల పని దినాలు కల్పించారు. 1977-78లో గ్రామాలలోని కట్టకడపటి వ్యక్తి అభివృద్ధికై అంత్యోదయ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలన్ని ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, నిర్మూలించలేకపోయాయి. అందుచేత, గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆదాయాన్ని పెంచటానికి సంఘటిత గ్రామీణాభివృద్ధి పథకాన్ని (IRDP) 1980లో రూపొందించారు.

1978-79 లో చేపట్టిన పశు సంవర్ధక పరిశ్రమల కార్యక్రమములో భాగంగా 1985లో 30.61 లక్షల మంది లబ్ధిదార్లు, తరువాత సంవత్సరంలో 37.47 లక్షల మంది, 1991-82లో 25.17 లక్షల మంది పేద లబ్ధిదార్లు లాభం పొందారు. 1983లో గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని ప్రతి కుటుంబములో ఒక వ్యక్తికి 100 రోజులు పని కల్పించటానికి భూమిలేని గ్రామీణ ప్రజల ఉపాధి భద్రతా పథకం ప్రారంభించారు (RLEGP). ఈ పథకం ద్వారా 6వ ప్రణాళికలో 260.18 మిలియన్ల పని దినాలు కల్పించారు. తక్కువ ఆదాయ వర్గాలలోని నిరుద్యోగులైన గ్రామీణ యువకులకు స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వటానికి 1978లో గ్రామీణ యువకుల స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాలు (TRY SEM) పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమమం ద్వారా 6వ ప్రణాళిక కాలంలో 9.87 లక్షల మందికి, 1992 సెప్టెంబరు నాటికి 64,600 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

RLEGP, NREP పథకాలను విలీనం చేసి 1989 ఏప్రిల్ 1 నుంచి జవహర్ రోజ్‌గార్ యోజన పథకం పేరుతో కొత్త పథకం ప్రారంభించటం జరిగింది. ఈ పథకం క్రింద దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న 4 కోట్ల 40 లక్షల మందికి, ఒక్కొక్క కుటుంబంలో 50 నుంచి 100 రోజులు ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా 1991-92 నాటికి 2,640.96 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 80.81 కోట్ల పనిదినములు కల్పించడం జరిగింది. ఇప్పటి వరకు 1,655 కోట్ల రూపాయలు నూతన ఉపాధి వనరుల కోసం కేటాయించారు. పట్టణ నిరుద్యోగిత నిర్మూలనకు కూడా 1989లో నెహ్రూరోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

8వ ప్రణాళికలో 10 లక్షల మంది విద్యావంతులైన నిరుద్యోగులకు లఘు పరిశ్రమలు, వ్యాపార కార్యక్రమాల వంటి స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పించటానికి 1993లో ప్రభుత్వం ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మెట్రిక్ లేదా 10వ తరగతి, ITI పాసయి, 18-35 సంవత్సరాల మధ్య వయసు గల వారికి ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చే రుణంలో 15% మేరకు సబ్సిడీ ఇస్తారు. లబ్ధిదారులు 5% మార్జిన్ మనీ భరించవలసి ఉంటుంది. లబ్ధిదార్లకు రూ. 2000 ఖర్చుకాగల శిక్షణ కూడా ఇస్తారు. ఈ పథకం అమలుకు 8వ ప్రణాళికలో సబ్సిడీ క్రింద రూ. 3325 కోట్లు ఖర్చుచేస్తారు. ఈ పథకంలో లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఇస్తారు. రాష్ట్రాల ద్వారా అమలు చేస్తారు. జిల్లా పరిశ్రమల కేంద్రాల నుండి లబ్ధిదార్లను ఎంపిక చేస్తారు.

1980లో దేశంలోని అన్ని బ్లాకులలో ఒకేసారి ప్రారంభింపబడిన సంఘటిత గ్రామీణాభివృద్ధి పథకము 1999 ఏప్రిల్ 1 వరకు ప్రధానమైన బహులార్థక స్వయం ఉపాధి పథకంగానే కొనసాగుతూ వచ్చింది. 1999 ఏప్రిల్‌లో స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజనగా రూపాంతరం చెందింది. గ్రామీణ పేదలకు స్వయం ఉపాధి కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రారంభం నుండి 1998-99 వరకు 53.50 మిలియన్ల కుటుంబాలు దీని వలన లబ్ధి పొందాయి. రూ. 13,700 కోట్లు ఖర్చుపెట్టారు. 9వ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో సుమారు 3.37 మిలియన్ల కుటుంబాలు లబ్ధి పొందగా అందులో 46 శాతం దళితులు, గిరిజనులే మరియు 3.5 శాతం మహిళలు కూడా ఉన్నారు. రూ. 6431 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ. 2666 కోట్లు సబ్సిడీ క్రింద ఇవ్వటం జరిగింది.

చిన్న సన్నకారు, పేద దళిత, గిరిజన రైతులకు ఉచితంగా వ్యవసాయ బావులను నిర్మించి, వారి బానిసత్వాన్ని నిర్మూలించుటకు 1988-89లో మిలియన్ బావుల పథకాన్ని జవహర్ రోజ్‌గార్ యోజనలో భాగంగా ప్రారంభించడం జరిగింది. 1993-94 నుండి ఈ పథకం ఇతర పేద చిన్న, సన్నకారు రైతులకు కూడా వర్తింపచేసారు. ఈ పథకం ద్వారా 1996-97 నాటికి 10 లక్షల వ్యవసాయ బావులను, రూ. 4021 కోట్ల ఖర్చుతో నిర్మించారు. 1997-98లలో అదనంగా 1.9లక్షల బావులను రూ. 937 కోట్ల ఖర్చుతో నిర్మించారు. జవహర్ రోజ్‌గార్ యోజనలో భాగంగా 1989-90 నుండి మార్చి 2001 వరకు 67.5 లక్షల ఇళ్ళును రూ. 11,324 కోట్ల ఖర్చుతో నిర్మించటం జరిగింది.

పై పథకాలే కాకుండా జవహర్ రోజ్‌గార్ యోజన (JRY) ద్వారా వలసలను అరికట్టటానికి, మహిళా ఉద్యోగితను పెంచటానికి, కరువు నివారణకు స్వయం సహాయక సంస్థలు, NGO ల సహాయముతో నీటి పరివాహక ప్రాంతాల అభివృద్ధి (Watershed Development) బంజరు భూముల అభివృద్ధి పథకాల (Waste Land Development) ద్వారా శాశ్వతమైన, నిలకడైన స్వయం ఉపాధి అవకాశాల పెంపుదలకు 1989-90నుండి 9వ మరియు 10వ ప్రణాళికలలో కూడా గట్టి చర్యలు చేపడుతూనే ఉన్నారు. ఇందులో భాగంగానే భారత ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు ఉపాధి హామి పథకం (EAS) ను 1993లో 261 జిల్లాలలోని 1778 బ్లాకులలో ప్రారంభించింది. గ్రామీణ పేద కుటుంబాలకు, నైపుణ్యం లేని పని లేని శ్రామికులకు సంవత్సరానికి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని దీని ఉద్దేశము.

1999 ఏప్రిల్‌లో (JRY) స్థానంలో కేంద్ర ప్రభుత్వం జవహర్ గ్రామ సమృద్ధి యోజన (JGSY) ప్రారంభించారు. ఈ పథకం యొక్క వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి. స్థిరాస్తుల సృష్టించటానికి ఈ పథకం చేపట్టారు. ఈ పథకం క్రింద 2000-01 లో రూ. 1,650 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో 88.5 మిలియన్ బావుల స్కీమ్‌ని కలిపి స్వర్ణ జయంతి గ్రామస్వరాజ్‌గార్ యోజన పథకాన్ని ఒక్క స్వయం ఉపాధి కల్పన పథకంగా ప్రవేశపెట్టారు. ఈ పథకం సూక్ష్మ లేదా చిన్న చిన్న పరిశ్రమల అభివృద్ధికి, గ్రామీణ పేదలను స్వయం సహాయక బృందాలుగా తీర్చిదిద్దటానికి ఉద్దేశించింది. దీనిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో 75:25 నిష్పత్తిలో భరించే విధముగా రూపొందించింది. ఈ విధంగా గ్రామీణ ఉద్యోగ పెంపుదలకు అభివృద్ధికి పేదరిక నిర్మూలనకు ఎన్నో చర్యలు చేపట్టింది.

## 8.20. సారాంశం :

అయితే ఈ పథకాల అమలు సక్రమంగా జరిగి అర్హులైన లబ్ధిదారులందరికి పథకాలు వర్తింపజేస్తే నిరుద్యోగ సమస్య తీవ్రతను 10వ ప్రణాళికాంతానికి అనుకున్న లక్ష్యాలకు మించి నివారించవచ్చు. కాని ప్రభుత్వ యంత్రాంగంలో గాని, రాజకీయ వర్గాలలోగాని పథకాలు ప్రవేశపెట్టటంలో ఉన్న శ్రద్ధ వాటి సక్రమ అమలులో కనిపించటం లేదు. గ్రామీణాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలనా పథకాల ద్వారా ప్రభుత్వం ఖర్చు చేసే వ్యయంలో అధిక భాగం లబ్ధిదార్లకు అందడం లేదు. పథకాల అమలులో అవినీతి, లంచగొండితనం, బాధ్యతా రాహిత్యం ప్రబలిపోయినాయి. ఈ అవలక్షణాలు నిర్మూలించలేనంతవరకు సంపూర్ణ గ్రామీణ ఉద్యోగిత-అభివృద్ధి సాధన చాలా కష్టము. 9వ మరియు 10వ ప్రణాళికలలో ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యంగా కాక GDP వృద్ధి, పొదుపు పెట్టుబడుల తరవాత లక్ష్యంగా పెట్టుకున్నట్లు అనేక ఆర్థిక వేత్తల అభిప్రాయం. ఈ సందర్భంగా మానవాభివృద్ధి రిపోర్టు (1999) అభిప్రాయాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో లేదా దేశంలో సంపూర్ణ ఉద్యోగిత సాధించడానికి స్పష్టమైన రాజకీయ దృఢసంకల్పం అవసరమని, ఎక్కడైనా ఉద్యోగిత సాధన సరియైన వ్యూహం ద్వారానే జయప్రదం అయిందని అభిప్రాయపడింది.

## 8.21. కఠిన పదాలు :

ప్రచ్ఛన్న నిరుద్యోగిత : అత్యల్ప లేదా శూన్య ఉత్పాదన కలిగిన శ్రామికులు

అల్ప ఉద్యోగులు : తన సామర్థ్యానికి తగిన పని లేని వారు

సాధారణ స్థితి నిరుద్యోగిత : సంవత్సరములో ఏ కొద్ది రోజులో పని లేని తనాన్ని సాధారణ స్థితి నిరుద్యోగిత అంటారు

## 8.22. నమూనా ప్రశ్నలు

1. గ్రామీణ నిరుద్యోగిత భావం మరియు లక్షణాలు వివరింపుము ?
2. భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగిత పోకడలు మరియు కారణాలు వివరింపుము ?
3. గ్రామీణ నిరుద్యోగిత నిర్మూలనకు భారతదేశ పంచవర్ష ప్రణాళికలో తీసుకున్న చర్యలు వివరింపుము ?

## 8.23. చదువదగిన గ్రంథాలు


1. Rudradatt and K.P.M. Sundaram : Indian Economy, 2004
2. K. Nageswara Rao and others : భారతదేశ ఆర్థిక వ్యవస్థ - లక్షణాలు


డా॥ పి. చిరంజీవులు

పాఠం - 9

# గ్రామీణ ఋణగ్రస్థత, పరపతి ఆవశ్యకత, సరఫరా - స్థూలనాత్మక పరిశీలన

## 9.0 లక్ష్యం :-

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు. అవి

- గ్రామీణ ఋణగ్రస్థతకు గల కారణాలు, ఋణభారం, దాని వల్ల వచ్చే సమస్యల గురించి వివరించ గలగాలి
- గ్రామీణ పరపతి ఆవశ్యకత, డిమాండు, వర్గీకరణ మున్నగు విషయాల పై అవగాహన పెరగాలి
- గ్రామీణ పరపతి సరఫరా మార్గాలు, వాటి పాత్ర, ప్రాముఖ్యతతో బాటు వాటి గుణగణాలను గూర్చి తెలియపరచగలగాలి
- లీడ్ బాంకు పథకం గురించి తెలియాలి
- అసంతులిత వడ్డీరేట్ల పథకం గురించి వివరించగలగాలి
- గ్రామీణ ఋణభార నివారణకు మరియు పరపతి సౌకర్యాలు మెరుగుపరచుటకు తీసుకోవలసిన చర్యలను విశదీకరించగలగాలి

## విషయసూచిక :-


9.1 ఉపోద్ఘాతము

9.2 గ్రామీణ ఋణగ్రస్థత - సమస్యలు

9.3 పరపతి ఆవశ్యకత

9.4 పరపతి డిమాండ్

9.5 పరపతి వర్గీకరణ

9.6 పరపతి సరఫరా మార్గాలు - వాటి పాత్ర మరియు ప్రాముఖ్యత

9.7 లీడ్ బ్యాంకు పథకం

9.8 వడ్డీరేట్ల వ్యత్యాస పథకం / అసంతులిత వడ్డీ రేట్ల పథకం

9.9 గ్రామీణ ఋణభార నివారణ - పరపతి పెరుగుదలకు తీసుకోవలసిన చర్యలు

9.10 సారాంశము

9.11 ముఖ్య పదాలు

9.12 స్వయం సమీక్షా ప్రశ్నలు

9.13 చదువదగిన గ్రంథాలు

## 9.1 ఉపోద్ఘాతము :-

పరాయి పాలనలో భారతీయ వ్యవసాయరంగం స్తబ్దతకు గురి అయింది. దీనికి తోడు, కరువులు, కాటకాలు, వరదలు, ప్లేగు, మశూచి మున్నగు భయంకర వ్యాధులు, ఆర్థిక మాంద్యం రైతుల ఆర్థిక వ్యవస్థను బాగా క్షీణింప జేసింది. ఈ క్షీణ దశ చాలా కాలం కొనసాగినందున రైతులు తాము చేసిన ఋణాలు తీర్చలేక, ఋణగ్రస్తులయ్యారు. ఈ దైనందిన పరిస్థితులలో నున్న రైతాంగాన్ని ఆదుకొనుటకు స్వాతంత్ర్యానికి పూర్వమే, ప్రభుత్వ పరంగాను, వ్యక్తిగతంగా ఉదారవంతులైన ధార్మికులు, ప్రభుత్వోద్యోగులు అనేక ప్రయోగాలు చేసారు. అయితే సమస్య తీవ్రత, విస్తృతి దృష్ట్యా ఆ ప్రయోగాలు రైతాంగానికి అంతగా ఉపశమనం కల్గించలేకపోయాయి. ఈ ప్రయోగాలకు బదులు శాశ్వత నివారణోపాయాలు కల్పించుటకై 1904లో సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేశారు. అనంతరం క్షేత్ర స్థాయి సమస్యలను దృష్టిలో నుంచుకొని సహకార చట్టాలకు అనేక మార్పులు చేయటం, నూతన చట్టాలను తీసుకురావటం వగైరా అనేక ప్రయత్నాలను ప్రాంతీయ ప్రభుత్వాలు చేపట్టాయి.

స్వాతంత్ర్యానంతరం, భారత ప్రభుత్వం వ్యవసాయ పరపతిలో విస్తృత పాత్ర వహించాలని రిజర్వు బ్యాంకును భారత ప్రభుత్వం ఆదేశించింది. ఈ దిశగా చర్యలు తీసుకోవటానికి ముందుగా వ్యవసాయరంగ స్థితి గతులను, పరపతి సౌకర్యాలను కూలంకషంగా పరిశీలించి, పటిష్టతకు సూచనలు చేయుటకై రిజర్వు బాంకు వారు 'భారత గ్రామీణ పరపతి దర్యాప్తు కమిటీ'ని (All India Rural Credit Survey Committee) నియమించింది. ఆ కమిటీ వారు అధ్యయనం చేసి 1954లో సమర్పించిన నివేదికలో 'సహకార వ్యవస్థ విఫలమయ్యింది, కానీ సహకారం వర్ధిల్లాలి' (Co-Operation has failed but cooperation must succeed) అని తెలియజేస్తూ సహకార పరపతి వ్యవస్థ అభివృద్ధికి సూచనలు చేయటం జరిగింది.

ఆ సూచనలలో సహకార రంగంలో ప్రభుత్వ భాగస్వామ్యం (state partnership) అనేది ప్రధానమైనది.

పై కమిటీ వారి సలహాల మేరకు, సహకార పరపతి సంఘాల పటిష్టతకు, వాటిని పునర్వ్యవస్థీకరించటం, సహకార లా కమిటీ వారు (Committee Cooperative Law) 1958లో రూపొందించిన నమూనా సహకార చట్టం, నమూనా నిబంధనల కనుగుణంగా 1964 నాటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో నూతన సహకార చట్టాలు రూపొందించి, అమలు చేసి, సహకార సంస్థలలో భాగస్వాములవటం జరిగింది.

1960 దశకం మధ్యలో వ్యవసాయరంగంలో ఆవిర్భవించిన మార్పులు ప్రధానంగా హరిత విప్లవం, దానికి సంబంధించిన ఉత్పాదకాల కొనుగోలుకు అవసరమయిన అధిక ఉత్పత్తి పరపతిని సహకార పరపతి వ్యవస్థ ఎంతవరకు అందజేయగలదో పరిశీలించుటకై 'భారత గ్రామీణ పరపతి సమీక్షా కమిటీ' (All india Rural Credit Review Committee)ని 1969 భారత ప్రభుత్వం నియమించినది. ఈ తరుణంలోనే అనగా 1969లో బ్యాంకులను జాతీయం చేయుట కూడా జరిగినది. ఈ సమీక్షా కమిటీ వ్యవసాయ పరపతి అవసరాలు, సహకార వ్యవస్థ సామర్థ్యం మున్నగు విషయాలను పరిశీలించిన ఈ కమిటీ గ్రామీణ పరపతికి 'బహు సంస్థా విధానం' (Multi Agency Approach) అవసరం అని సిఫారసు చేసింది.

1969 నుంచి వ్యవసాయ పరపతిలో, సహకార పరపతి ఏకస్వామ్యానికి ప్రతిగా వాణిజ్య బ్యాంకులు ప్రవేశించినవి. 1972లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన కాలంలో 20 సూత్రాల ఆర్థిక పథకం ప్రవేశపెట్టటం జరిగింది. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ఋణగ్రస్థత నిర్మూలనకు చర్యలు తీసుకోవటం జరిగింది. ఈ దృష్ట్యా ప్రైవేటు సంస్థలస్థానే సన్నకారు, చిన్న రైతులకు, గ్రామీణ చేతి వృత్తుల వారికి, వ్యవసాయ కూలీలకు మున్నగు వారికి పరపతి అందజేయుటకై 1975 నుండి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించటం జరిగింది. (RRB's).

ప్రస్తుతం దేశంలో వ్యవసాయ మరియు గ్రామీణ ఆర్థిక రంగానికి సంస్థాపరంగా పరపతి అందచేయుటకు, సహకార పరపతి సంఘాలు, వాణిజ్య బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి.

స్వాతంత్ర్యానంతరం వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినది. ఈ కారణంగా ఈ రంగంలో ప్రైవేటు వ్యక్తులు, వడ్డీ వ్యాపారుల ప్రాబల్యం బాగా తగ్గిపోయింది. అయితే పెరుగుతున్న అవసరాల మేరకు సంస్థాపరంగా పరపతి అందటం లేదు. వ్యవసాయ పరపతికి సంబంధించిన అనేక విషయాలు ఈ పాఠ్య భాగంలో తెలియపరుచట జరిగినది.

## 9.2 గ్రామీణ ఋణగ్రస్థత - సమస్యలు :-

భారతీయ వ్యవసాయం చిన్న కమతాల వ్యవసాయం. వ్యవసాయ ఉత్పాదకాల కొనుగోలుకు, తిండి ఖర్చు, విద్య, వైద్య మరియు సామాజిక అవసరాలకు రైతులు అప్పులు చేస్తారు. అయితే వారికి వ్యవసాయం నుంచి వచ్చే ఆదాయం తగినంత లేనందువల్ల కాని, అప్పుల భారం ఎక్కువ అవటం వల్ల కాని, కరువు కాటకాల వల్ల కాని, కారణాలేవైనా రైతుల ఋణభారం పెరిగిపోతున్నది. దీనినే 'గ్రామీణ ఋణగ్రస్థత' అంటారు. ఈ పరిస్థితుల ఆధారంగానే 'భారతీయ వ్యవసాయదారుడు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి అప్పులతో మరణిస్తాడు' అనే నానుడి ఏర్పడినది.

భారత రైతాంగ ఋణగ్రస్థత పై అనేక అధ్యయనాలు జరిగాయి, అంచనాలు వేయబడ్డాయి. ఈ అధ్యయనాలు రైతులు చేసిన అప్పులలో ఎక్కువ భాగం ప్రస్తుత ఉత్పత్తి అవసరాలకు వినియోగిస్తారని, పెట్టుబడులకు తమ స్వంత నిధుల పై ఆధారపడతారని తెలియజేస్తున్నవి. వ్యవసాయదారుల ఆదాయాలు పెరగటంతో పాటు, ఖర్చులు, దానితో అప్పులు కూడా పెరిగాయి. అయితే ప్రస్తుతం వ్యవసాయదారులు చెల్లించే వడ్డీ రేట్లు అధికంగా ఉన్నవా? తగ్గినవా?, వ్యవసాయరంగానికి వ్యవస్థాగత పరపతి పెరిగినందున, వాటి ప్రభావం గ్రామీణ ఆర్థిక స్థితిగతుల పై ఎలా ఉన్నది? పై అధ్యయనాల నుంచి ఇతమిద్ధమైన సమాధానాలు చెప్పటం కష్టం.

గత శతాబ్ది పూర్వార్థంలో వ్యవసాయరంగంలో స్తబ్దత, అప్పులు, అధిక వడ్డీల బాధతో రైతాంగం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగా చితికిపోయింది. ఈ కారణంగా గ్రామీణ ఋణగ్రస్థత పెరిగి భారంగా మారింది. ఈ సమస్యల తీవ్రత డెక్కన్ పోరాటాలతో (Deccan Riots) బయట పడింది. స్వాతంత్ర్యానికి పూర్వం రైతాంగ ఋణగ్రస్థతను విపులంగా విశ్లేషించి, అంచనాలు రూపొందించిన అధ్యయనాలలో 1901, 1913, 1918, 1919, 1925, 1936, 1940, 1946 సం॥లలో చేసినవి పేర్కొనదగినవి.

స్వాతంత్ర్యానంతరం భారతీయ రిజర్వు బ్యాంకు వారు చేసిన 1951 - 52 మరియు 1961 - 62 ఋణగ్రస్థ సర్వేలు, రిజర్వు బ్యాంకు మరియు నేషనల్ శాంపుల్ సర్వే (N.S.S.) వారు కలసి చేసిన 1971 - 72, 1981 - 82 సర్వేలు, N.S.S. ఒక్కటే చేసిన 1991 - 92 సర్వేలు గ్రామీణ ఋణగ్రస్థత ప్రవృత్తిని తెలియజేస్తాయి. ఈ సర్వేల ప్రకారం గ్రామీణ ఋణాలను తీసుకున్న కుటుంబాల శాతం 1951లో 63.3, 1961లో 62.8 నుంచి 1971 నాటికి 41.3కు తగ్గింది. అయితే ఈ శాతం 1981లో 19.4కు తగ్గి, మరల 1991 నాటికి 32కు పెరిగింది. గ్రామీణ కుటుంబాలు తీసుకున్న సగటు ఋణం 1971 నుంచి క్రమంగా పెరిగింది. ఈ సగటు ఋణం 1971లో రూ॥ 590 కాగా, 1981 నాటికి రూ॥ 793 మరియు 1991 నాటికి రూ॥2546కు పెరిగినది. ఈ మూడు సర్వేల ప్రకారం రైతులు తమ ఋణాలలో ఉత్పత్తి నిమిత్తం చేసే ఖర్చు 1971లో 92 శాతం ఉండగా 1991 నాటికి 29.4కు తగ్గినది. పెట్టుబడి ఖర్చులు తగ్గించటం, ఇతర ఖర్చులు పెరగటం, పై తగ్గుదలకు ప్రధాన కారణం.

1. **గ్రామీణ ఋణగ్రస్థతకు కారణాలు :-** గ్రామీణ ఋణగ్రస్థతకు ప్రధాన కారణం పేదరికం అని చెప్పవచ్చును. పేదరికం వల్ల పొదుపు చేయలేకపోవటం, పొదుపు లేని కారణంగా, అన్ని అవసరాలకు అప్పుల మీద ఆధారపడటం జరుగుతుంది. ఈ పేదరికం మూలంగా ఆదాయాలు స్వల్పం కావటంతో తిరిగి అప్పులు చెల్లించలేకపోవటం, అందుమూలముగా బకాయిలు పేరుకొని పోయి ఋణభారం అధికం కావటం జరుగుతున్నది.

   రైతుకు భూమి పై మక్కువ (Attachment) ఎక్కువ. భూమి కొనుటకు, భూమికి మరమ్మత్తులు చేయాలని రైతు ఉత్సాహపడటం సహజం. అయితే సొంత నిధులతో ఈ పనులు చేయగలిగేతే మంచిదే కాని అప్పు చేసి తిరిగి చెల్లించని పరిస్థితులలో ఋణభారం పెరుగుతుంది. ఇది రెండవ కారణంగా చెప్పవచ్చును.

గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక కట్టుబాట్లు, మర్యాదలు, ఆచారాలు తప్పని సరిగా పాటించటం పరిపాటి. పండుగలు, వివాహాలు, పూజలు, పుట్టిన రోజులు, కర్మ దినాలు మొదలయిన అనేక సందర్భాలలో తమ ఆర్థిక స్థోమతకు మించి సాటి వారితో పోటీగా, సమానంగా గానీ, వారి కన్నా ఎక్కువగా గానీ ఖర్చు పెట్టటం జరుగుతుంది. దీనితో పాటు సామాజికంగా క్రింది అంతస్థులో ఉన్నవారు, తమ కంటె పై అంతస్థుల వారి ఆచారాలు, వేష భాషలు, జీవన విధానాన్ని అనుసరించటం కూడా అప్పుల ఊబిలో పడటానికి మరొక కారణం.

నూతన ఆర్థిక విధానాల ప్రభావం వల్ల విద్య, ఆరోగ్యం మున్నగు వాటిలో ప్రభుత్వరంగ సదుపాయాలు, సేవలు తగ్గుముఖం పట్టినందున ఈ అవసరాలకు రైతులు కొత్తగా అప్పులు చేయవలసి రావటం కూడా ఋణభారం పెరుగుటకు మరొక కారణంగా భావించవచ్చును.

అనువంశికంగా, తాత నుంచి తండ్రికి, తండ్రి నుంచి బిడ్డలకూ ఋణాలు సంక్రమించటం, అవి చక్రవడ్డీతో కలిపి అధిక ఋణంగా మారటం ఋణగ్రస్థతకు మరొక కారణం.

అవ్యవస్థీకృత రంగం (Unorganised or non institutional sources)లోని వడ్డీ వ్యాపారులు, అధిక అప్పులు ఇవ్వటం, వాటిపై అధిక వడ్డీలు వసూలు చేయటం ఋణగ్రస్థతకు వేరొక కారణమని చెప్పవచ్చును.

ఈ మధ్యకాలంలో వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు పెరగటం, కల్తీ విత్తనాలు, అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడటం, తద్వారా పంట నష్టాలు జరగడం కూడా ఋణగ్రస్థతకు ఒక ప్రధాన కారణం అయినది.

2 **గ్రామీణ ఋణగ్రస్థత వల్ల సమస్యలు :-** ఋణగ్రస్థత వల్ల అనేక అనర్థాలున్నాయి.

ప్రధానంగా చిన్న మరియు సన్నకారు రైతులు ఋణభారం కారణంగా వ్యవసాయ భూములు పోగొట్టుకొని కూలీలుగా మారటం, వారి సంతానాన్ని కట్టు బానిసలుగా **(Bonded Labour)** ఋణదాతల దగ్గర ఉంచటం మున్నగు అనర్థాలకు దారి తీస్తుంది.

ఋణాలు వర్తకులు, కమీషను వ్యాపారుల నుంచి తీసుకొన్నచో రైతులు తాము ఆ వర్తకుల నుండి కొనే ఉత్పాదకాలకు అధిక ధరలు చెల్లించటం, తాము విక్రయించే వ్యవసాయోత్పత్తులను తక్కువ ధరలకు అమ్మడం అనే రెండు విధాలా నష్టపోవటం జరుగుతుంది.

సామాజికంగా సొంత వ్యవసాయదారులు వ్యవసాయ కూలీలు, కౌలుదార్లు గాను దిగజారిపోవటానికి కూడా ఋణ భారం ప్రధాన కారణం.

దేశంలో అనేక రాష్ట్రాలలో రైతుల ఆత్మహత్యలకు ఋణభారం కూడా ప్రధాన కారణమని, వార్తా పత్రికలు మరియు ఈ విషయాలపై చేసిన పరిశోధనా అధ్యయనాలు తెలియజేస్తున్నవి.

ఆంధ్ర రాష్ట్రంలో గిరిజన భూములను, గిరిజనేతరులు వడ్డీ వ్యాపారులు దగా చేసి తీసుకోవటం అటవీ ప్రాంతాలలో వస్తున్న ఉద్యమాలకు ప్రధాన కారణంగా భావిస్తారు.

3. **ఋణగ్రస్థ నివారణా చర్యలు :-** వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడటాన్ని తగ్గించటం, పాత బకాయిలను రద్దు చేయుట లేదా శ్రేణి తగ్గించటం, పరపతి నియంత్రణ, గ్రామీణులు అనవసర ఖర్చులు తగ్గించుకొనుటకు మీడియా ద్వారా ప్రచారం, ప్రభుత్వమే విద్య, ఆరోగ్యం మున్నగు సదుపాయాలను ఇతోధికంగా పెంచి రైతాంగాన్ని, గ్రామీణ ప్రజానీకాన్ని అప్పుల ఊబి నుంచి రక్షించడం, ఆత్మహత్యలకు దిగకుండా చూడటం ఋణగ్రస్థ నివారణకు ఉపకరిస్తాయి.

## 9.3 పరపతి ఆవశ్యకత :-

వ్యవసాయం ప్రకృతి సంబంధ పరిశ్రమ. ఈ కారణంగా వ్యవసాయంలో పెట్టుబడికి దాని ఫలసాయం చేతికి అందటానికి కొంత కాలవ్యవధి ఉంటుంది. అందువలన వ్యవసాయదారుడికి అనేక పరపతి అవసరాలు ఉంటాయి.

వ్యవసాయదారుడు ఉత్పత్తికి అవసరమయిన ఉత్పాదకాలు అనగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలి ఖర్చులు మున్నగు వాటికి పరపతి అవసరం. అలాగే అతను పశువులు, బండ్లు చిన్నతరహా పనిముట్లు కొనటానికి పరపతి కావాలి. భూమి అభివృద్ధికి, గొట్టపు బావుల త్రవ్వకానికి, ట్రాక్టర్లు వగైరా పెద్ద వ్యవసాయ పనిముట్లు కొనుగోలుకు కూడా పరపతి అవసరం ఉంటుంది.

వ్యవసాయ అవసరాలకే కాక, తను భూమి పై శ్రమ చేసే కాలంలో కుటుంబానికి అవసరమయిన తిండి గింజలు, ఇంటికి సంబంధించిన ఇతర అవసరాలకు కూడా పరపతి అవసరం.

ఈ అవసరాలకు తీసుకొనే పరపతిని కాల, వినియోగ అవసరాలను బట్టి సాధారణంగా రెండు రకములుగా వర్గీకరణ చేస్తారు. ఈ అంశాలు ఈ పాఠ్య భాగంలోని 9.6లో విశదీకరించబడ్డాయి.

## 9.4 పరపతి డిమాండ్ (Demand For Credit) :-

పరపతి డిమాండ్ వ్యవసాయరంగంలో ఈ క్రింది అంశాల పై ఆధారపడుతుంది.

1. స్వల్పకాల ఉత్పత్తి పరపతి డిమాండు ఉత్పాదకాల స్థాయి, ఆ పైన రైతు తనకు తానుగా పెట్టుబడులు పెట్ట గల స్థోమత మీద ఆధారపడి ఉంటుంది. పై రెండు సంబంధాలు విలోమ నిష్పత్తిలో ఉంటాయి.
2. పరపతి పై వసూలు చేసే వడ్డీ రేటును బట్టి కూడా డిమాండు ప్రభావితం అవుతుంది.
3. వడ్డీ రేటు పెరుగుతుంటే పరపతికి డిమాండు తగ్గుతుంటుంది.
4. వ్యవసాయ పరపతి డిమాండు సాంకేతిక అంశాల పై కూడా ఆధారపడి ఉంటుంది.
5. సన్నకారు మరియు చిన్న రైతులలో పరపతి డిమాండు ఉత్పాదకాల మరియు ఉత్పత్తి ధరల పై ఆధారపడి ఉంటుంది.
6. దీర్ఘకాల పెట్టుబడికి అవసరమయ్యే పరపతి డిమాండు రైతుల ఆస్తుల, క్షేత్ర సహజ వనరుల పై ఆధారపడి ఉంటుంది.

## 9.5 పరపతి వర్గీకరణ :-

సాధారణంగా పరపతిని రెండు రకాలుగా వర్గీకరించెదరు. అందులో ఒకటి కాల పరిమితిని బట్టి కాగా రెండవది వినియోగావసారాల ఆధారంగా చేసేది.

ఎ) **కాల ప్రాతిపదికపై పరపతి వర్గీకరణ :-** పరపతి తీసుకొనే కాలాన్ని బట్టి పరపతిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చును.

1. స్వల్పకాలిక, 2. మధ్యకాలిక, 3. దీర్ఘకాలిక

**1. స్వల్పకాలిక పరపతి :-** సాధారణంగా 12 నుండి 15 మాసాల కాల పరిమితితో తీసుకొనే పరపతిని స్వల్పకాలిక పరపతి అంటారు. ఈ పరపతిని ముఖ్యంగా పంట ఉత్పత్తి వ్యయానికి వినియోగిస్తారు.

**2. మధ్యకాలిక పరపతి :-** 15 మాసముల పై బడి 5 సం॥ కాల పరిమితితో తీసుకొనే పరపతిని మధ్యకాలిక పరపతి అంటారు. ఈ రకమైన పరపతి వ్యవసాయోత్పత్తికి అవసరమయ్యే చిన్నతరహా పెట్టుబడులకు తీసుకొంటారు.

3. **దీర్ఘకాలిక పరపతి :-** 5 సం॥ల పై బడి మరియు 20 సంవత్సరాలలోపు కాల పరిమితి కలిగిన పరపతిని దీర్ఘకాలిక పరపతి అంటారు. వ్యవసాయ మూలధన పెట్టుబడులకు ఈ తరహా పరపతి అవసరం.

బి) **వినియోగ ప్రాతిపదిక పరపతి వర్గీకరణ :-** వినియోగాన్ని బట్టి వ్యవసాయ పరపతిని రెండు రకాలుగా విభజించెదరు. 1. ఉత్పత్తి పరపతి, 2. పెట్టుబడి పరపతి.

1. **ఉత్పత్తి పరపతి :-** వ్యవసాయ ఉత్పత్తులకవసరమయిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనటానికి, యంత్రాల లేక దున్నుడు పశువుల బాడుగ, శ్రామికుల వేతనాలు మున్నగు ఖర్చులకు వినియోగించే పరపతిని ఉత్పత్తి పరపతి అంటారు.

2. **పెట్టుబడి పరపతి :-** వ్యవసాయాభివృద్ధికి, ఉత్పాదక పెంపుదలకు మూలధన పెట్టుబడులు అవసరం. అదనపు భూమి కొనుగోలు, భూమి మరమ్మత్తులకు, గొట్టపు బావుల త్రవ్వకం, యంత్రాల కొనుగోలు మున్నగు వాటికి అవసరమైన పరపతిని పెట్టుబడి పరపతి అంటారు.

## 9.6 వ్యవసాయ / గ్రామీణ పరపతి సరఫరా మార్గాలు :-


వ్యవసాయ మరియు గ్రామీణ రంగాలకు అవసరమయిన పరపతిని అందచేసే మార్గాలు అనేకం. స్థూలంగా వాటిని ఎ. సంస్థాగతేతర, బి. సంస్థాపర మార్గాలుగా విభజించవచ్చును.

ఎ) **సంస్థాగతేతర మార్గాలు :-** వడ్డీ వ్యాపారస్థులు, వ్యవసాయదారు/వడ్డీ వ్యాపారస్థులు, వ్యాపారస్థులు, కమీషను ఏజెంట్లు, బంధువులు మున్నగు వారు సంస్థాగతేతర మార్గాలలోకి వస్తారు. ఈ మార్గాలకు కొన్ని లక్షణాలున్నాయి. అన్ని అవసరాలకు అడిగిన వెంటనే కాలవ్యవధి, తనిఖీలు లేకుండానే అడిగిన వారందరికి ప్రామిసరీ నోటుతో పరపతి అందజేయుట ఈ మార్గాల ప్రత్యేకత. అయితే ఈ మార్గాలలో వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేయటం, వ్యాపారులు, కమీషను ఏజెంట్లు వారు అమ్మే వస్తువులకు ఎక్కువ ధర తీసుకొంటూ, కొనే వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసే అనర్థాలు ఈ మార్గంలో ఉన్నాయి. ఈ సమస్యలను నివారించి రైతులకు సంస్థాపర సంస్థల ద్వారా ఋణ సదుపాయాలు అందించటానికి స్వాతంత్ర్యానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టాయి. ఈ చర్యల వల్ల గ్రామీణ పరపతి రంగంలో వడ్డీ వ్యాపారుల ప్రాముఖ్యత గత అర్థ దశాబ్దకాలంలో బాగా తగ్గినది. ఉదాహరణకు రైతులు తీసుకొన్న మొత్తం ఋణాలలో 1950 - 52లో 69.7 శాతం వడ్డీ వ్యాపారస్తులు సరఫరా చేయగా, 1991 - 92 నాటికి ఈ శాతం 17.6కు తగ్గినది. అయితే 1991 - 92 తర్వాత, అనగా బ్యాంకింగు సంస్కరణల అమలు తదుపరి తిరిగి వడ్డీ వ్యాపారస్తుల ప్రాబల్యం పెరిగనట్లు కొన్ని రాష్ట్రాలలో ఇటీవల చేసిన అధ్యయనాల ద్వారా తెలియుచున్నది. ఉదా॥ 1997లో పంజాబు రైతుల ఋణ భారాన్ని వివరిస్తూ షెర్గిల్ అనే ఆయన, పంజాబు రైతులు 46.3 శాతం ఋణాలు కమీషను వ్యాపారస్తుల నుంచి తీసుకొన్నారని చెప్పారు. 1999లో రాజస్థాన్‌లో వడ్డీ వ్యాపారస్థుల పాత్ర అధికంగా ఉందని సింగ్ గారు వ్రాశారు.

బి) **సంస్థాగత పరపతి మార్గాలు :-** ఉపోద్ఘాతంలో పేర్కొనట్లుగా, స్వాతంత్ర్యానంతరం గ్రామీణ రైతాంగాన్ని వడ్డీ వ్యాపారస్తుల పరిధి నుంచి తప్పించుటకై సంస్థాగత పరపతి విస్తరణకు ప్రభుత్వం చాలా కృషి చేసింది. ఆ సంస్థల ఆవిర్భావం, అవి అందజేసే పరపతి సేవలు, గ్రామీణ పరపతి రంగంలో వాటి పాత్ర, ప్రాబల్యం మరియు అవి ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్థూలంగా ఈ దిగువ తెలియ జేయటం జరిగింది. వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి సంస్థాపర నిర్మాణము ఒకటవ పటములో చూపబడినది.

పటము - 1

## భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి వ్యవస్థా నిర్మాణము - మార్చి 31, 2003 నాటికి




గమనిక - 1) డి.సి.సి.బి.లు - జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు

2) పి.సి.ఎ.ఆర్.డి.బి.లు ప్రాథమిక సహకార, వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు

జాతీయ స్థాయిలో రిజర్వుబ్యాంకు వారు మరియు భారత ప్రభుత్వ ఆర్థిక సహాయ, సహకారాలతో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి వ్యవస్థలో శిఖరాగ్రాన ఉండి, పునః ధన సహాయం, మార్గదర్శక నిర్దేశం, సమన్వయం మున్నగు ప్రకార్యాలు నిర్వహిస్తుంది. నాబార్డు, సహకార పరపతి వ్యవస్థ, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు వారు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి రంగాలకు అందజేసిన పరపతి పై పునః ధన సహాయం చేస్తూ వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచుతుంది. వ్యవస్థాపరంగా సహకార పరపతి వ్యవస్థ, వాణిజ్య బ్యాంకులు,

మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి రంగంలో ఉన్నాయి. ఈ మూడింటిని గురించి విపులంగా ఈ క్రింద వివరించటం జరిగింది.

1. **సహకార పరపతి వ్యవస్థ :-** వ్యవస్థాపర గ్రామీణ పరపతిలో సహకార పరపతి వ్యవస్థకు 2004 మధ్య కాలానికి శత సంవత్సరాలు నిండాయి. ఈ వ్యవస్థ పటములో చూపినట్లుగా రెండు విభాగాలుగా నిర్మితమయినది. స్వల్పకాలిక వ్యవస్థ, దీర్ఘకాలిక వ్యవస్థ.

**స్వల్పకాలిక వ్యవస్థ :-** స్వల్పకాలిక పరపతి వ్యవస్థలో కొద్ది రాష్ట్రాలలో మినహా మూడంచెల విధానము అమలులో ఉన్నది. మూడంచెల విధానములో గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (PACS), జిల్లా స్థాయిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (DCCB's), రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార బ్యాంకు (APSCB) ఉన్నవి.

గ్రామ స్థాయిలో సంఘాలు సాధారణంగా ఉత్పత్తి అవసరాలకు మాత్రమే ఋణాలు ఇస్తాయి. ఈ సంఘాలకు అవసరమయిన నిధులు అందజేసి, అవి సకాలంలో రైతులకు పరపతి సహాయం అందించేటట్లు చూడవలసిన బాధ్యత జిల్లా కేంద్ర సహకార బ్యాంకులది. జిల్లా సహకార బ్యాంకులకు నిధులు అందజేసి, అవి వాటి కార్యకలాపాలు ఎలా నిర్వహిస్తున్నవో పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత రాష్ట్ర సహకార బ్యాంకులది.

**దీర్ఘకాలిక వ్యవస్థ :-** రైతులకు స్వల్పకాలిక ఋణాలతో పాటు, మూలధన పెట్టుబడులకు దీర్ఘకాలిక ఋణాలు అవసరం. ఈ ఋణాలను దీర్ఘకాల సహకార పరపతి వ్యవస్థ అందజేస్తుంది. అయితే ఈ విషయంలో అన్ని రాష్ట్రాలలో ఒకే పద్ధతి లేదు. ప్రస్తుతం అనుసరణలో నాలుగు పద్ధతులున్నవి. (ఎ) ఏక నిర్మాణము (Unitary structure), (బి) సంయుక్త నిర్మాణము (Federal structure), (సి) మిశ్రమ నిర్మాణము (Mixed structure), (డి) సమగ్ర నిర్మాణము (Integrated structure).

ఏక నిర్మాణములో, రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు దాని శాఖల ద్వారా నేరుగా రైతులకు దీర్ఘకాల ఋణాలు అందజేస్తుంది. సంయుక్త నిర్మాణంలో ప్రాథమిక వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు రైతులకు నేరుగా దీర్ఘకాలిక ఋణాలు అందజేస్తాయి. ఈ ప్రాథమిక బ్యాంకులన్నీ రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులో సమాఖ్యగా ఏర్పడతాయి. మిశ్రమ నిర్మాణంలో సంఘాలన్నీ ఏకంగాను లేక సంయుక్తం గాను పని చేస్తాయి. సమగ్ర నిర్మాణంలో స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఋణాలన్నీ ఒకే సంస్థ అందజేస్తుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అమలులోనున్న ఏక గవాక్ష విధానము సమగ్ర నిర్మాణమునకు చక్కని ఉదాహరణ.

ఒకటవ పటంలో చూపినట్లుగా క్షేత్ర స్థాయిలో దాదాపు ఒక లక్ష ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, 887 రాష్ట్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు, 768 ప్రాథమిక వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు మరియు వాటి 1091 శాఖలతో, పరిమాణాత్మకంగా సహకార పరపతి వ్యవస్థ దేశంలో చాలా పెద్ద వ్యవస్థ. అయితే ఈ సంస్థల సాంద్రత, అవి అందజేసే పరపతి, వాటి పటిష్టత మరియు నాణ్యాతలలో ప్రాంతీయ వ్యత్యాసాలు ఉన్నాయి.

గ్రామీణ పరపతి రంగంలో 1969 వరకు సహకార వ్యవస్థ ఏకస్వామ్యం ఉన్నది. స్వాతంత్రానంతరం, ప్రభుత్వ భాగస్వామ్యం, రిజర్వు బ్యాంకు, నాబార్డు మున్నగు జాతీయ సంస్థల కృషితో గ్రామీణ పరపతి రంగంలో సహకార పరపతి వ్యవస్థ చాలా ప్రగతి సాధించినది. గ్రామీణ పరపతిలో 1951 - 52 నాటికి సహకార పరపతి వ్యవస్థ అందజేసిన ఋణాల శాతం కేవలం 3.1 మాత్రమే కాగా, 1961 - 62లో 15.5 శాతానికి, 1971 - 72లో 20.1 శాతం,

1980 - 81లో 28.6 శాతం వరకు పెరిగినది. అయితే 1991 - 92లో తిరిగి 21.6కు తగ్గినది. మార్చి 31, 2003 నాటికి సహకార పరపతి వ్యవస్థ వ్యవసాయరంగానికి దాని అనుబంధ కార్యకలాపాలకు రూ॥ 24, 310 కోట్లు అందజేసింది. అయితే మొత్తం సంస్థాపర ఋణ వితరణ రూ॥ 70,810 కోట్లలో సహకార వ్యవస్థ అందించిన ఋణాల శాతం 34.31గా ఉన్నది.

స్వల్పకాలిక ఉత్పత్తి ఋణ వితరణలో సహకార పరపతి వ్యవస్థ అందించిన పరపతి 44 శాతం కాగా, మధ్య మరియు దీర్ఘ కాలిక ఋణాలలో 17 శాతంగా ఉన్నది.

సహకార పరపతి వ్యవస్థ స్వాతంత్ర్యానంతరం బాగా పురోభివృద్ధి చెంది. గ్రామీణ ఋణ వితరణకు ఎంతో దోహదం చేసినది. అయితే అభివృద్ధితోపాటు, అనేక లోపాలు, సమస్యలు చోటు చేసుకోవటంతో వీటి ప్రాముఖ్యత, వాణిజ్య బ్యాంకులతో పోల్చి చూచిన యెడల తగ్గినదని చెప్పవచ్చును. అధిక స్థాయిలో అప్పుల బకాయిలు, నిరర్ధక ఆస్తులు, ప్రభుత్వ నియంత్రణ, రాజకీయీకరణం (Politicisation). ఎన్నికలు వాయిదా వేయుటం మున్నగునవి, ప్రస్తుతం ఈ వ్యవస్థ దుస్థితికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చును. దీనికో తోడు సరైన పరిపాలన లేకపోవటం, వీటి నిర్వహణ పట్ల సభ్యులలో నిర్లిప్తత, ఈ వ్యవస్థ బలహీనపడుటకు కారణభూతాలుగా చెప్పవచ్చును.

2. **వాణిజ్య బ్యాంకులు - గ్రామీణ పరపతి :-** బ్యాంకులు జాతీయం చేయుటకు ముందు గ్రామీణ పరపతిలో వాణిజ్య బ్యాంకుల పాత్ర లేదని చెప్పవచ్చును. అయితే జాతీయకరణ పిమ్మట, గ్రామీణ శాఖలు విస్తరించటం, వ్యవసాయాధికారులను నియమించటం, మరియు ప్రత్యేక వ్యవసాయాభివృద్ధి శాఖలు నెలకొల్పటం ద్వారా గ్రామీణ పరపతిలో క్రియాశీలక భాగస్వామిగా ఎదగటానికి వాణిజ్య బ్యాంకులు కృషి చేసాయి.

బ్యాంకులు జాతీయం చేసే నాటికి అనగా 1969 జూలై నాటికి ఈ బ్యాంకుల గ్రామీణ శాఖలు దేశం మొత్తం మీద కేవలం 1833 మాత్రమే కాగా 2002 మార్చి 31వ తేదీ నాటికి ఈ శాఖల సంఖ్య 32, 460కి పెరిగింది. అదే విధంగా, 1969 జూన్ నాటికి వాణిజ్య బ్యాంకులు 0.2 మిలియన్ల మంది గ్రామీణులకు రూ॥ 160 కోట్లు మాత్రమే అప్పు ఇవ్వగా 2002 మార్చి నాటికి 16 మిలియన్ల మంది వ్యవసాయదారులకు రూ॥ 63,080 కోట్ల ఋణాలు అందజేస్తాయి.

వాణిజ్య బ్యాంకులు వ్యవసాయదారులకు నేరుగా ఋణాలు అందజేయడంతో పాటు, పరోక్షంగా వ్యవసాయరంగానికి సేవలందించే ఉత్పాదకాల పంపిణీదారులకు ఋణ సదుపాయాలు అందజేస్తున్నాయి. వీరితో పాటు, జిల్లా సహకార బ్యాంకులు ఆర్థికంగా బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు కూడా బ్యాంకులు ఋణ సదుపాయం అందజేసేవి. వ్యవసాయ ఉత్పాదకాల డీలర్లతో పాటు, మార్కెటింగ్, ప్రాసెసింగు, పాల పరిశ్రమ, కోళ్ళ పెంపకం, చేపల పెంపకం మున్నగు కార్యకలాపాలకు కూడా ఋణ సదుపాయం అందిస్తున్నాయి.

వ్యవసాయదారులలో సన్నకారు, చిన్న రైతులు అధికంగా ఉన్నందున వారికి 'చిన్న రైతుల అభివృద్ధి సంస్థల' (small farmer's development agencies) ద్వారా అనువైన పథకాలను తయారు చేసి వారికి వాణిజ్య బ్యాంకులు ఋణ సదుపాయం అందజేసాయి. పేదరిక నిర్మూలనకు ఏర్పాటు చేసిన 'సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం' (Integrated Rural Development Programme) క్రింద దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి పాడి పశువులు, వ్యాపారాలు చేసుకొనుటకు, షాపులు పెట్టుకొనుటకు ఈ బ్యాంకులు ఆర్థిక సహాయం చేసేవి. అయితే ఈ బ్యాంకులు సహకార వ్యవస్థ బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఆ లోటు తీర్చలేకపోయాయి. ఇవి కూడా సహకార

సంఘాలు, బ్యాంకులు ఉన్నచోట, వ్యవసాయ రంగం అభివృద్ధి గాంచిన దక్షిణాది మరియు పశ్చిమ రాష్ట్రాలలోనే వాటి వ్యవసాయ పరపతి కార్యకలాపాలు సాగించాయి.

వ్యవసాయ, గ్రామీణ రంగాలకు వాణిజ్య బ్యాంకులు పరపతి సేవలను పెంచినప్పటికీ చాలా అపరిష్కృత సమస్యలు ఉన్నాయి. భారత వ్యవసాయరంగ పరపతి అవసరాలు రానున్న కొద్ది సంవత్సరాలలో దాదాపు రూ॥ 100,000 కోట్లుగా అంచనా వేయబడింది. పరిమాణాత్మకం గానే కాక 5,50,000 గ్రామాలలో ఉన్న అసంఖ్యాక సన్నకారు, చిన్న రైతులకు ఋణాలు అందచేయుటకు ప్రస్తుతం ఉన్న గ్రామీణ శాఖలు సరిపోవు. అంతేకాక చిన్న చిన్న ఋణాల బట్వాడా తిరిగి వసూలు చేయటంలో ఖర్చులు అధికంగా ఉంటాయి. ఇదీ గాక ఋణాల బకాయిలు, నిరర్థక ఆస్తులు, పరపతి వితరణకు మేళాలు గ్రామీణ శాఖల మనుగడకు సవాళ్ళుగా మారాయి. వీటి నీలి నీడలు గ్రామీణ శాఖల మీద గ్రామీణ పరపతి మీద పడినాయి. ఉదాహరణకు 1994 మార్చిలో 33,126 గ్రామీణ శాఖలు ఉండగా, మార్చి 31 2003 నాటికి వీటి సంఖ్య 32, 244కు తగ్గినది. అదే విధంగా వ్యవసాయ ఋణాల ఖాతాలు 1995 మార్చిలో 213 మిలియన్లు ఉండగా మార్చి 2003 నాటికి 168 మిలియన్లకు తగ్గాయి. బ్యాంకుల మొత్తం ఋణ నిల్వలలో వ్యవసాయ నిల్వల శాతం 1977లో 16.3 ఉండగా మార్చి 31, 2003 నాటికి ఈ శాతం 15.3కి తగ్గినది. బ్యాంకింగు రంగ సంస్కరణల అనంతరం అనగా 1990 నుంచి పరిమాణాత్మకంగా బ్యాంకులు వ్యవసాయ మరియు గ్రామీణ రంగాలకు అందజేస్తున్న ఋణ సహాయం పెరిగినప్పటికీ, అవి నేరుగా వ్యవసాయదారులకిచ్చే ఋణాలు, సన్నకారు మరియు చిన్న రైతులకు ఇచ్చే ఋణాల పెరుగుదల తగ్గినది. ఉదా॥ బ్యాంకులు నేరుగా ఇచ్చే ఋణాల వార్షిక పెరుగుదల రేటు సన్నకారు రైతుల విషయంలో 1980లో ఉన్న 18.1 శాతం నుంచి 1990లో 13 శాతానికి తగ్గగా, అదే కాలంలో చిన్న రైతుల విషయంలో ఈ పెరుగుదల రేటు 15.1 నుంచి 11.0 శాతానికి తగ్గినది. బ్యాంకులు ప్రాధాన్యతా రంగానికి ఇచ్చే పరపతిని, గ్రామీణ సేవా పథకాల నిధిలో డిపాజిట్లు చేయుటకు అనుమతించటం పై తగ్గుదలకు ప్రధాన కారణం.

ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో రైతులు ముఖ్యంగా సన్నకారు, చిన్న రైతులు, కౌలుదార్లు వడ్డీ వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీ పై ఋణాలు తీసుకొని ప్రకృతి వైపరీత్యాలు, మార్కెట్ అనిశ్చితం కారణంగా, ఋణాలను తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవటం అందరికీ తెలిసిన విషయమే. దీనిని బట్టి సంస్థాపర ఋణ విస్తరణ రైతాంగ అవసరాల మేరకు అందటం లేదని ఋజువయింది. ఈ సమస్య నివారణకు ప్రభుత్వాలు, రిజర్వు బ్యాంకు వారు బ్యాంకు అధ్యక్షులకు, ఉన్నతాధికారులకు అందజేసే మార్గదర్శక సూత్రాలు, వ్యవసాయ పరపతి విస్తరణకు అనుకున్నంతగా అందటం లేదు. గ్రామీణ పరపతికి సంబంధించి అన్ని స్థాయిల బ్యాంకు సిబ్బంది వైఖరులలో నిర్దిష్ట మార్పు రానిదే, బ్యాంకుల మంచి గ్రామీణ రంగానికి తగినంత పరపతి విస్తరణ జరగటం సాధ్యపడదు.

3. **ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు - గ్రామీణ పరపతి :-** 20 సూత్రాల ఆర్థిక పథకంలో భాగంగా గ్రామీణ ఋణగ్రస్థతను రూపుమాపి బలహీన వర్గాల పరపతి అవసరాలను ఆదుకొనుటకు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వర్కింగ్ గ్రూపు ఆన్ రూరల్ బ్యాంక్సు (1975) వారి సిఫారసు మేరకు ఏర్పాటు చేయబడినవి. గ్రామీణ పేదలకు, తక్కువ ఖర్చుతో, వారి స్థాయికి అందుబాటులో ఉండి వారు తడబాటు లేకుండా వెళ్ళగలిగిన పరపతి సంస్థ అవసరం అని ఆ వర్కింగ్ గ్రూపు అభిప్రాయపడింది. సహకార సంఘాల వలె గ్రామీణ పరిస్థితుల పై అవగాహన, స్థానిక సంస్థ అనే భావన, స్థాపించిన మాతృ వాణిజ్య బ్యాంకుల వ్యాపార దక్షత మరియు ఆధునికతల మేలు కలయిక, గ్రామీణ బ్యాంకులు. పేదలకు పరపతి అందజేయుటకు అనువైన సంస్థలుగా భావించి వాటిని ఏర్పాటు చేయటం జరిగింది. స్థానిక ప్రజలు, వారి అవసరాలు, సమస్యలు, పరిమితులు తెలిసిన స్థానికులనే సిబ్బందిగా చేర్చుకొనుటకు కూడా నిర్ణయం జరిగినది.

ప్రథమంగా ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకును అక్టోబరు 2వ తేదీ 1975 సం॥లో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్, గోరఖ్ పూర్, హర్యానా రాష్ట్రంలోని భివాని, రాజస్థాన్‌లోని జయపూర్, పశ్చిమ బెంగాలులోని మాల్దా జిల్లాలలో ఏర్పాటు చేసారు. ఒక కోటి రూపాయల మూలధన పరపతిలో రూ॥ 25 లక్షలు చెల్లించబడిన మూలధనంతో ఈ బ్యాంకులను ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకుల షేరు ధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం, మిగిలిన 35 శాతాన్ని మాతృ బ్యాంకు (sponsor bank) పెట్టుబడి పెడతాయి.

సాధారణంగా ఈ బ్యాంకుల వ్యాపార విస్తీర్ణం ఒకటి లేక ఎక్కువ జిల్లాలకు విస్తరించి ఉంటుంది. ఈ బ్యాంకులు ఋణాలను కేవలం సన్నకారు, చిన్న రైతులకు, గ్రామీణ చేతి వృత్తుల వారికి, వ్యవసాయ కూలీలు, ఇతర బలహీన వర్గాలకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. అయితే కొద్ది సం॥ల తర్వాత వీటి వికసనశీలత (viability) దృష్ట్యా ఇతరులకు కూడా కొంత మేరకు సేవలు అందించటానికి అనుమతించుట జరిగినది. ఈ సంస్థలు పటిష్టంగా పని చేయుటకు మాతృ సంస్థ మరియు రిజర్వు బ్యాంకు వారు అనేక రాయితీలు కల్పించారు. ఉదాహరణకు మాతృ సంస్థ 8.5 శాతం ఋణం అందజేసి, పరిపాలన సిబ్బంది మరియు ఆర్థిక సహాయం అందజేయగా రిజర్వు బ్యాంకు వారు రొక్కపు నిల్వల నిష్పత్తిని 3 శాతం, చట్ట నిబంధ ద్రవ్యత్వ శాత నిష్పత్తిని 25 శాతం మేరకు అనుమతించగా, నాబార్డు పునఃధన సహాయం అందజేస్తుంది.

ప్రస్తుతం దేశంలో ఉన్న 196 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 23 రాష్ట్రాలలో ఉన్నవి. మార్చి 31వ తేదీ 2002 నాటికి ఈ బ్యాంకుల శాఖలు 14,390 గానూ, ఖాతాదారుల సంఖ్య 50 లక్షలకు చేరింది. ఈ బ్యాంకులు ఈ క్రింది విధంగా మార్చి 31వ తేదీ 2002 నాటికి ఋణాలు అందజేసినవి:

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఇచ్చిన ఋణాలు**

**మార్చి 31 వ తేదీ 2002 నాటికి**

**(రూ॥ కోట్లలో)**

| ఋణ వివరణ | ఇచ్చిన మొత్తం |
|---|---|
| స్వల్ప కాలిక ఉత్పత్తి ఋణాలు | 3812 |
| వ్యవసాయ మూలధన ఋణాలు | 782 |
| గ్రామీణ చేతివృత్తుల వారికి | 198 |
| గ్రామీణ వ్యాపారం | 1279 |
| ఇతరములు | 4500 |
| మొత్తం బట్వాడా చేసిన ఋణాలు | 10571 |

గ్రామీణ బ్యాంకులు బలహీన వర్గాలకు పరపతి అందజేయుటలో వాటి లక్ష్యాలు చాలా వరకు చేరుకున్నట్లుగా 1989 - 90లో రిజర్వు బ్యాంకు అభిప్రాయం వ్యక్తం చేయింది. అయితే వాస్తవానికి ఈ బ్యాంకులు నిర్వహణలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాయి. నిర్మాణ పరంగా పరిమిత వ్యాపార ప్రదేశం, బలహీన వర్గాలకు చెందిన ఖాతాదారులు, పెరుగుతున్న బకాయిలు, నిరర్థక ఆస్తులు, చాలా బ్యాంకులను నష్టాల వూబిలోకి దించాయి. ఉదాహరణకు 1994 - 95లో 196 బ్యాంకులలో 150 బ్యాంకులు అయిదు సంవత్సరాలు వరుసగా నష్టాలలో ఉన్నట్లు తేలింది. సిబ్బందికి తగిన శిక్షణ లేకపోవటం, పరిపాలనాపర లోపాలు కూడా పై స్థితికి కారణంగా చెప్పవచ్చును. ఈ బ్యాంకుల పునరుద్ధరణకు, భారత ప్రభుత్వం, నాబార్డు వారు అనేక పథకాలు రూపొందించి అమలు చేసారు. ఈ చర్యల ఫలితంగా ప్రస్తుతం 196 బ్యాంకులలో 167 లాభాలతో నడుస్తున్నవి.

## 9.7 లీడ్ బ్యాంకు పథకము (Lead Bank Scheme) :-

1969వ సం॥లో బ్యాంకులు జాతీయం చేసిన తరువాత చాలా సంవత్సరాలకు ఈ పథకం ప్రవేశ పెట్టబడినది. 1978వ సం॥లో లీడ్ బ్యాంకు స్కీమును ప్రవేశ పెట్టినప్పటి నుంచి వార్షిక ప్రణాళికలను, జిల్లా పరపతి ప్రణాళికలను తయారు చేయుట మొదలైనవి. ఈ పథకంలో జిల్లాకొక బ్యాంకు లీడ్ బ్యాంకుగా ఉండి జిల్లాలో గల అన్ని బ్యాంకులను సమన్వయ పరచి, బ్రాంచి విస్తరణ కార్యక్రమమును, పరపతి అవసరాలు తీర్చేటందుకు కావలసిన ప్రణాళికలు తయారుచేసి అమలుపరచెడివారు. లీడ్ బ్యాంకుగా జిల్లాలోని ఒక ప్రముఖ వాణిజ్య బ్యాంకును - ఆ జిల్లాలో అత్యధిక శాఖలు ఉన్న బ్యాంకును ఎంపిక చేస్తారు.

జిల్లా స్థాయిలో ఋణ వితరణకు, వివిధ బ్యాంకింగు సంస్థలను ప్రభుత్వ సమన్వయంలో ముందుకు నడిపించడానికి, జిల్లా అభివృద్ధికి అడ్డుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత సంస్థ పై ఒత్తిడి తెచ్చి సమస్యల నివారణకు ఈ పథకం కొంతమేరకు తోడ్పడుతుంది. దీనితోపాటు బ్యాంకు శాఖల విస్తరణ నియంత్రణ, మార్గదర్శకత్వాన్ని కూడా పటిష్టం చేయుటకు ఈ పథకం దోహదం చేస్తుంది.

అయితే ఈ పద్ధతిలో ఏ బ్యాంకు, ఏ ప్రదేశంలో ప్రాధాన్యతా రంగానికి అభివృద్ధి కార్యక్రమములకు పరపతి నందించవలెనో నిర్దిష్టముగ లేనందున కొన్ని గ్రామములు ఏ విధమైన సహాయము పొందకుండాను, కొన్ని గ్రామములకు అనేక బ్యాంకుల ద్వారా సహాయము పొందుట జరిగినది. అదే కాకుండా కేవలం ఈ పథకంలో అప్పులు సరఫరా చేయుట మాత్రం జరిగినది గాని, అట్టి అప్పులనిచ్చుట వల్ల సదరు ఏరియాను అభివృద్ధి చేయుటకు కావలసిన సామర్థ్యము వున్నదీ లేనిదీ గమనించలేదు. దీనివలన బ్యాంకులు అప్పులు అందించినందువల్ల సహజ సంపదలను, వనరులను వెలికి తీయుటకు, అభివృద్ధి చేయుటకు ఆశించినంతగా ఉపయోగపడలేదు. జిల్లా పరపతి ప్రణాళికలో పరపతేతర సౌకర్యముల లభ్యత, అనుకూల వాతావరణం మొదలుగా గల విషయములను గురించి ఆలోచనలోనికి తీసుకోలేదు. దీనికంతకు జిల్లా యొక్క సమగ్రమైన అభివృద్ధి ప్రణాళిక లేకపోవుటయేనని గ్రహింపబడినది.

పై అనుభవాల దృష్ట్యా 1987వ సం॥లో రిజర్వు బ్యాంకు గవర్నరు గారు జాతీయం చేయబడిన బ్యాంకుల యాజమాన్యములను వివిధ జిల్లాలలో సర్వే జరుపవలసినదిగా సూచించారు. ఈ సర్వే పని తీరును బ్యాంకు అధ్యక్షుల సెమినార్‌లో చర్చించి సర్వీసు ఏరియా పథకమును అమలు చేయవలసినదిగా సిఫార్సు చేసారు. ఈ పద్ధతిలో ప్రతి బ్యాంకు బ్రాంచి కొన్ని గ్రామముల సముదాయమునకు, సామర్థ్యమును బట్టి పరపతిని ముందుగా కనుగొనుట ఆ సర్వీసు ఏరియా బ్రాంచి బాధ్యత అయి ఉన్నది. ఈ పద్ధతిలో సదరు బ్రాంచి తమ గ్రామములొక్కొక్క దానికి పరపతి ప్రణాళికను, సామర్థ్యాన్ని, అనుకూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రూపొందించి, దానిని అమలు జరిగేలా చూస్తూ అమలులో జరిగే అభివృద్ధిని మూడు నెలలకొకసారి సమీక్ష చేస్తూ ఉండాలి. అటువంటి పరపతి ప్రణాళికను సంవత్సరమునకొకసారి తయారు చేయాలి.

## 9.8 వ్యత్యాప / అసంతులిత వడ్డీ రేట్ల పథకం (Differential Rates of Interest Scheme) :-

20 సూత్రాల పేదరిక నిర్మూలనా పథకంలో భాగంగా ఈ వ్యత్యాస వడ్డీ రేట్ల పథకం 1972లో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టినది. ఈ పథకమును దేశంలోని అన్ని షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు అమలు చేస్తున్నాయి. ఈ పథకం క్రింద, ఉత్పత్తి తదితర లాభసాటి వ్యాపకాలు చేపట్టిన బలహీన వర్గాల వారికి సం॥కి 4 శాతం వడ్డీ పై బ్యాంకులు ఋణ సహాయం చేస్తాయి. ఈ పథకంలో బ్యాంకులు వాటి గత సం॥ అడ్వాన్సులలో కనీసం 1 శాతం అడ్వాన్సులను ఈ పథకం క్రింద అడ్వాన్సు చేయాలి. ఈ అడ్వాన్సులలో 2/3వ వంతు గ్రామీణ మరియు అర్థ - గ్రామీణ శాఖల ద్వారా అడ్వాన్సు చేయాలి. ఈ పథకంలో ఋణాలు పట్టణ వాసులయితే వార్షిక ఆదాయం రూ॥ 7200లు, గ్రామీణులు అయితే రూ॥ 6200కు మించని వారికి మాత్రమే ఇవ్వాలి. మార్చి 31, 2003 నాటికి ఈ పథకం క్రింద బ్యాంకులు ఋణాలుగా ఇచ్చిన నిల్వలు రూ॥ 300 కోట్లు కాగా, లబ్దిదారులు 3.70

మంది ఉన్నారు. ఇదే కాలానికి ఈ పథకం క్రింద బ్యాంకులు క్రితం సంుము వాటి మొత్తము అడ్వాన్సులలో 0.08 శాతం మాత్రమే ఇచ్చాయి. అంటే బ్యాంకింగు సంస్కరణల తరువాత ఈ పథకం అమలులో బ్యాంకులు పూర్వపు శ్రద్ధ కనబరచుట లేదని తెలియుచున్నది.

ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి 1999 మార్చి వరకు బ్యాంకులు ఈ పథకం క్రింద ఇచ్చిన అడ్వాన్సులు, లబ్దిదారుల సంఖ్య, మున్నగు వివరాలు ఈ క్రింది పట్టికలో చూపబడినవి.

**పట్టిక - 2**

**వ్యత్యాస వడ్డీ రేట్ల పథకం (DRI Scheme) క్రింద**

**జాతీయ బ్యాంకులు ఇచ్చిన ఋణాలు, ఖాతాదారుల వివరాలు**

1992 - 1999

| డిశంబరు చివరకు | ఖాతాదారుల సంఖ్య (000'లో) | ఋణాల నిల్వలు మొత్తం రూ॥ కోట్లలో | గత సం॥ ఇచ్చిన అడ్వాన్సులలో ఈ పథకం క్రింద ఇచ్చిన అడ్వాన్సుల శాతం |
|---|---|---|---|
| 1972 | 26 | 0.87 | 0.02 |
| 1975 | 465 | 20.99 | 0.31 |
| 1980 | 2510 | 193.56 | 1.04 |
| 1985 | 4318 | 462.70 | 1.10 |
| 1990 మార్చి | 4229 | 703.59 | 0.89 |
| 1998 మార్చి | 905 | 544.00 | 0.28 |
| 1999 మార్చి | 729 | 485.00 | 0.21 |

ఈ పథకం క్రింద బ్యాంకింగు రంగం అడ్వాన్సులు 1980 నాటికి నిర్ణయించబడిన 1 శాతానికి కొంచెం పైగానే ఉన్నాయి. 1990 వరకు ఈ స్థితిలో కొనసాగినదని చెప్పవచ్చును. 1990లో ఈ పథకం క్రింద షెడ్యూల్ట్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల లబ్దిదారులకు రూ॥ 335.85 కోట్లు అనగా 47.7 శాతం ఋణాలు బ్యాంకులు ఇచ్చినవి. ఈ వర్గాల వారికి ఇవ్వవలసిన 40 సాతం కంటే, ఇచ్చిన ఋణాల శాతం ఎక్కువ. 1991 నుంచి బ్యాంకింగు రంగం సంస్కరణల ప్రారంభంలో ఈ పథకం క్రింద బ్యాంకులు వాటి మొత్తం అడ్వాన్సులలో ఇవ్వవలసిన 1 శాతం నిబంధనను అనుసరించుట లేదు. అంతేకాక రిజర్వు బ్యాంకు వారు ప్రతి ఏటా ప్రచురించే రిపోర్టు అన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్‌లో ఈ పథకాల సమీక్షను 1990 - 91 నుంచి చేయుటలేదు.

## 9.9 ఋణగ్రస్థ నివారణకు, పరపతి వితరణకు తీసుకోవలసిన చర్యలు :-

ఋణగ్రస్థత అనే సమస్య నివారించటానికి స్వల్ప కాలిక, దీర్ఘకాలిక పథకాలు చేపట్టటం ఎంతైనా అవసరం. ఈ భారం నుంచి వెంటనే ఉపశమనం కల్గించటానికి పాత బకాయిలను రద్దు చేయుట లేదా వాటి భారం తగ్గించుటకు చర్యలు తీసుకోవటం, వడ్డీ వ్యాపారుల మీద గ్రామీణులు పరపతికి ఆధారపడటాన్ని తగ్గించుటతో బాటు, కొత్త ఋణాల పై నియంత్రణ ఉండటం అవసరం.

పైనుదహరించినవి తాత్కాలికమయిన ఉపశమనాలు మాత్రమే. ఈ సమస్యకు అసలు కారణం, అతి చిన్న వ్యవసాయ కమతాలు, వర్షాధార వ్యవసాయం, వరదలు, కరవులు, పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు, మార్కెట్టులో ధరల అనిశ్చలత, దీనితో ప్రభుత్వం విద్య మరియు ఆరోగ్య, వైద్య రంగాలలో దాని పాత్రను తగ్గించుకోవటం, వ్యవసాయేతర ఉపాధి సౌకర్యాలు తగినంతగా లేకపోవటం ప్రధాన కారణాలు. ఈ సమస్యల నివారణకు పటిష్టమైన చర్యల ద్వారానే ఋణగ్రస్థతను నివారించుట సాధ్యపడుతుంది.

ఋణగ్రస్థ నివారణతో పాటు, పరపతి విస్తరణ చర్యలు తీసుకొంటేనే రైతాంగం వ్యవసాయోత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనటానికి వీలుంటుంది. ఈ క్రింది చర్యలు పరపతి వితరణకు దోహదం చేస్తాయి.

1. రైతుల పరపతి పరిమితులు నిర్ణయించేటప్పుడు వారి వ్యవసాయ ఖర్చులే కాక, కొంతమేర వినియోగ ఖర్చులను కూడా దృష్టిలో ఉంచుకోవాలి.
2. ఉత్పత్తి అవసరాలకే కాక, వ్యవసాయదారులకు మార్కెటింగ్ అవసరాలకు కూడా పరపతి అవసరం. ఇందు నిమిత్తం వారికి 'గిడ్డంగి రసీదు' (**Ware House Receipts**) ఆధారంగా పరపతి అందజేస్తే వారు తమ ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకు విక్రయించుకొని, ఋణ బాధలను అధిగమించగలగటానికి అవకాశం ఉంటుంది.
3. ప్రస్తుతం కౌలుదార్లకు వ్యవస్థా పరపతి సంస్థల నుంచి ఋణ సహాయం అందుట లేదు. కౌలుదారీ చట్ట సవరణ కాల వ్యయంతో కూడిన పని. అందువలన వీరిని కూడా స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఋణ సహాయం అందజేస్తే కొంతమేరకైనా వారి అవసరాలు తీర్చటానికి వీలవుతుంది.
4. అర్హులయిన వారందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చి పరపతి పరిమితులను కాలానుగుణంగా మార్పు చేయటం కూడా పరపతి వితరణకు, ఆ విధంగా ఋణభార విముక్తికి తోడ్పడుతుంది.
5. వ్యవస్థాపర పరపతి వ్యవస్థను ముఖ్యంగా సహకార వ్యవసాయ పరపతి వ్యవస్థను, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పటిష్టం చేయటం ద్వారాను పరపతి వితరణ పెంచుటకు వీలుపడుతుంది.

ప్రస్తుతం వ్యవస్థాపర వ్యవస్థలో, గ్రామీణ పరపతి వితరణలో వాణిజ్య బ్యాంకులు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. అయినప్పటికీ, బ్యాంకింగు రంగ సంస్కరణల తరువాత, ఈ సంస్థలు వ్యవసాయ రంగానికిచ్చే ఋణాల శాతం తగ్గింది. ఈ తగ్గుదలను అరికట్టుటకు వాటి అడ్వాన్సులలో 18 శాతం గ్రామీణ పరపతికి అందజేసిన యెడల, ఈ రంగానికి పరపతి బాగా మెరుగుపడుతుంది.

వ్యవసాయదారులను గ్రామ స్థాయిలో సంఘాలుగా లేక సమూహాలుగా ఏర్పాటు చేసి ఋణాల సద్వినియోగం, సకాలంలో తిరిగి చెల్లించవలసిన ఆవశ్యకత, అలా చేయని యెడల చివరకు నష్టపోయేది వారేనని, వారిలో అవగాహన తీసుకురావలసిన ఆవశ్యకత చాలా అవసరం. దీనితో పాటు ముఖ్యంగా, సహకార పరపతి సంఘాలలో సభ్యులను చైతన్యపరచి, సంఘ కార్యకలాపాలలో వారిని ఇతోధికంగా పాల్గొనేటట్లు చేసి వాటిని పటిష్టపరచి తద్వారా వారు మేలు పొందాలని, ఎవరో వచ్చి ఏదో చేస్తారని చూస్తూ ఉంటే వారికి, నిరాశ, నిస్పృహలే చివరకు మిగులుతాయని తెల్పి చెప్పాలి.

## 9.10 సారాంశము :-

గ్రామీణ రంగంలో పూర్వం కంటే ఋణగ్రస్థత బాగా పెరుగుతుంది. ఉత్పాదకాల ఖర్చులు, వినియోగ ఖర్చులు, విద్య, వైద్య, ఆరోగ్య సంబంధ ఖర్చులు పెరుగుటతో పాటు, ప్రకృతి వైపరీత్యాలు, ధరల అనిశ్చలత ఇందుకు కారణమయ్యాయి. ఈ ఋణ భారాలు, కొందరు అభాగ్యులను ఆత్మహత్యలకు కూడా పురికొల్పుతున్నాయి అనే విషయం అందరికీ తెలిసినదే. ప్రభుత్వం వారు ఋణ విమోచన చర్యలు చేపట్టి, వడ్డీ వ్యాపారస్థుల కార్యకలాపాల పై నియంత్రణ చేపట్టి వ్యవస్థాగత పరపతి పెంపు చేసే

చర్యలు చేపట్టారు. అయితే అంతిమంగా ఈ సమస్య పరిష్కారం రైతుల ఆదాయాలు పెరుగుట పై ఆధారపడుతుంది. గాన ఈ దిశగా చర్యలు అవసరం ముఖ్యంగా వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు గ్రామాలలో కల్పించటం ఎంతో అవసరం.

వ్యవసాయానికి కవసరమయిన స్వల్ప, మధ్య మరియు దీర్ఘ కాలిక ఋణాలను వ్యవస్థాపరంగా వితరణ చేసి, వడ్డీ వ్యాపారుల ప్రాబల్యాన్ని గ్రామీణ రంగంలో రూపుమాపుటకు స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొని, వివిధ పథకాలు రూపొందించింది. ఈ చర్యల ఫలితంగా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల ప్రాబల్యానికి అడ్డుకట్ట వేయటం జరిగింది. బలహీన వర్గాల వారికి పరపతి సహాయం అందజేసే నిమిత్తం 1972లో వ్యత్యాస వడ్డీ రేట్ల పథకం, 1995లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేయుటం జరిగింది.

సహకార పరపతి సంస్థ పెరుగుతున్న వ్యవసాయ మరియు గ్రామీణ రంగ అవసరాలు తీర్చలేదని నిర్థారించుకొని 1969 నుంచి బహుళ సంస్థ విధానమును ప్రవేశ పెట్టుట జరిగినది. ప్రస్తుతం, గ్రామీణ పరపతిలో సింహ భాగాన్ని సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు సమకూర్చుతున్నాయి. ఈ కార్యనిర్వహణా భారంలో ఈ సంస్థలు కూడా ఆటుపోట్లకు గురి అయి నష్టాలను చవిచూడటం, నిరర్థక ఆస్తులు, బకాయిలు పెరగటం ద్వారా వాటి పరపతి విస్తరణ సామర్థ్యం తగ్గిపోయింది. ఈ సంస్థల సమస్యల నివారణకు ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి, నిరంతర పరపతి విస్తరణ కృషి చేస్తుంది. ఈ చర్యలు కాలక్రమేణా సత్ఫలితాలనిస్తాయని ఆశిద్దాం.

## 9.11 ముఖ్య పదాలు :-

**ఋణగ్రస్థత** - ఎల్లప్పుడు అప్పులలో ఉండుట

**స్వల్పకాలిక పరపతి** - స్వల్ప వ్యవధి పరపతి - అనగా 12 మాసముల కాల పరిమితితో అందజేసే పరపతి

**మధ్యకాలిక పరపతి** - మధ్య వ్యవధి పరపతి - 12 మాసాలకు మించి 5 సం॥రాల లోపు కాల పరిమితితో కూడినది.

**దీర్ఘకాలిక పరపతి** - దీర్ఘ వ్యవధి పరపతి - 5 సం॥లకు మించి 20 సం॥ల లోపు కాలపరమితితో కూడినది

**లీడ్ బ్యాంకు పథకం** - 1978లో జిల్లా స్థాయిలో పరపతి ప్రణాళికలు తయారు చేసి, బాంకు శాఖల విస్తరణ కార్యక్రమములను సమన్వయపరచి పరపతి అవసరాలు తీర్చుటకు ఉద్దేశించిన పథకము

**వ్యత్యాస వడ్డీ రేటు పథకం** - 1972లో బలహీన వర్గాలకు అతి తక్కువ వడ్డీతో (4 శాతం) బ్యాంకు ఋణాలు అందించుటకు ఏర్పాటు చేసిన పథకం

**వికసన శీలత (viability)** - నిర్వహణ ఖర్చులకు తగిన ఆదాయం ఉండటం

## 9.12 స్వయం సమీక్షా ప్రశ్నలు :-

1. గ్రామీణ ఋణగ్రస్థతకు గల కారణములు వివరించి, వాటి నివారణోపాయమునకు చర్యలు సూచించుము.
2. వ్యవసాయ పరపతిని వర్గీకరించి, వ్యవసాయానికి వాటి ప్రాధాన్యతను తెలియజేయుము.
3. వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి రంగాలలో వ్యవస్థాగత సంస్థల పాత్రను కూలంకషముగా తెలియజేయుము.
4. గ్రామీణ పరపతిలో ప్రస్తుత తీరుతెన్నులను పేర్కొని, ఋణగ్రస్థ నివారణకు, పరపతి వితరణకు తగు సూచనలు తెలుపుము.

## 9.13 చదువదగిన గ్రంథాలు :-


1. నాబార్డు 2003 - NABARD and Rural Credit 2003
2. నాబార్డు 2003 - NABARD's Annual Report 2002 - 2003


ఆచార్య. ఆర్.యమ్. మోహనరావు

పాఠం - 10

# గ్రామీణ పరపతి - జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బాంకు పాత్ర

## 10.0 లక్ష్యం :-

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత ఈ క్రింది విషయాలను తెలుసుకోగలరు. అవి

- నాబార్డు లక్ష్యములు
- సంస్థాగత గ్రామీణ పరపతి వ్యవస్థలో నాబార్డు పాత్ర
- నాబార్డు నిర్మాణము, ప్రకార్యాలు మరియు గ్రామీణ పరపతి వ్యవస్థను పటిష్టపరచుటకు ఈ సంస్థ ఎలా కృషి చేస్తున్నది?
- నాబార్డు నిధులు ఏమిటి? ఆ నిధులను జాతీయ బాంకు ఎలా వినియోగిస్తున్నది ?

## విషయసూచిక :-


10.1 ఉపోద్ఘాతము

10.2 జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బాంకు - లక్ష్యములు

10.3 నాబార్డ్ నిర్మాణము

10.4 నాబార్డ్ ప్రకార్యములు

10.4.1 పరపతి సంబంధ ప్రకార్యాలు

10.4.2 ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంబంధ ప్రకార్యాలు

10.4.3 వ్యవసాభివృద్ధి మరియు పర్యవేక్షణా ప్రకార్యాలు

10.4.4 సలహా సంప్రదింపు సేవలు

10.5 నాబార్డ్ నిధులు

10.6 సారాంశము

10.7 ముఖ్య పదాలు

10.8 స్వయం సమీక్షా ప్రశ్నలు

10.9 చదువదగిన గ్రంథాలు

## 10.1 ఉపోద్ఘాతము :-

నాబార్డు ఏర్పడక ముందు గ్రామీణ పరపతికి సంబంధించిన అనేక విషయాలు భారతీయ రిజర్వు బ్యాంకులోని వ్యవసాయ పరపతి శాఖ ఆధీనంలో జరిగేవి. దేశ కేంద్ర బ్యాంకు అయిన భారతీయ రిజర్వు బ్యాంకు తన దృష్టిని గ్రామీణ పరపతి పై సారించుట కష్టము గావున, జాతీయ వ్యవసాయ బ్యాంకు ఆవశ్యకత పై పలు సంఘాలు/కమిటీలు దృష్టి సారించాయి. ప్రథమంగా 'జాతీయ వ్యవసాయ కమీషను' (National Commission Agriculture) 1976 లో ఒక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకును రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించినది. 1979 లో బి. శివరామన్ గారి నేతృత్వంలో ఏర్పాటయిన 'వ్యవస్థాగత వ్యవసాయ పరపతి మరియు గ్రామీణాభివృద్ధి సమీక్షా సంఘం' (Committee to Review Institutional Credit for Agriculture and Rural Development) ఆనాటి పరిస్థితులు, అనగా సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం, గ్రామీణ పరపతిలోని లోపాలు, గ్రామీణ పరపతి సమస్యలను బృహత్తరమైన గ్రామీణాభివృద్ధిలో అనుసంధానించటం, మరియు గ్రామీణ పరపతి పై పూర్తి దృష్టిని సారించే ఏకైక వ్యవస్థ ఆవశ్యకతను దృష్టిలో నుంచుకొని 'జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు' ఏర్పాటును ప్రతిపాదించినది. భారత ప్రభుత్వం, పై కమిటీ ప్రతిపాదనలను 1981 లో ఆమోదించినది. 1982 జూలై 12వ తేదీన పార్లమెంటు చేసిన చట్టం ద్వారా జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బాంకు స్థాపించబడినది. ఈ బ్యాంకు జూలై 15 1982 నాటి నుంచి కార్యకలాపాలను ప్రారంభించినది. ఈ బ్యాంకు క్రితంలో అగ్రికల్చరల్ రిఫైనాన్స్ కార్పోరేషన్ (ఎ. ఆర్.డి.సి.) ప్రకార్యములతో పాటు, రిజర్వు బ్యాంకులోని వ్యవసాయ పరపతి శాఖను కూడా అనుసంధానము చేసుకొనెను. రిజర్వు బ్యాంకులోని వ్యవసాయ పరపతి శాఖకు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు వాణిజ్య బ్యాంకులకు రిజర్వు బాంకు అందజేయు పునః ధనం (Refinance) సమకూర్చే బాధ్యత ఉండేది.

నాబార్డుకు రిజర్వు బ్యాంకుతో నిర్మాణ సంబంధ అనుబంధం ఉంది. నాబార్డు షేరు ధనంలో రిజర్వు బ్యాంకుకు సగం వాటా ఉండగా, మిగతా సగం వాటా భారత ప్రభుత్వానిది. నాబార్డు పాలక వర్గంలో ముగ్గురు రిజర్వు బ్యాంకు కేంద్ర పాలక వర్గ సభ్యులు ఉంటారు. వారిని రిజర్వు బ్యాంకు నియామకం చేస్తుంది. అంతేకాక నాబార్డు అధ్యక్ష పదవికి రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నరులను సర్వ సాధారణంగా నియమిస్తారు. అయితే ప్రస్తుతం నాబార్డు అధ్యక్షురాలు శ్రీమతి రంజనా కుమార్ ఈ పదవి చేపట్టక ముందు ఇండియన్ బ్యాంకు అధ్యక్షురాలుగా పని చేసారు.

## 10.2 నాబార్డు లక్ష్యములు :-

నాబార్డు ప్రధాన లక్ష్యాలను నాలుగుగా చెప్పవచ్చును. అవి -


1. గ్రామీణాభివృద్ధికవసరమైన ఉత్పత్తి లేక పంట ఋణాలు మరియు దీర్ఘ కాలిక ఋణాలు అందజేసే అర్హత కలిగిన బ్యాంకింగు సంస్థలకు అనగా, రాష్ట్ర సహకార భూమి అభివృద్ధి బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు పునః ధనం / రీ ఫైనాన్స్ సమకూర్చుట.
2. గ్రామీణ పరపతి వ్యవస్థను పటిష్ఠ పరచుటకు అవసరమయిన సంస్థలను స్థాపించుట, అందుకవసరమయిన పునరావాస పథకాలు, శిక్షణా కార్యక్రమాలు, పరపతి సంస్థల పునర్నిర్మాణ పథకములను రూపొందించుట.
3. క్షేత్ర స్థాయి అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నమయిన వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచుట మరియు గ్రామీణ పరపతి విధానాల రూప కల్పనలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వు బ్యాంకు మున్నగు ఇతర జాతీయ సంస్థలతో సంబంధాలు కొనసాగించుట.
4. నాబార్డు పునః ధనం సమకూర్చిన పథకాలను పరిశీలించుటతో బాటు మూల్యాంకన చేయుట (Evaluation)

## 10.3 నాబార్డు నిర్మాణము :-

నాబార్డు ప్రధాన కార్యాలయం ముంబాయిలో ఉన్నది. పోర్టు బ్లెయిర్ మినహాయించి అన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నవి. నాబార్డు పాలక వర్గంలో కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల ప్రతినిధులు (గ్రామీణాభివృద్ధి), బ్యాంకింగు డిపార్టుమెంటు రిజర్వు బ్యాంకు ప్రతినిథులతో పాటు, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్తలకు కూడా ప్రాతినిధ్యం ఉన్నది. పాలకవర్గం నిర్ణయాల మేరకు, అధ్యక్షుడు, పరిపాలనాధికారి నాబార్డు కార్యకలాపాలను నిర్వహిస్తారు. వీరికి సహాయంగా కార్యనిర్వాహక అధికారులతో బాటు, కేంద్ర కార్యాలయంలో 26 శాఖలు ఉన్నాయి. ప్రధాన కార్యాలయ శాఖలతో బాటు, ప్రాంతీయ స్థాయిలో 28 కార్యాలయాలు, ఒక ఉప కార్యాలయము ఉన్నాయి. జిల్లా స్థాయిలో 330 జిల్లా పరిపాలనాధికారుల కార్యాలయాలు ఉన్నాయి. ఈ సంస్థలో 2853 మంది అధికారులు, 2399 మంది ఇతర ఉద్యోగులు పని చేస్తున్నారు. మార్చి 31, 2003 నాటికి నాబార్డు నిర్మాణము ఈ దిగువ పటములో చూపబడినది.

**నాబార్డు నిర్మాణము**

**(మార్చి 31, 2003 నాటికి)**



మొత్తం సిబ్బంది - అధికారులు 2853

ఇతరులు 2399

గమనిక - అన్ని రాష్ట్ర రాజధానులలో ప్రాంతీయ కార్యాలయములు పోర్టు బ్లెయిరులో ఒక ఉప కార్యాలయము ఉన్నవి.

## 10.4 నాబార్డు ప్రకార్యములు (Functions):-

గ్రామీణ పరపతి వ్యవస్థలో శిఖరాగ్ర స్థాయి సంస్థగా మరియు పునః ధనం చేకూర్చే సంస్థగా ఈ జాతీయ బ్యాంకు ద్విపాత్రాభినయం చేయవలసి ఉంటుంది. వ్యవసాయ పరపతికి సంబంధించి పూర్వం రిజర్వు బ్యాంకు చేపట్టిన ప్రకార్యాలన్నింటిని ఈ బ్యాంకు నిర్వహిస్తుంది. దీనితోపాటు, క్రితంలో ఎ.ఆర్.డి.సి. చేపట్టిన ప్రకార్యాలన్నిటినీ చేపట్టి గ్రామీణ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధికి పరపతి అందజేస్తున్న అన్ని బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు పునః ధనం సమకూర్చుతుంది.

స్థూలంగా నాబార్డు ప్రకార్యాలను నాలుగు ప్రధాన భాగాలుగా ఆ సంస్థ విభజించింది. అవి

1. పరపతి సంబంధ ప్రకార్యాలు
2. ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంబంధిత ప్రకార్యాలు
3. వ్యవస్థాభివృద్ధి మరియు పర్యవేక్షణ ప్రకార్యాలు
4. సలహా, సంప్రదింపులకు సంబంధించిన ప్రకార్యాలు

**10.5.1 పరపతి సంబంధ ప్రకార్యాలు :-** పరపతి సంబంధ ప్రకార్యములను సౌలభ్యం కొరకు రెండుగా విభజించారు. అవి

ఎ) పరపతి ప్రణాళిక మరియు మానిటరింగ్ ప్రకార్యాలు

బి) ఆర్థిక సేవా ప్రకార్యాలు

**ఎ) పరపతి ప్రణాళిక మరియు మానిటరింగ్ (monitoring) సంబంధిత ప్రకార్యాలు :-**

జాతీయ బ్యాంకు చేపట్టే పరపతి ప్రణాళిక సంబంధిత ప్రకార్యాలు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి వరకు విస్తరించి యున్నవి.

**జిల్లా స్థాయి ప్రణాళికలు :-** జిల్లా స్థాయిలో, ప్రతి సంవత్సరం సామర్థ్య సంబంధిత వార్షిక పరపతి ప్రణాళికలు (potential linked annual credit plan) ప్రాంతీయ కార్యాలయాలు తయారు చేస్తాయి. ఈ ప్రణాళికలు జిల్లాలోని వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలలో బ్యాంకుల పరపతితో ఉపయోగించగల సామర్థ్య పటిమను తెలియజేస్తాయి. ఈ ప్రణాళికలను రూపొందించుటలో, జిల్లాలో గల దీర్ఘకాలిక భౌతిక సామర్థ్యం, అందుబాటులో నున్న ప్రజా సౌకర్యాలు (Infrastructure) వనరులు, విస్తరణ సేవలు, మార్కెటు తోడ్పాటు, గ్రామీణ పరపతి సంస్థల సామర్థ్యం బలహీనతలు మున్నగు అంశాలను దృష్టిలో ఉంచుకొనెదరు.

పరపతి సంబంధ ఆర్థిక కార్యకలాపాలను చేపట్టే అనేక సంస్థలు ఈ ప్రణాళికలలో పొందుపరచిన విస్తృత సమాచారాన్ని వినియోగించుకొంటారు. ఈ ప్రణాళికలోని మార్గదర్శక సూచీలను అన్ని ప్రభుత్వ సంస్థలు ఉపయోగించుకోవలెనని కర్ణాటక రాష్ట్ర ప్రణాళిక మండలి సిఫారు్స చేసినది.

**రాష్ట్ర స్థాయి పరపతి ప్రణాళిక :-** జిల్లా స్థాయి పరపతి ప్రణాళికల ఆధారంగా రాష్ట్రస్థాయి కేంద్రీకృత పత్రం (state Focuspaper) ప్రతి సంవత్సరం తయారు చేస్తారు. ఈ పత్రం రాష్ట్రంలో వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత

కార్యకలాపాలలో ఉన్న సామర్థ్యం గూర్చి సమగ్రంగా వివరిస్తుంది. ఈ ప్రణాళిక రాష్ట్రస్థాయి బ్యాంకులు, వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత రంగాలలో పెట్టుబడి పెట్టుటకు ఆచరణీయ ప్రణాళికలుగా ఉపయోగపడతాయి. అంతేకాక ఈ ప్రణాళిక ఇతరత్రా పెట్టుబడులకు గల అవకాశాలకు రహదారి పటంలా (Road Map) ఉంటుంది.

ఈ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలు, ప్రతి ఏటా రాష్ట్ర స్థాయి పరపతి సదస్సులు నిర్వహిస్తాయి. ఈ సదస్సులో పరపతికి సంబంధించిన వారందరిని అనగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, బ్యాంకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని పరపతి సంబంధ విషయాలను కూలంకషంగా చర్చించి, వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత రంగాలలోని ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించుటలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించటానికి అవసరమైన విధానాలు మరియు ఆచరణీయ చర్యలను రూపొందిస్తారు.

**జాతీయ స్థాయి ప్రణాళికలు :-** జాతీయ స్థాయి, వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత రంగాలకు పరపతి సరఫరా, విధాన నిర్ణయాలలో భారత ప్రభుత్వం మరియు రిజర్వు బ్యాంకుకు జాతీయ బ్యాంకు తోడ్పడుతుంది. అంతేకాక అట్టడుగు స్థాయిలో పరపతి విస్తరణను మానిటరు చేయటంతో బాటు గ్రామీణ ఆర్థిక సంస్థలకు, విధాన మరియు ఆచరణీయ మార్గదర్శక సూత్రాలను నాబార్డు అందజేస్తుంది.

**బి) ఆర్థిక సేవా ప్రకార్యాలు :-**

ఆర్థిక సేవా ప్రకార్యములలో సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు వాణిజ్య బ్యాంకులకు స్వల్ప కాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పరపతి, పునః ధన సహాయంతో బాటు అనేక సేవలను ఈ బ్యాంకు అందజేస్తుంది. ఇవి కాక సూక్ష్మ పరపతి (Micro finance)తో పాటు, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్వచ్ఛంద సంస్థలకు నేరుగా పరపతి అందజేయటం కూడా ఈ బ్యాంకు ఆర్థిక సేవల ప్రకార్యాలలో భాగం.

ఈ ప్రకార్యములను అయిదు భాగాలుగా (1) పునః ధనం సమకూర్చుట, (2) ప్రత్యక్షంగా ఋణాలు ఇవ్వటం, (3) సూక్ష్మ పరపతి, (4) సంయుక్త పెట్టుబడులు, (5) సలహా సంప్రదింపు సేవలుగా వర్గీకరించవచ్చును.

**1. పునః ధనం సమకూర్చుట (Refinance) :-** సమగ్ర గ్రామీణాభివృద్ధికి చేయూతనిచ్చుటకు వ్యవసాయ, కుటీర, గ్రామీణ మరియు చిన్నతరహా పరిశ్రమలు, చేతివృత్తుల వారికి, ఆర్థిక కార్యకలాపాలకవసరమైన పునః ధన సహాయం చేయుట జాతీయ బ్యాంకు ఆర్థిక సేవా ప్రకార్యలలో ప్రధానమైనది.

ఈ బ్యాంకు రాష్ట్ర స్థాయి సహకార బ్యాంకులు, రాష్ట్ర భూమి అభివృద్ధి బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, మరియు రిజర్వు బ్యాంకు అనుమతించిన ఆర్థిక సంస్థలకు, ఆ సంస్థలు వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి కార్యకలాపములకు అందజేసిన స్వల్పకాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పరపతికి పునః ధన సహాయం చేయును.

నాబార్డు అందించు పునః సహాయాన్ని వివిధ కాల పరిమితులు గల ఋణాల క్రింద వివరించబడినది.

**ఎ. స్వల్పకాలిక ఋణాల పై పునః ధనం సమకూర్చుట :-** నాబార్డు పై విధమైన ధన సహాయం బ్యాంకులు, వ్యవసాయ ఉత్పత్తికి, పంటల విక్రయానికి, చేపల పెంపకం, వ్యవసాయ ఉద్పాదకాలైన విత్తనములు, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల పంపిణీ మున్నగు అవసరాలకు ఇచ్చిన ఋణాల పై పునః ధనం సమకూర్చుతుంది.

వ్యవసాయేతర కార్యకలాపాలైన చేనేత, పారిశ్రామిక సహకార సంఘాలు, గ్రామీణ కుటీర మరియు చిన్న పరిశ్రమలు, చేతి వృత్తుల వారికి బ్యాంకులు ఇచ్చిన ఋణాల పై పునః ధన సహాయం చేస్తుంది.

**బి. మధ్యకాలిక ఋణాలపై పునః ధన సహాయం :-** రాష్ట్ర సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, అనుమతించబడిన వ్యవసాయ పెట్టుబడులకు రైతులకిచ్చిన ఋణాల పై పునః ధనం సమకూర్చుతుంది.

అంతేకాక ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపడి వారు ఉత్పత్తి అవసరాలకు తీసుకొన్న స్వల్పకాలిక ఋణాలు తీర్చలేని పరిస్థితులు (కరవు, కాటకములు) ఏర్పడినవని ప్రభుత్వము వారు ప్రకటించిన సందర్భాలలో, స్వల్పకాలిక ఋణాలను మధ్యకాలిక ఋణాలుగా మార్చుటకు (conversion) బ్యాంకులకు పునః ధనాన్ని నాబార్డు సమకూర్చుతుంది. ఈ విధమైన మధ్యకాలిక ఋణ సహాయం ద్వారా రైతులను తిరిగి స్వల్పకాలిక ఉత్పత్తి ఋణాలు తీసుకొనుటకు అర్హులుగా చేసి, వారి వ్యవసాయోత్పత్తి కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగటానికి జాతీయ బాంకు వీలు కల్గిస్తుంది.

**సి. దీర్ఘకాలిక ఋణాలపై పునః ధన సహాయం :-** రాష్ట్ర వ్యవసాయ మరియు భూమి అభివృద్ధి బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, వ్యవసాయ, వ్యవసాయేతర అవసరాలకు గ్రామీణ పరిశ్రమలు, గ్రామీణ గృహ నిర్మాణము మున్నగు వాటికి ఇచ్చిన పరిమిత కాల ఋణాల పై (term loans) జాతీయ బ్యాంకు పునఃధనం అందిస్తుంది.

పై తరహా ఋణాలు, వ్యవసాయ యాంత్రికీకరణకు, చిన్నతరహా నీటిపారుదలకు, పండ్ల తోటల పెంపకమునకు, పశువుల చావడి, గిడ్డంగులు నిర్మించుకొనుట, దేశీయ మరియు సముద్ర చేపల పెంపకం, వ్యాపారములకు, కౌలుదార్లు, సన్నకారు మరియు చిన్న రైతులు వ్యవసాయ భూములు కొనుక్కొనుటకు పేదరిక నిర్మూలనలో భాగంగా వివిధ పథకాల ద్వారా ఇచ్చే ఋణాలు, పునః ధన సహాయ పరిధిలో ఉన్నాయి.

ఋణగ్రస్థుల స్థితి, ఋణాలు ఇచ్చిన అవసరములను, ఋణాలు ఇచ్చిన సంస్థ, ప్రాంతీయ పరపతి విస్తరణ మున్నగు వాటిని దృష్టిలో ఉంచుకొని, బ్యాంకులు బట్వాడా చేసిన ఋణాలలో 90 నుంచి నూరు శాతం వరకు జాతీయ బ్యాంకు పునః ధనం అందిస్తుంది.

**2. ప్రత్యక్షంగా ఋణాలు ఇవ్వటం :-** బ్యాంకులకు పునః ధన సహాయమందించుటయే గాక, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రభుత్వేతర సంస్థలకు నాబార్డు నేరుగా ఋణాలు ఇస్తుంది.

**ఎ. రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలు :-** రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంస్థల షేరు ధనంలో పెట్టుబడి పెట్టుటకు నాబార్డు రాష్ట్ర ప్రభుత్వాలకు దీర్ఘకాలిక ఋణాలు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రాథమిక సహకార పరపతి సంఘాలు మొదలుకొని రాష్ట్ర స్థాయి బ్యాంకుల వరకు వాటి స్వంత నిధులు మెరుగుపరుచుకొని, తద్వారా ఋణ సామర్థ్యతను పెంపొందించుకొని, గ్రామీణ పరపతి విస్తరణకు తోడ్పడుటకై సహకార సంస్థల షేరు ధనంలో పెట్టుబడులు పెడతాయి. నాబార్డు ఈ ఋణాలను తేలికపాటి షరతులతో 12 సంవత్సరాల కాల పరిమితితో రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేస్తుంది. జూలై 1వ తేది 2003 నుండి ఈ ఋణాల పై 8 శాతం వడ్డీని రాష్ట్ర ప్రభుత్వాలు నాబార్డుకు చెల్లించవలెను. ఈ ఋణాలలో అత్యధిక మొత్తం రూ॥ 107.78 కోట్లు 1995-96 లో ఇవ్వగా 2002-03లో ఇచ్చినది రూ॥ 28.16 కోట్లు మాత్రమే.

నాబార్డు 1995-96 నుంచి గ్రామీణ ప్రజా సేవల అభివృద్ధి పథకాలు అమలు చేయుటకు, రాష్ట్ర ప్రభుత్వాలకు 'గ్రామీణ ప్రజా సేవల అభివృద్ధి నిధి' నుండి (Rural Infrastructure Development Fund) ఋణాలు అందజేస్తున్నది. పైనుదహరించిన నిధిని 1995-96 కేంద్రబడ్జెట్‌లో రూ॥ 2000 కోట్లతో నాబార్డు ఏర్పాటు చేశారు. తరువాత ప్రతి సం॥ము ఈ నిధికి కేంద్రబడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారు. ఇవికాక వాణిజ్య బ్యాంకులు కూడా ఈ నిధికి ధనం సమకూర్చుతాయి. 2003 మార్చి 31 నాటికి ఈ నిధి రూ॥ 34,000 కోట్లకు చేరింది.

ఈ నిధి నుంచి, భారీ మధ్య తరహా నీటి పారుదల పథకాలకు, గ్రామీణ రోడ్లు, వంతెనలు, భూ పరిరక్షణ, నీటి పరీవాహక ప్రాంత అభివృద్ధి పథకం, (watershed development projects) చిన్న తరహా విద్యుదుత్పాదన, గ్రామీణ మార్కెట్లు, అడవులు, జల మార్గాల అభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి పథకాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రాథమిక పాఠశాలల భవన నిర్మాణం, బాలల శిక్షణా కేంద్రాలు, అంగన్‌వాడి మున్నగు పథకాలు అమలుచేయుటకు నాబార్డు రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలు మంజూరు చేస్తుంది. 1999-2000 నుంచి రాష్ట్ర ప్రభుత్వాల హామీ పై పంచాయితీ రాజ్ సంస్థలకు, స్వయం సహాయ బృందాలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ నిధి నుంచి నాబార్డు ఋణాలు మంజూరు చేస్తుంది.

మార్చి 31వ తేదీ 2003 నాటికి ఈ నిధి నుంచి నాబార్డు 2,54,974 పథకాలకు రూ॥ 29,475 కోట్లు మంజూరు చేసి రూ॥ 17,145 కోట్లు విడుదల చేసినది. మార్చి 31, 2003 నాటికి మంజూరు చేసిన నిధులలో 34 శాతం నీటిపారుదల పథకాలకు, 49.35 శాతం రోడ్లు, వంతెనల నిర్మాణాలకు కేటాయించుట జరిగినది.

ఈ పథకాల నిర్వహణను జాతీయ బ్యాంకు స్వయంగా పరిశీలించటమే కాక, ప్రత్యేక అధ్యయనాలను చేయించి, తద్వారా వీటి పటిష్టతకు చర్యలు చేపడుతుంది. ప్రజా భాగస్వామ్యం ఈ పథకాల సమగ్ర నిర్వహణకు బాగా తోడ్పడినట్లు జాతీయ బ్యాంకు చేయించిన అధ్యయనాలు సూచించినవి.

**3. సూక్ష్మ పరపతి వితరణ మరియు అభివృద్ధికి చర్యలు :-** గ్రామీణ ప్రాంతాలలో పరపతి సౌకర్యాలు అందని భూమి లేని వారు, వ్యాపార కూలీలు, పేద స్త్రీలు మున్నగువారికి పరపతి అందజేయుటకు ఉద్దేశించిన అనుబంధ పరపతి వ్యూహాన్ని సూక్ష్మ పరపతి అనవచ్చును. ఈ పథకాన్ని 1992 - 93లో ఈ జాతీయ బ్యాంకు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది. పైన పేర్కొన్న వర్గాల నుంచి 20 మంది సభ్యులతో స్వయం సహాయక బృందాలు ఏర్పరచి, వాటిని బ్యాంకులకు అనుబంధం చేసి, పరపతి సహాయం అందజేయటం సూక్ష్మ పరపతి పథకంలోని ప్రధానోద్దేశ్యం.

ఈ పథకం క్రింద 2007 నాటికి 1 మిలియను స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి 100 మిలియన్ల గ్రామీణ పేదలను ఆదుకోవాలని ఈ జాతీయ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం అభివృద్ధికి నాబార్డు ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

- స్వయం సహాయక గ్రూపులకు బ్యాంకులు ఆర్థిక సహాయం చేయుటకు పున: ధనం సమకూర్చుట
- పై బృందాలను ఏర్పాటు చేసి, కొంత కాలం వాటిని పోషించి, బ్యాంకులతో అనుబంధం కల్పించుటకు, స్వచ్ఛంద సంస్థలకు/గ్రామీణ బ్యాంకులకు ఆర్థిక సహాయం చేయుట
- స్వయం సహాయక బృందాల సభ్యులకు స్వచ్ఛంద సంస్థల మరియు బ్యాంకు అధికారులకు, సూక్ష్మ పరపతి పథకాలు అమలు చేయుటలో వారి సామర్థ్యం పెంపొందించుటకు తగిన పథకాలు రూపొందించి అమలుచేయుట.

**4. వాణిజ్య బ్యాంకులతో కలిసి సంయుక్త పెట్టుబడులు పెట్టడం :-** వ్యవసాయయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక విజ్ఞానంతో అమలులోకి వస్తున్న హైటెక్ వ్యవసాయ పద్ధతులు, గ్రీన్‌హౌస్ వ్యవసాయం, మరియు అధిక పెట్టుబడులతో కూడిన ఎగుమతి సంబంధ వ్యవసాయోత్పత్తులకు కావలసిన అధిక పెట్టుబడి పథకాలకు వాణిజ్య బ్యాంకులు ప్రోత్సాహం అందజేయుటకై జాతీయ బ్యాంకు వాణిజ్య బ్యాంకులతో కలసి సహాయ సంయుక్త పెట్టుబడులు పెట్టుటకు అవగాహనా ఒప్పందాలు (Memorandum of understanding) చేసుకొంది. వ్యవసాయ పథకాలలో సంయుక్త పెట్టుబడులు పెట్టుటకు 2003 నాటికి ఈ జాతీయ బ్యాంకు 6 వాణిజ్య బ్యాంకులతో - (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేనా బ్యాంకు, కార్పోరేషన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మరియు పంజాబు నేషనల్ బ్యాంకు) అవగాహనా ఒప్పందాలు చేసుకుంది.

**10.4.2 ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంబంధ ప్రకార్యాలు (Promotinal and Development Initiatives) :-** పునః ధన సహాయం, ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేయుటతోపాటు, వ్యవసాయ మరియు గ్రామీణ రంగాలకు పరపతి అందుబాటును వృద్ధిపరచుటకు నాబార్డు అనేక ప్రోత్సాహక మరియు అభివృద్ధి చొరవలను (Initiatives) తీసుకొంటున్నది. వీటిలో బ్యాంకు చేపట్టిన కిసాన్ క్రెడిట్ కార్డులు, వాటర్ షెడ్ అభివృద్ధి పథకం, సూక్ష్మ పరపతి అభివృద్ధి పథకానికి సంబంధించిన ప్రోత్సాహక ప్రకార్యాలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి. ఇవికాక వ్యవసాయేతర రంగాలలో గ్రామీణ వాణిజ్యాన్ని నడపగల వర్తకుల అభివృద్ధి పథకం (Rural Enterpreneurship Development Programme) జిల్లా గ్రామీణ పరిశ్రమల పథకం, గ్రామీణ విపణుల పటిష్టపరచు పథకం (strengthening village markets) పర్యావరణ అభివృద్ధికి, తీసుకొనే చొరవలు, మహిళలు, బలహీన వర్గాల అభివృద్ధికి తీసుకొంటున్న చర్యలు చెప్పదగినవి. వీటి గురించి క్లుప్తంగా ఈ క్రింద వివరించబడినది.

**1. కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం :-** ఈ పథకాన్ని ప్రథమంగా 1998 - 99 కేంద్ర బడ్జెటులో ప్రవేశపెట్టారు. ఈ పథకాన్ని అన్ని జాతీయ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు అమలు చేస్తున్నాయి. ఈ పథకం అమలు చేయుటకు కమత విస్తీర్ణం, వాడే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, తదితర ఉత్పత్తి కారకాల కొనుగోలుకు అవసరమయిన నగదు తీసుకొనుటకు, అన్ని బ్యాంకులు ఒకే నియమాన్ని ఆచరించుటకు వీలుగా నమూనాగా ఈ పథకాన్ని రూపొందించారు.

రైతులు సకాలంలో వారి ఉత్పత్తి అవసరాలకు సరిపడా ఉత్పాదకాలను సరియైన ధరలకు కొనుగోలు చేసుకొనుటకు సౌలభ్యం కల్పించుట ఈ పథకం ప్రధాన ఆశయం. వ్యవసాయ ఉత్పత్తి ఋణాలు తీసుకొనుటకు అర్హులయిన అందరి రైతులకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ కార్డు మరియు పాసు పుస్తకం నగదు తీసుకొని, తిరిగి చెల్లించుటకే కాక, రైతుకు గుర్తింపు కార్డుగా కూడా ఉంటుంది. సాధారణంగా 3సం॥ కాల పరిమితితో జారీ చేయబడే ఈ కార్డు తిరిగి పునరుద్ధరించబడుతుంది. ఈ కార్డు కొన్నవారికి జీవిత భీమా మరియు ప్రమాద భీమా సదుపాయం ఉన్నది. ఇందుకై నాబార్డు భారతీయ సాధారణ భీమా సంస్థతో సంప్రదించి ఈ భీమా సదుపాయాలు కిసాన్ కార్డు లబ్దిదారులకు ఏర్పాటు చేసింది. ఈ భీమా పథకం క్రింద రైతు చనిపోయినచో రూ॥ 50,000లు, ప్రమాదానికి గురి అయినచో రూ॥ 25,000 భీమా కంపెనీ చెల్లిస్తుంది.

ఈ పథకం క్రింద, పరపతి పరిమితులను నిర్ణయించుటలో కమత విస్తీర్ణం, పండించే పంటలు, ఉత్పత్తి అవసరాలు, జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ నిర్ణయించిన ఆర్థిక శ్రేణులను (scales of finance) పరిగణనలోకి తీసుకొంటారు. అనుమతించబడిన పరిమితులకు లోబడి, రైతులు వారి కార్డు పై ఎన్ని పర్యాయములైనా నగదు తీసుకోవటం, తిరిగి చెల్లించటం చేయవచ్చును. మార్చి 31వ తేదీ 2003 నాటికి దేశం మొత్తం మీద 3,13,44,249 కిసాన్ క్రెడిట్ కార్డులను వివిధ బ్యాంకులు (సహకార, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు) జారీ చేసినవి.

**2. నీటి వాలు పరివాహక ప్రాంత అభివృద్ధి పథకం (watershed development programme) :-** ఎత్తు ప్రదేశమున పడిన వర్షపు నీరు, పల్లపు ప్రాంతముల ద్వారా ఒక కాలువలోనికి చేరుకుంటుంది, ఆ ప్రాంతమంతటినీ కలిపి, అనగా ఎత్తు ప్రదేశము నుండి పల్లపు ప్రాంతము వరకు గల ఎగుడు - దిగుడు, మెఱక - పల్లపు మరియు మైదానపు ప్రాంతమునంతటిని నీటి వాలు పరివాహక ప్రాంతము అని అంటారు.

దీనినే ఇంగ్లీషులో 'వాటర్ షెడ్' అంటారు. వర్షాధారిత పరిస్థితులలో వ్యవసాయ దిగుబడులను పెంచుటకు ఈ పథకం అత్యంత ప్రాచుర్యం పొందింది. భూమి నీటిని, వృక్ష సంపదను కాపాడి, భూగర్భ జలాలకు తోడుగా నీటి సంపదను పెంచి, అధిక ఫల సాయం పొందటం మొ॥ వాటికి ఈ పథకం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ప్రజా భాగస్వామ్యంతో ఈ పథకాన్ని అభివృద్ధి చేయుటకు నాబార్డు విశేషముగా కృషి సల్పుతున్నది.

ఈ పథకాభివృద్ధికి 1999 - 2000 నుంచి, రూ॥ 200 కోట్ల మూలధనంతో వాటర్ షెడ్ అభివృద్ధి నిధిని జాతీయ బ్యాంకులో ఏర్పాటు చేశారు. ఈ నిధికి నాబార్డు మరియు ప్రజా భాగస్వామ్య పద్ధతిలో ఈ పథకాన్ని వ్యాప్తి చేయటం ఈ నిధి ప్రధాన లక్ష్యం.

మార్చి 31వ తేదీ 2003 నాటికి, ఆంధ్రప్రదేశ్‌తో సహా 7 రాష్ట్రాలు ఈ నిధిని వినియోగించుకున్నాయి. ఈ పథకం ప్రస్తుతం వర్షాభావం గల 82 జిల్లాలలో అమలులో ఉంది. గుర్తించబడిన 297 వాటర్ షెడ్‌లలో 213కి నిధులు మంజూరు చేశారు. మంజూరు చేసిన మొత్తంలో 33 ప్రాజెక్టులకు రూ॥ 1.47 కోట్లు గ్రాంటు రూపంలోను, 178 ప్రాజెక్టులకు రూ॥ 8.60 కోట్లు ఋణాల రూపేణా నాబార్డు నిధులను అందజేసింది. రాష్ట్ర ప్రభుత్వాలకు 9 సం॥ కాల పరిమితి తిరిగి 3 సం॥ల వ్యవధితో వాటర్‌షెడ్ అభివృద్ధి కొరకు మంజూరు చేసే ఋణాల పై 6 శాతం వడ్డీ వసూలు చేస్తారు.

**3. సూక్ష్మ పరపతి విస్తరణ :-** సూక్ష్మ పరపతికి పున: ధన సహాయం చేయటం గూర్చి ఇంతకు ముందు వివరించటం జరిగింది. అయితే ఇక్కడ ఈ పథకం వ్యాప్తికి నాబార్డు అందించే ప్రోత్సాహకాలను గురించి తెలుసుకోవాలి. సూక్ష్మ పరపతి విస్తరణకు మరియు పటిష్టపరచుటకు ఈ బ్యాంకు అనేక చర్యలు చేపట్టింది. అవి

- వెనుకబడిన ప్రాంతాలు, రాష్ట్రాలలో నాణ్యమైన స్వయం సహాయక బృందాలకు అధిక సంఖ్యలో ప్రోత్సాహం అందజేయటం.
- ఈ కార్యక్రమాలలో భాగస్వాములైన వారందరికి, తగిన శిక్షణ మరియు అవగాహన పథకాలు రూపొందించి, వాటి నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేయటం
- ఆర్థిక సహాయం అందించే ముందు ఈ బృందాల నాణ్యతను పరిశీలించవలసిందిగా వాణిజ్య బ్యాంకులను ఉత్తేజపరచుట.
- స్వయం సహాయక బృందాల భావనను గ్రామాలలో భారీ ఎత్తున వ్యాప్తి చేయటం

మార్చి 31వ తేది 2003 నాటికి 7,17,360 బృందాలకు వాణిజ్య బ్యాంకులు ఋణ సహాయం అందించగా వాటిలో 90 శాతం స్త్రీల బృందాలు కావటం విశేషం. ఈ పథకం అమలు చేస్తున్న 504 బ్యాంకులు, (48 వాణిజ్య బ్యాంకులు, 192 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, 264 సహకార బ్యాంకులు) వాటి 30,942 శాఖల ద్వారా స్వయం సహాయ బృందాలకు ఆర్థిక సహాయం అందచేయుచున్నవి. ఈ పథకం 2003 నాటికి 523 జిల్లాలకు విస్తరించినది. ఇందులో మొత్తం 2800 భాగస్వామ్య సంస్థలు ఉన్నాయి. మార్చి 31, 2003 నాటికి బృందాలకు వాణిజ్య బ్యాంకులు రూ॥ 20.49 బిలియన్ల ఋణాలు ఇవ్వగా, అందులో రూ॥ 14.19 బిలియన్ల మేరకు జాతీయ బ్యాంకు పున: ధనం అందజేసినది. ఈ పథకం ద్వారా 11.6 మిలియన్ల కుటుంబాలు ఆర్థిక సహాయం పొందాయి. ఈ పథకం ద్వారా సభ్య కుటుంబాలకు సగటున రూ॥ 1785 ఋణ సహాయం అందినది.

**4. వ్యవసాయేతర రంగము :-** వ్యవసాయేతర రంగంలో గ్రామీణాభివృద్ధి కొరకు ఈ జాతీయ బ్యాంకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించి, అమలుపరుచుచున్నది. ఈ పథకాల గురించి క్లుప్తంగా ఈ క్రింద వివరించటం జరిగినది.

**ఎ) గ్రామీణ వాణిజ్యాన్ని వడపగల వర్తకుల అభివృద్ధి కార్యక్రమాలు (Rural Enterpreneurship Development Programme) :-** ఈ పథకం ద్వారా 1999 - 2000 నుంచి 2003 - 04 వ సం॥లో ఒక లక్ష మంది సామర్థ్యం గల వ్యాపారులను తయారు చేయుటను ఈ జాతీయ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకొన్నది. గత నాల్గు సం॥లో 70,000 వేల విద్యావంతులైన గ్రామీణ నిరుద్యోగ యువకులకు ఈ కార్యక్రమం క్రింద శిక్షణ ఇవ్వటం జరిగింది. శిక్షణతో పాటు కొంత ఆర్థిక సహాయం అందజేసి, స్వయం ఉపాధి కల్పనకు ఈ పథకం దోహదం చేస్తుంది.

**బి) జిల్లా గ్రామీణ పరిశ్రమల పథకం (District Rural Industries Project) :-** గ్రామీణ పరిశ్రమలకు పరపతి ప్రోత్సాహకములనందజేసి నిరంతరమూ గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించటం ఈ పథకం యొక్క ప్రధాన ఆశయం.

1993 - 94లో 52 జిల్లాలలో ప్రయోగాత్మకంగా ప్రారంభమయిన ఈ పథకం మార్చి 31, 2003 నాటికి 61 జిల్లాలకు వ్యాప్తి చెందినది.

**సి) గ్రామీణ మార్కెట్‌లను పటిష్టపరచుట** (Strengthening village markets) :- గ్రామీణ పారిశ్రామిక పథకం అమలుతో రెండు జిల్లాలలో గ్వాలియర్, గంజాంలలో గ్రామీణ మార్కెటుల ఏర్పాటు కొరకు నాబార్డు చర్యలు చేపట్టి, పరిమిత ఆర్థిక సహాయం అందజేసింది. ఈ పథకంలో కనీస ప్రజా సౌకర్యాలు అభివృద్ధి చేసి, తక్కువ వడ్డీతో 10 - 15 షాపుల నిర్మాణం చెపట్టి, గ్రామాలకు కావలసిన కనీస సదుపాయాలు - సైకిలు రిపేరు షాపు, వైద్యుడు, మందుల షాపు, దూర శ్రవణ సదుపాయం మున్నగు సౌకర్యాలు కల్పిస్తారు.

**డి) పర్యావరణ పరిరక్షణ** :- గ్రామీణ ప్రకృతి సంపదలు క్షీణించుటకు గల కారణములు తెలుసుకొని, వాటి నిరంతర అభివృద్ధికి సాయపడటం. ప్రజలలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంపొందించటం స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర పరిశోధనా సంస్థలకు ఆర్థిక సహాయము చేయటం ఈ కార్యక్రమ ఉద్దేశములు.

**5. మహిళా అభివృద్ధి** (Gender development) :- దేశ జనాభాలో సగ భాగమైన స్త్రీలలో, 75 శాతం గ్రామాలలో నివసిస్తున్నారు. వారి సామర్థ్యాలు పెంచి, వారికి పరపతి సౌకర్యాలు అందజేసి, ఉపాధి కల్పించటం ఈ అభివృద్ధి పథకం యొక్క ప్రధాన ఆశయం. ఈ దిశగా జాతీయ బ్యాంకు గ్రామీణ స్త్రీల అభివృద్ధి కొరకు ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించుచున్నది.

**ఎ) గ్రామీణాభివృద్ధి కొరకు గ్రామీణ స్త్రీలకు సహాయం అందజేయటం** (Assistance to Rural Women for Rural Development (ARWIND)) :- ఈ పథకం క్రింద గ్రామీణ స్త్రీల శక్తి సామర్థ్యాలను, వ్యాపార లక్షణాలను వెలికి తీసి అభివృద్ధి చేసే సంస్థలకు ప్రోత్సాహం అందించుట, స్త్రీల కొరకు ఉమ్మడి సౌకర్య కేంద్రాలు స్థాపించుట, స్త్రీలను సంఘటితపరచటం, స్త్రీలు తయారు చేయుటకనువైన ఉత్పత్తులు రూపొందించటం, నాణ్యాతా ప్రమాణాలు అమలు చేయటం మున్నగు కార్యక్రమాలు చేపట్టే వారికి, వాణిజ్యాన్ని నడపగలిగే స్త్రీ వర్తకులకు (women enterpreneures) బ్యాంకులు ఇచ్చే పరపతిని నూటికి నూరు శాతం నాబార్డు పునః ధన సహాయం చేస్తుంది.

**బి) గ్రామీణ స్త్రీలు ఉత్పత్తి చేసే వ్యవసాయేతర ఉత్పత్తుల విక్రయానికి సహాయం అందజేయుట** (Assistance for Marketing of Non-Farm Products of Rural Women (MAHIMA)) :- మార్కెట్ సర్వేలు చేపట్టటం, గ్రామీణ స్త్రీలకు మార్కెటింగులో శిక్షణ ఇచ్చుట, నాణ్యాతా ప్రమాణాలు తెలియజేయుట, ప్రచారము చేయుట మొదలు కార్యక్రమములకు బ్యాంకులు ఇచ్చే పరపతిని నూటికి నూరు శాతం ఈ పథకం క్రింద నాబార్డు పునః ధన సహాయం అందిస్తుంది. సాంకేతికాభివృద్ధి ఉమ్మడి మార్కెటింగు అవకాశాలు, విక్రయ శాలలు ఏర్పరచుట కూడా ఈ పథకంలోకి వస్తాయి.

పైన ఉదహరించిన వాటితో బాటు, స్త్రీల స్వయం సహాయక బృందాలు ఏర్పరచుట, చేనేత రంగంలోని కార్మికులకు నూతన డిజైన్లు, మార్కెట్ సదుపాయములకు సహాయము చేయుట, స్త్రీ అభివృద్ధి మండళ్ళను గ్రామీణ మరియు సహకార బ్యాంకులలో ఏర్పాటు చేయుటకు తగిన ఆర్థిక సహాయమును అదించటం ఈ జాతీయ బ్యాంకు మహిళాభివృద్ధికి చేపట్టిన ఇతర కార్యక్రమములు.

**6. బలహీన వర్గాల అభివృద్ధి** (Development of Weaker Sections) :- బలహీన వర్గాల అభివృద్ధికి నాబార్డు ఎన్నో కార్యక్రమాలను చేపట్టినది. ఈ పథకం క్రింద సన్నకారు మరియు చిన్న రైతులకు, దారిద్ర్య/పేదరిక రేఖకు దిగువనున్న షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికి బ్యాంకులు ఇచ్చే పరపతిలో కొంతమేర కేటాయించటం, ఆటవికులు ప్రధానంగా ఉన్న ప్రాంతాలలో వారి కోసం ఏర్పాటు చేయబడి, వారికి ఉత్పత్తి, పెట్టుబడికి, వినియోగావసరాలకు ఋణాలు అందించే

సహకార పరపతి సంస్థలకు, మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు ప్రత్యేకంగా సులభతర నిబంధనలతో నాబార్డు ఆర్థిక సహాయం అందించుచున్నది. దీనితో పాటు అటవీ ప్రాంతంలోనున్న ఆటవికులు, చిన్న తరహా అటవీ ఉత్పత్తులను సేకరించి, విక్రయం చేసుకోవటానికి అవసరమయిన పరపతి సహాయం అందజేయుటకు, సహకార బ్యాంకులకు ప్రత్యేక పరపతి పరిమితులను జాతీయ బాంకు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమాల అభివృద్ధి, పర్యవేక్షణకు, సహకార బ్యాంకులలో ప్రత్యేక అటవీ జాతుల పరపతి అధికారులను నియమించుకొనుటకు నాబార్డు ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది.

**10.4.3 వ్యవసాభివృద్ధి మరియు పర్యవేక్షణ ప్రకార్యాలు (Institutional Development and Supervision) :-** గ్రామీణాభివృద్ధికి పటిష్టమైన పరపతి వ్యవస్థ అవసరం. ఈ ప్రాధాన్యతను గుర్తించిన ఈ జాతీయ బ్యాంకు ఈ దిశగా ఎన్నో చర్యలు తీసుకొన్నది. ఇందులో, అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన చేసి అమలు చేయటం, పరపతి సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకోవటం, సంస్థల సామర్థ్యాన్ని పెంచుటకవసరమైన శిక్షణ, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం మరియు సంస్థల పునరుజ్జీవనకు సహాయం అందించుట ప్రధానమైనవి.

సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సాంకేతికాభివృద్ధికి మానిటరింగు (monitoring) మండళ్ళు (cells) ఏర్పరచుకొనుటకు ఆర్థిక సహాయం అందించటం, ఎంపిక చేయబడిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల విస్తృతాభివృద్ధికి చర్యలు చేపట్టుట, పరపతి సంస్థలకు రావలసిన ఋణాల బకాయిలు తగ్గించుటలో ఆ సంస్థలకు సహకరించుటకై గ్రామాలలో వికాస వాలంటీర్ వాహినులను ఏర్పాటు చేయుట, సహకార సంస్థలు ముఖ్యంగా ప్రాథమిక సహకార అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయటం, ఈ జాతీయ బ్యాంకు ఈ దిశగా తీసుకొనే ఇతర చర్యలు.

**1. సహకార సంస్థల పై పర్యవేక్షణ :-** సంస్థల అభివృద్ధితో పాటు, అవి సక్రమంగా విధులు నిర్వహించునట్లు చూచుటకు సరియైన నియంత్రణ మరియు పర్యవేక్షణ కూడా ఎంతో అవసరము. ఇందు నిమిత్తం, విధాన రూపకల్పన, విధాన నిర్ణయం, మార్గదర్శక సూత్రాలను రూపొందించుట కొరకు నాబార్డు తన బ్యాంకులో అంతర్గత నియంత్రణ పరిషత్తు (Board of supervision)ను ఏర్పాటు చేసినది. క్షేత్ర స్థాయి పర్యటనలలో తనిఖీలతో బాటు, నియత కాలంలో సంస్థలకు వెళ్ళి వాటి నిర్వహణ పై నిరంతర నిఘా వేసి ఉండటం, పర్యవేక్షణ ప్రకార్యములలో ప్రధానమైనది. ఇందుకవసరమయిన చర్యలన్నీ నాబార్డు సమర్థంగా నిర్వహించటానికి ప్రత్యేకంగా తనిఖీ శాఖ కూడా ఈ బ్యాంకులో ఉన్నది.

పైన ఉదహరించినవే కాక, చట్టసంబంధ ప్రకార్యములను కూడా నాబార్డు చేపడుతుంది.

**2. పథకాల మానిటరింగ్ మరియు మూల్యాంకన (Monitoring and Evaluation) :-** వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధికి అధిక మొత్తాలలో మూలధన పెట్టుబడులకు, గ్రామీణాదాయాల అభివృద్ధికి మరియు ఉపాధి కల్పనా పథకాలకు నాబార్డు ఇతోధికంగా ప్రత్యంక్షంగాను, పునః ధన సహాయపరంగాను అందజేస్తున్నది. ఈ పథకాల మానిటరింగ్ మరియు మూల్యాంకాలను చేపట్టడం ద్వారా, ఇవి ఎంతవరకు కార్యసాధనకు ఉపయోగపడ్డాయి, అమలులో ఎదురయ్యే సమస్యలు ఏమిటి? ఏ విధమైన మార్పులు చేర్పులు పథకాల పటిష్టతకు తోడ్పడతాయి అనే విషయాలను నాబార్డు తెలుసుకొంటుంది. ఇందు నిమిత్తం బ్యాంకు తన సొంత సిబ్బందితోను మరియు బయట నిపుణులతో కూడా మూల్యాంకన అధ్యయనాలు చేయిస్తుంది.

**10.4.4 సలహా సంప్రదింపు సేవలు (Consultancy Services) :-** నాబార్డు వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధిలో దాదాపు రెండు దశాబ్దాల కాలంలో గడించిన అనుభవాన్ని తనకున్న సాంకేతిక మరియు సాధారణ నిపుణుల అనుభవాలను పరిగణనలోనికి తీసుకొని 2000ల సంవత్సరం నుండి సలహా సంప్రదింపు సేవలు ప్రారంభించినది. ఇందుకొరకు ఈ బ్యాంకు చట్టం 38 (v) సెక్షనును 2000ల సం॥లో సవరించుట జరిగినది. గ్రామీణాభివృద్ధి, తత్సంబంధ పథకాల గుర్తింపు,

రూపకల్పన, మదింపు చేయుట (appraisal) మానిటరింగ్, పర్యవేక్షణ మున్నగు అంశాలలో దేశ విదేశాలలో సలహా సంప్రదింపు సేవలను నాబార్డు అందజేస్తుంది.

ఈ బ్యాంకు వారు, ఈ సేవలు ప్రారంభించిన మొదటి సం॥లోనే రూ॥ 94 లక్షల విలువ గల వ్యాపార ఒప్పందాలు చేసుకోగలిగారు. ఈ సేవలను వినియోగించుకొనే ఖాతాదారులలో భారత ప్రభుత్వము, ప్రణాళికా సంఘం, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు, బ్యాంకు ఆఫ్ ఉగండా, యెమెన్ ప్రభుత్వం మున్నగునవి ఉన్నవి.

ఈ బ్యాంకు అందించే సలహా సంప్రదింపు సేవలు 16 రంగాలలోను, 18 విశిష్ట రంగాలలోను ఉన్నాయి.

## 10.5 నాబార్డు నిధులు మరియు వాటి వినియోగాలు :-

నాబార్డుకు నిధులు ఈ విధంగా సమకూరుతున్నవి. అవి

1. స్వంత నిధులు
2. జాతీయ గ్రామీణ పరపతి దీర్ఘకాల నిధి
3. జాతీయ గ్రామీణ పరపతి స్థిరత్వ నిధి
4. గ్రామీణ ప్రజాసౌకర్యాల అభివృద్ధి డిపాజిట్లు
5. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఋణాలు
6. రిజర్వు బ్యాంకు ఇచ్చే నిధులు
7. విదేశీ ద్రవ్య ఋణాలు
8. మార్కెట్ ఋణాలు

జాతీయ బ్యాంకుకు అనుమతించబడిన షేరు ధనం ప్రస్తుతం రూ॥ 2000 కోట్లు. వ్యవసాయాభివృద్ధి దీర్ఘకాలిక మరియు స్థిరత్వ నిధులు రిజర్వు బ్యాంకు నుంచి నాబార్డుకు బదిలీ చేయబడ్డవి. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (International Development Agency - IDA) వారు ఆర్థిక సహాయం చేసిన పథకాల అమలుకు సంబంధించిన నిధులు నాబార్డు నిధులకు సమకూరుతాయి.

గత కొద్ది సం॥రాలుగా జాతీయ బ్యాంకు నిధులు బాగా అభివృద్ధి చెందాయి. ఇందుకు ప్రధానంగా మూడు కారణాలు తోడ్పడినవి.

- బ్యాంకింగు రంగంలో మార్పుల అనంతరం వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ ప్రజా సౌకర్యాల నిధికి చెల్లించే డిపాజిట్లు బాగా వృద్ధి చెందటం.
- పన్నురహిత బాండ్ల ద్వారా నిధులను సేకరించటం
- ప్రైవేటు బ్యాంకులు ప్రాముఖ్యతారంగానికి (Priority Sector) చెల్లించే డిపాజిట్లను అనుమతించటం

మార్చి 31వ తేదీ 2003 నాటికి జాతీయ బ్యాంకు నిధులు రూ॥ 50,884 కోట్లకు చేరింది. ఈ నిధుల వివరాలు ఈ క్రింది పట్టికలో చూపబడినవి.

నాబార్డు నిధులు - మార్చి 31, 2003 నాటికి

రూ॥ కోట్లలో

| వరుస సంఖ్య | నిధి వివరము | మొత్తము |
|---|---|---|
| 1 | మూలధనము (1981 నాబార్డు చట్టం సెక్షన్(4) క్రింద) | 2000.00 |
| 2 | క్షామ నిధి మరియు ఇతర నిధులు | 4319.44 |
| 3 | జాతీయ గ్రామీణ పరపతి నిధి (దీర్ఘకాలిక నిధి) | 12495.00 |
| 4 | జాతీయ గ్రామీణ పరపతి నిధి (స్థిరత్వ నిధి) | 1474.00 |
| 5 | అంతర్జాతీయ సంస్థల ద్వారా గ్రాంటుల రూపంలో వచ్చిన నిధులు | 189.44 |
| 6 | బహుమతులు, గ్రాంటులు, డొనేషన్లు వగైరా | 127.24 |
| 7 | ఇతర నిధులు | 414.18 |
| 8 | డిపాజిట్లు | 12248.56 |
| 9 | బాండ్లు మరియు డిబెంచర్లు | 8702.19 |
| 10. | ఋణాలు | 6882.76 |
| 11. | ప్రస్తుత అప్పులు మరియు వాటి చెల్లింపు ఏర్పాట్లు (current liabilities expensions) | 1782.04 |
| | మొత్తం నిధులు | 50,884.85 |

ఆధారం - నాబార్డు వార్షిక రిపోర్డు 2002 - 03.

## 10.6 సారాంశము :-

వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి పరపతి విషయాల పై దృష్టి సారించే జాతీయ బ్యాంకు అవసరాన్ని గుర్తించి జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకును 1981లో ప్రారంభించారు. పై రంగాలకు పరపతి అందచేస్తూ అర్హత కలిగి ఉన్న బ్యాంకింగు సంస్థలన్నింటికీ పునః ధన సహాయం చేయుట, పరపతి వ్యవస్థను పటిష్ట పరచుటకవసరమయిన సంస్థలను స్థాపించుట, పునరావాస, శిక్షణా కార్యక్రమాలు రూపొందించి అమలు చేయుట మరియు ఈ రంగాలలో అభివృద్ధికి నిమగ్నమయిన వివిధ బ్యాంకింగు సంస్థల కార్యకలాపాలను సమన్వయపరచు లక్ష్యాలతో ఈ బ్యాంకు స్థాపించబడినది.

ఈ బ్యాంకు పాలకవర్గంలో కేంద్ర మంత్రిత్వ శాఖల, రిజర్వు బ్యాంకు ప్రతినిధులతో పాటు ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్తలు కూడా సభ్యులుగా ఉంటారు. వీరి ఆధీనంలో బ్యాంకు అధ్యక్షుడు, పరిపాలనాధికారి, కార్య నిర్వహణాధికారుల సహాయ సహకారాలతో బ్యాంకు లక్ష్యసాధనకు కృషి చేస్తాడు. నాబార్డుకున్న బృహత్తర కార్యక్రమాల నిర్వహణకు, కేంద్ర కార్యాలయంలో 26 శాఖలు, రాష్ట్ర

రాజధానులలో 28 ప్రాంతీయ కార్యాలయాలు, జిల్లా స్థాయిలో 330 కార్యాలయాలు ఉన్నాయి. ఈ సంస్థలో మొత్తం 2583 అధికారులు, 2399 మంది ఇతర సిబ్బంది పని చేయుచున్నారు.

జాతీయ బ్యాంకు ప్రకార్యములను ప్రధానంగా నాలుగు భాగాలుగా విభజించారు. ఇందులో మొదటిది, పరపతికి సంబంధించినది. ఈ ప్రకార్యంలో భాగంగా, పరపతి ప్రణాళికల రూపకల్పన, ఆర్థిక సేవలు అందించటం - పునః ధనం సమకూర్చుట, రాష్ట్ర ప్రభుత్వాలకు నేరుగా ఋణాలు ఇవ్వటం, సూక్ష్మ పరపతికి సహాయం అందించుట, వాణిజ్య బ్యాంకులతో కలసి ఆధునిక మరియు ఎగుమతి సంబంధ వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి ఆర్థిక సహాయం చేయటం మున్నగు కలాపాలు ఉంటాయి.

నాబార్డు నిర్వహించే ప్రకార్యాలలో రెండవది ప్రోత్సాహక మరియు అభివృద్ధి చొరవలకు సంబంధించినది. ఇందులో కిసాన్ క్రెడిట్ కార్డు పథకం, నీటి వాలు పరీవాహక అభివృద్ధి పథకం, సూక్ష్మ పరపతి విస్తరణకు ప్రోత్సాహం, వ్యవసాయేతర రంగంలో, గ్రామీణ వర్తకుల అభివృద్ధి, జిల్లా గ్రామీణ పరిశ్రమల పథకం, మహిళాభివృద్ధి కార్యక్రమాలు, బలహీన వర్గాల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ చర్యలు పేర్కొనదగినవి.

వ్యవసాయాభివృద్ధి మరియు పర్యవేక్షణ నాబార్డు ప్రకార్యాలలో మూడవది. ఇందులో భాగంగా గ్రామీణ పరపతి వ్యవస్థను పటిష్టం చేసే కార్యక్రమాలు, సహకార సంస్థల పర్యవేక్షణ, అభివృద్ధి పథకాల మూల్యాంకన ప్రధానమైనవి.

సలహా సంప్రదింపులు నాబార్డు నాలుగవ ప్రకార్యం. ఇందులో దేశ విదేశాలలో గ్రామీణాభివృద్ధి పథకాలు గుర్తించుట, రూపకల్పన మదింపు చేయుట, మూల్యాంకన సేవలను నాబార్డు అందజేస్తుంది.

నాబార్డు నిధులు అనేక రకములు. స్వంత నిధులు, జాతీయ వ్యవసాయ పరపతి (దీర్ఘకాలిక మరియు స్థిరీకరణ) నిధులు, గ్రామీణ ప్రజాసౌకర్యాల డిపాజిట్లు కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు నుంచి వచ్చే ఆర్థిక వనరులతో బాటు విదేశీ ద్రవ్య ఋణాలు, మరియు పన్ను రహిత బాండ్ల ద్వారా దేశీయ మార్కెటు నుంచి సేకరించే డిపాజిట్లు మున్నగునవి. ప్రస్తుతం 50 వేల కోట్లకు మించిన నిధులతో నాబార్డు గ్రామీణ పరపతిలో అగ్రగామి సంస్థగా రూపొంది అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయుచున్నది.

## 10.7 ముఖ్య పదాలు :-

1. సామర్థ్య సంబంధిత వార్షిక పరపతి ప్రణాళికలు - ప్రతి జిల్లాలో ఉన్న వనరులు, ఆర్థిక సంస్థల పటిష్టత, అభివృద్ధి అవకాశాలను పరిశీలించి నాబార్డు ప్రాంతీయ కార్యాలయాలు ప్రతి సం॥ రూపొందించే ప్రణాళికలు.

2. ప్రజా సౌకర్యాల అభివృద్ధి నిధి - గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, వంతెనలు, చిన్న నీటి పారుదల పథకాలు, ఆరోగ్య కేంద్ర, పాఠశాల భవన నిర్మాణములకు రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు అందచేయుటకు నాబార్డులో ఏర్పాటు చేయబడిన నిధి.

3. సూక్ష్మ పరపతి - సంస్థాపరంగా పరపతి అందని గ్రామీణులకు ముఖ్యంగా పేదలకు ఋణ సహాయ నిమిత్తం వారిని స్వయం సాహాయక బృందాలుగా ఏర్పాటు చేసి, ఉమ్మడి బాధ్యతలో బ్యాంకుల నుండి పరపతి అందించుటకు ఏర్పాటు చేసిన పథకం.

| | | | |
|---|---|---|---|
| 4. | కిసాన్ క్రెడిట్ కార్డులు | - | రైతులు వారి ఉత్పత్తి అవసరాలకు అవసరమైన మేర, అనుమతించిన పరిమితులకు లోబడి బ్యాంకుల నుండి నగదు తీసుకొనుటకు ఉద్దేశించబడినవి. |
| 5. | నీటి వాలు పరీవాహక అభివృద్ధి పథకం | - | ఎత్తు ప్రదేశమున పడిన వర్షపు నీరు పల్లపు ప్రాంతములకు ఒక కాలువ ద్వారా చేరుతుంది. ఆ విధముగా నీరు చేరు ప్రాంతమంతటిని నీటి వాలు పరీవాహక ప్రాంతం అంటారు. నీటిని అభివృద్ధి చేసి వర్షాభావ ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధికి చేపట్టిన పథకం: |
| 6. | మూల్యాంకన | - | ఒక పథకం ప్రారంభం నుంచి గాని, లేక పూర్తి అయిన తరువాత గాని, దాని అమలు, అది పథకంలో ఉద్దేశించిన ఆశయాలు ఎంత వరకు నెరవేర్చగలదు, దాని ప్రభావం, పథకం పరిధిలోనున్న లబ్ధిదారులు లేక ప్రాంతం పై ఎలా ఉన్నది అని అధ్యయనం చేయుట. |

## 10.8 స్వయం సమీక్షా ప్రశ్నలు :-

1. గ్రామీణ పరపతిలో జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు పాత్రను స్థూలనాత్మకముగా వివరించుము.
2. నాబార్డు యొక్క పరపతి మరియు ఆర్థిక సంబంధ ప్రకార్యములను సోదాహరణముగా వివరించుము.
3. జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు చేపట్టిన ప్రోత్సాహక మరియు అభివృద్ధి చొరవలను వివరంగా తెలుపుము.
4. జాతీయ బ్యాంకు నిధులను గూర్చి వివరింపుము.

## 10.9 చదువదగిన గ్రంథాలు :-


| | | | |
|---|---|---|---|
| 1. | నాబార్డు ప్రచురణ, బొంబాయి 2003 | - | రూరల్ క్రెడిట్ అండ్ నాబార్డు 2003 |
| 2. | నాబార్డు | - | నాబార్డు యాన్యువల్ రిపోర్టు 2002 - 03 |
| 3. | రుద్ర ప్రతాప్ సింగ్ | - | నాబార్డు ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ అండ్ రోల్ |


ఆచార్య. ఆర్.యమ్. మోహనరావు

పాఠం - 11

# గ్రామీణ విపణి - భావన, పరిణామము, వర్గీకరణ మరియు విధులు

## 11.0 లక్ష్యం :-

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత విద్యార్థులు ఈ క్రింది విషయాలు తెలుసుకోగలగాలి. అవి

- మార్కెటు, గ్రామీణ మార్కెటు అనగానేమి? వాటి పరిణామక్రమము ఎలా ఉన్నది?
- మార్కెట్లను ఎన్ని రకాలుగా వర్గీకరించారు? ఆ వర్గీకరణకు గల కారణాలు.
- మార్కెట్ల ప్రకార్యాలను గురించి వివరంగా తెలియాలి.

## విషయసూచిక :-


11.1 ఉపోద్ఘాతం

11.2 గ్రామీణ విపణి - భావన

11.3 గ్రామీణ మార్కెట్ల - పరిణామము

11.4 మార్కెట్ల వర్గీకరణ

11.5 గ్రామీణ మార్కెటింగు - ప్రకార్యాలు

11.6 సారాంశము

11.7 ముఖ్య పదాలు

11.8 స్వయం సమీక్షా ప్రశ్నలు

11.9 చదువదగిన గ్రంథాలు


## 11.1 ఉపోద్ఘాతం :-

వ్యవసాయ రంగంలో మార్కెటింగు ప్రధానమైనది. ఉత్పత్తి కార్యక్రమాలన్నీ మార్కెటింగు కార్యక్రమంతో ఆఖరి దశకు వస్తాయి. గ్రామీణ ఉత్పత్తులే కాదు, ఏ ఉత్పత్తులయినా మార్కెటింగుతో తుది దశకు వస్తాయి. ఈ రెండు ప్రకార్యాలు అనగా ఉత్పత్తి - మార్కెటింగు మధ్య ఉన్న సహేతుక సంబంధం వల్ల మార్కెటింగులో సామర్థ్యం ఉత్పత్తి సామర్థ్యాన్ని అనుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ కారణంగా ఉత్పత్తి ప్రోత్సాహక కార్యక్రమాలేవైనా పటిష్టమైన మార్కెటింగు సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి పూనుకోవాలి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న మార్కెటింగు గురించి తెలుసుకోవటం చాలా అవసరం.

వ్యవసాయ రంగంలో మార్కెటింగు ప్రాధాన్యత దృష్ట్యా, మార్కెటింగు అనగానేమి? ఆర్థికవేత్తలు వాటిని ఎలా నిర్వచించారు? గ్రామీణ మార్కెట్ల పరిణామం ఎలా ఉంది? వాటిని ఏ విధంగా వర్గీకరించారు? మార్కెటింగు అంటే కేవలం సరుకులను విక్రయించడమేనా? లేని యెడల మార్కెటింగులో ఏ ప్రకార్యాలు ఇమిడి ఉన్నాయి అని తెలియటం అవసరం. ఈ విషయాలన్నింటి గురించి ఈ పాఠ్యాంశంలో తెలియపరచుట జరిగినది.

## 11.2 గ్రామీణ విపణి - భావన :-

గ్రామీణ విపణి గురించి తెలియపరచే ముందు విపణి అంటే ఏమిటో తెలుసుకోవటం అవసరం. సామాన్యంగా మనం ప్రతి రోజూ వాడే పదాలనే అర్థశాస్త్రంలో ప్రత్యేకార్థం స్ఫురించేటట్లు సాంకేతిక పదాలతో రూపొందిస్తారు. మార్కెట్ అనే పదానికి కూడా ఇది వర్తిస్తుంది. వస్తువును విక్రయించే ప్రదేశాన్ని మనం మార్కెట్ లేక విపణి అని అంటాము. అర్థశాస్త్రంలో 'మార్కెట్టు' గురించి చెప్పేటప్పుడు స్థలానికి ప్రాధాన్యత లేదు. అమ్మకపుదారులు, కొనుగోలుదారులు ప్రత్యక్షంగా గాని, ప్రతినిధుల ద్వారా గాని, వస్తు సేవల క్రయ విక్రయాలలో సంప్రదింపులు చేసుకొని వ్యవహారాలు జరపడాన్ని మార్కెట్టుగా వ్యవహరిస్తారు. ధర ఉన్న ప్రతి వస్తువుకు, సేవకు ఒక మార్కెటు ఉన్నదని ప్రత్యేకంగా చెప్పవచ్చు.

ధర నిర్ణాయక శక్తులు పరస్పరం సంప్రదించుకొని అవగాహనకు వచ్చే గుర్తించదగిన ప్రదేశాన్ని మార్కెటు అనవచ్చును. అమ్మకందార్ల, కొనుగోలుదార్ల సంబంధాలు ఒకే రకమైన వస్తువుల ధరపై సమతుల్యాన్ని సాధించే ఏ ప్రాంతాన్నైనా మార్కెటుగా భావించ వచ్చునని మార్షల్ నిర్వచించాడు.

గ్రామీణ మార్కెటింగు వ్యవసాయ ఉత్పాదకాలు, వినియోగ వస్తువులు మరియు ప్రధానంగా గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తులు బయటికి వెళ్ళటానికి, గ్రామీణుల వినియోగ వస్తువులు గ్రామాలకు చేరటాన్ని తెలియజేస్తాయి. వ్యవసాయ మార్కెటింగు ప్రధానంగా వ్యవసాయోత్పత్తులు గ్రామాల నుంచి తరలి వెళ్ళటానికి సంబంధించిన ప్రక్రియ. అందువలన వినియోగావసర వస్తువులు బయట నుంచి గ్రామాలకు చేరే విషయం పై అంతగా సంబంధం ఉండదు. అయితే ఈ స్వల్ప తేడాలకు ప్రాముఖ్యత ఇవ్వకుండా రెండింటిని ఒకటిగా భావించటం పరిపాటి.

## 11.3 గ్రామీణ మార్కెట్ల పరిణామము :-

చారిత్రకంగా, గ్రామీణ మార్కెట్లు పురాతన కాలం నుంచి ఉన్నాయి. అయితే ద్రవ్య ఆర్థిక వ్యవస్థ రాక పూర్వం, గ్రామీణ మార్కెట్లలో వస్తు మార్పిడి (Barter System) పద్ధతిలో అమ్మక వినియోగ కార్యక్రమాలు జరిగేవి. మధ్య యుగంలో రాజులకు చెల్లించవలసిన సుంకాలు వ్యవసాయోత్పత్తుల ద్వారా వారికివ్వగా మిగిలినది, స్వంత వినియోగానికో లేక సేవలందిన వారికి వస్తురూపేణా వేతన చెల్లింపులకో సరిపోయేది. ఆ కాలంలో అమ్మకపు మిగులు (Marketed Surplus) చాలా స్వల్పంగా ఉండటంతో, గ్రామీణ మార్కెట్లు బాగా పరిమితంగా ఉండేవి. మధ్య యుగంలో శతాబ్దాల తరబడి వ్యవసాయరంగంలో ఆవరించిన స్థబ్దత గ్రామీణ మార్కెట్లు అభివృద్ధి చెందకపోవటానికి ప్రధానకారణమైంది.

మన దేశంలో బ్రిటీషు పాలనలో గ్రామీణ మార్కెటింగులో అనేక మార్పులు వచ్చినవి. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తులను సాధించే దిశగా 'గ్రామీణ స్వయం సమృద్ధి'తత్వాన్ని బాగా బలహీనపరచి, వ్యవసాయంలో వ్యాపారతత్వాన్ని పెంచి, భారత ఆర్థిక వ్యవస్థలో విలీనం చేయుట జరిగినది. వాణిజ్య సంపదలకు ప్రోత్సాహమిచ్చుటకు, ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచుటకు, నీటిపారుదల ప్రాజెక్టులు విజ్ఞాన పరిశోధనాభివృద్ధి, మార్కెట్లు అభివృద్ధి చేయుటకు 20వ శతాబ్దం ప్రథమ భాగంలో గ్రామీణ మార్కెట్లు, ప్రధానంగా వ్యవసాయ మార్కెట్లు బ్రిటీషు వారి హయాంలో చాలా వరకు విస్తరించినవి. వ్యవసాయంలో బ్రిటీషు వారు ప్రవేశపెట్టిన వ్యాపారతత్వం, అమ్మకపు మిగుళ్ళ పెరుగుదలకు, చిల్లర మార్కెట్లు, వాటితోపాటు వర్తక శ్రేణులు పెరగటానికి పునాదులు వేసినది. దీనితోపాటు

విస్తృతమైన రైలు మార్గాలు, టీ, కాఫీ, జనపనార, ప్రత్తి, చెరకు, నూనె గింజలు మున్నగు వ్యవసాయోత్పత్తులకు వ్యవస్థాగత మార్కెటింగు సంస్థలు ఏర్పడుటకు తోడ్పడినవి.

స్వాతంత్ర్యానంతరం ఆర్థిక, వ్యవసాయాభివృద్ధిలో మార్పుల కారణంగా గ్రామీణ మార్కెట్లు వ్యవసాయ మార్కెట్లు బాగా విస్తృతమవటమే కాక పరిమాణాత్మకంగా వృద్ధి చెందటం జరిగినది. అయినప్పటికీ, గ్రామీణ మార్కెట్లలో పరిమాణాత్మక, నాణ్యాతాపర, ప్రాంతీయ వ్యత్యాసాలు, సేవలలోపం, దళారుల ప్రాభవం మున్నగు సమస్యలు ఉన్నాయి.

## 11.4 మార్కెట్ల వర్గీకరణ :-

మార్కెట్లను సాధారణంగా మూడు రకాలుగా వర్గీకరిస్తారు. అవి 1. పరిమాణాన్ని బట్టి, 2. పోటీని బట్టి, 3. కాలాన్ని బట్టి.

1. **పరిమాణ ప్రాతిపదిక వర్గీకరణ :-** పరిమాణాన్ని బట్టి మార్కెట్లను స్థానిక మార్కెటు (local market), జిల్లా మార్కెట్ (district market), రాష్ట్ర మార్కెట్ (state market), జాతీయ మార్కెట్ (National Market), ప్రపంచ మార్కెట్ (Terminal Market) అని విభజించవచ్చును.

వ్యవసాయోత్పత్తులు ముఖ్యంగా త్వరగా చెడిపోయే పాలు, కూరగాయల వంటి వస్తువులను సాధారణంగా స్థానిక మార్కెట్లలోనే విక్రయిస్తారు. అయితే స్థానిక మార్కెట్లలో నిల్వ ఉంచదగిన ఆహారధాన్యాలు, నూనె గింజలు, తదితర వస్తువుల విక్రయాలు కూడా జరుగుతాయి. రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాలలో సన్నకారు, చిన్నరైతులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో స్థానిక మార్కెట్లలోనే అన్ని రకాల వ్యవసాయోత్పత్తుల విక్రయాలు జరుగుతుంటాయి. ఒక ప్రాంతానికే పరిమితమైన డిమాండు ఉన్న వస్తువులు సాధారణంగా స్థానిక మార్కెట్లలో విక్రయిస్తారు. కొన్ని వ్యవసాయోత్పత్తులకు, జిల్లా, ప్రాంతీయ లేక రాష్ట్రస్థాయి మార్కెట్లు ఉంటాయి. స్థానిక మార్కెట్లలో కంటే అధిక ధరలు లభించినప్పుడే గ్రామీణులు తమ ఉత్పత్తులను జిల్లా స్థాయి మార్కెట్లలో విక్రయిస్తారు.

కొన్ని గ్రామీణ ఉత్పత్తులకు మార్కెటు రాష్ట్ర లేక దేశీయంగానే పరిమితమై ఉంటుంది. కొన్ని వస్తువులకు ఇతర దేశాలలో కూడా మార్కెటు ఉండవచ్చు. ఉదా॥ మన దేశంలో పండే బాస్మతీ బియ్యం, పొగాకు, మిరియాలు, కాఫీ, టీ పొడి మున్నగు ఉత్పత్తులకు ఇతర దేశాలలో కూడా గిరాకీ ఉంది.

గ్రామీణ ఉత్పత్తులలో అన్ని ప్రాంతాలలో వాడకం విరివిగా ఉన్న వస్తువులకు ఉదా॥ గోధుమలు మున్నగు ఆహార ధాన్యాలకు ప్రపంచ మార్కెట్లు ఉన్నాయి.

ఈ దిగువనుదహరించిన సౌకర్యాలు, లక్షణాలు ఉన్నప్పుడే మార్కెటు విస్తృతమవుతుంది.

(ఎ) **రవాణా సౌకర్యాలు :-** వస్తువులను తక్కువ ఖర్చుతో త్వరితంగాను, సురక్షితంగాను రవాణా చేయడానికి సదుపాయాలుంటే ఆలాంటి వస్తువులకు మార్కెటు పరిమాణం వృద్ధి చెందుతుంది. ఉదాహరణకు హిమాచల్‌ప్రదేశ్‌లోని ఆపిల్ పండ్లు దేశమంతటా విక్రయిస్తున్నారంటే లేదా, బెంగుళూరు టమోటా ఆంధ్రప్రదేశ్‌లో, కృష్ణాజిల్లా పాలు హైదరాబాదులోనూ, భీమవరం ప్రాంత చెరువు చేపలు కలకత్తాలోను విక్రయించటం కేవలం రవాణా పద్ధతులలో వచ్చిన ఆధునిక మార్పుల వల్లనే సాధ్యపడింది.

(బి) **ప్రసార సౌకర్యాలు :-** రవాణా సౌకర్యాలు, వస్తువులను ఒక ప్రాంతము నుంచి వేరొక ప్రాంతానికి చేర్చి విక్రయించటానికి తోడ్పడినట్లే, ప్రసార సౌకర్యాలు అభివృద్ధి చెందటం వల్ల వివిధ ప్రాంతాలలోని వ్యాపారస్థుల మధ్య, వినియోగదారుల మధ్య వర్తక సంబంధాలు పెంపొంది మార్కెట్ విస్తృతమవటానికి, టెలిఫోను, టెలెక్సులు ప్రాధాన్యత వహిస్తాయి. ఈ

సౌకర్యాల ద్వారా ఒక చోటనున్న వారు ఇంకొకరితో ధరల గురించి సంప్రదించటం, మార్కెట్‌లో సరుకు రావటం గురించి తెలుసుకొనుటకు, కొనుగోలు అమ్మక నిర్ణయాలు చేసుకొని సరుకు సప్లై చేయుటకు ఆదేశాలు ఇవ్వటానికి ఎంతగానో ఉపయుక్తంగా ఉన్నాయి.

(సి) **వస్తువులు ఒకే జాతికి లేదా వర్గానికి చెందినవిగా విభజించే అవకాశం ఉండటం :-** నాణ్యతను బట్టి పరిమాణాన్ని బట్టి సరుకును పలు రకాలుగా విభజించి విక్రయించటం మన అందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణ బియ్యం, పత్తి, పొగాకు మున్నగు వాటిని సరుకు నాణ్యత రకాన్ని బట్టి పలురకాలుగా విభజించి విక్రయించటం మనం చూస్తుంటాము. ఈ విధంగా చేయటాన్ని వస్తు ప్రమాణీకరణ, శ్రేణీకరణ (Standardization and grading) అంటారు. అలా చేయటం వల్ల కొనుగోలుదారు సరుకును పరిశీలించే అవసరం లేకుండానే కొనటానికి అంగీకరిస్తాడు. మచ్చు (sample)ను బట్టి వస్తు విక్రయం జరిగేటప్పుడు కూడా మార్కెట్ విస్తృతమవుతుంది.

(డి) **దీర్ఘకాలము నిల్వ ఉండటం :-** త్వరగా పాడయ్యే వస్తువులకు ముఖ్యంగా పండ్లు, కూరగాయలు మున్నగు వాటికి మార్కెటు పరిమితంగా ఉండటం సహజమే. అయితే విజ్ఞాన శాస్త్రాభివృద్ధి మూలంగా వచ్చిన సదుపాయాల వల్ల ఇటువంటి వస్తువులకు కూడా మార్కెటు పెరిగింది. శీతల గిడ్డంగులు (cold storages) ఈ సదుపాయాలలో ప్రధానమైనవిగా చెప్పవచ్చును. ఈ సదుపాయాల వల్ల పాలు, పండ్లు, కూరగాయలు, రొయ్యలు, చేపలు, మాంసము మొదలైన వాటికి ఇప్పుడు విస్తృతమయిన మార్కెట్లు వచ్చాయి.

(ఇ) **వస్తు వినియోగ పరిమితి :-** వస్తు వినియోగము ఒక ప్రాంతానికే పరిమితమైందా లేదా అన్ని ప్రాంతాలలోను ఉన్నదా అన్న దానిని బట్టి కూడా మార్కెటు పరిమాణము ఉంటుంది.

ఉదా॥ పంజాబులో వరి పండించినా దానిని విరివిగా దక్షిణాది మార్కెట్‌కి పంపుతారు. కేరళాలో పండిన మసాల దినుసులు (spices) అన్ని రాష్ట్రాలకు సరఫరా అవుతాయి.

(ఎఫ్) **ఉత్పత్తి పరిమితి :-** కొన్ని పరిమితంగా ఉత్పత్తి అయ్యే వస్తువులకు, లేక కొన్ని ప్రాంతాలలోనే ఉత్పత్తి పరిమితి అయిన వస్తువులకు ప్రపంచ మార్కెట్లు ఉంటాయి.

ఉదా॥ పొగాకు ఆంధ్ర, గుజరాత్, కర్ణాటకలలో ఎక్కువగా పండినా అన్ని రాష్ట్రాలకు అంతర్జాతీయ మార్కెట్‌కు సరఫరా అవుతుంది.

2. **పోటీ ప్రాతిపదిక వర్గీకరణ :-** వివిధ వినియోగదారుల మధ్య అమ్మకందారుల మధ్య ఉన్న పోటీని బట్టి మార్కెట్లను సంపూర్ణ పోటీ, అసంపూర్ణ పోటీ, పోటీలేని లేక గుత్తాధిపత్యము ఉన్న మార్కెట్లు అని వర్గీకరిస్తారు.

సంపూర్ణమైన పోటీ ఉన్న వస్తువునకు మార్కెట్ అన్ని ప్రాంతాలలోను ఒకే ధర ఉంటుంది. రవాణా ఛార్జీల మేరకు ధరలో తేడా ఉండే అవకాశము ఉన్నది. వస్తువుకు చెల్లించే ధర అన్ని ప్రాంతాలలోనూ ఒకటిగానే ఉండటం సంపూర్ణమైన పోటీ ఉన్న మార్కెట్‌కి మంచి నిదర్శనము. కాని సాధారణంగా వాస్తవిక పరిస్థితులలో ఈ రకం మార్కెట్లు ఉండవు.

పోటీ లేని మార్కెటును గుత్తాధిపత్యము ఉన్న మార్కెటు అని చెప్పవచ్చును. సప్లయి అంతా ఒకరి ఆధీనంలోనే ఉండటం చేత ధర నిర్ణయంలో గుత్తాధికారికి కొంతమేరకు స్వేచ్ఛ ఉంటుంది. ధర లేక విక్రయము ఎంతమేరకు ఉండవలెను అనే రెంటిలోను ఏ ఒకటయినా ఇతడు నిర్ధారణ చేయగలడు. కానీ ఏ వస్తువుకు లేక ఏ మార్కెట్‌లోనూ ఈ విధమైన నిరాటంకమైన గుత్తాధిపత్యము కొనసాగదు.

వాస్తవికంగా, నిత్య జీవితంలో అనేక వస్తువులకు తటస్థపడే మార్కెట్లు అటు పూర్తిగా పోటీ పద్ధతి ఉన్నవి కావు. అలాగే పూర్తిగా గుత్త వ్యాపారి స్వాధీనంలో ఉన్నవి కావు. ఈ రెండు పద్ధతులతోనూ ఉన్న లక్షణాల కలయికతోనే అనేక వస్తువులకు మార్కెట్లు ఉంటాయి.

3. **కాల ప్రాతిపదిక వర్గీకరణ :-** వస్తువుకు స్వల్ప కాలంలోను, దీర్ఘ కాలంలోను ఉన్న డిమాండ్, సప్లయిలను బట్టి కూడా మార్కెట్లను వర్గీకరించవచ్చు. కాల గమనంలో అభిరుచులు, ఆదాయాలు మున్నగు వాటిలో మార్పులు రావడం వల్ల డిమాండులో మార్పు కలుగుతుంది. అదే విధంగా సప్లయిలో కూడా మార్పులు వస్తాయి. ఇవి అతి ముఖ్యమైనవి. స్వల్ప కాలంలో వాడుకలోనున్న ఉత్పత్తి సాధనాలు స్థిరాలై ఉంటాయి. ఉత్పత్తి విధానంలో మార్పులు రావడం కూడా దీర్ఘ కాలంలోనే వీలుపడుతుంది. శాస్త్ర సాంకేతికాభివృద్ధి తదితర మార్పుల మూలంగా ఉత్పత్తి విధానము, పరిమాణములు మార్పు చెంది, సప్లయి కూడా డిమాండుకు అనుకూలంగా సర్దుబాటు జరిగే అవకాశముంటుంది. ఈ కారణంగా, మార్కెట్‌లను కాలాన్ని బట్టి కూడా వర్గీకరిస్తారు. అయితే స్వల్పకాలం, దీర్ఘకాలం అనే భావన, నెలలు, సంవత్సరాలు అనే దాని మీద గాక వస్తు స్వభావము, దాని ఉత్పత్తి స్థాయి మొదలగు వాటి మీద ఆధారపడి ఉంటాయి. ఈ కారణాల వల్ల ఒక వస్తువు స్వభావము, దాని ఉత్పత్తి స్థాయి మొదలగు వాటి మీద ఆధారపడి ఉంటాయి. ఈ కారణాల వల్ల ఒక వస్తువు సప్లయి విషయంలో దీర్ఘకాలంగా పరిగణించే సమయమే ఇంకొక వస్తువు విషయంలో స్వల్పకాలికంగా లెక్కించవచ్చు. ఉదా॥ ప్రత్తి, నూలు విషయంలో దీర్ఘకాలికంగా పరిగణించే సమయమే ఉక్కు సప్లయి విషయంలో స్వల్పకాలము కావచ్చును.

**గ్రామీణ మార్కెట్ల వర్గీకరణ :-** గ్రామీణ సంతలు, అమ్మక కేంద్రాలు మినహాయించితే గ్రామీణ మార్కెట్లను స్థూలంగా మూడు రకాలుగా విభజించవచ్చును.

1. తాలూకా లేక మండల స్థాయిలో ఉన్న ప్రధాన రహదార్లలో నెలకొని పట్టణాలుగా మారగలిగే పెద్ద గ్రామాలలో ఉండే మార్కెట్లను మొదటి రకంగా చెప్పవచ్చును. ఇవి పట్టణ లక్షణాలు కలిగి, గ్రామాలలోని దుకాణాలకు సప్లయి కేంద్రాలుగాను, గ్రామీణులు చిల్లర సరుకుల విక్రయ కేంద్రాలుగా ఉంటాయి.

2. రెండవ రకం గ్రామీణ మార్కెట్లు రహదారి కేంద్రాలలో, కూడళ్ళలో దుకాణాలు కేంద్రీకృతమైనవి లేక ఒకటి రెండు దుకాణాల బజారులున్నవి.

3. మూడవ రకం మార్కెటు దూరప్రాంత గ్రామాలలో ఇండ్లలోనే దుకాణాలు ఏర్పరచుకొని ఉండేవి.

వీటిలో మొదటి రకం మార్కెట్లు లాభసాటివి. ఈ మార్కెట్లలో ప్రచార, ప్రోత్సాహక కార్యకలాపాలను ఉత్పత్తి లేక పంపిణీ కంపెనీలే చేపడతవి. అంతేకాక ఈ మార్కెట్లు పంపిణీ కంపెనీల పంపిణీ మార్గాలలో ఉంటవి. కాబట్టి సరుకులు వాళ్ళ దుకాణాలకు నేరుగా అందుతవి. రెండవ రకం మార్కెట్లకు ప్రచార ప్రోత్సాహక చర్యలు కొంతవరకు అందినా, సరుకును వారి దుకాణం ముందు సరఫరా చేయటానికి వీలుండదు. మూడవ రకం మార్కెట్లు రవాణా సదుపాయాలకు దూరంగా ఉంటవి కాబట్టి ఈ దుకాణదారులు దగ్గరనే ఉన్న వ్యాపార కేంద్రాలకు, లేక పట్టణాలకు వెళ్ళి సరుకు తెచ్చుకోవటం సాధారణంగా జరుగుతుంది. అందువల్ల ఇక్కడ ధరలు స్వల్పంగా అధికంగా ఉండవచ్చు. అయితే ఈ మార్కెట్లలో గ్రామీణులకు వస్తువులను అరువుగా విక్రయించటం సర్వ సాధారణం. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పాదకాలైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు అరువుగా ఇవ్వటం తెచ్చుకోవటం గ్రామీణ విపనిలో మామూలు. రెండు, మూడు రకాల గ్రామీణ మార్కెట్లలోనే ఈ సదుపాయాలు ఉంటవి.

## 11.6 గ్రామీణ మార్కెటింగు - ప్రకార్యాలు :-

గ్రామీణ మార్కెటింగు ప్రకార్యాలను, (1) గ్రామీణ వినియోగ మార్కెటింగు మరియు (2) గ్రామీణ ఉత్పత్తులు ప్రధానంగా వ్యవసాయోత్పత్తుల క్రింద చేయడం జరిగింది.

1. **గ్రామీణ వినియోగ మార్కెటింగు :-** గ్రామీణ వినియోగ మార్కెటింగ్‌లో వ్యవసాయోత్పత్తులు, ముఖ్యంగా వ్యవసాయ ఉత్పాదకాలైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లాంటి అనేక విధములైన పారిశ్రామిక ఉత్పత్తులు ఉంటాయి. ఈ మార్కెట్‌లో సాధారణంగా అమ్మకందార్లలో ఎక్కువ మంది వ్యాపారులే ఉంటారు. ఈ మార్కెటింగ్‌లో భాగస్వాములయిన ఉత్పత్తిదారులు, అమ్మకందారులు ఈ క్రింది మార్కెటింగు ప్రకార్యాలు నిర్వహిస్తారు. అవి

(ఎ) ఈ మార్కెట్‌లో రాణించటానికి అన్నిటికన్నా ప్రథమంగా మార్కెట్ సామర్థ్యాన్ని (market potential) అంచనావేయాలి. ఇది ప్రతి ఉత్పత్తి సంస్థ స్థాయిలోనే కాక జాతీయ స్థాయి ప్రణాళికలో భాగంగా ఉండాలి. ఇది దృష్టిలో ఉంచుకొనటం, లేక పట్టించుకోకపోవటం బట్టి సంస్థల వ్యాపారం ఉంటుంది. ముఖ్యంగా చిన్న పరిశ్రమల వారికిది ఎంతో అవసరం. ఈ అంచనాలు వేయటంలో ముఖ్యంగా గమనించవలసినవి (1) మార్కెట్ వాతావరణం, (2) ఉత్పత్తి నిర్వచనం మరియు రూపకల్పన.

మార్కెట్ వాతావరణం, ప్రాంతాలను బట్టి, అక్కడ నివసించే వారి సామాజిక ఆర్థిక స్థితిగతులను బట్టి, నివాస ప్రాంతం బట్టి, ప్రభుత్వ విధానాల ప్రభావం ప్రస్తుతం అన్నిటికన్నా ప్రసార సాధనాలయిన టి.వి. ద్వారా ప్రభావితం అవుతాయి. ఈ పరిస్థితులనన్నిటినీ దృష్టిలో ఉంచుకొని మార్కెట్ సామర్థ్యం, డిమాండు మున్నగు వాటిని అంచనా వేయాలి. ఇది ఒక నిరంతర ప్రక్రియ.

ఉత్పత్తి నిర్వచన, రూపకల్పన మార్కెట్ డిమాండును ప్రభావితం చేయటంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఈ ఉత్పత్తుల నిర్వచనం రూపకల్పన, వినియోగదారులను, వారి స్థితిగతులను, అవసరాలను, అభిరుచులను దృష్టిలో ఉంచుకొని చేస్తే ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. ఉదాహరణకు బస్తీలలో కొళాయిల దగ్గర నీళ్ళు పట్టుకొనుటకు వాడే ప్లాస్టిక్ బకెట్లు, గ్రామీణ స్త్రీలు దూర ప్రాంతాల నుంచి తల మీద రెండు మూడు కడవలు మోసుకొని రావటానికి పనికి రావు. ఇది గమనించి ప్లాస్టిక్ కడవలు, బిందెలు తయారు చేస్తున్నారు. అలాగే పేదలను, వ్యవసాయ కూలీలను దృష్టిలో ఉంచుకొని అనేక రకాల ఉత్పత్తులను చిన్న చిన్న పరిమాణాలలో ఉదా॥ షాంపూ ప్యాకెట్ మాదిరి అమ్మటం మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఈ ప్రాధాన్యతను గుర్తించని చిన్న పరిశ్రమల, సంస్థల వ్యాపారం దెబ్బతినే ప్రమాదం ఉంది.

(బి) ధర - కొత్త ఉత్పత్తుల తయారీలో గ్రామీణ సగటు వినియోగదారుడు ఆ వస్తువును ఎంత ధరకు కొనగలడు అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ధరను కేవలం ఉత్పత్తి ఖర్చులలో అంచనా వేస్తే గ్రామీణ మార్కెంగులో రాణించటం కష్టం అవుతుంది. ఈ సమస్యను అధిగమించటానికి చాలా మంది ఉత్పత్తిదారులు వస్తువు అందరికి అందుబాటులో ఉండే విధంగా పరిమాణాన్ని తగ్గించి, రూపాయి ప్యాకెట్లు, రెండు రూపాయల ప్యాకెట్లు, అయిదు రూపాయల ప్యాకెట్లుగా విక్రయించటం మనం చూస్తూనే ఉన్నాము.

(సి) పంపిణీ - వినియోగదారులు ముఖ్యంగా గ్రామీణ వినియోగదారులకు వారికనువైన రీతిలో వస్తువులను వారికి అతిసామీప్యంలో పంపిణీ చేయనిచో, ఆ వస్తువులకు డిమాండ్ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. చాలా వుత్పత్తులు ముఖ్యంగా, దైనందినంగా వాడే టీ పొడి, సబ్బులు, పేస్టులు వగైరాల పంపిణీకి విస్తృతమైన ఏర్పాట్లు చేసుకొని గ్రామీణ మార్కెట్టును ఆకట్టుకొనటం మనందరికి తెలుసు.

(డి) ప్రోత్సాహక చర్యలు - పట్టణాలలో పెద్ద పెద్ద డిపార్టుమెంటు స్టోర్లు, సూపర్ మార్కెట్లు మున్నగు వాటి దగ్గర పెద్ద కంపెనీలు వారు ఉత్పత్తులకు మార్కెట్ పెంచుకొనుటకై ఆ వస్తువుల ప్రదర్శన, తగ్గింపు ఆఫర్‌లు లేదా ఒకటి కొంటే మరొకటి ఉచితం మున్నగు ప్రోత్సాహక చర్యలు గ్రామీణ వినియోగదారులు దైనందిన జీవితంలో వాడే వస్తువులకు గ్రామీణ మార్కెట్లులో తక్కువ అని చెప్పవచ్చు. అయితే వ్యవసాయ ఉత్పాదక వస్తువుల విషయంలో ముఖ్యంగా, ఎరువులు, పురుగుమందుల కంపెనీలు ప్రచారంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో విస్తరణ కార్యక్రమాలు, ప్రదర్శన క్షేత్రాలు (demonstration farms) ఏర్పాటు చేయటం మున్నగు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ విషయంలో భారత రైతాంగ సహకార ఎరువుల కంపెనీ (Indian farmers fertiliser cooperatores) వారి కార్యక్రమాలు పేర్కొనదగినవి. ఈ చర్యలు గ్రామీణ మార్కెట్లులో ఆయా వస్తువుల అమ్మకాలను బాగా పెంచుటకు తోడ్పడతాయి.

(ఇ) ప్రచార సాధనాలు (communication media) - గ్రామీణ వినియోగదారుల మార్కెటింగు కొరకు ప్రచారం (advertising), ప్రోత్సాహం (promotion) ఎంతో అవసరం. ప్రధానంగా వస్తువుల సేవల లక్షణాలు, వినియోగదారులకు తెలియజేసి ఆ వస్తువులకు డిమాండు పెంచుకోవటమే ప్రచార సాధనాల యొక్క ప్రధాన లక్ష్యం. గ్రామీణ మార్కెటింగ్‌లో దీని ఆవశ్యకత పట్టణాలలో కంటే ఎక్కువగా ఉంది.

2. **గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రకార్యాలు :-** గ్రామీణ వస్తువులు ప్రధానంగా వ్యవసాయోత్పత్తుల మార్కెట్ల ప్రకార్యాలను స్థూలంగా అయిదు క్రింద విభజించవచ్చును. అవి

**(ఎ) వస్తు సేకరణ** - వ్యవసాయోత్పత్తులను అనేక ప్రాంతాలలో అసంఖ్యాక రైతాంగం ఉత్పత్తి చేస్తారు. వీరందరి దగ్గర నుంచి ఉత్పత్తులను సేకరించి వాటిని కొంత మేరకు వర్గీకరించి అమ్మకానికి సిద్ధం చేయుట వ్యవసాయ మార్కెట్ ప్రకార్యాలలో మొదటి అధ్యాయం మరియు ప్రధానమైనది.

**(బి) వర్గీకరణ మరియు ప్రాసెసింగ్** - ఒకే రకమునకు లేక జాతికి చెందిన వ్యవసాయోత్పత్తులలో కూడా పరిమాణం, నాణ్యత, రంగు, రుచి, వాసన, తేమ శాతం మున్నగు విషయాలలో తేడాలుంటాయి. ఉదా॥ వడ్లలో అనేక రకాలున్నాయి అలాగే ఇతర వ్యవసాయోత్పత్తులలో కూడా చాలా రకాలు ఉంటవి. అమ్మకం ధర రీత్యా వినియోగదారుల కొనుగోలు సౌలభ్యత, అభిరుచులను బట్టి, ఉత్పత్తులను వర్గీకరించి, ప్రమాణీకరించటం ఎంతో అవసరం.

వ్యవసాయోత్పత్తులలో కొన్నిటిని వినియోగించటానికి ముందుగా ప్రాసెసింగ్ చేయవలసి ఉంటుంది. ఉదా॥ వడ్ల నుంచి బియ్యం తీయటం, చెరకు నుంచి బెల్లం, చక్కెర తయారు చేయటం వంటి ప్రాసెసింగు కార్యకలాపాలను చేపట్టటం వ్యవసాయ మార్కెట్టు ప్రకార్యాలలో ముఖ్యమైన వాటిలో ఒకటి.

**(సి) నిల్వ చేయటం** - చాలా వ్యవసాయోత్పత్తులు సంవత్సర కాలంలో ఒకసారి మాత్రమే ఉత్పత్తి చేయటానికి ప్రకృతి అనుకూలిస్తుంది. కాని వాటి వినియోగం మాత్రం సంవత్సర కాలమంతా ఉంటుంది. ఈ కారణంగా, సరుకును నిరంతరంగా సరఫరా చేయుటకు, సరుకును భద్రంగా, నాణ్యత క్షీణించకుండా నిల్వ చేసేందుకు గిడ్డంగి సౌకర్యాలను సమకూర్చుకోవటం మార్కెటింగు ప్రకార్యాలలో మరొకటి. ఈ గిడ్డంగులు, దీర్ఘ కాలం నిల్వ, మన్నిక ఉండే వస్తువులకు ఒక రకమైతే త్వరగా చెడిపోయే పండ్లు, కూరగాయలు మున్నగు వాటిని నిల్వ చేయటానికి వేరొక రకమైన శీతల గోడౌన్లు అవసరమవుతాయి.

**(డి) సరుకు రవాణా చేయుట** - ఉత్పత్తి కేంద్రాల నుంచి వినియోగ లేక పంపిణీ కేంద్రాలకు ఈ వస్తువులను సరఫరా చేయటం మార్కెటింగు ప్రకార్యాలలో మరొక అంశం. ఈ ప్రక్రియలో రవాణా చేసే వస్తువులను బట్టి, దూరాన్ని బట్టి

ప్యాకింగు మున్నగు వాటిలో తగు జాగ్రత్తలు తీసుకొని సరుకును వివిధ ప్రాంతాలకు రవాణా చేయటం మార్కెటింగు ప్రకార్యాలలో మరొక భాగం.

**(ఇ) వ్యాపార ఒడంబడికలు తీర్మానం చేయటం** - ఉత్పత్తిదారులకు నిర్ణయించుకొన్న ధరను, ఒప్పందం చేసుకొన్న కాలపరిమితిలో అమ్మకందారు/వ్యాపారస్తుడు డబ్బు చెల్లించడం, దానికి అవసరమైన మేరకు కొనుగోలుదార్ల నుంచి డబ్బు వసూలు చేసుకొని వ్యాపార ఒడంబడికలు సవ్యంగా పూర్తి చేయటం, వ్యవసాయ మార్కెటింగ్ ప్రకార్యాలలో మరొకటి.

## 11.6 సారాంశము :-

గ్రామీణుల ఉత్పాదకాలను బయటకు చేర్చటానికి, వారికి అవసరమైన వినియోగ లేక ఉత్పాదకాలను గ్రామాలకు అందించటానికి గ్రామీణ మార్కెట్లు ఉద్భవించాయి. ఈ మార్కెట్లలో ద్రవ్య విధానం అమలులోకి వచ్చిన తరువాత ప్రధానంగా ఉత్పత్తి సరళిలో వాణిజ్య భావన పెంపొందిన తర్వాత విస్తరించినవి. రవాణా సదుపాయాలు, ప్రచార సాధనాల ద్వారా సమాచార వ్యాప్తి గ్రామీణ మార్కెట్లు అభివృద్ధి చెందుటకు బాగా తోడ్పడినవి.

గ్రామీణ మార్కెట్లను వర్గీకరించుటలో వినియోగ వస్తువుల మార్కెటు, వ్యవసాయోత్పత్తుల మార్కెట్లను వేరు వేరుగా పరిగణనలోనికి తీసుకోవలెను. వినియోగ వస్తువుల మార్కెట్లు స్థూలంగా మూడు రకాలు.

1. తాలూకా స్థాయి మార్కెట్లు, 2. ప్రధాన రహదారిలో నున్న పెద్ద గ్రామాలలో నున్న మార్కెట్లు మరియు 3. చిన్న గ్రామాలలో ఉన్న మార్కెట్లు. వ్యవసాయోత్పత్తుల పరంగా గ్రామీణ మార్కెట్లను అయిదు విధాలుగా విభజించవచ్చును. అవి 1. స్థానిక మార్కెట్లు, 2. జిల్లా మార్కెట్లు, 3. రాష్ట్ర మార్కెట్లు, 4. జాతీయ మార్కెట్లు, 5. ప్రపంచ మార్కెట్లు. సాధారణంగా ఈ మార్కెట్లు ఉత్పత్తి కేంద్రాలలో కేంద్రీకృతమై ఉంటవి. వాటి మార్కెటు పరిమాణమును బట్టి వాటి స్థాయి నిర్ణయించటం జరుగుతుంది.

మార్కెటింగు ప్రకార్యాలలో వినియోగదారుల మార్కెటింగులో ప్రధానమైనవిగా డిమాండ్ అంచనా, ఉత్పత్తి నిర్వచన మరియు రూపకల్పన, ధర నిర్ణయం, పంపిణీ, ప్రోత్సాహకాలు మరియు ప్రచారం ముఖ్యమైనవిగా చెప్పబడతాయి. అయితే వ్యవసాయ మార్కెటింగ్‌లో వస్తు సేకరణ, వర్గీకరణ మరియు ప్రాసెసింగ్, నిల్వ చేయుట, రవాణ చేయుట మరియు వ్యాపార ఒడంబడికలను సవ్యంగా అమలుపరచటం ప్రధానమైన ప్రకార్యాలుగా భావించవచ్చును.

## 11.7 ముఖ్య పదాలు :-

| | | |
|---|---|---|
| మార్కెట్ భావన | - | మార్కెటు అనగా ఏమిటో విశదీకరించుట |
| మార్కెటింగు | - | ఉత్పత్తిదారుడి నుండి వినియోగదారుడికి ఉత్పత్తులను అందజేసే కార్యక్రమాలు |
| మార్కెటెడ్ ఉత్పత్తి | - | అమ్మబడిన ఉత్పత్తి |
| మార్కెట్ పరిణామము | - | మార్కెట్ అభివృద్ధిలోని వివిధ దశలు |
| మార్కెట్ ప్రకార్యాలు | - | ఉత్పత్తిదారుడి నుంచి ఉత్పత్తి సేకరించుట మొదలు అంతిమ వినియోగదారుడికి అందించే వరకు నిర్వహించే సేవలను మార్కెట్ ప్రకార్యాలు అంటారు. |
| ప్రోత్సాహకాలు | - | ఏదైనా అభివృద్ధి చేయుటకు అందజేసే సహాయ, సహకారాలు లేక చర్యలు. |

## 11.8 స్వయం సమీక్షా ప్రశ్నలు :-

1. గ్రామీణ మార్కెటు అనగానేమి? వాటిని ఎన్ని రకములుగా విభజించవచ్చును.
2. గ్రామీణ మార్కెట్ల పరిణామములను తెలిపి, మార్కెటింగ్‌లోని ముఖ్య ప్రకార్యాల గురించి వివరముగా తెలుపుము.

## 11.9 చదువదగిన గ్రంథాలు :-


1. Indian Society of Agricultural Marketing - Vistas in Agricultural Marketing (1987-1996), Vol. I
2. Manendra Mohan (1987) - Marketing in Rural India, 'Readings in Integrated Rural Development' Oxford, IBH
3. Sharma D.P. & Desai V.V. - Chap IX 'Rural Marketing' in Rural Economy of India


ఆచార్య. ఆర్.యమ్. మోహనరావు

పాఠం - 12

# గ్రామీణ విపణి - వ్యవస్థాగత లోపాలు, చట్టాలు, నియంత్రణ విపణులు - సహకార విపణులు

## 12.0 లక్ష్యం :-

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత ఈ క్రింది విషయాలు మీకు తెలియాలి. అవి

- గ్రామీణ ప్రధానంగా వ్యవసాయ మార్కెటింగులోనున్న లోపాలను వివరించగలగాలి
- నియంత్రణ మార్కెట్లు అంటే ఏమిటో, వాటి ఆశయాలు, వ్యవసాయ మార్కెటింగులో వాటి పాత్ర గురించి తెలియాలి
- వ్యవసాయ మార్కెటింగులో సహకార మార్కెటింగు సంఘాల పాత్రను విశదీకరించగలగాలి.
- గ్రామీణ విపణులు, ప్రధానంగా వ్యవసాయ మార్కెటింగు వ్యవస్థ పటిష్టతకు తీసుకోవలసిన చర్యలను సూచించ గలగాలి.

## విషయసూచిక :-

12.1 ఉపోద్ఘాతము

12.2 భారత వ్యవసాయ మార్కెట్లలోని లోపాలు

12.3 మార్కెటింగు చట్టాలు

12.4 నియంత్రణ మార్కెట్లు

12.5 సహకార మార్కెటింగ్

12.6 గ్రామీణ మార్కెట్ల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు

12.7 సారాంశము

12.8 ముఖ్య పదాలు

12.9 స్వయం సమీక్షా ప్రశ్నలు

12.10 చదవదగిన గ్రంథాలు

## 12.1 ఉపోద్ఘాతము :-

గ్రామీణ మార్కెట్ల అభివృద్ధికి ప్రభుత్వం వారు స్వాతంత్ర్యానంతరం అనేక చర్యలు చేపట్టారు. అయినప్పటికి నేటికీ గ్రామీణ మార్కెట్లకు సరియైన సదుపాయాలు లేవు. ఈ సందర్భంగా ఉత్పత్తుల నిల్వకు సరిపడ గిడ్డంగులు లేకపోవడం గిట్టుబాటు ధర కోసం ఆగగల్గిన ఆర్థిక స్థోమత లేక వడ్డీ వ్యాపారులకు వర్తకుల ఋణాలు తీర్చుటకై తప్పనిసరిగా పంట విక్రయాలు జరపటం, తగిన రవాణా సదుపాయాలు లేకపోవటం, ఎక్కువ మంది దళారీల బెడద, తాజా మార్కెట్ సమాచారం అందకపోవటం మున్నగునవి ప్రధాన లోపాలుగా గుర్తించవచ్చును.

వ్యవసాయ మార్కెట్ లోపాలను సవరించే దిశగా ప్రభుత్వము వారు మార్కెట్ నియంత్రణకు సంస్కరణలు చేపట్టి చట్టాలు చేసి అమలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో వ్యవసాయ మార్కెట్లను నియంత్రణ మార్కెట్లుగా (regulated market) ప్రకటించి ఈ మార్కెట్లలో చట్టపరమైన నిబంధనలు అమలు చేయుటకు, సేవలు మెరుగుపరచటానికి అమ్మకందారుల, కొనుగోలుదారులతో మార్కెటింగ్ కమిటీలు ఏర్పరచటం జరిగింది.

మార్కెట్ల నియంత్రణతో పాటు దళారీల బెడద నుంచి ఉత్పత్తిదారులకు విముక్తి కలిగించి, వారికి వినియోగదారుడు చెల్లించే ధరలో సింహభాగం అందజేయుటకు సహకార మార్కెటింగు వ్యవస్థను దళారీలకు ప్రత్యామ్నాయంగా ఏర్పరచడం ప్రభుత్వం చేపట్టిన మరొక ప్రధాన చర్య.

ప్రభుత్వం వారు చేపట్టిన పై చర్యలు వ్యవసాయ మార్కెటింగును సరైన దారిలో పెట్టుటలో కొంతవరకు సఫలీకృతమైనా మరెన్నో అపరిష్కృత లోపాలు వ్యవసాయ మార్కెటింగు రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఈ విషయాలన్నింటిని ఈ పాఠ్యాంశంలో చర్చించటం జరిగినది.

## 12.2 భారత వ్యవసాయ మార్కెట్లలోని లోపాలు :-

మార్కెటు నుంచి ఉత్పత్తిదారుడు లాభించటానికి కొన్ని కనీస సదుపాయాలుండాలి. వీటిలో సరుకు నిల్వ చేసుకొనే సదుపాయం, గిట్టుబాటు ధర వచ్చే వరకు పంట విక్రయించకుండా ఉండగలిగిన ఆర్థిక స్థోమత, తక్కువ ఖర్చుతో సరుకును ప్రధాన మార్కెట్లకు తరలించటానికి తగిన రవాణా సదుపాయాలు, వివిధ మార్కెట్లలో ఆయా వస్తువుల విక్రయధరలు, మార్కెటుకు వచ్చే సరుకు పరిమాణం మున్నగు విషయాలకు సంబంధించిన తాజా సమాచారం రైతుకు ఎక్కువ ఆదాయం అందుటకు వీలుగా అవసరమైన మేరకు సేవలందించే దళారులు ఉండటం కనీస సదుపాయాలుగా పేర్కొనవచ్చును.

పైన ఉదహరించిన కనీస సదుపాయాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పోల్చి చూస్తే వ్యవసాయ మార్కెట్ల సదుపాయాలలో చాలా లోపాలున్నవని తెలుస్తుంది. వాటిని గురించి ఈ క్రింద వివరంగా ప్రస్తావించటం జరిగింది.

1. **అసంఖ్యాకమైన దళారీలు :-** వ్యవసాయదారుల నిరక్షరాస్యత, పేదరికం వల్ల వారు సంఘటితంగా లేనందువల్ల మార్కెటింగు ప్రకార్యాలలో ఎక్కువ భాగం దళారీలు నిర్వహించి మార్కెటును నడిపిస్తున్నారు. అధిక సంఖ్యలో దళారీలు ఉన్నందున, ప్రతి వారు వారి సేవలకు ప్రతిఫలం తీసుకోవటంతో ఉత్పత్తిదారులకు తగినంత ఫలం రాకపోవడమే కాక వినియోగదారులు కూడా అధిక ధరలు చెల్లించిరావటం పరిపాటి అయినది. అవసరం మేరకు మార్కెటింగు ప్రకార్యాలు నిర్వహించుటకు దళారీల అవసరం ఉన్నది. అయితే ఎక్కువ సంఖ్యలో వారు ఉండటం వల్ల అటు రైతు, ఇటు వినియోగదారుడు నష్టపోవటం జరుగుతుంది. ఈ దళారీలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పేరుతో పిలవబడుతుంటారు. స్థూలంగా ఈ దళారీలను నాలుగు రకాలుగా విభజించవచ్చును.

ఎ. **గ్రామీణ వర్తకులు :-** వ్యవసాయోత్పత్తుల అమ్మకం గ్రామాలలో ప్రాథమిక మార్కెట్లలో ప్రారంభం అవుతుంది. సన్నకారు, చిన్న రైతులు ఎక్కువ మంది తమ పంటలను గ్రామీణ వర్తకులకు అమ్ముతారు. సాధారణంగా గ్రామీణ వర్తకులు వడ్డీ వ్యాపారం కూడా చేస్తారు. వీరు రైతులకు నగదు రూపంలోను, వస్తు రూపేణా ఋణాలు అందించి, పంట కోత కోసి ఇంటికి చేరిన వెంటనే తమ బాకీల కింద పంటను కొనుగోలు చేస్తారు. ఈ విధమైన లావాదేవీలలో వ్యవసాయదారుడు తన పంటను మార్కెట్ ధరకన్నా తక్కువకే విక్రయించవలసి వస్తుంది.

బి. **సంచార వర్తకులు :-** ఈ చిన్న వ్యాపారులు గ్రామాలలో పంటలను కొనుగోలు చేసి, ఒక చోట చేర్చుటకు అన్ని గ్రామాలలోను తిరిగి వ్యాపారం చేస్తారు. వీళ్ళు నగదు చెల్లించి సరుకు కొనుగోలు చేసినప్పటికి, మార్కెటు కన్నా తక్కువ ధరలనే రైతుకు చెల్లిస్తారు.

సి. **కమిషన్ ఏజెంట్లు :-** వీరు, ప్రాథమిక మార్కెట్ల నుంచి అమ్మకానికి సరుకు వచ్చే ద్వితీయ శ్రేణి మార్కెట్లలో (secondary markets) అమ్మకందారులకు కొనుగోలుదారులకు సంబంధాలు ఏర్పరుస్తారు. వీరు సాధారణంగా సరుకు కొనుగోలు చేయరు. అమ్మకందార్లకు కొనుగోలుదార్లకు మధ్య సంధానకర్తలుగా ఉండి, ఇరువర్గాల నుంచి కమిషను తీసుకొంటారు.

డి. **టోకు వర్తకులు :-** వీరు ఎక్కువ పరిమాణంలో సరుకు కొనుగోలు చేసి అమ్మకాలు నిర్వహిస్తారు. సరుకును కమిషన్ ఏజెంట్లు ద్వారా కొనుగోలు చేస్తారు. వీరిని వ్యవసాయ మార్కెటింగు గొలుసులో చివరివారు గాను, పట్టణ ప్రాంతాలకి సరుకు పంపిణీలో ప్రథమవారు గాను భావించవచ్చును. వీరు వ్యవసాయోత్పత్తుల పంపిణీలో ప్రాథమిక పంపిణీదారులు. ఈ స్థితిలో వారు వ్యవసాయ మార్కెటింగు నిర్మాణములో శిఖరాగ్రాన ఉంటారు.

పైనుదహరించిన దళారీలు కాక, మిల్లులు, ప్రాసెసింగ్ యూనిట్‌లు మున్నగునవి వ్యవసాయోత్పత్తుల పంపిణీ మరియు మార్కెటింగ్ మధ్యవర్తుల పెరుగుదలకు దోహదపడతాయి.

2. **అధిక మార్కెటింగు ఖర్చులు :-** ఉత్పత్తిదారుడి నుండి వస్తువు వినియోగదారుడికి చేరే వరకు అయ్యే ఖర్చులను మార్కెటింగు ఖర్చులు అంటారు. ఇందులో నిల్వ చేయుట, రవాణా, ప్యాకింగు, దళారీల కమీషన్లు మున్నగు ఖర్చులు ఇమిడి ఉంటాయి. స్థూలంగా చెప్పాలంటే వినియోగదారుడు చెల్లించే ధరకు, ఉత్పత్తిదారునికి దక్కే ధర మధ్య తేడాను మార్కెటింగు ఖర్చులుగా చెప్పవచ్చును. ఈ ఖర్చులు పంటను బట్టి ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. సాధారణంగా ఈ ఖర్చులు వినియోగదారుడు చెల్లించే రూపాయిలో 28 నుంచి 40 పైసలు వరకు ఉంటాయని అంచనాలు సూచిస్తున్నాయి.

ఆ అధిక మార్కెటింగు ఖర్చులకు అనేక కారణాలు ఉన్నాయి. వస్తువుల నిల్వకు సరిపడినంత గిడ్డంగి సౌకర్యాలు లేకపోవటం, సరియైన రోడ్లు లేకపోవటం, రవాణా సౌకర్యాలలో లోపాలు, అసంఖ్యాక బ్రోకర్లు, దళారీలు, కమీషను ఏజెంట్లు ఈ అధిక మార్కెటింగు ఖర్చులకు కారణాలుగా చెప్పవచ్చును.

3. **పలు మార్కెటింగు రుసుములు :-** ప్రమాణీకర విధానాలు, చట్టపరమైన నిబంధనలు లేనందున ఉత్పత్తిదారులు రకరకాల రుసుముల క్రింద దళారీలకు / వ్యాపారులకు ఎక్కువ ఛార్జీలు చెల్లించవలసి వస్తున్నది. ధర్మం, ఊడ్చేవాళ్ళకు, నీళ్ళుపోసేవాళ్ళకు, హమాలీ మున్నగు వారికి చెల్లింపులు, వ్యాపారస్తులు తేమ వస్తువులను కొనేటప్పుడు వీరు దుమ్ము, పొట్టు, మట్టి, రాయి రప్ప మున్నగు వాటి క్రింద ధరను తగ్గింపు చేయటం పరిపాటి.

4. **పలురకాల తూనికలు, కొలతలు :-** వస్తువుకు వస్తువుకు, ప్రాంతానికి ప్రాంతానికి తూనికలలో కొలతలలో తేడాలు ఉండటమే కాక కొనటానికి, అమ్మటానికి వేరు వేరు తూనికలు, కొలతలు ఉంటాయి. ఈ తేడాలతో ఉత్పత్తిదారులు,

కొనుగోలుదారులు తూనికలు కొలతల విషయంలో నష్టపడేవారు. అయితే ప్రస్తుతం చట్టపరమైన చర్యల ద్వారా ఈ సమస్యలను నివారించటం జరిగినది.

5. **తగినంత సదుపాయాలు లేకపోవటం :-** మార్కెటింగు వ్యవస్థ పటిష్టంగా ఉండటానికి కొన్ని కనీస సౌకర్యాలు ఉండాలి. వర్గీకరణ, సరకు నిల్వ చేయటం, ఆర్థిక సేవలు, రవాణా సమాచార వ్యవస్థ మున్నగు సదుపాయాలు మార్కెటింగుకు కావలసిన కనీస అవసరాలుగా చెప్పవచ్చును.

వర్గీకరణ అనగా సరుకును ప్రభుత్వము వారు నిర్ణయించిన ప్రమాణకాలకు అనుగుణంగా విభజించి, అమ్మకమునకు సిద్ధము చేయుట. ఈ పని చేపట్టుటకు గ్రామాలలో వసతులు గాని, విస్తరణ కార్యక్రమాలు గాని లేవు. వర్గీకరణ లేమి వల్ల మంచి సరుకుకు కూడా తక్కువ నాణ్యత గల సరుకు వలే రైతుకు షావుకార్లు చెల్లిస్తారు. అంతేకాక విక్రయాలలో అనేక రకాలను కలిపి లాభం పొందుటకు వ్యాపారస్థులు ప్రయత్నిస్తారు. ఈ కారణాల వల్ల కూడా ఉత్పత్తిదారులు, వినియోగదారులు, నష్టపడటం మధ్య దళారీలు బాగుపడటం జరుగుతుంది.

రైతులలో చాలా మంది సన్నకారు, చిన్న రైతులు. వారికి సరిపడినంత నివాస వసతులు ఉండవు. ఈ పరిస్థితులలో వ్యవసాయోత్పత్తులను నిల్వ చేయుటకు ప్రత్యేక వసతులు వారికి ఉండవు. ఈ కారణాల వల్ల కూడా పంట చేతికి రాగానే ధరలు తక్కువగా ఉన్నా నిల్వ చేయలేని స్థితిలో అమ్మటం మినహా వేరొక మార్గం లేదు. ఈ విధంగా రైతు తక్కువ ధరకు సరుకు అమ్ముకొని నష్టపడుతున్నాడు.

ఆర్థిక సహాయం ఉంటే, రైతు తన పంటను గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ చేయటానికి ప్రయత్నిస్తాడు. ఈ సదుపాయం లేనందు వలన, ఆర్థిక వత్తిడుల వల్ల ధర తక్కువ ఉన్నా కూడా పంటను విక్రయించి, ఆర్థికంగా చితికి ఋణగ్రస్తులవుతారు.

అన్ని కాలాలలో సరుకు రవాణా చేయడానికి తగిన రోడ్డు సదుపాయం ఉంటే, రైతులు తమ పంటను మార్కెటింగు కేంద్రాలకు చేర్చి గిట్టుబాటు ధరలకు అమ్ముకొనటానికి వీలవుతుంది. అయితే మన దేశంలో దాదాపు 52 శాతం గ్రామాలకు 2000 నాటికి కూడా రోడ్డు సదుపాయం లేదు. అందువల్ల మారుమూల గ్రామాలలో ఉన్న రైతాంగం ధర తక్కువైనా తమ పంటను గ్రామాలలో అమ్ముచున్నారు.

## 12.3 మార్కెటింగు చట్టాలు :-

మార్కెటింగు నియంత్రణకు మార్కెటింగులోని లోపాలు సవరించుటకు, బ్రిటీషు కాలంలోనే ప్రభుత్వము మార్కెటింగు చట్టాలు ప్రవేశపెట్టింది. ఈ మార్కెటింగు చట్టాలు 1897 లో చేయబడిన బీరార్ ప్రత్తి మరియు ధాన్యపు మార్కెట్ల చట్టంతో ప్రారంభమయినవి. ఈ చట్టం బ్రిటీషు రెసిడెంట్లకు ఏ ప్రాంతాన్నైనా ప్రత్తి అమ్మకం కొనుగోలు మార్కెటుగా ప్రకటించే అధికారంతో బాటు, మార్కెట్ల పర్యవేక్షణకు మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయుటకు అధికారం ఇచ్చినది. 1927 లో చేయబడిన బొంబాయి ప్రత్తి మార్కెటు చట్టం వ్యవసాయ మార్కెట్లలో న్యాయపరమైన విధానాలు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించబడినది.

1935 లో డైరెక్టరేట్ ఆఫ్ మార్కెటింగ్ స్థాపించారు. ఈ సంస్థ 1938 లో వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ నమూనా బిల్లును రాష్ట్రాలకు అందజేసింది. దీని ప్రకారం ఎక్కువ రాష్ట్రాలు వ్యవసాయ మార్కెట్ల నియంత్రణకు చట్టాలు చేసినవి. అయినప్పటికి స్వాతంత్రం రాక పూర్వం ఈ చట్టాల అమలు సరిగా లేదు.

స్వాతంత్ర్యానంతరం కూడా దాదాపు 1965 వరకు వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ నత్త నడక నడిచిందని చెప్పవచ్చును. ఉదా॥ 1965 నాటికి దేశం మొత్తం మీద 1012 వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ జరిగినది. ఇది దేశం మొత్తం మీదనున్న టోకు వ్యవసాయ మార్కెట్లలో 15 శాతం మాత్రమే.

1965 తర్వాత, జమ్ము - కాశ్మీర్, మిజోరామ్ మినహాయించి అన్ని రాష్ట్రాలలో వ్యవసాయ మార్కెట్ల నియంత్రణ చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. ఈ చట్టాల క్రింద మార్కెటు నియంత్రణ ఎక్కువగా ప్రాథమిక, సెంకడరీ స్థాయి మార్కెటు కేంద్రాలలో, యార్డుల నిర్మాణం తదితర సేవల పైనే ఎక్కువ దృష్టి పెట్టాయి. నిజానికి మార్కెటు శక్తుల నియంత్రణ ఈ చట్టాల ద్వారా జరగలేదు. ఈ నియంత్రణ చట్టాలతోబాటు, ఇతర చట్టాలను ముఖ్యంగా నియంత్రణ దిశగా రూపొందించటం జరిగినది. ఆహార వస్తువుల కల్తీ నిరోధక చట్టం 1954 (Prevention of Food Adulteration Act) నిత్యావసర వస్తువుల చట్టం 1955 (Essential commodities Act) మాంసము ఆహార పదార్ధాల ఆర్డరు 1973, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976, సప్పుధాన్యాలు, వంటనూనె విత్తనాలు, వంట నూనెల (స్టోరేజి కంట్రోల్) ఆర్డర్ 1977, వినియోగదారుల రక్షణ చట్టం 1986 మున్నగునవి మార్కెటు నియంత్రణకు తీసుకొన్న వివిధ చర్యలు మరియు చట్టాలు.

## 12.4 నియంత్రణ మార్కెట్లు (Regulated Markets) :-

కొనుగోలుదార్లు, అమ్మకందార్లు బ్రోకర్ల తప్పుడు విధానాల నుంచి (malpractices) రైతులను రక్షించటానికి ప్రభుత్వం నియంత్రణ మార్కెట్లను ఏర్పాటు చేసింది. ఈ మార్కెట్ల నిర్వహణకు ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రతినిధులు, వ్యాపారులు, బ్రోకర్లు, రైతు ప్రతినిధులతో కూడిన మార్కెట్టు కమిటీ ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీ ఈ క్రింది చర్యలు చేపడతాయి. అవి

1. తూనికలు, కొలమానాలకు, కమీషను ఛార్జీలను నిర్ణయించటం
2. వర్తకుల నిషిద్ధ కార్యకలాపాలను, చట్ట రహిత తగ్గింపులను నివారించటం
3. ప్రామాణిక తూకాలు వాడుటను అమలుపరచుట
4. రైతులకు తాజా మార్కెటు సమాచారం అందజేయుట
5. మార్కెట్టు లావాదేవీలలో వివిధ భాగస్వాముల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించటం మొ॥

పై ప్రకార్యాలతో పాటు వ్యాపారులకు, బ్రోకర్లలకు లైసెన్సులను రద్దు చేసే అధికారం కూడా ఈ కమిటీలకు ఉన్నది. ఈ నియంత్రణ మార్కెట్లు రైతులకు న్యాయమైన ధరలు చేకూర్చుటకు దోహదపడతాయని అనుకొన్నారు.

ప్రప్రథమ నియంత్రణ మార్కెటును 1897 లో బీరారులో (ప్రస్తుత కర్ణాటక రాష్ట్రం) ఏర్పాటు చేశారు. 1950 - 51 లో ఈ నియంత్రణ మార్కెట్ల సంఖ్య 265 ఉండగా, 2002 నాటికి వీటి సంఖ్య 7177కు పెరిగినది. అయితే ఈ మార్కెట్ల వృద్ధి అంత త్వరితంగా జరుగుట లేదు. కేరళ, నాగాలాండ్, మిజోరామ్, సిక్కిమ్, అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు మున్నగు రాష్ట్రాలలో నియంత్రణ మార్కెట్ల రూపకల్పనకు ఇంకా చట్టాలు చేయలేదు. ఈ మార్కెట్ల నిర్వహణ ఆశించినంత సంతృప్తికరంగా లేదు. అమ్మకం మిగులు (marketed surplus) ఉన్న పెద్ద రైతులు మాత్రమే వీటి వల్ల లాభపడ్డారు. వీటి నిర్వహణ లోపాల కారణంగా, చేయవలసిన ఎన్నో ముఖ్యమైన ప్రకార్యాలలో పురోభివృద్ధి ఆశించినంతగా లేదు. ఉదా॥ వస్తువుల వర్గీకరణకు తగిన సదుపాయాలు కాని, విస్తరణను గాని ఈ మార్కెట్లు చేయలేకపోయాయి. సరుకులు నిల్వ చేయటానికి కూడా తగినంత నిల్వ వసతులు ఈ నియంత్రణ మార్కెట్లు యార్డులలో లేవు. ఈ మార్కెట్లు వసూలు చేస్తున్న రుసుమును ఉత్పాదక కేంద్రాలకు మార్కెటు కేంద్రాలకు మధ్య రహదారి మార్గాలు మెరుగుపరచటానికి వినియోగించవలసి ఉన్నా ఈ విధంగా జరుగుట లేదు. రైతులకు కమిటీలలో ప్రాతినిధ్యం ఉన్నా వర్తకులు, షావుకార్లదే మార్కెట్ నిర్వహణలో పై చేయిగా ఉంది.

## 12.5 సహకార మార్కెటింగ్ :-

వ్యవసాయ మార్కెటింగులో ఉన్న లోపాలను నివారించి, రైతులకు న్యాయమైన ధరలు అందించటానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలలో సహకార మార్కెటింగు వ్యవస్థను నెలకొల్పడం ఒక భాగం. సహకార మార్కెటింగు సక్రమంగా జరిగితే రైతులకు ఈ క్రింది ప్రయోజనాలు చేకూరతాయి. అవి

1. **బేరం చేసే శక్తి :-** ఈ సంఘాలు రైతుల బేరం చేసే శక్తిని పెంచుతాయి. మార్కెటింగు సమస్యలలో అధిక భాగం రైతుల నిరక్షరాస్యత వల్ల దళారీల తెలివితేటల వల్లనే సంభవిస్తాయి. రైతులు సహకార సంఘాల ద్వారా సంఘటిత పడినచో దళారీల మోసాలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.

2. **దళారీల రద్దు :-** నేరుగా ఆఖరు కొనుగోలుదార్లతో బేరం చేయవచ్చును. కొన్ని సందర్భాలలో సహకార మార్కెటింగు సంఘాలు మధ్యవర్తులను పూర్తిగా లేకుండా చేసి చివరి కొనుగోలుదారులకే సరుకు అమ్మటం ద్వారా అనవసర ఖర్చులు తగ్గించి రైతుకు లాభం చేకూరే ధరకు సరుకుల విక్రయానికి వీలుపడుతుంది.

3. **పరపతి సహాయం :-** పంటను కోతలయిన వెంటనే తక్కువ ధరకు అమ్మకుండా నిల్వ చేసే శక్తిని పరపతి సహాయం ద్వారా మార్కెటింగు సంఘాలు పెంచుతాయి. దీనివల్ల రైతులు మంచి ధరకు వారి పంటల విక్రయానికి అవకాశాలు పెరుగుతాయి.

4. **తక్కువ ఖర్చుతో రవాణా సదుపాయం :-** ఈ సంఘాలు ఎక్కువ పరిమాణంలో సరుకు రవాణా చేపట్టడం ద్వారా మరియు తమ స్వంత వాహనాల ద్వారా సరుకు చేరవేయటం వల్ల రైతులు సులువుగాను, తక్కువ ఖర్చుతో తమ పంటను మార్కెటింగు కేంద్రాలకు తరలించవచ్చును.

5. **నిల్వ సదుపాయాలు :-** మార్కెటింగు సంఘాలు సాధారణంగా వాటి స్వంత గిడ్డంగులు నిర్మించుకోవటం గాని, లేని యెడల వాటిని అద్దెకు తీసుకొనటం గాని జరుగుతుంది. ఈ గోడౌనులలో రైతులు పంట నిల్వ చేసుకొని, తమ పంటలను భద్రపరచుకోవచ్చు.

6. **వర్గీకరణ మరియు ప్రమాణీకరణ (grading and standardisation) :-** రైతులు తమంత తాము చేయటం కష్టమైన వర్గీకరణ, ప్రమాణీకరణ కార్యకలాపాలను ఈ సంఘాలే చేస్తాయి. ఈ పని నిర్వహణకు అవి ప్రభుత్వ సహాయం కూడా తీసుకోవచ్చును.

7. **మార్కెటింగ్ సమాచారము :-** సహకార సంఘాలు, వివిధ మార్కెట్‌లలోని ధరలు, ఆయా వస్తువుల డిమాండు మరియు సప్లయి వివరాలు తరచు సేకరించుకొని, తమ సరుకును అనువైన కాలాలలో, లాభసాటి మార్కెట్లలో అమ్ముటకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవచ్చును.

8. **మార్కెట్ ధరలను ప్రభావితం చేయటం :-** ఈ సంఘాలు ఏర్పడక ముందు ధరలను దళారీలు, బ్రోకర్లు నిర్ణయించితే రైతులు నిస్సహాయంగా వాటిని ఆమోదించవలసి వచ్చేది. ఈ సంఘాలు వచ్చిన తరువాత బేరమాడే శక్తి పెరగటంతో రైతులకు మంచి ధరలు వచ్చే అవకాశాలు పెరిగాయి.

9. **ఉత్పాదక మరియు వినియోగ వస్తువుల సరఫరా :-** రైతులు పంటలు పండించడానికవసరమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లు మరియు వారి గృహావసరాల వస్తువులను సరసమైన ధరలకు ఈ సంఘాలు సరఫరా చేసి వీటి పై రైతులు పెట్టే వ్యయాన్ని తగ్గించుటకు వీలవుతుంది.

10. **వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ :-** కొన్ని సహకార సంఘాలు, స్వంతగా మిల్లులు ఏర్పాటు చేసుకొని, ధ్యాన్యము, ప్రత్తి, నూనె గింజలు మున్నగు వాటిని ప్రాసెసింగు చేసి రైతులకు అధిక రాబడులు చేకూర్చుతాయి.

పైనుదహరించిన లాభాలతో పాటు, సహకార మార్కెటింగు వ్యవస్థ రైతాంగంలో స్వయం ప్రతిపత్తిని, సంఘటిత శక్తిని పెంపొందించుటకు ఎంతగానో తోడ్పడుతుంది.

**సహకార మార్కెటింగు సంఘాల అభివృద్ధి :-**

మన దేశంలో సహకార మార్కెటింగు వ్యవస్థ రెండు విధములుగా ఉన్నది. మొదటి రకములో రెండంచెల పద్ధతి, ఇంకొక రకములో మూడంచెల పద్ధతి ఉన్నది. మొదటి రకములో అట్టడుగు స్థాయిలో ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలు, పై స్థాయిలో రాష్ట్ర మార్కెటింగ్ సంఘాలు ఉంటాయి. రెండవ రకంలో గ్రామ స్థాయిలో ప్రాథమిక మార్కెటింగ్ సంఘాలు, జిల్లా స్థాయిలో కేంద్ర మార్కెటింగ్ సంఘాలు, అత్యున్నత స్థానంలో రాష్ట్ర సహకార మార్కెటింగు సంఘాలు ఉన్నవి. ప్రస్తుతము అనగా మార్చి, 2002 నాటికి మన దేశంలో 2,633 సాధారణ ప్రాథమిక మార్కెటింగు సంఘాలు, 3,290 ప్రత్యేక ప్రాథమిక మార్కెటింగు సంఘాలు ఉన్నవి. సాధారణ సంఘాలు అన్ని రకముల ఉత్పత్తులను మార్కెటింగు చేస్తుంది. ప్రత్యేక సంఘాలు కొన్ని వస్తువుల మార్కెటింగు మాత్రమే చేపడతాయి. ఉదాహరణకు, ప్రతి మార్కెటింగు సంఘాలు, పోక చెక్కల మార్కెటింగు సంఘాలు, ఆ పంటలను మాత్రమే మార్కెట్ చేస్తాయి. పైనుదహరించిన ప్రాథమిక సంఘాలతో పాటు 172 జిల్లా/కేంద్ర స్థాయి మార్కెటింగ్ సంఘాలు ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మార్కెటింగు సంఘాల సమాఖ్య సంఘాలు, జాతీయ స్థాయిలో జాతీయ మార్కెటింగ్ సంఘాల సమాఖ్య సంఘం (NAFED) ఉన్నాయి. నాఫెడ్ జాతీయ స్థాయిలో వ్యవసాయోత్పత్తుల సేకరణ, పంపిణీ, ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలను కూడా నిర్వహిస్తుంది. నాఫెడ్, గవర్నమెంట్ వారు అపరాలు, నూనె గింజలు మున్నగు వ్యవసాయోత్పత్తులకు ప్రభుత్వమిచ్చే మద్దతు ధరలకు, ఆయా పంటల సేకరణకు బిందువుగా (nodal agency) వ్యవహరిస్తుంది. ఇంతేకాక త్వరగా చెడిపోయే వ్యవసాయోత్పత్తులు ఉదా॥ బంగాళా దుంపలు, ఉల్లి, ద్రాక్ష, నారింజ, ఆపిల్, మిర్చి, నల్ల మిరియాలు మున్నగు వాటి ధరల స్థిరీకరణకు మార్కెట్ జోక్యం చేసుకొంటుంది.

ఈ సంఘాల ద్వారా మార్కెటింగు చేయబడే వ్యవసాయోత్పత్తుల విలువ గణనీయంగా పెరిగినది. ఉదా॥ ఇవి విక్రయం చేసిన వ్యవసాయోత్పత్తుల విలువ 1960 - 61 లో రూ॥ 169 కోట్లు ఉండగా, 1980 - 81 లో రూ॥ 1950 కోట్లు, 1995 - 96 కు రూ॥ 11,560 కోట్లకు వృద్ధి చెందినది. అయితే మొత్తం మార్కెటు అయ్యే వ్యవసాయోత్పత్తులతో పోల్చి చూస్తే మార్కెటింగు సంఘాలు వ్యాపార శాతం 10 శాతం కంటే మించదు. అంతేకాక ఈ సంఘాల వ్యాపారమంతా, చెరకు, ప్రత్తి, ఆహారధాన్యాల మీదనే ఆధారపడి ఉంది. ఈ సంఘాలు మార్కెటు చేసే వ్యవసాయోత్పత్తులలో 75 శాతం పంజాబు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో కేంద్రీకృతమయింది. పైనుదహరించిన మూడు పంటలతో బాటు ఈ సంఘాలు కూరగాయలు, నూనె గింజలు, పండ్లు మున్నగు వాటికి మార్కెటింగు చేస్తున్నవి. జ్యూటు కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారు తమ పంట సేకరణ (procurement) కార్యక్రమాలకు ఈ సహకార సంఘాలను వినియోగించుకొంటున్నారు.

**సహకార మార్కెటింగు సంఘాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు :-**

1. ఈ సంఘాలలో సన్నకారు మరియు చిన్న రైతులకు ఎక్కువ ప్రాధాన్యం కల్పించి వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు చేకూరేటట్లు చేయటం ప్రధాన అవసరం.

2. మార్కెటింగు సంఘాలు, కేవలం అమ్మకాల పైనే కాక రైతులకు అవసరమయిన మార్కెటింగు సేవలు అనగా గిడ్డంగి వసతులు సరుకు రవాణా, వర్గీకరణ మరియు ప్రమాణీకరణ చేయటం ద్వారా రైతులను ఆకుట్టకొనుటయే కాక, వ్యాపారాభివృద్ధికి సహాయపడతాయి.

3. మార్కెటింగు సంఘాలు ఒంటరి బాటన పయనించకుండా, ఇతర సహకార సంఘాలు అనగా, వ్యవసాయ పరపతి సంఘాలు, వినియోగదారుల సహకార సంఘాలు, సహకార సూపర్ మార్కెట్లు మున్నగు వాటితో పొత్తులు కుదుర్చుకొని వ్యాపార కలాపాలు సాగించితే వాటికి, ఇతర సంఘాలకు ముఖ్యంగా రైతాంగానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

## 12.6 గ్రామీణ మార్కెట్ల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు :-

స్వాతంత్ర్యానంతరం ఆనాటి పరిస్థితుల దృష్ట్యా అనగా, పెరుగుతున్న జనాభాకు ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయాలనే ఆకాంక్షతో ప్రభుత్వము వారి దృష్టి అంతా ఉత్పత్తి పథకాల వైపే కేంద్రీకృతమయినది. వ్యవసాయ మార్కెటింగ్ దాని సమస్యల పై ఉత్పత్తి సమస్యల పై సారించినంతగా దృష్టి సారించలేదు. ప్రస్తుతం అన్నిటికన్నా ప్రపంచ వ్యాపార సంస్థ (W.T.O.)తో చేసుకొన్న ఒడంబడికల దృష్ట్యా వ్యవసాయ ఉత్పత్తులలో స్వేచ్ఛా వ్యాపారం అమలవుతున్న తరుణంలో దిగుమతి, ఎగుమతి రంగాలలో పోటీని తట్టుకొని భారత వ్యవసాయరంగం, దాని మీద ఆధారపడిన అసంఖ్యాక సన్నకారు, చిన్న రైతులు ఆర్థికంగా స్థిరపడటానికి ముఖ్యంగా ఆత్మహత్యల అడ్డుకట్టలు వేయటానికి గ్రామీణ వ్యవసాయ మార్కెటింగ్‌లో అనేకమైన విప్లవాత్మక మార్పులు తీసుకురావటం అవసరం. ఈ దిశగా ఈ క్రింద ఉదహరించినవి ముఖ్యంగా గమనించవలసినవి.

1. **ఉత్పాదక వస్తువుల పై నిరంతర నిఘా :-** వ్యవసాయోత్పాదకాలైన మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, పురుగు మందులు మున్నగువాటిలో కల్తీ నివారణ, సరసమగు ధరలకు లభ్యమగునట్లు చూచుట అత్యంత ప్రధానమైన విషయం.

2. **వినియోగ వస్తువుల సరఫరా :-** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద రైతాంగం, వ్యవసాయ కూలీలు, ఇతర శ్రామిక జీవులకు ఆహార ధాన్యాలు, కల్తీ లేని మందులు, అందుబాటు ధరలకు పౌర సరఫరా వర్తక సముదాయాల ద్వారా అందజేయటం.

వ్యవసాయ మార్కెటింగులో ఈ క్రింది చర్యలు చేపట్టవలెను. అవి

ఎ. **మార్కెటింగ్ విస్తరణ :-** భారత దేశంలో వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు అనాది నుంచి కొనసాగుతున్నాయి. కాని, మార్కెటింగు విస్తరణ ఇంతవరకు లేదు. ఇది పరపతి సహాయం కన్నా ముఖ్యమైన విషయం. ఎందుచేతనంటే పది రూపాయలు వడ్డీలో ఆదా చేసుకొని, వందలు, వేలు మార్కెటులో నష్టపోతే లాభం ఉండదు. అందువలన, మార్కెటుకు డిమాండుకు అనుకూలమైన పంటలు పండించటానికి వర్గీకరణ చేసి, ప్రమాణీకరణలకు అనుగుణంగా ఉత్పత్తులను తయారుచేసి, ధరలను గమనించి సరియైన కాలంలో, సరియైన మార్కెట్లలో పంటలు అమ్ముకొనుటకు మార్కెటింగు విస్తరణ అత్యంత ప్రధానమైనది.

బి. **రవాణా సదుపాయాలు మెరుగుపరచటం :-** సరుకును, మారుమూల గ్రామాల నుంచి, ప్రధాన రహదారుల ప్రక్కన లేక సుదూర ప్రాంత పట్టణాలలో నెలకొన్న మార్కెట్లకు సరుకు తరలించటానికి అన్ని కాలాలలోను, అనువైన రోడ్లు, రవాణా సదుపాయాలు అత్యంత ముఖ్యం. అయితే ప్రస్తుతం మన దేశంలో దాదాపు 52 శాతం గ్రామాలకు రోడ్డు సదుపాయాలు లేవు. ఈ లోటును అత్యవసరంగా సరి చేయనిదే మార్కెటింగు పటిష్టపరచటం జరగదు.

సి. **నిల్వ సౌకర్యాలను మెరుగుపరచటం :-** ప్రస్తుతం మన దేశంలో ఉన్న సంస్థాపర గిడ్డంగులు వ్యవసాయోత్పత్తులని నిల్వ చేయుటకు సరిపడవు. ప్రస్తుతం దాదాపు గత 50 సంవత్సరాలలో నిర్మించిన శాస్త్రీయ గిడ్డంగుల 70 మిలియను మెట్రిక్ టన్నులు దేశీయావసరాలలో 30 శాతానికి మాత్రమే సరిపడతాయని అంచనా. అదే విధముగా దేశంలో ఉన్న

153.85 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం దేశంలో ఉత్పత్తి అయ్యే పండ్లు కూరగాయలలో 10 శాతం నిల్వ చేయటానికి సరిపోతాయి. అంతేకాదు, ఈ ఉన్న సదుపాయాన్నంతా, వ్యాపారస్తులు వాడుకుంటున్నారు గాని, రైతులకు ఉపయోగపడుట లేదు. సహకార పరపతి మార్కెటింగ్ సంఘాలలో ఉన్న గిడ్డంగులలో కూడా రైతులు పంట నిల్వ చేయటం లేదు. దీనికి గల కారణాలు వెదికి నివారణా చర్యలు చేపడితేనే గాని రైతులు గిట్టుబాటు ధరలకు వాళ్ళ ఉత్పత్తులను అమ్ముకోలేరు.

డి. **మార్కెట్ సమాచారం అందించటం :-** వివిధ మార్కెట్లలో వ్యవసాయోత్పత్తుల ధరలను వార్తా పత్రికల ద్వారా రేడియోల ద్వారా సమాచారం రైతులకు ప్రభుత్వం వారు అందజేస్తున్నారు. అయితే వివిధ మార్కెట్లలో సరుకుల నిల్వ మార్కెటుకు వచ్చే సరుకు పరిమాణం మున్నగు వివరాలను మార్కెటింగు శాఖవారు సేకరించి అచ్చు వేస్తున్నారు. కాని ఈ సమాచారం రైతులకు అందటం లేదు. టి.వి.లో ప్రతినిత్యం స్టాకు మార్కెట్‌లో జరిగే లావాదేవీలు, వివిధ షేర్ల ధరలు ప్రకటించే రీతిలో ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెటింగు ఒక ఛానల్ పెట్టి దాని ద్వారా వివిధ మార్కెట్లలో ధరలు, సరుకు కొనుగోళ్ళు, అమ్మకాలు వగైరా రోజువారీ ప్రసారం చేస్తే రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. దీనితోపాటు ఛార్జీ లేకుండా ఫోనులో మార్కెట్ వివరాలు తెలియజేసే ఏర్పాట్లు రైతులు తాజా వివరాలు వారికి కావలసినప్పుడు తెలుసుకొని తగిన నిర్ణయాలు తీసుకోవటానికి అవకాశం కల్గిస్తాయి.

ఇ. **ఉత్పత్తుల వర్గీకరణ మరియు ప్రమాణీకరణ :-** గవర్నమెంటు వారు వీటి ప్రాముఖ్యతను గుర్తించి 1937 లోనే వ్యవసాయ ఉత్పత్తుల గ్రేడింగ్ అండ్ మార్కెటింగ్ చట్టాన్ని చేసారు. మొదట్లో ఇవి పొగాకు, జనపనారకు పరిమితమైన తర్వాత కాలంలో 162 వ్యవసాయ ఉత్పత్తులకు వర్గీకరణ మరియు ప్రమాణీకరణం చేయటం జరిగింది. ప్రభుత్వం వారు కేంద్ర నాణ్యతా నియంత్రణ ప్రయోగశాలను మొదటగా నాగపూరులో స్థాపించారు. అయితే దీన్ని ప్రస్తుతం హర్యానాలోనికి మార్చారు. అయితే ఈ వర్గీకరణ, ప్రమాణీకరణలు కొంతవరకు వ్యాపారస్తుల స్థాయిలో జరుగుతున్నవి తప్ప రైతుల స్థాయిలో ఇవి చేపట్టటం ఇంతవరకు జరగలేదనే చెప్పవచ్చును. ఈ చర్యలు రైతాంగం స్థాయిలో చేపడితే వారికెంతో లాభదాయకం. ఈ దిశగా చర్యలు తీసుకోవటం, ప్రస్తుత పరిస్థితులలో అనగా ప్రపంచీకరణ పరంగా ఎంతో అవసరం.

ఎఫ్. **సహకార మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరచటం :-** సహకార మార్కెటింగు సంఘాల ద్వారా మార్కెటు చేయబడిన వ్యవసాయోత్పత్తుల విలువ కాలక్రమేణా వృద్ధి చెందుతున్న మాట వాస్తవం. అయితే ఈ సంఘాల పాత్ర కొన్ని ఉత్పత్తులకు, కొన్ని రాష్ట్రాలకే పరిమితం కావటం మరియు ఎక్కువ సంఘాలు వ్యవసాయోత్పత్తుల మార్కెటింగు కన్నా ఉత్పాదకాల అమ్మకాలతో సరిపెట్టుకొని, నష్టాల దిశలో పయనిస్తున్నాయి. ముఖ్యంగా సన్నకారు మరియు చిన్న రైతులు లాభసాటి ధరలు పొందాలంటే ఈ సంస్థలను పటిష్టపరచటం ఎంతో అవసరము.

జి. **గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగు సౌకర్యాలు వృద్ధి చేయటం :-** రైతులకు లాభసాటి ధరలు అందాలంటే, వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగు వృద్ధి చెందాలి. ఇవి ఉత్పత్తి కేంద్రాలలో పెడితే రైతులకు, పరిశ్రమ నిర్వాహకులకు కూడా ఎంతో మేలు. ఈ సౌకర్యాలు లేనందున, పంట సీజనులో ధరలు లేక డిమాండు లేక ఎక్కువ పరిమాణంలో నిల్వ చేయుటకు వీలు లేని పండ్లు కూరగాయలు పండించే రైతాంగం దుస్థితి పాలవుతున్నారు. ఉదాహరణకు సీజనులో టమోటాలు కిలో 50 పైసలకు రైతు అమ్ముతున్నాడంటే పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నవో తెలుస్తుంది. ఈ సమస్యల నివారణకు ప్రాసెసింగు సౌకర్యాలు చాలా అవసరం.

## 12.7 సారాంశము :-

గ్రామీణ మార్కెట్లలో ముఖ్యంగా వ్యవసాయోత్పత్తుల మార్కెట్లలో అనేక లోపాలున్నాయి. ఎక్కువ మంది దళారీలు, వస్తువుల నిల్వకు తగినంత గిడ్డంగి సదుపాయాలు లేకపోవటం, వర్గీకరణ, ప్రమాణీకరణలు లోపించటం, రవాణా సదుపాయాలు సరిగా లేకపోవటం, తాజా మార్కెట్ల సమాచారం రైతులకు అందుబాటులో లేకపోవటం ఈ మార్కెట్లలోని ప్రధాన లోపాలు.

స్వాతంత్ర్యానంతరం కూడా వ్యవసాయాభివృద్ధి కార్యకలాపాలు ఉత్పత్తి, ఉత్పాదక రేటును వృద్ధి చేయటం పై దృష్టిని కేంద్రీకరించాయి. కాని మార్కెటింగు అభివృద్ధిని నియంత్రించుట, విస్తరణ మున్నగు కార్యకలాపాలపై దృష్టి సారించలేదు.

అయినప్పటికి, వ్యవసాయ మార్కెట్లలోనున్న లోపాలు, ఆ లోపాల వల్ల రైతులు నష్టపోవటాన్ని అరికట్టుటకు ప్రధానంగా రెండు చర్యలను ప్రభుత్వం చేపట్టింది. ఒకటి, వ్యవసాయ మార్కెట్లను నియంత్రించుటకు అన్ని రాష్ట్రాలలో చట్టాలు చేయటంతో బాటు, ప్రధానమైన టోకు మార్కెట్లు, కేంద్ర మార్కెట్లను చట్టాల పరిధిలోనికి తీసుకువచ్చుటకై వాటిని నియంత్రిత మార్కెట్లుగా గుర్తించటం, వాటి నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ ప్రతినిధులు, వర్తకుల, రైతుల ప్రతినిధులతో కూడిన మార్కెటు కమిటీలకు, మార్కెట్ నిర్వహణా బాధ్యతను అప్పజెప్పటం జరిగినది.

రెండవది, దళారీలకు ప్రత్యామ్నాయంగా సహకార మార్కెటింగు సంఘాలు ఏర్పరచి, వాటకి ఆర్థిక సహాయాలతో పాటు, అనేక ప్రోత్సాహకాలు కల్పించటం. ఈ దిశగా ప్రాథమిక, కేంద్ర, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వ్యవసాయ మార్కెటింగు సంఘాలు, వాటి సమాఖ్యను ఏర్పాటు చేయటం జరిగింది.

కానీ పై రెండు చర్యలు ఆశించినంత ఫలితాలు చేకూర్చలేకపోయాయి. నియంత్రిత మార్కెట్లలోని మార్కెటు కమిటీలు, మార్కెటు లోపాలు సవరించటం, సదుపాయాలు పెంచటం అనుకున్నంతగా జరుగలేదు. సహకార మార్కెటింగు సంఘాలలో వ్యాపార పురోభివృద్ధి కనిపించినా వ్యవసాయోత్పత్తుల అమ్మక విలువలో వీటి వ్యాపారం 10 శాతానికి మించలేదు. అంతేకాక వీటి కార్యాకలాపాలు కొన్ని రాష్ట్రాలకు, కొన్ని వ్యవసాయోత్పత్తులకు మాత్రమే పరిమితమైనాయి.

ప్రస్తుత తరుణంలో అనగా ప్రపంచీకరణ, మార్కెటీకరణ దృష్ట్యా వ్యవసాయ మార్కెటింగును పటిష్టం చేయవలసిన ఆవశ్యకత బాగా పెరిగినది. వీటిని పటిష్ట పరచుటకు గ్రామీణ మార్కెట్లలో రైతులకు సరఫరా చేసే వ్యవసాయ ఉత్పాదకాలలో కల్తీ నివారించుటకు నిరంతర నిఘా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, శ్రామికులకు వినియోగ వస్తువులు సరసమైన ధరలకు సరఫరా చేయటం అవసరం. వ్యవసాయోత్పత్తుల మార్కెట్ల అభివృద్ధికి చర్యలు, నిల్వ వసతులు పెంచటం, మార్కెట్ సమాచారం అందజేయటం, ఉత్పత్తుల వర్గీకరణ మరియు ప్రమాణీకరణకు చర్యలు తీసుకోవటం, సహకార మార్కెటింగు వ్యవస్థను పటిష్టపరచుట, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తుల ప్రాసెసింగును ప్రోత్సహించటం అవసరం.

## 12.8 ముఖ్య పదాలు :-

**నియంత్రిత మార్కెట్లు** - మార్కెటింగు చట్టాల క్రింద ఏర్పాటు చేయబడి చట్ట పరిధిలో మార్కెటింగు కార్యకలాపాలు నిర్వహించబడే మార్కెట్లు.

**మార్కెట్ కమిటీలు** - నియంత్రిత మార్కెట్ల నిర్వహణకై, రైతులు, వ్యాపారులు, కమీషను ఏజెంట్లు మరియు మార్కెట్ శాఖాధికారుల ప్రాతినిధ్యంతో ఏర్పాటు చేయబడిన కమిటీలు.

విపణి చట్టాలు - వ్యవసాయ మార్కెటింగులోని లోపములను అరికట్టి వాటిని పటిష్ఠంగా నిర్వహించుటకు తయారుచేసిన నిబంధనలు.

కమీషన్ ఏజెంట్లు - మార్కెటు కేంద్రాలలో షాపులు ఏర్పాటు చేసుకొని వ్యవసాయోత్పత్తులను వ్యాపారస్తులకు అమ్మి వారి సేవలకు గాను అమ్మకందారుల నుండి మరియు కొనుగోలుదారుల నుండి రుసుము తీసుకొనువారు.

సంచార వర్తకులు - గ్రామాల వెంట తిరిగి రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేయు వర్తకులు

## 12.9 స్వయం సమీక్షా ప్రశ్నలు :-

1. భారత వ్యవసాయ మార్కెటింగులోని లోపములను స్థూలనాత్మకముగా పరిశీలింపుము.
2. నియంత్రిత మార్కెట్లు అనగానేమి? అవి వ్యవసాయ మార్కెట్లలోని లోపములను ఏ మేరకు సరిదిద్ద గల్గినవో చర్చించుము.
3. వ్యవసాయోత్పత్తుల మార్కెటింగులో సహకార మార్కెటింగు సంఘాల పాత్రను వివరముగా తెలుపుము.
4. గ్రామీణ మార్కెట్లు ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలను విశదీకరించుము.

## 12.10 చదవవలసిన గ్రంథాలు :-


1. Indian Society of Agricultural Marketing 1996
2. Ministry of Agriculture G.O.I. 2004
3. Vistas in Agricultural Marketing (1987-1996) Vol.
4. State of Indian Farmer Vol. 17 Agricultural Marketing by S.S. Acharya.


ఆచార్య. ఆర్.యమ్. మోహనరావు

పాఠం - 13

# గ్రామీణాభివృద్ధి వ్యూహాలు - పథకాలు

## 13.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను విద్యార్థులు తెలునుకొగలరు.

(ఎ) గ్రామీణాభివృద్ధి అనగా అర్థం.
(బి) 'వ్యూహం' ముఖ్య అవసరము
(సి) గ్రామీణాభివృద్ధి పథకాలు అమలు తీరు తెలుసుకొనుట
(డి) ఏఏ ప్రణాళికలో ఏఏ పథకాలు ప్రారంభించినారు.

## విషయ సూచిక

13.1 ఉపోద్ఘాతం
13.2 గ్రామీణాభివృద్ధి ఆవశ్యకత
13.3 'వ్యూహం' అనే అంశం
13.4 గ్రామీణాభివృద్ధి వ్యూహాలు
13.5 గ్రామీణాభివృద్ధి పథకాల ఆవశ్యకత
13.6 గ్రామీణాభివృద్ధి పథకాలు-పంచవర్ష ప్రణాళికలు
13.7 గ్రామీణాభివృద్ధి పథకాలు - అమలు తీరు
13.8 సారాంశం
13.9 ముఖ్య పదాలు
13.10 స్వయం సమీక్ష ప్రశ్నలు
13.11 చదువవలసిన గ్రంథాలు

## 13.1 ఉపోద్ఘాతం :

దేశము యొక్క అభివృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ఆధారపడి ఉన్నది. భారతదేశము నేటికి కూడా అధికభాగం గ్రామలతో నిండికొని యున్నది. నేటికి కూడా భారతదేశంలో 80 శాతం పైబడి జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తువున్నారు. గ్రామీణాభివృద్ధి అన్నది నిరంతరం కొనసాగుతున్న ఒక ప్రక్రియ. స్వాతంత్ర్యము రాక ముందు అనేకమైన మేథావులు, గ్రామీణాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధికి అనేక ప్రయోగాలు తెలిపారు. భారతదేశములో వారి యొక్క ప్రయోగాలలో విజయవంతులైనప్పటికి, వారి అనుభావాలు, గ్రామాలు యొక్క అవసరాలు తీర్చడములో సత్ఫలితాలను సాధించలేకపోయారు. వారు కన్న కలలు పూర్తికాలేకపోయాయి. అయినప్పటికి, ప్రణాళిక తయారుదారులు, ఆర్థిక వేత్తలు, మరియు ఆలోచనా పరులు వారి యొక్క దృష్టిని గ్రామీణాభివృద్ధిపైన కేంద్రీకరించారు. ఇది వారి శ్రద్ధను మేలుకొల్పినది. ఈ విషయాలలో అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాలలోని అందరు వ్యక్తులు ఒక మాటపై దృష్టి సారించి గ్రామీణాభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను గ్రహించారు. అందుచేత ప్రణాళికలో ఈ అంశానికి ఒక ప్రముఖస్థాన'న్ని కల్పించారు. అందుచేత వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమములపై దృష్టి కేంద్రీకరించారు. గ్రామానికి సంబంధిచిన గ్రామీణ పరిశ్రమలు, కళలు, చేతివృత్తులు వాటినన్నింటిని అభివృద్ధి పరుచుటకు అనేక వ్యూహాలు, తద్వారా పథకాలు అమలుచేయుట స్వాతంత్ర్యయానంతరం ప్రారంభించారు.

## 13.2 గ్రామీణాభివృద్ధి ఆవశ్యకత :

అధిక జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నారు అన్నది వాస్తవం. కేవలం వీరి అవసరతను తీర్చడానికే గ్రామీణాభివృద్ధి అవసరం కాకుండా, భారతదేశము యొక్క సంపూర్ణమైన ఆర్థికాభివృద్ధి సాధించడానికి కూడా ఈ గ్రామీణాభివృద్ధి అవసరము. ఈ దినము దేశముయొక్క అభివృద్ధి పదములో గ్రామీణాభివృద్ధి ప్రాముఖ్యత చాలా ఎక్కువ. పాతరోజులు కంటే, గ్రామీణ ఉత్పత్తి, ఉత్పాధికత, సాధించడానికి ఒక గ్రామీణాభివృద్ధి వ్యూహం అవసరమైనది. సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించుటకుగాను, గ్రామీణాభివృద్ధి అవసరం. ముఖ్యంగా 70 శాతం గ్రామీణ ప్రజల యొక్క ఆకలిని తీర్చుటకుగాను గ్రామీణాభివృద్ధి అవసరమైనది. ఆ తరువాత గ్రామీణా ప్రాంతవాసులకు బట్ట, శుభ్రమైన యిల్లు, మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన జాగ్రత్త, వినోధకరమైన సౌకర్యాలు, విద్య, రవాణా సదుపాయములు యీ ప్రాథమిక లేక కనీస అవసరాలను తీర్చుటకు కూడా గ్రామీణాభివృద్ధి అవసరమైనది. గ్రామీణాభివృద్ధి పట్ల ప్రజలకు ప్రభుత్వాలకు శ్రద్ధ వున్నది అని చెప్పడానికి ఒక నిదర్శనం కూడా వున్నది. గ్రామీణా ప్రాంతాలలో వున్న ప్రజల యొక్క జీవన ప్రమాణాలను పెంచుటకు, గ్రామము యొక్క అభివృద్ధి యొక్క ఫలాలను 5,75,000 గ్రామాల ప్రజలకు అందించుటకు ముఖ్యంగా పేదరిక రేఖ దిగువనున్న గ్రామీణ ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించుటకు, భారతదేశ పంచవర్ష ప్రణాళికలతో 20 సూత్రాల పథకమును ప్రారంభించబడినది. తదుపరి ప్రణాళికలలో కూడా ప్రభుత్వాల యొక్క శక్తియుక్తుల పెంపొందించబడినవి. తద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థని పెంపొందించవచ్చును.

నిరుద్యోగత నిర్మూలన, జీవన ప్రమాణాల పెంపు, గ్రామీణ ప్రజలకు పౌష్ఠికాహారం సమకూర్చుట, సంవృద్ధిగా బట్టను సమకూర్చుట, త్రాగునీటిని అందించుట, పారిశుధ్యతను కల్పించుట, చదువుకొనే వారికి విద్యను అంధించుట, మంచి ఆరోగ్య సదుపాయాలను సమకూర్చుట, శుభ్రమైన యిల్లును కలుగు జేయుట, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను, అభివృద్ధి పరుచుట చక్కటి రోడ్లును, మరియు రవాణా సౌకర్యములను అందించుట గ్రామీణాభివృద్ధి యొక్క ప్రాముఖ్యతగా చెప్పవచ్చును. గ్రామీణ ప్రజలను గ్రామీణాభివృద్ధి ద్వారా పైన పేర్కొన్న అవసరాలను ప్రభుత్వాలు తీర్చగలవు.

## గ్రామీణాభివృద్ధి వ్యూహాలు - పథకాలు :

## 13.3 వ్యూహం అనే అంశం :

'వ్యూహము' అనే పదము ఒక యాంత్రికమైన పద్ధతి, దీనితో ఒక పథకాన్ని యేర్పాటై వ్యవస్థానతో రూపొందించి, పరిసరప్రాంతాల అవసరాలను తీర్చబడును. ఈ పదము ముఖ్యముగా యాజమాన్యమునకు సంబంధించినది. ఏదిఏమైన, గ్రామీణాభివృద్ధికి సంబంధించినంత మేరకు 'వ్యూహము' అనగా ఒక తీరుగా, ప్రభుత్వాల పథకాల లాభాలను పంపిణీ చేస్తుంది. అందుకుగాను ఈ తీరును అమలు చేస్తూవుంటారు. సరిపడేటట్లు చేస్తారు. అనుకొన్నంత ప్రతిఫలాలు, అమలు చేయబడిన పథకాల నుండి సృష్టించిడానికి వ్యూహాన్ని కీలకమైనదానిగా రూపొందిస్తారు.

## 13.4 గ్రామీణాభివృద్ధి వ్యూహాలు :

గ్రామీణాభివృద్ధి ఒక వ్యూహం. ఒక ప్రత్యేకమైన గ్రామీణ ప్రజల ఆర్థిక, సాంఘిక జీవితం పెంపొందించుటకుగాను ఈ వ్యూహం రూపొందించబడినది. గ్రామీణ ప్రాంతాలలో వున్న కడు నిరుపేదలకు అభివృద్ధి యొక్క లాభాలను అందించడం అన్నది ఈ వ్యూహములో నిమిడికృతమై వుంటుంది. గ్రామీణాభివృద్ధి యొక్క వ్యూహం మూడు అంశాలను గుర్తిస్తుంది. మొదటిది తక్కువ ఉత్పాధికత గల వ్యవసాయ రంగము దాని అనుబంద కార్యక్రమాలు నుండి ఎక్కువ లాభదాయకమైన కార్యక్రమాలోకి బదిలీ తక్కువగా వుంటుంది.

రెండవది గ్రామీణ ప్రాంతాలలోని ప్రజాసమూహము వివిధ స్థాయిల పేదరికాన్ని ఎదుర్కొంటూ వుంటారు. పరిమితమైన వనరులు సాంకేతికము మరియు సంస్థలు, నిర్వహణలు మించి జనాభా రేటు అసాధారణంగా పెరుగుతూ వుంటే వాళ్ళ పరిస్థి

దారుణంగా వుంటుంది. మూడవది గ్రామీణ ప్రాంతాలు గలిగిన శ్రమభూమి మరియు కనీసం మూలధనము సమకూర్చబడితే పేదరికం తగ్గుతుంది, మరియు గుణాత్మకమైన జీవితం పెంపొందించబడుతుంది.

గ్రామీణాభివృద్ధి అనే 'వ్యూహం' కొన్ని గ్రామీణ శైలిని గుర్తిస్తుంది. అందుచేత ఆహార నిలువలను, పోషకాహారాన్ని పెంపొందిస్తుంది. వైద్య మరియు విద్య వంటి కనీస సేవలను కూడా అందజేస్తుంది. భౌతిక శ్రేయస్సును పెంపొందిస్తుంది. గ్రామీణ ప్రజల గుణాత్మకమైన జీవనాన్ని మరియు పరోక్షంగా గ్రామీణ ప్రజల ఉత్పాధికత శక్తిని మరియు వాటి జాతీయాదాయంనకు వాటి సామర్థ్యాన్ని హెచ్చిస్తుంది. ఈ 'వ్యూహం' గ్రామీణ సమాజం యొక్క అధునీకరణను, ద్రవ్యత్వాన్ని పెంపొందించి, సాంప్రదాయకత ఏర్పాడటం నుండి సమగ్రమైన జాతీయ ఆర్థిక వ్యవస్థ వైపు మార్పు చెందేటట్లు చేస్తుంది.

గ్రామీణాభివృద్ధి వ్యూహము వృద్ధి రేటు పెంచడం మరియు పురాతన మరియు అధు..క రంగాల మధ్య వృద్ధియొక్క ఫలాలను పంపిణీ చేస్తూవుండటం ఈ రంగాల మధ్య పరస్పర సంబంధాన్ని పెంపొందించడం మరియు ఈ రెండు రంగాల మధ్య వ్యాపారాన్ని పెంచి, సాంకేతిక సాధనాలను, సేవలను అందించుకొవటము లాంటి పనులను ఈ వ్యూహం చేస్తుంది.

## 13.4 గ్రామీణాభివృద్ధి వ్యూహాలు :

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ప్రతిపాదించిన పథకాలు మరియు ఆర్థిక విధానాలు సమీక్ష అభివృద్ధి యొక్క నాలుగు వ్యూహాలు విధించినది. సార్వత్రక సర్వే ఆధారంగా గ్రామీణాభివృద్ధి యొక్క వ్యూహాలు అమెరికాలో ఐదు కేంద్ర ప్రభుత్వాలు అవలంభించినవి అని తెలిసినది. దీని అధారంగా జాన్.సి. మిక్స్ మూడు రకాలైన 'వ్యూహా'లను గుర్తించాడు. అవి ఏమనగా (1) వృద్ధి పరమైన వ్యూహం (2) శ్రేయస్సుపరమైన వ్యూహం (3) బాధ్యతాయుతమైన వ్యూహం (4) సమగ్రమైన వ్యూహం. ఈ వ్యూహాలు ఈ క్రింది విధంగా విశదీకపడినవి.

### 13.4.1 వృద్ధి పరమైన వ్యూహం :

గ్రామీణ ప్రజలు, మిగతా ప్రజలవలె న్యాయబద్ధమైన నిర్ణయనేతలు / తయారు చేసేవారు అన్ని వేదంతంమీద ఆధారపడివున్నది ఈ వ్యూహం. ఈ గ్రామీణ ప్రజలకు తగిన అవకాశము మరియు పర్యావరణ యిచ్చినట్లైతే తమ ఆధాయాలను సంపూర్ణ స్థాయిలో పెంపొందించుటకు ప్రయత్నిస్తారు అన్నది భావన. ఈ విషయంలో రాష్ట్రము యొక్క పాత్ర కేవలం వ్యవస్థను నిర్మించడం, అనుకూలమైన వాతావరణములో నడిపించడం, తద్వారా గ్రామీణ వ్యాపారాలను వృద్ధి పరచుటకు ప్రోత్సాహించడము మాత్రమే. పేద ప్రజలకు పెరుగు ఉత్పత్తుల యొక్క సదుపాయాలను / ప్రయోజనాలను అందించడమే ఈ వ్యూహం యొక్క అధ్భుతమైన ఆలోచన. యిక్కడ మార్కెట్ యాంత్రీకరణ ద్వారా ప్రైవేటు మరియు ప్రభుత్వాల కార్యక్రమాల మధ్య అవగాహన సర్ధదము ప్రధానం. ప్రధానమైన వ్యవసాయాభివృద్ధి వ్యూహం యొక్క ఆధారమును / భూమి ఏర్పాటు చేయు ఈ వ్యూహాల యొక్క ముఖ్య ఉద్దేశ్యము, అయితే పేదరికము, నిరుద్యోగం మరియు అసమానతలు నిర్మూలించడములో ఈ భావన / వ్యూహం విఫలమైనది.

### 13.4.2 శ్రేయస్సుపరమైన వ్యూహం :

సాధారణంగా గ్రామీణ ప్రజలు మరియు ముఖ్యంగా గ్రామీణ పేద ప్రజల యొక్క శ్రేయస్సును పెంపొందించట ఈ వ్యూహం యొక్క ముఖ్యవుద్దేశ్యము. కనీస అవసర పథకం, మధ్యాహ్న భోజన పథకము లాంటి పెద్ద తరహా పథకాలతో గ్రామీణ పేద ప్రజల శ్రేయస్సును ఈ వ్యూహం సమకుర్చుతుంది. ఉచిత అవకాశాలు, లేదా ఉచిత వస్తువుల పంపిణీ, మరియు గ్రామీణ ప్రాంతాల సౌకర్యాలు అనునవి ఈ వ్యూహం ఉపయోగించిన సాధనాలు. ప్రజలు తమ యొక్క సమస్యలను గుర్తించడములోగాని, వాటని పరిష్కరించడములో గాని తగిన వారుకాదు. ప్రభుత్వ నిపుణులు ఈ సమస్యలను అవసరాలను గుర్తిండములోను, వాటిని ప్రభుత్వంతో పరిష్కరించడములోను తగినవారు అని ఈ వ్యూహం యొక్క భావన. ఈ విషయములో వీరు ప్రభుత్వ ఆర్థిక మరియు పాలన పరమైన వనరులను ఉపయోగించును అని ఈ వ్యూహం చెబుతుంది. సేవలను స్వీకరించడమే గ్రామీణుల పాత్ర. పరిమాణాత్మకమైన

వస్తువులు, సేవలు మరియు పౌరుల సౌకర్యాలు అందించడము ద్వారా ఈ పథకము యొక్క గొప్పతనము నిర్ణయించడం ఈ వ్యూహం మిశ్రమ స్పందన కలిగి వున్నది. ఈ పథకాలు కొన్ని ప్రాంతాలలో మాత్రమే మంచి ప్రతిఫలాలను అందజేస్తాయి. అన్ని ప్రాంతలలోనుకాదు / తక్కిన ప్రాంతాలలో కాదు.

## 13.4.3 బాధ్యతాయుతమైన వ్యూహం :

గ్రామీణ ప్రజలు తమను తామే వారి యొక్క సొంత సంస్థలు ద్వారా, తక్కిన పద్దతుల సహాయం ద్వారా సహాయం చేసుకొనుట ఈ వ్యూహం యొక్క ముఖ్య లక్ష్యం. ఎవరైతే పేద ప్రజలుగా గుర్తింపబడ్డారో వారియొక్క అవసరాలను భాధ్యత వహించుటకై ఈ వ్యూహం కట్టుబడి వుంటుంది. స్థానికంగా లభ్యంకాని సాంకేతికములు మరియు వనరులు అను స్వయం సహాయక వర్గాలకు అందించటమే ప్రభుత్వం యొక్క పాత్రని ఈ వ్యూహం చెబుతుంది. గ్రామీణ పేద ప్రజల తమయొక్క సమస్యలను గుర్తించి, వాటని పరిష్కరించడములో తీర్మాణము తీసుకొనుట లేకపోతే అసమస్యలను యాధావిధిగా విడిచి పెట్టుట ఈ వ్యూహం యొక్క అధ్భుతమైన ఆలోచన. సమాజము యొక్క జోక్యము మరియు ప్రాజెక్ట్ కార్యక్రమముల నియంత్రణ ఈ వ్యూహం యొక్క అభివృద్ధి.

## 13.4.4 సమగ్ర లేక పవిత్రమైన వ్యూహం :

పైన చెప్పబడిన వ్యూహాల యొక్క ఋణాత్మకమైన లక్షణాలన్నీ ఈ వ్యూహం కలిపివేస్తుంది. తద్వారా ఒకేసారి వృద్ధి, శ్రేయస్సు సమానత్వం మరియు సమాన భాగాస్వామ్యములను సాధించేటట్లు ఈ వ్యూహం ప్రణాళిక ఏర్పాటు చేస్తుంది. ఈ భావన చాలా విశాలమైనది. కానీ సమగ్రమైనది. యిది పేదరికం, నిరుద్యోగం, అసమానతలు గూర్చి ఆలోచిస్తుంది. అందుకుగాను, భౌతిక, ఆర్థిక, సాంకేతిక, సాంఘిక, సంస్థాపరమైన, మరియు రాజకీయపరమైన సమస్యలను ఈ వ్యూహం పరిగణలోకి తీసుకుంటుంది. ప్రభుత్వముతో సామాజిక భాగస్వామ్యం ద్వారా, చొరవ వలన బహుళ గమ్యాలను ఈ వ్యూహం సాధిస్తుంది.

## 13.5 గ్రామీణాభివృద్ధికి - పథకముల యొక్క అవశ్యకత :

భారత దేశములోని గ్రామీణ ప్రజల యొక్క అభివృద్ధికి ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సహకార సంస్థలతో సహ ఎన్నో పథకాలను అమలుచేస్తారు. ఈ గ్రామీణ ప్రజల ఉన్నతికై, వారి అవసరాల సఫలీకృతికై, కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేసినది. ఈ ఐదున్నర దశబ్దాల కాలములో వందకుపైచిలుకు పథకాలను ప్రభుత్వాలు గ్రామీణాభివృద్ధికై అమలు చేసాయి. సరాసరి ప్రతీ రెండు సంవత్సరాలకు మూడు పథకాలను అమలు చేయబడినవి. ఆర్థిక, సాంఘిక, సంస్కృతి జీవన విధానములో మార్పు తీసుకొనివచ్చు ఈ పథకాల యొక్క ముఖ్య ఉద్దేశము. గ్రామీణాభివృద్ధిపై అనేకమైన గ్రామీణ ప్రజల అవసరాలు అధారపడి వున్నవి. గనుక ఖచ్చితమైన పథకము ద్వారా గ్రామీణాభివృద్ధి సాధించబడాలి.

ఒక గ్రామీణాభివృద్ధి పథకము తప్పని సరిగా ఒక విస్తీరం గల వైశాల్యం మరియు కార్యక్రమాల సమూహం సమ్మేళనమై వుండాలి. యిందులో వ్యవసాయోత్పత్తి పెంపుదల చేసే ప్రాజెక్టు, వైద్య, విద్యలను పెంపొందించుట, సమాచార ప్రసారాల విస్తీర్ణత, గృహనిర్మాణ పెంపుదల ముఖ్య కార్యక్రమాలు. యిందులో గ్రామీణ వ్యవస్థాపన, గ్రామీణ పరిసర ప్రాంతాలు కూడా నిమిడి కృతమైవుంటాయి. గ్రామాలు తప్పని సరిగా అన్ని రవాణారోడ్డుల బంధముండాలి. సురక్షితమైన త్రాగునీరు సంవత్సరం మొత్తం మీద వుండే ఆమిదే, సక్రమమైన పారిశుధ్యం, రోగాలకు తగిన ట్రీట్మెంట్ / పరీక్ష / వైద్యం తద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుట, చక్కటి జీవనానికి తగిన భావనాదృక్పధాన్ని పెంపొందించే విద్య, ముఖ్యంగా వయోజన విద్య. పథకం అందించే సేవలను మరియు ప్రయోజనాలను ఉపయోగించే సమర్థత, ప్రజల యొక్క ప్రసార సామర్థ్యములు పెంపొందించే విద్యను ఈ వ్యూహం అందజేస్తుంది. అందుకుగాను, పాల్ మరియు సుబ్రమణ్యం ఆరు అంశాలను కలిగిన ఒక సెట్‌ను సలహా యిచ్చారు.

ఒక పథకము నుండి ప్రయోజనాన్ని వెనుకబడిన వర్గాల పొందెదరు. అయితే ఈ పథకము యొక్క సేవలు లబ్ధిదారుల వివిధ రకాలైన అవసరాలను తీర్చినవై వుండాలి. యిది ఒక నిర్ణీత కాలమునకు ఏర్పాటు యొక్క పద్ధతి ద్వారా జరగవలెను. సాధారణ రైతు వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తులు వారు మరియు పేదలలో యితర వర్గాలవారు వారి యొక్క నిర్దిష్టమైన ప్రకటనలు మరియు సామాజిక ఆర్థిక పరిస్థితులు, ఆధారత ద్వారా పెరుగుతున్న వారి అవసరాలను ఈ వ్యూహం ద్వారా కలిగి వుంటారు. ప్రతి పథకము యొక్క సేవ ఖచ్చితంగా వివిధ వ్యక్తుల సమర్ధతను ఆ పథకము యొక్క సేవను ఉపయోగించుట, లబ్ధిదారునికి నిర్ణయించిన ఆ సేవను ఉపయోగించే అవసరాలను గూర్చి ఈ వ్యూహం చెబుతుంది.

కొన్ని రకాలైన ఉత్పత్తికారకాలు ఒక అసెస్ తయారు చేయుట లేకా ఉత్పత్తి కార్యక్రమానికి అవసరము. ఒక నిర్ణీత కాలములో ప్రతి ఫలాలు పొందుటకు గాను రైతుకు భూమి, నీరు, విత్తనములు, ఎరువు మరియు వ్యవసాయ అనుభవము అవసరమైవున్నది. కావలసినంత పరిమాణము, నైపుణ్యతలో ఉత్పత్తి కారకాలు, అర్థంగా సమకూర్చే సత్సంబంధాలు ఖచ్చితమైన కాలములో అవసరమై వున్నవి. అదే విధంగా లబ్ధిదారుల కొరకు ఉత్పత్తిని ఫలితాల రూపములోకి మార్చుటకు మార్కెట్‌తో సత్సంబంధాలు, నిటారుగా, అవసరమైవున్నది. ఎక్కడైతే లబ్ధిదారుడు ఈ సత్సంబంధాలను ఏర్పాటు చేయుటంలో విఫలుడౌతాడో స్వతహగా యిది సాధారణంగా వెనుకబడిన వర్గాల వారు విషయంలో జరుగుతుంది. అక్కడ ఈ పథకం ఆ లబ్ధిదారుడకు అవసరమైన సత్సంబంధాల మూటను అందజేస్తుంది. యివి అన్ని లబ్ధిదారుల వర్గానికి పథకము సంబంధాలను సమృద్ధిగా అందజేస్తుంది. ఒకవేళ ఈ సత్సంబంధాలు లేకపోయినట్లైతే ప్రయోజనం వస్తురూపములో నిర్దేసింపబడిన లబ్ధిదారులకు చేరుతుంది. దీని సంవృద్ధి చేయటకు ఆయనకు సమస్య అవుతుంది. ప్రతిఫలాన్ని ద్రవ్యరూపములో ప్రవాహంగా ఉత్పత్తి చేయుట సత్సంబంధాలు అవసరము లేకుండా.

గ్రామీణాభివృద్ధి పథకము ఒక ప్రత్యేకమైన వర్గం పై దృష్టిని వుంచి నిర్మాణించబడినది, మరియు తక్కిన వర్గాల వారు దీని నుండి ఎటువంటి లాభాలు పొందకుండా నిరుత్సాహ పరుస్తుంది. యిది ఒక ప్రత్యేకమైన సేవను ప్రత్యేక వర్గానికి అందచేస్తుంది. దీని భవిష్యత్తు నిర్బంధిత లక్షణాలు యితరులకు నిరుపయోగాలను కలిగించే సేవను మాత్రమే అందిస్తుంది. ఈ పథకము యొక్క నిర్మాణం దీని యొక్క సేవను మళ్ళించడానికి కూడా వర్గాలు పోటాపోటీపడుతు వుంటాయి. ఎక్కువ మోతాదులో వ్యవసాయ వర్గానికి ఉత్పత్తి కారకాలైన అధిక దిగుబడి వంగడాలు అందజేయబడేను. ఎవరైతే ముందుగానే వనరులు కలిగివున్నారో వారికే ఈ పథకం యొక్క ప్రతి ఫలాలు వెళ్ళెను.

ఎక్కడైతే సమాచారము మరియు జ్ఞానము వున్నదో పథకాన్ని యొక్క పకట్బదీగా పనితీరు అక్కడ పనిభాగా జరుగుబడుతుంది. లబ్ధిదారుని యొక్క ఎంపిక కూడా గ్రామాల స్థాయిలో బాగా జరుగుతుందని సలహా యివ్వబడేను. టూకిగా అచ్చుట లబ్ధిదారుని యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులు అర్థమగును. ఒక నిర్ణీత సంఘటిత సమాచార పద్ధతి లేని మరియు ఖచ్చితమైన ప్రాథమిక సమాచారం లేని పరిస్థితులలో గుర్తింపునకు ప్రజలే ఖచ్చితమైన నమ్మిదగిన సమాచారము.

పథకం యొక్క సేవతో సాంఘిత్యవున్న యెడల, సాంకేతకం యొక్క సహజత్వం చాలా సమస్యను అందజేస్తుంది. లేదా సంస్థల యొక్క సహజత్వం వెనుకబడిన వర్గాల వారికి సాంకేతికమును పెంచుతుంది. సంస్థతాపరమైన, సాంకేతకపరమైన అటంకాలు తొలగించినట్లైతే, అనుకున్న లబ్ధిదారులకు ప్రతిఫలాలు యీ పథకము నుండి ఖచ్చితంగా సమకూరును. అదే విధంగా సంస్థ యొక్క ఆటంకాలను తగ్గించుటకు ప్రత్యేకమైన కొలమాణాలు, లేదా యాంత్రికములు పథకములో కలిపినట్లైతే, అనుకొన్న విధంగా లాభాలు ప్రవహిస్తాయి.

అనేకమైన నిర్వహాణ, ఆర్థికమైన, విద్యాపరమైన ప్రమాణాలు సంస్థలు మరియు సాంకేతిక అటంకాలు తగ్గించి మంచి ఫలితాలు పొందే దాఖలాలు వున్నాయి. అదే సంధర్భములో, విస్తారమైన సంస్కృతి సంస్థ నిబంధనలు, అనగా ప్రభుత్వం వారి విభాగాలు మరియు వాణిజ్య సంస్థలు అంత సులభంగా మారవు. పైపెచ్చు, ఖచ్చితమైన అమలుకు అవి అవరోధంగా నిలుస్తాయి అని చెప్పుటకు చాలా దాఖలాలున్నాయి.

గ్రామీణాభివృద్ధి పథకము నిర్వహణ చేయుటలో లబ్ధిదార్లను భాగస్వాములును చేసినట్లే అది ఒక గొప్ప సంబంధిత సేవను మరియు ప్రతిఫలాలను అను వారికి పెంపొందించును. అందుచేత మార్పులు మరియు యోగ్యమైనవి ఈ పథకములో పొందిపరచవచ్చును. వీటిని కలుపుట వలన, లబ్ధిదారులు యొక్క భాగస్వామ్యం ప్రత్యేక్షంగానే పెరుగుతుంది. ప్రణాళిక మరియు పథకము యొక్క అమలు చేయుటములోను, లేదా ఒక స్థానిక సంస్థ అయినా, లేక స్వచ్ఛంద సంస్థయైన లేక గ్రామ పంచాయితీయైన ఈ పథకములో భాగస్వామ్యత లబ్ధిదారులకు బదులు చేస్తాయి.

గ్రామీణాభివృద్ధి అనునది ఆర్థికాభివృద్ధి, సామాజికమార్పు వంటి పద్ధతిలో ఒకే విధమైన ఒక భాగముగా చెప్పవచ్చును. సామాజికాభివృద్ధి మరియు గ్రామీణాభివృద్ధి ఒకే పంథాలో ఒకేసారి ప్రయాణం చేయును. సంబంధిత ప్రజలుగాని ఒక పథకములో సమృద్ధి, చురుకైన భాగస్వాములు కానియెడల, ప్రభుత్వములు మరియు స్వచ్ఛంద సంస్థల యొక్క శక్తియుక్తులు అభివృద్ధి క్రమములో చిన్న పాటి ప్రభావమే చూపించును. పరిపాలన ఉదాసీనత మరియు పేదతనము వలన లబ్ధిదారుల సమస్యలు అధిక రీతు పరిష్కారముకాక, అవి సమస్యలుగానే మిగిలిపోతున్నవి. ప్రభుత్వముచేత, బ్యాంకర్స్‌చేత మరియు ఉత్పత్తి కారకాలను సమకూర్చే వారిచేత మరియు మార్కెట్ సదుపాయం సమకూర్చేవారి చేత ఒక సమానమైన యత్నము గ్రామీణ ప్రజలయొక్క సమస్యలు బాధలు తగ్గించుటకు కావలెను.

యిప్పుడన్నా గ్రామీణాభివృద్ధి పాలన మరియు పద్ధతులస్థితి, అందుకుగాను కేంద్రం, రాష్ట్ర లు బాధ్యత వహించాలి అందువలన పేదరిక నిర్మూలన పెద్ద దూరమేమికాదు. అతి తక్కువ పేదరిక నిర్మూలన తావులేదు. గ్రామీణాభివృద్ధి ప్రణాళిక యిది ఒక కీలకమైన అంశంగా పరిగణించవచ్చును. గ్రామీణ ప్రజలను నిర్వహణ చెయ్యాలన్న కోరిక కూడా అభివృద్ధి చేయవచ్చు. అప్పుడు మాత్రమే గ్రామీణాభివృద్ధి అవసరమన్న పరిస్థితి సమకూరుతుంది.

పేదరికము యొక్క ప్రథమ లక్షణాలు మూడు. యిందుకుగాను మొదటగా, పేదప్రజలు, అణగ ద్రొక్కబడిన ప్రజలు తప్పనిసరిగా వారివారి శక్తి యుక్తుల మీద అధారపడివుండాలి. వాళ్ళని వాళ్ళు సమీకరించుకొనుటకు, నిర్వహణచేసికొనుటకు గానూ ప్రోత్సహింపబడాలి. మరియు పేదరికాన్ని వ్యతిరేకించుటకు వారు ప్రోత్సహించబడాలి.

పేదలు కాని వారిచేత పెదరికం నిలకడ చేయలేము. పేదరికం ఒకవేళ ఆగిపోయినట్లైతే అది కేవలం పేద ప్రజల వలన మాత్రమే అంతమౌతుంది. మరియు పేద ప్రజల పేదరికాన్ని ఆపుచేయగలరు, వారు అందరు కలిసి పనిచేసినట్లైతే. అందుచేత పేదప్రజలు పేదరికాన్ని గూర్చి నిరంతరం మాట్లాడడం కంటే, దానిని నిర్మూలించు పథములో నిరంతరం పనిచేయుట శ్రేయస్కరము.

అన్యాయమైన అభ్యాసనానికి లేదా సాధనకు నియమాలకు సంస్థలకు వ్యతిరేకంగా పేదవారినందరిని ఏకము చేసి, ఒక నిర్వహణలో ఉండేటట్లు చేస్తూవుండడం. ఆ సంస్థలలో వచ్చే మార్పులు వారిని తరువాత మారుస్తాయి. ఒక ఖచ్చితమైన మనిషిగా మళ్ళీలో నుండి తయారు చేస్తాయి.

విప్లవాత్మకమైన కార్యక్రమములో పేదవారు భాగస్వామ్యులైతే అది ఉదాసీన వైఖరిలో వున్న జనాలను ఒక గమ్యం గలవారుగా తయారు చేస్తుంది. ఆ గమ్యాన్ని సాధించడానికి కూడా ఆ విప్లవాత్మకమైన కార్యము వాళ్ళకు ఉపయోగపడుతుంది. ఈ విప్లవాత్మకమైన కార్యము పేదవారికి మంచి ప్రతిఫలాలను అందజేస్తూ, విజయాలను సమకురుస్తూ, చక్కగా పనిచేసే మనిషిగా తయారు చేసి, సాంప్రదాయ ఆచారాల సమాజము నుండి వారిని, నిరాశవాదముతో బ్రతుకుతున్నవారని మార్చి వారికి మానసిక మార్పును సమకూరుస్తూ, సామాజిక, ఆర్థిక మార్పు జరగడానికి, యీ విప్లవాత్మక కార్యము ముఖ్యమైన అవసరమని చెప్పవచ్చును.

మన ఆర్థిక వ్యవస్థ యొక్క అభివృద్ధి, సంఘటిత, అసంఘిటిత రంగాలతో కూడా ద్వందత్వము మీద అధారపడినదిగా ముద్ర వేయబడినది. సంఘిటిత రంగము ప్రభుత్వము ప్రైవేటు రంగములు రెండింటిని కలిగి ఉంటాయి. వివిధ ప్రణాళికలలో అధిక మొత్తాలలో పెట్టుబడిని సాధించినది. అసంఘటిత రంగము వ్యవసాయ, కుటీర కార్యక్రమములు కలిగి వుంటుంది. గ్రామీణ వ్యాపారము, పరిశ్రమలు నిర్మాణము కలిగి వుంటుంది. మార్కెట్ శక్తులు సంఘిటిత రంగము వైపు మొగ్గు చూపేటట్లు వత్తిడి

పెంచుతున్నప్పటికీ, శ్రామికశక్తి వైపే బలవంతము చేస్తున్నది. అటువంటి పని పంచుతుంది. పోల్చిచూసే ఉత్పదికతను మరియు సంపాదన సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అందుచేత ప్రణాళిక పాత్రను అసంఘిటిత రంగము విషయముల్లో మరియొక సారి ఆలోచించడము చాలా అవసరము. ఆర్థిక వ్యవస్థ యొక్క మార్పును చేసే సంఘటిత రంగమును దృష్టిలో వుంచుకోవలెను. అసంఘిటిత రంగమును గూర్చి కావలసిన గొప్ప విధానాలు పెట్టుబడి, పరపతి, సాంకేతిక పరిజ్ఞానము, మరియు నిర్వహణ పునర్నిర్మానము చేయుటకు దృష్టి కేంద్రీకరించాలి. ఈ విధంగా చేసిన యెడల పేద ప్రజలకు, వెనుకబడిన ప్రజలకు వీటి ఫలితాలు అందును.

ఏదో ఒక విధంగా, భారత ప్రభుత్వాలు అనేకమైన పథకాలను ప్రయోగత్మకంగా అమలు చేశాయి. ఈ ఐదు దశాబ్ద కాలములోని ప్రణాళికాభివృద్ధి గమనించినట్లైతే ఈ ఆర్థిక వ్యవస్థ అనేక పథకాలను నవకల్పను చేసి, ప్రవేశపెట్టి మరియు అమలు చేసినది తద్వారా సర్వతో ముఖవృద్ధి కూడిన గ్రామీణాభివృద్ధి అభివృద్ధి పరచబడేను. కొన్ని ప్రముఖ పథకాలు గ్రామీణ సమజములోని వెనుకబడిన వర్గాల కొరకు తయారు చేయబడి, అమలు చేయబడినవి.

గ్రామీణాభివృద్ధి ఉద్ధేశ్యము, జీవన ప్రమాణాలు, తలసరి ఉత్పత్తి సమృద్ధిగా పెరుగుట, తలసరి ఆదాయాలు పెరుగుట, ఉత్పాధిక ఉపాధి పెంపు, మరియు వృద్ధి యొక్క ఫలాలు సమానమైన పంపిణీ. గ్రామీణాభివృద్ధి యొక్క గమ్యాలు ఏమనగా ఉత్పాధికత పెంపుదల తద్వారా కనీస జీవన స్థితి సాధింపు. యిందులో ఆహారము/తిండి, గూడు, విద్య మరియు ఆరోగ్య సేవలు. ఇవి అనేకమైన పథకాలు డిమాండ్ చేస్తాయి. ఈ పథకాలు వివిధ సామాజిక, ఆర్థిక, పర్యావరణ పరిస్థితిలో నిర్ణయించబడతాయి. అందుచేత ఒక విశాలమైన మరియు మిశ్రమ కార్యక్రమాలను, గ్రామీణాభివృద్ధి వ్యూహం బందింపు చేస్తుంది. ఈ కార్యక్రమాల మిశ్రమ ప్రాంతాన్ని బట్టి, అవసరాలను బట్టి మారుతూ వుంటాయి. మరియు కోరబడతాయి. యివి ఒక నిర్ణీత కాలము వద్ద, అభివృద్ధి యొక్క ప్రత్యేకమైన స్థితిల వద్ద ఈ కార్యక్రమాలు పథకములో మారుతూ వుంటాయి.

## గ్రామీణాభివృద్ధి వ్యూహలు ఐదు విధాలు

1. ఉత్పత్తి పెంపు/పెరుగుట
2. ఆదాయం పెంపు/పెరుగుట
3. ఉత్పాధిక ఉపాధి
4. సమానమైన పంపిణీ
5. కనీస అవసరాల హామి

అనేక సంవత్సరాలలో భారత ప్రభుత్వము, వ్యవసాయము మరియు చేతివృత్తుల ఉత్పాధికత పెంపొందించుటకు, వివిధ ప్రాంతాలు /రంగాలు పెంపొందించుటకు, వెనుకబడిన వర్గాలవారి శ్రేయస్సు కల్పించుటకు, గ్రామీణ ప్రజలకు ఉద్యోగ అవకాశాలు సృష్టించుటకు, వివిధ పథకాలను ప్రారంభించినది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన అన్ని పథకాలు యొక్క ముఖ్య ఉద్ధేశ్యము రైతు యొక్క, వ్యవసాయ కార్మికుల మరియు గ్రామీణ చేతివృత్తులవారి సమగ్రాభివృద్ధి.

## 13.6 గ్రామీణాభివృద్ధి పథకాలు, పంచవర్ష ప్రణాళికలు :

గ్రామీణాభివృద్ధి గ్రామీణజీవణ యొక్క అన్ని రంగాలతో నిమిడీకృతమై ఆవరించి వుంటుంది. విశాల భావనలో గ్రామీణాభివృద్ధి అనగా గ్రామీణ జీవనలో ప్రతీ విషయాన్ని తెలియజేసేది అని అర్థం. గ్రామీణాభివృద్ధి యొక్క ప్రధనమైన ఉద్దేశ్యం. లభ్యమైన అన్ని వనరులను నిర్వహణ చేయుట, అభివృద్ధి చేయుట మరియు వాటి ఉపయోగించుకొనుట తదనుకూలంగా ఈ వనరులపై ఆధారపడిన ప్రజలందరికి తమ యొక్క కనీస అవసరాలను తీర్చుకొనే సమాన అవకాశము పొందుట. సంపూర్ణ ఉద్యోగత, పేదరిక నిర్మూలన, కనీస అవసరాలను సమకూర్చుట, గ్రామీణ ఆర్థిక రంగములో ఉత్పాధికత పెంచుట, వ్యవస్థా అభివృద్ధిని సాధించుటకు గడచిన ఐదు దశాబ్దాలలో భారత ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాల గ్రామీణ ప్రాంతాలలో అమలు చేసినది. వెనుకబడిన వర్గాల వారి

సామాజిక - ఆర్థిక పరిస్థితులను పెంపొందించుటకు, గ్రామీణ ప్రాంతాలు ప్రణాళికదారుల, విధానాల తయారుదారుల, పరిశోధకుల, అభివృద్ధి సంస్థల యొక్క దృష్టి ఎంతగానో ఆకర్షించినవి. ప్రణాళిక మరియు అభివృద్ధి వ్యూహాలలో వృద్ధి సామాజిక న్యాయంతో సాధించడం మన్న ప్రధానమైన విశ్లేషణా అంశముగా పొందుపరచబడినది. అంతర్గత, అనవసర బావుల తగ్గింపు, గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న విషవలయాలు వివిధ పథకాలద్వారా తగిన అభివృద్ధి గమ్యాలను అధికం చేయుటవంటి వాటిపై ప్రయత్నాలు ముమ్మరం చేయబడినవి. భారతదేశములో వివిధ కాలములో అనేకమైన ప్రధాన అభివృద్ధి పథకాల అమలయ్యే తీరుపై ఒక అత్భుతమైన విశేషణా ప్రయత్నం జరిగినది. పథకాలు, సాధించే ఫలాలు, ఎదురయ్యే సమస్యలు, సమస్యా పరిష్కార సూచనలు ఈ క్రింది విధంగా విపులీకరించబడినవి. ముందుగా గ్రామీణాభివృద్ధి సాధించుటకు గాను, స్వాతంత్ర్యమునకు ముందు, తరువాత అనేక గ్రామీణాభివృద్ధి పథకాలు భారత దేశములో ప్రతిపాధించబడినవి. ప్రణాళికావారిగా ఈ పథకాలు ఈ క్రింది విధంగా వివరింపబడినది.

1920-30 దశాబ్ధములో ఒక వినూత్నమైన, ప్రాముఖ్యమైన, బలమైన శక్తియుక్తులను గ్రామీణాభివృద్ధికై భారతదేశములో వినియోగించబడినవి. ఈ దేశములో ప్రముఖ సామాజిక మేధావులు, విద్యావంతులు, రాజకీయవేత్తలు తమశక్తియుక్తులను ప్రారంభించారు. స్వాతంత్ర్యమురాక ముందు ప్రధానమైన కార్యక్రమాలు ప్రయోగాలు, గ్రామీణాభివృద్ధికై గైకొనబడినవి.

### (1) శ్రీనికేతన్ ప్రయోగములు :

ఒక ప్రముఖ పరిశోధకుడైన రవింద్రనాద్ ఠాగూర్ ఈ దేశములో ఈ కార్యక్రమాన్ని ప్రతిపాదించినారు. ఈ ప్రయోగము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆర్థిక మరియు నీతిలను గ్రామీణ ప్రాంతాలలో పునర్నిర్మడంచము.

### (2) మార్తాండమ్ ప్రాజెక్ట్ :

స్పెనసర్ హెట్చ్ మార్తాండమ్ వద్ద 1921లో ఒక గ్రామీణ పునర్నిర్మాణిమను పథకంను ప్రారంభించారు. ఈ కేంద్రము ఐదు విధాల పథకాన్ని ప్రారంభించారు. దీనిని ఐదు కోణాల పథముగా పిలిచేదరు. ఈ ఐదు కోణాలు ఆర్యాత్మకత, మెదడు, శరీరము, ఆర్థికము మరియు సాంఘికము. విధానం యొక్క స్థంభాలు అనే సూత్రాలు గ్రామీణ పునర్నిర్మాణము యొక్క వేదాంతములో పొందు పరచబడినవి. యిందునా స్వయం సహాయం అనే సూత్రము అవలంబించబడుతూ ఉండేది. గ్రామీణాభివృద్ధికి కావలసిన విశాలమైన పథకాలకు కేంద్రంగా ఈ ప్రాజెక్టు మారినది.

### (3) ది గురుగౌన్ ప్రయోగము:

గురుగౌన్ జిల్లాలో 1920 లో ఒక ప్రధానమైన గ్రామ పెంపుదల ఉద్యమును F.L. బ్రైన్‌చే ప్రారంభించబడినది. ఈ గ్రామీణాభివృద్ధి పథకము గురుగౌవ్ స్కీంగా పిలువబడేది. రైతు యొక్క సంపూర్ణ జీవితం, అయన కార్యక్రమాన్ని తాను నివసించే భయంకరమైన పరిస్థితుల పరిష్కారము ఈ గురుగౌన్ స్కీం పరిశీలించేది.

### (4) బరోడాలో గ్రామీణ పునర్నిర్మాణ ఉద్యమము:

1932లో ఈ గ్రామీణ పునర్నిర్మాణ కేంద్రము స్థాపింపబడినది. నవసారి జిల్లాలో ఉన్న కౌసంబ అనేగ్రామము చుట్టు వున్న గ్రామాల్లో ఈ కేంద్రం యొక్క పని ప్రారంభించబడినది. గ్రామీణ జీవనంలో అన్ని విధాలా పెరుగుదల ఈ ఉద్యమము యొక్క ప్రధమ లక్ష్యము. తద్వారా వ్యవసాయదారుల ఆలోచనలో మార్పు వారి జీవన ప్రమాణము సాధింపు ముఖ్యమైనవి.

### (5) బొంబాయిలో సర్వోదయ పథకము:

మహాత్మగాంధీ గారి సర్వోదయ ఆలోచనపై ఈ పథకము ఆధారపడినది. గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణాలకు, నగరాలకు వలసలను ఆపుచేయుట ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము. అందరకు ఆహార పంపిణీ, సంపూర్తియైన ధైర్య సదుపాయాలు,

ఉచిత విద్య, స్థానిక స్వయంప్రభుత్వాల, కుటీర పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి వంటివి ఈ పథకములో కొనియాడబడినవి మరియు ఎత్తి చూపబడినవి.

## (6) ఫిర్కా అభివృద్ధి పథకము :

మహాత్మగాంధీ యొక్క గ్రామ స్వరాజ్యం సాధించడం ఈ ఫిర్కా అభివృద్ధి పథకము యొక్క ముఖ్యఉద్దేశ్యము. విద్య, ఆర్థిక స్థోమత, పారిశుధ్యం మరియు గ్రామాన్ని పెంపొందించే యితర పనుల వలన మాత్రమే గ్రామ స్వరాజ్యం సాధించబడుతుంది. వీటితో పాటు ప్రజల యొక్క ఆధ్యాత్మికత పెంపొందింపచేస్తూ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని, స్వయంసమృద్ధివరులుగా తయారు చేయాలి. వ్యవసాయం పశువైద్యం, సాగువిధానము, పరిశ్రమలు, వైద్య మరియు కమ్యూనికేషన్ విభాగాలు ప్రభుత్వ సేవలతో యీ పథకాలను సమేకం చేయాలి. 1953-54లో ఈ పథకాన్ని జాతీయ విస్తీర్ణ సేవల అన్నదానితో మిళితం చేయబడ్డది. పథకాలు మరియు ప్రాజెక్టులు స్వాతంత్రము వచ్చిన తరువాత ప్రణాళిక ప్రారంభాన్ని ముందు ప్రారంభించబడినవి.

## (7) ఎతివాహ్ పైలట్ అభివృద్ధి ప్రాజెక్ట్ :

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములో నాటి ప్రభుత్వ ప్రావెన్స్‌ల్ సౌజన్యముతో ఈ ప్రాజెక్ట్ 1948 సం॥లో ప్రారంభించబడినది. ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యములు ఉద్పాధికతను పెంపొందించుట, సాంఘిక పెరుగుదల, ఆత్మవిశ్వాసాన్ని మరియు సహాయ సహకారాలన్ని ఉత్తేజం చేయుట మొ॥లగునవి. గ్రామీణాభివృద్ధి సాధించే గొప్పప్రాజెక్ట్‌గా ప్రపంచములో ఈ ప్రాజెక్ట్ విజయవంతమైనదిగా పేరుపొందినది.

## (2) డినిరోఖేర్ ప్రయోగము :

భారతదేశము 1947లో విభజింపబడినది. పాకిస్థాన్ ఉండి స్థానభ్రంశం చెందిన వ్యక్తులకు పునరావాసము కల్పించవలసిన ఆవశ్యకత ఏర్పడినది. అటువంటి వారికి లాభదాయకమైన (ఉద్యోగ) ఉపాధి అవకాశాలను కల్పించే భాధ్యత ప్రభుత్వ భాధ్యతయైనది అందుచేత నిలోఖేర్‌నకు ఒక పట్టణ వాతావరణం కల్పించి 1948లో శ్రీ ఎస్.కె.డెయ్ వారి శక్తి యుక్తులతో ఈ ప్రయోగం ప్రాజెక్ట్ ప్రారంభించబడినది. ఈ మూడు రకాలైన హక్కుల చార్ట్‌ను తయారుసాడు. అవి(1) నివసించే హక్కు (2) నివసించేందుగాను పనిచేసే హక్కు (3) తాను సంపాదించేది పొందే హక్కు. ఈ చార్ట్‌కు (హక్కులకు) ఒక ప్రయోగాత్మకమైన రూపాన్ని తెప్పించేందుకుగాను, ఒక క్రొత్త పథకాన్ని "మజ్‌దూర్ మంజిల్ " అనే పేరుతో తయారు చేసాడు. గ్రామాల నుండి పట్టణాలకు మాత్రమే శ్రామికులు, మూడు పదార్థా, నైపుణ్యత, సాంస్కృతి ప్రయాణం చేయుట ఆపు చేయడమన్నది, ఈ 'మజ్‌దూర్ మంజిలే', యొక్క ముఖ్య భావన. పట్టణాలన్నవి అనేక సంస్థలను గలిగి వుండే ఉద్దేశ్యముండాలి. ఆ సంస్థలన్నవి - వైద్యసదుపాయం పారిశుధ్యం, ఉన్నత విద్య సాంకేత మరియు వృత్తి పరమైన శిక్షణ, పశువైద్యం, మరియు వ్యవసాయపరమైన విస్తర్ణతలో వ్యవసాయం, కోళ్ళ పెంపకం, పందుల పెంపకము, చేపల పెంపకము, గొర్రెలు పెంపకము మరియు పశుసంపద మొ॥లనవి. అప్పటి దేశ ప్రధానమంత్రియైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎంతగానో ఈ పథకాన్ని కొనియాడారు.

అర్థికాభివృద్ధికై ఏర్పడిన జాతీయ ప్రణాళికలతో పాటు, గ్రామీణాభివృద్ధికై ఏర్పడిన ప్రణాళిక, ప్రణాళిక నిర్మాతలు, విధానాల తయారుదారుల యొక్క తీవ్ర దృష్టిని స్వదీనిత చేసికొన్నది. దేశములో ఆర్థికాభివృద్ధికై ఏర్పాటు చేసే పద్ధతులు వ్యూహాలు వలే గ్రామీణాభివృద్ధికై అనేక వ్యూహాలు పొందుపరచబడినవి. భారత దేశము దానియొక్క ప్రణాళికాభివృద్ధి విధానములో రెండు రకాలై కేంద్రీకృత, వికేంద్రీకృత ప్రణాళిక నమూనాలను ప్రతిపాదించినది.

మొదటి పంచవర్ష ప్రణాళిక (1950-56) మూలధనము సమకూర్చడం, మరియు పొదుపు సమకూర్చడమే హెరాడ్-డోమర్ నమూనాలను స్వీకరించింది, ఆమోదించింది. ఈ తీరులో ఆర్థికాభివృద్ధి గ్రామాల నుండే ప్రారంభమౌతుంది. ఈ సందర్భములో ప్రజల భాగస్వామ్య సమీకరణ చాలా అవసరమైవున్నది. అందుకుగాను ఈ అలోచన అమలుకు సమాజాభివృద్ధి పథకము ప్రారంభించబడినది.

యిందుకు గాను గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు సమితి పరిపాలన ఒక కేంద్రంగా తయారు చేయబడినది. కానీ ఈ పథకము విఫలమైనది. సమితులు పెద్దగావుండుట వలన మరియు వెనుకబడిన వర్గాల వారిని విస్మరించుటవలన.

1956 - 61 లో రెండువ పంచవర్షప్రణాళిక ప్రారంభించబడినది. ఈ ప్రణాళిక మహల్‌నోబిస్ వారి నమూనా పై ఆధారపడినది. వివిధ రంగాల వృద్ధిసాధింపు ముఖ్య ఉద్దేశ్యము. పారిశ్రామికీకరణ సాధింపుకు భారీ పరిశ్రమ రంగంలో అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టుట అన్న వ్యూహన్ని గొప్పగా విశదీకరింపబడెను. అధికరీతిలో ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ ప్రాథమిక స్థితి / ఆధారముగా పరిగణింపబడినది. కుటీర, చిన్న పరిశ్రమలపై దృష్టి కేంద్రీకరింపబడి తద్వారా నిరుద్యోగాన్ని నిర్మూలించవచ్చు. అన్నది ఒక ఉద్దేశ్యము. దీనికి తగిన ప్రత్యేకత గ్రామీణాభివృద్ధి పథకం ఈ రెండవ పంచవర్షప్రణాళికలో గుర్తింపబడలేదు. అయినప్పటికి సమాజాభివృద్ధి పథకము పటిష్టతకై తగిన నిర్ణయాలు తీసుకోబడినవి. యిందుకుగాను పంచాయితీరాజ్ వ్యవస్థ ఈప్రణాళికా కాలంలో పొందుపరచబడినది. ఇవిగాక ప్రత్యేకమైన పథకాలు ప్రారంభించబడినవి. ఈ పథకాలు ముఖ్యంగా జిల్లా వ్యవసాయ సాంద్రతా పథకము, ఖాధీ మరియు గ్రామ పరిశ్రమ పథకం బహుళ అవసరాల, షెడ్యూల్డు తెగల అభివృద్ధి, గ్రామీణయిండ్ల ప్రాజెక్ట్ వంటివాటిని గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించబడినవి.

మూడవ పంచవర్షప్రణాళిక (1961 - 66) లో అన్ని విధాల వ్యవసాయ అభివృద్ధి ప్రధానమైనది. ఈ ప్రణాళికలో వ్యవసాయోత్పత్తి అధికం చేయుట, వ్యవసాయరంగ అనుబంధ కార్యక్రమాలు పెంపొందించుట, ప్రధానమైన అవసరతను అధికమోతాదులో పొందినది. వ్యవసాయాభివృద్ధి పథకాలు హరిత విప్లవ వ్యూహన్ని తీసికొని వచ్చినవి. అందుచేత సాంద్రత వ్యవసాయ విభాగ పథకము మరియు అధికదిగుబడి వంగడాల పథకాలు మనదేశములో అమలు చేయబడినవి. అయితే వీటి ఫలాలు కేవలం ధనిక, అభివృద్ధిరైతులకు మాత్రమే సమకూర్చబడినవి. భూమిలేని వ్యవసాయ కార్మికులు మరియొకసారి మరువబడ్డారు.

గ్రామీణ పరిశ్రమల మెరుగు పరచే గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టు ఒకటి అమలు చేయబడినది. గుణాత్మకమైన జీవితాన్ని పెంపొందించుటకు ఆరోగ్యం మరియు పౌష్టికాహారములను ఒకప్రధానమైన పనిముట్లుగా అవసరమైనవి. చిన్న పిల్లల పెరుగుదలకు కావలసిన సంపూర్ణ పౌష్టికాహారసాధనకు పౌష్టికాహార పథకము ఈప్రణాళికలో ప్రారంభించబడినది.

గ్రామీణ వ్యవస్థలో ఉన్న అణగారిన వర్గాల వారి ఉన్నతి కొనము "వృద్ధి మరియు సామాజిక న్యాయం" అను అంశ ప్రారంభానికై కొన్ని శక్తియుక్తులు 4వ ప్రణాళికలో ఉపయోగించబడినవి. దీనిదృష్ట్యా కొన్ని ప్రత్యేకమైన పథకాలు ప్రారంభించబడినవి. అవి ఏవనగా చిన్నకారు రైతులు అభివృద్ధి పథకము, చిన్నకారు మరియు వ్యవసాయ కార్మికుల అభివృద్ధి పథకము, కరువు కాటక ప్రాంతీయ పథకము, కొండప్రాంతాభివృద్ధి పథకములు ప్రారంభించబడినవి. ఈ పథకాలన్ని సమితులు మరియు గ్రామాల స్థాయిలో సంబంధిత పరిపాలక యంత్రాంగాలద్వారా అమలు చేయబడినవి.

అన్నిరంగాలలో సంతులిత వృద్ధి సాధింపుకై అంతరంగాల మార్పిడి నమూనపై ఐదవ ప్రణాళికలో, 1974 - 79 ప్రారంభించబడినది. యీ అంశాలన్నిటిని బలోపేతం చేయుటకు దీనిపై సుదీర్ఘమైన విశ్లేషాన్ని లియోంటిఫీ ఈ నమూనాను తయారుచేసాడు. ఈప్రణాళిక ముఖ్యఉద్దేశ్యాలు 1) పేదరికాన్ని నిర్మూలించుట 2) సర్వతోముఖాభివృద్ధి సాధించుట ఈ ఉద్దేశ్యాల సాధించుటకై కమాండ్ ఏరియాభివృద్ధి పథకము, కొండ ప్రాంతాభివృద్ధి పథకము, ప్రాథమిక అవసరాల పథకము, పనికి తగిన ఆహరపథకములు ప్రారంభించబడినవి. ఇవి కాక, చిన్నతరహ, గ్రామీణ, మరియు కుటీర పరిశ్రమలు పెంపుదలకై జిల్లా పరిశ్రమల కేంద్రాలు, దేశంలోని అన్ని జిల్లాలో ఏర్పాటైనవి. 20 సూత్రాల ఆర్థిక పథకము కూడా ఈ ప్రణాళికలోనే ప్రారంభించబడినది.

పేదరిక నిర్మూలన, అధునీకరణ, సర్వతోముఖాభివృద్ధి మరియు సామాజిక న్యాయం అంశాలు ఆరవ పంచవర్షప్రణాళిక (1980 - 85) ముఖ్య ఉద్దేశ్యాలు. గ్రామీణ ప్రాంతాల సమ్మోళన అభివృద్ధి సాధించుటకు గాను సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము ప్రారంభించబడినది. ఈ పథకము బహుళస్థాయిల, బహుళరంగాల మరియు బహుళ వర్గాల గ్రామీణాభివృద్ధి పథకంగా విలువపొందినవి.

జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకము, గ్రామీణ భూమిలేని ఉద్యోగనిక్కచ్చి పథకము, ఆర్థిక పునరావాస గ్రామీణ పేద పథకము, గ్రామీణ యువత స్వయం ఉపాధి పథకం, విద్యా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకము, మరియు గ్రామీణప్రాంత స్త్రీ శిశు సంక్షేమ పథకములు ఈ ప్రణాళికలో ప్రారంభించబడినవి.

ఏడవ పంచ వర్షప్రణాళిక (1985-90) ముఖ్య ఉద్దేశ్యాలు: స్వాతంత్ర్య సర్వతోముఖాభివృద్ధి ఆర్థిక వ్యవస్థ స్థాపన, సమానత మరియు న్యాయంపై ఆధారపడిన సామాజిక వ్యవస్థ ప్రారంభము, ప్రాంతీయ అసమతౌల్యత తగ్గించుట మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము అమలు. ఇవిగాక వ్యవస్థాపకాభివృద్ధికై ఇందిరా అవాజ్ యోజన, సమగ్ర గ్రామీణ శక్తి ప్రణాళిక పథకము, జవహర్ రోజ్‌గర్ యోజన, లక్షల నూతుల పథకములు అమలు చేయబడినవి.

సంపూర్ణమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడము ఎనిమిదివ పంచవర్ష యొక్క లక్ష్యము. సార్వత్రిక ప్రాథమిక విద్య, త్రాగునీరు సదుపాయం ప్రాథమిక వైద్యసదుపాయములు, మరియు వ్యవస్థాకతను బలోపేతం చేయుట ఈ ప్రణాళికలో అంశము. ప్రత్యేక గ్రామీణాభివృద్ధి పథకము, పేదరిక నిర్మూలన పథకాలు యథావిధిగా ఈ ప్రణాళికలో కొనసాగింపు జరిగినది. సమగ్ర జవహర్ రోజ్‌గార్ యోజన పథకము, ఉద్యోగ అమీ పథకము, అపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకము మరియు జిల్లా ప్రాథమిక విద్య పథకములు వంటి కొత్త పథకాలు ఈ ప్రణాళిక ప్రారంభించబడినవి.

పారిశ్రామిక రంగములో అధిక మోతాదులో ఉద్యోగ అవకాశాలు కల్పించడం తొమ్మిదవ పంచవర్షప్రణాళిక (1997 - 2002) యొక్క లక్ష్యము. వ్యవసాయరంగంలో అన్నివిధాల అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి వ్యవస్థ బలోపేతం. అందుకుగాను వ్యవసాయ రంగంపై ఆధారపడే పరిశ్రమల స్థాపన, చిన్నతరహా పరిశ్రమలు మరియు కుటీర పరిశ్రమలు మరియు పేదరికం నిర్మూలన అనునవి ఈ ప్రణాళిక లక్ష్యాలుగా చెప్పవచ్చును. వీటి దృష్ట్యా స్వయం ఉపాధి, అనుబంధ ఉపాధి మరియు యితర పథకాలును ఈ ప్రణాళికలో కొనసాగింపు జరిగినది.

కొన్ని పేదరిక నిర్మూలనా పథకాలు 1999 వరకు కొనసాగినవి. కొన్ని కారణాలు వలన ఈపథకాలు 1999 తరువాత భారత ప్రభుత్వంచేత ఒక పథకంగా ఏర్పాటు చేయబడెను. దీనినే స్వర్ణ జయంతి గ్రామస్వరాజ్ యోజన పథకంగా నామకరణ జరిగినది. పై పథకాలన్ని కొన్ని తీర్లు మరియు వ్యూహాలు మీద ఆధారపడినవి.

## 13.7 గ్రామీణాభివృద్ధి పథకాలు - అమలు తీరు :

### 1. సమాజాభివృద్ధి పథకము:

వివిధ పంచవర్ష ప్రణాళికల ముఖ్య అవసరాలు - గ్రామీణ ప్రాంతాలభివృద్ధి. 1952లో సామాజిక అభివృద్ధి పథకముతో ప్రారంభించబడెను. ప్రాథమిక అవసరాలు మరియు గ్రామాలలో వృద్ధి సేవలు స్థాపించబడినవి. గ్రామీణ సమాజాల యొక్క పటిష్ఠత మరియు అభివృద్ధి విషయములో అవగాహన కల్పించడం. భూవసరులు వున్నావారు పథకాల యొక్క ప్రయోజనాలు కైవసం చేసుకొనుట, చిన్న సన్నకారు రైతుల ప్రయోజనాలకై డెబ్బైవ దశాబ్ది మొదటదశలో పథకాలను ఏర్పాటుచేయుట.

### 2. చిన్నరైతులు అభివృద్ధి సంస్థలు :

చిన్న సన్నకారు రైతుల అభివృద్ధి పథకము ఆ రైతులు, మరియు వ్యవసాయ కార్మిక వర్గాల దృష్ట్యా 1971 సం॥నుండి ప్రారంభించబడినది. దేశములో 1818 సమితులను కలుపుకోబడెను. నిర్ణయింపబడిన వర్గాల యొక్క ఆధాయల స్థాయిను పెంపొందించుట ఈ పథకము యొక్క ముఖ్యఉద్దేశ్యము. ప్రత్యేకంగా గుర్తించిన వారికి సహాయం చేయడం, మరియు వ్యవసాయరంగములో ఉత్పత్తి పెంచుటకు గాను తగ్గిన వ్యవసాయ సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుట. పశుసంపద, పాలోత్పత్తి, హార్టీకల్చర్ వంటి వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను పాటించి వ్యవసాయ వ్యవస్థను పెక్కు విధాలుగా పెంపొందించుట ఈ పథకము యొక్క ఉద్దేశ్యము.

చిన్న కారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ప్రారంభించిన దగ్గరనుండి 1980 వరకు 168 కార్యక్రమాలు, 1818 సమితితో పూర్తి చేయబడినవి. 1980 ఆగష్టులో 98,000 మంది భాగస్వామ్యాలను గుర్తించినది. వారిలో 47,000 మందిని పరిగణలోకి తీసికోబడినారు. వీరు సహకార సంస్థలలో సభ్యులైనారు. ఈ పథకము నుండి వారు లాభము పొందినారు. చిన్న సాగునీటి పథకము, పాలిచ్చే అవుల పథకం, కోళ్ళ పెంపకం, పశుసంపద పథకం, గ్రామీణ చేతివృత్తుల పథకం, గ్రామీణ పనుల పథకం మరియు వ్యవసాయ పెంపుదల పథకములోని 1,49,000 మంది భాగాస్వాములుగా గుర్తింపుబడినారు. చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థల పథకం ప్రారంభించిన దగ్గర నుండి 168.78 లక్షల మంది గుర్తింపబడ్డారు. అందులో 72.95 లక్షల మంది సహకార సంస్థలలో సభ్యులుగా నమోదు చేయబడ్డారు. వివిధ పథకాల నుండి ప్రయోజనం పొందినవారు 83.83 లక్షలు. ఈ పథకాలను అయిన మొత్తం ఖర్చు రూ.222.04 కోట్లు. కానీ ఉపయోగించవలసిన మొత్తం ధనము రూ.239.63 కోట్లు. ఈ పథకం సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంతో మిలితమైనది అక్టోబర్ 2,1980.

## 3. అధిక దిగుబడి వంగడాల పథకం :

1965 సం॥లో ఒక గొప్ప వ్యూహం వ్యవసాయ ఉత్పత్తి చేసేదిగా అమలు చేయబడినది. దీనితో ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు, నీరు, వ్యవసాయ యంత్రాలు మరియు యితర పనిముట్లు సహాయాలతో ఉత్పత్తి పెంపుదల చేయుట. ఆహార ధాన్యాల కనీసధర అన్నది ఈ పథకమునకు అమోదించబడినదిగా ప్రభుత్వ విధానం ప్రకటించింది.

భారత ఆహార సంస్థ వంటి జాతీయ వ్యవస్థ, రైతుల యొక్క ఆహార ధాన్యాలను మద్దత్తు ధరకు తీసుకొనుటకు హామీ యిచ్చినది. మూకుమ్మడి ఉత్పత్తి కారకాలు సహజంగా మూలధన ఉపయోగాన్ని ఎక్కువ సాంద్రతలో ఉపయోగించాలని డిమాండు చేసినవి. అందుకు గాను సహకార సంస్థలు, ముఖ్యంగా భూ అభివృద్ధి బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, అవసరమైన ధనాన్ని అందించుటకు ముందుకు వచ్చాయి. ఈ పథకం క్రింద 45.3 మిలియన్ల్ హెక్టార్స్ భూమి 1980-81 లో సాగునుండి 46.7 మి॥ హెక్టార్స్ భూమి సాగులోకి 1981-82 సం॥లో వచ్చింది. అయినప్పటికి ఈ పథకం కొన్ని యిబ్బందులకు గురియైనది కారణం దేశములో ఎక్కువ భాగాలు కరువు పరిస్థితులు నెలకొల్పబడినవి. యదాస్థితి తీసికొనురావటానికి, కొన్ని ప్రమాణకములు 1982-83 సం॥లో అధికం చేయబడినవి. దాని ఫలితంగా సాగు ప్రాంతం 51 మి॥ హెక్టార్స్‌కు పెరిగినది.

ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో పెద్ద మోతాదులో రైతులుకు సామాజిక నర్సరీలు పథకం అమలుచేసారు. ఈ పథకం చిన్న సన్నకారు రైతులకు సహాయం చేయడమే కాకుండా, అధిక దిగుబడినిచ్చు వరి సాగుకు తగిన అధికదిగుబడు వంగడాల సాంకేతిక జ్ఞానాన్ని వ్యాపింపు చేస్తుంది. క్రమేణా ఈ పథకము ఉత్తర మరియు దక్షిణ కొండ ప్రాంతాలలో గోధుమలను ఉత్పత్తి చేసే స్థానిక వంగడాలకు నిలయంగా మారినది. ఆ కాలములో ఈ కార్యక్రమము క్రింది 150 క్వింటాల విత్తనాలు, తృప్పును నివారించే గోధుమ వంగడాలు ఆ సంవత్సరకాలంలో పంపిణీ చేయబడినవి. బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ కొండ ప్రాంతాలలో 1982-83 సం॥లో ఎన్నిక చేయబడిన జిల్లాలలో జొన్నలు పథకం ఒకటి ప్రదర్శింపబడినది. ఈ కాలములోనే ఈ పథకం, ఎన్నికచేయబడిన జిల్లాలలో 1,020 ప్రదర్శనలు చేయబడినవి.

## 4. కమాండ్ ప్రాంతీయాభివృద్ధి పథకం :

ఐదవ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించబడిన ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఎక్కువ సాగుభూమి సాగులో తీసుకొనువచ్చు ప్రాజెక్ట్ ఏర్పాటుకు తోడ్పడినది. ఈ పథకం క్రింద 45 కమాండ్ ప్రాంతాలభివృద్ధి అధిక కోరతలను ప్రారంభించబడినవి ఇవి 76 ఎన్నుకోబడిన సాగు ప్రాజెక్టలో 71 ప్రాజెక్టలు 13 రాష్ట్రాలలో మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేయబడినవి. ఈ క్రింది పనులు ఈ పథకంలో చేపట్టబడినవి.

(1) వ్యవసాయ పనులు-తద్వారా సాగునీరు తీసుకొనుటకు అనుకూలంగా భూమి తయారు చేయడం.

(2) క్రమబద్ధంగా నీటిని రైతులందరికి తగిన కాలములో పంపిణీ చేసే విధానాన్ని ప్రవేశపెట్టడం.

(3) తగిన ఉత్పత్తికారకాలను అందించడం.

(4) నీరు లభ్యతన బట్టి పంటల పద్ధతులను బలోపేతం చేయటం.

(5) వ్యవసాయ కాలువులను సాగునీటి నుండి నిర్మించడం.

## 5. సాంద్రత వ్యవసాయ జిల్లా పథకం :

1960 సం||లో దేశములో 15 ఎన్నుకోబడిన జిల్లాలలో ఒక క్రొత్త పథకము ప్రారంభించబడినది. ఆ పథకము సాంద్రత వ్యవసాయాభివృద్ధి పిలువబడెను. కొంత కాలము తరువాత ఈ పథకాన్ని మార్పులు చేర్పులు చేసి సాంద్ర వ్యవసాయ జిల్లా పథకంగా నామకరణ చేయబడినది. ఈ రెండు పథకాలు సాంద్రవ్యయాన్ని పెంపొందించడమే ధ్యేయంగా పెట్టుకొన్నవి. జిల్లా స్థాయిలో ఈ విషయములో అనుభవజ్ఞులైన ఒక టీమ్ ద్వారా వ్యవసాయ సాంకేతిక విషయాలు కొరకు సలహాలను యివ్వబడెను. మొదటిసారిగా వ్యవసాయ సమాచారం క్రేంద్రమొక్కటి ప్రారంభించబడినది. దీని ముఖ్య పని జిల్లాలలో వ్యవసాయానికి సంబందించిన అవసరాలను తీర్చడం.

## 6. సంపూర్ణ గ్రామాభివృద్ధి పథకం :

ఈ పథకం అమలు గ్రామముయొక్క వృద్ధి పటుత్వాన్ని పెంపొందించుటకుగాను, జాతీయ వ్యవసాయ కమీషన్ ఈ పథకాన్ని అమలు చేయమని సలహా యిచ్చినది. గ్రామం యొక్క సమస్యలను తీర్చుట అని దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

(1) కమతాలన్నింటిని సమీకరించడం.

(2) మొత్తం సాగు భూమిని అభివృద్ధి చేయు ప్రణాళికను ఏర్పాటు చేసి సంపూర్తిగా నీటిని అధీనంలో వుంచి, తేమను, ఎడారు మరియు మెట్ట ప్రాంతాలలో వుండేటట్టు చేయడం.

(3) సాగు నీటిని అధికం చేయడం.

(4) పంట పథకం ఒక గ్రామమునకు సాగుసదుపాయాలను ఉపయోగించే విధంగా చేయడం అనునది ఈ పథకంలో అంశాలు.

## 7. గ్రామీణ ఉపాధి క్రాష్ పథకం :

ఈ పథకం 1971 మరియు 1974 లో ప్రారంభించబడినది. దీని ముఖ్య ఉద్దేశ్యాలు.

(1) ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను అన్ని జిల్లాలలో సృష్టించడం, 2.5 లక్షలు పనిదినముల సంవత్సరానికి జిల్లాలలో చూపించడం.

(2) దీర్ఘకాలిక సంపదలనకై స్థానిక అభివృద్ధి ప్రణాళికలు ఏర్పాటు చేయడం. ఈ పథకం గ్రామీణాభివృద్ధి విభాగముతో కేంద్ర రాష్ట్ర స్థాయిలలో నడపబడేది. కేంద్రం రూ.122.60 కోట్లు ఈ పథకంకై 3 సం||లలో విడుదల చేసినది. ఈ పథకం 3,160 లక్షల ఉపాధి పనిదినాలను సృష్టించినది. రోడ్ల పున్నర్నిర్మాణం, భూమి అభివృద్ధి మరియు చిన్న సాగునీటి అంశాలు సమితి అభివృద్ధిలు మరియు పంచాయితీరాజ్ సంస్థలు వీటిని చేసేవి.

## 8. ఉపాధి హామీ పథకం :

ఈ పథకం 1972-73 కాలములో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినది. ఖచ్చితమైన, లాభదాయకమైన ఉపాధి అవకాశాలను నైపుణ్యతలేని, వ్యక్తులకు రాష్ట్రంలో ఎవరికి పనికావాలో వారికి ఈ పథకం కల్పించినది.

(1) వ్యక్తుల లాభం, ఆర్థిక వ్యవస్థకు ఉత్పాధికత పొందేటట్లు ఈ పథకం గ్రామీణ ప్రాంత నైపుణ్యత లేని శ్రామికులకు ఉపాధి కల్పించడం.

(2) ఈ పథకం ఉపాధిని కేవలం నైపుణ్యతలేని పనివారికి మాత్రమే ఉపాధి పరిమితం చేయుట.

(3) ఈ పనిలో పాలుపంచుకున్న పనివారు పనినిగాని, స్థలాన్ని గాను ఎంపిక చేసే హక్కులేదు. జిల్లాస్థాయిలో గేమీ యివ్వబడదు కాని పని మాత్రం పంచాయితీ సమితి స్థాయిలో యివ్వబడెను. నోటీస్ వచ్చిన 15 రోజులలో పనిని ఈ పథకం యిస్తుంది. ఉత్పత్తికరమైన పనులు మాత్రమే యివ్వబడును. అన్ని పనులు శ్రామికులకు సంబంధించనవే. పని ఉత్పత్తిని బట్టే వేతనాలు యివ్వబడును. మధ్యవర్తులు ఎవ్వరు ఉండరు.

ఈ పథకం మొత్తం 12 సంుులలో 901.08 కోట్లు ఖర్చు చేసినది. కాని బడ్జెట్‌లో కేటాయింపు మాత్రం 836.21 కోట్లు మాత్రమే. 1983.84సంుులో 184.68 కోట్లు రూపాయిలు ఖర్చుచేసి 139.01 కోట్ల పనిదినాలు ఉపాధిగా సృష్టించినది.

## 9. పనికి ఆహార పథకం :

ఈ పథకం 1977 సంుులో ప్రారంభించబడి, గ్రామీణ ప్రాంత పేదవారికి గడ్డు ఉపాధి కాలములో ఉపాధి కల్పించెడిది. దీని ముఖ్య ఉద్దేశ్యములు - అధీనపు ఉపాధి గ్రామీణ ప్రాంతాలకు కల్పించి, మన్నికగల సంపదను సమాజానికి సమకూర్చడం. యిది గ్రామీణ వ్యవస్థాపనను బలోపేతం చేయుట వారు చేయు పనికి ఆహారధాన్యాలు మాత్రమే యివ్వబడుట - ఈ పథకం ప్రారంభములో 15 మెు టన్నుల ఆహార ధాన్యాలు నిలువ వుండేవి. యీ పథకం మూడు సంుుల పాటు విజయవంతంగా సాగినది. ఈ పథకం భారతదేశములోనే కాక ఈజిప్ట్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పేరూ, ఇండోనేసియా, కెన్యా సెనిగల్ లాంటి దేశాలలో కూడా అమలు చేయబడెను. శ్రీలంక మరియు ఫిలిప్స్ లాంటి దేశాలలో కూడా ఈ పథకం ప్రారంభించబడెను. కాని భారత దేశములో మాత్రమే పరిగణంచబడిన, మొదట సంుులో 1977-78లో 1.27 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను వేతన రూపములో శ్రామికులకు ఈ పథకంలో అందజేయబడెను. ఈ సంు కాలములో 44.43 మిు పనిదినాలు సృష్టింపబడెను. రెండవ సంుులో (1978-79) 12.47 లక్షల మిు టన్నుల ఆహారధాన్యాలను పంపిణీ చేయగా 356 మిు పనిదినాలు సృష్టింపబడినవి. 1979-80 సంుులో 23.70 టన్నుల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పంపిణీ చేయగా 650 మిు పనిదినాలు ఉపాధిగా సృష్టించబడెను. కాని 1980-81 తరువాత ఆహారధాన్యాలు తగ్గింపు మరియు పనిదినాలు కూడా తగ్గిపోయినవి. మరల 1981-82 సంుులో180 కోట్లు కేంద్రప్రభుత్వ మంజూరు చేయగా రూ.180 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చినవి. తరువాత అభివృద్ధి సంస్థలు, సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము, కరువు, కాటక ప్రాంతీయ పథకం. ఎడారి అభివృద్ధి పథకం, కమాండ్ ప్రాంతీయ అభివృద్ధి పథకం, ట్రైజమ వంటి పథకాలు అమలు చేయబడినవి. ఈ పథకాలన్నీ పనికి ఆహారం పథకములో పంథాలో పనిచేసినవి.

## 10. కరువు కాటక ప్రాంతీయ పథకము :

ఋతుపవనాలు తగురీతులో లేకపోవుటవలన, దేశములో అనేక ప్రాంతాలలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడినది. దీనివలన వ్యవసాయదారుల సమాజం మొత్తం అతలాకుతలమైనది. వారి యొక్క జీవన పరిస్థితి ఆ వ్యవసాయ రంగంపైన ఆధారపడివున్నది. చిన్న సన్న కారు రైతులును, ఎవరికైతే 5 ఏకరాల భూమి కలిగివున్నారో, వీరు యించుమించు 4 మిలియన్లు, సాగుభూమి 40 శాతం వరకు పరిగణలోకి తీసికొని, ఈ పథకములో తీసికొబడినారు. సమానత్వం, వృద్ధి, ప్రాంతీయ సమానత్వంలో అభివృద్ధి, కరువు ప్రాంతాలు భాగుకై తగిన వ్యయం హెచ్చించిన కొలమానములు. ఈ పథకము 1983-84లో 511 సమితులను, 70 జిల్లాలో, 13 రాష్ట్రములో అమలలోకి వచ్చినది.

దీని పథకములో ఒక ప్రత్యేక ప్యాకేజి వ్యూహాని వ్యవసాయభివృద్ధి వర్షాధార ప్రాంతాలలో ఏర్పాటు చేయబడినది. యిందు అంశాలు

(1) అభివృద్ధి, యాజమాన్యం నీటి వనరుల విషయంలో ముఖ్యం.

(2) భూసారం, తేమ నిలువ కొలమానములు.

(3) సామాజిక, వ్యవసాయ అడవుల పెంపకం.

(4) పచ్చిక మైదానాలు, గొఱ్ఱెల పెంపకము అభివృద్ధి.

(5) పశుసంపద మరియు పాలోత్పత్తి అభివృద్ధి.

(6) వ్యవసాయ విధానం మార్పు, పంటలలో మార్పు.

(7) అనుబంధ వృత్తుల అభివృద్ధి.

ఈ పథకం అనంతపురం- ఆంధ్రప్రదేశ్‌లో, కర్నాటక, మహారాష్ట్రాలలో ఈ పథకము అమలు చేయబడి లక్ష 35 మిలియన్లు ప్రపంచబ్యాంక్ ఖర్చు చేసినది. పశ్చిమ జర్మనీ రూ॥ 1950 మిలియన్లు వెస్టబెంగాల్ లో ఈ పథకం క్రింద ఖర్చుచేసింది.

## 11. ఎడారి అభివృద్ధి పథకము :

ఈ పథకం 1977-78లో ప్రారంభించబడినది. ఎడారులను సాగులోకి తీసికొనువచ్చుట, స్థానిక వనరుల యొక్క ఉత్పాధికత పెంచుట తద్వారా ఉపాధి మరియు ఆదాయం సంభవించుట, స్థానికవాసులకు ఈ అవకాశాల కల్పించుట, లక్షద్వీపం, జమ్ముకాశ్మీర్ మరియు హిమచల్ ప్రాంతా ఎడారులును పరిగణలోకి తీసికొనబడినవి. దేశం మొత్తం మీద 126 సమితులు తీసికోబడెను. 17 వేడి జిలాల్లలో ఎడారులు, 4 చల్లని ప్రాంత జిలాల్లలో ఎడారులు పరిగణలోకి తీసికోబడెను. ఈ పథకం క్రింద సం॥నకు 10 లక్షల 1000 చ॥కి॥ వేడి ప్రాంత ఎడారికి 21 కోట్లు మించకుండా ఒక జిల్లాలో ఖర్చు చేయబడెను. చల్లని ప్రాంత ఎడారిలో సం॥నకు 60 లక్షలు ఒక్కొక్క జిల్లాకి ఖర్చు చేయబడెను.

## 12. కనీస అవసరాల పథకము :

తలసరి వినియోగం, కనీసం 30 శాతం గ్రామీణ ప్రజలకు అందించడం ఈ పథకం ముఖ్యవుద్దేశ్యం. దీని అంశాలు

(1) ప్రాథమిక విధ్యలో 14 సం॥లోపు పిల్లలకు అవకాశం కల్పించుట.

(2) ఏవీ గ్రామాలు నిరంతరం త్రాగునీరు కొరతతో భాదపడుచున్నామో ఆ గ్రామాలకు నీరు పంపిణి చేయడం.

(3) 1500 మంది ప్రజలున్న గ్రామాలకు రోడ్లు సదుపాయాలు కల్పించడం.

(4) భూమిలేని శ్రామికులకు నివాస స్థలం కేటాయించుట.

(5) 30 శాతం నుండి 40 శాతం గ్రామిణ ప్రజలకు విధ్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించుట.

ఆరవ పంచవర్ష ప్రణాళికలో 5,807 కోట్ల రూపాయలు ఈ పథకం క్రింద ఖర్చు చేయబడెను.

## 13. స్త్రీ, శిశు సంక్షేమ ప్రత్యేక పథకము :

మహిళా మండల్ మరియు కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డ్‌తో ఈ పథకము అమలు చేయబడెను. గ్రామాలలో వున్న ముఖ్యంగా బడికి వెళ్ళబోయే పిల్లలకు, గ్రామీణ స్త్రీలకు తగిన సమగ్ర సేవాలు అందించుట ఈ పథక ముఖ్య ఉద్దేశ్యము. వారికి విధ్య, వైద్య, స్త్రీలకు శిక్షణ, వాళ్ళ క్షేమము ఈ పథకము అందించెను.

## 14. గ్రామీణ యువత శిక్షణ - స్వయం ఉపాధి పథకం :

ఈ పథకం ఆగష్టు 15, 1979 లో ప్రారంభించబడినది. గ్రామీణ యువత నిరుద్యోగిత నిర్మూలించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకం 5000 సమితులలో, ప్రతి సంవత్సరం 2 లక్షల మంది యువతకు శిక్షణయిచ్చుటకు నిర్ణయించడమైనది. ఈ

పథకం క్రింద 125 నుండి 200 కోట్లు శిక్షణకై ఖర్చు చేయబడెను. మొత్తంగా 1164.90 కోట్ల రూ॥లు ఖర్చు చేయబడెను. ఈ ప్రణాళిక కమీషన్ నివేధిక ప్రకారం 64.9 శాతం ప్రజలు 1500 మంది పైబడి వున్న 69,391 గ్రామాలలోని 45001 గ్రామాలకు, 1500 మంది 46.1 శాతం గ్రామాలలో 56,636 గ్రామాలలో 26,090 గ్రామాలకు 1000 లోపున్న మంది 21.7% గ్రామాలలో 4,66,087 గ్రామాలలో 1,00,981 గ్రామాలకు రోడ్లు సదుపాయం కల్పించబడినది.

## 13.8 సారాంశము :

దేశము ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు గ్రామీణాభివృద్ధి ఎంతగానో ఉపకరిస్తుంది. అందుచేత గ్రామీణాభివృద్ధిని సాధించడానికి వివిధ వ్యూహాలు, వివిధ పథకాలు మన పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో వున్న చిన్న సన్నకారు రైతు, వెనుక బడిన పేదవర్గం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలు మరియు స్త్రీలు ఎంతగానో ఈ పథకాలు వలన ఫలితాలను పొందియున్నారు. ప్రభుత్వ పరివేక్షణ యిప్పటికి ఈ పథకాల అమలు దృష్టి అవసరమైయున్నది. పథకాలలో ఎంపిక చేయబడినవారికి తగిన శిక్షణ యివ్వవలసి యున్నది. మధ్య వ్యక్తి, దళారులు వంటివారిని తరిమి వేయవలసివున్నది. అవినీతి పాల్పడే అధికారులను శిక్షంచవలసియున్నది. అప్పుడు మాత్రమే యీ పథకాలు అశించినరీతిలో ఫలాలును నిర్ధేశింపబడిన వర్గాలకు అందును.

## 13.9 ముఖ్య పదాలు :

1. చిన్నకారు రైతు = 2.50 ఎకరాల లోపు మాగాణి, 5.00 ఎకరాలలోపు మెట్ట భూమిని కలిగిన రైతు.
2. సన్నకారు రైతు = 5.00 ఎకరాల లోపు మాగాణి, 7.50 ఎకరాలలోపు మెట్ట భూమిని కలిగిన రైతు.
3. వంగడాలు = పంటలు.
4. లబ్ధిదారులు = లాభాన్ని పొందేవారు లేదా ప్రతిఫలాన్ని పొందేవారు.
5. వాజ్‌దూర్ =
6. మంజిల్ =

## 13.10 స్వయం సమీక్ష ప్రశ్నలు :

1. గ్రామీణాభివృద్ధి అవశ్యకతను వివరింపుము.
2. వ్యూహం అనగా నేమి? గ్రామీణాభివృద్ధి వ్యూహాలను గూర్చి వ్రాయుము.
3. గ్రామీణాభివృద్ధి పథకాలు - పంచవర్ష ప్రణాళికలు గూర్చి వివరింపుము.
4. గ్రామీణాభివృద్ధి పథకాల అమలు తీరు వ్రాయుము.

## 13.11 చదువవలసిన గ్రంథాలు :


1. B.K.Shahe : Rural Development in India.
2. Vasantha Desai : Rural Development Vol-II.
3. B.K.Prasad : Rural Development Concept Approach and Strategy
4. Surat Singh : Stretagies for Sustianable Rural Development


**Dr. CHANDRAIAH**

పాఠం - 14

# గ్రామీణాభివృద్ధి పథకాలు - ప్రాంతీయాభివృద్ధి పథకాలు

## 14.0 లక్ష్యం :-

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- గ్రామీణాభివృద్ధి అనగానేమి తెలుసుకోగలరు.
- గ్రామీణాభివృద్ధి పథకాలేవో తెలుసుకోగలరు.
- ప్రాంతీయాభివృద్ధి పథకాలను వివరింపగలగాలి.
- టార్గెటెడ్ గ్రూపుల అభివృద్ధి పథకాలను గూర్చి విశదీకరింపగలగాలి.

## విషయసూచిక :-


**14.1 ఉపోద్ఘాతము**

**14.2 గ్రామీణాభివృద్ధి అనగానేమి?**

**14.3 గ్రామీణాభివృద్ధి పథకాలు**

**14.3.1 ప్రాంతీయాభివృద్ధి పథకాలు**

**14.3.1.1 వెనుకబడిన ప్రాంతాభివృద్ధి పథకము**

**14.3.1.2 కమాండ్ ప్రాంతాభివృద్ధి పథకము**

**14.3.1.3 కరువు కాటక నిర్మూలన పథకము**

**14.3.1.4 మెట్ట వ్యవసాయ సమగ్రాభివృద్ధి ప్రాజెక్టులు**

**14.3.1.5 ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకం**

**14.3.1.6 సంపూర్ణ గ్రామాభివృద్ధి పథకము**

**14.3.1.7 గిరిజనాభివృద్ధి పథకము**

**14.3.1.8 కొండ ప్రాంత అభివృద్ధ సంస్థ**

**14.3.2 టార్గెటెడ్ గ్రూపుల అభివృద్ధి పథకాలు**

**14.3.2.1 చిన్నకారు రైతుల అభివృద్ధి పథకం**

**14.3.2.2 సన్నకారు రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ**

**14.3.2.3 కనీస అవసరాల పథకము**

**14.3.2.4 గ్రామీణ పేదల ఆర్థిక పునర్నివాస పథకం**

14.4 సారాంశము

14.5 ముఖ్య పదాలు

14.6 నమూనా ప్రశ్నలు

14.7 చదువదగిన గ్రంథాలు

## 14.1 ఉపోద్ఘాతము :-

భారతదేశము యొక్క అభివృద్ధి వ్యూహములో గ్రామీణాభివృద్ధి ప్రధాన అంశంగా ప్రణాళికా కాల ప్రారంభము నుండి వుంటూనే వుంటుంది. నేటికి కూడా ప్రధానమైన అంశం - శాశ్వతంగా దీర్ఘకాలంగా వుంటున్న పేదరికాన్ని తగ్గించుట, విస్తృతంగా వున్న నిరక్షరాస్యతను తగ్గించుట, నిర్దిష్టంగా వుంటున్న నిరుద్యోగితని తగ్గించుట, గ్రామీణ ప్రజల యొక్క కొనుగోలు శక్తిని కనీస వస్తువుల పట్ల పెంపొందించుట మరియు గ్రామీణ ప్రజల యొక్క జీవన ప్రమాణాలను పెంపొందించుట విస్తృతమైన ఉద్దేశ్యంగా చూడాలంటే గ్రామీణ ప్రజల యొక్క గుణాత్మకమైన జీవనాన్ని మెరుగుపరుచట. ప్రధానాంశంగా ప్రభుత్వాలకి కనిపిస్తూ వుంది. గ్రామీణాభివృద్ధిలో యిది ప్రధాన అంశంగా మారినది. అదే విధంగా గ్రామీణాభివృద్ధి ఫలాలు నిరుపేదలకు అందింపజేయుట గ్రామీణాభివృద్ధి వ్యూహం యొక్క ప్రథమ ఉద్దేశ్యము. ఈ అంశాలన్ని సాధించుటకు తగిన పథకాలు అవసరము. అందుకు గాను గ్రామిణాభివృద్ధి పథకాలను ప్రభుత్వాలు రెండు విధాలుగా అమలు చేసినవి. అవి ఏవనగా ప్రాంతాల అభివృద్ధి పథకాలు మరియు లక్ష్యసాధన అభివృద్ధి పథకాలు.

## 14.2 గ్రామీణాభివృద్ధి అనగానేమి? :-

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు సంస్కృతి స్థితులలో వచ్చు మార్పును వివరించే ఒక వ్యూహాన్నే గ్రామీణాభివృద్ధి అని అంటారు. అనగా గ్రామీణ జీవన యొక్క అన్ని రంగాల ఎదుగుదల అని అర్థం, లేదా గ్రామ జీవితం అనేక అంశాల అభివృద్ధిని గ్రామీణాభివృద్ధి అని అందురు.

## 14.3 గ్రామీణాభివృద్ధి పథకాలు :-

భారతదేశములో 'గ్రామీణాభివృద్ధి' కొరకై ప్రభుత్వముచే అనేక అభివృద్ధి పథకాలు 1951వ సంవత్సరము నుండి అమలు చేయబడుతూ వున్నాయి. ఈ పథకాలన్నీ గడచిన 9 పంచవర్ష ప్రణాళికలలోనూ అమలు చేయబడెను. మొత్తము పథకాలు ఈ క్రింది విధంగా తెలియజేయబడినవి.

1. సమాజాభివృద్ధి పథకం (Community Development Programme)
2. సాంద్ర వ్యవసాయక జిల్లా పథకం (Intensive Agricultural District Programme)
3. సాంద్ర వ్యవసాయక ప్రాంత పథకం (Intensive Agricultural Area Programme)
4. అధిక దిగుబడి రకాల పథకం (High Yielding Varieties Programme)
5. చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (Small Farmers Development Agency)
6. సన్నకారు రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ (Marginal Farmers and Agricultural Labourers Development Agency)

7. కరువు కాటక ప్రాంత పథకము (Drought Approne Area Programme)
8. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలు (Integrated Tribal Development Agencies)
9. ఆధునీకరణ ప్రాంతాభివృద్ధి తీరు (Modified Area Development Approach)
10. కమాండ్ ప్రాంతాభివృద్ధి పథకము (Command Area Development Programme)
11. 20 సూత్రాల పథకము (20 Point Programme)
12. కనీస అవసరాల పథకం (Minimum Needs Programme)
13. పనికి ఆహార పథకం (Food for Work Programme)
14. జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకం (National Rural Employment Programme)
15. గ్రామీణ భూమి లేని ఉద్యోగ హామీ పథకం (Rural Landless Employment Guarantee Programme)
16. జవహర్ రోజ్‌గార్ యోజన (Jawahar Rozgar Yojana)
17. గ్రామీణ యువత స్వయం ఉపాధి శిక్షణ (Training Rural Youth for Self Employment)
18. విద్యా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి (Self Employment for Educated Unemployed Youth)
19. గ్రామీణ ప్రాంతాల స్త్రీ మరియు శిశు అభివృద్ధి (Development of Women and Children Rural Areas)
20. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము (Integrated Rural Development Programme)
21. గ్రామీణ పేదల ఆర్థిక పునర్వాసీకరణ (Economic Rehabilitation of Rural Poor (or) Antyodaya Programme)
22. ఇందిరా అవాజ్ యోజనా (Indira Awaz Yojana)
23. ఉపాధి / ఉద్యోగ హామీ పథకం (Employment Assurance Scheme)
24. సమగ్ర గ్రామీణ శక్తి ప్రణాళికాబద్ధ పథకం (Integrated Rural Energy Planning Programme)
25. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (Swarna Jayanthi Swarozgar Yojana)

పైన పేర్కొనబడిన పథకములను క్లుప్తంగా నాలుగు వర్గాలుగా విభజించవచ్చును. అవి

(ఎ) ప్రాంతీయాభివృద్ధి పథకములు, (బి) టార్గెటెడ్ వర్గాల అభివృద్ధి పథకములు,

(సి) రంగపరమైన పథకాలు మరియు (డి) ఉపాధి పథకములు.

### 14.3.1 ప్రాంతీయ అభివృద్ధి పథకములు :-

1. వెనుకబడిన ప్రాంతాభివృద్ధి పథకము (BADP)
2. కమాండ్ ప్రాంతాభివృద్ధి పథకము (CADP)
3. కరువు కాటక నిర్మూలన పథకము (DPAP)
4. మెట్ట వ్యవసాయ సమగ్రాభివృద్ధి ప్రాజెక్టులు (PPIDDA)

5. ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకము (DADP)

6. సంపూర్ణ గ్రామాభివృద్ధి పథకము (WVDP)

7. గిరిజనాభివృద్ధి పథకము (TADP)

8. కొండ ప్రాంతాభివృద్ధి పథకము (HADP)

**14.3.2 టార్గెటెడ్ గ్రూప్ అభివృద్ధి పథకములు :-**

1. చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (SFDA)

2. సన్నకారు రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ (MFALDP)

3. కనీస అవసరాల పథకము (MNP)

4. గ్రామీణ పేదల ఆర్థిక పునర్ నివాస పథకము (ERRDP)

**14.3.1.1 వెనుకబడిన ప్రాంతాభివృద్ధి పథకము :-** ఈ పథకం గ్రామీణాభివృద్ధి పథకములో ఒక భాగం. వెనుకబడిన ప్రాంతం, కాలాన్ని బట్టి అనేక మార్గాలలో గుర్తింపబడెను. ఈ వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించుటకు గాను 1960 సం॥లో చిన్నతరహా పరిశ్రమల బోర్డు అను ఒక కమిటీని నియమించబడెను.

1. తలసరి ఆదాయం మరియు తలసరి వినియోగం ఆధారంగా పేదరికం.
2. ఉత్పాదిక వనరులను బట్టి చూస్తే జన సాంద్రత అధికంగా వుండాలి.
3. తక్కువ స్థాయి కమ్యూనికేషన్ సదుపాయాలు.
4. తక్కువ స్థాయి విద్యుత్ వినియోగం.

పై అంశాల ఆధారంగా దేశంలో 2/3వ వంతు జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలుగా పరిగణింపబడినవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాలకు అనేక రాయితీలు/ప్రోత్సాహకాలు ప్రకటించినవి. పరివేక్షణ మరియు సహకారం ప్రధానమైన నిబంధనలతో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపరచడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సంస్థ అధికారత్వం నాయక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ఈ దిగువ లక్ష్యాలు కలిగి ఉన్నది.

1. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి త్వరితగతం
2. స్థానిక వనరుల ఆధారంగా మెరుగుదలైన పరిశ్రమల ప్రాజెక్టుల వేదికలు
3. వెనుకబడిన ప్రాంతాలకు తగిన సాంకేతిక సహాయాన్ని ఏర్పాటు చేయడం
4. వెనుకబడిన పరిశ్రమల అభివృద్ధికై తగిన పథకాలను అమలు చేయడం
5. వెనుకబడిన ప్రాంతాల పరిశ్రమల అభివృద్ధికి అదనపు వనరుల మార్కెట్‌ను ఏర్పాటు చేయడం

ఏది ఏమైనా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి స్థానిక వనరుల పైన మరియు ముడిసరుకులు, మానవ వనరులు రెండింటి పైన ఆధారపడి వున్నది.

**14.3.1.2 కమాండ్ ప్రాంతాభివృద్ధి పథకం :-** ఈ పథకం దేశములో 1974 - 75 సం॥లో ప్రారంభించబడినది. వ్యవసాయ వనరులను అభిలషణీయంగా ఉపయోగించుట ఈ పథక ముఖ్య ఉద్దేశ్యము. అదే విధంగా సాగునీటిని సంపూర్ణంగా

వుపయోగించి వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించుట, బహుళ పంటలను పండించుట కూడా దీని ప్రధాన అంశాలు. ఈ పథకం క్రింద ప్రత్యేక ఋణం వ్యవసాయ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఇవ్వబడెను. ఈ ఋణం 50% కేంద్ర ప్రభుత్వం మరియు 25% రాష్ట్ర ప్రభుత్వం భరించెను.

1. వ్యవసాయ కాలువలను, మురికి కాలువలను నిర్మించుట
2. వాతావరణపరమైన సర్వే చేయించుట
3. భూసారాన్ని నిలువ చేయుట మరియు దాని సర్వే చేయుట
4. లబ్ధిదారులైన రైతులకు రొటేషన్ పద్ధతిలో సాగునీటిని అందించుట మరియు
5. బహుళ పంటలకు సంబంధించి రైతులకు తగిన శిక్షణ ఇచ్చుట మొ॥వి ఈ పథకములో ప్రాథమిక అంశాలు. ప్రత్యేక నీటిశాల నిర్మాణాల పథకము కూడా ఈ పథకంతో పాటు దేశంలో ప్రారంభించబడెను.

**14.3.1.3 కరువు కాటక నిర్మూలన పథకము :-** ఈ పథకము 1970-71వ సం॥ కాలములో ప్రారంభించబడెను. కరువు ప్రాంతాలలో అనగా జిల్లాలలో అభివృద్ధి పెట్టుబడులను కేటాయించుట ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. శ్రమదాయకమైన పనులను ఏర్పాటు చేయుట ఈ పథక ముఖ్య పరిశీలన. మధ్య మరియు చిన్న నీటిపారుదల, రోడ్ల నిర్మాణం, అడవులను పెంపొందించుట, భూసారాన్ని నిలువ చేయుట మరియు మంచి నీటి / త్రాగునీటి సదుపాయం కల్పించుట వంటివి ఈ పథకములో ముఖ్య పనులు.

**14.3.1.4 మెట్ట వ్యవసాయ సమగ్రాభివృద్ధి ప్రాజెక్టులు :-** ఈ ప్రాజెక్టు 1971వ సం॥లో ప్రారంభించబడెను. 12 రాష్ట్రాలలో 24 పైలట్ ప్రాజెక్టులు ప్రారంభించబడెను. మెట్ట భూమి పరిశోధనా కేంద్రాలు భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధీనంలో ఏర్పడెను. మెట్ట పంటలలో అధిక ఉత్పాదికత పెంచుట దీని ముఖ్య ఉద్దేశ్యము. ఈ పథకం క్రింద ఈ 12 రాష్ట్రాలలో 3200 హెక్టార్ల భూమి 1973 - 74 కాలంలో సాగు చేయబడెను.

**14.3.1.5 ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకం :-** ఈ పథకం 1977వ సం॥లో ప్రారంభించబడినది. ఈ పథకము మొదటగా 16 జిల్లాలలో ప్రారంభించబడెను. రాజస్థాన్, హర్యానా, గుజరాత్ మరియు జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల నుండి ఈ జిల్లాలు ఎంపిక చేయబడెను. ఎడారులను అరికట్టి పరిసర ప్రాంతాలతో సమతౌల్యత చేయటం, యిసుక స్థిరం చేయుట, భూసారం కల్పించుట మరియు నీరు నిలువ చేయుట ఈ పథకము ముఖ్య కార్యక్రమాలు.

**14.3.1.6 సంపూర్ణ గ్రామాభివృద్ధి పథకము :-** జాతీయ వ్యవసాయ కమీషన్ సలహా మేరకు ఈ పథకం ఏర్పడెను. ఈ పథకం బీహార్, ఒరిస్సా, తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో 38 గ్రామాలలో ప్రారంభించబడెను. భూ కమతాలను సమీకరించడం, భూ అభివృద్ధి చేయుట, సంపూర్ణంగా సాగునీటిని అందించుట, తగిన పంటలను పండించుట ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యములు.

**14.3.1.7 గిరిజనాభివృద్ధి పథకం :-** ప్రపంచములో ఆఫ్రికా తరువాత భారతదేశములో చాలా గిరిజన జనాభా వున్నది. ఇంచుమించు ఏదో ఒక రకమైన ధోరణిలో భారతదేశములో అన్ని రాష్ట్రాలలో గిరిజన ప్రజలున్నప్పటికీ, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్ మరియు తూర్పు బెంగాల్ రాష్ట్రాలలో అధిక గిరిజన ప్రజలు నివసిస్తూ ఉన్నారు. ఆర్థిక వెనుకబాటుతనం ముఖ్యమైన గిరిజన సమస్య. మొదట పంచవర్ష ప్రణాళికలో విద్యా, ఆర్థిక మెరుగుదల, ఆరోగ్యం మరియు గృహపరమైనవి ప్రధానమైన గిరిజన సమస్యలుగా పరిగణింపబడెను. ఈ పథకం నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలములో ప్రారంభించబడెను. గిరిజన ప్రాంతాల సమస్యలు వ్యవసాయ

రంగానికి సంబంధించినవి. చిన్న కమతాలు, సాగునీటి సదుపాయాల లేమి, పురాతన పనిముట్లతో వ్యవసాయ సాగు, మెరుగైన విత్తనాలు, రసాయనిక ఎరువులు వాడకపోవుట, అధిక ఋణాలు, ఎక్కువ శాతములో వడ్డీ రేటు, మరియు వనరులు తగ్గిపోవుట, సాంకేతిక పరిజ్ఞానం మార్పు వున్నా మొత్తం వనరులలో మార్పు లేదు. ఉత్పత్తి నిలకడగా ఉన్నది. ఈ కారణాల వలన ఈ పథకం ప్రారంభించబడినది.

**14.3.1.8 కొండ ప్రాంత అభివృద్ధి సంస్థ :-** వ్యవసాయం, హార్టీకల్చర్, పశుసంపద, మధ్య మరియు చిన్న నీటి పారుదల మరియు లింక్ రోడ్ల నిర్మాణము ఈ సంస్థ యొక్క ప్రధానమైన కార్యక్రమాలు. ఈ సంస్థ 3 ప్రాజెక్టులను ప్రారంభించినది. ఈ ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ప్రజలను పరిగణనలోకి తీసుకోబడెను. 1,20,000 కొండ ప్రాంతాలలో వున్న కుటుంబాలను 5 ఎకరాల భూమి లేక తక్కువ వున్న వారిని ఈ సంస్థ ఎంపిక చేసినది. ఆరవ పంచవర్ష ప్రణాళికలో ఈ కొండ ప్రాంత అభివృద్ధి పథకం ప్రారంభించబడెను. ఈ పథకము ద్వారా అనేక కార్యక్రమాలు ఈ కొండ ప్రాంతాలలో ప్రారంభించబడెను. వాటర్ షెడ్‌లను ఏర్పాటు చేయుట, చిన్న చిన్న రోడ్ల నిర్మాణము, కాలి నడకకై వంతెనలు నిర్మించుట, సూక్ష్మ హైడల్ ఎనర్జీ మరియు మిగిలిన చిన్నచిన్న ఎనర్జీలు గిరిజన సమాజాలను విద్యుత్‌చ్ఛక్తి అందజేయుటకు ఈ సంస్థ కర్తవ్యము. పరిసరాలను రక్షించడం, గిరిజనుల యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరచటం ఈ సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**14.3.2 టార్గెటెడ్ గ్రూపు అభివృద్ధి పథకాలు :-**

**14.3.2.1 చిన్నకారు రైతుల అభివృద్ధి పథకం :-** 1969వ సం॥లో శ్రీ బి. వెంకటప్పయ్య గారి అధ్యక్షతన అఖిల భారత గ్రామీణ పరపతి సమీక్షా కమిటీని భారత రిజర్వు బ్యాంక్ వారు నియమించిరి. ఈ కమిటీ తన మధ్యంతర నివేదికలో చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ స్థాపనకు సలహా యిచ్చినది.

ఈ సంస్థ యొక్క విధులు క్రింది విధంగా తెలియచేయబడెను.

1. చిన్నకారు రైతుల సమస్యలు పరిశీలించి, గుర్తించడం అందుకు తగిన సేవలనందించే సౌకర్యాలకు ప్రయత్నించడం.
2. కోపరేటివ్ బ్యాంకుల నుండి తగిన ఋణాలు అందించడములో చిన్నకారు రైతులకు హామీ యివ్వడం. తదుపరి వారికి మేలైన విత్తన, రసాయన ఎరువులు మరియు మిగిలిన పరికరాలు పొందేందుకు హామీ యివ్వడం.
3. పిచ్చికారీలు, క్రిమి సంహారక మందులు, ట్రాక్టర్లు అద్దెకు యిప్పించే ఏర్పాటు వంటి వాటిని ఈ సంస్థ చిన్నకారు రైతులకు కలుగజేయును.
4. పథకాలలో పాల్గొనుటకు గాను, పెట్టుబడి మరియు ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టుటలో వ్యవసాయదారులకు యీ సంస్థ సలహాలను యిస్తుండును.
5. పశువుల పెంపకం మరియు కోళ్ళ పెంపకం వంటి వాటి నుండి అదనంగా ఆదాయం వచ్చే అవకాశాలను కనుగొనుటలో ఈ సంస్థ చిన్నకారు రైతులకు సహాయం చేయును.
6. చిన్నకారు వ్యవసాయదారులకు స్వల్పకాల, మధ్యకాల మరియు దీర్ఘకాల కోపరేటివ్ ఋణాలు, పరపతిని, వ్యవసాయ పరపతి సొసైటీలు, కేంద్ర కోపరేటివ్ బ్యాంకుల నుండి పొందుటలో ఈ సంస్థ సహాయం చేసెడిది.

ఈ సంస్థ తన యొక్క కార్యక్రమాలను 1971 - 72 సం॥ కాలములో ప్రారంభించినది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఆర్థిక సహాయంతో ఈ సంస్థ నడపబడెను. ఈ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం పొందిన కేరళ మొదటిది, ఒరిస్సా రెండవ రాష్ట్రము.

**14.3.2.2 సన్నకారు రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ :-** చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థతో పాటు, సన్నకారు రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ కూడా గ్రామీణ పరపతి సమీక్షా కమీటీ సలహా మేరకు 1969వ సం॥లో స్థాపింపబడెను. సన్నకార రైతులు మరియు వ్యవసాయ కూలీలు తమ యొక్క కమతాలను మరియు నైపుణ్యతలను సంపూర్ణముగా వుపయోగించుటకు తగిన సహాయం అందించుట ఈ సంస్థ యొక్క ప్రధానమైన ఉద్దేశ్యము. వాస్తవంగా ఈ సంస్థ కార్యక్రమాలు 1971 - 72 సం॥లలో ప్రారంభించబడెను. ఈ సంస్థ యొక్క ముఖ్య విధులు -

1. అర్హత గల లబ్దిదారులను, వారి సమస్యలను గుర్తించుట
2. భాగస్వాములకు తగిన, లాభదాయకమైన ఉపాధి అవకాశాలను కల్పించుటకు గాను తగిన ఆర్థిక కార్యక్రమాలను ఏర్పాటు చేయుట
3. ఉత్పత్తికి, ప్రోసెస్‌కి, నిలువ చేయుటకు తగిన మార్కెట్ ఏర్పాటుకు తగిన వ్యవస్థాపూర్వకమైన సదుపాయాలను మెరుగుపరుచుట, అవసరమైన పరపతిని కోపరేటివ్‌లు, కోపరేటివ్ బ్యాంకులు అందించును. సబ్సిడీలను ఈ సంస్థ అందజేయును. పెట్టుబడికి రూ॥ 3000లు ఉత్పత్తి కారకాలకు రూ॥ 500 వరకు సన్నకారురైతులకు ఈ సంస్థ అందజేయును.

**14.3.2.3 కనీస అవసరాల పథకము :-** ఏడవ పంచవర్ష ప్రణాళికలో ఈ కనీస అవసరాల పథకం ప్రారంభించబడెను. ఈ పథకము ఈ క్రింది అంశాలు కలిగి ఉండును.

1. ప్రాథమిక మరియు వయోజన విద్య
2. గ్రామీణ వైద్యం
3. గ్రామీణ త్రాగునీరు సప్లయి
4. గ్రామీణ రోడ్లు
5. గ్రామీణ విద్యుచ్ఛక్తి
6. గ్రామీణ భూమిలేని శ్రామికులకు గృహ ఆర్థిక సహాయం
7. నగర మురికివాడల పరిసరాల మెరుగుదల
8. పోషకాహారం

పేదరిక రేఖకు దిగువనున్న వారికి ఉచితంగా గాని, సబ్సిడీ ప్రకారం గానీ సేవలను ఈ పథకం ద్వారా అందించెను. పేదల యొక్క వినియోగాన్ని పెంపొందించుటకు ఈ సేవలు ఈ పథకం ద్వారా అందించబడెను.

**14.3.2.4 గ్రామీణ పేదల ఆర్థిక పునర్నివాస పథకం :-** ఈ పథకము ఆరవ పంచ వర్ష ప్రణాళికా కాలంలో అమలు చేయబడెను. 5 లక్షల నిరుపేదలకు పునర్నివాసము ఏర్పాటు చేయుట దీని ముఖ్య ఉద్దేశ్యము. ఆ ప్రకారం 3.4 లక్షల నిరుపేద కుటుంబాలు ఆర్థిక సహాయం పొందినవి. అదే విధంగా ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలములో

5.5 లక్షల నిరుపేద కుటుంబాలు ఈ పథకం క్రింది ఆర్థిక సహాయం పొందినవి. ఈ సహాయం ఎక్కువ శాతం షెడ్యూల్డు కులాలు మరియు తెగలు పొందిరి. యీ పథకం సంపూర్తిగా రాష్ట్రాలకు సంబంధించినది. ఈ పథకం క్రింద రూ॥ 1200 లు ఆదాయం మించని పేద కుటుంబములను లబ్ధిదారునిగా ఎంపిక చేయబడెను. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యములో లబ్ధిదారుల ఎంపిక జరిగెను. ఈ పథకం క్రింద 5 సెక్టర్ల పథకాలు పొందుపరచబడెను.

1. భూమి ఆధార పథకాలు, 2. పశు సంపద పథకాలు/కార్యక్రమాలు, 3. చేపల పెంపకం చేసే పథకాలు, 4. సెరీకల్చర్ కార్యక్రమాలు, 5. మిగిలిన కార్యక్రమాలు.

ఈ పథకాన్ని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పర్యవేక్షించును, మరియు దీనిని అమలు చేయటంలో ఈయన ప్రధానమైన వ్యక్తి. అయితే వ్యయం చేయు విషయంలో ఒక ఉన్నతాధికార కమిటీ వుంటుంది.

## 14.4 సారాంశము :-

భారతదేశము నేటికీ గ్రామాలలోనే నివసిస్తూ ఉన్నది. గ్రామాలు అభివృద్ధి చెందినట్లయితే దేశము అభివృద్ధి చెందుతుంది. అదే మాదిరిగా గ్రామాలు నాశనమైనట్లయితే దేశం నాశనమౌతుంది. కావున గ్రామాలను అభివృద్ధిపరచే బాధ్యత అందరి మీద మరియు ముఖ్యంగా ప్రభుత్వాల పై వున్నది. అందుచేత ప్రభుత్వాలు దేశము యొక్క పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించిన దగ్గర నుండి అనేకరకమైన పథకాలను అమలు చేసినవి. వాటిలో కొన్ని ప్రాంతాల అభివృద్ధి పథకాలని, కొన్ని టార్గెటెడ్ గ్రూప్ ఓరియంటెడ్ పథకాలని, సెక్టర్ల పథకాలని మరియు ఉపాధి కల్పనా పథకాలని నాలుగు విధాలైన పథకాలను దేశములో గ్రామీణాభివృద్ధి దృష్ట్యా అమలు చేయడమైనది. ఈ పథకాల వలన కొంత అభివృద్ధి మరికొంత సత్ఫలితాలు యివ్వకపోవటం కూడా జరిగింది. అయితే ఒకటి, పథకాలు సక్రమమైన రీతిలో అమలు చేస్తే అధిక శాతం సత్ఫలితాలు రావటానికి అవకాశమున్నది. కావున గ్రామీణాభివృద్ధి పథకాల అమలుతో ముడిపడి వున్నది అన్నది ఈ పాఠం సారాంశము.

## 14.5 ముఖ్య పదాలు :-

| | | |
|---|---|---|
| సాంద్ర వ్యవసాయం | = | ఒకే పరిమాణ భూమి పై అనేక పంటలు అధిక దిగుబడులతో పండించుట |
| యోజన | = | ప్రయోజనం |
| చిన్న సన్నకారు రైతులు | = | తక్కువ భూమి గల రైతులు |
| ఉపాధి | = | పని |
| నిర్దిష్టత | = | ఖచ్చితంగా |
| ఆధునికీకరణ | = | కొత్తదనము కల్పించుట |

## 14.6 నమూనా ప్రశ్నలు :-

1. గ్రామీణాభివృద్ధి అనగానేమి?
2. గ్రామీణాభివృద్ధి యొక్క వివిధ రకాల పథకాలు తెల్పుము.

3. ప్రాంతాల అభివృద్ధి పథకాల గూర్చి వివరింపుము.

4. టార్గెటెడ్ గ్రూప్ ఓరియంటెడ్ పథకాలను వివరింపుము.

## 14.7 చదువదగిన గ్రంథాలు :-


డేబేందర్ కె. దాస్ - గ్రామీణాభివృద్ధి యొక్క పెనుమార్పులు

బి.కే. షాహూ - భారతదేశములో గ్రామీణాభివృద్ధి

కిషోర్ చంద్ర పాడీ - ఆధునిక భారతదేశములో గ్రామీణ అభివృద్ధి

పి.ఎన్. నాగపాల్ & ఏ.సి. మిటల్ - గ్రామీణాభివృద్ధి


ఆచార్య మిరియాల చంద్రయ్య

పాఠం - 15

# గ్రామీణాభివృద్ధి పథకాల ప్రణాళిక మరియు నిర్వహణ

## 15.0 లక్ష్యం :-

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకుంటారు.

గ్రామీణాభివృద్ధి పథకాలను, పథకాల ప్రణాళిక, పథకాల మదింపు, పథకాల నిర్వహణ

## విషయసూచిక :-


15.1 ఉపోద్ఘాతము

15.2 గ్రామీణాభివృద్ధి పథకాలు

15.3 గ్రామీణాభివృద్ధి ప్రణాళిక

15.4 గ్రామీణాభివృద్ధి పథకాల మదింపు

15.5 గ్రామీణాభివృద్ధి పథకాల నిర్వహణ

15.6 సారాంశము

15.7 నమూనా ప్రశ్నలు

15.8 చదువదగిన గ్రంథాలు


## 15.1 ఉపోద్ఘాతము :-

గ్రామీణ ప్రాంతాల సర్వతో ముఖాభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుచుటను గ్రామీణాభివృద్ధిగా చెప్పవచ్చు. వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలు, చేతి వృత్తుల అభివృద్ధి, సామాజిక మరియు ఆర్థిక మౌళిక వసతులు కల్పించుట, మానవ వనరుల సమర్థవంతమైన ఉపయోగం మొదలగు అంశాలు గ్రామీణాభివృద్ధిలో ఇమిడి ఉంటాయి. వివిధ భౌతిక, సాంకేతిక, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు వ్యవస్థాత్మక కారకాల మధ్య జరిగే చర్యల వల్ల గ్రామీణాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు అభిప్రాయంలో గ్రామీణ పేదల ఆర్థిక, సామాజిక స్థితిగతులను మెరుగుపరుచుటకు ఉద్దేశించిన వ్యూహాన్నే గ్రామీణాభివృద్ధిగా భావించారు. అంటే గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల యొక్క జీవన శైలిని వారికి లభ్యమయ్యే వివిధ వనరుల సమర్థవంతమైన ఉపయోగం, గ్రామీణ ప్రజల సామర్థ్య నిర్మాణం ద్వారా మెరుగుపరుచుటయే గ్రామీణాభివృద్ధి యొక్క ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు.

ఈ నేపథ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు గ్రామీణాభివృద్ధి సాధించుటకు వివిధ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ఈ పథకాలు ఎలా రూపొందిస్తారు? వాటిని ప్రణాళికలలో ఎలా పొందుపరుస్తారు? ఈ పథకాల అమలుకు

ఎటువంటి చర్యలు తీసుకుంటారు? వాటి నిర్వహణకు ఎటువంటి ఏర్పాట్లు చేయటం జరిగింది. ఈ పథకాల నుంచి వచ్చే ఫలితాలు ఆశించిన రీతిలో ఉన్నాయా? ఈ ఫలితాలను మూల్యాంకన చేయడం ఎలా? ఈ అధ్యాయంలో ఈ ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇవ్వటానికి ప్రయత్నం చేయటం జరిగింది. ఈ అధ్యాయం నాలుగు భాగాలుగా విభజింపబడింది. మొదటి భాగంలో గ్రామీణాభివృద్ధి పథకం అంటే ఏమిటి? దాని లక్షణాలు ఏవి? పథకానికి ప్రణాళికకు గల సంబంధం ఏమిటి? గ్రామీణాభివృద్ధి ప్రణాళికలో పథకాల పాత్ర ఏమిటి? అనే విషయాలు పరిశీలించుట జరిగింది.

రెండవ భాగంలో గ్రామీణాభివృద్ధి పథకాలు ఏ విధంగా గుర్తించబడతాయి, రూపొందించబడతాయి? అనే విషయాలు చర్చించుట జరిగింది. మూడవ భాగంలో గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రణాళికలో ఎలా చేర్చబడతాయి? వాటి లాభ నష్టాలను ఎలా బేరీజు వేయాలి? అనే విషయాలు వివరించడం జరిగింది. నాల్గవ భాగంలో గ్రామీణాభివృద్ధి పథకాల నిర్వహణ ఎలా ఉండాలి? వాటిని ఎలా పర్యవేక్షించాలి? వాటి అమలు ద్వారా ఆశించిన ఫలితాలు వస్తున్నాయా? ఈ పథకాల మూల్యాంకన ఎలా చేయాలి? అనే విషయాలు వివరించటం జరిగింది.

## 15.2 గ్రామీణాభివృద్ధి పథకాలు :-

పథకం (project) అంటే ఏదైనా ఒక అంశానికి లేదా అంశాలకు సంబంధించిన నిర్దిష్టమైన చర్యా ప్రతిపాదన. పథకం సూక్ష్మంగా ఒక కార్యాచరణ ప్రతిపాదన అని చెప్పవచ్చు.

ప్రైస్ జిట్టింగర్ అభిప్రాయంలో వనరుల పెట్టుబడి ద్వారా నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో సాధించుటను పథకంగా భావించటం జరిగింది. ప్రణాళిక రూపొందించుటకు, అమలు చేయుటకు మరియు వనరులు సమకూర్చుటకు పథకాన్ని ఒక యూనిట్‌గా తీసుకొనవచ్చు. ప్రతి పథకంలో అంతర్ సంబంధాలు గల వివిధ కార్యాలు ఒక శాస్త్రీయ పద్ధతిలో చేపట్టబడతాయి. ప్రతి పథకానికి నిర్దిష్టమైన ప్రారంభం, ముగింపు ఉంటాయి. ప్రతి పథకం యొక్క ఖర్చులు మరియు రాబడిని కొలవవచ్చు. ప్రతి పథకానికి లబ్ధిదారులు ఉంటారు. సాధారణంగా ప్రతి పథకానికి ఒక పరిపాలనా నిర్మాణం, ఒక ప్రాంతం లేదా కార్య పరిధి ఉంటుంది. పెట్టుబడికి వినియోగించే వనరులు వివిధ రకాలుగా ఉండవచ్చు. ఉదాహరణకు మానవ వనరులు, సహజ వనరులు, ఆర్థిక వనరులు లేక మూలధనం, వస్తువులు, పనిముట్లు, పశు సంపద మొదలగునవి. ఈ వనరుల పెట్టుబడి అనేది రాబడితో పాటు ఉపాధికల్పన, వస్తు సేవల కల్పన, తదితర లాభాలు పొందుటకు ఉద్దేశించబడి ఉంటుంది.

లిటిల్ మరియు మిర్‌లీస్ దృష్టిలో పథకాన్ని వనరుల పెట్టుబడికి ఉపయోగించే ఒక స్కీమ్‌గా చెప్పవచ్చు. పథకాన్ని విశ్లేషించుటకు, మూల్యాంకన చేయుటకు ఒక యూనిట్‌గా భావించాలి.

గ్రామీణాభివృద్ధి పథకాలు గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యాన్ని సాధించుటకు ఉద్దేశించబడిన వివిధ కార్యాల ప్యాకేజీలుగా భావించవచ్చు. ఈ పథకాలకు కొన్ని ప్రత్యేకమైన లక్షణాలుంటాయి.

1. **నిర్దిష్టమైన లక్ష్యాలు :-** ప్రతి పథకానికి కొన్ని నిర్దిష్టమైన లక్ష్యాలు, ఉద్దేశాలు ఉంటాయి.
2. **నిర్ణీత కాల వ్యవధి :-** ప్రతి పథకానికి ప్రారంభము, ముగింపు ఉంటాయి.
3. **అస్థిత్వం (Entity) :-** ప్రతి పథకం నిర్దిష్టమైన అస్థిత్వం కలిగి ఉంటుంది.
4. **జట్టుగా పని చేయుట (Team Work) :-** ప్రతి పథకంలో వివిధ రంగాల నిపుణులు, వ్యక్తులు, ఒక జట్టుగా ఏర్పడి పని చేయాల్సిన అవసరం ఉంది.
5. **జీవనక్రమం :-** ప్రతి పథకానికి పెరుగుదల, సుస్థిరత మరియు క్షీణింపు దశలు ఉంటాయి.

6. ప్రత్యేకత :- ఏ రెండు పథకాలు అన్ని విషయాలలో ఒకే విధంగా ఉండవు. ప్రతి పథకం ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఉంటుంది.

7. కార్యక్రమావళి - వరుసక్రమం :- ప్రతి పథకంలోని వివిధ కార్యాలు ఒక వరుస క్రమంలో అమలవుతాయి.

8. మార్పు :- ప్రతి పథకం తన జీవనక్రమంలో మార్పుకు లోనవుతూ ఉంటుంది.

9. భిన్నత్వంలో ఏకత్వం :- ప్రతి పథకంలో వైవిధ్యమైన అంశాలు ఉన్నప్పటికీ అవి అన్నీ కలిసి ఒక పథకంగా భావించడానికి వీలవుతుంది.

10. నష్ట భయము మరియు అనిశ్చితి :- ప్రతి పథకం నష్ట భయానికి మరియు అనిశ్చితికి గురి కాబడుతుంది.

గ్రామీణాభివృద్ధి పథకాల జీవన కాలంలో రెండు దశలుంటాయి. ఒకటి నిర్మాణ దశ, రెండు పని చేయు దశ. ఉదాహరణకు ఒక కోళ్ళ పరిశ్రమ అభివృద్ధి పథకంలో లబ్ధిదారుల గుర్తింపు, స్థల సేకరణ, షెడ్లు నిర్మాణం, కోడి పిల్లల పంపిణీ వరకు నిర్మాణ దశగాను, కోడి పిల్లల పెంపకం, వాటి గుడ్లు, మాంసం అమ్మడం పని చేయు దశగాను భావించవచ్చు. మన దేశంలో అభివృద్ధి ప్రణాళికలు జాతీయ స్థాయిలో లేదా రాష్ట్ర స్థాయిలో సంవత్సరానికి ఒకసారి లేదా అయిదు సంవత్సరాలకొకసారి తయారు చేయబడతాయి. ప్రతి అభివృద్ధి ప్రణాళికలో వివిధ కార్యక్రమాలు చేర్చబడి ఉంటాయి. ఈ కార్యక్రమాలు వివిధ రంగాలకు సంబంధించి ఉంటాయి. ఉదాహరణకు గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం, మురికి వాడల అభివృద్ధి కార్యక్రమం, మలేరియా నివారణ కార్యక్రమం, సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం మొదలగునవి. ప్రతి కార్యక్రమంలో వివిధ పథకాలు చేర్చబడి ఉంటాయి. ఉదాహరణకు సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమంలో పాడి పరిశ్రమాభివృద్ధి పథకం, కోళ్ళ పరిశ్రమాభివృద్ధి పథకం, సాగునీటి వనరు అభివృద్ధి పథకం, వ్యవసాయాభివృద్ధి పథకం, గొర్రెల పెంపక పథకం లాంటి ఎన్నో పథకాలు ఉన్నాయి. ప్రతి పథకంలోనూ వివిధ కార్యాలుంటాయి. ఉదాహరణకు పాడి పరిశ్రమాభివృద్ధి పథకంలో లబ్ధిదారుల ఎంపిక, పాడి పశువుల పంపిణీ, పశుగ్రాసం, దాణా పంపిణీ, పాల సేకరణ వంటి కార్యాలుంటాయి.

ఈ విధంగా చూస్తే గ్రామీణాభివృద్ధి పథకాలు అభివృద్ధి ప్రణాళికలో ముఖ్యపాత్రను పోషిస్తున్నట్లు స్పష్టమవుతుంది. దేశాభివృద్ధి జరగాలంటే గ్రామీణాభివృద్ధి అవసరం. అలాగే గ్రామీణాభివృద్ధి జరగాలంటే అట్టడుగు స్థాయిలో వివిధ గ్రామీణాభివృద్ధి పథకాలు సక్రమంగా రూపొందించబడి అమలుకావాలి. అయితే చాలా దేశాలలో పథకాలు తయారు చేయు సామర్థ్యం సరిగా ఉండదు. పాలకులు, అధికారులు పథక తయారీకి కావలసిన సమయాన్ని వనరులను సరిగా అంచనా వేయరు. ఎక్కువ సమయాన్ని విధి విధానాలు రూపొందించుటకు వినియోగిస్తారే కాని పథక రూపకల్పనను పూర్తిగా విస్మరించటం జరుగుతుంది. దీనివల్ల వనరులు సమర్థవంతంగా ఉపయోగించుట సాధ్యపడటం లేదు. తొందరపాటుతో రూపకల్పన చేయబడిన పథకాల అమలు కష్టసాధ్యమవుతుంది. ఆశించిన ఫలితాలు రావటం లేదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ లోపాలను సరిచేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఇందుకు పథక ప్రణాళిక మరియు నిర్వహణలోని వివిధ దశలను క్షుణ్ణంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

పథక ప్రణాళిక మరియు నిర్వహణలో ఆరు దశలుంటాయి.

(1) పథక గుర్తింపు (Project Identification)

(2) పథక రూపకల్పన (Project Formulation)


(3) పథక మదింపు (Project Appraisal)

(4) పథక అమలు (Project Implementation)

(5) పథక పర్యవేక్షణ (Project Monitoring)

(6) పథక మూల్యాంకన (Project Evaluation)

మొదటి మూడు దశలను పథక ప్రణాళికగాను, చివరి మూడు దశలను పథక నిర్వహణ గాను భావించవచ్చు. ఈ దశలన్నింటిన్నీ ఒక దాని తర్వాత ఒకటి నిర్దిష్టక్రమంలో చేపట్టాలి. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. కాబట్టి ఈ దశలన్నింటినీ కలిపి ఒక పథక చక్రంగా (Project Cycle) పేర్కొనవచ్చు. పథక చక్రాన్ని క్రింది విధంగా చూపవచ్చు.




## 15.3 గ్రామీణాభివృద్ధి పథకాల ప్రణాళిక :-

గ్రామీణాభివృద్ధి పథకాలు ఏ విధంగా ప్రణాళికలోకి చేర్చబడతాయి అన్న విషయాన్ని పరిశీలిస్తే పథకాల గుర్తింపు మరియు వాటి రూపకల్పన యొక్క ప్రాముఖ్యత స్పష్టమవుతుంది.

గ్రామీణాభివృద్ధి పథకాలు ఎవరు గుర్తిస్తారు? అందులో ఎటువంటి విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి? గ్రామీణాభివృద్ధి పథకాలు గుర్తించే ముందు స్థానిక స్థాయిలోని పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఒక స్థానిక ప్రాంతం (గ్రామం / మండలం / జిల్లా) ఒక రాష్ట్రం మరియు దేశంలోని అంతర్భాగం కాబట్టి దేశాభివృద్ధి విధానాలు మరియు ప్రాధామ్యాలను దృష్టిలో ఉంచుకొని ఆ స్థాయిలో పథకాలు గుర్తించాలి. అంతేకాని స్థానిక ప్రాంతాలకు స్వయం నిర్ణయాధికారం ఉండదు. పథకాల గుర్తింపుకు కావలసిన సమాచారం స్థానిక స్థాయిలో లభ్యం కాకపోవచ్చు. అభివృద్ధి యొక్క లక్ష్యాలు మరియు ప్రాధామ్యాలు కూడా స్పష్టంగా ఉండవు. స్థానిక స్థాయిలో వివిధ సమూహాలు, వర్గాలు పథకాల కొరకు పోటీ పడుతుంటాయి. పథక గుర్తింపు స్థూలంగా రెండు దశలలో జరుగుతుంది.

1. పెట్టుబడి అవకాశాల అధ్యయనం (Investment Opportunity Study)
2. సాధ్యాసాధ్యాల ప్రాథమిక విశ్లేషణ (Pre-feasibility Study)

మొదటి దశలో పెట్టుబడికి గల అవకాశాలను, అంటే పథకాలను గుర్తించుట జరుగుతుంది. రెండవ దశలో ఇలా గుర్తించిన పథకాల సాధ్యాసాధ్యాల గురించి ప్రాథమిక అధ్యయనం జరుగుతుంది.

గ్రామీణాభివృద్ధి పథకాలు ఎవరు గుర్తిస్తారు అన్న విషయానికి వస్తే మూడు సంస్థలు ప్రధానంగా కన్పిస్తాయి.

1. ప్రభుత్వ సంస్థలు
2. బ్యాంకులు తదితర ఆర్థిక సంస్థలు
3. ప్రజలు, ప్రభుత్వేతర సంస్థలు

గ్రామీణాభివృద్ధి పథకాల గుర్తింపుకు మూడు పద్ధతులు అవలంబించవచ్చు.

1. పై నుంచి క్రిందికి వచ్చే ప్రక్రియ (Top-down Process) లో జాతీయాభివృద్ధి లక్ష్యాలు, ప్రాధామ్యాలు, విధి విధానాలు, పరిమితులు దృష్టిలో ఉంచుకొని స్థానిక స్థాయిలోని పరిస్థితుల నేపథ్యంలో పథకాలను గుర్తించుట.

2. క్రింది నుండి పైకి వచ్చే ప్రక్రియ (Bottom-up Process) లో కుటుంబాలు, ప్రాంతాలు, అభివృద్ధి సంస్థల అవసరాల ఆధారంగా పథకాలను గుర్తించుట.

3. భాగస్వామ్య ప్రక్రియ (Participatory Process) లో అన్ని అభివృద్ధి సంస్థల ప్రతినిధులు ప్రజలతో కలిసి ఆ ప్రాంతానికి అవసరమయ్యే పథకాలు గుర్తించుట.

మన దేశంలో సాధారణంగా మొదటి పద్ధతి అమలులో ఉన్నది. ఇటీవల మూడవ పద్ధతి యొక్క ప్రాముఖ్యతను గుర్తించటం జరిగింది. అయితే ఈ మూడు పద్ధతులు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉండునని గమనించాలి. అన్ని పద్ధతులను క్రోడీకరించి గ్రామీణాభివృద్ధి పథకాలను గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఇలా గుర్తించిన పథకాల సాధ్యాసాధ్యాల విశ్లేషణ చేపట్టాలి. అంటే ఒక పథకం ఏ రంగానికి చెందినది? దాని లక్ష్యాలు ఏవి? వాటిని ఎలా నిర్దేశించాలి? అందులో ఇమిడి ఉన్న కార్యాలు ఏవి? అందుకు కావలసిన వనరులు, ఏర్పాట్లు ఏవి? ఆ పథకం చేపట్టవలసిన అవసరం ఏమిటి? వంటి అంశాలు అధ్యయనం చేసి ఆ పథకాన్ని చేపట్టడం సాధ్యపడుతుందా లేదా నిర్ణయించాలి. సాధ్యపడతాయి అని తేలిన పథకాలను పూర్తి స్థాయిలో రూపకల్పన చేయాలి.

పథక రూపకల్పన అంటే పథకాన్ని పూర్తిగా అధ్యయనం చేసి దానికి ఒక రూపు కల్పించడం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అన్ని పథకాలు ఒకేసారి చేపట్టడానికి కావలసిన వనరులుండవు. కాబట్టి మనకున్న పరిమిత వనరులతో ఏ పథకాలు ఎప్పుడు చేపట్టాలి అని నిర్ణయించాలంటే వివిధ పథకాల వల్ల ఒనగూరే లాభ నష్టాలను శాస్త్రీయ పద్ధతిలో బేరీజు వేయాలి. ఇందుకు పథకాలన్నింటినీ రూపకల్పన చేయాలి. ఈ పథక రూపకల్పన ద్వారా పథకాల ప్రాధామ్యాన్ని గుర్తించుటకు వీలవుతుంది.

పథక రూపకల్పన చేయాలంటే దాని యొక్క వివిధ అంశాలు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. అందుకు వివిధ రంగాల నిపుణులు ఒక జట్టుగా ఏర్పడి పని చేయవలసిన అవసరం ఉంది. పథక రూపకల్పన చేయాలంటే కొంత సమయం పడుతుంది. ఆర్థిక వనరులు కూడా ఖర్చు పెట్టాలి. సాధారణంగా పథక రూపకల్పనకు అయ్యే ఖర్చు పథకానికి అయ్యే మొత్తం ఖర్చులో దాదాపు 2 నుండి 5 శాతం వరకు లేదా 10 శాతం వరకు ఉండవచ్చు. పథక రూపకల్పనకు ఇంత ఖర్చు చేయటం వృథా అని కొంతమంది అధికారులు, పాలకులు భావిస్తారు. అయితే ఇలా రూపొందించిన పథకాలు సక్రమంగా, నిర్ణీత కాలంలో అమలయ్యే అవకాశాలు చాలా ఎక్కువ. ఇంతవరకు అమలు జరిగిన పథకాలు పరిశీలిస్తే ఏ పథకం కూడా అనుకున్న ప్రకారం నిర్ణీతకాలంలో పూర్తి కాలేదు. అనుకున్న సమయం కన్నా రెండు నుంచి అయిదు రెట్లు ఎక్కువ సమయం తీసుకున్న పథకాలు చాలా ఉన్నాయి. మొదట అంచనా వేసిన వ్యయం కన్నా ఈ పథకాలకైన ఖర్చు ఎన్నో రెట్లు ఎక్కువగా ఉండటం మనం గమనించవచ్చు. దీనితో పోలిస్తే పథక రూపకల్పనకయ్యే ఖర్చు చాలా తక్కువ. పథక రూపకల్పన చేయటం వల్ల పథకాల అమలులో సమయం, ఆర్థిక వనరులు వృథా కాకుండా చూడవచ్చు.

పథక రూపకల్పనలో ఏడు దశలుంటాయి.

1. **సాధ్యాసాధ్యాల విశ్లేషణ** (Feasibility Analysis) :- పథకాన్ని పూర్తి స్థాయిలో రూపకల్పన చేయవచ్చా లేదా అనే విషయం ఈ దశలో నిర్ధారించబడుతుంది.

2. **సాంకేతిక, ఆర్థిక విశ్లేషణ** (Techno - Economic Analysis) :- ఈ దశలో పథకానికి గల అవసరాన్ని దానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని విశ్లేషించుట జరుగుతుంది. అంటే ఒక పథకానికి ఎంత గిరాకీ ఉంది. దాని

పరిమాణం ఎంత ఉంటే బాగుంటుంది, ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి అనే అంశాలు పరిశీలించటం జరుగుతుంది.

3. **పథక నిర్మాణ మరియు కార్యాచరణ విశ్లేషణ** (Project Design and Network Analysis) :- ఈ దశలో పథకం యొక్క నిర్మాణం ఎలా ఉండాలి? ఎటువంటి కార్యాలుంటాయి? వాటి మధ్య పరస్పర సంబంధాలు ఏ విధంగా ఉంటాయి? అనే విషయాలు పరిశీలన చేయటం జరుగుతుంది.

4. **వనరుల విశ్లేషణ** (Input Analysis) :- పథకానికి కావలసిన వనరులు ఏవి? అవి స్థానికంగా లభ్యమవుతాయా లేక ఇతర ప్రాంతాల / దేశాల నుంచి సమకూర్చుకోవాలా? తదితర అంశాలు ఈ దశలో పరిశీలించబడతాయి.

5. **విత్త విశ్లేషణ** (Financial Analysis) :- ఈ దశలో పథకానికి అయ్యే ఖర్చు ఎంత? దానిని ఎలా సమకూర్చుకోవాలి? తదితర అంశాలు పరిశీలిస్తారు.

6. **సామాజిక లాభ - వ్యయ విశ్లేషణ** (Social Benefit - Cost Analysis) :- ఈ దశలో పథకం వల్ల సమాజానికయ్యే మొత్తం వ్యయం, దాని ద్వారా వచ్చే లాభాలను అధ్యయనం చేయటం జరుగుతుంది.

7. **ముందస్తు పెట్టుబడి మదింపు** (Pre-Investment Appraisal) :- ఈ దశలో పైన చేపట్టిన విశ్లేషణ ఫలితాలు క్రోడీకరిస్తారు. అంటే ఈ ఫలితాలను ఏ రూపంలో పొందుపరచాలి అనే అంశం పరిగణనలోకి తీసుకుంటారు.

పైన వివరించిన విధంగా ఒక నిర్దిష్టమైన క్రమంలో పథక రూపకల్పన దశలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే పథకం యొక్క ముఖ్యాంశాలు ఒక ప్రాధామ్య క్రమంలో విశ్లేషించబడతాయి. ఇలా చేయటం వల్ల ఏ దశలోనైనా పథకం వల్ల లాభం లేదు అనే నిర్ధారణకు వస్తే తర్వాత చేపట్టాల్సిన విశ్లేషణ ఆపి వేయవచ్చు. పథక రూపకల్పన ప్రక్రియను అంతటితో ముగించి, తద్వారా వృధా ఖర్చును ఆదా చేయవచ్చు.

ఈ విధంగా రూపకల్పన చేసిన పథకాలుంటే అభివృద్ధి ప్రణాళికల తయారీ సులభమవుతుంది. అయితే ఈ పథకాలు అభివృద్ధి ప్రణాళికలో చేర్చే ముందు వాటిని క్షుణ్ణంగా సమీక్షించవలసి ఉంటుంది. ఈ ప్రక్రియనే పథక మదింపు అంటారు.

## 15.4 గ్రామీణాభివృద్ధి పథకాల మదింపు :-

గ్రామీణాభివృద్ధి పథకాలను ప్రణాళికలో చేర్చే ముందు ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

1. **విధాన మార్గదర్శకాలు** (Policy Guidelines) :- ప్రతిపాదించిన పథకం దేశాభివృద్ధి ప్రణాళిక యొక్క విధాన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందా లేదా చూడాలి.

2. **సమాజ సమ్మతి** (Social Acceptance) :- ప్రతిపాదించిన పథకం ఉద్దేశించిన లబ్దిదారులకు లేక సముదాయానికి సమ్మతంగా ఉంటుందా లేదా చూడాలి.

3. **ఆర్థిక లాభాధ్యయనం** (Economic Viability) :- ప్రతిపాదించిన పథకం పై పెట్టే పెట్టుబడి నుంచి వచ్చే రాబడి లాభదాయకంగా ఉంటుందా లేదా పరిశీలించాలి.

4. **విత్త లాభాధ్యయనం** (Financial Viability) :- ప్రతిపాదించిన పథకం పై పెట్టుబడికి అప్పు తీసుకున్నట్లయితే వచ్చే రాబడి ఆ అప్పు కంతులను (loan instalments) తీర్చుటకు అనువుగా ఉంటుందా లేదా పరిశీలించాలి.

5. **సహాయ వ్యవస్థల అందుబాటు** (Adequacy of Support Systems) :- ప్రతిపాదించిన పథకం అమలుకు కావలసిన సహాయ వ్యవస్థలు సరిపడినంతగా అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించాలి. ఉదాహరణకు ఒక పాడి పరిశ్రమాభివృద్ధి పథకం విజయవంతం కావాలంటే అందుకు అవసరమైన పశుగ్రాసం, దాణా, పశు వైద్యశాలలు ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్నాయా లేదా చూడాలి. అలాగే పాల సేకరణ కేంద్రాలు, పాల శీతలీకరణ వసతులు ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్నాయో లేదో చూడాలి. ఒక వేళ ఈ సహాయ వ్యవస్థలు సరిపడినంతగా అందుబాటులో లేకుంటే వాటిని సమకూర్చే ప్రయత్నం చేయాలి. అంతవరకు అ పథకాన్ని చేపట్టకూడదు.

6. **పర్యావరణ సుస్థిరత** (Environmental Stability) :- ప్రతిపాదించిన పథకం వల్ల ఆ ప్రాంత పర్యావరణ సుస్థిరతకు ప్రమాదం వాటిల్లుతుందా లేదా చూడాలి.

7. **నిర్వహణా సామర్థ్యం** (Mangerial Competence) :- ప్రతిపాదించిన పథకాలను నిర్వహించే సంస్థకు వాటిని సక్రమంగా అమలుచేసి పర్యవేక్షించగల సామర్థ్యం ఉందా లేదా పరిశీలించాలి. ఒకవేళ అటువంటి సామర్థ్యం లేకపోతే ఆ సంస్థలోని ఉద్యోగులకు తగిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి.

8. **అనుగుణ్యత** (Consistency Check) :- ప్రతిపాదించిన పథకాలు ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు అనుగుణంగా ఉన్నాయా లేక వాటి సక్రమ అమలుకు భంగం కల్గించే విధంగా ఉన్నాయా చూడాలి. ఉదాహరణకు సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద ఒక మండలంలో ప్రస్తుతం సామాజిక అడవుల పెంపక పథకం అమలులో ఉన్నదనుకుందాం. ఈ నేపథ్యంలో మేకల అభివృద్ధి పథకం ప్రతిపాదిస్తే అటువంటి పథకాన్ని చేపట్టకూడదు. ఎందుకంటే అది అప్పటికే అమలవుతున్న పథకానికి భంగం కలిగించవచ్చు.

ప్రతిపాదించిన పథకాలను వివిధ అంశాల పరంగా అధ్యయనం చేసి అన్ని రకాలుగా ఆ పథకాలు సమాజానికి లేదా సముదాయానికి లాభదాయకంగా, ప్రయోజనకరంగా ఉండే అవకాశాలుంటే అటువంటి పథకాలను మాత్రమే ప్రణాళికలో చేర్చుటకు అనువైనవిగా భావించాలి. పైన పేర్కొన్న అంశాలలో సంతృప్తికరమైన ఫలితాలు వచ్చే అవకాశం లేని పథకాలను నిరాకరించాలి. ప్రతిపాదించిన పథకాలకు ఆచరణ, రూపు ఇచ్చే ముందు పై విధంగా మదింపు చేయవలిసన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో మదింపు అంటే "సాధ్యా సాధ్య సమీక్షా ప్రక్రియ"గా భావించవచ్చు. ఒక పథకం ప్రతిపాదన దశలో ఉన్నప్పుడు అది సాధించబోయే ఫలితాలపట్ల "వృత్తిపరమైన నిపుణ అంచనా"గా మదింపును భావించవచ్చు. ప్రతిపాదించిన పథకాల మెరుగుదలకు, ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక సాఫల్యతకు తగిన సూచనలివ్వడం కూడా మదింపులో ఒక ముఖ్యాంశం.

జాతీయ స్థాయిలో పథక మదింపు కోసం 1972లో ప్రణాళికా సంఘంలో పథక మదింపు విభాగాన్ని (Project Appraisal Division) ఏర్పాటు చేయటం జరిగింది. ఈ విభాగం పథకాల సాంకేతిక, ఆర్థిక మదింపుకు తగిన ప్రామాణికాలను రూపొందిస్తుంది. జాతీయ స్థాయిలో అంచనాలకు సంబంధించిన సూచీ నామాలను (parameters) నిర్ణయిస్తుంది. అంతేకాక ప్రభుత్వ రంగ పరిశ్రమలకు ప్రతిపాదనల తయారీలో సహకరించుట, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుట పథకాల వ్యయ ప్రయోజనాల విశ్లేషణ కూడా ఈ విభాగం చేపడుతుంది.

అయితే స్థానిక స్థాయిలో పథక మదింపుకు సరైన ఏర్పాట్లు లేవనే చెప్పవచ్చు. చాలా సందర్భాలలో ఈ ప్రక్రియ గ్రామీణాభివృద్ధి పథకాల విషయంలో సరిగా చేపట్టడం లేదు. అందువల్ల పథకాల అమలులో చాలా సమస్యలు ఎదురవుతుండటం మనం గమనించవచ్చు.

## 15.5 గ్రామీణాభివృద్ధి పథకాల నిర్వహణ :-

పథక రూపకల్పన, మదింపుతో సంబంధం లేకుండా ఎన్నో గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రణాళికలోకి చేర్చబడుతున్నాయి. వీటి అమలు ఏ విధంగా ఉండాలి? వీటి పర్యవేక్షణ ఎలా జరుగుతుంది? వీటి నిర్వహణకు ఎటువంటి ఏర్పాట్లున్నాయి అనే అంశాలు ఈ భాగంలో పరిశీలించబడతాయి.

పథకాల అమలు అనేది వాటి జీవనక్రమంలో చాలా ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఈనాడు గ్రామీణాభివృద్ధి పథకాల అమలు ఆలస్యం కావటంతోబాటు అందులో ఎన్నో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి గ్రామీణాభివృద్ధి పథకం కూడా ఒక నిర్ణీత ప్రణాళిక ప్రకారం అమలు కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ పథకాల అమలు సరిగా నిర్వహించుటకు కావలసిన ఏర్పాట్లు చేయవలసిన అవసరం కూడా ఉంది. ఈ దశను పథక అమలు ప్రణాళిక (Project Implementation Planning) అనవచ్చు. ఈ ప్రణాళిక తయారీలో అయిదు ఘట్టాలుంటాయి.

1. పథకంలోని వివిధ కార్యాల పట్టికను తయారు చేయడం
2. ఈ కార్యాలు ఏ క్రమంలో అమలు చేయవచ్చో నిర్ధారించడం
3. ఒక్కో కార్యానికి అవసరమయ్యే సమయాన్ని అంచనా వేయడం
4. ఈ కార్యాలను ఒక కార్యాచరణ పట్టికలో పొందుపరచడం
5. ఈ కార్యాచరణ పట్టికను విశ్లేషించడం

ఈ విధంగా ఒక పథకంలో ఎన్ని కార్యాలుంటాయి. వాటి మధ్య పరస్పర సంబంధాలు ఎలా ఉన్నాయి, ఏ కార్యాలను ఏక కాలంలో చేపట్టవచ్చు, ఏ కార్యాలను ఒక దాని తర్వాత ఒకటి చేపట్టాలి, అన్ని కార్యాలను పరిగణనలోకి తీసుకుంటే పథకాన్ని అమలు చేయుటకు ఎంత సమయం పడుతుంది? పథక అమలులో, అంటే వివిధ కార్యాలను చేపట్టుటలో ఏమైనా వెసలుబాటు ఉంటుందా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించుట జరుగుతుంది. ఈ పరిశీలన ఆధారంగా పథక అమలుకు ఒక ప్రణాళికను తయారు చేయవచ్చు. ఈ ప్రణాళికలో పథకంలోని అతి ముఖ్యమైన కార్యాలు ఏవి అనే విషయం స్పష్టమవుతుంది. అంటే ఈ కార్యాలు ఆలస్యం కావడం వల్ల పథక అమలు కూడా ఆలస్యమవుతుందని అర్థం చేసుకోవాలి. పథక నిర్వాహకులకు ఏ కార్యాల పై దృష్టి పెట్టాలో దీని వల్ల స్పష్టమవుతుంది. పథక అమలుకు ఎంత సమయం పడుతుంది అనే విషయం కూడా స్పష్టమవుతుంది. అంతేకాక పథక నిర్వాహకులకు పథక అమలును పర్యవేక్షించుటకు దోహదం చేస్తుంది.

పథక పర్యవేక్షణ అనగా ఒక పథక అమలును ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించి, ఏమైనా సమస్యలు ఎదురైనపుడు లేదా లోపాలు దొర్లినపుడు వాటిని అధిగమించుటకు సవరణ చర్యలు చేపట్టి ఆ పథకాన్ని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి అయ్యేలా చూడడం. పథక పర్యవేక్షణలో క్రింది విషయాలు పరిశీలించడం జరుగుతుంది.

1. పథకంలోని వివిధ కార్యాలు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం అమలవుతున్నాయా లేదా ఎక్కడైనా ఆలస్యం జరుగుతుందా పరిశీలించడం.
2. పథక అమలు ద్వారా ఆశించిన ఫలితాలు వస్తున్నాయా లేదా చూడడం.
3. పథక అమలులో నిమగ్నమైన వివిధ శాఖల మధ్య సమన్వయం సరిగా ఉందా లేదా చూడడం
4. పథక అమలులో ప్రజల భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో ఉందా, అది పథక సుస్థిరతకు దారి తీస్తుందా లేదా చూడడం.

పర్యవేక్షణ అనేది పథక నిర్వాహకులకు తగిన సమయంలో సరైన నిర్ణయం తీసుకునేందుకు ఉపకరిస్తుంది. ముఖ్యంగా ఒక పథకాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయవచ్చా లేక ఎక్కువ సమయాన్ని కేటాయించవలసిన అవసరముందా అనే విషయంలో నిర్ణయం తీసుకోవచ్చు. అలాగే వనరుల కేటాయింపులో ఏమైనా మార్పులు చేసే విషయంలో కూడా సరైన నిర్ణయం తీసుకోవచ్చు. అంటే వనరులను అధిక స్థాయిలో కేటాయించుట వల్ల నిర్ణీత సమయంలో ఒక పథకాన్ని పూర్తి చేయవచ్చా అనే విషయంలో నిర్ణయం తీసుకోవచ్చు. అలాగే ఒక పథకానికి కేటాయించిన నిధులు ఏ కారణం వల్లనైనా వినియోగం కాకపోతే వాటిని ఇతర పథకాలకు మళ్ళించే విషయం పై కూడా నిర్ణయం తీసుకోవచ్చు. అంతే కాకుండా ఒక పథకాన్ని విజయవంతంగా పూర్తి చేయుటకు కావలసిన సహాయ వ్యవస్థల ఏర్పాటు పై తగిన సమయంలో నిర్ణయం తీసుకోవచ్చు.

పథక పర్యవేక్షణకు ముఖ్యంగా కావలసినది సమాచారం. ఈ సమాచారం నమ్మదగినదిగా, సందర్భానికి తగినదిగా, సరైన సమయంలో వీలైనంత క్లుప్తంగా (పట్టికల రూపంలో) సేకరించవలసిన అవసరం ఉంది. అలా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి దాని ఆధారంగా పథక అమలుపై ఒక నిర్ధారణకు రావాలి. ఈ నిర్ధారణ ఆధారంగా ఎటువంటి సవరణ చర్యలు తీసుకోవాలో నిర్ణయించాలి. ఇలా తీసుకున్న నిర్ణయాలను సత్వరం అమలు చేయాలి. ఆ నిర్ణయాల అమలు ఏ విధంగా ఉంది అనే దానిపై మళ్ళీ సమాచారం సేకరించాలి. ఈ విధంగా ఈ ప్రక్రియ పథక అమలుకాలంలో అనేకసార్లు చేయవలసి వస్తుంది.

గ్రామీణాభివృద్ధి పథకాల అమలును పర్యవేక్షించాలంటే పథక నిర్వహణా సమాచార వ్యవస్థను (Project Management Information System) ఏర్పాటు చేయాలి. ఈ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు అయిదు చర్యలు తీసుకోవాలి.

1. గ్రామీణాభివృద్ధి పథకాల పనితీరు తెలియచేసే సమాచారం ఏమిటి అన్నదానిపై స్పష్టమైన అవగాహనకు రావాలి.
2. ఇలా నిర్ణయించిన సమాచారం ఏ స్థాయి నుంచి ఏ స్థాయికి అందించాలి అనే విషయం పై ఒక నిర్ధారణకు రావాలి.
3. ఈ సమాచారం ఒక స్థాయి నుంచి మరొక స్థాయికి ఎంత తరుచుగా అందించాలి అనే విషయం పై ఒక నిర్ధారణకు రావాలి.
4. సమాచారం ఏ రూపంలో అందించాలి, ఎటువంటి పట్టికలు తయారు చేయాలి అనే విషయాన్ని నిర్ణయించాలి.
5. సమాచారాన్ని అందించే ఉద్యోగులకు, ఇతర వ్యక్తులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలి.

ఈ విధంగా ఏర్పాటు చేసిన నిర్వహణా సమాచార వ్యవస్థ ఉంటే గ్రామీణాభివృద్ధి పథకాలను సమర్థవంతముగా పర్యవేక్షణ చేయవచ్చు. ఆచరణలో చూస్తే 1980లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (District Rural Development Agency) ఏర్పాటు అయ్యేవరకు గ్రామీణాభివృద్ధి పథకాల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకోలేదని చెప్పవచ్చు. ఈ సంస్థలు ఏర్పాటు చేసిన తర్వాత సమాచార వ్యవస్థకు కొంత ప్రాధాన్యత నివ్వడం జరిగింది. అయినప్పటికీ గ్రామస్థాయిలో ఈ సమాచార వ్యవస్థ ఇంకా పటిష్టంగా లేదని చెప్పవచ్చు. అంతేకాక ఇటువంటి సమాచార వ్యవస్థ గ్రామీణాభివృద్ధి పథకాలు నిర్వహించే అన్ని ప్రభుత్వ శాఖలలోనూ ఏర్పాటు చేయాలి. వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించాలంటే ఇది ఎంతో అవసరం. ఇటీవలి కాలంలో సమాచార వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత గుర్తించినప్పటికీ అన్ని శాఖలలో అన్ని స్థాయిలలో దీనిని ఇంకా పటిష్టం చేయవలసిన అవసరముందని చెప్పవచ్చు.

పథక నిర్వహణలో ఇంకొక ముఖ్యమైన అంశం పథక మూల్యాంకన. గ్రామీణాభివృద్ధి పథకాల అమలు చేపట్టిన తర్వాత అవి ఎంతవరకు తమ లక్ష్యాలను సాధించాయి, ఆశించిన ఫలితాలు వస్తున్నాయా / వచ్చాయా లేదా అనే అంశాన్ని పరిశీలించవలసిన అవసరం ఉంది. దీనినే పథక మూల్యాంకనగా పేర్కొనవచ్చు. పథక మూల్యాంకన ఆ పథకం యొక్క లక్ష్యాలు, ఉద్దేశాలను దృష్టిలో పెట్టుకొని అవి ఎంతమేరకు నెరవేరాయి, నెరవేరకపోతే కారణాలు ఏమిటి అనే విషయాన్ని అధ్యయనం చేస్తుంది. అంటే ఆ పథక లక్ష్యాలు, ఉద్దేశాలు పూర్తి స్థాయిలో నెరవేరితే ఆ పథక విజయానికి దారితీసిన పరిస్థితులు తెలుసుకోవాలి. అలాగే అవి కొంతమేరకే నెరవేరితే అలా ఎందుకు జరిగిందో తెలుసుకోవాలి. ఒక పథకం తన లక్ష్యాలను సాధించుటలో విఫలమైతే ఆ వైఫల్యాలకు కారణాలు శోధించాలి. ఈ విధంగా చేయటం వలన భవిష్యత్తులో పథకాలు విజయవంతంగా అమలు చేయుటకు వీలు కల్గుతుంది.

అలాగే ఒక చోట విజయవంతమైన పథకాలు ఇతర చోట్ల అమలు చేయటానికి అవకాశం ఉంది. ఒక పథకంలో గుర్తించిన లోపాలు ఇతర పథకాలలో దొర్లకుండా జాగ్రత్తలు తీసుకొనే అవకాశం కూడా ఉంది. పథకాలు సందర్భానికి తగినట్లు రూపొందించబడ్డాయా అనే విషయం పై కూడా ఒక నిర్ధారణకు రావచ్చు.

గ్రామీణాభివృద్ధి పథకాలు పేదరిక తగ్గింపుకు ఉద్దేశించినవి కాబట్టి, ఆ లక్ష్య సాధనలో అవి ఎంతమేరకు సఫలీకృతమైనాయి అనే విషయం పై మూల్యాంకన దృష్టి సారిస్తుంది. అంటే, ఆయా పథకాలలో పేదలకు ఎంతవరకు ప్రాతినిధ్యం లభించింది, వారు ఎంతవరకు ఆ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు, ఎన్ని పేద కుటుంబాలు శాశ్వత ప్రాతిపదికన దారిద్ర్య రేఖను దాటగలిగాయి అనే అంశాలు పరిశోధించబడతాయి. ఈ విధంగా చూస్తే మూల్యాంకన లబ్దిదారులకు ప్రాధాన్యతనిస్తుంది. ఏ సమూహాలు లబ్ది పొందాయి లేక అధ్వాన్న పరిస్థితుల్లోకి నెట్టబడ్డాయి, ఎవరు ప్రత్యక్షంగా లబ్దిపొందుతారు, ఎవరు పరోక్షంగా లబ్ది పొందారు అనే విషయం పై కూడ దృష్టి సారించటం జరుగుతుంది.

మూల్యాంకన చేసే సంస్థను బట్టి దానిని రెండు రకాలుగా పేర్కొనవచ్చు.

1. అంతర్గత మూల్యాంకన (Internal Evaluation) లేదా స్వీయ మూల్యాంకన (Self Evaluation)
2. బాహ్య మూల్యాంకన (External Evaluation)

ఏ సంస్థ పథకాలను చేపడుతుందో ఆ సంస్థయే మూల్యాంకన చేపడితే దానిని అంతర్గత లేక స్వీయ మూల్యాంకన అనవచ్చు. ఇటీవలి కాలంలో అట్టడుగు స్థాయిలో స్వీయ మూల్యాంకనకు ప్రాధాన్యత పెరుగుతున్నది. అలా కాకుండా పథకాల అమలుకు సంబంధం లేని సంస్థలు మూల్యాంకన చేపడితే దానిని బాహ్య మూల్యాంకనగా పేర్కొనవచ్చు. బాహ్య మూల్యాంకనలో ఎటువంటి ముందస్తు ఉద్దేశాలు లేకుండా, నిష్పక్షపాతంగా పథకాలకు సంబంధించిన వివిధ అంశాలు క్షుణ్ణంగా పరిశీలించుటకు అవకాశం ఉంది. బాహ్య మూల్యాంకనకున్న ప్రాధాన్యత దృష్ట్యా పథకాల మూల్యాంకనను పరిశోధనా సంస్థలకు, విశ్వ విద్యాలయాలకు అప్పగిస్తారు. అనేక ప్రభుత్వేతర సంస్థలు కూడా ఇదే పద్ధతి అవలంబిస్తున్నాయి.

మూల్యాంకన చేసే సమయాన్ని బట్టి దానిని మూడు రకాలుగా విభజింపవచ్చు.

1. పథక అమలుతో బాటు జరిగే మూల్యాంకనను సమాంతర మూల్యాంకన (Ongoing or Concurrent Evaluation) గా పేర్కొనవచ్చు.
2. పథక అమలు పూర్తి అయిన వెంటనే చేపట్టే మూల్యాంకనను అంత్య మూల్యాంకన (Terminal or Summative Evaluation) గా పేర్కొనవచ్చు.
3. పథక అమలు పూర్తి అయిన కొంతకాలం తర్వాత ఆ పథకం నుంచి వచ్చే ప్రయోజనాల స్థిరీకరణ (stabilization of benefits) జరిగినపుడు మూల్యాంకన చేస్తే దానిని కార్యానంతర మూల్యాంకనగా (ex-post evaluation) పేర్కొనవచ్చు.

గ్రామీణాభివృద్ధి పథకాల నిర్వహణలో మూల్యాంకన పాత్ర ఎంతో ముఖ్యమైనది. దీని వల్ల ఏ పథకాలు విజయవంతమైనాయో, ఏ పథకాలు వైఫల్యం చెందాయో, వాటికి గల కారణాలు ఏవి, అనే విషయాలు స్పష్టం కావటం వల్ల భవిష్యత్తులో ఇటువంటి పథకాలను మరింత సమర్థవంతంగా, పటిష్టంగా రూపొందించవచ్చు, అమలు చేయవచ్చు. మనకున్న పరిమిత వనరులను వృధా కాకుండా సక్రమంగా వినియోగించటానికి సరైన చర్యలు చేపట్టవచ్చు. మూల్యాంకన యొక్క ప్రాముఖ్యత గుర్తించటం వల్లనే అనేక అభివృద్ధి సంస్థలు స్వీయ మూల్యాంకన ఏర్పాట్లతో బాటు బాహ్య మూల్యాంకనకు కూడా సిద్ధపడుతున్నాయి. కొన్ని అంతర్జాతీయ, జాతీయ బ్యాంకులు, సంస్థలు తమ పథకాల సక్రమ నిర్వహణకు ఇవి ఎంతో ఉపకరిస్తాయి.

## 15.6 సారాంశము :-

ఈ అధ్యాయంలో గ్రామీణాభివృద్ధి పథకాల ప్రణాళిక మరియు నిర్వహణలోని వివిధ అంశాలు శాస్త్రీయ బద్ధంగా ఎలా చేయవచ్చో వివరించబడింది. గ్రామీణాభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు కావాలంటే పథకాల గుర్తింపులో ప్రజల భాగస్వామ్యం ఉండాలి. పథకాలు స్థానిక అవసరాలకు తగినట్లుగా ఉండాలి. ఇలా గుర్తించిన పథకాలను పూర్తి స్థాయిలో పెట్టుబడి ప్రతిపాదనలుగా తీర్చిదిద్దటమే పథక రూపకల్పన. ప్రతిపాదిత పథకాలను అన్ని అంశాలలో, ముఖ్యంగా ఆర్థిక, సాంకేతిక పరంగా క్షుణ్ణంగా సమీక్షించటాన్ని పథక మదింపుగా పేర్కొనవచ్చు. అలా మదింపు చేసిన పథకాలను మాత్రమే ప్రణాళికలో చేర్చాలి. ఈ పథకాలను అమలు చేసే ముందు ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలి. ఈ చర్యలన్నీ సక్రమంగా చేపడితే ఆయా పథకాల అమలుతీరును పర్యవేక్షించటానికి వీలు కల్గుతుంది. గ్రామీణాభివృద్ధి పథకాలను పర్యవేక్షించాలంటే సమాచార నిర్వహణా వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. చివరగా గ్రామీణాభివృద్ధి పథకాలు ఏ మేరకు విజయవంతమయినాయో లేదా వైఫల్యం చెందాయో తెలుసుకొనుటకు మూల్యాంకన చేపట్టాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమకున్న పరిమిత వనరులతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను పేదరిక తగ్గింపు దిశగా చేపట్టాలంటే పథకాల గుర్తింపు నుంచి మూల్యాంకన వరకు అన్ని అంశాలకు ప్రాధాన్యతనివ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## 15.7 నమూనా ప్రశ్నలు :-

1. గ్రామీణాభివృద్ధి పథకాల ప్రణాళికలోని వివిధ అంశాలు వివరింపుము.
2. గ్రామీణాభివృద్ధి పథకాల నిర్వహణలోని వివిధ అంశాలు వివరింపుము.
3. పథక చట్రంలోని వివిధ దశలను తెల్పుము.
4. పథక రూపకల్పన పద్ధతిలోని దశలు వివరింపుము?
5. పథక పర్యవేక్షణ యొక్క ఆవశ్యకతను పరిశీలించుము?
6. పథక మూల్యాంకన అనగానేమి? అందులోని రకాలను తెల్పుము?

## 15.8 చదువదగిన గ్రంథాలు :-


1. Price Gittinger (1984) : Economic Analysis of Agricultural Projects, the John Hopkins University Press, Baltimore and London
2. Little IMO & JA Mirrlees (1974) : Project Appraisal and Planning for Developing Countries, Oxford & IBH Publishing Co, New Delhi
3. Pitale, R.L. (1987) : Project Appraisal Technique, Oxford & IBH Publishing Co, New Delhi
4. UNIDO (1978) : Guide to Practical Project Appraisal, Oxford & IBH Publishing Co, New Delhi
5. Chowdhary, S. (1988) : Project Management, Tata Mc Graw Hill Publishing Co, New Delhi
6. Mridula Krishna (1983) : Project Planning in India, IIPA, New Delhi


డా॥ జి. శ్రీధర్

పాఠం - 16

# గ్రామీణాభివృద్ధికి దోహదపడే అంశాలు - భాగస్వామ్యం, సమగ్ర సమన్వయం

## 16.0 లక్ష్యం :

ఈ పాఠము చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలు తెలుసుకోగలరు.

- ★ గ్రామీణాభివృద్ధి తెలుపగలరు
- ★ గ్రామీణాభివృద్ధికి దోహదపడు అంశాలు వివరించగలరు
- ★ భాగస్వామ్యమును విశదీకరించగలరు
- ★ సమగ్ర సమన్వయంను వివరించగలరు

## విషయసూచిక :


16.1. ఉపోద్ఘాతము

16.2. గ్రామీణాభివృద్ధి

16.3. గ్రామీణాభివృద్ధికి దోహదపడే అంశాలు

16.4. భాగస్వామ్యము - సమన్వయం

16.5. స్వయం సహాయక సంఘం

16.6. సారాంశము

16.7. కఠిన పదాలు

16.8. నమూనా ప్రశ్నలు

16.9. చదువదగిన గ్రంథాలు


## 16.1. ఉపోద్ఘాతము :

భారతదేశములో 7 లక్షల గ్రామాలున్నాయి. ఈ గ్రామాలన్నిటికి జీవనాధారం వ్యవసాయం. నూటికి వ్యవసాయంపై భారతదేశంలో 39 శాతం ప్రజలు ఆధారపడివున్నారు. దేశములో వున్న ప్రజలకు ఆహార ధాన్యములు వ్యవసాయము నుండే పొందుచున్నారు. అందుచేత భారతదేశములో ప్రభుత్వాలు గ్రామీణాభివృద్ధికి ఎంతగానో కృషి చేయవలెను. గ్రామాల అభివృద్ధి జరగకపోయినట్లైతే దేశం కూడా అభివృద్ధి చెందదు. ఈ అంశాన్ని దృష్టిలో వుంచుకుని దేశ పాలకులు వివిధ పంచవర్ష ప్రణాళికలలో వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తూ.చ. తప్పకుండా చేపట్టారు. ఈ కార్యక్రమాలలో గ్రామీణ ప్రజలను భాగస్వాములుగా చేసి, తమ అభివృద్ధి తమపైనే వున్నది మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యము చాలా ప్రధానమైనది అని తెలియజేయడమైనది.

## 16.2. గ్రామీణాభివృద్ధి :

గ్రామీణాభివృద్ధి అనగా ఒక వ్యూహం. ఈ వ్యూహము, గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రజల యొక్క ఆర్థిక, సాంఘిక, రాజకీయ మరియు సాంస్కృతిక అంశాలతో కూడివున్న జీవన విధానాన్ని గూర్చి వివరిస్తుంది.

## 16.3. గ్రామీణాభివృద్ధికి దోహదపడే అంశాలు

**16.3.1.** వ్యవసాయరంగ ప్రాధాన్యత : ఉత్పాదన మానవుని ప్రాధమిక కార్యక్రమము కాగా ఉత్పత్తి విధానం ఆర్థిక కార్యకలాపాలను మానవ సముదాయ జీవన విధానాన్ని, సామాజిక స్వరూపాన్ని మనస్తత్వ వైఖరిని, ఆలోచన వికాసాన్ని తీర్చి దిద్దడంలో, నిర్ణయించడంలో ప్రధాన భూమికను నిర్వహిస్తుంది. గ్రామాలు ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడినవి. గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలు, పట్టణ పారిశ్రామిక ఉత్పత్తి కార్యక్రమాల కంటే పూర్తిగా భిన్నమైన స్వభావమున్న కార్యక్రమం.

వ్యవసాయం ప్రాధమిక ఉత్పత్తి ఆధారం భూమి. భూమి ప్రకృతిలో అంతర్భాగం కాగా మానవ శ్రమ ద్వారా వ్యవసాయ యోగ్యంగా తీర్చి దిద్దడం జరుగుతుంది. గ్రామీణ ప్రజలు వారి శ్రమ ఉత్పత్తి ప్రక్రియల ద్వారా ఆహార ధాన్యాలు, పత్తి, జనపనార టీ, కాఫీ, పొగాకు మొదలగు పారిశ్రామిక, వాణిజ్య పంటలను వుత్పత్తి చేయడం జరుగుతున్నది.

పట్టణ పరిశ్రమలు వ్యవసాయ ఉత్పత్తులను పారిశ్రామిక ఉత్పత్తులుగా రూపొందించడం జరుగుచున్నది. పరిశ్రమలో వ్యవసాయ ఉత్పత్తులైన చెరకును పంచదారగాను, మానవుని మనస్తత్వాన్ని ఆలోచనా విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలకపాత్ర వహిస్తుంది. వ్యవసాయ రంగములో పెను మార్పులు తీసికొని వచ్చి, గ్రామీణాభివృద్ధి చేయవచ్చును.

గ్రామీణ సంప్రదాయ వృత్తులు, వ్యవసాయ ఉత్పాదన, వ్యవసాయోత్పత్తుల అమ్మకం, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు మొదలయిన వాటిలో వస్తున్న మార్పులను గురించి అధ్యయనం చేయడం జరిగింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఆయా గ్రామాల ఆర్థిక పరిస్థితి గ్రామాలలో చేతి వృత్తులు, సేవలతో సంబంధం ఉంటుంది.

**16.3.2. ఎరువులు, రసాయన ఎరువుల వాడకం :** వ్యవసాయరంగంలో అధిక దిగుబడి సాధించడానికి ఎరువులు చాలా ప్రముఖ పాత్ర వహిస్తాయి. ప్రతి సంవత్సరము వ్యవసాయం చేయడం వల్ల భూమిలో తరిగిపోతున్న భూసారాన్ని పరిరక్షించడానికి వ్యవసాయ దారులు తరుచుగా తగినంత సహజ ఎరువులు ఉపయోగించడం ద్వారా భూసారాన్ని పరిరక్షించడం సాంప్రదాయక పద్ధతి కాగా ప్రస్తుత ఆధునాతన పద్ధతుల మూలంగా రసాయనిక ఎరువులు ఉపయోగించడం జరుగుతుంది. ఆర్థిక స్తోమతవున్న వ్యవసాయదారులు అమ్మోనియం, అమ్మోనియం సల్ఫేట్, నత్రజని, యూరియా మొదలగు రసాయనిక ఎరువులను ఉపయోగిస్తున్నారు.

**16.3.3. అభివృద్ధి చెందిన వంగడాల వాడకం :** అభివృద్ధి చెందిన వంగడాలు వాడకం అనేది వ్యవసాయ రంగంలో చాలా ప్రాముఖ్యమైన విషయం. అభివృద్ధి చెందిన వంగడాలను వ్యవసాయదారులు ఉపయోగించడం వ్యవసాయ రంగ అభివృద్ధికి ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల వ్యవసాయదారుని అవగాహనకు నిదర్శనం. అభివృద్ధి చెందిన వంగడాల వాడకం ద్వారా ఎక్కువ వ్యవసాయం ఉత్పత్తి ఫలితాలను సాధించడం సాధ్యమేనని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. అభివృద్ధి చెందిన వంగడాలను ఉపయోగించడానికి ప్రత్యేక పద్ధతులలో మొక్కల పెంపకం పట్ల విషయ పరిజ్ఞానం అవగాహన ఎంతయినా అవసరం.

**16.3.4. సేద్యపు నీటి వసతి :** పంటదిగుబడిని సాధించడానికి సకాలంలో పంటకు కావలసినంత నీరు పెట్టడం ముఖ్యం. ముఖ్యంగా పంట దిగుబడి సేద్యపు నీటి మీద ఆధారపడి ఉంది. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో వ్యవసాయం పూర్తిగా ఋతుపవనాలపై ఆధారపడి, ప్రకృతి దయా దాక్షిణ్యాలతో కొనసాగుతున్నది. ఫలితంగా వ్యవసాయదారుల జీవితం అనేక ఒడిదుడుకులకు గురి కావడం జరుగుతున్నది.

**16.3.5.** వ్యవసాయోత్పత్తుల అమ్మకం : గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులు పండించిన పంట దిగుబడిని అమ్మడానికి ఉన్న మార్కెట్ సౌకర్యాలు కూడా వ్యవసాయదారులను ప్రభావితం చేస్తున్నాయి. మార్కెట్ సౌకర్యాలు వ్యవసాయదారులు గిట్టుబాటు ధరను పొందటానికి దోహదకరంగా ఉండి వ్యవసాయదారులు ఆర్థికంగా లాభసాటయిన వాణిజ్య పంటలను పండించడానికి వ్యవసాయదారులకు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. మార్కెట్ సౌకర్యాలు ఆర్థిక కార్యకలాపాలపై మాత్రమే కాక చెప్పుకోదగ్గ స్థాయిలో సామాజిక సాంస్కృతిక జీవిత విధానాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. సర్వ సాధారణంగా చిన్న రైతులు, పెద్ద భూస్వాములు అందరూ తాము పండించిన పంటలో అధిక శాతాన్ని అమ్మకం చేస్తారు. అందుచేత పెద్ద భూస్వాములు, తదితర రైతులు తాము పండించిన పంట పట్టణ ప్రాంతంలోని మార్కెట్‌లో అమ్మిన వెంటనే సొమ్ము పొందడం జరుగుతుంది. తాము పొందిన సొమ్ముతో పట్టణ ప్రాంతాలలో లభించే వస్తువులను కొనుగోలు చేయడం జరుగుతుంది. కాగా చిన్న రైతులు, మధ్య తరగతి రైతులు తమ వద్ద ఉన్న కొద్ది పాటి పంటను చిన్న మొత్తాలలో సాధారణంగా వారం లేదా పక్షానికి ఒక పర్యాయం స్థానిక మార్కెట్‌లో తమ దైనందిన నిత్యావసరాల కోసం అమ్ముకోవడం తప్పనిసరవుతుంది. అలాగే వారి పంటలలో అధిక శాతం స్థానిక ప్రాంతాలలోని అమ్మకందార్లకు తాము బాకీ పడ్డ అప్పులను తీర్చుకోడానికి తక్కువ ధరకే అమ్ముకోవడం సాధారణంగా జరుగుతుంది.

**16.3.6.** గ్రామీణ పశు సంపద : పశు సంపదే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో తప్పనిసరయిన అవసరంగా ఉంది. ఎద్దులు వ్యవసాయానికి చాలా అవసరం. పాడి పశువులు గృహ నిర్వహణకు అవసరం. పశువుల పేడ ఎరువులుగా ఉపయోగింతురు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్ళు మొదలయిన వాటినన్నిటినీ పశు సంపదగా పరిగణిస్తారు. పశు సంపద అనేది ఆయా ప్రాంతాలలో లభించే పచ్చిక మేత, వాతావరణ పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. గ్రామ ప్రాంతాలలో సర్వ సాధారణంగా కొంత ప్రదేశాన్ని పచ్చిక బయళ్ళుగా కేటాయించడం జరుగుతుంది. లేని పక్షంలో పశు పోషణ చాలా కష్టం. పశువుల పెంపకం చేసేవారు వరిగడ్డి, ఉలవలు, నూనె పిండి, కొన్ని రకాల మిగులు ధాన్యాలు మొదలయిన వాటిని పచ్చిక, గడ్డికి తోడుగా పశువుల దాణాగా ఉపయోగిస్తారు. పంట నూర్పిడి పూర్తి అయిన తరువాత ధాన్యపు గడ్డిని బయలు ప్రాంతాలలో పెద్ద కుప్పలుగా, గడ్డి వాములుగా పేర్చి నిల్వచేస్తారు. వీటిని ప్రతిరోజు ఎద్దులు, పాడి పశులవుల మేతకు ఉపయోగిస్తారు. సాధారణంగా వరిగడ్డి, రాగి గడ్డి నిల్వచేసి పశువుల మేతగా ఉపయోగిస్తారు. గానా గ్రామీణ ప్రాంతాల ప్రజా సంపద అయిన పశు సంపదను అభివృద్ధి చేయడం ద్వారా కూడా గ్రామీణాభివృద్ధి చేయుటకు అవకాశమున్నది.

**16.3.2.1.** గ్రామీణ రాజకీయాలలో మార్పు : గ్రామీణ రాజకీయాలలో పంచాయితీ రాజవ్యవస్థ చాలా కీలకమైనది. పంచాయితీ రాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టడానికి పూర్వం గ్రామాలలోని అన్ని కులాల కుల పెద్దలతో కలసి గ్రామ పంచాయితీగా ఏర్పడి వ్యవహరించేవారు. గ్రామ రాజకీయ అధికార నిర్మితిని గ్రామ పంచాయితీని గ్రామ పంచాయితీ, కుల పంచాయితీ వ్యవస్థను జమీందారీ విధానం ప్రభావితం చేయడం జరిగేది. ఇవి కాకుండా మత పరమైన అధికారం పూజారులకు ఉండేది. సంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లు, నిషేధాలు, జానపద రీతులు వీటి పరోక్ష అధికారానికి ప్రజలు స్వాభావికంగా లోబడి వ్యవహరించడం జరిగేది.

**16.3.2.2.** జమిందారీ విధానం, అధికార నిర్మితి : జమిందారీ విధానాన్ని రద్దు చేయడానికి పూర్వం గ్రామీణ అధికార నిర్మితి జమీందారీ విధానంతో ముడిపడి, భూమిపై గల యాజమాన్య హక్కులు, సంబంధాలపై ఆధారపడి ఉండేది. సాధారణంగా గ్రామ ప్రాంతాలలో అధిక శాతం భూమి జమిందారుల ఆధీనంలో ఉండేది. భూమిపై యాజమాన్య హక్కులు అధికారం జమిందారులకి సామాన్య ప్రజలు వ్యవసాయదారులుగా పన్ను చెల్లించడం, కౌలు చెల్లించడం ద్వారా వ్యవసాయం కొనసాగించేవారు. వారికి భూమిపై ఏ విధమైన యాజమాన్య హక్కులు, అధికారాలు లేవు.

జమిందారులకు గ్రామాల సముదాయంపై అధికారం ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలోని భూమిపై జమీందారులకున్న చట్ట పరమైన వారసత్వ యాజమాన్య హక్కులపై ఆధారపడి ఉంటుంది. కాగా గ్రామానికి చెందిన అటవీ ప్రాంతం, పచ్చిక బయళ్ళు, మైదానాలు కూడా జమీందారుల స్వాధీనంలో ఉండేవి. ఈ విధంగా జమిందారులు గ్రామ ఆర్థిక వ్యవస్థపై కీలకమైన అధికారంతో ఉండేవారు. జమిందారులు సామాజిక హోదా, అంతస్తు, ఆర్థిక నియంత్రణాధికారంతో వారు రాజకీయ, పరిపాలన అధికారం వశపరచుకోడానికి కొనసాగడానికి అవకాశం ఏర్పడింది. జమిందారులకు సొంత దివాణాలు, న్యాయస్థానాలు ఉండేవి. అదే విధంగా గ్రామీణ అధికార నిర్మితిలో పరిపాలన విధి నిర్వహణలో క్రింది వ్యక్తులు నిర్వహించేవారు.

1) గ్రామ పెద్ద

2) భూస్వామి కుటుంబాలకు చెందిన పెద్ద మనుషులు

3) గ్రామ నౌకర్లు. వీరు వార్తాహరులుగా, సేవకులుగా వ్యవహరించేవారు. వీరు నిమ్న కులాలకు చెందినవారు.

**16.3.2.3. గ్రామపంచాయితీ మరియు గ్రామ కుల పంచాయితీ వ్యవస్థ :** భారతదేశం మొత్తం మీద అనాదిగా గ్రామ పరిపాలన ఒక అంకంగా ఉన్నది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ లేదా గ్రామ సభ అమలులో ఉండేది. యిందులో గ్రామ పెద్దలు సభ్యులుగా ఉండేవారు. గ్రామపంచాయితీ వ్యవస్థ స్వయం పాలన అంకంగా ఉండేది. చాలా కాలం వరకు గ్రామపంచాయితీ గ్రామీణ పరిపాలనా సాధనంగా కొనసాగింది మరియు అనేక గ్రామ సంబంధ విధులను నిర్వర్తించేది. కాని గ్రామ పంచాయితీలు సిద్ధాంత పరంగా గ్రామీణ అధికార నిర్మితి స్వరూపంలో చాలా ఉన్నతమైన హోదా, విశేషమైన అధికారాలతో ఉన్నా వాస్తవంగా యివి ఎప్పుడూ భూస్వామ్య వర్గాలలో గల శతృత్వముతో ఊగిసలాడుతూ కొద్ది సందర్భాలలో ఉండేవి.

అదే విధంగా భారతదేశమంతటా కుల పంచాయితీలు నెలకొని గ్రామీణ అధికార నిర్మితితో విడదీయరాని సంబంధమున్న వ్యవస్థగా కొనసాగుతున్నాయి. కుల పంచాయితీ అనేది కుల వ్యవస్థ నిరాటంకంగా కొనసాగడానికి కుల వ్యవస్థను వ్యతిరేకించే శక్తులను, వర్గాలను అణచివేయడానికి ముఖ్యమైన సాధనంగా వినియోగపడుతున్నది. కుల పంచాయితీకి చెందిన విభిన్న అంశాలు తీరు తెన్నులు అనేక మంది మేధావులను ఆకర్షించడం జరిగింది. అయితే భారతదేశములో బ్రిటీష్ న్యాయ పరిపాలన వ్యవస్థ అవిర్భావం వల్ల సాధారణ పరిపాలన విధానం ప్రవేశపెట్టడం వల్ల గ్రామీణ కుల వ్యవస్థ తన పరిపూర్ణ స్వభావాన్నీ, అధికారాలని కోల్పోయింది.

స్వాతంత్ర్యానంతరం భూస్వామ్య విధానానికి గ్రామీణ అధికార వ్యవస్థ నిర్మాణ స్వరూపంలో ఉన్న పరస్పర సంబంధాలను క్రియా శీలక పాత్రను గుర్తించడం జరిగింది. ఫలితంగా జమీందారీ విధానాన్ని రద్దు చేయడం జరిగింది. వయోజనులందరికీ సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు లభించింది. ప్రజాస్వామ్య పద్ధతులలో గ్రామపంచాయితీ అధికార వ్యవస్థను ఏర్పరచడమైంది. ఫలితంగా కుల పరమైన సామాజిక హోదా మూలముగా నిర్ణయించే గ్రామీణ పరిపాలన వ్యవస్థను తొలగించడమైనది.

పంచాయితీ రాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం, సమాజ సంక్షేమ పథకాలను అమలు చేయడం వల్ల గ్రామీణ అధికార నిర్మితి స్వభావంలో మార్పులు సంభవించాయి. చట్ట బద్ధమైన అధికారాలు, వనరులు, యంత్రాంగం ఉన్న విస్తృతమైన పరిధి, సేవా రంగానికి వ్యాప్తి చెందిన గ్రామీణ న్యాయ వ్యస్థను నెలకొల్పడం ద్వారా కుల పంచాయితీలు, అనధికార గ్రామ పంచాయితీలు తమ ప్రాబల్యాన్ని కోల్పోయాయి. గ్రామ సామాజిక వ్యవస్థలలో తక్కువ హోదా ఉన్న, తరతరాలుగా అణచివేతకు గురయి, రాజకీయ అధికారం చేపట్టడానికి అవకాశం లేని వర్గాలు ప్రత్యేకించి దళితులు రాజకీయ రంగములో ప్రవేశించి అధికారం చేపట్టడానికి ఈ వ్యవస్థ ప్రప్రధమంగా అవకాశాలు కల్పించింది. ఈ విధంగా రాజకీయ రంగములో నాయకత్వములో మార్పులు జరగడము వలన గ్రామీణాభివృద్ధి జరుగుటకు అన్నివిధాల అవకాశమున్నది. ఈ మధ్య కాలములో పాలనా వికేంద్రీకరణ దృక్పథముతో మరియు గ్రామ పంచాయితీ మరియు పంచాయితీ రాజ్ వంటి స్థానిక స్వయంపాలక సంస్థల అభివృద్ధికై రాజ్యాంగ 73వ సవరణ జరిగింది. దీని వలన 1. విపరీతమైన ఆర్థిక పరమైన మార్పులు, 2. పంచాయితీ రాజ్ వ్యవస్థాపరమైన అంశాల మార్పులు 3. దళితులు మరియు స్త్రీలకు రిజర్వేషన్‌లో మార్పులు.

## 16.4. భాగస్వామ్యం - సమన్వయం :

గ్రామీణాభివృద్ధికి దోహదపడే అంశాలలో ప్రజల యొక్క భాగస్వామ్యం కూడా ఒక ప్రధానమైన పాత్ర వహిస్తుంది. భాగస్వామ్యాన్ని సమకూర్చే పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి గ్రామీణాభివృద్ధి సాధించింది. గ్రామీణాభివృద్ధికై మగ మరియు ఆడవారు యొక్క భాగస్వామ్యము ఎంతగానో ఉపకరిస్తుంది. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు చేసినది. గ్రామీణ ప్రాంతాలలో వున్న పేద ప్రజల యొక్క పేదరిక నిర్మూలనకై కొన్ని పథకాలు అమలు చేయబడినవి. అయితే ఈ పథకాలు వివిధ పంచవర్ష ప్రణాళికలలో ప్రారంభించబడినవి.

**1. పనికి ఆహార పథకం :** ఈ పథకములో అన్ని వర్గాల వారు భాగస్వామ్యులైనారు. ఈ పథకం 1977 వ సంవత్సరములో అమలు చేయబడెను. గ్రామీణ ప్రాంతాలలోని గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన ఈ పథకం యొక్క ఉద్దేశ్యము మరియు మన్నిక గల సామాజిక వస్తువును ఏర్పాటు చేయుట. ఈ పథకములో చిన్న సన్నకారు రైతులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు భాగస్వామ్యులుగా ఉంటారు. పనికి ఆహార ధాన్యాలే కాక, కొంత ధన రూపములో కూడా చెల్లింపబడును. సామాజిక వనముల పెంపుకు ప్రాధాన్యత యివ్వబడెను. షెడ్యూల్డు కులాలు, మరియు తెగల సామాజిక ఆర్థిక జీవన మెరుగుదలకు, వారి యొక్క గృహ నిర్మాణానికి ప్రాధాన్యత యివ్వబడును. వారి యొక్క వ్యవసాయసాధనకై ప్రత్యకమునకై ఆర్థిక సహాయం చేయబడెను.

**2) జవహార్ రోజ్‌గార్ యోజన :** ఈ పథకం 1989 వ సంవత్సరములో అమలు చేయబడెను. ఈ పథకములో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం మరియు గ్రామీణ భూమిలేని వారి ఉపాధి పథకం నిమిడీకృతమైనవి.

1. ఈ పథకం దేశము మొత్తం మీద గ్రామపంచాయితీల ద్వారా అమలు చేయబడెను.
2. ఈ పథకం కేంద్ర మరియు రాష్ట్ర సహాయంతో ప్రారంభించబడెను.
3. పేదరికం ఆధారంపై ఆర్థిక సహాయం కేటాయించబడెను.
4. 50 నుండి 100 రోజుల ఉపాధిని ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి యివ్వబడును.
5. స్త్రీలకు 30 శాతం ఉపాధి ఈ పథకం క్రింద యివ్వబడును.
6. కనీసం 2 కేజీల ఆహార ధాన్యాలు ఒక రోజుకు ఒక్కొక్క శ్రామికునికి యివ్వబడును.

ఈ విధంగా గ్రామీణ ప్రాంతములోని పేద ప్రజలందరు వివిధ కార్యక్రమాలలో భాగస్వామ్యులుగా వుంటారు. తద్వారా గ్రామీణాభివృద్ధి సాధించబడుతుంది.

## 16.5. స్వయం సహాయక సంఘం :

ఈ స్వయం సహాయక సంఘం గ్రామీణ ప్రాంతాల శిశు అభివృద్ధి పథకంలో ఒక భాగం. ఈ పథకం 1982-83 కాలములో ప్రారంభించబడెను. ఈ సహాయక సంఘములో అన్ని కులాలు, అన్ని వర్గాల స్త్రీలు భాగస్వామ్యులుగా వుంటారు. ఈ సంఘములో 10 నుండి 15 వరకు సభ్యులు వుంటారు. ఈ సంఘములోని సభ్యులు రోజుకి 2 రూపాయలు చొప్పున పొదుపు చేసుకొని బ్యాంకులలో శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకులో పొదుపు చేసికొందురు. దానితోపాటు రాష్ట్ర ప్రభుత్వం 25 వేల రూపాయలు వరకు రివాల్వింగ్ నిధిగా సభ్యులకు యిస్తుంది. ఈ ఆర్థిక సహాయం ఆధారంగా కొన్ని వస్తువులను సభ్యులు ఉత్పత్తి చేసి అమ్ముకొనవచ్చును, లేదా ఏదైనా చిన్న వ్యాపారాలను సభ్యులు చేయవచ్చును. ఈ సంఘము వలన సభ్యులకు ఆర్థిక స్థోమత పెరుగును మరియు ఉపాధి కలుగును.

## 16.6. సారాంశము :

పై అంశాల వలన గ్రామీణాభివృద్ధి జరుగుతుంది మరియు గ్రామీణ ప్రజలు భాగస్వాములై, సమన్వయము కలిగి వుంటారు. మరియు లబ్ధి పథకాలను పటిష్ఠంగా వుంచాలని, తద్వారా గ్రామీణ ప్రజలను నిరుపేదరికం నుండి దూరం చేసి, గ్రామీణ ప్రజలు గ్రామీణాభివృద్ధిలో ఒక భాగం అన్నది సారాంశం.

## 16.7. కఠిన పదాలు :

| | | |
|---|---|---|
| అంశంకం | : | ఒక భాగం |
| పాడి పశువులు | : | పాలుయిచ్చు ఆవులు మరియు గేదెలు |
| గడ్డివాము | : | గడ్డి కుప్ప |
| నౌకర్లు | : | గ్రామ తలయార్లు |

## 16.8. నమూనా ప్రశ్నలు :

1. గ్రామీణాభివృద్ధిలో వ్యవసాయరంగ ప్రాధాన్యత వివరింపుము ?
2. గ్రామీణాభివృద్ధి - రాజకీయ మార్పుల సంబంధం వివరింపుము ?
3. గ్రామీణాభివృద్ధి అనగానేమి ?
4. గ్రామీణ ప్రజల భాగస్వామ్యము ఏర్పర్చి పథకాలు గూర్చి విశదీకరింపుము ?
5. భాగస్వామ్యమును కలిగించే పథకాల ద్వారా సమన్వయం గూర్చి వ్రాయుము.

## 16.9. చదువదగిన గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | బి.కె. షాహా | : | భారతదేశములో గ్రామీణాభివృద్ధి |
| 2. | NIRD | : | Journal of Rural Development, Vol 23, No. 2, April-June 2004 |
| 3. | Economic and Political Weekly | : | Vol. XXX VIII, No. 12 413 March and April 2003. |


ఆచార్య. మిరియాల చంద్రయ్య

(కత్తిరించి పంపవలెను)

## అధ్యాపకులు, విద్యార్థుల సలహాలు, సూచనలు :

అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు, ముద్రణ దోషాలు తెలియపరచినచో, పునర్ముద్రణలో తగు చర్యలు తీసుకొనగలము. తెలియపరచవలసిన చిరునామా : డిప్యూటీ డైరెక్టర్, దూరవిద్యా కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.

| Course | Year | Paper No. & Title |
|---|---|---|
| M.A. Economics | Second Year | Paper - VI (b) : Rural Development: Planning and Management |

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)